# అద్భుత రక్షణ, స్వస్థత సాక్ష్యాలు

(అనేక మంది జీవితాలలో ప్రభువు జరిగించిన రక్షణ కార్యం, శరీర స్వస్థతలను గూర్చిన యధార్ధ గాధలు)



రచన, సేకరణ: శ్రీమతి గ్రేస్ విజయ

అద్భుత రక్షణ, స్వస్థత సాక్ష్యాలు



శ్రీ సుందర రావు గారు, శ్రీమతి గ్రేస్ విజయ గారు

**పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినపుడు మీరు శక్తినొందెదరు గనుక ....... నాకు సాక్షులై ఉందురు. అపో. కార్య 1.8**

" అద్భుత రక్షణ, స్వస్థత సాక్ష్యాలు" అనే ఈ శ్రేష్ఠమైన అధ్యాత్మిక గ్రంథం శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన, సేకరణ. క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావుగారు, శ్రీమతి గ్రేస్ విజయగారు ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు. శ్రీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన అద్భుత రచన "పవిత్ర దేశాల సందర్శన" యెరూషలేము ప్రయాణంలో దేవుడు వారికిచ్చిన అనుభవాలు, ఆశీర్వాదాలను కళ్లకు కట్టినట్లు వర్ణించిన తీరు ఎంతో ప్రశంసనీయం. పాఠకులు ప్రతి ఒక్కరూ ఆ గ్రంథాన్ని తప్పక చదవాలి. సాక్ష్యాలు, ప్రసంగములు - ఇది అయిదో ప్రచురణ. ఇంతకు మునుపు ప్రచురించిన సాక్ష్యాలు కూడా పాఠకులకు ఎంతో ఆశీర్వాదకారణంగా పరిణమించాయి.

రచయిత సోదరి గ్రేస్ విజయగారి కలంనుండి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు.

*Spandana Offset Printers, Vijayawada. Cell:9440280158*

# అంకితం

**"ఇంతవరకు యెహోవా సహాయపడెను."**

నా ప్రియ క్రీస్తు పాదపద్మాలకు శతకోటి వందనాలు సమర్పిస్తూ పుస్తకాన్ని అంకితం చేస్తున్నాను. అమెరికా, దుబాయ్ వంటి ఇతర దేశాల్లోనే కాక ఆంధ్రప్రదేశ్ మారుమూల గ్రామాల్లో వుండి నా పుస్తకాలను పాఠకులందరికీ సవినయంగా అంకితమిస్తున్నాను. ఈ పుస్తక ముద్రణకు ఆర్ధికంగా చేయూత నిచ్చిన గుర్తింపుకోరని సన్నిహితులు లలిత గారు, చిన్నారి స్వరూప్ తల్లిదండ్రులు, ప్రార్ధనలద్వారా మేలుపొందిన లక్ష్మి, శ్రీను, విజయ కోడూరి గార్లు నాకందించిన ప్రేమ కానుకలతో నా కుటుంబీకుల చేయూత సహకారలకు వీరికి కృతజ్ఞతతో అంకితమిస్తున్నాను.

ప్రభువులో జీవం,
ప్రభువులో తగ్గింపు భావం
ప్రభువులో గురి,
ప్రభువులో బలం
నిత్యం అందరూ పొందాలనేది నా ఆకాంక్ష.



# ముందుమాట



యెషయ 40:31 యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలాన్ని పొందుతారు. ఈ నూతన సాక్షుల అనుభవాలు దేవునిలో వారు పొందిన బలం, నన్ను ఆకట్టుకొన్నాయి.

ఈ గానం నా గొంతు కలిపి పాడుటకు ధన్యతనిచ్చిన నా క్రీస్తుకు స్తుతి స్తోత్రాలు. ప్రభువు నామ మహిమార్ధం నేను సేకరించిన ఈ సాక్షులు ఎవరూ పాడని గీతమును యేసుకొరకై పాడుటకై హేతువు లేకయే ప్రేమించిన యేసుకు నేనేమివ్వగలను? హల్లెలూయా...

2. నా స్వీయ భావాలు, సేకరించుటలో భావాలకు రూపమిచ్చుటలో ఎన్నో అవకతవలన్నీ సరిజేసి, ప్రచురించుటకు అవకాశమిచ్చిన గౌరవనీయులైన స్పందన ప్రధాన సంపాదకులు ఆచార్య ఆరార్కే మూర్తి గారికి నిండు మనస్సుతో కృతజ్ఞతలు. స్పందన సంపాదకులు డా॥ దేవసహాయం దండల గారు, వారి అపూర్వ సోదరులు ఎఫ్రాయిము, డేవిడ్ గార్ల సహకారం వర్ణింప తరంకానిది. నిండు మనస్సుతో నా కృతజ్ఞత తెలియపర్చుటకు ఆనందిస్తున్నాను. చివరిగా మా జీవనపయనంలో నేను నా భర్త అనేక అనారోగ్యాల నెదుర్కున్నాము. ఎన్నో అవరోధాలెధురైనా, క్రీస్తు నమ్మదగిన దేవుడుగా ప్రతి ప్రార్ధనకు జవాబిచ్చి క్రొత్త పుస్తకాన్ని క్రొత్త సంవత్సరము 2008 లో కానుకగా పొందుతున్నాము.

నా యి-మెయిల్ ఫ్యామిలీ మెంబర్లెందరో, మెయిల్స్ ద్వారా, ఫోన్స్ ద్వారా గొప్ప ప్రోత్సాహాన్ని స్ఫూర్తిని అందించారు. వారికి కృతజ్ఞత క్రిస్‌మస్ కాలంలో అమెరికా నుండి ఆంధ్రాలో 3 నెలలు గడపాలని వచ్చాము. పరిశుద్ధులు, పేద విశ్వాసులకు బహుమతిగా ఖర్చుచేయుటకు, పేదలకు వస్త్రాలనిచ్చి క్రొత్త విశ్వాసులకు పుస్తకాల పంపిణీ, క్రొత్త పుస్తకముద్రణకై ఆర్ధిక సహాయము చేసిన ఐదుగురు సన్నిహితులకు నా ప్రత్యేక కృతజ్ఞత. నా కుటుంబం గతంలో ఏడు పుస్తకాల ముద్రణలో సహాయపడ్డారు. వారి సొమ్ము 8వ పుస్తకానికి అందించి సహాయపడ్డారు. వీరందరికీ నా నిండు కృతజ్ఞతలు. మరొకసారి స్పందన దండల సోదరులకు కృతజ్ఞతలు తెల్పుతూ...

ప్రభువు సేవలో ’

**మీ సోదరి, గ్రేస్ విజయ Ts.**

# పరిచయం

ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీ అందరికి శుభములు. క్రొత్త పుస్తకము క్రొత్త సాక్షులతో క్రొత్త అనుభవాలతో కొత్త విశ్వాసాన్ని కల్గించేదిగా ఉంది. వీరి సేకరణలలో రెండు నెలలు ఈ విశ్వాసులలో కొందరి సహచర్యం నన్ను ఆత్మీయంగా ఎంతగా బలపరచింది సేదతీర్చింది. పదును పెట్టింది. ఒక్కొక్క సాక్షి అనుభవాలు ఆణిముత్యాలై అలరింపజేస్తూ ఆధ్యాత్మిక చైతన్యాన్నిస్తుంది.

1. **రోస్ బనాస్ :**

Ordinary People and extra

Ordinary miracles

**పండిత రామాభాయి ముక్తిమిషన్ :**

**డా॥ కె. శ్రీధర్ :**



**శ్రీమతి విజయలక్ష్మి :**

**శ్రీమతి లావణ్య (శ్రీధర్ అత్తగారు) :**

**డాక్టర్. కవిత :**

**శ్రీమతి ప్రత్తి గంగరాజమ్మ :**

**శ్రీమతి సుబ్బాయమ్మ**

**సురేఖ :**

Sister. **వేణు :**

**గంటా సామ్యేల్ :** మా అమ్మ గంటా సంతోషమ్మ గారు సామర్లకోటలో నుండగా మా ప్రార్ధనాగదిలో మారుమనస్సు పొందిన గంటా ఏబెల్ అన్నయ్య గారి కుమారుడు సామ్యేల్ నేడు కెనడాలో క్రీస్తు సాక్షిగానున్నారు. భక్తిగల తల్లిదండ్రుల పెంపకంలో యౌవ్వనస్తులు తప్పక తొట్రిల్లుదురు గానీ పక్షిరాజు రెక్కలపై అల్లల్లాడుచూ రక్షించిన రీతిగా భక్తుల ప్రార్ధన బిడ్డలను సంరక్షిస్తుందని చాటిచెప్పు అద్భుత సాక్ష్యము.

13. **డా॥ సూర్య :**అమెరికాలో నా కుమార్తె ఫిలదెల్ఫియాలో క్యాన్సర్ స్పెషలిస్ట్ కోర్స్ (Fellowship) చేయు రోజుల్లో మేము మూడు సంవత్సరాలుగా బేతనీ సహవాసులుగా నున్నాము.

14. **శ్రీమతి రావ్ :** నాకు అత్యంత సన్నిహితులైన శ్రీమతి రావుగారు, డాక్టర్ సూర్యగారి సాక్ష్యాలు భక్తితో నిండినవై, ఆత్మీయంగా బలవంతులను చేయగలవు. వీరు బేతనీ మందిర వ్యవస్థాపకులుగా గణనీయ సేవలు తెలుగు వారి కందిస్తున్నారు.

14. అమెరికా న్యూజెర్సీలో తెలుగు ప్రార్ధనలు జరుగు రావె చర్చిలో శ్రావ్యంగా పాటలు పాడు యిద్దరు దంపతులను నా స్నేహితురాలు **శ్రీమతి రూపా మైఖెల్** గారు పరిచయం చేశారు. వారు ఆంధ్రప్రదేశ్‌లో మధిర సమీపంలో భీమవరం వాస్తవ్యులు కాగా, కుమారుని దర్శించుటకై విజిటర్స్‌గా వచ్చి గొప్పసాక్ష్యాన్ని పంచారు. వీరి అచంచల విశ్వాస జీవితం అమెరికా తెలుగు వారికి ఎంతో ప్రోత్సాహానందాలనిచ్చింది.

15. **శ్రీమతి సున్నతి :** రావే చర్చిలో శ్రీమతి రూపా గారి ద్వారా పరిచయస్తులు ఆమె కూడా బిడ్డలను దర్శించుటకు అమెరికా విచ్చేసారు. అమెరికాలో రావె చర్చిలో తెలుగు సమావేశంలో పరిచయమైన రూపగారు నాటినుండి నేటి వరకు అతిసన్నిహితురాలై, మంచి స్నేహాన్ని పంచి, నేను పరిచయం చేసిన విశ్వాసులతో కలిసి ఏడుగురు విశ్వాసులం ఫోన్ ద్వారా ప్రార్ధనానుభవాలు పొంది గొప్ప విజయాలు సాధించి క్రీస్తును ఘనపర్చిన అనుభవాలు మరువలేనివి. ఆమె అనుదినం వాక్యాను సారంగా నడుచురీతి క్రైస్తవులకు మాదిరి కాగాలదు.

16. Sister. **మాలిని :** అమెరికాలో న్యూయర్క్‌లో డాక్టర్ కాలి భాస్కర్ గారి చెల్లి కుమార్తె **మాలిని.** చికాగో నివాసి, తల్లిదండ్రులు అత్తమామలు గొప్ప విశ్వాసులు. గొప్పగా సేవ చేయు దైవదాసులు. వీరి నలుగురి ప్రార్ధనఫలితంగా మాలిని ఆమె భర్త ఎదుర్కున్న భయంకర వ్యాధిని ప్రార్ధనలో ఎదుర్కొని స్వస్థతపొందిన రీతి అద్భుతానుభవం.

17. **నిక్ :** పుట్టుక ఒక వింత. కాళ్ళు చేతులు లేని వ్యక్తి ఎలా జీవిస్తాడు? విధ్యాభ్యాసం సాధ్యమా? అనేక స్థలాల్లో సాక్షిగా ఉండగలడా? నిక్ జీవితం చదివిన వారెవరైనా కంట తడిపెట్టకుండా ఉండలేరు. డిగ్రీ చదివి ధనాత్మకభావాలలో జీవించే నిక్ అన్ని అవయవాలుండి సేవ చేయనివారికి స్ఫూర్తికాగలదు.



18. **అప్పల నర్సమ్మ గారు :** మా వీధి చివర్లో ఒక రోజు క్రైస్త సంఘస్తుల వ్యాన్ ఆగింది. ఆసక్తిగా వెళ్ళాను. అప్పల నర్సమ్మ గారి కుటుంబీకులు ప్రార్ధన చేస్తున్నారు. గృహకూడికగా ప్రతి మంగళవారం వారంతా ఆమె స్వస్థతకై ప్రార్ధించుట నాలో ఆసక్తి పెంచింది. సరిగ్గా ఒక సంవత్సరం గడిచింది. నేడు ఆమెకు క్యాన్సర్ గర్భసంచి భాగంలో మొదటి స్టేజీ కాగా ప్రార్ధన, వైద్య చికిత్స ద్వారా స్వస్థత పొందుతూ, విశ్వాసంలో స్థిరపడి కుటుంబం మొత్తం బాప్తీస్మంపొంది. ఫిలదెల్ఫియా ఎ.జి చర్చి సభ్యులయ్యారు. ఆమె రూతుగా పేరుమార్చుకోదలచారు. ప్రార్ధించుదాం.

19. **పాస్టర్ సుశీల :** మా వీధిలో పేదవారు కష్టించి పనిచేసే ఇస్త్రీ బండిపై పనిచేసే కుటుంబాన్ని దర్శించి దేవునిలో స్థిరపస్తున్న పాస్టర్ సుశీల సాక్ష్యము చెప్పుకోదగిన సాక్షమే. సుదీర్ఘ ప్రాంతంలో స్వంత సేవ కొనసాగిస్తూ, మొబైల్ సాక్షిగా నున్న వీరి పరిచర్య అభినందనీయం.

20. **శైలజ :** ఒక గృహకూడికలో క్రొత్తగా పరిచయమైన హిందూ స్త్రీ. క్రీస్తు అద్భుత స్వస్థత ద్వారా ఆమెను నడిపిస్తున్న తీరు క్రైస్తవేత్తరులకు ప్రోత్సాహాన్నిస్తుంది. క్రీస్తు శక్తిని గ్రహింపజేస్తుంది.

21. న్యూజెర్సీ అమెరికాలో తెలుగు క్రైస్తవులున్న ఒక సంఘం యు.యి.సి.యఫ్ యునైటెడ్, ఇవాంజిలికల్, క్రిష్టియన్ ఫెలోషిప్. ఆ ప్రాంతంలో క్రైస్తవులు చాలా మంది తెలుగులో ఆప్యాయంగా మాట్లాడేవారున్నారు. వారిలో నేను పిలిచే (Sister Friend ) సోదరి స్నేహితురాలైన శ్రీమతి భవానీ రాయ్ గారు గొప్ప రచయిత. సజీవదహనం అనే గొప్ప పుస్తకాన్ని తేటతెలుగులో అనువాదం చేశారు. అనేక మాసపత్రికల్లో, మేజజైన్లలో ఆమె వ్రాసిన కథలు వ్యాసాలు ముద్రించబడ్డాయి. వారిని సంప్రతించి నాకు ఎంతో నచ్చిన సజీవ గాధ సమీక్షను వ్రాసే ధన్యత ప్రభువిచ్చారు. ప్రచురణకర్తలకు అనువాదం చేసిన శ్రీమతి భవానీ రాయ్ గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

22. గ్లోబల్ తెలుగు ఫెలోషిప్ అధినేత డాక్టర్ చిగురుపాటి దేవిడ్ అన్నయ్య గారి ఆధ్వర్యాన జరిగే తెలుగు ఫ్యామిల్ సావనీర్‌లో సేకరించిన సాక్ష్యం, **"పద్మజ"** నాకు ఎంతో నచ్చింది. ఆమె భావాలు సుస్పష్టంగా తేటగా తెల్పారు. వీరికి నా కృతజ్ఞతలు. "తెర చినిగెను" లేమెన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ వారు ముద్రించిన ముస్లీమ్ మతస్తురాలైన

గుల్షన్ ఎస్తేరు గారు సువివరంగా అందించిన మక్కాయాత్ర, సురలలో సత్యాలలో చాలా ఆసక్తితో నిండినవి. ఆమె అద్భుతంగా 6 నెలల వయస్సులో టయిఫాయిడ్ ద్వారా కాలుసన్నమై నడక లేనిదై, క్రీస్తును ప్రార్థించి అద్భుత స్వస్థతను పొంది, నేడు ఈ తరంలో సాక్షిగా నున్నారు. డాక్టర్ జాషువా గారి క్లీనిక్‌లో లభించిన ఈ పుస్తకాన్ని వారు నాకిచ్చారు. ఆ సమీక్ష ఎందరో ఈ పుస్తకాన్ని చదువలేనివారు, ఈమె సాక్ష్యాన్ని క్లుప్తంగానైనా తెలిసికొని తరించాలనే ఆకాంక్షతో, సమీక్షగా వ్రాసాను. లెమెన్స్ ఇవాంజిలికల్ ముద్రణా కార్యవర్గానికి కృతజ్ఞతలు. నా బాల్యంలో మా తల్లిదండ్రులు ఆత్మీయపునాది దానియేలయ్యగారు శ్రీమతి దీవెనమ్మగారు, వారి విశ్వాస బృందమే. ఈ సాక్ష్యాల సేకరణలో ప్రభుని దివ్య హస్తాన్ని ఆ స్పర్శానుభవాన్ని పొంది దేవుని ఘనపరుస్తున్నాను. నా ప్రధమ పుస్తకములో సేకరించిన సాక్ష్యాలు 45 సాక్ష్యాలు కాగా రెండవ పుస్తకంలో 7 తెలిసినవారి సాక్ష్యాలు, కొన్ని పుస్తకములో అనువదించినవి రాశాను. నేడు క్రొత్త పుస్తకంలో 30 పైగా సాక్ష్యాలు సేకరించు కృపనిందించిన ప్రభువు కీర్తనీయుడు.

ఎఫెసి 5:2 ఈ విభిన్న సాక్ష్యాల కబందమాలా కుసుమాలు క్రీస్తు పరిమళ వాసనై నిలవాలనే దినా ఆకాంక్ష క్రీస్తు తన ప్రేమను వ్యక్తపరిచే వ్యక్తుల కోసం వెదకుచునే ఉన్నారు. అట్టి ప్రేమను గూర్చి సాక్షమిచ్చుటకు నీవు నేను సంసిద్ధమా?

"ప్రతిచోట నీ సాక్షిగా .....

ప్రభువా నేనుండు నట్లు

ఆత్మాభిషేకమునిమ్ము ...

ఆత్మీయ రూపుండా ....యీ పాటను చదువరులంతా గొంతెత్తి పాడి దేవుని ఘనపరుద్దాం ప్రభువు కృప సదామనలో నుండు గాక! ఆమెన్ హల్లెలూయా.

5 Grace Vijaya 5

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | అపురూప ఆప్యాయత అందుకున్న అమాయక పసిపాపల గాథలు | 1 - 22 |
| 2. | నిండు నూరేళ్ళు జీవితాన్ని కొనసాగిస్తున్న ఆదర్శ మహిళ | 23 - 32 |
| 3. | సర్వకృపానిధియగు క్రీస్తు నా రక్షకుడు | 33 - 37 |
| 4. | ప్రేమ నమ్మకమైన క్రీస్తు నా బలం నాగానం | 38 -44 |
| 5. | రక్షణ, స్వస్థత నిచ్చిన రక్షకుడు నా క్రీస్తు | 45- 50 |
| 6. | నన్ను వెదకిరక్షించిన క్రీస్తు నాకు ఆశ్రయము కేడెము. | 51 - 56 |
| 7. | నాకు నిరీక్షణ కల్గించిన నమ్మకమైన ప్రభువు | 57 - 60 |
| 8. | సజీవునిగా మాట్లాడు ప్రభువు నా రక్షకుడు | 61 - 66 |
| 9. | పరిసె. చంద్రావతి సాక్ష్యం. | 67 - 69 |
| 10. | రోస్ బనాస్ అద్భుత అనుభవాలు. | 71 - 104 |
| 11. | విదేశ యాత్రలో రోస్ దేవుని ఘనపర్చుట | 105 - 125 |
| 12. | సజీవ దహనం - సమీక్ష | 126 - 149 |
| 13. | సాధరణ వ్యక్తులు అసాధారణ అద్భుతాలకు సాక్షులు | 150 - 152 |
| 14. | రోస్ విశ్వాసయాత్ర ఆరంభం | 153 - 182 |
| 15. | వేదనలు శోధనలు, అవసరాలలో ఆదుకున్న రక్షకుడు నా క్రీస్తు | 183- 186 |
| 16. | బోధించి భక్తి నేర్పిన గురువు నా రక్షకుడు | 187 -196 |
| 17. | ఎన్నికలేని నన్ను ఎన్నుకున్న గొప్ప దేవుడు నా ప్రభు క్రీస్తు. | 197- 206 |

18. రక్షణ పరిమళం గల వాడబారని పుష్పం. 207 – 219

19. అగ్నిజ్వాలల వంటి నేత్రాలు గల క్రీస్తు నా రక్షకుడు 220 – 231

20. భూదిగంతాల వరకు సాక్షిగా నుండుటకు పిలిచిన దేవుడు నా ప్రభువు 232 – 246

21. అసాధ్యములను సుసాధ్యము చేసిన నా సారథి క్రీస్తు 247 – 257

22. స్వస్థపరచు యేసు సజీవుడైన నా కాపరి క్రీస్తు 258 – 266

23. మాట చెప్పి నెరవేర్చిన ప్రభువు నా రక్షకుడు 267– 272

24. అక్షరాలు రాని నన్ను అద్భుతంగా కాపాడిన రక్షకుడు నా క్రీస్తు 273– 275

25. నీకు నా కృప చాలునని అభయమిచ్చిన యేసు నా రక్షకుడు 276 – 281

26. మరణపు అంచున నిల్చిన నన్ను బ్రతికించిన జీవాధిపతి క్రీస్తే 282 – 288

27. నన్ను సిలువ చెంతను చేర్చిన యాత్ర 289 – 294

28. సజీవ సాక్ష్యం 295 – 299

29. ప్రేమతో పిలిచి రక్షించి, సేవా పిలుపునిచ్చిన క్రీస్తు నా అధిపతి 300 – 306


6 Grace Vijaya 5

**ఒక స్త్రీ నిజమైన అద్భుత దేవునిశక్తిగల క్రీస్తు ప్రభావంతో అసమానమైన అనుకోని వ్యక్తి అనుభవాలనందించి, దేవుని మహిమపర్చుటద్వారా ఈ తరంలో దేవుడు వాడుకుంటున్న అపురూప వ్యక్తి. రోస్ బనాస్.**

# సాధారణ వ్యక్తులు అసాధారణ అద్భుతాలకు సాక్షులు

రోస్ రమ్యమైన క్రైస్తవ సాక్ష్యం, రమణీయ సుగంధ పరిమళం. ఆమె దేవుడు తాకిన ప్రత్యేకానుభవాలు కల్గిన వ్యక్తిగా యీతరంలో యేసుకు గొప్ప సాక్షిగా నిలిచియుంది. యోహాను 16:8.

"ఆయన వచ్చి పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును." అని ప్రభువు చెప్పారు. యిది కేవలము పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యేకపని. అంతేకాదు. దేవుని వాక్యాన్ని మానవుల మనస్సులపై అంతరాత్మలపై పనిచేయించి వారిని పాపమును గూర్చి ఒప్పింపజేస్తుంది. దేవుని సన్నిధి దూరమగు వ్యక్తులను ఉజ్జీవింపజేసేది, దేవుని ప్రసన్నతయే. ఒక వేళ బుద్ధి పూర్వకంగా రక్షణ మార్గంనుండి తొలగిపోయినందుకు, నీవు, నేను జీవించడం కోసం మరణించిన ఆ రక్షకుడిని తిరస్కరిస్తేకూడా దేవుని సన్నిధికి దూరం కాగలము. ఒక వ్యక్తి చీకటిలో ఉన్నప్పుడు ఏమైయుంటాడో అదే అతని శీలం.

రోమా 3:11,12, "నీతిమంతుడు లేడు. ఒక్కడైనను లేడు. మేలు చేయువాడు ఎవడును లేడు. ఒక్కడైనను లేడు." అందరూ రక్షింపబడాలి అదే క్రీస్తు ఆశయం. క్రీస్తు మనస్సుగల వారికి, దేవుడు కోరినట్లు దేవుని సన్నిధికి వ్యక్తులను చేర్చేపని సమర్ధవంతులకు దేవుడప్పగించడానికి ఇష్టపడతారు. సామాన్యులను, అందుబాటులో, నిస్వార్ధంగా పని చేయువారిని వెదకి, బలపరచి వాడుకుంటారు. యీ సత్యాన్ని సుస్పష్టంగా, సున్నితమైన మాటలతో, సమ్మోహనపరచు అనుభవాలతో సాక్ష్యమిచ్చిన రోస్ జీవితం అద్భుతమే.

రోస్ జీవించియే యున్నారు. నేటికి ఎనిమిది పదుల జీవితంలో భర్త ఎమిల్ గారితో దేవుని సేవలో పిట్స్‌బర్గ్‌లో నివసిస్తున్నారు. వీరి జీవిత విశేషాలను గూర్చి వీరి పాస్టరు గారు మంచి సాక్ష్యాన్నందించారు. వీరి వీరగాథలు అనేకులకు ఆదర్శం కాగలదు.

రెవ॥ జేమ్సు గారు రోస్, ఎమిల్ నివసించు పిట్స్‌బర్గ్ ప్రాంతానికి సంఘకాపరిగా, వీరి జీవితం గూర్చిన వివరాలందించారు.

“మా ప్రాంతంలో సోదరి రోస్ ఒక గొప్ప క్రైస్తవ విశ్వాసి. ఆమె నాకు గత 12 సంవత్సరాలుగా సుపరిచితురాలు. మా ప్రాంతంలో గణనీయమైన అద్భుత సేవా ఫలితంగా అనేకులు క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నారు. వీరి ప్రేమ క్రీస్తు ప్రేమను ప్రతిబింబిస్తుంది. రోజా చాలా సామాన్యంగా జీవించేది. మౌనంగా, బిడియంగా తన పని తాను చూచుకుంటున్న మహిళ కాగా ఆమె గొప్ప ప్రసంగాల ప్రభావం ఆమె జీవితాన్ని మార్చింది. ఆమె వేదిక లెక్కి గొప్ప ప్రసంగాలు చేయలేదు. ఆమె ప్రభువు ప్రేరణ ఆధారంగా, దేవుని మెల్లని స్వరాన్ని విని విధేయతతో దిన దినము ప్రభువు చిత్తాన్ని గౌరవించిన వనిత.

వ్యాధిగ్రస్తులను, మరణావస్థలో నున్న అభాగ్యులను, సంధించి వారికై ప్రార్థించే అవకాశాలు కీర్తి కోసం చేయుట కాదు గానీ, మురికి వీధులలో, అనామక వ్యక్తులతో, మతి స్థిమితంలేక ఒంటరిగా రోదించే రోగులతో, అత్యవసరాలున్న వ్యక్తులతో కలిసి, క్రీస్తు ప్రేమను రుచి చూపించి, క్రీస్తు సువార్తనందించి నమ్మకమైన సేవలందించుట విశేషము. కొందరు అనాథలకు తనయింటిలో ఆశ్రయాన్ని కల్గించేది. మత్తు మందులకు, మద్యపానానికి బానిసలై సర్వం కోల్పోయిన వారిని వారి కుటుంబం సంరక్షించేది. ఆమె జీవితం చాలా శక్తివంతమైనది. ఆమెలో క్రీస్తు ప్రేమ ఆమెను బలవంతం చేయగా, ఆమె త్వరితముగా సేవకై పరుగెత్తి క్రీస్తు సందేశాన్నందించిన ఫిలిప్పువలె, విశిష్టమైన దాన్ని ఎన్నుకునే దూరదృష్టిగల స్త్రీ. అకుల ప్రిస్కిల్లావలె, శుభవార్త ప్రకటనలో సాటిలేని జత సేవకురాలు. లూదియావలె దేవునికి ప్రథమ స్థానాన్నిచ్చిన ఆదర్శమహిళ.

యిట్టి సేవచేయుటకు గొప్పమనస్సు కావాలి. ఎన్నో బలహీనతలు, శోధనలు అవసరాలు, వ్యక్తిత్వంలో పాలుగల వారిని సంధించి, వారిని సరిచేయు బాధ్యత తీసికొనేది. రోస్ జీవితతంలో క్రీస్తు అందించిన అసాధారణ ఆత్మీయ వరాల సంపదలను సుస్పష్టంగా చూస్తాము. దేవుడు ఒక అనామక వ్యక్తితో అబ్రహాము. మోషే వంటివారితో సూటిగా మాట్లాడినట్లే రోస్‌తో బైబిలులో ఒక వాక్యభాగాన్ని తన ప్రవచనం, వాగ్దానము లేదా ప్రోత్సాహ కరమైన అభినందన మరొకరికి వ్యక్తీకరించుటకు ఏదో ఒక దేశభాషలో తెలియజేయుట, ఎందరినో ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది.

ఎవరికైనా అవసరమైన సందేశము అందించాలన్నా, హెచ్చరించాలన్నా, ప్రత్యేక వ్యక్తిపట్ల ప్రత్యేక ప్రణాళిక నెరవేరుటకు సలహాలన్నీ రోస్ గార్కి దేవుడందించిన అద్భుత వరమే. యీ గొప్ప అనుభవం ద్వారా అనేకుల ఆత్మీయ జీవితంలో గణనీయమైన పెంపుదల కన్పించింది. నా అనుభవంలో ఒకరోజు నా కుటుంబంతో పాటు రోస్ ఎమిల్‌తో కలిసి ఒక డిన్నరుకు హాజరయ్యాం.

అది చైనా వారి హోటలు.



7 Grace Vijaya 5

అందరం కలిసి భోజనం చేయసాగాము. ఒక్క రోస్ మాత్రం చాలా గాబరాగా లేచి వంట గదిలో ప్రవేశించి వంటవానితో చైనా భాషలో మాట్లాడసాగింది. అంతేకాదు స్తుతి గీతాన్ని శ్రావ్యంగా చైనా భాషలో పాడుట ఆమెకే నిత్య నూతనం. ఆ సంఘటన చైనా వంట పెద్దను ఆనందభరితుడ్ని చేసింది. అది చూచి మేమంతా ఆ పాట వింటూ పరవశించాము. పరిశుద్ధ పౌలు గార్కి అనుభవం క్రొత్తేమీ కాదు.

అన్యభాషలు మాట్లాడు జనులద్వారాను, పరజనుల పెదవుల ద్వారాను ఈ జనులతో మాట్లాడుదును. యిందువలన దేవుడు నిజముగా మీలో ఉన్నాడని ప్రచురము చేయుచు, అతడు సాగిలపడి దేవునికి నమస్కారము చేయును. 1 కొరింథి 14:21,25.

ఈ వాక్యాధారంగా రోస్‌ను అవిశ్వాసులను, విశ్వాసులను సహా తాకుటకు దేవుని నోటి బూరగా రోస్‌ను వాడుకొనుచున్నారు. ఆమెతో కలిసే ప్రతి వ్యక్తి, ఆమె ప్రాంతంలో చైనా వంటవాడు మొదట విమానాల్ని ఇశ్రాయేలు దేశంలో నడిపించే పైలెట్ వరకు అందరికీ నిరీక్షణ కల్గించే సందేశాలందించే వార్తా హరునిగా రోస్ ఒక ప్రత్యేక సాధనమని నేను స్పష్టంగా చెప్పగలను.

నాకైతే యిర్మియాలో మంచి వాక్యం జ్ఞాపకమొస్తుంది. యిర్మియా 23:28,29.

“కల కనిన ప్రవక్త ఆ కలను చెప్పవలెను. నా వాక్కు ఎవడు వినకుండునో వాడు సత్యమును బట్టి నా మాట చెప్పవలెను. ధాన్యముతో చెత్తకు ఏమి సంబంధము? నా మాట అగ్నివంటిది కాదా? బండను బద్దలు చేయు సుత్తెవంటిది కాదా?


రోస్ మాటలు అన్ని, సుత్తెవలె పరిశుద్ధాత్మావేశంతో ఫలభరితమై ఎందరో జీవితాల్ను ప్రభావితం చేస్తున్నాయి.

నేను ఆయన కోసమే జీవించాలి అనే భావాన్ని ఆమెలో చూచాను. మనందరి హృదయాలు యిలాంటి స్థితిలోనికి ప్రవేశించేలా ఆయన నామ ఘనత కొరకు ప్రభువు సహాయం చేయాలనే నా ప్రార్థన. రోస్, గత యిరవై సంవత్సరాలుగా ఆమె క్రీస్తు ఉన్నత పిలుపు నందుకొని క్రీస్తు సేవ చేస్తూనే ఉన్నారు.

దేవుని వాక్యం, మండే మంటవలె, తనతో సంధించే వ్యక్తులను దాహంతో తపన రేకెత్తించగలదు. రాతి వంటి హృదయాల్ని మాంసపు గుండెగా సుతిమెత్తనిదిగా మార్చగల అద్భుతశక్తి సంపద క్రీస్తు ప్రేమ వాక్యధారిగా మన మధ్యనివసిస్తుందనేందుకు చక్కని రుజువు కాగలదు.

ఈ పుస్తకము చదువుచున్న చదువరీ, రోస్ అద్భుత వరాలతో నిండిన సాక్ష్య జీవితము మీ హృదయాలను తాకి, నిత్య నరకంలో ప్రవేశించుటకు బదులుగా నిత్యజీవాన్ని అన్వేషిస్తూ నిత్యత్వంలో క్రీస్తుకు వారసులుగా నిత్యము జీవించాలని ఆకాంక్షిస్తూ

జేమ్స్, (రోస్ స్థానిక పాస్టరు)



**ఈ పుస్తకం నాకు చేరిన విధం :-**

ఫిట్స్‌బర్గ్ క్యాన్సర్ ఆస్పత్రిలో పనిచేస్తున్న నా కుమార్తె బ్యూలా డాక్టర్‌గా పనిచేస్తుండగా, ఆమెను గౌరవించి, ఒక క్రైస్తవ నర్స్ ఒక పుస్తకాన్నందించింది. ఆమెకే కాదు. క్యాన్సర్ రోగులందరికి అద్భుత పుస్తకాన్ని పంచారు. ఆ రోజే ఆ పుస్తకం చదివాను. వెంటనే ఫోనులో రోస్ గారితో మాట్లాడి అద్భుత వరాన్ని గూర్చి దేవుని స్తుతిస్తున్నానని ప్రార్థించమని కోరాను. తెలుగులో అనువదించాలని ఆశగా ఉందని తెల్పగా ప్రార్థించారు. ఆనందించి ప్రోత్సహించి 5 పుస్తకాల్ని పంపారు. వారి ఫోటోలు కూడా పంపారు. ఆమె అనుమతితోపాటు విలువైన ప్రోత్సాహం ప్రార్థనతో నన్నీ సాహసం చేయు కృపనిచ్చిన క్రీస్తుకే నా నిండు కృతజ్ఞత.

సామాన్య స్త్రీని గొప్ప స్థితిలో క్రీస్తుకు సాక్షిగా నుండగా, ఆమెవలె నీవు నేను క్రీస్తుయేసుని శిష్యులమై ప్రభు ప్రేమలో పాదుకొని ప్రకటించే ప్రేమకథ అనగలమా?

రోస్ వ్రాసిన లేఖ :

ప్రియమైన గ్రేస్,

నీ ప్రేమగల ఉత్తరము చేరింది. నా పుస్తకము నీకు ఆశీర్వాదకరంగా నుండుటనుబట్టి ఆనందిస్తున్నాను. యీ పుస్తకము యిప్పటికి 5 సార్లు ప్రచురించారు.



8 Grace Vijaya 5

నేను క్రైస్తవ టెలివిజన్ కేంద్రంలో పిట్స్‌బర్గ్‌లో నున్నాను. ఒక సంస్థను ఇండియాలో పోషిస్తున్నాను.

నేను నీకొక కార్డు పంపుతున్నాను. నేడు నాకు వినికిడి తగ్గింది. నేను ఒక క్యాథలిక్‌గా ఉండేదాన్ని ఒక రోజు పెంతెకోస్తు చర్చికి నేను 30 సంవత్సరాల వయస్సులో ఆరాధనలో పాల్గొన్నాను. ఒక వారం తర్వాత నేను పరిశుద్ధాత్మ అభిషేకాన్ని పొందాను. నేను ఒక దైవికంగా ప్రత్యేక అన్యభాషావరాన్ని పొందాను. చాలా దైవభక్తిగల భర్తను పొందాను. నేను 1923 లో జన్మించాను. నేడు నా వయస్సు 84 సం॥లు. నాకు ముగ్గురు కుమారులు. నా ఆరోగ్యం చాలా బలహీనమైనది. త్వరలో ప్రభువు నన్ను తన నివాసానికి తీసికొని వెళ్ళగలరు. నేను ఐదు పుస్తకాలు పంపుతున్నాను.

దేవుని ఆశీర్వాద ఐశ్వర్యాలతో

Rose Banas

రోస్ బనాస్ (సంతకము)

# రోస్ విశ్వాసయాత్ర ఆరంభం

రోస్ బాల్యమంతా క్యాథలిక్ విశ్వాసంతోనే గడిపింది. ఆమె జన్మస్థానం, జీవించేది పిట్స్ బర్గ్‌పట్టణము. అనేక పెంతెకోస్తు ఉజ్జీవ సభలు నిర్వహించే పేరుగల పట్టణము. స్వస్థతా కూటాలు జరుగుచున్నాయనే ఆసక్తితో ఆమె స్నేహితురాలు ఇవా ఆమెను ఆహ్వానించింది. ఇవాకు ఆత్మీయానుభవముంది గానీ రోస్‌కు మాత్రము క్రీస్తును గూర్చిన సమగ్ర అవగాహన గానీ, దైవిక స్వస్థతలను గూర్చిన జ్ఞానమేమాత్రము లేదు. కానీ దేవునియందే ఊహించ శక్యముగాని భావాలెన్నో, అనుభవాలెన్నో దాగిన రీతి ఆ తర్వాత రోస్ గ్రహించింది. సరే, ఎలా ఉంటుందోననే కుతూహలంతో తన 30వ యేట తన స్నేహితురాలైన మారియన్ తోడుతో ఆరాధనలకు హాజరయింది. ప్రార్థనా మందిరావరణలో వ్యాధి గ్రస్తుల జారెడు కుర్చీలు స్వాగతం పలికాయి. కొందరు నడువలేనివారు. ఊచ కర్రలతో కనిపెట్టుట గమనించింది. ప్రతి ఒక్కరిలో అమితాసక్తి, నిరీక్షణ వారి ముఖాల్లో తాండవించింది.

ప్రేక్షకులలో అన్ని వర్గాల వారున్నారు. పిన్నలు, పెద్దలు, వ్యాపారస్తులు, సామాన్యులు, ఉద్యోగస్తులు, యింటిపని చేసుకొనే స్త్రీలు, పనివారు, వీరంతా అద్భుతాలు చూడాలని ఆశించేవారిగానున్నారు. ఆ ఉజ్జీవ సభలకు ప్రత్యేక గౌరవ ప్రసంగీకులు క్యాథరీన్ కౌల్‌మేన్ గారు ఆమె గంభీర వదనంతోపాటు తెల్లని వస్త్రాలు, తెల్లని మేజోళ్ళు ధరించి మంచి పొడవుతో ఠీవీగా కన్పించారు. ఆమె మెల్లగా లేచి చేతులు పైకి చాపారు. ఆరాధనా భక్తి

భావంతో కళ్ళు మూసుకున్నారు. చక్కని స్వరంతో మాట్లాడసాగారు.

"యేసు క్రీస్తు నేడు మన మధ్య ఉన్నారు. ఆయన అద్భుత స్వస్థతనిచ్చు ప్రభువు. ఆ దేవుడిచ్చు స్వస్థతను మీకందించుటకు వాడబడు అల్పురాల్నిగా చిన్న పాత్రగా నేను మీ మధ్య నిలిచానని గ్రహించండి. మీరంతా నాలో క్రీస్తు స్వరూపాన్ని చూడాలని ఆశిస్తున్నాను. ప్రభువును సేవించే ప్రతి వ్యక్తి యిదే భావంతో క్రీస్తును సేవించుట యుక్తము.

దేవుని పరిశుద్ధాత్మ ప్రేరణతో పనిచేయు గొప్ప వ్యక్తుల సేవా ఫలితంగా అత్యంత అద్భుతరీతిగా దేవుడు తన ప్రజలను దర్శించి, వారిని పునర్జీవింపచేసి, పూర్ణాశీర్వాదానికి యోగ్యులుగా మలచుచున్నారు.

ఉజ్జీవ సభలలో ఉజ్జీవము ఆరని జ్వాలగా రగిలి, అప్పటి వరకు నిద్రాణమైన శక్తి సామర్ధ్యాలు, చైతన్యాన్ని సంతరించుకుంటాయి.

అంతర్గతంగా కనుమరుగై అణిగియున్న ఆధ్యాత్మిక వరాలు ఫలాల శక్తి చలనాన్ని పొంది తటాలున బహిర్గతం కాగలవు. ఈ వింత ఉజ్జీవ స్పందన వల్ల వారు దేవుని జీవంతో జీవించుట కారంభిస్తారు. అది వివరించుట కసాధ్యమే.

శ్రేష్ఠమైన క్రీస్తు సారూప్యంలోకి ఎదుగుట ఆరంభించి శ్రేష్ఠమైన గుణలక్షణాలు అలవరచుకుంటారు. ఈ గణనీయమైన మార్పు యాదృచ్ఛికం.

రోస్ మనస్సులో స్పందన ఆరంభమైంది. మృధుమధుర సంగీతం గానాలు ఆరంభమయ్యాయి. వాతావరణమంతా ఆధ్యాత్మిక ప్రశాంతత ఆవరించుకుంది. ఆ ప్రత్యేక ఆరాధనా ప్రాంతమంతా పరలోకానందంతో నింపబడింది. వింతైన శాంతి ఆవరించింది. వివరించలేని ప్రసన్నత దైవ మహిమ కృప ఆవరించిన భావంతో అందరూ ధ్యానంతో ఉండగనె సంగీతం ఆగింది. ఊపిరి కాసేపు నిలిచిందా! అనిపించింది. అంతలో కాల్‌మేన్ గారి స్వరం గంభీరంగా వినిపించింది. వ్యాధి గ్రస్తులైన వారిపై పరిశుద్ధాత్మ శక్తి తాకుతుంది. మీలో ఒకరికి వెన్నెముక పెరిగింది. బాధలోనున్నారు. దేవుడీక్షణం ఆ ఎముకను తాకుతున్నారు. మరొక బాలునికి ఎడమ చెవి వినికిడి కోల్పోయినాడు. ప్రభువు నామంలో అతను స్వస్థత పొందగలడు. గుండె జబ్బుతో, మధుమేహం, మూర్ఛలు గలవారిలో స్వస్థత చూస్తున్నాను.

కాల్‌మేన్ గారి స్త్రీ స్వరం అతి మధురమైన దేవుని మెల్లని స్వరంగా గమనించి అమితాశ్చర్యంతో నిశ్చేష్టురాలైంది. రోస్‌కు గతంలో యిట్టి దైవశక్తి ప్రదర్శనలను సన్నిహితంగా దర్శించే భాగ్యం ఎన్నడూ కలుగలేదు. దైవప్రసన్నతను స్వయంగా అనుభవించిన రోస్ చాలా ఆనందించింది. ముఖ్యంగా కొందరు వ్యాధిగ్రస్తులు ప్రార్ధనా ఫలితంగా స్వస్థత పొందగానే గంతులువేస్తూ స్తుతిస్తున్న రీతి, వారు పొందిన శరీర ఆత్మీయ స్వస్థతలను స్పష్టంగా గమనించింది. ప్రసంగ సారాంశంలో రోస్ విన్నవించు మాట "శరీర స్వస్థత ప్రతివారికి సామాన్యమేగాని, ఆత్మీయ స్వస్థత, రక్షణ భాగ్యం మాత్రమే. దేవుని అపురూప



బహుమానమేనన్నారు."

వాక్యాన్ని సంపూర్ణంగా గ్రహించిన వారు, స్వస్థత పొందినవారు. వీరంతా ఆనందంగా స్తుతిస్తూ గడిపిన ఆ వాతావరణం పరలోకానందాన్ని కల్గించింది.

కొల్‌మేన్ గారు ఒక్కొక్కరినీ ప్రత్యేకంగా ప్రశ్నించారు." మీరు పొందిన స్వస్థతను గూర్చి ఎలా గ్రహించారు?"

వారి జవాబులు ఆసక్తికరంగా తోచింది. రోస్ ప్రత్యేక శ్రద్ధతో డాక్టర్లు కూడ కొన్ని సందర్భాల్లో పరీక్షల ద్వారా వ్యాధి నివారణ నిర్ధారించుట వింతగా తోచింది. ప్రతివ్యక్తి క్రొత్త అనుభవాలతో యిళ్ళు చేరారు.

రోస్ మాత్రం దాంతో తన స్నేహితురాలితో చెప్పిన ఒకే మాట "నా జీవితంలో అతిప్రాముఖ్యమైన రోజు యిదే."

కీర్తనలు 118:24

ఇది యెహోవా ఏర్పాటు చేసినదినం. దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదం."

ఈ రోజు మాత్రం చాలా ప్రత్యేకదినమని గ్రహించిన రోస్ ఇక భవిష్యత్తులో తనలో గణనీయమైన మార్పు కలుగబోతున్నట్లుగా భావించింది. వెంటనే దగ్గరలోనున్న క్రైస్తవ పుస్తకాల షాపులో కొన్ని కీర్తనల పుస్తకాలు, ఆధ్యాత్మిక సత్యాలున్న పుస్తకాలను కొనుక్కొని ప్రతి పని సమయంలో పాటలు పాడుతూ ఆనందించటం అలవాటయింది. దిన చర్యలో మార్పు కల్గింది. దైవ వాక్యంపై అధిక తపన ప్రీతివల్ల దైవ వాక్యం తాజాగా తన హృదయాన్ని స్పందించుటను బట్టి బైబిల్ కార్యక్రమాలు టీ.విలో చూడసాగింది. గంటలకొలది వాక్యధ్యానం ఆహ్లాదపరిచేది. ఆమెలో ఆరంభించిన తపన సరిగ్గా వివరించాలంటే మరణశయ్యపై గల రోగికి చల్లని నీరు ఉపశమనాన్ని కల్గించినట్లు దైవ వాక్యం రోస్ తపన తీర్చేది.

రోస్ అనుభవంలో మారుమనస్సు పొందుట అనే పదాన్ని గ్రహించలేదు. అపరిచితమైన అర్థం తెలియని మాట బైబిలులో నికోదేముతో క్రీస్తు సూటిగా మాట్లాడారు.

యోహాను 3:3, "ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని, అతడు దేవుని రాజ్యాన్ని క్రొత్తగా చూడలేడు." యీ మాట నికోదేమును కాస్తకలవరపర్చింది.

యిర్మియా 17:9, హృదయము అన్నిటికంటే మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధిగలది. దాని గ్రహింపగలవాడెవడు. మారుమనస్సనగా అది హృదయానికి సంబంధించిన మార్పు ఆ మార్పు కావాలి. రోస్‌కు స్పష్టంగా మారు మనస్సు అవశ్యకత అది పొందేతీరు గ్రహించి వినయంతో మోకరిల్లి తన పాపస్థితికై పశ్చాత్తాపంతో ప్రార్ధించి, క్రీస్తురక్తం ప్రతి పాపంనుండి విమోచించునని సంపూర్ణముగా ఎరిగి క్రొత్త హృదయంతో, స్తుతి, గానాలతో మోకరిల్లిన రోస్ ఆనందంతో లేచింది. ఉజ్జీవమును గూర్చి అవగాహన



9 Grace Vijaya 5

కల్గింది.

ఉజ్జీవమనగా దేవుని యొద్దకు తిరిగి వచ్చుట. అన్ని విషయాలు చక్కపర్చుట, చల్లారు స్థితిలో నున్న ఆత్మీయ జీవితాన్ని తిరిగి రగిలింపజేసి దేదీప్యమానంగా ప్రజ్వరిల్లుటకు అనుమతించుట.

రోస్ క్రొత్త జీవిత పాఠాలు చాలా ఆసక్తి, ఆనందాన్ని కల్గిస్తున్నాయి.

1తిమోతి 1:16, "నిత్య జీవము నిమిత్తము తనను విశ్వసింపబోవు వారికి నేను మాదిరిగా ఉండులాగున యేసుక్రీస్తు పూర్ణమైన దీర్ఘశాంతమును ఆ ప్రధాన పాపియైన నాయందు కనపరచునట్లు నేను కనికరింపబడితిని. రోస్ యీ వాక్య సారాంశాన్ని సంపూర్ణంగా గ్రహించి, యితరులకు మాదిరిగా ఉండాలని తలంచింది.

వివిధ భక్తుల అనుభవాల్లో ఉజ్జీవమంటే క్రొత్త మొగ్గలు వేయుట, లేదా క్రొత్తవేరులు వేయుట, తిరిగి మేల్కొనుట, తిరిగి ప్రాణం తెచ్చుట. దేవుని ప్రేమించువారు వెనుక బడినచో తిరిగి మొదటి ప్రేమలోకి వచ్చుట. వారిలో చురుకుదనం కల్గించి పునర్జీవమొసగుట. ఉజ్జీవము నేడు అత్యవసరమైన ఆధ్యాత్మిక వనరులలో ప్రాముఖ్యమైనది. దేవుని వైపు తిరిగి ఆధ్యాత్మికంగా ఫలించుటకు సహకరించే పరిశుద్ధాత్మ ద్వారా ప్రయోగించబడు సాధనము.

రోస్ జీవితంలో ప్రత్యేకమైన ఉజ్జీవ జ్వాల రగిలిన తన హృదయము యితరులలో అట్టి అనుభవాన్ని రగిలించే తపనతో తన సేవ ప్రారంభించింది.

ఒక రోజు తీరిగ్గా వార్తాపత్రికల్లో ఆధ్యాత్మిక భాగాన్ని తిరగవేస్తుండగా ఆమె దృష్టి ఒక వాక్యం వద్ద ఆకర్షించింది.

"క్రీస్తు రాకడ వస్తే క్రైస్తవులంతా ఏమవుతారు?" చాలా ఆసక్తికరమైన అంశంపై ప్రసంగాలను గూర్చి వివరించే ఆహ్వానాన్ని రోస్ గమనించింది. అది స్థానికంగా ఒక చర్చిలో జరుగునని ఉంది. గనుక రోస్ తన భర్త తోడుతో ఆ మీటింగ్‌లో పాల్గొని ఆధ్యాత్మిక సత్యాలెన్నో ఆకళింపు చేసికుంది.

ప్రవచనాల నెరవేర్పు రెండవరాకడను గూర్చిన వివరణ, మరెంతో నేర్చుకోవాలనే ఆశ కల్గింది. తెలియని శాంతి ఆమె నాదరించింది.

ఆ మీటింగుకు హాజరైన వారంతా రోస్‌కు అపరిచితులే. కానీ ఎంతో సుపరిచితులన్న ఆప్యాయతతో ఆ సుమధుర సంగీతాలు ఉత్సాహాన్ని రేకెత్తించగా ఎంతగానో ఆనందించింది.

సంగీత కార్యక్రమం తర్వాత విభిన్న వ్యక్తుల గంభీర స్పష్టతా సాక్ష్యాలు రోస్‌కి నచ్చాయి.

క్రీస్తు నంగీకరించగానే త్రాగుడు నుండి సిగరెట్లు అనే దురలవాట్లనుండి, గత రోత జీవితాన్ని వదలి క్రొత్త జీవితాన్నారంబించే రీతిని బట్టి దేవుని ఘనపర్చింది. రోస్ జీవితాన్ని ప్రభావితం చేసిన మరొక వ్యక్తి రెవరెండ్ కీనరుగారు, వారి వాక్యోపదేశం





హృదయాలను రంజింపజేసేది. రెండవ రాకకు నెరవేర్పులు విన్న తర్వాత రోస్ త్వరలో క్రీస్తు రాకడ వస్తుందనీ, ఆయన రాజ్యాన్ని స్థాపించగలరని నిరీక్షించేది. బైబిల్ స్టడీలో నేర్చుకున్న ఆధ్యాత్మిక పాఠాలు నిత్య నూతనమై హృదయములో చెరగని ముద్ర వేసాయి.

అపోస్తులకార్యాల అధ్యాయము అధ్యయనం చేసే సమయాన పాస్టరుగారు "ప్రతి ఒక్క విశ్వాసి సమృద్ధి జీవాన్ని పొంది. ఈ లోకంలో విజేతలుగా శక్తి మంతులుగా నిలవాలని నొక్కి వక్కాణించారు. సాధారణ సీదా సాదా క్రైస్తవ్యం క్రీస్తుకోరదు గాని ఉత్తేజభరితమైన ఫలభరిత సేవలనే కోరుకుంటారు. నేటి క్రైస్తవ విశ్వాస జీవితానికి మెళుకువలెన్నో నేర్పు అనుభవాలు అపొస్తలుల కార్యాలు 2 వ అధ్యాయంలో నవనవ్యంగా రోస్ మనో దీపాన్ని వెలిగించాయి.

అపో. 2:24

వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కరి మీద వ్రాలగా పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాట్లాడసాగిరి యిది అల్లకల్లోలమని భావించిన విచ్చేసిన వారు అమితాశ్చర్యంతో నిలిచారు. అయితే కొందరు వీరు తప్పతాగి ఏదో వాగుతున్నారని భ్రమించారు.

క్రీస్తు శిష్యులతో పాటు 120 మంది వారు నేర్చుకొనని భాషలు మాట్లాడసాగారు. రోస్ జీవితంలో దేవుడిచ్చిన వరం స్పష్టంగా అదే. ఆమె నేర్చుకొనని భాషలు ఎన్నో, ఎందరితోనో తనకు తెలియని రీతిగా, తెలియని వారి తెలియని విషయాలు తెలివిగా మాట్లాడుట అనేకులను ఆశ్చర్యపరిచి, దేవుడిచ్చిన అమూల్యవరాల్ని బట్టి దేవుని ఘనపర్చుట ఒక ప్రత్యేక వింత. ఆనాడు యెరుషలేములో యూదులు యూదేతరులు, విభిన్న దేశస్తులు, పెంతెకోస్తు పండుగ ఆచరించదలచి తరలి విచ్చేసిన వారున్నారు. వారంతా ఆశ్చర్యపడ్డారు. పేతురు ధైర్యంగా లేచి మాట్లాడాడు.

అపో. 2:14-18, వీరు మత్తులు కారు. అంత్యదినమందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు. మీ యౌవ్వనులకు దర్శనము కల్గును. మీ వృద్ధులు కలలు కందురు. 2:21 అప్పుడు ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువారందరు రక్షింపబడుదురు. రోస్ ఆత్మీయ వరాల పరిచర్యకు మూల పునాది యీ వాక్యభాగమే. క్రీస్తు నామముననే రక్షణ. క్రీస్తు యిచ్చు వరాలు విభిన్నాలు. రోస్ వరం స్పష్టంగా మేడగదిలో శిష్యులు మాట్లాడిన తెలిసిన భాషలు, మాట్లాడుట కాని మాట్లాడువారికి తెలియకుండుట. యీనాడు భాషావరం ఎందరికో ప్రభువిచ్చారు. దేవుని ఆరాధిస్తున్నారు. ఆనందమే కానీ యీ స్పష్టమైన వరం అపురూపమైనది. పాస్టరు గారు ఆత్మ బాప్తీస్మమనగా యిదేనని వివరించారు. బాప్తీస్మమిచ్చు

యోహాను కూడ వివరించిన సత్యమిదే.

క్రీస్తు పరిశుద్ధాత్మతోను అగ్నితోను బాప్తీస్మమిచ్చును. మత్తయి 3:11,

అపో 1:8,పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేములోను, యూదయ, సమరయ దేశములందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురు.

రోస్ జీవితంలో రెండవ పునాదిగా ఈ వాక్యభాగం సరియైనది. ఆమె అనేక దేశాలలో గొప్ప సాక్షిగా జీవిస్తూనే ఉన్నారు.

పాస్టరు గారి వాక్యభాగాన్ని రోస్ సరిగ్గా గ్రహించారు. పరిశుద్ధాత్మాభిషేకము అత్యవసరమనియు, అప్పుడే ధీరులుగా సాక్షులుగా సేవ చేయగలరని నమ్మింది. ఆమె లేఖనాలెన్నో పరిశీలించసాగింది.

ఆది 4:26, ఆదాము నుండి మూడవ తరంవాడైన షేతు కుమారుడు పుట్టాడు. అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది.

ఆది 8:20, నోవహు బలి అర్పించాడు. ఆది 26:25. అబ్రహాము బలిపీఠము కట్టించి, యెహోవా నామమున ప్రార్థన చేసి అక్కడ తన గుడారము వేసెను. అంతేకాదు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి విడుదల తర్వాత భయము విధేయతతో గొప్ప ఉజ్జీవముతో కనానులో ప్రవేశించారు.

ఇశ్రాయేలీయులు న్యాయాధిపతులుగా పని చేసి 17 మంది కాలవ్యవధిలో ఉజ్జీవింపబడి ఆరాధించారు. సమూయేలు నుండి నహూము వరకును గల కాలంలో మారుమనస్సు విశ్వాసం అను స్వల్పసూత్రాల ద్వారా ఉజ్జీవాన్ని పొందారు. రోస్ బైబిలులో ఉజ్జీవాన్ని గూర్చి వివరంగా తెలుసుకుంది.

హబక్కూకు 1:1,2. హబక్కూకు జఫన్యా ప్రవక్తలు ప్రజలకై విలపించారు.జఫన్యా 2:1-3, నేను మొర్రపెట్టినా ఎన్నాళ్ళు వినకుందువు? గోపురముపై దేవుని జవాబుకై కనిపెట్టారు. ఎజ్రా నెహెమ్యాలు ఎంతగానో ప్రార్థించి సేవ చేసారు. నేటి తరంలో బిల్లీ గ్రెహంగారు, ఓరల్ రాబర్ట్గారు, సాధుసుందర్సింగ్, భక్తసింగ్ గార్లు అనేకులు ఉజ్జీవానికై పాటుపడినవారే.

నేడు ఉజ్జీవ జ్వాలల ఉనికి సామాన్య వ్యక్తులైన రోస్ వంటి వ్యక్తులద్వారా స్పష్టంగా కనిపించుట వాస్తవము.

ఒక రోజు ప్రార్థనా సమావేశానికి రోస్ వెళ్ళదలంచి భర్త ఎమిల్ను తోడుగా రమ్మంది. ఎమిల్ నిరాకరించగా,

"ఎమిల్, ఈ రోజు వింతేదో జరుగుతుందని నా అభిప్రాయము. తప్పక యిద్దరము ప్రార్థనకు వెళ్ళాం" అంటూ రోస్ ప్రాధేయపడగా, యిద్దరూ వెళ్ళారు.



11 Grace Vijaya 5

ఆ రోజు పాస్టరు కీల్ గారు ఆత్మాభిషేకం కోరువారు. ముందుకు రావలసినదిగా వేదిక దగ్గరకు ఆహ్వానించారు. అంతరంగంలో యింకా పాపిననే బాధ వెంటాడగా ప్రార్థించుకుంది. వినయంతో ఆహ్వానాన్ని అందుకోవాలని మనస్సులో కోరుకొని ముందుకుసాగింది. మోకరిల్లిన రోస్తో పాస్టర్ గారు ప్రవచనం చెప్పారు.

రోస్, నీవు పరిశుద్ధాత్మాభిషేకాన్ని పొందుతున్నావు. యితరుల ఆత్మల రక్షణ భారంతో నీవు సేవ చేస్తావు. ఎందరికో అవసరతలో నున్న వారికి పరిచర్య చేస్తావు." యీ మాటలన్నీ విన్న తరువాత రోస్ చాలా ఆశ్చపడింది. వెంటనే బలమైన ఆత్మీయ శక్తితో తను ఆవరింపబడినట్లు గ్రహించింది.

తక్షణం యూదులు వాడు హెబ్రీభాష తన నోటికి అప్రయత్నంగా వచ్చేసింది. ఎమిల్ స్పష్టంగా గమనించాడు. ఆమెకూడా వినగల్గింది. దీనికి అర్థం తెలుసుకుంది. అంతలో దగ్గరలో నున్న ప్రార్థనకు విచ్చేసిన వారీ పరిస్థితికి ప్రత్యక్ష సాక్షులు. రోస్ మంచులో తడిసినట్లు వస్త్రాలన్నీ తడిచిపోయాయి. అందరూ గోలగా చుట్టుముట్టి "ఆత్మాభిషేకాన్ని పొందావు రోస్ దేవుని అనుగ్రహం నీపై ఉంది. మౌనంగా ఉన్నావేమి?" అని అడిగారు.

తలవంచి దేవుని స్తుతిస్తూ యిల్లు చేరింది. ఎమిల్ రోస్ముఖాన్ని గమనించసాగాడు. ఇంగ్లీషులో తన భాష మాట్లాడాలని ఎంత ప్రయత్నించినా ఏదో మరొక భాషలో స్పష్టంగా వివరంగా మాట్లాడసాగింది. ఈ వింత అనుభవాన్ని రోస్ తన భర్తతో తెల్పింది. చివరకు భర్త ఎమిల్ గ్రహించిన దేమనగా చర్చికి వెళ్ళక ముందుగా చూచిన భార్య పరిస్థితి, అభిషేకానంతరం ఒక రీతిగా లేదని, భిన్నంగా ఉన్నదనీ సిగ్గుగా ఉంటూ, చాలా మౌనంగా వుండే రోస్, దేవునిశక్తితో ధీరురాలిగా శక్తితో నిండిన రోస్ను చూస్తూ ఆశ్చర్య చకితుడయ్యాడు. రోస్కు నాటినుండి, నేను నీతో సదాకాలముంటానన్న మాటను బట్టి పరిశుద్ధాత్మ తోడు వెన్నంటి ఆమెను బలపర్చుచు, నడిపిస్తూ సాక్షిగా జీవితాన్ని కొనసాగించింది. క్రీస్తుతో సన్నిహితంగా జీవిస్తే రోస్ కలలోకూడా ఊహించని మార్పు చూడగలనని నమ్మింది.

## రోస్ సాక్షి జీవితారంభం.

రోస్ ఆత్మాభిషేకం తర్వాత చేసిన ముఖ్యప్రార్థన "ప్రభూ, నన్ను నీకొరకు ప్రతిచోట సాక్షిగా నిలుపండి "అయితే ఏ ప్రాంతంలో సాక్షిగా నిలవాలి? అర్థంలేని ప్రశ్న. తానున్న చోటు పిట్బర్గ్. అదే ఆమె యెరుషలేము రెండవ ప్రశ్న వేధించింది.

"ఎలా సాక్ష్యమివ్వాలి? ఆ జవాబు ఆమె హృదయంలోనే యిమిడి ఉంది. పుస్తక పఠనం ఆమెకు ప్రాణం. వాక్యధ్యానమే ఆమెను శక్తివంతురాల్నిగా నిలిపింది. ఆమె దృష్టిలో, చాలామందికి క్రీస్తును గూర్చిన అవగాహన లేదు. ఎందువల్ల అనగా క్రీస్తు సందేశాలను అర్థం చేసికోలేరు గనుకనే బైబిల్ సత్యాల్ని తెలిసికోవాలి. అవి

ఎన్నో ప్రశ్నలకూ జవాబునిచ్చు స్వతంత్రతనిస్తుంది.

తొలి సారిగా ఆమె సాక్షి జీవితం కరపత్రాలందించుట అనుభవం గ్రహించింది. ఆ సేవకై సహకారమందించుటకు బెట్టీలు, సెల్లీలు, కలిసారు. దైవచిత్తాన్ని అన్వేషించి ప్రార్థనాపూర్వకంగా రెండు రోజులు వీధిలో వెళ్ళేవారికి ఇచ్చేవారు.

**మొదటి సేవలో అనుభవాలు :**

హోటలులో వ్యక్తులను కలియుట :

ఒక రోజు రోస్ తన స్నేహితురాలు సెల్లీతో బాగా రద్దీగా నున్న ప్రాంతాల్లో కరపత్రాలు పంచుటతో పాటు, క్రీస్తు త్వరలో వస్తున్నాడనియు, రక్షణానుభవం కల్గి, స్థిరంగా నిలిచి, క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా జీవించి రాకడలో క్రీస్తును ఎదుర్కొనుటకు సంసిద్ధంగా ఉండాలని హెచ్చరించసాగారు. అదే స్థలంలో స్థానిక హోటలులో పనిచేసే వ్యక్తి బయటకు వచ్చి "అమ్మా, మీరు క్రీస్తు తిరిగి వస్తాడని ఎలా నమ్ముచున్నారు?" అని అడిగాడు.

బైబిలులో రాకడను గూర్చిన వివరాలు నెరవేర్పు చెప్పసాగారు. మత్తయి 24:6–8, యూదులు తిరిగి వచ్చుట; దానియేలులా ప్రవచనాలు స్పష్టంగా తెలిపింది. వెంటనే కళ్ళు మూసికొని ప్రార్థించసాగింది." పరలోక మందున్న మా తండ్రీ నాకు పరిపూర్ణ జ్ఞానమియ్యండి" వెనువెంటనే అన్య భాషలతో మాట్లాడసాగింది.

**జాక్‌తో పరిచయం:**

జాక్ అనే పేరుగల హోటలు యజమాని ఎగిరి గంతులేసాడు.

"ఆహా! నీవు ఏమి చెప్తున్నావో ఆ భాష నేను అర్థం చేసికోగల్గుతున్నాను. అది సిరియన్ భాష నా స్వదేశభాష. అయ్యా, నేను మీతో ఏమని మాట్లాడానండీ" అని వినయంగా అడిగింది.

"యేసు, మెస్సయ్య త్వరలోరానైయున్నారు. నన్ను, నా ఆత్మను సిద్ధపరచుకొని రక్షణానుభవం ద్వారా దైవ భయంతో జీవించాలి అని హెచ్చరించారు. అమ్మా, నా కింకా దైవవాక్యం గూర్చి తెలిసికోవాలని ఉంది అని అన్నాడు.

రోస్ తొలిపరిచర్యలో లూదియావలె హృదయాన్ని తెరిచి, వాక్యాన్ని వెంటనే అంగీకరించిన జాక్‌ను బట్టి స్తుతించింది. నిజమే. ఎందరో వాక్యం తెలియక అర్థం కాక ఆధ్యాత్మిక ఆకలితో ఉన్నారు. ప్రభువు నిన్ను నన్ను ఆయనకై సాక్ష్యమివ్వాలని ఆశిస్తున్నారు. రోస్ లోబడింది. ప్రతి విశ్వాసి వెళ్ళండి లేదా పంపండి. వినాదాన్ని వినాలి ఆచరించాలి.



12 Grace Vijaya 5

సర్వసృష్టిని సృష్టించిన సృష్టికర్త ప్రతి జీవిని పోషిస్తున్న సంరక్షకుడు. అనామకురాలైన రోస్ ద్వారా ఆమెను క్రీస్తు నోటి బూరగా అన్యులను రక్షణపొందుటకు ఆహ్వానించుట దేవుని పరిపూర్ణ చిత్తమని ప్రోత్సాహాన్ని పొందింది.

**3వ భాష అనుభవం : యూదుని కలియుట :**

ఒక ఆదివారం మధ్యాహ్నం ఒక షాపు వద్ద ఆగి రోస్ కరపత్రాలు పంచసాగింది. ఆ ప్రాంతానికి దగ్గరగా పెరల్ మేన్ గారి (Mr. Pearl man) షాపుకు వెళ్ళాలనే ప్రేరణ కల్గింది. అతను యూదుడు. కాని క్రైస్తవుడయ్యాడు. స్వకీయులే అతనిని అంగీకరించినా ద్వేషించ సాగారు.

యోహాను 11:12, యేసు కూడా యూదుడే. క్రీస్తు స్వకీయుల దగ్గరకు వచ్చాడు. స్వకీయులతని అంగీకరించలేదు. ఆ యూదుడైన వ్యక్తి ఆప్యాయంగా రోస్ చేతిని కరచాలనంతో తాకగా. "అమ్మా కరెంట్ షాక్ తగిలినట్లుంది." అన్నాడు.

మూడవ భాష, హెబ్రీ భాష.

"అదే దేవుని శక్తి ప్రభావం" అంది రోస్ వెంటనే ఇంగ్లీషు కాక మరొక భాష మాట్లాడసాగింది. యిద్దరిలో దైవాత్మ శక్తి పెల్లుబికింది. ధారాపాతంగా మాట్లాడసాగింది. అది హెబ్రీభాష. అది అతని చిన్నతనంలో నేర్చుకున్నాడు. వెంటనే దైవ వాక్యభాగాలన్నీ వివరించింది.

అమ్మా, నీవు కీర్తనలు 121 అధ్యాయమంతా హెబ్రీ ప్రావీణ్యుడు వల్లించినట్లు నేర్పుగా చెప్పావు." అంటూ తనే మెల్లని ఆ వాక్యాల్ని కన్నీళ్ళతో కంఠతా చెప్పసాగాడు.

ఎంతో అవసరంలో నున్న వ్యక్తికి దేవుని వాక్యాన్ని ఆదరణను అందించడానికి దేవుడే హెబ్రీ భాషద్వారా రోస్ నోటితో పలికించి వుంచి ఒక ఆత్మ రక్షణకై, దైవపూరిత ప్రోత్సాహం అందించదలచి రోస్ పరిచర్యను ప్రేరేపించుట ప్రత్యేక దైవ ప్రణాళికగా గుర్తించి రోస్ స్తుతించింది. యూదుడైన వ్యక్తి పొందిన అత్యద్భుతానుభవానికై రోజాని అభినందించి దేవుని స్తుతించాడు.

**మూడవ వ్యక్తి నాల్గవ గ్రీకు భాష.**

**బిల్ కలియుట:**

ఒకరోజు రోస్ లూసెల్లీలో కరపత్రాలు పంచుచుండగా బిల్ అనే వ్యక్తి కన్పించాడు. దైవాత్మనడిపించగా అన్యభాషతో రోస్ మాట్లాడసాగింది. బిల్ ఆశ్చర్యంగా కళ్ళు విశాలమయ్యాయి.

"మా స్వంత భాష గ్రీకుభాష చక్కగా మాట్లాడగల్గుతున్నావు. నీకాభాష తెలుసా?

"ఏమోనండి. నేనేమి చెప్పాను?"

"నా గిన్నె నిండి పొర్లుచున్నది అని చెప్పావమ్మా."

అంతేనా? మరింకా ఏదైనా చెప్పనా?

చెప్పండి అని అడిగింది రోస్.

"అవునండి. దేవుని వెదకండి అప్పుడు ఆయన దొరుకుతాడు." ఎంతో ఆశ్చర్యం ఆనందంతో బిల్ కృతజ్ఞతతో సెలవు తీసుకున్నాడు. రెండు వారాల తర్వాత బిల్ కన్పించి తనకొక కలవచ్చిందని తెప్పాడు. "అమ్మా, నాకు కలలో ఒక చర్చి భవనం కన్పించింది. అందులో ఎందరో జనులున్నారు. కానుకలు పట్టు సమయంలో నా వద్దనున్న సొమ్మంతా యిచ్చేసాను." యీ వివరాలు చెప్పుచుండగా రోస్ అన్యభాషలో మరలా మాట్లాడింది.

"తమకున్నదంతా కానుకగా యిచ్చిన వారెంతో ఆనంద బరితులుగా ఉంటారు." యీ మాటలు విని ఆలోచిస్తూ తన యింటికి వెళ్ళాడు.

వెంటనే రోస్ తన జీవితాన్ని గూర్చిన ఆలోచించసాగింది. మెల్లగా ప్రార్థించసాగింది." ప్రభూ నేను కూడా నా కున్నదంతా నీకే అర్పిస్తే, నేను కూడా ఆనందంగా ఉండాలనిపిస్తుంది. ఈ పని నీ హృదయాన్ని ఆనందపరుస్తుందని అర్ధమయింది. నన్ను కూడా సర్వం సమర్పించి స్తుతించే వ్యక్తిగా, పరమానందభరితురాల్ని చేయండి" ఆమెన్.

బైబిల్‌లోని ధనవంతునితో మాట్లాడుచు, నిత్య జీవం పొందాలంటే నీ ఆస్తి అమ్మి బీదలకిమ్ము అన్నమాటకు విచారంతో వెళ్ళిన ధనవంతుడు ఆనందాన్ని పొందలేడు. ప్రతి సంఘటనను రోస్ అనుభవాలన్నీ సమీక్షిస్తే ఎన్నో క్లిష్ట సమస్యలకు పరిష్కారం ఆత్మీయ పరిపక్వత లభించుట సత్యము.

**<u>సైమన్‌ను కలియుట:</u>**

రోస్ స్నేహితురాలైన లిండాకు సైమన్ అనే మరొక స్నేహితుడుండేవాడు. రష్యాభాష యాసతో మాట్లాడేవాడు. తన అమ్మమ్మతో కలిసి జీవించేవాడు. మరొక ఊరు రావడం వల్ల ఏమీ తోచక కాలాన్ని ఎలా గడపాలా అని ఆలోచించగా, రోస్ అతని ఆమె యింటికి ఆహ్వానించింది. రోస్ సరకులన్నీ సర్దుకొని వంట ప్రారంభించింది. పాట పాడుట ఆరంభించింది. సిద్దెలో నూనిమ్ము వెలిగెదన్ సిద్దెలో నూనిమ్ము ప్రభూ అలా పాడుతూనే అన్యభాషలలో మాట్లాడసాగింది. ఒక్కక్షణంలో సైమన్ గట్టిగా ఆరిచి చెప్పాడు.

**<u>సైమన్‌ను కలియుట:</u>**

5వ భాష యిడిష్ యూదుల భాష.

"రోస్ నీవు పాడే పాట మా భాషలోనిదే. Yiddish ఇడిష్ యూదుల దీపాల పండుగలో పాడే పాట. సైమన్ వెంటనే అందంగా పాడుతూ నృత్యం చేయసాగాడు. అది చాలా ఆహ్లాదకరమైన రోజు గనుక సంబరంగా జరుపుతారు. యూదులు పాటించు ఆచారాలు పండుగల ప్రత్యేకతలన్నీ విచారించాడు. అంతా ఆనందంగా గడిపారు.



13 Grace Vijaya 5

మరొక రోజు రోస్ మేరీ అనే వనిత రోస్‌కు ఫోన్ చేసి" రోస్, మా ఆంటీ చాలా అనారోగ్యంతో బాధ పడుతుంది. ఆమెకు క్యాన్సర్ వ్యాధి. ఒక్కసారి నీవు వచ్చి ప్రార్థించగలవా? అని ప్రాధేయపడింది.

ఎలిజెబెత్తు కుటుంబాన్ని కలియుట 6వ భాష ఇటలీ భాష.

"దేవుడు స్పష్టపరచు శక్తిమంతుడే. తప్పక వస్తానని బయలుదేరింది. అది మరపురాని రోజు. బల్లమీద పాలప్యాకెట్ ఉంది. దాని మూతతీసింది. ఆ మూతపై ఏదో వ్రాయుట ఆరంభించింది. అది ఇటలీభాషలో వాస్తున్నట్లు రోస్‌కు అవగాహన కల్గింది. అది ఒక క్రొత్త అనుభవం. తనకు తెలియనిభాషతో వ్రాయిస్తున్న దేవుని నడిపింపును బట్టి దేవుని స్తుతించింది.

వెంటనే వ్యాధితో బాధపడు ఎలిజబెత్తును దర్శించింది. తనతో పాటు పాల సీసా మూతపై వ్రాసిన సందేశాన్ని పర్సులో భద్రపరచింది. ఎలిజబెత్ భర్తకు ఆ మూతపై వ్రాసిన భాష తెలుస్తుందేమో సంప్రతించింది.

ఆహా! ఇది ఇటీలియన్ భాష నాకు తెలుసు. దీని భావం కూడా పూర్తిగా నా కర్ధమయింది.

మొదటి వరుసలో వ్రాసిన మాటల భావమేమనగా, "యేసు మేఘాలపై వస్తున్నారు." ఆ తరువాత పదాలు నా కర్ధం కాలేదు. రోస్ కాస్త దిగులుపడింది. ఆ మాటలు దేవుని పరిశుద్ధాత్మ నడిపింపుతో వ్రాసిన మాటలే కదా! ఎలిజబెత్ భర్త ఆమితాశ్చర్యంతో "రోస్, అద్భుతమైన అనుభవం. నేను ఈ సందేశాన్ని పూర్తిగా నమ్ముతున్నాను. నిన్ను నేను నమ్ముతున్నాను." అన్నాడు. వెంటనే, వారి తోటలో పండిన టమోటా పండ్లు రోస్ కందించాడు. రోస్ తను వ్రాసిన మాటల్లో రెండవ భాగం గూర్చి దిగాలుగా ఉండి విడ్కోలు తీసికొంది.

ఆ తర్వాత రోజు రోస్ మేరి వెంటనే కంగారుగా ఫోను చేసింది. "పాల సీసా మూతపై వ్రాయబడిన రెండవ మాట అర్ధము కేస్‌కెట్ (Casket) సమాధి పెట్టె. తీరిగ్గా ఎలిజబెత్ భర్త ఆలోచించి గ్రహించిన సత్యం. కేస్‌కెట్ మాట అనగా మరణాన్ని సూచించేదని తెలిసి కాస్త చింతించారు. దేవుని మార్గాలు నిర్ణయాలు మనవి కావు. దేవుని ప్రేమ కార్యాలు అర్ధం చేసుకోలేము. ఒక పాస్టర్ గారు సందేశములో రోస్ గ్రహించిన దైవ వాక్యభాగాలు. సైతాను కూడా తప్పుగా నడిపిస్తాడు. పరిశుద్ధాత్మతో మాట్లాడినా, వ్రాసినా కొన్ని సార్లు తప్పిపోవచ్చు. సైతాను దేవుని బిడ్డలను అనుకరిస్తుంది. ఆత్మలను పరిశీలించుట అవసరం. 1 యోహాను 4:1-3 ఏ ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనది కాదు. దీనిని బట్టియే దేవుని ఆత్మను మీరెరుగుదురు.

ఎఫెసి 6:13, ప్రతిదినము పరిశుద్ధపరచుకోవాలి. సర్వాంగ కవచాన్ని ధరించాలి. ప్రతి పాపాన్ని ఒప్పుకోవాలి. మెళకువగా నుండాలి. పరిశుద్ధాత్మ పూర్ణులుగా నుండాలి.

శుద్ధాత్మపూర్ణులుగా ధైర్యంగా వాక్యంతోనే సైతాను నెదుర్కోవాలి. రోస్ ధ్యానించే వాక్యాలలో కొన్ని చాలా గుర్తుంచుకుని నిజజీవితంలో అన్వయించుకొనుట ప్రత్యేకత.

1 యోహాను 1:8,9, క్రీస్తు రక్తంలో శక్తి ఉంది. పాపం కడిగివేయు ప్రభావముంది. మన జీవితాలను పవిత్రతతో నింపుకొని నిరీక్షణతో బలహీనులను ధైర్యపర్చి సడలిన మోకాళ్ళు బలపర్చి క్రీస్తు చెంతకు చేర్చాలి. నిత్య నరకాగ్నికర్హులైన వారిని అగ్నిలో లాగినట్లు లేపి క్రీస్తుతో సమాధానపర్చాలి. అదే రోస్ కర్తవ్యం. ఆమె స్ఫూర్తి. ప్రతి క్రైస్తవ విశ్వాసికి గురియై నడిపించాలి.

సామెతలు 16:9, రోస్ ఒక ఆదివార సమయంలో దైవ వాక్య భాగం జ్ఞాపకమొచ్చింది. "ఒకడు తాను చేయబోవునది హృదయంలో యోచించుకొనును. యెహోవా వాని నడతను స్థిరపరచును.

రోస్ కర్తవ్యమదియే. ఆమె నడతను స్థిరపరచువాడు. " నా ఆలోచనకర్తయగు దేవుని స్తుతిస్తాను." అని కీర్తిస్తుంది. రోజాకు ఒకరోజు ఆస్పత్రి పరిచర్య కార్యక్రమం చాలా ప్రాముఖ్యంగా తోచింది. భర్త చాలా సార్లు ఆమెతో సేవకురావడానికి వెనుదీస్తాడు. ఆమె ప్రోద్భలంతో కలిసి వెళ్ళారు. రోస్ ఎప్పుడు ఖాళీచేతులతో వెళ్ళదు. తన చేతి సంచిలో కరపత్రాలన్నీ భద్రపర్చుకుంటుంది. రోస్ క్రీస్తు సాక్షిగా తన పనిలో ప్రత్యేకత ఏమనగా అనామకులను దర్శించి, వారికి ప్రార్ధనా సహకారాన్నందించుట, అభాగ్యులనాదరించుట, ఆస్పత్రిలో పడకపై రోగులు విభిన్న బాధలలో నిరాశతో నీర్సంగా కృంగినవారై యుంటారు. వారిని ఆప్యాయంగా పలుకరించగానే ఎంతో ఊరట కల్గుతుంది.

రోస్ ఒక రోగిని చేరింది. గాలితిత్తి ఆపరేషన్‌కై వేచియున్న ఒక ముదుసలిని కలిసారు. "రోస్ వారిని చూచి ప్రార్ధించమంటారా?" అని అడిగింది.

"మంచిదమ్మా, ప్రార్ధించండి" అన్నాడు.

**మరియట్టాను కలియుట :**

అదే వరుసలో ప్రక్కగా మంచంపై నున్న మరియట్టా అనే స్త్రీ వెంటనే " మీ పేరు రోస్, ఔనా? నేను మీ స్నేహితురాలు హిల్డాకు బాగా తెలుసునండి" అని తెల్పింది. ఎంతో కుతూహలంతో రోస్‌ను చూచిన ఆనందంతో చెప్పసాగింది.

"రోస్ నేను చాలా బాధలో ఉన్నాను. మూడువారాలనుండి ఎవరైనా వచ్చి నా కోసం ప్రార్ధిస్తారేమోనని కనిపెడ్తూ దేవుని ప్రాధేయపడుచున్నాను. అన్నం ఏమాత్రం అరగదు. డాక్టర్లకు రోగకారణాలు తెలియుట లేదు. రోస్, మిమ్ములను చూడగానే గొప్ప కాంతి మీ చుట్టూ ఆవరించి ఉండగా గమనించి, తప్పక హిల్డా చెప్పిన రోస్ మీరేనని తలంచాను.

మార్కు 16:17,18, "నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు. క్రొత్త భాషలు మాట్లాడుదురు. పాములను ఎత్తిపట్టుకొందురు. మరణకరమైన దేది త్రాగినను అది వారికి





హాని చేయదు. రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురు."

రోస్ జీవితంలో ఈ వాక్యము సార్ధకమైనది. క్రొత్తభాషలు మాట్లాడుట, యేసు నామమున ప్రార్ధన చేయుట ఈ రెండింటి ద్వారా తన జీవితం ప్రభావితమైనది. దేవుని చిత్తము సంపూర్ణంగా గ్రహించి సేవ ఆరంభించుట రోస్ ప్రత్యేకత. అట్టి సేవలో ఫలితాలు రోస్ స్పష్టంగా చూడగల్గేది. ప్రభువు ఆస్పత్రి దర్శించాలని ప్రేరణ యిచ్చినప్పుడు రోస్ ఏనాడూ ముందు జరిగే విషయాలేమీ అర్ధము కావు. గాని పరిచర్యలో పాల్గొనిన వెంటనే ఆహా! దీనికై నన్ను పంపారా? అని తలస్తూ స్తుతించేది.

మరియట్టా పరిస్థితి తనకు బాధ్యతగా ప్రార్ధించుటే కాక సంఘములో సభ్యులకీ ప్రార్ధనాంశము నిచ్చి కలిసి ప్రార్ధించేవారు. రోస్ ప్రార్ధనా జీవితంలో నేర్చుకోగల అమూల్య పాఠమిదే. దేవుని చిత్తాన్ని ప్రతిదినం స్పష్టంగా కనుగొనుట, ప్రార్ధన ద్వారా యిచ్చిన ప్రేరణతో సేవ కొనసాగించుట, ఆ భారాన్ని సంఘంలో పంచుకొని ప్రార్ధించుట వేచియుండుట. ప్రార్ధనా జవాబుకై స్తుతించుట యాయీరుకుమార్తె మరణస్థితి నుండి క్రీస్తు పరిచర్య ద్వారా స్వస్థత పొందినట్లుగా, మరియట్టా సంఘం అత్యాసక్తితో ప్రార్ధించిన ఘడియలోనే గణనీయమైన మార్పుతో లేచి కూర్చుంది. మూర్ఛవంటి కదలిక కల్గిందట. ఆకలి పుట్టింది. పూర్తి రోగనివారణ పొంది దేవుని ఘనపర్చింది. ఆ తర్వాత మరియట్టా రోజాకు కృతజ్ఞత తెల్పుతూ" రోస్, దేవుడు నిన్ను సమృద్ధిగా వాడుకోవాలని ప్రార్ధిస్తున్నాను. అనామకుల కొరకు నీ అమూల్య సేవలందించి, వారికై కన్నీటితో భారంతో ప్రార్ధించుటవల్ల ఆ ఆస్పత్రిలో నాతోటి రోగుల స్వస్థచిత్తులై ఆనందంగా తమ యిల్లు చేరారు. దీనిని బట్టి నాకు తెలిసిన సత్యమేమనగా, నీవు దేవునిచే ఏర్పర్చబడిన ప్రత్యేక పాత్రవు. నీ కనేక కార్యక్రమాలుండవచ్చు. ఎన్నడూ, ఆస్పత్రి పరిచర్యను మర్చిపోవద్దు. అది చాలా ఆదరణ కల్గించే గొప్ప పరిచర్య సుమా" అంటూ మంచి ప్రోత్సాహాన్నిచ్చింది. వెంటనే రోస్‌కు యిర్మియాలో వాక్యం జ్ఞాపకమొచ్చింది.

యిర్మియా 33:3.

నాకు మొఱ్ఱపెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులును, గూఢమైన సంగతులను నీకు తెలియజేసెదను.

దేవునికి మొఱ్ఱపెట్టుట నేర్చుకొనిన రోస్ నిగూఢ సత్యాలు గ్రహింపలేనివి. గ్రహించు కృపకై ఆనందించి దేవుని స్తుతించింది.

1 సమూయేలు 15:22, తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు ఒకడు దహన బలులను, బలులు అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము. బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుటకంటే మాట వినుటయు శ్రేష్ఠము.

రోస్ మరియట్టా స్వస్థత చూచిన తర్వాత, దేవుని స్వరానికి ప్రధాన్యత నిచ్చి విధేయత

చూపి, అప్రమత్తతతో రోగులను దర్శించిన ఫలితాన్ని స్పష్టంగా చూచి విధేయత విశ్వాసికి అత్యవసరమని గ్రహించింది.

సామెతలు 3:5, నీ స్వబుద్ధిని ఆధారము చేసికోరాదు. నీ పూర్ణ హృదయముతో దేవునిపై నమ్మకముంచాలి. అప్పుడే నీ త్రోవసరాళమగును. రోస్ తన జీవితంలో చేసింది ఒక్కటే, దేవుడు తనకు చెప్పిన పని అర్థం కాకపోయినా పూర్తి విధేయతతో చేసింది.

**చార్లెస్‌ను కలియుట :**

ఒకరోజు రోస్ తన పరిచర్యలో ఒక ఆర్మీ ఆఫీసరిగారి భార్యను కలిసింది. ఆమె ఐదు మంది బిడ్డలకు తల్లి. అనారోగ్య పరిస్థితుల్లో శస్త్ర చికిత్సకై వేచియుంది. ఆమెది ఈ ప్రాంతం కాదు. అత్తగారి ప్రాంతమైన పిట్స్ బర్గ్ చేరింది. ఒకరోజు ఆమె అత్తగారింట్లో నున్న రోజుల్లో, రోస్ తన స్త్రీల సమాజపు వారందరినీ ఆరవ గృహకూడిక ఆ యింట్లో జరపాలని ఆశించారు.

అందరూ సహకరించి ఏక మనస్సుతో ప్రార్థించగా ఆమె లేచి కూర్చుని పేతురత్త జ్వర తీవ్రత బాగుపడిన వెంటనే పరిచర్య చేయసాగింది. అలాగే యింటి పనులలో సహకరించింది. ప్రార్థించిన బృందమంతా ఈ గొప్ప అద్భుతాన్ని బట్టి దేవుని ఘనపర్చి స్తుతించారు.

ఈ స్వస్థత చార్లెస్‌ను ధైర్యపర్చగా, ఆమె అకస్మాత్తుగా తన కుటుంబంలో ఒక బిడ్డ కారు ప్రమాధానికి గురై మరణించగా ఆమె ఆ గాయాన్ని ధైర్యంగా ఎదుర్కొని గాయాల్ని మాన్పగల దేవునిని నిబ్బరంగా ఆశ్రయించుటను చూచి రోస్ ఆనందించింది. రోస్ తన దినచర్యలో జరిగే ఆసక్తికరమైన జవాబుల పట్టీ ఒక పచ్చని పుస్తకములో వ్రాయుట పరిపాటి. ఆ పుస్తకంలో చార్లెస్ స్వస్థత అని వ్రాసింది. ఒక రోజు అకస్మాత్తుగా చార్లెస్ రోస్‌ను కలిసింది.

ఆమె సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా కన్పించగానే రోస్ ఆశ్చర్యపడింది. వెంటనే రోస్ "చూడు చార్లెస్, నిన్ను ఏదో ప్రత్యేక ఉద్దేశ్యముతోనే మరణంనుండి లేవనెత్తారు. "దేవుని స్తుతించి సేవించుటలో జాప్యం చేయకు" అని రోస్ ప్రత్యేకంగా హెచ్చరించింది. ఉపకారిగా నుండుట ఒక వరం. ప్రోత్సాహాన్నిచ్చే స్నేహితునిగా నుండుట కూడా వరమే చిన్న పనులే దేవుడు మెచ్చే పెద్ద పనులకై నియమించే నమ్మకాన్నిస్తాయి.

ఒక రోజు రోస్ తన భర్తను తనతో రమ్మంది. అకస్మాత్తుగా ఏమిటీ ప్రయాణమని విసుక్కున్నాడు ఎమిల్.

"ప్రభువు ప్రేరణ ద్వారా ఈ రోజు శవపేటికనుంచే ఫ్యూనరల్ హోమ్‌లో అవసరమైన వ్యక్తులను కలిసికోవాలనే ప్రభువు చిత్తముగా గ్రహించాను." ఈ మాటలకు ఎమిల్ ఆశ్చర్యపడి అసలు దేవుని చిత్తంలో రోస్ ఏం చేస్తుందో చూడాలని బయలుదేరాడు.



15 Grace Vijaya 5

**హెన్రీని కలియుట:**

రోస్ స్నేహితుడు హెన్రీ కలిసాడు. ఆనందంగా అతని సాక్ష్యాన్ని వినిపించాడు.

"హెన్రీ ఒక క్యాన్సర్ రోగి. గాలిబ్లాడరులో కణితలు ఆపరేషను చేసి తీసివేయగల్గినవి చిన్నవి మాత్రమే. ఒక పెద్ద కణిత బేస్ బాలంత ఆకృతిలో బ్లాడరుకు ఆనుకొని ఉంది.

ఆ కఠినమైన ఆపరేషను చేయాలంటే 9 గం॥ వ్యవధి కావాలి. ప్రమాదకరమని భావించారు. వారికి తెలిసిన తొమ్మిది సంఘస్తులను ప్రార్థించమని అర్థించారు. ఒక రోజు నీర్సంగా ఉన్న హెన్రీ మౌనంగా రోదిస్తూ ప్రార్థించాడు.

అదే సమయంలో సరిగ్గా ఒక అందమైన తెల్ల పావురము ఆ గదిపై నిలిచింది. హెన్రీ పైగా ఎగిరి క్రమేణా దూరమైంది. ఆ క్షణంలో వింతైన శాంతి తన శరీరమంతా ఆవరించింది. ఆ సాయంత్రం అతని భార్య రాగానే తన అనుభవాన్ని తెల్పాడు.

"హనీ, నా వ్యాధి గూర్చి ఏనాడూ చింతించవద్దు. దేవుడే నా గూర్చి శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ సంఘటన తర్వాత డాక్టర్ పరీక్షా ఫలితాలు ఎంతో అద్భుతంగా కనుగొన్నారు.

ఆనుకొని బాధించిన బ్లాడరు గోడలకు అంటిపెట్టుకొన్న కణిత అదే ఊడిపోయి రాలిపోయింది. యిక ఆ కణిత బ్లాడరు నుండి తీయుట ఆపిల్‌పండు కోయునంత సులువని తెల్పారు. దివ్యంగా పూర్తి చేసిన ఆపరేషన్ హెన్రీకి సంపూర్ణ స్వస్థతనిచ్చింది. ఆ తర్వాత పరీక్షలలో క్యాన్సర్ ఛాయలే లేవు. దేవుని శక్తి ప్రభావం విడుదలైనచో వింత అద్భుతాలు జరుగునని హెన్రీ ప్రార్థనా జీవితంలో గ్రహించి సాక్ష్యమిచ్చారు.

**దోరతి :**

రోస్ ఆ తర్వాత దోరతినికలిసింది. రోస్ అప్పటికే దేవుని కృపలో ఆధ్యాత్మికంగా ఎదుగుచూ, సహ విశ్వాసుల సహవాస సంపదతో వారందరూ కలిసి అవసరాల కొరకు వ్యాధులు, వివిధసమస్యలకై ప్రార్థించసాగారు. అతి శ్రేష్టమైన అనుభవాలలో రోస్ బృందం పాడుపాటలు. అందు భావాలు. "ప్రభూ నన్ను క్రిందికి వంచి, తగ్గింపుతో జీవించు విధేయత నేర్పండి. ఆ వంగిన భంగిమ క్రీస్తు పాదాలను తాకాలి. ఈ రోస్ అనుభవంలో పాపులు విమోచింపబడగలరు. క్రీస్తు తన ప్రాణాలనిచ్చి రక్షించిన రూపప్రత్యక్షత నూతనంగా లభిస్తుంది.

పరిశుద్ధాత్ముడు వారిలో బలీయమైన ఒప్పుదల కల్గించగా, కృప ద్వారా ఉజ్జీవంగల విజ్ఞాపన ప్రార్థనలు అత్యంత ఆసక్తికరంగా చేయసాగారు.

మత్తయి 18:19,20. యిద్దరు ఏకీభవించి ప్రార్థిస్తే, వారికి దొరుకుతుంది. ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుంటే అక్కడ ఉంటానని క్రీస్తు చెప్పారు.

రోస్ తన స్థానిక సంఘనియమాల్లో ఉజ్జీవము గూర్చిన నాలుగు శరతులను

గౌరవించిపాటించేది.

1. గత పాపాలు ఒప్పుకోవాలి.
2. సందేహాలు పరిహరించుకోవాలి.
3. పరిశుద్ధాత్మ చెప్పింది పాటించాలి.
4. తోటి వారు విరోధమైనా సరే, దేవుని మాత్రం దుఃఖపరచరాదు.
5. ప్రతిచోటా క్రీస్తు కొరకు సాక్షిగా నిలవాలి.

ఆయనను కీర్తిస్తూ శుద్ధ హృదయంతో ఎల్ల సమయాల్లో పవిత్రత కాపాడుతూ బ్రతకాలి. యిది ప్రతి విశ్వాసి కనీస కర్తవ్యముగా గుర్తించి సహవాసంలో ఎడతెగక ఉండాలి.

ఒకసారి రోస్ ఒంటరిగా ప్రార్థిస్తూ వుండగా, మరొక సహవాసితో కలిసి ప్రార్థించాలని ఆశించింది.

తనకిష్టమైన ప్రార్ధనా సహవాసి డోరతిగా గుర్తించింది. ఆమె వస్తే ఎంత బాగుంటుంది. అని ఆలోచించింది. అంతే, డోరతి ఎదురుగా కన్పించింది. అరె! నీవెలా వచ్చావు? యిప్పుడే నిన్ను తలంచుకున్నాను సుమా! అని రోస్ ఆశ్చర్యపడింది.

"ఈ రోజు కూరగాయలు కొనుక్కొని వస్తూ ఉండగా దేవుని మెల్లని స్వరం విన్న భావం." నీవు వెంటనే రోస్‌నుదర్శించు" వెంటనే ఆ పిలుపును పట్టించుకోలేదు. "డోరతీ, ఎటు వెళ్ళకు రోస్ యింటికి వెళ్ళాలి." ఇక ఆ ప్రభోదాన్ని వ్యతిరేకించలేక, లోబడి బ్రిడ్జిమీదున్న కారు వెనక్కు మరల్చి, రోస్ నీ దగ్గరకు రాగల్గాను."

దేవుని నడిపింపు ఎంత స్పష్టంగా వుంటుందో రోస్ తెలిసికొని డోరతితో కలిసి స్తుతించింది. రోస్‌కు వీడ్కోలు చెప్పుచున్న డోరతితో

"డోరతీ, ప్రభువు చిత్తమైతే డోరతీ, నీతో కలిసి ప్రార్థించాలని దేవుని కోరగా, జవాబుగా నీవు వచ్చావు.

యోహాను 15:7, ప్రతి స్వల్ప విషయాల కోసం ప్రార్థించగా జవాబు అందుకున్న రోస్ డోరతీతో కలిసి చక్కని వాక్య పరిచర్య తన యింటిలో ఆరంభించి ప్రార్ధన, వాక్యం సమృద్ధిగా తనతోటి వారికి అందించాలని ఆశించారు. ఒక రోజు డోరతి అసలు పేరు ఎస్తేరు అని చెప్పింది. వెంటనే రోస్‌కు ప్రవచన వాక్యం వెలువడింది.

"నీవు సరిగ్గా తెల్పావు. నీవు ఎస్తేరువలె నిజముగా విజ్ఞాపనకర్తవు. డోరతి చెప్పసాగింది.

"నేను పుట్టినప్పుడు అమ్మ నాకు డోరతి అని పేరు చెప్పగా అమ్మమ్మ అలా కాదు ఎస్తేరు అని పెట్టాలి అంది. ఒక రోజు నా పుట్టుక తారీఖుగల పేపరులో నా పేరు డోరతి, ఎస్తేరుగా నమోదయింది. మా అమ్మమ్మగారికి దేవుని ప్రభోదముండుట వల్ల నీకీ పేరు పెట్టారు.

ఎస్తేరు 4:14, సరిగ్గా ఎస్తేరును పెంచిన పెద్దాయన సవాలు చేసినట్లే ఆమె నిలిచి





తన స్వకీయులను రక్షించుకున్న ఎస్తేరు జీవితము డోరతికి స్ఫూర్తి. డోరతి నేటికి ప్రసంగిస్తూ, బోధిస్తూ అనేకులను సంప్రదిస్తూ విజ్ఞాపనచేస్తూ ఇతరులకు ప్రయోజనకరంగా జీవిస్తూ క్రీస్తుకు సాక్షిగా వుంది. రోస్ యింటిలో ప్రార్థనా గుంపు అభివృద్ధి చెందసాగింది. దానిని ఒక మందిరముగా మలచాలని తలంచింది. అదే రోజు స్థానిక పాస్టరు గారు కీనర్‌గారు ఆమెతో సంప్రతించారు.

"అమ్మా, రోస్, మేమొక మందిరాన్ని నీ యింటికి సమీపంలో నిర్మించాలని తలస్తున్నాము." "అద్భుతంగా ఉన్నదండీ, యిదే అంశము కొరకు నేను ప్రార్థిస్తున్నాను. యిదే దీనికి జవాబు." అంది. ఊహించని రీతిలో వెను వెంటనే చిన్న బిల్డింగ్ అద్దెకు తీసుకొని మందిరాన్ని ఆరంభించారు. పరిశుద్ధాత్ముడు గొప్ప కార్యాలు చేయసాగారు. ఆత్మీయ ఆకలిగల అనేకులు సంఘానికి చేర్చబడ్డారు.

**రోస్ ఎడ్‌స్మిత్‌ను కలియుట:**

ఒకరోజు అరాధనా సమయంలో స్థానిక కంట్రాక్టర్ గారైన స్మిత్ గార్కి క్రొత్త మందిరాన్ని గూర్చి దర్శనము కల్గింది. వాళ్ళ చిన్న బాబు ఆడుకునే ఒక యింటి నిర్మాణము నమోనా ఆధారంగా చర్చి నిర్మాణానికి ప్లాను అందంగా గీచారు. క్రొత్త చర్చి నిర్మాణము వారి ప్రణాళికలో క్రొత్త అందాలతో మెరుగులు దిద్దుకుంది. స్వయంగా సంఘస్తుల కృషితో అతి వైభవంగా ఆలయ నిర్మాణము ముగిసింది.

సంఘ సభ్యులంతా అత్యానందభరితులై అనేక కార్యక్రమాలు వారికి దేవుడిచ్చిన తలాంతుల మేరకు దైవ సేవలో వినియోగించసాగారు. విభిన్న ప్రాంతాలకు మిషనెరీ సేవకై ప్రోత్సహించబడ్డారు. రోస్ తలంపులలో దైవ వాక్యం మెదిలింది. యిద్దరు ముగ్గురున్న చోట దేవుడుంటారు. జవాబు లభిస్తుంది.

రోస్ వివిధ ప్రాంతాలలో సేవ చేయాలనే కాంక్ష కల్గింది. తనతో సహకరించి కారు కూడా నడిపించే స్నేహితురాలికై ప్రార్థించింది.

**రోస్ కలిసిన షెర్లీ:**

పిట్స్ బర్గ్ ప్రాంతంలో బిల్లీగ్రెహం గారి మీటింగ్‌ల కోసం ప్రయత్నాలు జరిగే రోజుల్లో, నశించు ఆత్మలకై ఆవేదనతో ప్రార్థించసాగింది. అదే రోజుల్లో షెర్లీ అనే ప్రముఖ వ్యక్తితో పరిచయమేర్పడింది.

**ప్రార్థనా గుంపు ప్రార్థనా ఫలితాలు:**

చాలా శక్తివంతమైన ఫలితాలనందించాయి. ఉపవాస ప్రార్థనలఫలితాన్ని స్పష్టంగా గమనించారు. దేవుడెప్పుడూ జవాబులిచ్చి స్వస్థతలు పొందుట, పరిశుద్ధాత్మాభిషేకము పొందారు.

షెర్లీ హృదయంలో ఒక కోరిక ఉండేదట. ఎలాగైనా రోజాతో కలిసి అనామకులైన

వారిని, అస్వస్థతతో తీవ్రంగా బాధపడే ఒంటరి అభాగ్యులుగల ప్రాంతాలలో రోగులను దర్శించి కరపత్రాలు పంచి ప్రార్థించి ప్రేమ చూపాలనే కోరిక వుండేదట.

తెలియని రీతిగా రోజాతో పరిచయం చాలా ఆనందాన్ని తృప్తిని యిచ్చాయి. రోస్ ఆలోచించే తీరులోనే తన ప్రాణ స్నేహితులైన షెర్లీ ఆలోచించడం చాలా అభినందనీయం. యిద్దరి హృదయవేదన, నశించు ఆత్మలను గూర్చిన తపన ఒక్కటే. తెలియని క్రొత్తవారికి క్రీస్తు ప్రేమ చాటు అభిలాషతో యిద్దరు కలిసి దైవ సేవార్ధం వివిధ ప్రాంతాలకు వెళ్లి సువార్త నందిస్తూ అవసరతలో నున్న వారికోసం విరామ సమయాల్లో ప్రార్థిస్తూ గడిపేవారు.

షెర్లీకి ఆరోగ్యం సరైనది కాదు. మూత్రపిండాలలో రాళ్ళుండుట వల్ల బాల్యంలో ఆస్పత్రి పాలయింది. ఆమె తినే ఆహార పదార్థాలవల్ల రాళ్ళు ఏర్పడి బాధించేవి.

గర్భవతిగా మూడు పర్యాయాలు కూడా ఈ పరిస్థితి ఎదుర్కొంది.

ఒకసారి తమకుమార్తె టెర్రీకి పెద్దకణితి ఏర్పడి ఆపరేషన్ అవసరము కల్గింది. షెర్లీ ప్రార్థించింది. దేవుని అద్భుతానికి వేచియుంది. ఒక రోజు ఆరాధన తర్వాత వ్యాధిగ్రస్తులు స్వస్థతకై వేదికపైకి రావలసిందిగా ఆహ్వానించారు. షెర్లీ, టెర్రీని తీసికొని స్వస్థతకై వేదిక చేరింది. ఆ మరుసటి రోజే స్నానం చేసే సమయంలో మోచేతి పైభాగంలో అసహ్యంగా వ్రేలాడే కణితి మాయమయింది.

టెర్రీ వెంటనే"అమ్మా, అద్భుతంగా యేసునన్ను బాగుచేసారమ్మా" అని చెప్పింది. మత్తయి 17:20.

ఆవగింజంత విశ్వాసాన్ని కల్గియుంటే సమస్యలకు జవాబుంటుందని క్రీస్తు చెప్పారు. షెర్లీ విశ్వాసంతో చేసిన ప్రార్థనకు అద్భుత జవాబువల్ల ఆమె విశ్వాసంలో మరొక మెట్టు నధిరోహించింది.

ఒక రోజు కుమారి కాథరిన్ కౌల్‌మన్ మీటింగులు ఉజ్జీవంగా వుంటాయని రోస్ చాలా యిష్టపడేది. రోస్ ఆ మీటింగులో "ఆమె" మూత్రపిండ వ్యాధిగల వారు స్వస్థత పొందుతున్నారు." యేసు నామమున విశ్వాసముంచిన వారికి స్వస్థత ఉంది." అన్నారు.

ఆ బోధకురాలు వేదిక దిగి క్రిందికి చేరి షెర్లీని ముట్టగానే దేవుని శక్తిగల ఆత్మ శరీరమంతా ఆవరించింది. వెచ్చని ఆవిర్ల ప్రభావంతో శరీరమంతా జ్వరం తగిలినట్లు వెచ్చబడింది. దూతల సమూహం ఆమెను ఆవరించిన భావం కల్గింది. కొన్ని నెలలవరకు ఆ భక్తి భావం ఆ వెచ్చని అనుభూతి ఆమెను వదలలేదు. ఆ రోజు మొదలు ఏ బాధ షెర్లీదరి చేరలేదు.

ఆ అద్భుతానుభవం ఆమెను తన చిన్న కుమార్తె కిమ్‌తో కలిసి నాట్యమాడి సంగీతాలు పాడుచూ ఆనందించింది.

మరణపు అంచులు తాకిన షెర్లీని ప్రభువు బాగు చేసారు. ఆమె ఆసక్తితో దైవ కార్యక్రమాలు కొనసాగించింది.





షెర్లీ సంపాదనకై సరియైన ఉద్యోగము లేదు. రోస్, ఆమె అక్కగారి కుమార్తె కారల్ ఆఫీసులో సెక్రటరీ కావలసి ఉందని చెప్పగా షెర్లీ అనే స్నేహితురాలిని పనిలో చేర్చుకోమని సిఫారసు చేసింది. షెర్లీకిదొక అద్భుత సహాయం. యీ అనుబంధం వల్ల రోస్ విదేశీసేవకు తోడుగా షెర్లీ సహకరించడం దేవుని కృపగా తలంచారు. వీరిద్దరూ కలిసి ఐరోపా, ఇశ్రాయేలు చైనా, ప్రయాణించి క్రీస్తుకు సాక్షులుగా గొప్ప సేవ చేసారు.

పరిశుద్ధాత్మ ప్రేరణతో నడిచే వ్యక్తులుగా అనేక ఆత్మలను ప్రభువు వారి సేవలో సంప్రతించి బోధించి అనుభవాలు సాక్ష్యమిచ్చే కృపనిచ్చారు.

కీర్తనలు 100లో

సహోదరులు ఐక్యత కలిగి యుండుట ఎంత మనోహరమో అనుభవించారు. ఎంతో సన్నిహితంగా హృదయానుసారంగా మెలిగే వీరి ప్రేమ దావీదు యోనాతాను ప్రేమ వంటిదిగా గ్రహించగలము. వీరు పరస్పర ప్రేమను అనుభవిస్తూ ఆ ప్రేమకై దేవుని స్తుతించి ఘనపర్చారు.

## రోజా కలిసిన వ్యక్తి చోగారు, కోరియా భాష వాడుట

ఒకరోజు రోస్ తన కుమారుడైన రోరిల్‌తో కలిసి కూర్చుని ముచ్చటిస్తుండగా కుమారుడు అకస్మాత్తుగా తల్లితో చెప్పాడు." అమ్మా, ఏదో వింత సంఘటన జరుగుతుందనిపిస్తుంది."

అసలా రోజు ఏం జరుగుతుందనిపిస్తుంది."

అసలా రోజు ఏంజరిగిందనగా జోన్ అనే రోస్ స్నేహితురాలు ఆమె కుమార్తె కిమ్‌తో యింటికి వచ్చింది.

"రోస్, ఈ రోజు నాతో ఓక్‌లాండ్ వస్తావా?" సరేనని రోస్ అంగీకరించి వస్త్రాలు మార్చుకోవడానికి కొంత వ్యవధి కావాలని అడిగింది.

సోన్‌కు అసలు తాపత్రయమేమనగా ఆమెకు మరొక స్నేహితురాలు మారియా ఓక్ ల్యాండ్‌లోనే ఉంటుంది. వారంతా కలిసి మారియా యిల్లు చేరారు. తీరా మారియా లేదుగాని ఆ యింటి తలుపు తట్టగా ఒక క్రొత్త వ్యక్తి కొరియా భాషలో మాట్లాడ సాగాడు. రోస్ ఆ మాటలు వినగానే అన్యభాషలైన కొరియాలో రోస్ మాట్లాడసాగింది. "అమ్మా, మీరెవరో గాని, స్వచ్ఛమైన కొరియా భాషలో మీరు మాట్లాడుచున్నారు. అంతేకాదు.

దేవుని సన్నిధిలో నిలుచుట అద్భుతమైన అనుభవం అంటున్నారు. మీకీభాష ఎలా తెలుసు? రోస్ తన అనుభవాన్ని వివరించింది.

"అయ్యా, నాకు కొరియా భాష తెలియదు. యీ రీతిగా మాట్లాడిన దేవుని ప్రత్యేక వరమే."

"అమ్మా, మీరు దేవుడిచ్చిన భాష మాట్లాడుట నాకు ఆశ్చర్యంగా ఉంది. దీని వివరాలు నాకింకా తెలిసికోవాలని ఉంది. లోనికి రండి. "అంటూ ఆహ్వానించాడు. లోనికి

వచ్చాక కొరియా భాషలోనె రోస్ దైవ సందేశాన్నందించింది.

“దేవుడొక్కడే పాపుల కొరకై తన ప్రియకుమారుని పంపారు. అందరూ పాపంచేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోతున్నారు. మనందరి పాపాలకు పరిహారం చెల్లించాడు. రక్త ప్రోక్షణ లేనిదే పాపక్షమాపణ లేదు. “ఇదిగో, చోతో మాట్లాడుచున్నాను. నీవు చాలా తలబిరుసు వ్యక్తివి. నీలో చాలా వినయంకావాలి.” ఈ మాటలువిన్న చోగారు ఖిన్నుడయ్యాడు. చాలా అసహనంగా కదిలాడు. వెంటనే రోస్ మరలా మాట్లాడింది.

దయతో మీరు సిగరెట్లు, త్రాగుడు మానాలి. అవినీతికి దూరంగా ఉండాలి. మనలో అపవిత్రత చోటుచేసికోరాదు.” రోస్ యీ సందేశము, హెచ్చరిక ఈ మాటలన్నీ కొరియా భాషలోనే చెప్పసాగింది.

రోస్ నిజంగా దేవుడు వాడుకునే బలమైన సాధనమనే నిరూపణకీ సందేశము వెన్నెముక వంటి బలమైన శక్తిగలది. మనుష్యులందరూ మారుమనస్సు పొందాలనే దృష్టితో పశ్చాత్తాపపడుటకు విభిన్నసాధనాలు దేవుడుపయోగిస్తారు. వ్యాధి, బాధలు, విమర్శలు అపజయాలు, అపనమ్మకము, మనుష్యులు దూరమగుట, తృణీకరించుట మరణము, సుబోధలు, ప్రసంగాలు హెచ్చరికలు, చివరకు పేతురును హెచ్చరించిన కోడి కూత వరకు దేవుని ప్రణాళికలో భాగమే. మన ఆత్మీయ నేత్రాలు తెరిచి చూస్తే దుష్టుల ఆలోచన చొప్పున నడువక ఎల్లవేళలా దైవ ధ్యానం ద్వారానే అర్థం కాగలదు. ఈ వివరాలన్నీ బోధిస్తూ సందేశానంతరము. రోజా శ్రావ్యంగా పాటపాడసాగింది. శాస్త్రీయంగా నృత్యం చేయగా చుట్టూ వారంతా ఆశ్చర్యంగా చూచారు.

అంతలో మారియా. కన్పించింది. అంటూ కిమ్ తెల్పగా మారియా బైబిల్ ఆధారంగా కొరియాలో మాట్లాడిందా లేదా అని లేఖనాలు తెరిచిచూడసాగారు. 200 సం॥ల క్రితం మేడగదిలో అపొస్తులుండగా పెంతెకోస్తు పండుగ రోజు జరిగిన అనుభవమిదే. రోస్ దాదాపు మూడుగంటలు యేసు రక్షణ కార్యాన్ని వివరించారు.

సామెతలు 3:6

మన ప్రతి అడుగులు స్థిరపరిచేది ఆ జాడలన్నీ దేవుని చిత్తంపై ఆధారపడతాయని తెల్పింది.

సామెతలు 3:1

దేవుని ఉపదేశాలు మరువరాదని హెచ్చరించింది.

ఒక రోజు మరలా చోగార్ని చూడాలని రోస్ ఆశించి భర్త ఎమిల్ కుమారుడు డారిర్‌తో వెళ్ళాలని తలంచి వెళ్ళగా చోగారి గదినిండా పుస్తకాలే. చో పిట్స్ బర్స్ విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా ఉన్నాడు. దేవుని ఆత్మ బలంగా రోస్ మీదికి ఆవరించగా కొరియన్ భాషలో మాట్లాడసాగింది.” చూడు నీకు చాలా జ్ఞాపకముంది. చాలా డబ్బుగల





వాడివి కావచ్చు. సంపాదనకు వారసుడవైనను అవన్నియు దేవుని దృష్టిలో వ్యర్థము.

“అమ్మా, నీవు చెప్పిన వివరాలన్నీ విచారాన్ని కల్గిస్తున్నాయి.” అని ఇంగ్లీషులో చెప్పాడు.

“అయ్యా, యిది కేవలము నా మాట కాదు. దేవుడు మీతో చెప్తున్న విషయాలు నాకు తెలియని భాషలో మీకు విన్న విస్తున్నాను. మీ జీవితంలో ప్రాముఖ్యమైన విషయం కేవలం దేవుని వెదకాలి. నీ ఆత్మీయ స్థితి నీకు అవసరము. నీవు నిత్యత్వాన్ని ఎక్కడ గడపదలచావో యోచించుకో. అంటూ సున్నితంగా మందలించింది. మౌనంగా వినసాగారు. పరలోకంలో భవానాలుంటాయి. బంగారు వీధులలో పయనిస్తాము. ఆనంద గానతరంగా ఉంటాయి. అనారోగ్యానికి తావేలేదు. డాక్టర్ల అవసరముండదు. ఔనా అని ఒకరు చెప్పగా ఔను మరణమే ఉండదు. సమాధి కార్యక్రమాలుండవు. పరలోకం సరియైన స్థలము. సరియైన యింపైన సమభావాలు గల స్థలము.

చో, చాలా ఆశ్చర్యపడ్డారు. అయ్యో, నాకీ వివరాలేమీ తెలియదు. నీ కిప్పుడు యీ వివరాలన్నీ చెప్పిన వారేలేరు. దేవుని ద్వారా నాకీ విషయాలు తెలియజేసిన రోస్ గార్కి నా వందనాలు. అంటూ బదులు పల్కాడు.

రోస్ ఇంటిలోనున్న బైబిల్ బొమ్మల పుస్తకము చో గారికి యివ్వాలని మనస్సుకు తోచింది. చోగారు ఎంతో ఆనందంగా పుస్తకాన్ని అందుకొంటూ, అమ్మా, అమ్మా నీవలె యిటువంటి పరిశుద్ధాత్మ వరంగల వారున్నారా? ఎన్ని వేలమంది ఉంటారు? ఎవరైనా సంపూర్ణ సమర్పణ చేసికొని దేవుని చిత్తాన్ని కనిపెడతారో వారంతా యీ వరాలు తప్పక పొందుతారు.

1 కొరింథి 12:9 లో నా నావిధ వరాలున్నాయి. చాలా కొద్దిమంది మాత్రమే. యితరుల భాషల్లో ఆత్మ వరంతో మాట్లాడగలరు. చోగారి స్నేహితులిద్దరిలో ఒకరు బౌద్ధమతం, మరొకరిది కంఫ్యూజియస్ మతస్తులున్నారు. దేవుని సువార్త సత్యాలను ఉన్నదున్నట్లు ధైర్యంగా బోధించే సువార్తీకులీనాడు అత్యవసరం. దేవుడు వాడుకొను వ్యక్తులు లేవాలి, కావాలి.

సమయాన్ని వినియోగించాలి. యితరుల భారాలు భరించాలి. అవమానాలకు విమర్శలకు క్రీస్తు కొరకు భరించే ధీరులు లేవాలి.కావాలి.

రోస్ నమ్మకమైన క్రీస్తు అనుచరులలో ఒకరు. తరుచుగా ఒంటరి ప్రార్థన ద్వారా అత్యధిక ఆత్మీయ శక్తిని పొందుకొను స్త్రీ. ఆమె ప్రార్థించే ప్రార్థన. “ప్రభూ అన్ని సమయాల్లో నీకు ప్రథమ స్థానాన్నిచ్చే కృపనీయండి”.

నన్ను నీవు యితరులకు ఆశీర్వాదకరంగా నిలపండి. నీ పరిశుద్ధాత్మ తోడ్పాటుతో నాకు సూటిగా నడిపించే కృపనివ్వండి. రోస్ తనను తాను ఆత్మీయ పక్షాళన చేసికుంటున్న సమయంలో వింతైన భావం కమ్ముకుంది. మరలా చోగార్ని “నీవు వెంటనే కలిసి మాట్లాడుట

మంచిది." అనే ప్రబోధనకు లోబడింది. కాని తీసికొని వెళ్ళువారు కావాలి. వెంటనే షెర్లీని సంప్రతించింది. వారిద్దరూ ప్రయాణిస్తుండగా ఒక సందేహం వచ్చింది.

"యిది నిజంగా దేవుని చిత్తమేనా? స్వచిత్తమా? అని ఆలోచిస్తూ కాస్త కలవరపడింది. మీరూ ప్రార్థించి చోగారి యిల్లు చేరింది. చోగారింట్లో లేరు. నోట్ పెట్టి ఎటో వెళ్ళాడు. మరొక పెద్ద మనిషి తలుపు తీసి

"అమ్మా ఏ పని మీద వచ్చారు? నావద్దకెక్కువగా స్నేహితులురారు. మీకిష్టమైతే టీ పుచ్చుకొని వెళ్ళండి అని అడిగి లోపలికాహ్వానించాడు.

అతను ఇరాన్ దేశపు ముస్లీముకాగా, విశ్వ విద్యాలయంలో విధ్యకై వచ్చాడు. అతని గదిలో చంద్రుడు నక్షత్రాల పటాలున్నాయి.

**(నూతన వ్యక్తి ఇరాన్ ముస్లీమ్) అరబ్బీ భాష**

దేవుని ఆత్మ మరొకసారి రోస్‌ను బలంగా తాకింది. అన్యభాషలో మాట్లాడసాగింది. "అమ్మా మీరు అరబ్బీ భాష మాట్లాడుచున్నారా? ఈ భాష మీకెలా తెలుసు; ఎంత స్పష్టంగా, ఎంత త్వరగా స్వచ్ఛంగా మాట్లాడు తీరు అతనిని ఆశ్చర్యపరిచింది. రోస్ చెప్ప సాగింది.

"నాకీ భాషరాదు. దేవుని యొద్ద నుండి సూటిగా నా నోటిలోనికి ప్రవేశించిన భాష ఇది.

ఏదైనా ఉత్తరము మీకు వ్రాసి యిస్తే బట్వాడా చేసే పోస్టుపని చేసే పోస్ట్‌మెన్ పని ప్రతి విశ్వాసి చేయాలి. ఉత్తరంలో సందేశం ముఖ్యం గాని, పోస్ట్‌మెన్ కాదు. రోస్ అటువంటి సందేశకురాలు మాత్రమేనని ఆమెకు పూర్తిగా తెలుసు.

ఆమె క్రొత్త వ్యక్తితో చెప్పసాగింది. "దేవుడిస్తున్న సందేశమేమనగా నేనే అబ్రహాము దేవుడను. ఇస్సాకు దేవుడను. యాకోబు దేవుడను". ఈ విధంగా ఆరాబిక్ భాషలో స్వచ్ఛంగా రోస్ మాట్లాడసాగింది. అతనీ మాటలన్నీ యింగ్లీషులో తర్జుమా చేసాడు.

రోస్ స్నేహితురాలు షెర్లీ ఇంగ్లీషులో నోట్స్ వ్రాస్తుంది. నోట్స్ వ్రాస్తున్న షెర్లీ శరీరమంతా కరెంట్ తాకినట్లు చలించడం యీ అనుభవం ఆత్మీయ శక్తి అర్థం కాసాగింది. షెర్లీ యింత స్పష్టంగా యింత గొప్ప వరం వుండుట అతిసన్నిహితంగా చూడడం షెర్లీకి ప్రప్రధమ అనుభవం కాగా అంతా దేవుని స్తుతించారు.

యీ అనుభవాల్లో ఆశ్చర్యంగా నూతన వ్యక్తి చూడసాగాడు. అతని పేరు చేప మ్రింగిన పాతనిబంధనలోని యోనాగా తెల్పాడు.

ఈ తరం యోనావలె దేవుని స్వరం వినడానికి విధేయత చూపగలడా? లేక యోనావలె తప్పించుకోవాలని యత్నిస్తున్నాడా? కాలమే నిర్ణయించాలని అందరూ కనిపెట్టసాగారు. యోనా పేరుతో నున్న వ్యక్తి రోస్‌ను ప్రశ్నించాడు.

"మీరు దేవుడు పంపిన సహాయకులైన దేవ దూతలా" దేవుడు యోనా మనో నేత్రాలు తెరుచుట ఆరంభించారు.





రోస్ అరబ్బీ భాషలో అందంగా పాట పాడసాగింది. న్యాయ తీర్పుంది. పరలోకం, నరకం కోరుట మన స్వంత నిర్ణయాలను బట్టి ఉంటుందన్న నగ్నసత్యాలన్నీ శ్రావ్యంగా మెలోడియస్‌గా పాడిన పాట శ్రోతలను తన్మయుత్మంతో నింపింది.

ఆమె పాడు పాట రోస్ ఆ సందర్భానికి సరియైనదని తెలుసు.

అంతలో చోగారు పెద్ద పుస్తకాల ప్యాకెట్టుతో యింటికి వచ్చారు. "అమ్మా రోస్ నేనీ గది ఖాళీ చేస్తున్నాను. ప్రభువెందుకీ ప్రాంతాలకు నడిపించారో నన్నవిషయం అప్పుడే రోస్‌కు తన స్నేహితురాలు షెర్లీకి పూర్తిగా అవగాహనైంది. చో, క్రొత్తగా పెండ్లి చేసికున్న భార్యతో కన్పించగా శుభాకాంక్షలు తెల్పి. దేవుడు సదా మీకు తోడుగా ఉండుగాక అని ఆశీర్వదించింది.

చో కొరియా, భాష మాట్లాడుట:

చో గారితో తిరిగి కొరియా భాష మాట్లాడసాగింది. రెండు విభిన్నభాషలు స్వల్ప వ్యవధిలో మాట్లాడుట అందరికి ఆశ్చర్యాన్ని కల్గించింది. ఈ ప్రత్యేక వరానికై ఆ దేవ దేవుని స్తుతించారు.

"రోస్, నిజంగా మన దేవుడు అద్భుతశక్తిగల దేవుడు" అంది షెర్లీ.

# రెండవ భాగం

నీవు మాట్లాడే క్రొత్తభాషలో ఎంతో సుందరమైన పవిత్రభావాలున్నాయి. దేవుడు మనుష్యుని జ్ఞాపకం చేసికొనుటకు ఏమాత్రపువాడు? ఆయన చేతిపనులు ఎంత అద్భుతమైనవో ఊహకందదు. ఆయన కుమ్మరిగా మనలను చేతిలోనికి తీసికొని తన చిత్త స్వరూపాన్నిచ్చి ఆయన మహిమ కొరకు వినియోగిస్తున్నారు. మనలను ఆ దేవుడు సేవచేయు దూతలని పిలుచునట్లు యేర్పరచుకున్నారు. ఏ బేధమూ లేదు. ప్రతి వ్యక్తిని క్రీస్తు వాడుకోగలరు. ఆయన స్వరూపంలో సృజించిన ప్రతి వ్యక్తిపట్ల, నీ పట్ల, నా పట్ల, కృపచూపి వాడుకొనుటకు అత్యాసక్తి గలవాడినిగా సిద్ధంగా ఉన్నాడు.

రోస్ కలిసిన కొత్త స్నేహితురాలు హన్నా రోస్ స్నేహితురాలు మార్గరేటు ఖైదీల మధ్య పరిచర్యకై రోస్‌ను ఆహ్వానించింది. దేవుని ప్రేమను గూర్చి క్లుప్తంగా ప్రసంగించి ఖైదీలతో కలిసి మాట్లాడి కరపత్రాలు పంచి వారి ఆత్మీయ అవసరతలను గూర్చి సంప్రతించారు. ఆ స్థానిక పాస్టరుగారు హన్నా అనే యూదురాల్ని గూర్చి తెల్పారు. ఆమెను దర్శించాలని పట్టుపట్టారు. ఆమె నివసించు స్థలము జైలుకు మూడు మైళ్ళ దూరంలో ఉంటుంది.

ఎంతో ఆసక్తితో అంతా బయలుదేరి వెళ్ళారు. యూదులు క్రీస్తును నమ్ముట సాధారణ విషయం కాదు. ప్రభువును గాఢంగా నమ్మిన విశ్వాసిగా చాలా ఆప్యాయత చూపింది. ఆమె తన స్వీయ సాక్ష్యాన్ని చెప్పసాగింది. ఆమెకు ఒక కుమారుడు రాండీకి క్యాన్సరు

వ్యాధివల్ల బాధతో క్షోభిస్తున్న పరిస్థితులలో ప్రార్థన ద్వారా అద్భుత స్వస్థతపొందాడు. నిశ్చయముగా ప్రార్థన ఆలకించే దేవుడు గొప్ప వైద్యుడని నమ్మింది. ఆమె ఆనందం తాత్కాలికమయింది. తన స్వకీయులే తనను వెలివేసారు. ఆమె విశ్వాసాన్ని నిరాకరించారు. దోషిగా ద్రోహిగా నిలిపారు. ఈ వివరాలన్నీ తెల్పుతూ కన్నీరు కార్చిన హన్నాను ఆప్యాయంగా కౌగిలిలో బంధించి మౌనంగా శోకిస్తూ రోస్ ఆదరించింది. ఆ బాధమధ్య పరిశుద్ధాత్మ రోస్‌ను తాకింది. హెబ్రీభాషలో మాట్లాడటం ఆరంభించింది.

"ఇశ్రాయేలు వినుము. మన దేవుడు ఒక్కడే." రోస్ పలుకులు రబ్బీ మాటలు పోలియుండుట చూస్తూ హన్నా యూదుల బోధకునిగా రబ్బీ అనుభవ వాక్కులకై అచ్చెరువొందింది. ఆమె గ్రహించిన సత్య మేమనగా, ప్రభువు దివ్య సన్నిధి ఆ ప్రాంతంలో ఉందనే ఈ క్రొత్త స్నేహ బంధం క్రీస్తుకు సాక్షులుగా సేవించే అవకాశానికి పునాది, ఆరంభమని రోస్ గ్రహించింది.

ఆ తర్వాత రోస్ పదే పదే హన్నాను దర్శించాలని తపించింది. భర్తను సంప్రతించింది. హన్నా ఐదుమంది పనివారితో తన యిల్లు మరమ్మత్తు చేయిస్తుంది. ఆమెను కలిసికోగానే ఆత్మ నింపుదలతో యూదుల బాష మాట్లాసాగింది.

'హన్నా, నీవు ఘోరమైన దుఃఖాన్ని ఎదుర్కొనగలవనీ, సిద్ధంగా ఉండమని చెప్పింది.

"రోస్, నాకెలాంటి విపత్తు రాబోతుందో చెప్పగలవా? అని అడిగింది.

రోస్ జవాబుగా దేవుడు స్పష్టంగా తెలియలేదు కానీ ఏ పరిస్థితినైనా తన చేతుల్లోకి తీసుకొని జాగ్రత్త వహించేవాడు మన దేవుడు అంది. ఒక బుధవారం యిల్లు సర్దుకునే రోస్‌కు హన్నాను చూడాలని తీవ్రంగా తపించేలా పరిశుద్ధాత్మ ప్రేరేపణ కల్గింది. రోస్, హన్నా కూడా ప్రార్థనాపూర్వకంగా ఎదుర్కోబోవు శ్రమను కనిపెట్టసాగారు. కంగారులో నుండి ప్రార్థించారు. రోస్ చేరిన స్థలంలో హన్నా ఇంట్లో లేదు. దానికి బదులు దట్టమైన పొగలు నల్లగా కన్పించాయి. దగ్గరలో షాపులేదు భస్మాలు మిగిలాయి. రోస్ హన్నా యిల్లు కాలిపోయిన రెండు రోజుల తర్వాత హన్నా యిల్లు చేరింది. కానీ యిల్లు కాలిపోయినందున హన్నా ప్రక్కయింట్లో తలదాచుకుంది. కన్నీటిలో ధారాపాతంగా నిండిన కండ్లతో

"రోస్ మీకెలా తెలిసిందీవార్త? రేడియోలో విన్నారా?" అని అడిగింది. అద్భుతాలు చేయు దేవుడు మాకు స్పష్టంగా తెలియజేసాడు.

రోస్ యోబు భక్తుడెదుర్కున్న శ్రమలను జ్ఞాపకం తెచ్చుకొని ఎన్ని బాధలున్నను నేను ఆయనను నమ్ముకుంటాను అన్న ఓర్పుతో సహించుట నేర్చుకోవాలని రోస్ తెల్పగా ఆ సమయంలో రోస్‌ను పరిశుద్ధాత్మ బలంగా తాకింది. అన్యభాషలతో మాట్లాడసాగింది.

"హన్నా, నీవు తిరిగి ఆనందంగా నవ్వగలవు. నీ అవసరాలన్నీ తీర్చగలను. నీ యిల్లు తిరిగి లభిస్తుంది. దేవుని సందేశాన్నందుకున్న తర్వాత గొప్ప భారం పోయినట్లుగా భావించి దేవుని స్తుతించారు. రోస్ ప్రయాణానికి ఎప్పుడు షెర్లీ సహకరిస్తుంది. తిరుగు





ప్రయాణంలో వారు దారితప్పారు. దారి తెలుసుకొనే ప్రయత్నంలో వారొక యిల్లు చేరి తలుపు తట్టారు. ఒక పెద్దాయన తలుపు తీసారు. విదేశీ వస్తువులతో గదంతా అందంగా అలంకరించబడి ఉంది. ఆ యింటి చరిత్ర 1800 సం॥లోది. దానికి చరిత్ర ఉందని కథలుగా చెప్పసాగాడు. యీ మధ్య వ్యవధిలో హన్నాకు దేవుడు చాలా అందమైన యిల్లును బహుమానంగా యిచ్చారని హన్నా అధికానందంతో తెల్పింది. అది చాలా క్రొత్త ఇల్లు. చుట్టూ చెట్లు పండ్లతో విరగబూసిన పూల సుగంధాలతో వాతావరణం ఎంతో ఆహ్లాదాన్నిచ్చింది. సమీపస్తులంతా వారికి తోచిన వస్తువులు సమకూర్చారు. భోజనం బట్టలు సరిపడిన రీతిగా అందాయి.

దేవుని ప్రవచనము దాని నెరవేర్పు యింత త్వరలో చూడడం అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది. చేతులెత్తి దేవునికే స్తుతి స్తోత్రమని గానాలు చేసారు.

కొలరాడో ప్రాంతంలో ఉజ్జీవ సభలు జరుగుచున్నాయి. రోస్ తన స్నేహితులతో వెళ్ళాలని ఆశించింది. అనుకోని రీతిగా భర్త ఎమిల్‌కు అనారోగ్యం వాటిల్లగా గాలితిత్తి ఆపరేషన్ చేసారు. త్వరలో ఆధ్యాత్మిక ప్రార్థనాకూటాలు జరనైయున్నాయని, వెళ్ళలేననే భయంతో రోస్ ప్రార్థించింది. వెంటనే ప్రార్థనకు వెళ్ళగలననే నెమ్మది కల్గి తెప్పరిల్లింది. కానీ కాసేపటికి ఆమె చేతిపై పుండు కన్పించి బాధించసాగింది. సైతాను పెట్టు ఆటంకాలుగా గుర్తించింది. ఈ ఆటంకాల నిమిత్తం ప్రార్థించింది. విశ్వాస జీవితంలో రోస్ పాటించిన నియమాల్ని అనుకరించడం అమోదకరమైనది. అద్భుతాలు చేయుదేవుడు ప్రార్థనా ఫలితంగా చేతికి సంపూర్ణ స్వస్థత నిచ్చారు. దేవుడు కోరిన రీతిగా జవాబు లిస్తారని భర్తకు కూడా పూర్తి స్వస్థతనిచ్చి ఆదరించగలరని నమ్మింది.

మీటింగ్‌లు సమయం రానేవచ్చింది. ఎంతో ఆహ్లాదకరంగా ఆ సంగీతగానాలతో ఏకీభవించి ఆధ్యాత్మిక మేలుపొందాలని కోరిన మేరకు ఉజ్జీవాన్నందుకుంది. పరిశుద్ధాత్మ పరిచర్యను స్పష్టంగా గ్రహించింది.

ఆ ఉజ్జీవ సభల కాలంలో ఒక ఇండియాకు చెందిన వనిత అందమైన నల్లని కురులు, సౌందర్యంగా చుట్టబడిన స్త్రీ రోస్‌ను ఆకర్షించింది. ఆమెను రోస్ ఎక్కడో చూచినట్లు గుర్తుకు తెచ్చుకోవాలని ప్రయత్నించింది. అకస్మాత్తుగా టీ విలో ఆమె ప్రదర్శన వివరాలన్నీ వివరించుట జ్ఞాపకం వచ్చింది. అమెరికాలో కాలిఫోర్నియా, ఫిట్స్‌బర్గ్ ఆ రెండు ప్రాంతాలలో ఆ ఇండియా వనిత సాక్ష్యాన్ని తెల్పింది. రోస్ ఆమెను సమీపించి మాట్లాడే సమయంలో ఆ మీటింగ్ ఆధినేతల కార్యవర్గం ఫోటోలు తీసింది. ఆ తరువాత నెలలో ఫిట్స్‌బర్గ్ మాసపత్రికలో ఫోటోలు సాక్ష్యాలు వివరంగా ప్రచురించారు. యీ అనుభవం అపురూపమైనదని రోస్ దేవుని స్తుతించింది. అంతేకాదు దేవుడీ అనుభవాన్ని బహుమతిగా యిచ్చారని సంబరపడింది. ఆ మీటింగ్ సమయంలో హాజరయిన హన్నా కుమారుడు రాండే గత సమీపంలో హోటల్‌లో రోస్‌ను చూడడానికి వచ్చారు. గతంలో క్యాన్సర్ వ్యాధినుండి యితనేనా కోలుకున్నాడు?

అన్నట్లు ఆరోగ్యంగా ఆనందంగా ఉన్నాడు. ఆనందంగా రోస్‌ను పలకరించారు. రాండే భార్యకు తలనొప్పి అని చెప్పగా రోస్ ప్రార్ధించింది. ఆనందంగా వారు యిల్లుచేరారు.

హన్నాకు మధు మేధుమేహవ్యాది తీవ్రతవల్ల కాలు తీసివేయు పరిస్థితి కల్గింది. రోస్ ప్రార్ధించగా హన్నా స్వస్థత పొందింది. రోస్ ప్రార్ధనవల్ల వారి కుటుంబము అనేక స్వస్థతలందుకోగల్గారు. అందులో ఒక అద్భుతము రోస్ ఆత్మావేశంతో యూదుల భాషలో (Yiddis) మాట్లాడిన ప్రవచనం నెరవేరింది.

"హన్నా, నీ కాళ్ళకు చెప్పులు వేసికో, కుమారుని వివాహానికి హాజరుకావాలి. నిన్ను దేవుడు బహుగా దీవించి కాలు ఆపరేషన్ లేకుండా దీవించారు. దేవుని కృపాబాహుళ్యాన్ని హన్నాను ఎమిల్‌కు వివరించి తెల్పింది.

యీ అనుభవాన్ని అనుభవిస్తున్న రోస్ జీవితంలో మరెన్నో అద్భుతాలు దాగియున్నాయని నిరీక్షణతో దృఢవిశ్వాసంతో క్రీస్తు సేవకై తన జీవితాన్ని సంపూర్ణంగా సమర్పణచేసుకుంది.

ఆ రోజుల్లో రోస్ ప్రార్ధనా ప్రేరణచే నిర్మించబడిన చర్చి నిర్మాణానికై బాండ్లు తీసికొనేవారిని ప్రోత్సహించారు.

రోస్ తన స్వంతానికి ఒక బాండ్ తీసికోదలచింది. రోస్ తన బంధువుల పసిబాలుని సంరక్షణ (పర్యవేక్షణ) ద్వారా కొంత సొమ్మును సంపాదించి దానితో బాండుకొనాలని ఆశించింది. పాస్టరుగారి పిలుపు విని ఆశ్చర్యపడింది. "మీలో ఎవరైనా 5 వందలకు పైగా బాండ్లు కొనదలచిన వారు చేతులెత్తండి." రోస్ వెంటనే తన అంగీకారాన్ని తెల్పింది. వెనువెంటనే ఆత్మలో చలనం కల్గింది. పరిశుద్ధాత్మావేశంతో తనువంతా కంపించింది. ఒళ్ళంతా వింత మార్పు సంభవించింది. ఒక్క అడుగు కూడా కదలలేని స్థితి, చేయిపైకి ఎత్తలేని స్థితి కల్గింది. ఆమె ఆశ్చర్యపడింది. ఏదో ఆత్మీయ మేలు దాగిఉందని గ్రహించింది.

చర్చి నిర్మాణం అతి వైభవంగా ముగిసింది. యీ వార్త తెలిసిన వెంటనే రోస్ "ఎంత సుదినమిది" అని బిగ్గరగా అరిచింది. రోస్ ఆలోచనలో ఈ బాండ్లు విలువ నుపయోగించి ఏదో ఒక విదేశాన్ని దర్శించి దైవసేవలో పాల్గొనాలని అభిలషించింది. యిదే భావాన్ని తన ప్రియ నెచ్చెలి షెర్లీతో చెప్పుకుంది. తన స్నేహితురాలితో తన హృదయవాంఛను తెల్పుతరుణాన, ఆత్మలో చలనం పరిశుద్ధాత్మ తీవ్రంగా ఆవరించగా అన్యభాషలలో మాట్లాడసాగింది. అనువాదం హన్నా చెప్పసాగింది.

"మనము నీటిద్వారా వాషింగ్‌టన్ పట్టణం వెళ్ళదలచాము. అది కేవలము దేవుని సేవార్ధం గనుక ఆ ప్రాంతంలో అతిధులంతా నీ పక్షంగా ఉంటారు. మీరెన్నో ఆధ్యాత్మిక పుస్తకాలు అందజేస్తారు. ఎందరో ఆత్మీయ మేలు పొందగలరు." ఈ వివరాలన్ని రోస్‌ను చాలా ఆనందపరిచాయి.

షెర్లీతో యీ ప్రవచనం చెప్పగానే షెర్లీ, "రోస్, నాకైతే డబ్బులేదు. ఆఫీసులో





సెలవు దొరకదు ఎలా?" అంది "అలా అనవద్దు షెర్లీ, ప్రతి అసాధ్యాన్ని సాధ్యం చేయువాడు మన దేవుడు. మనము వినయంతో నమ్మాలి. అంది మరలా రోస్‌కు ఆత్మ తాకిడిచే ఒక ప్రత్యేక పదాన్ని ఉచ్చరించింది.

"గూపర్ పీస్" Gooper peas దీని అనువాదసారం, యుద్ధసమయంలో డబ్బు మార్పిడీ జరుగును.రోస్ బిడ్డలు వెంటనే స్కూలు పాఠాలు చరిత్రలో యీ మాట చదివామన్నారు. యిర్మియా 29:11, యిర్మియా 33:3 నిగూఢమైన సంగతులు తెలియజేస్తానని వాగ్దానమిచ్చిన దేవునికి మొక్కుబెట్టుట ఆవశ్యకత అందరూ గుర్తించారు.

ఒకరోజు రోస్ "నా డాడీ నాకు అన్ని కొనిస్తారు." అంటూ బిగ్గరగ అరవసాగింది. దేవుడే తన మహిమలో రోస్ ప్రతి అవసరత పూర్తిగా తీర్చగలరు విశ్వసించింది. షెర్లీ, ఎమిల్‌కు డబ్బు సమకూడింది.

అదే సమయంలో అలన్ అనే రోస్ చర్చి సభ్యుడు బాండు కొంటానని ముందుకు వచ్చాడు. వెంటనే రోస్ ప్రశ్నించింది. 'సరే, నా 500 డాలర్ల బాండు కొనగలవా అలన్" అని ప్రశ్నించింది. వెంటనే సమ్మతిని తెల్పాడు. రోజా ఆశ్చర్య చకితురాలైంది. ఏవి ఏ సమయములో ఎక్కడ ఎలా జరగాలో దేవునికే సంపూర్ణంగా తెలుసునని పూర్తిగా విశ్వసించారు. అదేసమయములో డోరతి అనే రోస్ స్నేహితురాలు వచ్చి పలకరించి" మీ ప్రయాణంలో ఎన్నో అద్భుతాలు జరగనైయున్నవని గ్రహిస్తున్నాను. ఎవరో ఆత్మ హత్య ప్రయత్నం చేయువారు. రక్షింపబడతారు" అంది. దేవుని వాక్యం రెండంచుల ఖడ్గం. వాక్య పరిచర్య కరపత్రాల ద్వారా అందించు రీతి రోస్ ఎన్నుకున్న ప్రాముఖ్యమైన సేవ. తమ స్వంత వస్తువులు సర్ధుకొనుటకు ముందుగా కరపత్రాలు పదిలపర్చారు.

దేవుడు ప్రతి చిన్న అవసరాలపట్ల శ్రద్ధ వహించగలనే సత్యం రోస్ జీవితంలో నిత్య కృత్యము. గతంలో పాస్టర్ గారి ఆఫ్రికా దేశస్తులు వాడు రంగుల డ్రస్ బహుమతిగా నివ్వగా అది ప్రమాణపు సంచిలో భద్రపరచింది.

షెర్లీ, రోస్‌లు విమానం చేరుట, సమస్తంలో అనుకూలించిన ఫలితాలు దేవుడిచ్చినందుకు స్తుతించారు. పోర్టతండులో విరామ సమయంలో కరపత్రాల పరిచర్య కొనసాగించారు. అంతలో ఒక యవ్వనస్తురాలు పరుగెత్తుకొని వచ్చి

"అమ్మా, మీతో మాట్లాడాలని ఉంది. నేను చాలా నిరాశలో కృంగియున్నాను. ఆత్మహత్య తప్ప వేరేదారి లేదు." అంటూ రోదించసాగింది. అంతలో రోస్" అమ్మా, దేవుడు గొప్ప ప్రేమగలవాడు. మన సమస్యలన్నీ తెలిసినవాడు దేవునికి సవినయంగా విన్నవించుకుంటే చాలు అని హెచ్చరించింది.

వెంటనే రోస్ విజ్ఞాపన ప్రార్ధన చేసింది. దేవుని దివ్య ప్రసన్నత ఆ ప్రాంతమంతా ఆవరించింది.

అమ్మా, మాకుగల స్వల్పకాలాన్ని నాకై వెచ్చించి, నన్ను ఆదరించి, నాలో క్రీస్తు

యిచ్చు శాంతి ఎట్టిదో అనుభవపూర్వకంగా మీ మాటలు, ప్రార్థన ద్వారా నేను అందుకోగల్గిన ధన్యత నిచ్చినందుకు నిండు కృతజ్ఞతలు ఆత్మహత్య భావాలు సమసిపోయాయి" అన్నమాట విన్న వెంటనే రోస్ స్నేహితురాలైన డోరతి ప్రవచనం జ్ఞాపకము వచ్చింది. నీ పరిస్థితి దేవుడు నాకు ముందుగానే స్నేహితురాలిద్వారా తెలియజేసారు. గనుక నీవు దేవుని చిత్తంలోనే ఉన్నావు ధన్యురాలవు. నతానియేలును చెట్టుక్రింద చూచిన క్రీస్తు నిన్ను నన్ను అందరినీ చూడగలడు. ఆయన కనుదృష్టి లోకమంతా సంచారం చేస్తూ సంవత్సరాది మొదలు అంతము వరకు దేవుని దృష్టిలోనే జీవిస్తున్నాము. రోస్, ఆ అనామిక అడ్రస్ తీసికొని, మంచి పుస్తకాన్ని బహుకరించింది." అమ్మా, ఏ పరిస్థితికైనా క్రీస్తును మర్చిపోవద్దు. ఆయనే నిన్ను సంరక్షించువాడు. నీకు సహాయకుడు. విశ్వసించు" అని ధైర్యం చెప్పింది. మరెన్నో ఆత్మల భారం దేవుడిస్తారని నిరీక్షించి ప్రార్థించింది. దేవుని చిత్తంలో నున్న విశ్వాసికి శోధన శ్రమలు, అడ్డంకులు అవరోధాలు రావని నమ్మకం లేదు. రోస్ తెచ్చుకున్న సూట్‌కేస్ కనిపించలేదు. అందులోని రంగుల డ్రస్ ధరించాలని ఆశించింది.

ఇక చేసేది లేక వెలుపలనున్న కొద్ది వస్త్రాలతో సర్దుకుంటూ, సామానులు పోగొట్టుకొన్నవారు చేయు ఫిర్యాదు నమోదు చేసింది. దేవుని సేవ రోస్‌కు ప్రాముఖ్యము గనుక దేవుని వాక్యమున్న కరపత్రాలు పోగొట్టుకోనందుకు స్తుతించింది. అసలైన మీటింగ్ సమయం రానే వచ్చింది. ఆహ్వానితులంతా వారి దేశ దుస్తులతో వేంచేసారు. స్వీయానుభావాలు సాక్ష్యాలు అందరినీ ఉజ్జీవపరిచాయి. దీపాన్ని వెలుగు నిచ్చుటకు దీప స్థంభంపై నిలపాలని, వాక్యము వెలుగుగాన కరపత్రాలు ఆనందంగా ఆ ప్రాంతంలో పంచారు. ఒక సేవకుడు మీటింగ్ సమయంలో మేరీ తండునుండి వచ్చి ఆయన సేవను గూర్చి వివరించారు. రోస్ తనవంతుగా 5 డాలర్లు యివ్వాలనుకుంది. కనీసం 100 డాలర్లు యిచ్చుట మంచిదని దేవుని ప్రేరేపణను బట్టి, ఆ సేవకుని అవసరత దేవునికే తెల్సునని గ్రహించి మంచి హృదయంతో కానుకగా యిచ్చేసింది. దేవుడే హృదయాలను పరిశోధించు నేర్పుగలవాడని స్తుతించింది. సరిగ్గా ఒక నెలతర్వాత పోగొట్టుకున్న సూట్‌కేసు దొరికిందన్న వార్త అందుకుంది. చివరకు రోస్ పెట్టె యిల్లు చేరగా, ఏ వస్తువు పోలేదు. దేవుని వాక్యం నెరవేరింది.

## రోస్ జాన్‌ను దర్శించుట

రోస్, ఎమిల్ దంపతులకు ఫ్రెంచ్ వ్యక్తి జాన్‌తో పరిచయముంది. రోగగ్రస్తుడైన జాన్ ఒక రోజు ఆస్పత్రిలో తనను దర్శించి ప్రార్థించాలని కోరాడు. దేవుడు రోస్ ప్రార్థనలకు జవాబుగా జాన్ లేచి కర్ర సహాయంతో నడువసాగాడు. నొప్పి నివారణ మాత్రలపై ఆధారపడిన జాన్‌తో రోస్ మాట్లాడింది.

"జాన్, ఈ రోజు ప్రత్యేక స్వస్థతావరంగల థామస్‌గారు వస్తున్నారు. నీ స్వస్థతకై





ప్రార్థన అవసరము నీవు వస్తే మంచిది." అంటూ ప్రోత్సహించింది. ఆరోజు ప్రత్యేక స్వస్థతా కూటానికి ముందు వరుసలో రోస్ కూర్చొని జాన్ కొరకై నిరీక్షించింది. మెల్లగా జాన్ కర్రతో వచ్చేసాడు. థామస్ గారు అతని తలపై చేతులుంచి ప్రార్థించారు. దైవ సన్నిధి, ప్రసన్నత, అద్భుత ఆత్మీయ తాకిడి స్పష్టంగా అనుభవించగా, జాన్ ఎగిరి గంతులువేస్తూ" ప్రభువు నన్ను స్వస్థపరిచారు. నన్ను దర్శించారు" అంటూ స్తుతిస్తూ సాక్ష్యమిచ్చాడు. మరొక రోజు జాన్ రోస్ ఇంటికి విచ్చేసాడు. "అది సరే జాన్, ఎందుకలా ఎగిరి గంతులువేసావు" అని అడిగింది. అపో 3:78 శృంగారమనే దేవాలయం వద్ద వెండి బంగారాలు లేవు యేసునామమున లెమ్ము అన్న పేతురు యోహానుల అనుభవం గుర్తుకు వచ్చింది. ఆనందంతో గంతులు వేసిన కుంటివాడి అనుభవం జాన్ పొందగా, ఆ పాస్టరుగారు కరపత్రం ద్వారా జాన్ సాక్ష్యం అనేకులు చదివే ధన్యత నిచ్చారు.

క్రైస్తవులు, అన్యులు కూడా క్రీస్తు ద్వారా స్వస్థత యందు విశ్వసించారు. ఒక సాయంత్రం రోస్ జాన్‌లు పెరట్లో పండ్ల చెట్లు సువాసనల మధ్య సంచరిస్తున్న వేళలో ఆత్మతాకిడిచే ఫ్రెంచ్ భాష మాట్లాడిన రోస్ మాటల్ని జాన్ తర్జుమా చేశాడు.
కీర్తనలు 19:1–4, ఆకాశములు దేవుని మహిమను వివరిస్తున్నాయి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో రోస్‌కు ఫ్రెంచ్ భాషలో కొన్ని మాటలు అర్థంకాగలవు. Flemish ఫ్లెమిష్ భాష జాన్ తండ్రికి తెలుసు. అదే భాషతో నోవా ఓడ గూర్చి దేవుని సందేశము రోజా చెప్పసాగింది. జాన్, దేవుని వరాలలో ప్రత్యేక వరాల్ని గమనించి దేవుని స్తుతించాడు.

ఒక రోజు జాన్ రోస్ యింటికి వచ్చిన వేళలో రోస్ చాలా పనులతొందరలో ఉండి, ఆటంకం లేకుండా ప్రార్థించింది. ప్రతి చిన్న విషయాలు కూడా దేవునితో సంప్రతించుట రోస్ దినచర్యగా ఉంటుంది.

రోస్ తన దేవుడిచ్చిన గొప్పవరము నుపయోగించి అన్య భాషలో మాట్లాడసాగింది. జాన్, ఆమాటల భావాన్ని గ్రహించి ఠక్కున మాటలన్నీ ఆపేసి ముందుగదిలోనికి వెళ్లి చాలా మౌనం వహించాడు. రోస్‌కు మాత్రం తనేమి చెప్పిందో తెలియక జాన్ ప్రవర్తనకై ఆశ్చర్యపడింది. జాన్ మాత్రం, రోస్‌ను చూడడానికే జంకాడు. "బాబూ జాన్, ఏమయింది? అని అడుగగా, ఆంటా నీవు చెప్పిందేమిటో నీకు తెలుసా?

"వెళ్ళు, కూర్చో" అదేపని చేసాను. దేవునికి కూడా హాస్యభావాలు తెలుసునని యిద్దరూ ఆనందంగా నవ్వుకున్నారు. నిజమే మనము నమ్మిన దేవుడు మన ప్రతి చర్యను, ప్రతిమాటను పరిశీలించువాడు. పడుకొనియుండుట, లేచుట కూడా గుర్తించువాడు.

జాన్, రోస్ కుటుంబాన్నెన్నడూ మరువలేదు. ప్రతి క్రిస్మస్ కాలంలో గ్రీటింగ్ కార్డు పంపి మంచి మాటలు వ్రాసేవాడు. రోస్ కిష్టమైన ఆస్పత్రి రోగుల పరిచర్య ఫలభరితంగా నిలిచేది. స్వస్థత ద్వారా అనేకులు క్రీస్తును అంగీకరించేవారు. వాక్యము కరపత్రాల ద్వారా

అనేక అన్యులకందేది. జైలు పరిచర్యలో తత్ఫలితాలు కన్పించేవి. అభాగ్యుల జీవితాల్లో దేవుని వాక్యం దూసుకు పోయి, రాతి హృదయాలను మాంసపు గుండెగా మార్చి మారుమనస్సు స్వీకరించి నూతన జీవితాన్ని గడుపుట రోస్ ఆనందంతో దేవుని స్తుతించేది. మత్తయి 24:1 భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుండాలి. నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించాలి. పేదవారికి ఆహారం, వస్త్రాలు అందించాలి దీనులను దర్శించాలి అది రోస్ పరిచర్య దేవుని ప్రేమించే ప్రతి వ్యక్తికి దేవుని ప్రేరేపణ ద్వారా అందించే పరిచర్య యిదే. ప్రతి విశ్వాసి విభిన్న తలాంతులలో క్రీస్తు అనుచరులుగా క్రీస్తు మనస్సుతో సాగిపోవాలి. అనేకులకు కాపరులుగా నిలవాలి. ఆత్మల సంపాదనలో ఆతృత కల్గియుండాలి. రోస్ చేసిందదే.

రోస్, షెల్టీల పరిచర్యలో ప్రతి పని మధ్య విరామ సమయంలో ఒక వింత ఘటన వారిని ఆకర్షించేది పచ్చని దుస్తులుగల యిద్దరి స్త్రీలకు కరపత్రాలందించే వేళలో పరిశుద్ధాత్మ తాకిడి ద్వారా రోస్ ఫ్రెంచ్ భాషలో మాట్లాడసాగింది. మాగీ అనే స్త్రీ రక్షణ సంఘంలో సేవకురాలు ఆమె గతంలో 8 సం॥రాలు యీ భాష నేర్చుకున్న స్త్రీ గనుక ఆమె అనువాదం చెప్పసాగింది.

దేవుడు, ఆయనను సేవించు వారిని ప్రేమిస్తారు. యిది అద్భుతాలకు ఆరంభమే. మీ వినికిడిలో అనేక అద్భుతాలు జరుగబోతున్నాయి.

"అమ్మా, రోస్, యింత ధారాళంగా మా భాషను నేర్పరివలె మాట్లాడు నేర్పు వింతగా ఉంది సుమా! "అంది మాగీ

"మాగీ, యిది దేవుడించిన పరిశుద్ధాత్మ ప్రత్యేక వర ఫలితమే. అన్య భాషలు మాట్లాడు అనుభవం అపోస్తలులకు పెంతెకోస్తు పండుగ నాటికే పరిమితమని అనేకులంటారు. ఆధునిక యుగంలో యిది సాధ్యమా? చాలా ఆశ్చర్యంగా ఉందండీ" అంది. ఆ తర్వాత మాగీతో అదే భాషలో దైవ సందేశాల్ని తెలిపి ఆత్మీయంగా బలపర్చారు. చాలాసార్లు రోస్, దేవుని చిత్తమునకు తలవంచి, ఆయన నడిపింపులో విభిన్న వ్యక్తులలో విభిన్న భాషలలో విభిన్న సందేశాలనిచ్చి క్రీస్తులో బలపర్చు విధానాలను బట్టి దేవుని స్తుతించేది రోస్ తగ్గింపులో కూడిన విధేయత వల్లనే దేవుడు సూటిగా తన కిష్టమైన పాత్రగా విరివిగా సేవలో నుపయోగించుకుంటున్నారు. ఒక చల్లని వేళ జనవరి నెలలో రోస్ ఆమె భర్త ఎమిల్, వేసవిలో ఎక్కడ గడపాలో చర్చించుకున్నారు.

ఏదో వింత జరుగుతుందని తోచింది ఆ తర్వాత నయాగరా జలపాతాన్ని దర్శించారు. ఆ తర్వాత క్యూబెక్ వెళ్ళదలిచారు. ఏదో వింతైన అనుభవాన్ని దేవుడు దాచారని రోస్ గ్రహించింది. అనుకోని రీతిగా ఫ్రెంచ్ కుటుంబము స్నేహితులయ్యారు. ఆత్మీయ అనుభవాల్ని పంచుకున్నారు. మరొక రోజు చిత్ర కళా ప్రదర్శన చూడాలని తలంచారు. అనుకోని రీతిగా దారి తప్పారు.





ఒక పార్కులో వేచియున్న వేళ ఒక యువకుడు పలకరించాడు. రోస్ వెంటనే ఫ్రెంచ్ భాషలో మాట్లాడగా అతను ఇంగ్లీషులో వివరంగా అనువదించాడు. ఆ మాటలువిని ఆశ్చర్యపడ్డాడు.

ఆ వ్యక్తి పేరు పౌలు. తనను గూర్చి తానే తెలిసికోవాలన్న తపనకల్గి యున్నాడు. అర్ధంకాని ఆలోచనలతో ఉక్కిరి బిక్కిరి కాగా తన అనుభవాల్ని చెప్పసాగాడు.

అమ్మా, నా తల్లి బాల్యంలో చనిపోయింది. అమ్మమ్మ పెంపకంలో పెరిగాను. చాలా ఒంటరితనం బాధించేది. మీ పలుకరింపు నన్ను నా తల్లి జ్ఞాపకాల నందించింది." అంటూ దీనంగా తెల్పాడు. "పాల్, నాకు నీవు మాట్లాడు భాష రాదు. ఫ్రెంచ్ భాషలో మాట్లాడేవరాన్ని దేవుడే నాకిచ్చాడు." రోస్ మాటలకు వింతగా తోచి ఆశ్చర్యపడ్డాడు. "బాబూ పాల్, నీవు దేవుని దృష్టిలో అతి ప్రాముఖ్యతగల వ్యక్తివి. నిన్ను మాకు పరిచయం చేసింది ప్రభువే. నిన్ను మేము కలిసికున్న రీతి యాదృచ్ఛికం కాదు. దేవుని అపూర్వ సంకల్పమే. ప్రతి అనుభవానికి ఆది అంతం క్రీస్తే. అంది రోస్ పాల్ అమ్మమ్మ కొరకు కొన్న సిలువను రోస్‌కు చూపించాడు. ఎన్నో ఆత్మీయ మెళుకువలను గ్రహించిన పాల్, రోస్‌కు కృతజ్ఞత తెల్పాడు. రోస్ హృదయం ఉల్లాసంతో నిండగా పాట పాడసాగింది.

అన్యభాషలోని పాటకు అర్ధం తెలియదు కొన్ని మాటలు పాల్ విని తర్జుమా చేసాడు." పాల్, నీవు త్వరలో నీ ప్రియులను చేరుకుంటావు. అనగా నీ ఒంటరితనం దూరమై నీకొక కుటుంబ మేర్పడుతుంది. నీ భార్య నీకు ప్రియురాలగును. ఆమెను నీవు చేరగలవు." వారు విడిపోయిన కొద్దిరోజులకు పాల్ మంచి ఉత్తరము వ్రాసాడు.

"అమ్మా రోస్, మీ ఆప్యాయత మరువలేనిది. మా మాటలన్ని నా హృదయంలో దాచుకున్నాను. క్రీస్తు ప్రేమను గూర్చి మీ వర్ణన నాకు అతి ప్రియమైనదిగా నిత్యము గుర్తించు కుంటున్నాను. వందనాలు" ఈ రీతిగా క్రొత్త వ్యక్తులకు క్రీస్తు ప్రేమ సువార్త చాటుతూ సాగిపోవుచున్న రోజుల్లో రోస్ కుమారుడైన డాలియల్ ఒక ఆపరేషన్ నిమిత్తము ఆస్పత్రిపాలయ్యారు. ఆశ్రమములోకూడా దేవుని ప్రేమను పంచుటకు ఎవరైనా క్రొత్త వ్యక్తులు గానీ క్రొత్త అవకాశాలనిచ్చే దేవునికి తనతో పని ఉంటుందని రోస్ దృఢంగా నమ్మి కనిపెట్టసాగింది. రోస్ ఎన్నడూ తన పర్స్‌లో కరపత్రాలు అనుదిన ధ్యానాంశాల పుస్తకాలు పంచుట అలవాటు. అనామకులై అసహాయులై మంచము చేరిన రోగులకు పుస్తకాలందిస్తూ మౌన ప్రార్ధన చేయుట రోస్‌కి అతి ప్రీతి. ఆ ఆస్పత్రి రోగులలో నాల్గవ వ్యక్తికి తక్షణం స్వస్థత కలుగగా "నాకు నొప్పిలేదు ఆరోగ్యం తిరిగి వచ్చేసింది. నాకు చాలా ఉత్సాహంగా ఉంది." అంటూ కేకలు పెట్టింది.

**జెన్నీని కలియుట**

ఆ రోగిపేరు జెన్నీ. రోస్ ఆమెతో దేవుని ప్రేమను గూర్చి ముచ్చటించి, స్థానిక సంఘానికి ఆహ్వానించింది.

జెన్నీ జీవితం, పాతరోత అలవాట్లకు బానిసగా మత్తుపానీయాలు సేవించే రోజుల్లో నేరస్తురాలిగా తుపాకీ తూట్లకు గురైనప్పటికి ప్రాణంతో బ్రతికి బయటపడింది. సంఘంలో అనేకుల ప్రార్ధనా సహకారం, ప్రత్యేక శిక్షణా తర్ఫీదులో సంరక్షింపబడింది.

నేడు ఉత్తమ ఆదర్శాలు గల వనితగా దేవుని కిష్టమైన విశ్వాసిగా జీవనం సాగిస్తుంది.

"పాతవి గతించెను. ఇదిగో సమస్తము నూతన మాయెను అనే వాక్యం జెన్నీకి ఆదర్శం. తను జీవించే నూతన జీవితాన్ని బట్టి శక్తిగల ఆత్మల భారంతో తనకుగల వంటచేయు నేర్పును విశ్వాసుల అవసరాలు తీర్చుటకు సహాయపడుతుంది. ఎందరో అభాగ్యుల కడుపు నింపు రుచిగల వంటకాల రూపంతో క్రీస్తు ప్రేమను ప్రకటిస్తుంది.

రూపములేని మురికి మట్టిని తీసికొని దేవుడు మలిచే అందమైన పాత్రచేయు నేర్పరి గల కుమ్మరికి జెన్ని తన జీవిత మర్పించింది. జెన్నీని విలువగల, సాక్షిగా నుండి పాత్రగా సరిచేసి వాడుకుంటున్నారు.

రోజా కలిసిన చక్ డోర్టా

జెన్నీ హృదయ గానమిదే
"సర్వచిత్తంబు నీదేనయ్యా
స్వరూపమిచ్చు కుమ్మరివే
సారెపైనున్న మంటినయ్యా
సరియైన పాత్రన్ చేయుమయ్యా
సర్వేశ్వరా నేరిక్తుండను
సర్వదా నిన్ను సేవింతును.

జెన్నీ, రోస్ సేవలో సహకరించి విలువైన సేవలందిస్తుంది.

దోర్కాకు వంటచేయుట, మనుష్యులను తన యింపైన మాటలతో ఆకర్షించి ఆనందింపజేయుటలో నేర్పుంది. ఎదురైన తన యింటిలోనికి ప్రవేశిస్తే తాను స్వయంగా చేసిన తీయని కేకుతో ఆహ్వానిస్తుంది. ఘుమఘుమ లాడే కేకు నిస్తుంది. భర్తకూడా డోరాతో సహకరించి భర్త లేని భార్యలకు, భార్యలేని భర్తకు అనాధలకు అవసరాలన్నీ గుర్తించి వారికొరతలు తీర్చుటలో యిష్టత చూపువారైయున్నారు. వారికి బజారులో వెచ్చాలు తెచ్చి అందించుట, తోటపనిచేయుట, వంటపనిలో సహకరించుట, ఫెన్సు వేయుట, గడ్డి కలుపు తీయుట, బట్టలు ఆహారపదార్ధాలందించుట విలువైన పరిచర్య చేయుట ద్వారా దేవుని పట్ల వారికున్న ప్రేమను పొరుగువానిని ప్రేమించుటలో చూపిస్తారు.

దోర్కా బైబిల్‌లో చేసిన పనులివే. ప్రతి విశ్వాసి, తోటివారిని ప్రేమించ బద్ధులైయున్నారు. చక్ మంచివాడేగానీ, మద్యపానం పట్ల ప్రీతిగలవాడు. బార్‌లో శ్రావ్యంగా పాటలు పాడేవాడు. భార్య డోరా అతనిని ఆటలు పట్టించేది.

"ఓయీ, ముసలి త్రాగుబోతా, ఏదో ఒక రోజు నిన్ను వదలిపెట్టేస్తాను సుమా!" అనేది. ఒకరోజు త్రాడుతో కట్టేసింది. యివన్నీ రోస్‌తో చెప్పగా ఆమె చాలా నవ్వింది. 1 కొరింథి 6:10

రోస్ ఆత్మల పట్ల భారంతో స్నేహితులతో కలిసి ప్రార్ధించసాగింది. చక్ ఆత్మీయ స్థితిని బట్టి హెచ్చరించి త్రాగుబోతులు దేవుని రాజ్యానికి అర్హులు కాదని హెచ్చరించారు. ఒకరోజు రోస్ చక్ పట్ల ఆత్మీయ భారంతో అతని దురభ్యాసాలు వదులుకోవాలనే ఆకాంక్షతో రోస్ తన యింటిలో ప్రార్ధనా సమావేశాలకు ఆహ్వానించింది.

"రోస్, నేను వచ్చి ఏమిచెయాలి? ప్రతి శుక్రవారం నాకు మజా చేసేందుకు బీర్ త్రాగే విలాసస్థలానికి వెళ్ళేందుకు యిష్టపడతాను గానీ అదే సమయంలో మీ యింటికెలా రాగలను?

సామెతలు 20:1, ఒక శుక్రవారం చక్ త్రాగుటకు ఆరంభించగా ప్రభువు స్వరం తన హృదయాన్ని స్పందించింది.

"నీవు చేసేది తప్పు. నీవు రోస్ యింటికి వెళ్ళి ప్రార్ధనలో పాల్గొనాలి. నీవు తప్పక యిష్టపడతావు. వెంటనే చక్ గ్లాసులన్నీ వదలిపెట్టి బార్ నిర్వాహకునితో

"అయ్యా, నేను వచ్చేవరకు నా గ్లాసులో డ్రింకులు దాచి ఉంచగలరా? దేవుని ఆత్మ ప్రేరేపణను బట్టి త్వరపడి రోస్ ఇంటిలో ప్రార్ధనలు జోరుగా సాగుతుండగా మధ్యలో తలుపుతట్టిన స్వరం వినబడగా రోస్ తలుపుతీసింది. చక్‌తోపాటు అతని కుమార్తెను చూచి ఆనందించింది.

ఆరాధనలోని పాటలు చక్‌ను విపరీతంగా ఆకర్షించాయి. అతనికండ్లలో వింత వెలుగు కన్పించింది. కొందరు వారి సాక్ష్యాలు స్వస్థతలు వివరించి దేవుని స్తుతించారు. ప్రార్ధనావసరతలున్న వారు తెలుపండి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తామన్నారు. చక్ చటుక్కున లేచాడు.

నా ప్రియ సహోదరులారా, నా కోసం ప్రార్ధించండి. నాకున్న త్రాగుడు వ్యసనము నుండి నాకు విముక్తికావాలి. నా హృదయాన్ని దేవుని కివ్వాలని కోరుకుంటున్నాను" అని తెల్పాడు.

యోహాను 8:36, వాక్యాధారంతో సభికులంతా విజ్ఞాపనా ప్రార్ధనలు చేసారు. సైతాను బందీగా చేసిన చక్ వ్యసనాన్ని రూపుమాపుటకు పట్టుదలతో సైతాను నెదిరింపు ప్రత్యేక ప్రార్ధనాఫలితంగా యేసు నామమున చక్‌లో గణనీయమైన ఆధ్యాత్మిక సంచలనాన్ని చూచారు. ఆ రాత్రి చక్ పశ్చాత్తాపంతో క్రీస్తు సన్నిధి చేరాడు. క్రీస్తులో నూతన జీవిత మారంభించాడు. అతని స్నేహితులు మాత్రము మాకు తోడుగా ఉండి తిరిగి త్రాగుదాము రమ్మని ప్రలోభపెట్టారు. కొన్ని సార్లు యిదెంత కాలమో చూస్తాములే అంటూ సవాళ్ళు చేసారు.

చక్ మాత్రము క్రీస్తులోని విశ్వాసిగా స్థిరంగా నిలిచి "నేను మాత్రం వెనుతిరగను.


24 Grace Vijaya 5

క్రీస్తును వెంబడించు జీవితము గతం కంటే ఉన్నతమైనదని నాకు తెలుసు అనేవాడు.

వాక్యాభిలాషతో ఆసక్తిగా దైవవాక్యాన్ని చదివి ధ్యానించేవాడు. చక్ డోరాలు క్రీస్తు సాక్షులుగా నిలిచి, సంఘ పరిచర్యలో పాల్గొనేవారు. అతను ప్రత్యేకంగా శ్రావ్యంగా గానం చేసే అద్భుత తలాంతుకై ప్రశంసించేవారు. "బోధకుడొస్తున్నాడు చూడండి" అంటూ పాత స్నేహితులు హేళన చేసేవారు. అతను పాడే పాటలో సందేశముండేది.

"నేను నమ్మిన నా క్రీస్తు మీకు తెలుసా? యిటీవల గొప్ప విశ్వాసిగా తనను ప్రేమించిన ప్రభువునందు నిద్రించాడు. అతని కళ్ళల్లో వింతకాంతి మెరిసేది. మరణశయ్యపై నుండి కూడా గొంతెత్తి నేను నమ్మిన క్రీస్తు మీకు తెలుసా? అని పాడగా రోస్ మౌనంగా రోదించింది. క్రీస్తు కొరకు ఎందరో విశ్వాసులను సిద్ధపరిచింది. రోస్ ఆత్మల జాలరిగా నిలిచింది.

రోస్‌ను కలిసిన వ్యక్తి హెన్రీ

రోస్‌కు హెన్రీ అనే స్నేహితుడుండేవాడు. హెన్రీ యింటి ప్రక్క వ్యక్తిపేరు జో. హెన్రీ మంచి విశ్వాసి. జో బలహీనంగా వ్యాధిగ్రస్తుడైనప్పుడు స్వచ్ఛమైన గాలికొరకు షికారు కెళ్ళు సమయంలో

"జో, నీ వ్యసనాన్ని నీవు మానుకో నీలో మార్పు కొరకై ఈ శ్రమ నీకు సంప్రాప్తమయింది గుర్తించు. దేవుడు నీకు తప్పక విడుదల యివ్వాలని ప్రార్థిస్తున్నానని ఆప్యాయంగా హెచ్చరించాడు. వెంటనే పరిశుద్ధాత్మ సహాయపడగా పొయ్యిలోనికి సిగరెట్లన్నీ విసిరేసాడు. దగ్గు రూపంలో లోపల మలినమంతా కఫం రూపమున పోయిన వెంటనే సంపూర్ణ స్వస్థత లభించింది. తిరిగి త్రాగాలన్న కోరిక సమసిపోయింది. క్రీస్తులో దాగిన అనుభవాలెన్నో లెక్కించలేనని గుర్తించగల్గి స్తుతించుట విశ్వాసి కర్తవ్యము.

గొప్ప విశ్వాసిగా నున్న రోస్ భర్త ఎమిల్ గతంలో సిగరెట్లు త్రాగేవాడు. "నీవు డబ్బు తగలేసి రోగాలు తెచ్చుకుంటున్నావు. మానలేవా? అని హెచ్చరించింది. ఒకరోజు జో, జీవితాన్ని గమనించి ఎమిల్‌కూడా సిగరెట్లు త్రాగుట పూర్తిగా మానివేసాడు. ప్రభువునకే మహిమ, రోజా దేవుని ఘనపర్చింది. ఒక రోజు రోజా స్నేహితురాలు రూత్ రోజాను పిలిచింది. ఆత్మీయ అవసరతలు గల ఒక కుటుంబాన్ని దర్శించాలి రమ్మని ప్రార్థించమని ఆహ్వానించింది.

దేవుడు తన చిత్తాన్ని ఎలా నెరవేర్చగలరో ఏమాత్రం తెలియకనే గ్రుడ్డిగా లోబడి ఆశ్చర్యకార్యాలకై ఎదురుచూడడం రోస్‌కు అలవాటు అపవిత్రాత్మలచే పీడించబడే 17 సం॥ల వయస్సు గల బిల్లీ వింత ప్రవర్తన చాలా వింతగా తోచింది. అతనిపై చేతులుంచి ప్రార్థించగా ఆత్మాభిషేకంతో గొప్పశక్తి శరీరాన్ని తాకింది. గొప్ప అరుపులు వినబడ్డాయి. ఏదో వింత జరుగుతుందని తోచింది. మరింత ఆతృతతో భారంతో రోస్ ప్రార్థించసాగింది.

బిల్లీ ముఖం ప్రశాంతతతో నిండింది. దురాత్మ వదిలిపోయింది. గతంలో చూచిన





బిల్లీ యితనేనా? అని ఆశ్చర్యపడ్డారు. దేవుని స్తుతించారు. బిల్లీ ముఖం నుండి ఒక ముసుగు తొలిగినట్లుగా రూత్ స్పష్టంగా చూచింది.

ఎందుకిలాంటి పరిస్థితికి దిగజారావు బిల్లీ అని ప్రశ్నించగా రాత్రి సమయాల్లో నల్లని ఆకారాలు చుట్టుముట్టగా నిద్రకు దూరముకాగా లైటు ఉంచుకొని సతమతమయ్యేవాడిని. సరిగ్గా గమనిస్తే అతని జీవితవిధానం నేటి తరంలో విపరీతంగా ఆకర్షించే హింసాత్మక సినిమాలు, టీ వి ప్రదర్శనలు, పిచ్చి రాగాలతో గంతులెత్తించే వెఱ్ఱి కేకలతో కూడిన పాటల ప్రభావము మానసిక బలహీనులపై ప్రయోగించబడిన సైతాను శక్తులే.

రోస్ జీవితంలో దేవుడు వాడుకొనిన మరొక రీతి సైతానుపై జయముపొందుట దైవసేవకులు ఉపవాసంతో ఆత్మీయ నింపుదలతో స్థిరమైన సమృద్ధి పంటతో మాత్రమే సైతాను బంధకాలనుండి విడుదల నివ్వగలరు. చాలాసార్లు ఎమిల్ రోజాలు యింట్లో సరకులు సమృద్ధిగా లేక బాధలుపడేవారు. ఉద్యోగ లోపంవల్ల తినడానికి రొట్టెలు కూడా సరిపోయినంతగా ఉండేవి కావు. ప్రక్క ఇంటిలో నివసించు ఎడిత్‌ను అడిగితే యిస్తారుగానీ, ప్రతి అవసరతలకు దేవునిపై ఆధారపడుట ఉత్తమమని భావించేది. ప్రతి విశ్వాసికి రోస్‌తో సహా జార్జిముల్లర్ గారు అనాధలను విశ్వాసమూలంగా అనుదిన అవసరాలకు పూర్తిగా ప్రార్థన ద్వారా అనాధలను పోషించుటకై అద్భుతాలు ఎదుర్కొనుట పరిపాటి. ఈ సత్యం విశ్వాసులకు సుపరిచితమే.

అదేరోజు మధ్యాహ్నం ఇంటి తలుపును ఎవరో తట్టారు. జెర్రీవచ్చాడు. తల్లిలేని జెర్రీ అమ్మమ్మ పెంపకంలో రోస్‌ని దర్శించి దేవుని ఆదరణ గతంలో అనుభవించిన జ్ఞాపకాలతో, కృతజ్ఞతగా ఒక రుచిగల రొట్టెను రోస్‌కు అందించాడు.

నిజానికి మాకీరోజు నీవందిచిన రొట్టె చాలా అవసరంలో వుపయోగపడింది. అంటూ ఆనందంగా అందుకుంది.

వెంటనే ప్రార్థించింది "ప్రియ ప్రభువా, మా ప్రతి అవసరాన్ని గుర్తించి అద్భుతంగా సహాయపడు గొప్ప దేవుడవు. అనుదినాహారము దయచేయువాడవు నీవే. అంటూ స్తుతించింది. ప్రార్థించిన వెనువెంటనే రోస్ మరొక స్నేహితురాలు రూత్, యింటికి వస్తున్నావనీ, రోస్ ఇంటిలో వాడుకొనుటకు వాళ్ళ నాన్నగారి ఫారంలోగల కోడిగ్రుడ్లు తెస్తున్నానని తెల్పింది. రోస్ నిత్యావసరాలకు భవిష్యత్తులో సరిపడు వస్తువు సంపద ఏనాటికానాడు అందించు పరలోకపు తండ్రి ఔదార్యాన్ని కొనియాడింది.

మత్తయి 6:25-34, ధన్యతల కొండ ప్రసంగంలో క్రీస్తు సువార్త సందేశంలో ముఖ్యాంశమిదే ఏమితింటామో, ధరిస్తామో అనే చింత విశ్వాసికి తగదనే క్రీస్తు హెచ్చరించారు. అన్నీ తెలిసికూడా క్రైస్తవులమైన మనం ఆ క్రీస్తు సువార్తలో సారాంశాన్ని ఉపేక్షిస్తూ జీవితంలో అన్వయించుకోవడంలో జాప్యం చేస్తూనే ఉంటాము.

మన అక్కరలన్నీ, కోరికలన్నీ తీర్చు నేర్పరియైన క్రీస్తు మనకున్నారని గుర్తించలేము. రోస్ కొరకు ఒక్క రొట్టె అవసరానికి చాలని తలంచగా, పన్నెండు రొట్టెలు, ఎన్నో డజన్ల గ్రుడ్లు, కూరగాయలు, రుచికరమైన కుక్కీలు, కేకులు, స్నేహితుల ద్వారా అందించిన ప్రభువు ప్రశంసనీయునిగా ఘనపర్చింది.

రోస్ సంఘంలో సన్నిహితంగా మెసిలే రూత్ అనుకోనిరీతిగా మరొక ప్రాంతంలో నివసింపదలచి వీడ్కోలు తెల్పుటకు రోస్‌ను దర్శించింది. మీ సంఘ కార్యక్రమాలైనా నాకు ప్రీతిపాత్రాలు మిమ్ములను వదలి వెళ్ళాలంటే నాకు చాలా దుఃఖంగా ఉంది. ప్రతి దినము ప్రతి వ్యక్తి కొరకు దైవ సన్నిధిలో మోకరిల్లి విజ్ఞాపన చేస్తానని వాగ్దానం చేస్తున్నాను.

రోస్ వెంటనే, ప్రియమైన రూత్, నీవు మన సంఘంలో స్త్రీలకు ఆదర్శమూర్తివి. మన సంఘాలలో విజ్ఞాపన చేయు, రోదన చేయగల స్త్రీలు లేవాలి. కావాలి.

సోమరులై, శరీరాశలకు బానిసలై రుచిగల వంటకాల తయారీలో విలువైన సమయాన్ని వ్యయం చేస్తూ, ముసలమ్మ ముచ్చట్లతో కాలం వ్యయం చేయు స్త్రీలు ప్రార్థనాత్మతో నింపబడాలి. అందరిపై సణుగుతూ, విసుగ్గా వుంటూ నిర్లక్ష్యంగా జీవించే స్త్రీలను దేవుడు వాడుకోలేడు. సమయం వెదకి దేవుని సన్నిధి వెదకితే ఉజ్జీవంగా క్రీస్తు కొరకు ఆరని మంటతో గొప్ప సాక్షులు కాగలరని గ్రహించాలి అంటూ బోధించేది.

రూత్ మంచి విశ్వాసి. ఆమె డెల్వేర్ అనే ప్రాంతంలో సముద్రతరంలో అందమైన ప్రకృతికి నిధిగల ప్రాంతాలను దర్శించడానికి రోస్ కుటుంబాన్ని ఆప్యాయంగా ఆహ్వానించింది.

ఆమె ఇల్లుకూడా ప్రాచీన వస్తు సముదాయంలో వింతగా చూచి ఆనందించగల అవకాశముందని ప్రోత్సహించింది. రోస్, గొప్ప విశ్వాసి, ఏ సమయమైన యే స్థితిలోనున్ననూ ఆత్మాభిషేకముతో నింపబడిన ప్రార్థించే, ప్రకటించే క్రీస్తు చేతిలో ప్రత్యేక సాధనం గనుక కొన్ని కరపత్రాలు పర్సులో వేసికొని ఏ ఆత్మీయ అవసరతలో ఎవరుంటారో ప్రభువు ప్రభోధించగలడనే విశ్వాసంతో రూత్‌ను దర్శించడానికి పయనమయింది. దేవుని సంకల్పాలన్నీ యాదృచ్ఛికమని గ్రహించగల్గు ఒక అనుభవం రోస్ ఎదుర్కొంది. అదే సమయంలో జెర్రీ అనే వ్యక్తి క్రొత్త కరపత్రాల ప్యాకెట్ అందిస్తూ "దైవ సేవకై వినియోగించండి ఆంటీ" అంటూ రోస్ చేతికిచ్చాడు.

ఆకలిలో నున్న రోస్‌కు అమ్మమ్మ తయారుచేసిన రొట్టె అందించిన వ్యక్తికూడా జెర్రీ గనుక జెర్రీ సమయోచిత సహాయాలన్నీ దేవుని ప్రేరేపణయేనని రోస్ గ్రహించి దేవుని స్తుతించింది.

రోమా 8:28, సమస్తము సమకూడి జరుగుట యిదియే. యెషయా 65:24, యీ నమ్మదగిన వాక్యము దేవుని సందేశమేనని రోస్ నమ్మింది.

రోస్‌కు ఆస్పత్రుల సందర్శన, జైలు ప్రాంతాల్లో కరపత్రాలు పంచి ప్రార్థించు పనిలో



26 Grace Vijaya 5

సహకారిగా నిల్చిన ఏకైక ప్రియతమ మిత్రురాలు షెర్లీయే. షెర్లీ ఒక రోజు ఎవరో అందించిన మంచి మాసపత్రిక స్థిరమైన రాయి Solid rock చదువు అవకాశం కల్గింది.

ఆ పత్రికలో "కరపత్రాలు ఉచితముగా పంపబడును" అనే శీర్షక లభించింది. వెంటనే ఆర్డరు చేసేసింది. ఆ సమయంలోనే రోస్‌కు ప్రముఖ వ్యక్తులైన డేవిడ్ గారి ప్రార్థనా సమావేశాలకు ఆహ్వానం వచ్చింది. రోస్, యిష్టపడే పరిచర్యను గూర్చి పూర్తి అవగాహనగల డేవిడ్ గారిని దర్శించాలనీ వారి కార్యక్రమాలైన, మద్యపాన బాధితులకు పునరావాస కార్యక్రమాలు, విచ్ఛిన్న కుటుంబాలతో చర్చలు, నిరాశాపూరితులను ఆదరించు యీ విలువైన ఉద్యమాలు రోస్ జీవితంలో గొప్ప స్ఫూర్తినిచ్చి సేవను విస్తృత పరిచాయి. వారందించిన క్రీస్తుతో స్థిరమైన పునాది అనే పుస్తకాలు రోస్ పరిచర్యకు అధికంగా తోడ్పడ్డాయి.

యోహాను 15:7, క్రీస్తులో నిలిచియుండాలనే సందేశంలో రెండు ప్రధాన అంశాలున్నాయి. దైవచిత్తాన్వేషణలో ఆయన సన్నిధి సమీపిస్తే మన అవసరాలు తీర్చగల వనరులనిస్తారు. అంతేకాదు. మన ప్రణాళికలన్నీ నెరవేర్చగలరు. అని నమ్మిన రోస్‌కు కాథరిన్ కౌల్‌మేన్ గారి జీవితం ఆదర్శం. వారి పుస్తకాలు ఆస్పత్రిలో రోగుల కందించు పరిచర్య చాలా యిష్టం. అవి సంపాదించి యితరులకందించుటలో అత్యధిక సంతృప్తిని పొందేది. రోస్ చేయు పరిచర్యకై వినియోగించడానికి తగిన పైకముండేదికాదు. ఆమె ప్రతి అవసరాన్ని ప్రభువుకు తెల్పేది. అద్భుతమైన రీతిగా ఆమె ప్రార్థనా విన్నపాలకు జావాబుగా ఒకరోజు మారియన్ అనే స్నేహితురాలు "రోస్ ప్రతిసారి ప్రార్థించే సమయంలో నీ పేరే కన్పించడం వల్ల నీవు చాలా ఆర్థికావసరంలో నున్నట్లు గ్రహించాను. నీ పుస్తక పరిచర్యకై కొంతసొమ్ము చెక్కు ద్వారా పంపుతున్నాను. దేవుని మహిమార్థం వినియోగించు" అని పోస్టుద్వారా వచ్చిన వుత్తరాన్ని బట్టి దేవుడు మరియను ప్రేరేపించి రోస్ ప్రార్థించిన వెంటనే పొందిన జవాబును బట్టి దేవుని ఘనపర్చింది. బలులర్పించుట కంటే విధేయత అవసరం. రోస్ స్నేహితురాలు దేవుని ప్రేరణకు వినయంతో లోబడి చేసిన త్యాగం రెండూ విలువైన దైవసేవా వనరులే. సొమ్ముదొరికింది గానీ పుస్తకాలనెలా పొందాలి? షెర్లీ రోస్ మరలా ప్రార్థించారు.

దేవుడే చూచుకొనునని నమ్మారు. రోస్ జీవితాన్ని నడిపించే ఆత్మీయ ప్రభావం సరిగ్గా ఫిలిప్పు గాజాకు పోవుమార్గంలో పరుగెత్తి పరిచర్య చేయుటకు తోడ్పడిన నడిపింపుతో పోల్చవచ్చును.

ఒక బుధవారం ప్రార్థనాకూటంలో రోస్‌కు పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా ఎలియాజరు గారి రెస్టారెంట్ దర్శించాలనే ప్రేరణ రాగా, ఆమె సన్నిహితులైన హెలీనా, షెర్లీల తోడుతో వెళ్ళారు. రోస్ వద్ద బిల్లిగ్రహం గారి కరపత్రాలు లేదా రక్షణ సందేశాన్ని చాటి చెప్పు పత్రాలు సంసిద్ధంగా ఉంటాయి.

ఆ రోజు ముగ్గురూ కలిసి ఎలియాజరు గారిని చేరి కాఫీ త్రాగారు. భక్తిగల విశ్వాసితో మాట్లాడసాగారు కానీ ఏదీ వింత సంభవించలేదు.

రోస్ మాత్రం సమీపంలో నున్న అనామకులందరికీ కరపత్రాలు పంచసాగింది. వారు రెస్టారెంటు దాటి వస్తుండగా ఒక వ్యక్తి పరుగున చేరి "అమ్మా మీరిచ్చిన కరపత్రాలు చాలా బాగున్నాయి. నేను కూడా దైవసేవకుడినే. స్వస్థతావరంగల కేథరిన్ కౌర్‌మెన్ గారి ప్రసంగాలలో నేను పాటలు పాడుతూ ఉంటానని తెల్పాడు.

వెంటనే రోస్ ఆలోచించసాగింది. కాథరిన్ గారి చరిత్రగల కరపత్రాలు ఆమె ఆస్పత్రి పరిచర్యలో చాలినంతగా లేవు. ఆమె ఆలోచన గ్రహించిన వాడై "అమ్మా, మీకు ఆమె కరపత్రాలు కావాలంటే మీకు కొన్ని అందించగలను." అన్నాడు. చెక్ అందిన కొద్దిరోజుల్లోనే పుస్తకాలున్న పార్సిల్ అందింది. సేవకు అవసరమగు డబ్బు ప్రార్థన ద్వారా మారియన్ అందించగా, పుస్తక రూపంలో పాస్టరుగారు రోస్ చెంతకువచ్చు రీతిలో సహాయమందించిన క్రీస్తును కీర్తించారు. రోస్ నమ్మిన క్రీస్తులో అపజయములేదు.
ఆదికాండము 24:40

యెహోవాయే సర్వ సమృద్ధి యిచ్చు రీతిగా చూచుకొనును. ఒక రోజు రోస్ క్రీస్తు స్వరాన్ని విన్నది. "రోస్, నీకు కరపత్రాలిచ్చిన పాస్టర్ గారికి క్రిస్మస్ కానుక యివ్వాలిసుమా!" అయితే రోస్ ఆ స్వరాన్ని ఉపేక్షించింది. కొంతకాలమైన తర్వాత క్రిస్మస్ షాపింగ్ చేయు సమయాన పాస్టరుగారు కనిపించారు." అరె, పాస్టరుగారు మీరేమి కొనాలని వచ్చారండీ" అనే ప్రశ్నకు జవాబుగా, అమ్మా రోస్, నా భార్యకు క్రిస్మస్ కానుకగా ఒక కోటు కొనాలని వచ్చాను" అన్నారు. యీ సొమ్ము నాకు మీ వంటి విశ్వాసి బహుమతిగా యిచ్చిందేనండి" అన్నారు. వెంటనే రోస్ సిగ్గుపడింది. తన వంటి మరొక విశ్వాసి దేవుని స్వరానికి విధేయతతో చెవియొగ్గారని గ్రహించి మరొక సారి ఎన్నడూ దేవుని స్వరాన్ని అలక్ష్యం చేయుటకు సాహసించలేదు. యిచ్చుటలో ధన్యత తెలిసికుంది.

రోస్, ఎమిల్ దంపతులు రూత్ ఆహ్వానమందుకొని సముద్ర ప్రాంతంలో ఉండే యింటికి వచ్చేసారు ఆ రాత్రి రోస్‌కు నిద్ర లేదు. ఏదో క్రొత్త వాతావరణమని భావించింది కాని, భయంతో శరీరం కంపించసాగింది. సైతాను శక్తి ప్రభావమని గ్రహించి క్రీస్తు రక్తముకై జయమని ఉచ్చరిస్తూ ఆ రాత్రి జాగారం చేయగా కాస్త తెప్పరిల్లింది.

రోస్, ఆ రోజు ఉదయాన్నే యీ పరిస్థితి రూత్‌తో చెప్పగానే కాస్త భయపడింది. ఈ లోక శక్తులకన్నా క్రీస్తు నామము రక్తం ఆశ్రయించిన మనము ఆ ప్రభావ శక్తితో సైతానును ఓడించగలము. మనలో నున్న గొప్ప క్రీస్తు లోకాన్ని సైతాన్ని జయించిన జయ శీలి అని ధైర్యం చెప్పింది. ప్రతి చిన్న, పెద్ద ప్రార్థనలకు సూటిగా జవాబిస్తారన్న సత్యాన్ని రోస్ ఒక రోజు పీతల వేటలో నేర్చుకుంది.

ఒకరోజు పీతల వేటకై రూత్ యింటివారు రోస్ కుమారుడు కలిసి సర్దాగా వెళ్ళారు.





అందరికీ పీతలు దొరికాయి. రోస్ కుమారునికి ఏమీ దొరక నందున నిరుత్సాహ పడ్డాడు. ఆ తర్వాత రోజు పీతల వేటకు రోస్ వెళ్ళలేదు. యింటి పనులు చేస్తూ ప్రార్థనకోసం సమయం వెచ్చించింది.

ఆ ప్రార్థనలో అంశం ఏదనగా ఆమె కుమారుడు డొరీ ఆనందం కల్గేలా పీతలు దొరకాలి. "సహాయపడండి ప్రభూ" అంది. క్రీస్తు తన ఐశ్వర్యం చొప్పున మహిమలో మన ప్రతి అవసరత ప్రతి అనే మాటలో పీతలు దొరుకుట కూడా యిమిడి ఉంది.

ఆ రోజు డొరీ అందరికన్నా పెద్ద పీతలు పడ్డాయని ఆనందంగా ఎదురయ్యాడు. ఆమె ప్రార్థనకు జవాబు పొందింది. తిరిగి ప్రయాణించు కారు అతి వేగంగా వెళ్లుట రోస్ గమనించి "ఎమిల్, కారు వేగం పూర్తిగ తగ్గించండి" అని హెచ్చరించింది. ఆకారు టైరు అకస్మాత్తుగా పగిలినట్లు వారు గుర్తించారు. రోస్ వేగం తగ్గించాలన్న హెచ్చరిక దేవుడు రాబోవు ప్రమాదాన్ని తగ్గించుటకు నిర్ణయించినట్లు పూర్తిగా గ్రహించింది.

మన సంతానంపై మన మెంత శ్రద్ధతో గమనించి పెంచుకుంటామో, క్రీస్తు తన బిడ్డలను అన్ని వేళలా కునుకక నిద్రపోక కాపాడువాడు.

ఒక ఆదివార ప్రసంగం సమయంలో పాస్టర్ గారూ ప్రసంగిస్తున్న సమయంలో రోస్ హృదయంలో "ప్రార్థించు, పాస్టరుగారి ఆత్మీయ సమృద్ధికై ప్రార్థించు" అని తీవ్ర ప్రేరేపణ కలుగుగా "ప్రభూ, పాస్టర్ గారిని ఆత్మతో అభిషేకించండి. ఆమెన్" అంది.

ప్రార్థన పూర్తికాగానే పాస్టరుగారు రోస్‌ను సమీపించి" అమ్మా, మీ ముఖంలో దేవుని మహిమ ప్రకాశించుట నేను గమనించి చాలా ఆనందించానమ్మా" అన్నారు.
నిర్గమ 34:29,30

సీనాయి పర్వతంపై మోషే ప్రార్థించి దిగివస్తున్న రీతిలో అతని ముఖం ప్రకాశించుట అతనికి తెలియలేదు. దేవుని భక్తుల విజ్ఞాపన ప్రార్థనా ఫలితంగా దేవుని దివ్యప్రసన్నతకు గల వాక్య రహస్యమేమనగా "నీతి సూర్యుడు నీపై ఉదయిస్తాడు. ఎంత గొప్ప దీవెన యేసు యిచ్చు దీవెన రోస్ సోదరి ఒకరోజు సమాధిలో భద్రపరచు హోమ్‌కు రమ్మని ఆహ్వానించింది. చనిపోయిన వ్యక్తి నాస్తికుడు. అతని కొరకు ప్రార్థనలు జరిగాయి. ఎన్నడూ చర్చి ముఖం ఎరుగడు. మేరీ మాటలను బట్టి రోస్ ఆ ప్రాంతంలో ఏదొక ఆదరణ వాక్యం చదివి ప్రార్థించాలని కోరింది. మేరీ చాలా సున్నితమైన దయగల స్వభావం గలది. ఆమె మాట మన్నించి కీర్తనలు 23, యోహాను 14 అధ్యాయములో ఆత్మకు సేదతీర్చు వాక్కులు ఉపకరిస్తాయని తలంచి రోస్, అక్క మేరీ కోరిన స్థలానికి తరలి వెళ్ళింది. ఎందరో సుపరిచితులు కలసారు. చనిపోయిన వ్యక్తి కుమార్తె ఆనీ, రోస్‌ని ఆహ్వానించింది. బైబిల్లో కొన్ని వాక్యాలు నాకోసం చదువగలరా రోస్? అని అడిగింది. మేరీ మనస్సులో మాట ఆనీ అభ్యర్థనలో ఏకీభావం కేవలము దేవుని సంపూర్ణ చిత్తంగా మేరీ, రోస్ స్పష్టంగా గ్రహించారు.

దుఃఖితులకు ఓదార్పు నిచ్చుటలో దేవుని ప్రణాళిక నెరవేరునట్లు రోస్ అర్ధవంతంగా చదివిన దైవవాక్య భాగాలు ఆనీకి ఆదరణనిచ్చినందుకు వందనాలు తెల్పింది.

దుఃఖితులంతా ఓదార్పుపొంది నెమ్మదితో నుండుట గొప్ప విశేషంగా భావించారు. ప్రభువు ఆత్మతో నింపబడిన వ్యక్తుల వునికి శాంతి ప్రదంగా మార్చువాడు దేవుడే.

ఒక రోజు రోస్ చిన్ననాటి స్నేహితురాలు హెలెన్ రోస్ యింటికి వచ్చింది. అప్పటికే యింట్లో పాస్టరు షాలేం గారు జిర్రీ అనే స్నేహితులున్నారు. హెలెన్ వీరి ముగ్గురిని చూస్తూ, కళ్ళల్లో కాంతి గల వారిని చూడాలని వెదకుట నా కిష్టము మీ ముగ్గురి కళ్ళలో వింతదైవకాంతి తాండవిస్తుంది. అని చెప్పగానే రోజు ఆనందంగా జవాబిచ్చింది.

"అది దేవుని చూపుసుమా!" అంది. అది క్రీస్తును నమ్మి వెంబడించిన రక్షణానుభవం గల విశ్వాసి వెళ్ళుచోటెల్లా స్పష్టంగా దేవుని సన్నిధి వుంటుంది. ఏదో ప్రత్యేకత వీరిలో వుందని స్పష్టంగా గమనించగలరు. కానీ ఆ ప్రత్యేకత ఏమైయుంటుందో వారికే తెలియదు. అనుకోని రీతిగా హెలెన్ తన తండ్రిని కోల్పోగా, ఆదరించడానికి రోస్ వెళ్ళగా," రోస్ నీ ముఖం చాలా కాంతితో ప్రకాశించుట చూస్తున్నానంది. దేవుని ఉనికి ప్రసన్నత రోస్‌ను వెంటాడినట్లు చూపరులు గ్రహించేవారు.

యోహాను 14:2,3, క్రీస్తు ఆదరణనిచ్చు వాక్యాలు పరలోకధ్యానం, నివాసాలు గూర్చి వివరించు సమయాన ఆమె ముఖ వర్చస్సు కాంతిగా మారుట హెలెన్ మరలా ప్రశంసించింది.

దేవుని బిడ్డల ముఖంపై ఆయన కాంతి వింత వెలుగు ప్రతిబింబిస్తుందని దేవుని సన్నిధి కాంతి ఎల్లప్పుడూ ప్రకాశిస్తుంది. అన్నమాట నిజము.

2 కొరింథి 4:7, ఒక రోజు రోస్ పాతకాలపు తన స్నేహితురాలు తనతో షికారు కెళ్ళాలని అభ్యర్ధించింది. యిద్దరూ ప్రార్ధన చేసికొని వెళ్లదలచారు. దేవుడు వీరికేమి సిద్ధపరిచారో వారికే తెలియదు. వారిద్దరూ ఒక చెట్టు నీడచేరారు. ఖాళీ స్థలాల్ని పోలాన్ని చూస్తున్నప్పుడు దేవుని ఆత్మ రోస్‌పై బలంగా ఆవరించింది. రోస్ గొంతెత్తి పాడసాగింది. ఆ శబ్దతరంగాల ధ్వనికి చెవులన్నీ మార్మోగాయి. ఎందరో కలిసిపాడినట్లుగా ఎన్నో స్వరాల శబ్దం వినిపించింది. రోస్ స్నేహితురాలు జీన్ ఆమె స్వంత భాషలో గొంతు కల్పింది. యిద్దరూ ఏకీభవించి పాడసాగారు.

కీర్తన 40:1, నా నోట క్రొత్తపాట నా దేవుడిచ్చారు. అని ఆ పాట భావం. రోస్ కిది క్రొత్త అనుభవమే.

దేవుని శక్తి సంపద రోస్ జీవితాన్ని విభిన్న అనుభవాలతో నిర్దేశిస్తుందని రోస్ గ్రహించి, దేవుని ఎడతెగక స్తుతిస్తూ విశ్వాస యాత్ర సాగించింది. ఒక రోజు రోస్ బంధువులబ్బాయి వారింటికి వచ్చాడు. రోస్ ఆమె ఆత్మీయానుభవాలన్నీ ఏకరవు పెట్టింది.

"ఆంటీ రోస్, నీవు తెల్పిన వివరాలన్నీ ఆమోఘంగా ఉన్నాయి. అంతేకాదు





సందర్భానుసారంగా ఒకదానికొకటి సమన్వయం చాలా స్పష్టంగా ఉంది. పజిల్‌లో ముక్కలను అమర్చిపెట్టినట్లు వివిధ పరిస్థితుల్లో, వివిధ వ్యక్తులలోగల సంభాషణలు సందేశాలు అనుకూలంగా కలిసాయి. రోస్ వెంటనే 'రే' అనే బంధువు గూర్చి ప్రార్ధించింది." పరలోకపు తండ్రీ, రే కొరక అద్భుతమైన అనుభవాన్నిచ్చి, అది కేవలము నీ చిత్తంగా జరిగినట్లు ఒక సదావకాశాన్నివ్వండి. ఆమెన్" అని ప్రార్ధించింది.

'రే' అనే వ్యక్తి అనుభవంలో ఆ రోజే ఒక సోదరి ఒక కరపత్రాన్నిచ్చింది. Let go and Let God, "పోనీయండి, దేవుని పొందండి"ఆ తర్వాత రోజు వార్తాపత్రికల్లో క్రీడల విభాగములో అదే మాట కన్పించింది. వెంటనే దేవుని ఆత్మ రోస్ ప్రార్ధనాప్రభావంతో ఆవరించిన భావం కలుగ వచ్చుని భావాలకు ప్రతిగా చల్లని నీటితో ముఖం కడుక్కున్నాడు. మరలా పేపరులో అదేమాటలు కన్పించగానే వెంటనే వినయంతో మోకరిల్లి ప్రార్ధించాడు. ఆరోజు సాయంత్రం 'రే, రోస్‌ను కలిసి తన అనుభవాన్ని వివరించగా రోస్ తన ప్రార్ధనను ఆలకించి జవాబిచ్చిన క్రీస్తును ఘనపర్చింది. సంఘటనలను అనుకూలించి అమర్చుట ప్రభువు కార్యమేనని దేవుడే నన్ను సాక్షిగా మార్చాడని ఆనందించింది.

యోవేలు 2:28,29, ఒకరోజు భర్త ఏమిల్ క్యాంప్ బిల్ గారి యింటి మీదుగా చెట్ల మధ్య సుందరమైన గృహాన్ని తిలకిస్తూ యీ గృహం తమకు స్వంతమయితే ఎంతో బాగుంటుందని తలంచాడు. అనుకోని రీతిగా ఆ యింటి యజమాని చనిపోయారు. ఆమె భార్యను రోస్ ఆదరించేది. ఆమె, భర్త లేని యిల్లు అమ్మదలచింది. రోస్ ఆమె కుమారుడు డేవిడ్‌కి తెల్పింది. ఆ రాత్రి కలలో మేరీ ఆన్ ఇంటిలో ప్రవేశించారు కానీ ఒక్క మాటన్నా మాట్లాడలేనట్లు ఆ యింటి యజమానికి కలలో కన్పించగా రోస్‌ను అర్ధం అడిగింది.

లూకా 11:9,10, అడగండి మీకిస్తానన్న క్రీస్తు మాటలు స్పష్టంగా అర్ధమయింది. "ప్రభువా ఈ కల నిజమైతే డేవిడ్‌కు ఇల్లు సమకూర్చండి" అని రోస్ ప్రార్ధించింది. ఆ రోజుల్లో రోస్ స్నేహితురాలు రోస్‌ను చూడడానికి వచ్చింది. డేవిడ్ అతని భార్యకు యిల్లు అవసరత రోస్ తెల్పింది. ఎంత భక్తిగలవారైనా వారికి ఆవరోధాలు నిరుత్సాహాలు తప్పవు. అయితే యిద్దరు ముగ్గురు కలిసి ఏకీభవించి చేయు సహవాస ప్రార్ధన బలం తప్పక జవాబునిస్తుంది.

డోరతి ప్రవచనం బట్టి 11 వ ఘడియలో అనగా ఆఖరు క్షణాల్లో యిల్లు వారికే దక్కుతుందని చెప్పిన మాట, రోస్ కోడలు జ్ఞాపకం చేస్తూ, ఏమీ జవాబు రానందున సణుగుట కారంభించింది.

అయితే ప్రభువే ఆమెకు దర్శనంద్వారా ఆమె చర్చిలో ఉండగా చేతులెత్తి స్తుతించుటతో పాటు మెల్లని స్వరాన్ని వింది. "అడుగుడి మీకివ్వబడును." మేరీ ఆనీలో విశ్వాసం బలపడింది. వెంటనే క్రొత్తయిల్లు పొందుకోగా దేవుని స్తుతించింది. రోస్ భర్త ఎమిల్ ఆ యింటిని కోరుట ఆ తర్వాత పొందుటలో చాలా ఆనందించారు. మంచి ఆలోచనలు

కల్గించి, దాని సఫలతకై మార్గాన్ని సంసిద్ధపరచువాడు యెహోవాయే. దేవుడు పక్షపాతికాదు. అధికంగా ఆత్మీయత గలవారికే దర్శనాలు కలలద్వారా సంధిస్తాడనేది నిజము కాదు గానీ అసాధ్య సరిస్థితుల్లో అచంచల విశ్వాసంతో దేవుని దయ కోరి ప్రార్థించే వారందరికీ తప్పక దయగల దేవుడు జవాబు దయచేయగలడు.

ఒక రోజు రోస్ కారు చాలా శబ్దాలు చేస్తూ గలిబిలి చేసింది. రోస్‌కు కారు డ్రైవింగ్ రాదు. అదే వారిలో ఒక స్త్రీ రోస్‌ను ఆహ్వానించింది. తిరిగి యిల్లు చేరారు. అకస్మాత్తుగా ఎమిల్ గమనించింది ఏమనగా తమకారు సీలలు ఊడి చక్రాలు వదులయ్యాయి. ప్రమాదము తప్పించిన దేవుని స్తుతించారు.

కీర్తనలు 121:3-8, రాకపోకలలో కాపాడు దేవుడే మన దేవుడని స్తుతించారు. ఒక వేసవి ఒంటరిరాత్రి. రోస్‌కు తన స్నేహితురాలు బెట్సీని పలుకరించాలని ఆశించి ఎమిర్‌తో ప్రయాణమయింది. ఆమె యిల్లు దారి సరిగ్గా తెలియదు. అంతో ఎవరినైనా కనుక్కోవాలని ఆశించగా సమీపంలో తప్ప త్రాగిన వ్యక్తి ఎదురయ్యాడు. బెట్సీ నా కుమార్తె యిక్కడికి సమీపంలోకి నివసిస్తుంది. నేను మీకు తోడుగా వచ్చి చూపించగలనన్నాడు. దేవుడు రోస్‌ను చక్కని ఆలోచనలతో నడిపించుట ఆయన కృప అని ఎప్పుడూ గ్రహించి స్తుతించేది.

హెబ్రీ 11:6, దేవునిని అత్యాసక్తితో వెదకి వెంబడించు వారికి దేవుడు సమీపంగా ఉంటారు. చివరకు బెట్సీ యిల్లు చేరి అందరూ ఆనందంగా గడిపారు. రోస్, బంధువులు స్నేహితులు ఉపయోగించిన వస్త్రాలు, అవసరతలో నున్న వారికి అందించేందుకు సేకరించి యింటి అటకపై నుంచారు.

దేవుని కన్నులు నిరంతరము అవరసతలో నున్న వారిని కనిపెట్టి చూస్తూ ఉంటాయని ఏదో రీతిగా, ఎవరి ద్వారానైనా వారికి సహాయమందునట్లు దయకల్గి ఉంటారనుటకీ అనుభవం మంచి ఉదాహరణగాఉంది.

బరువెక్కిన ఆ అటక పడిపోవు స్థితిలో నుండగా వారు దేవునికి ప్రార్థించి అవసరతగల వారికి అందించు మార్గము చూపండి ప్రభువా, అని ప్రార్థించసాగారు.

మత్తయి 25:36-40, వస్త్రహీనులకు వస్త్రాలనిస్తే, ఆపదలో నున్నవారిని ఆదుకుంటే అది దేవునికి చేసినట్లేనని మారే ఆ వ్యక్తుల యొద్దకు నడిపించండి అని ప్రార్థించిన ప్రార్థనకు తప్పక జవాబు వస్తుందని వేచియున్నారు. అదే రోజు బడ్ అనే భక్తుడు రోస్, ఎమిల్ గారింటికి అతిథులుగా వచ్చారు. "అప్పలాచియా (Appalachia) ప్రాంతంలో నిరుపేదలున్నారు. నాదగ్గర చాలా తక్కువ వస్త్రాలున్నాయి మీ నుండి యిట్టి సహాయం లభించే అవకాశాలున్నాయా? నావద్ద సంచులన్నీ ఖాళీగా ఉన్నాయి. మీరేమైనా వస్త్రసహాయం చేయగలరా?" అన్న బడ్ ప్రశ్నకు రోస్ చాల ఆనందించింది. ప్రార్థనకు జవాబంత త్వరలో లభిస్తుందని ఊహించలేదు. ఏ సైజు సంచులున్నాయ్ అన్న ప్రశ్నకు



29 Grace Vijaya 5

బడ్ వివరణ యివ్వగా,

"దయతో పదిహేను సంచులు తెండి" అంది. దేవుని పద్ధతులన్నీ సకాలములో జరిగించు సరియైన పద్ధతిలో ఎమిల్ గతంలో నేవీలో ఉద్యోగిగా వస్త్రాలు సర్దుటలో నేర్పు గలవాడైనందున ఎంతో శ్రద్ధగా, సవ్యంగా బట్టలను చక్కగా అమర్చుటలో శ్రమించాడు. దేవుని సేవకు వీరు ముగ్గురితో పాటుగా అటక కూడా తోడ్పడిందని హాయిగా నవ్వుకున్నారు. దేవుని మనస్సారా స్తుతించి వందనాలు చెల్లించారు.

**రోస్ ఎమిల్ కుమారుడు తప్పిపోయి దొరుకుట :**

రోస్ సుపుత్రుడు బయటకు వెళ్ళి సకాలమునకు యిల్లు చేరలేదు. అతని వయస్సు 13 సం॥ మాత్రమే. అందరూ ఖంగారు పడుట ప్రారంభించారు. రోస్ దేవుని చిత్తంలో నున్న విశ్వాసి గనుక పరిశుద్ధాత్మ ప్రేరణద్వారా వాడు చాలా ప్రమాద స్థితిలో నున్నాడని తెలిసికోగల్గింది.

ఆతృతతో ఎమిల్, అతని పెద్దకుమారుడు డేవిడ్ చిన్న బాబును వెదకే ప్రయత్నానికై బయలుదేరు సమయాన, నేను వస్తానని రోస్ బయలుదేరింది.

ఆ ప్రాంతంలో నున్న బీచ్‌లో వజ్రాల వేటకై సాహసం చేయాలని యిసుకదిబ్బలు గల ప్రాంతములో ఉంటాడని అంచనా వేశారు. సరిగ్గా అదే స్థలానికి అందరూ చేరారు. బాలులిద్దరూ కొట్టుకుంటున్నారు. పైన ఒక బాలుడు క్రింద నిలిచిన బాలుని బాధించసాగాడు. ఆ క్రిందున్న బాలుడు రోస్ కుమారునిగా వెంటనే గుర్తించింది. కొందరు యౌవ్వనస్తులు ఆ వింత గొడవ తిలకిస్తూ ఆనందించసాగారు. రోస్ వెంటనే సమీపంగా నున్న కర్ర చేబూని వారిని చేరింది. పైనున్న పెద్దబాలుడు తమ కుమారుని తల బండకేసి బాదసాగాడు. రోస్ పెద్దబాలుని చిదకబాదడం ప్రారంభించింది. రోస్ కలుగజేసికొని కర్రదెబ్బ పడకపోతే, అసహాయస్థితిలో రోస్ కుమారుడు మరణమయ్యేవాడే.

"అమ్మా, మీ అబ్బాయి నన్ను బోటు దొంగ" అని నిందించాడు. అని జాన్ చెప్పాడు.

"ఎందుకిలా కపాలము పగిలేలాగా తల బాదుతున్నావు? మెదడు చితికిపోయి పిచ్చివాయ్యేవాడు కదా! అంటున్న రోస్ మాటలకు దగ్గరున్న ఒకమ్మాయి "ఆంటీ, మీ అబ్బాయి అమాయకుడండీ జాన్‌ను నిందించలేదు." అని సాక్ష్యమిచ్చింది. "అమ్మా, మీరంతా యిది చూస్తూ ఎలా అనుమతించారు?" అని రోస్ అడిగింది.

"జాన్ ఆకారం చూచి, వాడి క్రూరత్వానికందరూ భయపడతాండీ" అంది.

దేవుని ఉద్దేశములో రోస్ తన కుమారుని రక్షించుకొనుటతోపాటు అక్కడున్న యవ్వనస్తులకు బుద్ధి చెప్పాలని ఆశించింది. దేవుడొక ఆపద మనకు రప్పించడంలో ఒక ప్రత్యేక లాభకరమైన నేర్చుకోగల అనుభవాలుంటాయనుటకీ సంఘటన చాలు. ప్రభువు తన చిత్తంలో ఆపదలో కాపాడు దేవుడని ఆ కుంటుంబీకులంతా గ్రహించుట ఒక పాఠముకాగా దేవునెరుగనివారు దేవుని గూర్చిన సందేశాన్ని అందుకొను రెండవపాఠం.

యిక రోస్ నోరు తెరచింది.

"యవ్వనస్తులారా! సజీవుడైన దేవుడు మనకున్నాడు. నా కొడుకు మీ వంటివారి చేతిలో శ్రమలో నుండి ఆపదనెదుర్కుంటున్నట్లు స్పష్టంగా నాకు తెలియజేసారు. ఆ స్థలాన్ని కూడా సరిగ్గా చూపించారు. నా బిడ్డను ప్రమాదస్థితిలో నేను కనుగొన్నాను. ప్రతి పరిస్థితిని స్పష్టంగా చూడగల కన్నులు గలవాడే నేను నమ్మిన నా దేవుడు. ప్రభువు నన్నీ స్థలంలో నుంచుట ఆయన ప్రత్యేక ప్రణాళిక.

మత్తయి 18:10 , రోస్ కుటుంబం దేవుడు తమను రక్షించిన రీతినిబట్టి స్తుతించారు. మరొకసారి రోస్ కుమారుడు డ్యూనె కారులో ప్రయాణం చేయుసమయంలో ఎవరో ఆ కారును దొంగిలించారు. తాళాలు కారుకే వదలి పెట్టాడు. యింటికి వచ్చి తల్లిదండ్రులకు తన గోడు తెల్పగా పోలీసురిపోర్టిచ్చారు. అది ప్యామిలీ అందరూ వాడు కారు గనుక పెద్దకుమారుని ప్రాముఖ్యమైన వస్తువులన్నీ ఆ కారులోనే ఉండిపోయాయని డేవిడ్ సణుగుడు ప్రారంభించాడు.

రోస్ తలంపులలో ఏమీ గాభరా పడలేదు సరికదా, చాలా ప్రశాంతంగా నిలిచింది. ప్రతి పరిస్థితి దేవుని ఆధీనంలో నున్నట్లు గ్రహించింది.

ప్రసంగి 8:11, ఒక పరిస్థితి ఆరంభం కంటె అంతము మేలైనది. రోస్ భర్త ఎమిల్ మాత్రం, అసహనంతో కారును గూర్చి ఆలోచించసాగారు. కారు వారికి త్వరలో చికాగో ప్రాంతాలను దర్శించాలనే ప్రణాళికలోనే వున్నారు.

రోమా 8:28, దేవునిపట్ల విశ్వాసులకు సమకూడి జరుగునను వాగ్దానాన్ని నమ్మారు. ఆ రోజే అర్థరాత్రి సమయంలో వారి కారు దొరికిందని తమకుమారుని స్వరం వినిపించింది.

మార్కు 9:23, దేవునిని నమ్మువారిని సమస్తము సాధ్యమే. ఆ రాత్రి 9 గం॥ వేళ స్నేహితులతో పిట్స్ బర్స్‌రోడ్డు మీద వారికుమారుడు రోడ్లన్నీ గాలించాలని బయలు దేరి వెళ్ళాడు. అతని భార్య కాస్త ధైర్యాన్నిచ్చింది. "మీ అమ్మ రోస్ గారు తప్పక ప్రార్థిస్తారు. ఆమె ప్రార్థన విజయాన్నిస్తుంది. "ఒక స్నేహితుడు ఆ కారును ముందుగా చూచాడు. "కారు దొరికింది. తాళాలు కూడా ఉన్నాయి. పెద్దబ్బాయి వస్తువులు కూడా భద్రంగా ఉన్నాయి.

దేవుడు తమ ప్రార్థనలకు జవాబిచ్చు రీతిని బట్టి రోస్‌తోపాటు అందరూ దేవుని స్తుతించారు.

ప్రసంగి 3:4,7, ఎంతో విలువైన వాక్యభాగం గుర్తించి దేవునికి కృతజ్ఞత చెల్లించారు. మౌనముగా ఉండుటకు సమయం గలదు. రోస్ మౌనంగా ప్రార్థించింది.

"ప్రభువా సరియైన సమయంలో ధైర్యంగా మాట్లాడుటకు కృపనీయండి. మరొక పర్యాయం తిరిగి కారుపోయింది ఆ సందర్భము విభిన్నమయినదే.

మత్తయి 25:36, దైవ వాక్యాలను ధ్యానించడానికి చర్చి సమావేశంలో క్రొత్తయౌవ్వనస్తుడు కన్పించాడు. "పరదేశినై వస్తే పరామర్శించారా, అన్న క్రీస్తు మాట జ్ఞప్తికి వచ్చింది. "సేమ్, మాతో మా ఇంటికి రాగలవా? నీకు సరియగు ఉద్యోగం చూపగలము." అని ఆదరించి ఆప్యాయంగా పలుకరించింది. యింటిపనులలో సహాయం చేస్తూ రోస్ స్నేహితురాలు షేర్లీ అత్తగారింట్లో పనుల అవసరతకు సేమ్ సహాయం కోరారు. ఆ రోజుల్లో యింట్లో రోస్ భర్త ఎమిల్ లేరు. ఎమిల్ యింటిలో క్రొత్తగా సేమ్‌ను చూచాడు. "అయ్యో పాపం యీ అనామకునికి సరియైన బట్టలు కూడా లేవే" అంటూ ఎమిల్ తను వాడే వస్త్రాలిచ్చి ఆదరించాడు. అకస్మాత్తుగా ఒకరోజు కారు పట్టుకొని బట్టల మూటతో సహా పరారయ్యాడు.

దీనిని బట్టి అర్హతగల వారికే సహాయపడాలని గమనించి దేవుని ప్రార్థించి వివేచన కల్గి మెలగాలన్న క్రొత్త పాఠాన్ని నేర్చుకున్నారు. చేసేది లేక, పోలీసులకు రిపోర్టిచ్చారు. ఒక్క వారంరోజుల్లో కారు వారికి చేరింది. మరలా స్తుతించారు.

గొప్పమనస్సుతో తప్పిపోయిన కుమారునివలె క్షమాపణకోరి, మారిన మనస్సుతో తిరిగి రావాలని ప్రార్థించారు. దేవుని బిడ్డలకు వాగ్దానముంది. నీ యింటి వస్తువులు లెక్క చూస్తే ఏమీ పోవు. అన్ని సమకూర్చబడతాయని సంతోషించిన రోజుల్లో ఫోను వచ్చింది. సేమ్ కృంగిన హృదయంతో పశ్చాత్తాపపడుతూ" అమ్మా, రోస్, దయతో పాపినైన నన్ను క్షమించండి. మీ దయను వ్యర్థంగా ప్రయోగించాను. నా బట్టలన్ని కారులోనే ఉన్నాయి." అని ప్రాథేయపడ్డాడు.

తిరిగి బట్టల సంచి సేమ్‌కు అందునట్లు సహాయపడ్డారు. అప్పటికే సేమ్ పూర్తిగా మారినట్లు కాదు. జైలులోనే ఉన్నాడు. జైలు నుండి ఫోన్ చేసాడు. ఆ తర్వాత రోస్ ప్రార్థనా ఫలితంగా జైలునుండి విడుదలను పొంది క్రైస్తవ పునరావాస కేంద్రంలో క్రీస్తును స్వీయరక్షకునిగా అంగీకరించి ఉజ్జీవాన్ని పొంది; క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాడు. రోస్ గొప్ప విశ్వాసి గనుక తనకు సాధారణంగా తారసపడిన వ్యక్తుల హృదయాలను స్పందించే రీతిగా వ్యక్తిగత సువార్త ప్రకటనలో అద్భుతాలను చూచుట విశేషము.

## డోనీపట్ల దేవుని హస్తము

ఒకరోజు రోస్ సమీప బంధువబ్బాయి డోనీ, రోస్ కొరకు వచ్చాడు. అతడు విమాన కేంద్రంలో ఉద్యోగి. దైవభక్తి తక్కువ. డార్విన్ సిద్ధాంతాలన్నీ బాగా నమ్ముతూ చర్చించడం ఆరంభించాడు. రోస్ అతని అహాన్ని ఖండిస్తూ "డోనీ, నీవు కోతి నుండి వచ్చినావని నీవు నమ్ముకో. కాని నేను కాదు." అని సూటిగా జవాబిచ్చింది. దేవుని ఆత్మ రోస్ బలంగా ఆవరించింది. ప్రార్థనా భారంతో ఆమె హృదయం స్పందించింది.

ఎందరో యువతీ యువకులు విద్యలో శాస్త్రీయజ్ఞానంతో నిండి ఆత్మీయులుగా వివేకంగా నిలబడుస్థితిలో లేకుండా ఉంటున్న దుస్థితికై దుఃఖించింది. ఆదికాండం మొదలు

విశ్వరూప వివరాలెన్నో బైబిలులో భద్రపరచబడి ఉన్నాయి. వీటి వాగ్దానాలధారంగా వాక్యాన్ని సకారణాలతో పరిశుద్ధా వేశంతో బోధించింది. 'ఇక ప్రార్థించడానికి నీవు సిద్ధమేనా డోనీ" అని అడిగింది.

రోస్, డోనీ హృదయాన్ని ప్రేమతో తాకి దైవశక్తితో ప్రార్థించింది. "ప్రభువా, నిన్ను నీవు డోనీకి ప్రత్యక్షపరచుకో తండ్రీ" డోనీ హృదయాన్ని తాకమని వినయంగా వేడుకుంటున్నాను. ఆమెన్" అని ప్రార్థించింది డోనీ కాస్త ఉలిక్కిపడినట్లుగా కళ్ళుతెరిచి "ఆంటీ రోస్, మీ చేయి నన్ను తాకగానే, భారమైన హృదయములో నిండైన శాంతి లభించి, భారమంతా తీసివేయబడినట్లు గ్రహించాను. మీకు చాలా వందనాలండీ" అన్నాడు. ప్రభువునకే మహిమ అని రోస్ దేవుని ఘనపర్చింది." డోనీ, నీ కొరకు నేను చేసిన ప్రార్థన చాలా అల్పమైనది. నా హస్తంపై దేవుని హస్తాన్నుంచి నీకీ మంచి అనుభవాల్నిచ్చారని నమ్ము బాబూ" అని హెచ్చరించింది.

అది క్రిస్మస్ సమయం చర్చంతా సుందరమైన బొమ్మలు, క్రిచ్‌తో రంగురంగులతో అలంకరించారు. మౌన ప్రార్థనతో క్రీస్తు భూలోకానికి విచ్చేసిన కృపకై కృతజ్ఞతతో ప్రార్థిస్తూ ఏదైనా క్రొత్త అనుభవాన్నివ్వండి అని రోస్ ప్రార్థించింది.

ఏ వింత జవాబు రాలేదని కాస్త నిరుత్సాహంతో ఏకాంతంగా ఆలోచిస్తున్న రోస్‌కి డోనీ పలకరింపు విన్పించింది.

"ఆంటీ, నీ సామీప్యంలో పరలోకం దిగినట్లుందండి.' అన్నాడు. ఎజ్రా 8:22

దేవుని వెదకువారికి ఆయన సమీపంగా నిజంగా ఆదరించి ప్రోత్సాహాన్నివ్వడానికి సంసిద్ధంగా ఉంటారని గ్రహించింది. డోనీలోని మార్పు దేవుడే కల్గించారని గ్రహించి స్తుతించింది. ఒక ఆదివారం ఆరాధనలో పాల్గొనడానికి ఆరాధనలో పాల్గొనడానికి కారు దిగుచుండగా విపరీతమైన నీర్సం ఆవరించింది. నడువలేని స్థితిలో ఆలయ ద్వారాన్ని పట్టుకొని లోనికి ప్రవేశిస్తుండగా పాస్టర్‌గారు నిల్చున్నారు. నోట మాట లేదు. సన్నని బజ్ అనే స్వరం విన్పించింది. కాసేపటికి శబ్ధం పెరిగింది. తీరా గమనిస్తే ఆనాటి మేడగది అనుభవంతో ఆత్మతో నింపబడి అన్య భాషలు మాట్లాడిన వారి గుంపు కన్పించింది. హెరీ అనే వ్యక్తి ముఖంలో వింతకాంతి కన్పించింది. దేవుని ప్రేమసాగరంలో నిండా మునిగినట్లున్నాడు. ఆకాశంపైకి చేతులు చాపాడు. దేవుడుతన చేతుల్ని తాకారు. రోస్‌కు మంచి సహవాసం దొరికింది. ఆత్మలో ఏకత్వం గల వ్యక్తితో వీధి ప్రసంగం చేయాలనే కోరిక హెరీ ద్వారా లభిస్తుందని చాలా ఆశించింది. వీరిద్దరూ కలిసి సంప్రతించుకొని ప్రార్థనాగుంపు, కరపత్రాలందించే గుంపు ఇలా రెండు గ్రూపులను సిద్ధపరిచారు.

ఒకరోజు నిర్ణయించుకొని సేవకు బయలుదేరాలని ఆశించారు. ఆ రోజు హెరీ లేదు. వీరు సేవకు బయలుదేరిన గుంపుకు ఎదురయ్యాడు. "బిల్లీ గ్రహం గారి ప్రసంగాన్ని



31 Grace Vijaya 5

వినాలని ఈ రోజు వెళ్తున్నాని" హెరీ అన్నాడు. "దేవుని పని దేవుడిని చేయనీయి నీవంతుపనినీవే చేయాలి" అంటూ రోస్ తనకు తోడుగా రమ్మని అడిగింది. యవ్వనస్తులు దైవ వాక్య పరిచర్యలో హెరీ చాలా సమర్ధవంతంగా సేవచేసాడు. ఎందరో ఎన్నో ప్రశ్నలచే వేధించారు. సృష్టి గురించి, రెండవ రాకడ, నిత్య జీవాన్ని గూర్చి అంతా వివరించారు. హెరీ సాక్ష్యము అనేకుల నాకర్షించింది. దేవుని పరిశుద్ధాత్మ శక్తి హెరీపై బలంగా పనిచేయురీతిని రోస్ గుర్తించింది.

ఈ దినాల్లో యవ్వనస్తులను ప్రేమించి ప్రోత్సహించి హెచ్చరించి నడిపించే దైవ సేవకుల నడిపింపు చాలా అత్యవసరమని వారంతా గ్రహించారు. క్రీస్తుతో జీవితం విశ్వాస యాత్రయే. ఒకరోజు రోస్ చిన్న కుమారుడు డ్యూనె, జాన్ అనే అబ్బాయిలిద్దరూ తొందరలో చేతిని మంటలతో కాల్చుకున్నారు. పిక్‌నిక్ వంటల హడావుడిలో వారంతా పిక్ నిక్ సంతోషంలో పాల్గొనాలని విహార యాత్రకు వెళ్ళారు.

ఆ రోజు రోస్ వాళ్ల బాబుకు సపర్యలు చేస్తూ చర్చికి వెళ్ళలేదు. ఓరల్ రాబర్టుగారి ప్రసంగము స్వస్థత పరిచర్య చూపిస్తున్నారు. వ్యాధి బాధితులకు ఆహ్వాన మందిందీ" టీ వి లో ఏమీ ప్రభావము లేదు. విశ్వాసంతో ప్రార్థిస్తూ మీ హస్తాన్ని బాధగల స్థలాలో ఉంచి ప్రార్థించండి." అను అభ్యర్ధన వినిపించింది.

రోస్ బాబు కాలిన హస్తాన్ని తాకి వినయంతో ప్రార్థించగా, నొప్పి మటుమాయమయింది. అంతేకాదు. మచ్చలన్నీ పూర్తిగా మానిపోయాయి.
మత్తయి 18:4

చిన్నపిల్లల విశ్వాసాన్ని దేవుడెప్పుడూ గౌరవించేది సత్యము. రోస్ యిష్టపడే సేవ ఆస్పత్రిలో రోగులను దర్శించుట, జైళ్ళలో బంధీలను పరామర్శించుట సువార్త నందించి ప్రార్థించుట పరిపాటి. (Angie) ఆంగీ అనే స్నేహితురాలి తోడుగా క్షయతో బాధపడే రెబెన్నాను దర్శించాలని బయలుదేరారు. దారిలో ప్రశాంత వాతారణములో ఆకాశం వింతకాంతితో ప్రశాంతంగా వుండుట చూడగా, కీర్తనలు 19:1,2 ఆకాశములు దేవుని మహిమ వివరించుట ఆశ్చర్యంగా చూచారు. ఆ తర్వాత శానిటోరియంలో ఆస్పత్రి పడకగదిలో అందంగా అలంకరించబడిన సిలువను వ్రేలాడుట దృష్టిని ఆకర్షించింది. అది తయారు చేసిన వ్యక్తి హస్తాన్ని దేవుడు దీవించి యిచ్చిన కళాత్మక అపురూప తలాంతుకై అభినందించారు. అంతలో ఒక పొట్టి వ్యక్తి ఎదురయ్యాడు. అతనిని పలకరించాలని ఆత్మ ప్రేరణగా రోస్‌కు తోచింది. "ప్రభువా ఈ వ్యక్తి పట్ల నీ చిత్తమేమి?" అని చిన్నగా ప్రార్థన చేసింది. తర్వాత రిబెన్నాను చూస్తూ కరపత్రాలు రోగులకు అందించసాగింది. క్షణంలో కనుమరుగయిన పొట్టి వ్యక్తి మళ్ళీ కన్పించాడు.

'అంగీ, మనమా పొట్టి వ్యక్తిని పలకరించాలి. కాస్త ఆగు" అంటూ అయ్యా, యీ

పుస్తకాన్ని తీసికోండి అని చెప్పి, చిరునవ్వుతో పలుకరిస్తూ "ఈ క్రీస్తు సువార్త నీకు ఆశీర్వాదకారణం కాగలదని" రోస్ చెప్పింది. "అమ్మా, ధన్యవాదాలు. నాకు చదువు రాదు. గానీ ఎవరి సహాయమయినా తీసికొని చదివించుకోగలనండి"

"అమ్మా, నాపై దేవుని శక్తి ఆవరించిందన్న భావం కల్గి చాలా ఆనందంగా ఉంది." అని సంతోషంగా జవాబిచ్చాడు. "అమ్మా, నేను అందమైన సిలువలను చేతులతో చేయగలను. మీరీసారివస్తే నేను మీకిస్తానండీ" అని చెప్పాడు.

త్వరలో రోస్ క్రమంగా ఆస్పత్రిలో రోగులను దర్శించిన సందర్భంలో సిలువలు తయారు చేయు వ్యక్తి కోసం గాలించింది. అతను వెళ్ళిపోయాడనియు, అడ్రస్ మాత్రం జాగ్రత్తగా ఉంచుతామని ఆస్పత్రి అధికారులు తెల్పారు.

రోస్ స్నేహితురాలు కాస్త ఆందోళన పడింది. కానీ రోస్‌కి తెలుసు దేవునికి సమయాలు, స్థలాలు, ప్రార్ధన జవాబులు ఆయన ఆధీనంలో ఉంటాయి. భూత, వర్తమాన భవిష్యత్తులను ఆధీనంలో ఉంచుకోగల నేర్పు మన దేవునికే ఉందని సరిపుచ్చుకున్నారు. ఒకరోజు ఒక స్థలంలో గ్రిజ్‌మాన్ కన్పించి "అమ్మా, మీరు రెబన్నా గారివద్ద ఆస్పత్రిలో పరిచయమయ్యారు. సిలువలు చేసే పొట్టి వ్యక్తిని గూర్చి మీరు ప్రశ్నించారు గుర్తుందా! అతనికి చదువు రాదు. ప్రస్తుతం కాలిఫోర్నియాలో నున్నారు. కనీసం వివరాలు తెలిసినందుకు సంతోషించారు.

కీర్తన 56:8, రోస్ పరిచర్య మరియ వలె విలువైనది అత్తరు ఖరీదు పట్టించుకోక, క్రీస్తుపై చూపిన అపార ప్రేమకు క్రీస్తు దృష్టిలో గుర్తింపు ఉంది. ఆ కన్నీటికి దేవుని బుడ్డిలో భద్రత ఉంది. ప్రతి విశ్వాసి గురి అదే అయి వుండాలి. అనామకంగా గుర్తింపు లేని నిర్మల హృదయంతో చేయు సేవలకు దేవుడే భద్రంగా దాచిన ప్రతిఫలముందని వారి ప్రయాస ప్రభువునందు ఎప్పటికీ వ్యర్థం కాదని ఎరిగి స్థిరంగా విశ్వాసంతో నిలవాలి.

# విదేశ యాత్రలో రోస్ దేవుని ఘనపర్చుట

ఒకరోజు రోస్ టీ వి కార్యక్రమంలో 700 క్లబ్ కార్యక్రమాన్ని తిలకించింది. **CBN** సంస్థ అధినేత పేట్ రాబర్ట్‌సన్ గారు ఒక స్త్రీని ఇంటర్వ్యూ చేయుట చూచారు. ఆమె చైనాకు చెందిన నోరాలామ్‌గారు ఆమె జీవిత సాక్ష్యంలో, ఆమె చెంగాయ్ విద్యార్థిగా నున్నప్పుడు క్రీస్తును కనుగొన్నానని తెల్పింది. రోస్, నోరాను గమనించు సమయములో పరిశుద్ధాత్మ తాకిడిని అనుభవించింది. "చైనా అరుపు" అనే మంచి పుస్తకంలో నోరా జీవితాన్ని చదవాలని ఆశించి స్వయంగా పుస్తకాల షాపులో వెదకి కనుగొని ఆమె జీవితం చదవగా ఎంతగానో ఆమె స్ఫూర్తిని అభినందించింది. భక్తుల జీవితాల సారాంశం ఎందరో భక్తులను చైతన్యవంతుల్ని చేసింది. వినుటవల్ల విశ్వాసం కల్గుతుంది. అయితే గొప్ప విశ్వాసుల





అనుభవాలు జీవిత పాఠాలు.

నోరా జీవితాన్ని గమనిస్తే, ఆమెకు రెండవ ప్రపంచ యుద్ధకాలంలో వారి కుటుంబమంతా చాలా దర్జాగా, సంపన్న కుటుంబంలో ఆనందించేవారు. శత్రువుల కాల్పులలో ఆమె తప్పించబడినరీతి చంప ప్రయత్నించిన శత్రువులకు ఆమె మోషే ప్రకాశించినట్లు ఆమె ముఖవర్చస్సు లోని తేజస్సుకు, వెంతకాంతికి విభ్రాంతులై వైతొలగిన వైనం వింతగా తోచింది. ఒక క్యాపు నుండి తప్పించబడి భర్తను చేరిన విధము గమనించి రోస్ హృదయము తల్లడిల్లింది. ఎన్నో భరించరాని బాధల్ని అనుభవించిన నోరా జీవితం, రోస్‌కు మరెంతో ప్రోత్సాహాన్ని స్ఫూర్తినిచ్చాయి. విదేశీ భక్తుల ఆత్మీయ అనుభవాల వివరాలన్ని చదివి పుస్తకాల ద్వారా జ్ఞానాన్ని నింపింది. ఆయా ప్రాంతాలవారిని సంప్రతించి విదేశాలు దర్శించాలనే తీవ్ర ఆసక్తి పెంపొందించుకుంది. వారితో కలిసి దేవుని పరిచర్యా భారాన్ని పంచుకోవాలని ఆశించింది.

ఒక ఆధ్యాత్మిక కూటంలో (Deeword) డీవర్డ్ అనే భక్తుడు అత్యంత ఆశ్చర్యకరంగా వాక్యోపదేశము చేయుట రోస్ విన్నది. ఆయనతో సేవ చేయు ఉత్సాహాన్ని కనపర్చింది. ఆయన నోరా చైనా భక్తురాలి ప్రతినిధి. మరొక్క సారి నోరా సేవా వివరాలన్నీ ఫిల్ముద్వారా గమనించింది. మౌనంగా రోస్ ప్రార్థించింది.

"ప్రభువా యీ సారి ఆమె పరిచర్యలో సహకరించే అవకాశన్నివ్వండి" అంటూ రోస్ ఆసక్తిగా ప్రార్థించింది. దేవుని సేవ చేయుటలో చేయూతనిస్తూ ప్రయాసలకోర్చి ముందుకు సాగు దైవ సేవకులే దేవుడు వాడుకొను వ్యక్తులు. ఫుల్ గాస్పెల్ మినిస్ట్రీలో దివాయిస్ నెల పత్రిక సంపాదకులు డామోస్ సకారియన్ గారి జీవితం పరమానంద భరితులు పుస్తకం ఎందరో వ్యాపారస్తులను ప్రభువు చెంతకు పిలిచింది.

దాగెడు స్థలములో కోరిటెన్ బూమ్ సేవా స్ఫూర్తి ఆత్మీయంగా దైవసేవకై చైతన్యవంతుల్ని చేస్తుంది. జోని ఎరిక్సన్ జీవితం, అబాగ్యులై మంచంలో ఉండి ప్రార్థిస్తూ సేవకు పరిమితమైన వారికి ఆదర్శంగా నిలుస్తుంది. సజీవదహనం అనే గ్రెహంస్టెయిన్స్ జీవితం త్యాగం, కళ్లనీళ్ళు తెప్పిస్తు కుమార్తె ఎస్తేరు సాక్ష్యం యువతకు కన్నులు తెరిపిస్తుంది.

తెరచినిగెను అనే ముస్లీం మతస్తురాలు ఎస్తేరుగాథ ప్రభువు వెంటాడి రక్షించి సేవకై వాడుకొను రీతి ఆహ్లాదపరుస్తుంది. యింకా గతంలో భక్తుల త్యాగ ఫలం నేటి క్రైస్తవ ఆధ్యాత్మికతకు మూలధనం ఫిన్నీ, మూడీ, చార్లెస్ స్పర్జన్, టోరీ, జార్జిముల్లర్ వంటి విశ్వాస వీరుల జీవితాశయాన్ని నాడు నేడు క్రైస్తవ విశ్వాసులకు ఆచరణ యోగ్యాలు. ఆత్మీయ మేలుకొలుపు మహా సభలకు రోస్ తన స్నేహితురాలితో హాజరయింది. వేలాదిమంది సమావేశమయ్యారు. గొప్ప పేరున్న దైవజనులు ప్రసంగించగా రోస్ చాలా ఆనందించింది. ఆ సమయంలో నోరా లామ్ గారి ప్రతినిధి కన్పించారు. రోస్ ఆత్మలో దేవుని చిత్తాన్ని గ్రహించింది. ఏదోరోజు తప్పక నోరా నివసించు ప్రాంతాన్ని దర్శించాలని ఆశించింది.

నిరీక్షణతో ఆ రోజుకై కనిపెట్టింది. భర్త ఎమిల్ మాత్రం తగిన సొమ్ము లేదన్నాడు. రోస్ మాత్రము "నేనెలాగైనా వెళ్ళాలి తప్పదు. ప్రయత్నించండి" అంది. అతికష్టం మీద చైనాకు వీసా పొందారు. రోస్ మనస్సు పరవశించింది.

రోస్ ఒంటరిగా విదేశీ ప్రయాణం ప్రప్రథము. తనకు తోడుగా సాన్ ఫ్రాన్సిస్‌కో వారు మరికొందరితో వెళ్ళాలని ప్రయాణం నిర్ణయమయింది. కాస్త బిడియపడింది. రోస్, దేవుడు గొప్ప ఆదరణకర్తగా రోస్‌ను బలపర్చారు. ధైర్యపరిచారు.

ఆమెపై ఆత్మదిగిరాగా, ఆమె అన్యభాషలు మాట్లాడసాగింది. యీసారి Yiddish (యూదా) భాష మాట్లాడుచుండగా హన్నా, ఆమె స్నేహితురాలు ఇంగ్లీషులో అనువదించసాగింది. దేవుని సందేశం దాగివుంది.

"రోస్, నీవు తప్పక చైనా వెళ్తావు. క్షేమంగా తిరిగివస్తావు. నీవు ఆశించిన రీతిగా, నీ హృదయవాంఛ పరిపూర్ణంగా నెరవేర్చుకోగలవు. నీకు త్వరలో ఆహ్వానము లభిస్తుంది." కోరియర్ కలుస్తారు అన్నారు." రోస్ అత్యానంద భరితురాలై దేవుని స్తుతించింది. కొరియన్ విమానంలో రోస్ బయలుదేరిన సమయానికి దైవజనుల గుంపులో చేరింది. దేవుని యందు భక్తుభక్తులు గలవారు రాజవంశం, యాజకబృందం దేవుడు ప్రత్యేకించుకున్న దైవజనులుగా స్పష్టంగా రోస్ వారిలో ఒక ఒక భాగంకాగా దేవుని ఘనపర్చింది.

విమానప్రయాణం ప్రశాంతంగా సాగింది. వారంతా తాయిపై Taipie చేరారు. సంగీత సునాదాలతో ఆ ప్రాంత విశ్వాసులు ఘనస్వాగతం పల్కారు. రోస్‌ను స్థానికులు ఆప్యాయంగా ఆలింగనం చేసికోవడంలో రోస్ దేవుని ప్రేమను చవిచూచింది. ఎరిక్ అనే యవ్వనస్తుడు రోస్ అవసరాలపట్ల ప్రార్ధన సమావేశాలకు తోడుగా మంచి సహకారమిచ్చాడు. దేవుని సందేశం ద్వారా కొరియర్ కన్పిస్తాడని యూదుల భాషను హన్నా ఇంగ్లీషులో తెల్పిన కొరియన్ ఎవరో కాదు. ఎరిక్. మరొక క్రొత్తస్నేహితురాలు రోస్‌కు తన హోటలు రూపములో పరిచయమైంది. భోజనాలవద్ద ఎరిక్ కన్పించాడు. దైవసందేశాలు ఆరంభమైన వేదికను దివ్యంగా అలంకరించారు. వేదికపై నోరాలామ్ గంభీరంగా నిలిచింది. ఆమె ప్రక్కనె యిద్దరు అనువాదకులున్నారు. సుమధుర సంగీతం ఆమెను ఆహ్లాదపరిచింది. నోరా ప్రార్ధించగా అద్భుత స్వస్థతలు చేకూరాయి. స్థానిక భాషలో బైబిళ్ళు పంచారు. ఆ తర్వాత చైనా ప్రాంతం దర్శించి ఇంగ్లీషులో కరపత్రాలు పంచింది. రోస్‌కి అతి ప్రీతిపాత్రమైన సేవ యిదే రోస్ తన స్నేహితురాలు హెలెన్‌తో మాట్లాడుతూ" ఈ రోజు తారీఖు ఏమి? అని అడిగింది.

"జూలై రెండు. అని తెల్పగానే, అరె, ఈ రోజే నా పుట్టిన రోజు అని జ్ఞాపకం చేసికుంది. స్వంతవారందరికీ దూరంగా ఉన్నందుకు కాస్త విచారించింది కానీ, మీటింగులకు హాజరైన సభ్యులు 350 మంది గొంతెత్తి పుట్టిన రోజు గీతాన్ని ఆలపించగా, దేవుని స్తుతించింది. వసుధైక కుటుంబంగా క్రీస్తు అనుచరులందరినీ చూస్తూ బాధంతా బెంగంతా





మర్చిపోయింది.

రోస్‌కు ప్రభువు అతి సన్నిహిత సాహచర్యం అనుభవించేది అన్యభాషలలో మాట్లాడినప్పుడు ఆమెపొందు ఆత్మాభిషేకంతో గల దివ్యానుభూతి "ఎరిక్‌తో మాట్లాడుతూ "బాబూ ఎరిక్, అతి జాగ్రత్తగా దేవుడిచ్చు సంతోషాన్ని గ్రహించు" అని హెచ్చరించింది.

"పర్వత ప్రాంతంలో వాళ్ళు మాట్లాడు భాషవలె ఉందండి, సరిగా అర్ధంకావడం లేదాంటీ" అన్నాడు. ఏది ఏమైనా ఆ భావ సందేశం ఏదనగా, రోస్ క్రొత్త వ్యక్తులతో పరిచయం కల్గియుండుట. అనుకోనిరీతిగా పర్వత ప్రాంతపు స్త్రీ లిద్దరు పరిచయమయ్యారు. రోస్, ఎరిక్, వీరిద్దరూ గుండ్రంగా కూర్చో, టేప్‌రికార్డర్ ద్వారా రికార్డ్ చేయసాగారు. రోస్ మాట్లాడు మాటలన్నీ సాధారణ భాషలోనికి తర్జుమా చేస్తూ నిలిచారు.

అమ్మా, దేవుడు మీరు వాడే తలపిన్నులను గూర్చి కూడా మాట్లాడుతున్నారు. చాలా ఆశ్చర్యంగా వుంది అన్నారు. సరిగ్గా రోస్ తన చిన్న అవసరాలకు కూడా ప్రార్ధించుట అలవాటు గతంలో రోస్ ఆమె కవసరమైన తల పిన్నుల గూర్చి దేవుని అడిగింది. జ్ఞాపకమొచ్చింది. దేవుని స్తుతించింది.

దేవుడు తన భక్తులను ఆయాసమయాల్లో ఆయా స్థలాల్లో కలిసినప్పుడు గొప్ప ఆనందం, మనోహరమైన అనుభవాలన్నీ నిత్యత్వం వరకు నిలిచి ఆహ్లాదాన్ని కల్గిస్తాయను మాట నిత్యసత్యము.

దేవుని వాగ్దానము ప్రకారము రోస్ క్షేమంగా తన భర్త ఎమిల్‌ను చేరింది. ఆమె స్నేహితులు క్షేమంగా ఆప్యాయంగా రోస్‌ను పరామర్శించి భర్తవద్దకు చేర్చారు.

కొంతకాలం తర్వాత రోస్, షెర్లీతో కలిసి ఇశ్రాయేలు దేశం దర్శించాలని తీవ్ర వాంఛకల్గింది. యీ సారి భర్త ఎమిల్ కూడా వచ్చే నిర్ణయాలు తీసికున్నారు. స్థానిక పాస్టర్ గారి ఆధ్వర్యాన ఒక గుంపుగా ప్రయాణం చేయాలని సిద్ధపడ్డారు.

దేవుని చిత్త ప్రకారము (సోమోన్)

సోమోన్ దంపతులు పరిచయమ్యారు. వారు పాత పాస్టర్ కీనర్ గారి గూర్చి ప్రస్తావించారు. దేవుని ఆత్మ శక్తి బలంగా రోస్‌పై ఆవరించింది. దేవుని సంపూర్ణ చిత్తము యీ ప్రయాణం పట్ల అంగీకరింపబడినట్లు పూర్తిగా గ్రహించారు.

ఇశ్రాయేలు ప్రాంతమంతా దేవుని పరిశుద్ధగ్రంథంలో ప్రవచనాలన్నీ నెరవేరిన ప్రాంతము. యెషయా 61:1, ఎడారి గులాబి పుష్పంవలె విరియబూయుట. రోడ్డుల కిరువైపుల బత్తాయి, నారింజ, నిమ్మకాయల తోపులు నిండుగా పరిపక్వదశలో నున్న పంటను చూచారు. మత్తయి 19:19. అందమైన అమ్మాయిలను చూస్తే ఈ వాక్యం జ్ఞాపకం వచ్చింది. ఏడ్పుల గోడలో యాత్రికులు ఉత్తరాలు విజ్ఞాపనలో వ్రాసి బండల సందులలో నిరీక్షణతో నుంచుట, తలలూపి ప్రార్థిస్తున్న యూదుల గుంపులను చూచారు. మత్తయి 26:40

క్రీస్తు సంచరించిన ప్రాంతాలు గెత్సెమనె తోటలో ప్రార్థించిన స్థలము, ఒక్క గంటకూడా ప్రార్థించలేరా అని ప్రాధేయపడిన క్రీస్తు అభ్యర్ధన గుర్తుకు వచ్చింది. గొల్గొతా ప్రాంతంలో మనందరి పాపాలకు ప్రాయశ్చిత్తంగా బలియాగమైన క్రీస్తు త్యాగాన్ని ధ్యానించాము. హెబ్రీ 9:22-28

క్రీస్తు విలువ గ్రహించని జనాల వెర్రికోపం వల్ల క్రీస్తును హెచ్చించిన రీతి, మనల్ని రక్షించుటకు క్రీస్తు పడిన శ్రమల త్యాగాన్ని ధ్యానించారు.

1 కొరింథి 15:3,4. 1 కొరింథి 15:20

క్రీస్తు పునరుత్థానుడై తిరిగి లేచిన స్థలంలో క్రీస్తు సజీవంగా మనకున్నారనే సత్యం ఉత్తేజపరిచింది. అపో 1:11. అదే స్థలాల్లో దూతలిచ్చిన సమాచారం స్పష్టంగా మారు మ్రోగింది. అపో 2:2-4

ఆది అపోస్తలుల అనుభవాలన్నీ స్పష్టం కాగా, ఆత్మ కుమ్మరింపు సామాన్యులపై ఆవరించి గొప్ప శక్తిని పొందుటకు స్ఫూర్తి. ఈ గొప్ప అనుభవం రోస్ జీవితాన్ని ఫలభరిత సేవకు అంకితం గావించిందని ప్రత్యేక కృతజ్ఞతలో దేవుని ఘనపరిచింది. యిదే ఆత్మీయానుభవం పరిశుద్ధాత్మ వరం నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేకులకు అనుభవమగుట రోస్ జీవితమే కాదు. అనేక క్రైస్తవ విశ్వాసులలో విభిన్న కృపావరాల సంపదను బట్టి, ఈ అనుభవ సాక్ష్యాలకై మనస్ఫూరా దేవుని కొనియాడింది.

యోవేలు 2:21,28

యోవేలు భక్తుని ప్రవచనాలన్నీ నెరవేర్పు చూస్తున్న రోస్ ఆశ్చర్యపడింది. పవిత్ర క్షేత్రాలలో వివిధ ప్రాంతాలు దర్శించగా, ప్రాముఖ్య ప్రాంతాలన్నీ బైబిల్ సజీవ గాధలుగా యెరికో గోడలు స్తుతులతో కూలిన వైనము, జ్ఞప్తికి తెచ్చుకొని కొన్ని రాళ్ళు సేకరించి తన స్వకీయులకు చూపించదలచి రోస్ భద్రపరించింది. యిక మృత సముద్ర ప్రాంతాన సొదొమ గొమొర్రా ఉనికి వాటి ప్రభావంగా మృతసముద్రంలో నీటి ప్రభావం, విస్తార ఖనిజ సంపద, రసాయనములు, ఉప్పు, ముడి పదార్ధాలు నేడు గొప్ప కాస్మాటిక్స్, క్రీములు, ఆధునికి పదార్ధాల తయారీలో ప్రముఖపాత్ర వహించుట రోస్‌ను ఆశ్చర్యపర్చింది.

మృత సముద్రంలో తేలియాడు అనుభవం చాలా వింతగొల్పింది. అక్కడ వాహనాలుగా ఒంటె ప్రయాణానికి ఉపయోగిస్తున్నారని చూచి ఒంటెపై కూర్చుని ఫోటో ఎమిల్‌కి చూపాలని ఫోటో తీయించుకుంది.

ఆ ప్రాంతంలో విలువగల ప్రత్యేకత గల వస్తువులను కొనుగోలు చేసింది. మూడు తరాలుగా నివసించే యోసేబు అనేవ్యక్తిని దర్శించారు. అతను చార్లి అనే స్నేహితుని పరిచయం చేసారు.

ఇంగ్లీషులో ప్రార్థిస్తున్న రోస్ అకస్మాత్తుగా అరబ్బీ భాషతో మాట్లాడసాగింది. "వెంటనే చార్లి రోస్ నీవు దేవుని ప్రార్థిస్తూ, మమ్ములను దీవించమని దేవునికి విజ్ఞాపన చేసావు"



అని చెప్తూ ఆశ్చర్యపడ్డారు. యీ ప్రత్యేక ఆత్మీయ తాకిడి, భాషా ప్రభావం వారికి అమితాశ్చర్యపర్చింది. రోస్ బృందము అపరిచితులందరికీ స్వీట్లు, క్రైస్తవ పుస్తకాలు అందించేవారు. వారంతా కృతజ్ఞతగా అందమైన పూలు బహూకరించేవారు.

ఒకసారి రోస్ స్నేహితురాలు అరబ్బీ భాషలో పాటపాడసాగింది. సమీపంగా నిల్చిన పిల్లలంతా నృత్యం చేయసాగారు. ఆ భాషలో మాట్లాడుట గానీ పాటగానీ చాలా క్రొత్త అనుభవం గనుక దేవుడిచ్చిన యీ అనుభవానికి చాలా ఆశ్చర్యపడింది.

లూకా 19:40

క్రీస్తు పలికిన మాట జ్ఞాపకం తెచ్చుకుంది మీరు ఊరుకుంటే యీ రాళ్ళు కేకలు వేస్తాయన్న మాట నిజమే. రోస్‌తోపాటు బృందమంతా ఆరాధనా గీతాలాలపించగా ప్రయాణికులంతా సంతోషించారు. వారంతా ఒక హోటలులో చేరారు. ఆ హోటలు యజమాని Yiddish (యూదా) భాషలో మాట్లాడసాగింది. షెర్లీ ఆ భాషకు జవాబుగా "నేను క్రీస్తును అంగీకరించాను. మరి నీ సంగతేమి? అని సూటిగా ప్రశ్నించింది.

ఆ హోటలు యజమానికి కరపత్రాలు కొన్ని అందించి వెనుదిరిగారు. ప్రతి దినం సాహసయాత్రగా వారి ప్రయాణం ముగిసేది. వారు తిరుగు ప్రయాణంలో నుండగా, రోజాకు సుపరిచితమైన దంపతులు కన్పించారు. వారు ప్రవచించిన విషయ సారాంశము

"నా కుమార్తె రోస్, నీవు ఇశ్రాయేలీయులలో మంచి సేవ చేశావు. యిదియే యెహోవా వాక్కు" "నా హృదయం ఆనందంతో స్తుతులతో పొంగుచున్నది, పొంగిపొరలుచున్నది" అని పాట పాడుట కారంభించిన రోస్, తనకు నిరాశ, నిస్పృహ ఆవరించినప్పుడు మ్గాం యిదే కోరస్ పాడుకొని ఉత్సాహపడేది. కొన్ని రోజులు సేవచేయడానికి వీలులేని రోజుల్లో ఒక సోఫాలో కూర్చొని ఒక పత్రిక తిరగవేస్తూ ఆలోచిస్తూ ప్రార్థించసాగింది.

"ప్రభూ, చింతమొద్దులాగా కూర్చుని సోమరిగా గడిపేస్తున్నాను. నీ సేవ తృప్తికరంగా చేయలేకపోతున్నాను. ఎందుకో చాలా అసహానంగా భావిస్తున్నాను." ప్రార్థిస్తున్న రోస్‌పై పరిశుద్ధాత్మ తాకింది. "మంచి భావయుక్తమైన పాట పాడసాగింది.

"ప్రభూ, నీవేనా యజమానివి. నీ హృదయమే నా సింహాసనము. నేను జీవించేది నీకొరకే. నీకేనా జీవితాన్ని సమర్పణ చేస్తున్నాను. అద్భుతమైన స్వస్థతా వరాన్ని, ఆనందం, ఆశీస్సులు, శక్తిసంపదలన్నీ నాలో పొంగిపొర్లిపొరుట. కేవలం నీవు నాలో నివసించుట వల్లనే ప్రభూ" అని ప్రార్థించండి.

రోస్‌కు ఆమె స్నేహితురాలు డోరతీ ప్రవచనం నెరవేరిందని స్తుతించింది. మనస్సు విప్పి రోస్ అనుభవాల్ని డోరతిలో పంచుకుంది. అదే రోజు డోరతి ఆలోచనా విధానంలో "ఎవరైనా నాకు ఫోన్ చేసి ఆప్యాయంగా మాట్లాడితే ఎంతబాగుంటుందో! అనుకుంది. యిది దేవుడిచ్చిన ఆత్మీయ కలయిక ఏ స్థితిలోనైన దేవుడు తన వారు బాధపడే సమయాల్లో,

ఒంటరిగా నిరాశతో నున్నప్పుడు. బాధితులకు ఓదార్పుగా చిరునగవుగా ఏదో రీతిలో క్రొత్త అనుభవాన్నిస్తారు. వారిద్దరూ కలిసినప్పుడు "యేసుని కొరకై యిల జీవించెద భాసురముగ నేననుదినము అంటూ పాటలు పాడి స్తుతిగానాలు చేసారు.

అద్భుతరీతిగా ఇశ్రాయేలు దేశాన్ని గతంలో సందర్శించిన అనుభవాలు జ్ఞాపకం చేసికొని క్రీస్తు నడిచిన త్రోవలో నడిచాము. అయితే క్రీస్తును అనుసరిస్తూ ఆయన జీవించిన పవిత్రజీవితాన్ని అనుకరించి అనుచరులుగా నిలవాలని ప్రార్థించింది.

రోస్ అంతరాత్మలో చైనాలో నోరాను కలిసికోవాలని చాలా ఆశతో దేవుని ప్రార్థించింది. ఆమెకు తోడుగా షెర్లీ వస్తుందని ఆశించింది. ఆమోసు 3:3

ఆర్థిక పరిస్థితిని బట్టి వెనుకాడారు. కాని భారంతో ప్రార్థించి ఉత్సాహాన్ని పొంది దేవుని కృపతో ప్రయాణానికి సంసిద్ధమయ్యారు. ప్రయాణ మార్గంలో ఒక యూదునితో పరిచయం కల్గింది. అతను విద్యావేత్త. చికాగోలో న్యూక్లియర్ సైన్సుపై ప్రసంగమివ్వడానికి బయలుదేరాడు.

పతనమగు పరిస్థితులు రాబోతున్నాయని రోస్ హెచ్చరించింది. రోస్ మెల్లగా మాటలు కలిపింది. "ప్రొఫెసర్‌గారూ, మీ కోసం ప్రార్థించనా?" అనగా సరేనన్నాడు.

దేవుడాయనకు ప్రత్యేక విజ్ఞాన మివ్వాలని ప్రార్థించింది. మరొక వ్యాపారిని కలిసింది. దేవుని విషయాలు ముచ్చటించి, మీకేమైన సహాయం కావాలా అని అడిగి, ఆమె బంధువు క్రిస్ సహాయపడేలా సహకరించింది. అవసరతలో నున్న వారికి చేయూత నివ్వాలనే ఆశయం ప్రతి విశ్వాసి కుంటుంది. రోస్ మంచి విశ్వాసి ఉపకారులుగా నుండుట ప్రత్యేక వరమని రోస్‌కు తెలుసు.

రోస్ చైనా చేరింది. వారి ఆతిథ్యాన్ని స్వీకరించింది. హాస్టలు పిల్లలను చూచి రోస్ ఆనందించింది. కొందరు విధ్యార్థులు వ్యవసాయ వ్యవహారాలు నేర్చుకోవాలని తలంచి చేరిన వారికి దేవుని విషయాలు బోధించి బైబిళ్ళు పంచారు. అనాథలుగా నున్న పసిపిల్లల ఆప్యాయత దైవ వాక్యాన్ని జ్ఞాపకానికి తెచ్చాయి.
మత్తయి 10:42

పిల్లలకు బహుమతులతోపాటు బైబిళ్ళు పంచి వారితో కలిసి ఫోటోస్ తీసికొని ఆనందించారు. వారి ప్రయాణ సమయంలో లిండా అనే యవ్వన స్త్రీతో పరిచయమయింది. ఆమె ఒక సామెత చెప్పింది. ఒకవేళ ఒక గుంటను లోతుగా త్రవ్వగల్గితే చైనా తప్పక కన్పిస్తుంది. చాలా మంది స్వీయసాక్షాలు తెల్పారు. లిండా మాత్రం న్యూయర్కు ప్రయాణం చేసి హోటలు మేనేజ్‌మెంట్ కోర్సు చదవాలని ఆశించుట గమనించింది. వెంటనే అన్య భాషలలో రోస్ ప్రవచించింది.

"దేవుడు ఎందరినో ప్రేమించి సహాయం చేస్తున్నారు. నీకు కూడా సహాయపడలేదా?



అని తెల్పింది. లిండా మాత్రము ఎంతో ఆనందించింది. రోస్ సందేశాన్ని నమ్మి దేవుని స్తుతించింది. దైవనిర్ణయంలో లిండా సంపూర్ణంగా నున్నట్లు గ్రహించింది. అది దేవుడే తన జీవితానికి అధిపతిగా ఆమె నిర్ణయాన్ని గౌరవించినట్లు భావించింది. ఆ తర్వాత రోస్ హాంకాంగు ప్రయాణమయింది. ఒక కొండ ఎక్కి చూస్తే చైనా ప్రాంతపు అందాలన్నీ తిలకించవచ్చు. ఎంతో ఉత్సాహంగా అనందించింది. అమెరికా నుండి విచ్చేసిన రోస్‌ను చూచిన ఒక వ్యక్తి.

"అమ్మా, మా బంధువులు న్యూ జెర్సీలో నున్నారు. తప్పక అమెరికా వస్తాను" అన్నాడు. రోస్ తన వద్దనున్న కరపత్రాలన్నీ అందించింది. రోస్ తన పద్ధతిలో సువార్త సందేశాన్నందించింది.

"దేవుడు ఒక్కడే, ఆయనను నమ్మి విశ్వాసంతో శ్రద్ధతో ప్రార్థిస్తే జీవముగల దేవుడు తన్నుతాను ప్రత్యక్షపరచుకోగలడు. నీ కోసం తప్పక ప్రార్థిస్తాను అని రోజా తెల్పి ఇంగ్లీషులో ప్రార్థించసాగింది. వెంటనే భాషలో మార్పు కల్గింది.

"అమ్మా, మీరు హిందీ మాట్లాడుతున్నారు. అది నా మాతృ భాష అంటూ అరిచాడు. నన్ను దీవించమని ఆ దేవుని మీరే వేడుకొన్నారు. నా హృదయంలో స్పందన ఆరంభమయింది." అన్నాడు. దేవుని కృప కనికరాలు అతని పట్ల ఉంటాయని ధైర్యం చెప్పింది రోస్. రోస్ బృందం టోకియో పట్నం చేరారు. కొందరు బాలబాలికలు కొందరి పెద్దలతో ప్లాటుఫారం మీద కూర్చొని యుండుట చూచి ఒకబ్బాయి నడిగింది.

"బాబూ, మీ ప్రయాణ మెంతవరకు? మాలో కొందరు అమెరికా చదువుల కొరకై వెళ్తున్నారు. చాలా ఆనందంగా ఉంది" అన్నారు. దేవుని ఆత్మ బలంగా రోస్‌పై ఆవరించింది. వెంటనే జపాను భాషలో మాట్లాడసాగింది.

"దేవుడు లోకాన్ని సృష్టించారు. అందులో ప్రజలందరూ దేవుని వల్లనే జీవిస్తున్నారు. "అరె మీరు మా భాషలో మాట్లాడుట ఎలా సాధ్యము?" అన్నారు.

నా కెట్టి భాషరాదండి. యిది దేవుడు నాకనుగ్రహించిన వరం" అని రోస్ జవాబిచ్చింది. విమాన ప్రయాణ సమయము ఆసన్నమగువరకు పిల్లలతో దేవుని విషయాలు ముచ్చటించుచు, కరపత్రాలు పంచుతూ రోస్, షెర్లీ ఆనందంగా గడిపారు. ఫిలిప్పీ ప్రజలు చాలా సున్నితమైన మనస్సు గలవారు. సువార్తను వినయంగా అందుకున్నారు. తిరుగు ప్రయాణంలో హాయిగా కొంత సమయం గడిపారు. ఆ ప్రాంతంలో గల హోటల్లో బస చేశారు. ఆ స్థలము నుండి ప్రకృతి గమనిస్తూ మంచి సంగీతాలు వింటూ పరలోకం యిలాగే స్తుతిగానాలతో నిండియుంటుందా అని షెర్లీ రోస్‌తో చెప్పింది.
1కొరింథి 2:9

దేవుని ప్రేమించేవారికి దేవుడు దాచిన మేలు చాలా గొప్పది. రోస్, షెర్లీలిద్దరూ

మూడు వారాల విదేశీ పర్యటనలో నూతన వ్యక్తులను కలిసికొన్నారు. సువార్త నందించారు. కరపత్రాలు పంచారు. సువార్తను విన్న వారిలో ఎందరు నిత్యత్వంలో కలిసికోగలరో కాలమే తెల్పాలి అని రోస్ తలంచింది.

**విదేశీ స్నేహితులు :-**

రోస్, మూడవ సారి విదేశీ ప్రయాణానికై సంసిద్ధమైనది. షెర్లీతో పాటు, గ్రేస్, బెట్టీ స్నేహితురాళ్ళంతా తోడున్నారు. థాయివాన్‌లో సువార్త దండయాత్ర కొనాసాగించి హాంకాంగ్ తర్వాత పిలిప్పిన్సు వెళ్ళారు. మనిలాలో ఉండగా వాళ్ళ టీము లీడరు గారు గుంపులుగా విభాగించి స్థలాలు నిర్ణయించి సేవకు పంపారు. షెర్లీ, రోజాలకిష్టమైన సేవ చెరసాలను దర్శించుట రాతి గోడలు గల జైలు ప్రాంతంలో హత్యలు తరుచుగా జరిగేవట. కానీ ధైర్యంతో రోస్, స్నేహితులతో చేస్తున్న పరిచర్య ఫలితంగా బైబిలు స్టడీ ఆరంభమైంది. హింసాభావాలు తగ్గాయి. ఒకసారి రోస్ వెళ్ళిన జైలులో 32 మంది ఖైదీలున్నారు. ఒక్కొక్క వ్యక్తితో గల సంభాషణలు ఆదరణ దొరుకునట్లు, వారి సాక్ష్యాలు పంచుకొను అవకాశాన్ని కల్గించారు. యిందువలన బైబిలులోని ఖైదీలు, వారి దురవస్థ, ఒంటరితరం, అందరూ మర్చిపోవు అవకాశం కల్గింది. అందరూ ఇంగ్లీషు మాట్లాడగల్గిన వారే.

ఒక ఖైదీ దేవుని ఆత్మ దర్శించగా స్తుతిగానాలు చేస్తూ, "మన దేవుడు మృతుడు కాదు. సజీవుడు. అందరూ కలిసి పాటలో ఏకీభవించి గొప్ప ఉత్సాహం ఆనంద గానాలు చేసారు. వీరంతా నేరభావాల్ని కోల్పోయి. స్వేచ్ఛారాధనలో ప్రశాంత వదనాలతో పలుకరించురీతికై రోస్ ఆనందించింది. ఒక అందమైన వ్యక్తిని రోస్ గమనిస్తూ, "అరె, యితను కూడా నేరస్తుడా! అని బాధపడి, ఆప్యాయంగా పలుకరించి, అతని హృదయ ఘోష వింటూ, సాను భూతిని ప్రదర్శించింది. వారి వద్దనున్న కరపత్రాలన్ని అందరికీ పంచియిచ్చారు. ఖైదీలు మాత్రమే పాపులు కారు. అందరూ పాపంచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేని వారిగా నున్నారు. అయితే కృప ద్వారా మాత్రమే రక్షింపబడ్డారు.

ఒకరోజు రోస్ రెవ.కారో సబానా అనే వ్యక్తిని కలిసింది. ఆయన సేవావివరాలన్నీ అందించారు. వారి గ్రామానికి రోస్‌ను స్నేహితులను ఆహ్వానించగా టాక్సీలో వెళ్ళారు. ఆ టాక్సీ మధ్యలో ఆగిపోయింది. ఇరుకైన బస్సులో ప్రయాణించవలసి వచ్చింది. పాస్టరు కరపత్రాలు పంచారు. సాక్ష్యం కూడా చెప్పారు.

పల్లెబస్సులో ప్రయాణీకులకు కరపత్రాలు పంచుట మంచిదని గట్టిగా ఆదేశించబడింది. రోస్ హృదయవాంఛ ఏమనగా కరపత్రాల ద్వారా క్రీస్తును స్వకీయరక్షకునిగా స్వీకరించేవారు సిద్ధంగా ఉంటారు. అది ఆమె అనుభవం. దేవుని సువార్త పంచుటలో ఆనందాన్ని రోస్ స్పష్టంగా అనుభవించింది. యీ అనుభవం తన తోటివారికి స్ఫూర్తినిచ్చేది.





రోస్‌ను ఆహ్వానించిన పాస్టరు గారి స్థానిక బృందం చాలా ఘనంగా ఆప్యాయంగా స్వాగతం పల్కారు. అంతా కలిసి ఆరాధనలో పాల్గొన్నారు. స్థానిక పాస్టర్ గారి భార్య ఈనా, మంచి స్నేహితురాలిగా రోస్‌తో పరిచయాన్ని పెంచుకొంది. జీవిత యాత్రలో ఎందరో యాత్రికులు పరిచయం, ఎంత అనుభవాల పెన్నిది, ఆత్మీయ అనుభవాల సంపద, యివన్నీ ప్రభువిచ్చిన అపార దీవెనలే ప్రేమామృత ప్రవాహాలే.

రోస్ తన యాత్ర ముగించి స్వంత ప్రాంతాన్ని చేరగా ఒక స్నేహితురాలు (Frieda) ఫ్రైడా అనే స్త్రీ, ఆమెకు సన్నిహితంగా మెసలే నైజీరియాలో గొప్ప ప్రసంగీకుడు వస్తున్నట్లు తెల్పింది.

సర్వ వేళలలో దేవుని గూర్చి వింటూ, భక్తుల సహవాసాన్ని ఆసక్తితో ఆశించే రోస్ షెర్లీని తోడుతీసికొని వెళ్ళాలని ఆశించింది.

జిమ్మీ అనే వ్యక్తి మంచి సాక్ష్యం విన్నారు. "రోస్, జిమ్మీ పట్ల దేవుని సందేశం ఏమైనా వుంటుందేమో చూడు "అని షెర్లీ హెచ్చరించింది. వెంటనే రోస్ ప్రార్థించింది.

"ప్రభూ, నీ చిత్తమయితే జిమ్మీకి నీ సందేశాన్నివ్వండి. ఆమెన్. వెంటనే రోస్ ఆశ భంగం కాకుండా దేవుని వాక్కు అన్యభాషలతో ఆరంభమయింది.

"నా స్వంత భాషలోని మాటలు నాకు ఆశ్చర్యానందాలు కల్గించాయండీ. అని చెప్పినప్పుడు వింత ప్రకాశం అతని ముఖంలో వికసించింది. జిమ్మీ స్థానికంగా బైబిలు కాలేజీలో దైవ సేవకై తర్ఫీదు పొందుచుండుట తెలిసికొని, ఆ తర్వాత కొన్ని రోజులకు రోస్, అతనిని దర్శించి దైవసేవకు ప్రోత్సాహాన్నివ్వాలని తలపెట్టింది. జిమ్మీ చదువు కాలేజీకి రోస్, షెర్లీ ప్రవేశించారు. దేవుని ఆత్మ తీవ్రంగా పనిచేయగా "జిమ్మీ, నీవు ఆఫ్రికా వెళ్తావు." అని చెప్పారు. జిమ్మీకి ఆర్థికంగా సహాయపడు స్త్రీ వర్జీలియా బ్లెయరు. ఆమె అంగ వైకల్య బాధితురాలు. ఆమె బలహీనస్థితిలో కూడా పెట్టెలలో మందులు, బట్టలు, పుస్తకాలు, కళాత్మక పుస్తకాలెన్నో కొనుక్కొని అవసరమైన వారికందిస్తుంది. ధైర్యంగా నైజీరియా తరచుగా వెళ్తుంది. తమ దగ్గర మరెన్నో పెట్టలలో వస్తువులు దాదాపు 40 పెట్టెలు సమీప గ్రామ ప్రజలకందించాలని ఆమెకు ఆకాంక్ష. రోస్, షెర్లీ కూడా ఆమె సేవలో సహకరించదలచారు. ఎండ తీవ్రత తట్టుకోవాలి. అంతా కలిసి పెల్లెటూరు చేరారు. వర్జీలియా స్నేహితులంతా ఆనందంగా ఆహ్వానించారు. బస్సా అనే పాస్టర్ గారు చాలా చురుకుగా వీరందరి కార్యక్రమాలకు చేయూతనిచ్చారు. మంచి భోజన వసతులు వారందరికీ అందించారు.

రోస్ హృదయాన్ని రంజింప చేసిన వారిలో ప్రముఖులు పాస్టరుగారు, అతని భార్య కాగా, వారు మంచి ఆప్యాయత పలుకరింపుతో స్తుతి ఆరాధనలు నిర్వహించుటలో సమర్థులు.

షెర్లీ కూడా, ఆ పల్లెటూరి ప్రజలకు బైబిలు కవులు వివరించుట, తోలు బొమ్మలు,

పటాలతో పాటలతో ఉత్సాహంగా బోధలు చేసారు. క్రొత్త పాటలు నేర్పించుట, వాక్యాలు కంఠస్తము చేయించుట, మంచి పనులు ఎలా సమర్ధవంతంగా చేయవచ్చునో కిటుకులను బోధించారు. వారంతా వీరు నేర్పించిన విషయాలపై అత్యాసక్తి చూపి సమర్ధవంతంగా తర్ఫీదు పొందారు. అసలు తెల్లవారికి అమెరికా వాస్తవ్యులను చూస్తే భయపడి యేద్చే వారు గానీ, ఆ తెల్లవారిలో నున్న ప్రేమ ఆప్యాయత, ఆదర్శాలను గుర్తించిన పిదప బాగా చేరవయ్యారు. స్థానిక పాస్టరు గారి అబ్బాయికి మూడు భాషలలో ప్రవేశముంది. చమత్కారంగా మాట్లాడి ఆహ్లాదపరిచేవాడు. ఆ పల్లెటూరి ప్రజలతో మాట్లాడే సమయాల్లో రోస్ తరుచుగా ఆత్మావేశంతో ఫ్రెంచ్ (French) మాట్లాడుట ఆరంభించగానే పాస్టర్ గారి అబ్బాయి తర్జుమా చేసి వివరించేవాడు. ఒకరోజు వర్జీలియా, షెర్లీ రోస్ కలిసి ఆ పల్లె వారికి వర్షం కోసం భారంతో ప్రార్ధించేవారు. ఆ తరువాత వారం చర్చికి వెళ్ళి సహవాసం ఆనందంచి వచ్చేసరికి మబ్బుల వర్షం చూచి వర్షంకై ప్రార్ధనా జవాబు పొందిన రీతికై హృదయం పూర్తిగా స్తుతించి ఆనందించారు.

సాధారణంగా ఆ ప్రాంతంలో వేడి ఎక్కువగా నుండుకారణాన, అస్వస్థతతో రోస్ చర్మంపై దురదలు, దాహంతో తప్పక వల్ల ఆహారం తగ్గించింది. గణనీయంగా బరువు 25 ఫౌనులు కోల్పోయిందది. షెర్లీ సలహా మేరకు తిరుగు ప్రయాణానికి సంసిద్ధమయింది.

"అమ్మా, మీరు తిరిగి వస్తారా?" అని అడిగిన ప్రజలకు సరియైన జవాబివ్వ లేకపోయారు. స్నేహితురాలితో రోస్ విమానాశ్రయంలో ప్రార్ధించారు.

"ప్రభువా, మా ఒంటరి ప్రయాణంలో సంరక్షించే దూతలను మాకు సహాయంగా పంపండి." దేవుని బిడ్డలకు ఎల్లప్పుడూ కావలి యుండి రక్షించు కృపా, క్షేమములు వెంటవస్తాయని విశ్వాసి నమ్మకము దానికి ఋజువుగా ప్రక్క సీటులో నున్న గాడ్సన్ గారు చాలా సహాయపడ్డారు. కరపత్రాల పరిచర్య రోస్ కొనసాగించారు.

వర్జీలియా మాత్రము. ముస్లిం సోదరుల వ్యతిరేఖత గూర్చి అవగాహన కల్గియుండాలని తీవ్రంగా హెచ్చరించింది. ప్రభువే పౌలుకు తోడున్న రీతిగా రోస్‌ను ధైర్యపరిచారు. దేవుని ప్రవచన వాక్యం ఆధారంగా వారు ఆఫ్రికా ప్రయాణం సఫలమయింది.

రోస్, షెర్లీ లు క్షేమంగా తిరిగి పిట్స్ బర్స్ ప్రాంతం చేరి దేవుని స్తుతించారు. ఒక రోజు రోస్ విరామంగా దేవుని ప్రసన్నత అనుభవిస్తున్న సమయంలో ప్రభుని మెల్లని స్వరాన్ని ఆలకించింది.

"రోస్, యిద్దరు సహోదరీలను ఈ రోజే దర్శించాలి.

"ప్రభువా, నేనెన్నడూ వారింటికి వెళ్ళలేదు. మాట్లాడలేదు ఏం చెయ్యాలి? అని ప్రశ్నించింది.

"రోస్, నీవు కరపత్రాలు తీసికొని బయలుదేరాలి. అంతే చేయి. మార్గం సిద్ధపర్చు వాడను నేనే" అన్నారు.



37 Grace Vijaya 5

గతంలో రోస్ ఒక చిన్న బేకరీలో పనిచేసేది. ఆ సమీపంలోనే యిద్దరు వయో వృద్ధ స్త్రీలు ఉండేవారు. రోస్, అందరితో పరిచయంగా ఉండేది. ఆ యింటిమీదిగా నడుస్తూ రోస్ "యీ యింటిలో వీరిద్దరినీ సంరక్షించు ప్రభువా" అని తరుచుగా ప్రార్ధించేది.

"ప్రతి విశ్వాసి కర్తవ్యమిదే ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నాకు ఆత్మల భారమివ్వండి" అనే ప్రార్ధన కావాలి.

అందరికీ ఉపకారిగా నున్న మన దేవుడు అందరిపట్ల ప్రేమ చూపుచు, ఎవరినీ, ఎప్పుడూ, వదలక ప్రేమించి సంరక్షించే దేవుడు తన ప్రతినిధుల ద్వారా తనకు మొఱ్ఱపెట్టు వారి అవసరాలు తీర్చు వందనముల కర్తుడు. ప్రభు ప్రేరణతో సామాన్య వస్త్రాలు ధరించి రోస్, కొన్ని కరపత్రాలు చేబూని, వృద్ధ స్త్రీలను దర్శించింది.

"రండమ్మా, లోనికి వచ్చి కూర్చుండి." అంటూ పెద్దవయస్సున్న స్త్రీ ఆహ్వానించింది. వాళ్ళ సోదరికి 80 సం॥ లోపు వస్తుంది. గతంలో ఆమె రోస్ పనిచేసి బేకరీలో కప్ కేకులు కొనేది. మీ చెల్లి కోరి ఉందాండీ? అని వినయంగా రోస్ ప్రశ్నించింది. "అమ్మా ఆమె బట్టలు ఉతుకుతుంది.

"అమ్మా రోస్, నాకు ఆరోగ్యం సరిలేదు. యింటిలో కదలలేను. కానీ దేవుని ప్రార్ధించాను. "ప్రభువా, చర్చి సభ్యులు గాని, స్నేహితులు గానీ, ఈ రోజు నన్ను దర్శించి ప్రార్ధించే అవకాశాన్నివ్వండి." నా దీన ప్రార్ధన ఆలకించారు. ప్రార్ధనా ఫలితంగా నీవు వచ్చావు. రోస్ ఆలోచించసాగింది. "ప్రభువు నాతో మాట్లాడి, తెల్లని వెంట్రుకలు కల్గిన పండు ముసలి స్త్రీ ప్రార్ధనను ఆలకించి, ఆమె హృదయ వేదనను ఎరిగిన ప్రభువు నన్ను నడిపించి పనుల భారాన్ని నేను విస్మరించి క్రీస్తు ప్రేమతో రాగల్గాను. లేకపోతే ఆమె స్థితి ఏమి?

"ఓ విశ్వాసి, ఎందరో నీ కోసం నా కోసం మన పరిచర్య, ప్రేమ, సువార్తకై కనిపెట్టు వారి పట్ల దయకల్గి, క్రీస్తు మెల్లని స్వరాన్ని నిర్లక్ష్యం చేయకు."

రోస్‌కు ఒక్కసారిగా దుఃఖం ముంచెత్తింది. దేవుని చిత్తానికి లోబడి, దేవుని ప్రేమాజ్ఞలను పాటించువారు యితరుల అవసరాలకు ఆదరించుటకు వారి సమయాన్ని వెచ్చించుటలో నున్న దైవికానందం, మాటలతో వర్ణించలేము. మనం చేసే మంచి కార్యాలగూర్చి ఎవరికీ వివరించే పనిలేదు. ప్రభువిచ్చిన వాగ్దానప్రకారం, క్రీస్తు అందించే శాంతి అనుభవించగలము.

సాధారణంగా గృహిణిగానున్న స్త్రీలు వంటా వార్పు, పసిపిల్లల పెంపకం, స్నేహితులు, బంధువులను పరామర్శించుట. యివన్నీ అవసరమైన బాధ్యతలు కావచ్చు గానీ, దేవునికి, ఆయన సేవకై ప్రాధాన్యత నిచ్చు స్త్రీలు, యితరుల అవసరాలకై సమయాన్ని వినియోగించు స్త్రీలు మంచి పొరుగువారు దేవుని అభినందనగా "భళా నమ్మకమైన మంచి దాసురాలా"

అను ప్రశంసలను పొందువారు, రోస్, వృద్ధస్త్రీని ఆప్యాయంగా పరిచయం చేసుకొని, క్రీస్తు ప్రేమను గూర్చి సువార్త వివరించుచుండగా చెల్లి కోరి వచ్చింది. "రోస్, నీ రాక మా యిద్దరినీ ఎంతో ఆదరించింది. తరుచుగా వస్తూవుండు. మా కోసం ప్రార్థించు" అంటూ ప్రాధేయపడింది.

దైవ వాక్యాన్ని సవివరంగా బోధించుట ప్రార్ధించుటలో రోస్ క్రమాన్ని తప్పక తరుచుగా వీరిని దర్శించేది.

మత్తయి 4:4

యేసు చెప్పిన మాటల్లో దేవుడు రొట్టెవలన మాత్రమే జీవించదు గాని దేవుని నోటినుండి వచ్చు ప్రతి మాటవలన జీవిస్తారు. వీరిద్దరు స్త్రీలు ఆత్మీయ ఆకలితో మల మల మాడిపోవు స్థితిలో నుండగా సెలయేరు ఎడారిలో ప్రవహించు రీతిగా సస్య శ్యామలం చేయురీతిగా రోస్ సందేశాలు దైవచిత్తానికి లోబడి ప్రార్ధనా పూర్వకంగా చేయు స్వచ్ఛంద సేవా కార్యాలే.

ఆమె బోధలో యోహాను 3:16లో దేవుడు ఎంత ప్రేమించారో తెల్పి యెషయాలో రక్షణానుభవాన్ని తెల్పింది. యెషయా 1:18.2, కొరింథి 7:10.

91 సంllల వయస్సున్న అక్కయ్య రక్షణానుభవాన్ని పొంది గొప్ప నిరీక్షణతో ప్రభువు నందు నిద్రించింది చెల్లికోరి ఒంటరితనంతో ఉంటూ ఇమ్మానుయేలుగా తోడున్న క్రీస్తునంటే భయమేమి? అంటూ ఆనందంగా క్రీస్తు ప్రేమలో సేవలో సాగిపోతుంది. సువార్తను బోధించు వారి పాదాలు సుందరములు. రోస్ అట్టి సుందర పాదాలు గల సాధారణ వనిత కానీ దేవుని ప్రేరణచే ఆత్మల భారంతో, అనామకులైన వ్యక్తులను ఆస్పత్రిలో రోగులైన వారిని అనాథలైన జైలులో బంధితులను పరామర్శించుటలో అత్యానందభరితురాలై విశ్వాసంలో క్రీస్తుతో పయనిస్తున్న రోస్, ప్రతి విశ్వాసికి ఆదర్శ మహిళ. ఒక రోజు జేస్ అనే స్నేహితురాల్ని రోస్ దర్శించింది. రోస్ యధావిధిగా కొన్ని కరపత్రాలు చేబూని బయలు దేరింది మార్గ మధ్యలో గ్యారేజీలో పనిచేస్తున్న మధ్య వయస్సున్న వ్యక్తికి కరపత్రాలు అందించింది.

రోస్ తన అనుభవంలో ఒంటరిగా నున్న కోరి అక్క కోసం చేసిన ప్రార్ధన ఫలితంగా ఆమె రక్షణ, ఆమె పొందిన ఆత్మీయ శాంతి, ఆనందాలు వివరంగా వివరించింది.

అదే సమయంలో రేడియోలో చాలా మంచి పాట వినిపిస్తుంది. విలువైన మాటలు రోస్ ఆసక్తితో విని ఆనందించంది.

కీర్తన 37:4

"ప్రభువునందు ఆనందించాలని దేవుడు హృదయ వాంఛలను తీర్చగలరనీ ఆత్మీయ తాకిడి పొందిన రోస్ సంభాషణవలో ఐరోపా దేశ సందర్శన గూర్చిన ప్రస్తావన హన్నా గుర్తించింది.

ప్రభువు తప్పక ఆ ప్రాంతాల్ని దర్శించే సదవకాశాన్నిస్తారని తలంచారు.





గత పర్యటనలలో అవ్వ (Eve) అనే స్నేహితురాలి ప్రవచనాన్ని జ్ఞాపకం చేసికుంది. "నీవు ఐరోపాలో అనేక ప్రాంతాలు దర్శిస్తావు. ప్రతి పనికి సమయముంటుంది. అనే మాట నమ్మింది.

దేవుని కృపలో షెర్లీతో ఆ ఐరోపా దేశానికి ప్రయాణమయ్యారు. యధావిధిగా కొన్ని కరపత్రాలు చేపట్టి వినయముతో దేవుని నడిపింపుకై ఆత్మల రక్షణార్ధం ప్రార్ధించారు. విమానాశ్రయంలో ఆస్ట్రేలియావారు కెనడా వారు, అమెరికన్లు, బ్రిటీష్ వారు యింకా అనేక దేశాల వారితో పరిచయమేర్పడ్డాయి. వారంతా అన్న ఒకే మాటకు రోస్ ఆనందించింది. మనమంతా ఒక భాషను ఉపయోగిస్తున్నాము గానీ ఉచ్చారణలో చాలా విభేదాలున్నాయి. అంతా నవ్వుకున్నారు. స్విడ్జర్లాండు సుందర దృశ్యాలు ఆహ్లాదపరిచాయి. ఇంగ్లీషు ఛానల్ ద్వారా ఫ్రాన్సు ప్రయాణం దివ్యంగా సాగింది.

ప్యారిస్‌లో వింతన్నీ చూచారు. మార్గంలో అనేక అనామకులకు కరపత్రాలందిస్తూ "నీ విశ్వాసమేమి? అని రోస్ తరచుగా ప్రశ్నించేది.

ఒక హాంకాంగు వ్యక్తి జవాబుగా

"నాకే విశ్వాసం లేదు" యీ మాటకు జవాబుగా రోస్ అడిగింది.

"అయితే నీ కోసం ప్రార్ధించనా?" ఆ క్షణంలోనే అద్భుత శాంతితోయిద్దరూ ఆనందించారు.

"రోస్, మీరు ప్రార్థించిన రీతి నాకు మనస్సుకు చాలా నెమ్మది కల్గించింది. మీకు నా కృతజ్ఞత, అని తెల్పింది. యి కదిలింపబడిన హాంగ్ కాంగ్ వ్యక్తి తర్వాత ప్రభువు ప్రేమలో స్థిరపడగలరని పూర్తిగా నమ్మింది. రోస్ ప్రయాణం వెనిస్, ఇటలీ వరకు సాగింది. జర్మనీ పోలెండు కూడా దర్శించారు. ఎందరికో కరపత్రాలందించారు. దేవుని గూర్చి ప్రేమతో వివరించి, సజీవసాక్షులుగా నిలచుట కవసరమగు మెళకువలను అందించారు.

తిరుగు ప్రయాణంలో లండను చేరారు. కొన్ని కరపత్రాలు మిగిలిపోయాయి. ఆ కరపత్రాలు యూదా ప్రజలనుద్దేశించి యున్నాయి. యివి మనకు యూదుల కెలా దొరుకుతారా? అని ఆలోచించి ప్రార్ధించసాగారు.

ఒక రోజు రోస్ బస్‌స్టాపు వద్ద నిలబడియుండగా ఒక వయస్సు మళ్ళిన స్త్రీ కన్పించింది. "అమ్మా, మెయిన్ బజారు ఎటు?" అని అడిగింది. ఆమెకు ఒక కరపత్రిక నందించింది.

"అమ్మా, నేను యూదురాల్ని. మీరు నా కోసమే యిచ్చారు. చాలా కృతజ్ఞతలు అని తెల్పింది. అట్లే మరొక క్రొత్త వ్యక్తి కూడా కరపత్రిక నందుకొని, "నేను యూదుడనే" అన్నాడు. దావీదు నక్షత్రం గుర్తున్న కరపత్రాన్ని అందించింది.

మరొక రోజు ఒక అనామకుడు రోస్ ప్రక్కగా నిలబడ్డాడు. రోస్ వెంటనే ఆ వ్యక్తితో సంభాషణ ఆరంభించింది.

"అయ్యా, కొంత సమయం నా కోసం యివ్వగలరా? మీతో మాట్లాడాలి అంది.

"అమ్మా, నేను విమానం నడిపే పైలెట్‌ను. ఇశ్రాయేలు నుండి వచ్చాను." అని చెప్పాడు. కరపత్రాలు అందుకొన్న పిదప" అమ్మా, నాకేమీ భక్తిలేదు" అన్నాడు. నేను ఒంటరి వాడిని దేవునికి నాపై ఆసక్తి లేదు" అన్నాడు. "అయ్యా, నీతల వెంట్రుకలెన్నో లెక్కించగల సమర్థుడు మన దేవుడు. దేవుని నీవు చాలా యిష్టమైన వ్యక్తివే." అంటూ రోస్ చాలా ప్రోత్సాహకరమన సందేశాన్నిచ్చుచుండగా దేవుని ఆత్మ బలంగా ఆవరించింది. రోస్ పరిచర్యలో యీ అనుభవాలు కోకొల్లలు.

"అమ్మా, నీ కళ్లలోవింత కాంతి ఉంది. నీ ముఖం వెలిగి పోతుంది." అని ఆశ్చర్యపడ్డాడు. నాకు చాలా అసూయగా కూడా ఉంది. ఎందుకంటే దేవుడు మాకెన్నో వరాలనిచ్చాడు. సంతోషంతో కూడిన అసూయ అంటే నాకు కూడా కొన్ని వరాలుంటే బాగుండుననే పేరాశతో అంటున్నానమ్మా" అన్నాడు. రోస్ పరిశుద్ధాత్మ శక్తితో హెబ్రీ భాషలో మాట్లాడుట ఆరంభించింది. అది గ్రహించిన వ్యక్తి" అమ్మా, దేవుడు నాపై ఆయన పరిశుద్ధ సన్నిధి ఉదయింపజేసి సంరక్షించాలని శాంతి నివ్వాలని మీరు ప్రార్ధిస్తున్నారు. యిది నాకెంతో అందమైన అనుభవంగా ఉంది." అన్నాడు. సంతోషభరితుడై సాగిపోయాడు. అప్పటికే రోస్ ప్రార్ధించిన 24 గంటలలో ఐదు (5) మంది యూదులకు కరపత్రాలనందించు భాగ్యం ప్రభువిచ్చారు. మరొక వ్యక్తి కన్పించగా కరపత్రాల నందించింది.

అమెరికాలో ఒక మూలగా నున్న పిట్స్‌బర్గ్ ప్రాంతం నుండి మండే హృదయంతో క్రీస్తు ప్రేమను భూదిగంతాలవరకు ప్రచురించాలనే ఆకాంక్ష కల్గి విదేశాలలో కరపత్రాల ద్వారా ఆత్మల రక్షణకై పాటుపడిన సాధారణ గృహిణి రోస్ సేవలు ప్రశంసనీయాలు. దేవుని కాలాలు పరిపూర్ణమైనవి. మనందరినీ నిత్యత్వంలో అర్హులుగా చేయుటకు ఏ జాతి, మత, కుల, భాషా బేధాలు పట్టించుకోని దేవుడే మన దేవుడు. షెర్లీ రోస్ యిద్దరూ దేవుని ఘనపరచి ఆరాధించారు.

రోస్‌కు, స్థానిక సంఘంలో తరచుగా పాడే పాట చాలా యిష్టం. దాని భావమేమనగా

"నేడు నీ హృదయ స్థితి ఏమి? అది దేవుని దృష్టిలో సరియైనదిగా నున్నదా? ఆ హృదయ స్థితికై దేవుడు లెక్క అడుగుతాడని గ్రహించు నీవు పీల్చు ఊపిరి దేవునికి చెందింది అని గుర్తించాలి. ఇటీవల రోస్ ఎమిల్ చిన్న కుమారుడు Duane డ్యానెకు మరణకరమైన వ్యాధి కల్గింది.

ఆస్పత్రిలో చికిత్స పూర్తయిన వెంటనే యింటికి చేరాడు. "అమ్మా నాన్నా, నేను యేసును చూస్తున్నాను" అన్నాడు. ఆ దృశ్యాన్ని మరెవ్వరూ చూడలేదు.

అతని భార్య పరిస్థితి గ్రహించి ప్రార్ధించసాగింది. ప్రభువు తన బిడ్డను పిలుస్తున్నారని రోస్ గ్రహించింది. అతని పడకపై పరిచర్యలు చేయుటకు ఒక నర్స్ అవసరమని గ్రహించి ప్రత్యేక అవసరతకై రోస్ భారంతో ప్రార్ధించింది. ప్రార్ధనకు జవాబుగా ఒక నర్స్ దొరికింది.





రోస్ ఎమిల్ నివసించు గృహం తమ కుమారుని ఇంటికి కొంచెము దూరంలోనే ఉంది. ఒక రోజు రోస్, ఆమె భర్త కుమారుని చూడడానికి విచ్చేసారు.

తండ్రి కుమారుని చేయితాకి, "బాబూ ప్రభువు నీ కొరకు వేచియున్నారు. ఆనంద లోకానికి ఆహ్వానిస్తున్నారు. కుమారుని భార్య భర్త చేతిని గట్టిగా పట్టుకొనే ఉంది. వారి ముగ్గురి సమక్షంలో డ్యానె ప్రశాంతంగా ప్రభువునందు నిద్రించాడు. ఎంతో ప్రశాంతంగా తాము ప్రేమించిన ప్రభుని శృంగార నగరానికి వీడ్కోలిచ్చిన వీరు నిజమైన నిరీక్షణ గల క్రైస్తవులు. అభినందనీయులు.

మార్కు 8:38

కొన్నిసార్లు యిహలోక అవసరాలపట్ల అధిక శ్రద్ధవహిస్తూ, దేవుని గూర్చి జాప్యం చేస్తారా? అతి అమూల్యమైన రక్షణ భాగ్యాన్ని పోగొట్టుకుంటారు జాగ్రత్త. పరలోకాన్ని పొందుకోవడానికి ఉపేక్షించండి. నరక బాధలను తప్పించుకోండి. ఏ ఒక్కరూ, యిద్దరూ యజమానులను సేవించలేరు. దేవుని సేవిస్తున్నారా? మీ సొంత కోరికలను సేవిస్తున్నారా?

యిర్మియా 29:13

రోస్ చదువరులకు చేయవలసిన ప్రార్ధనా భావాలు మీరు చేయవలసిన ప్రార్ధన యిదే.

**ప్రార్ధన :-**

పరలోకపు తండ్రీ, నేను పాపిని ప్రపంచ పోకడలను అనుసరించి నా జీవితానికి నేను అధిపతినని భావించాను. నీ ప్రియకుమారుడైన క్రీస్తు సిలువపై మరణించి నా పాపానికి వెల కట్టారు. నన్ను క్షమించి నన్ను కడుగు. నా హృదయంలోనికి వచ్చినన్ను క్రొత్తజీవిగా మార్చు. నీ పరిశుద్ధాత్మతో నన్ను నింపు. పవిత్ర జీవితం జీవించి నీకు యిష్టమైన బిడ్డగా నుండునట్లు ఆశీర్వదించండి. నా ప్రార్ధన ఆలకించినందుకు వందనాలు. యేసు నామమున ప్రార్ధిస్తున్నాను. ఆమెన్!

## ముగింపులో రోస్ ప్రార్ధన :-

"పరలోకపు తండ్రీ నేడు ప్రతి వ్యక్తి కోసం నేను ప్రార్ధిస్తున్నాను. రక్షింపబడిన వారిని నీ పరిశుద్ధాత్మతో నింపండి నీ ఆత్మ పొంగి పొరలునట్లు నీ ప్రేమతో నింపండి.

వారి హృదయ వాంఛలు తీర్చండి. శారీరక మానసిక స్వస్థతల నివ్వండి. ఆత్మలో ఉజ్జీవాన్ని ప్రసాదించండి. వారిని పరిశుభ్రపరచి పరిశుద్ధులుగా తీర్చి దిద్దండి. ప్రభువు వాడుకోగల విలువైన పాత్రలుగా మహిమ మీకు చెందునట్లుగా దీవించండి. నిరీక్షణ లేనివారిని నిత్యత్వపు అంచున నిల్చొన్న వారిని రక్షించగల ఆత్మ జాలరులుగ మలచండి. యేసు పవిత్ర నామమున ప్రార్ధిస్తున్నాను. ఆమెన్! హల్లెలూయా!!



# అపురూప ఆప్యాయత అందుకున్న అమాయక పసిపాపల గాధలు

ముక్తిమిషన్ సంస్థాపకుని పేరు తెలియని వారేలేరు. పండిత రామాబాయి అన్ని తరాలవారికి ఆదర్శమహిళ. హిందూసమాజంలో సంపన్న స్త్రీగా, నిజసత్యదేవుని తెలుసుకొని, అనేక అనాథలకు అమ్మగా నిలిచింది. ఆమె స్ఫూర్తితో నడిపించబడే సంస్థలో ఆశ్రయము కోరిన వారి జీవితాల్లో కారుచీకట్లో కాంతిరేఖగా నిలిచిన వీరి జీవితాలు అనేకులకు ఆదర్శం కాగలదు. క్రీస్తే సజీవుడైన దేవుడని నమ్మిన వీరికి భూలోకంలో పరలోకానందానందించే యీ సంస్థ వివరాలు ప్రతి విశ్వాసి తెలిసుకోగల ఉన్నత విలువల సంపద.

అది ఒక గ్రామం. సంపన్న కుటుంబంలో పనిచేస్తున్న సీతమ్మను చూచి లత చాలా చింతించింది. "ఎందుకీ సీత దిగులుగా బాధగా వుంటుంది? ఏదో శ్రమ ఆమెను విపరీతంగా బాధిస్తుందనేది సత్యం" అని ఆలోచిస్తూ సీతను గమనించింది. సీత కంటిలోనుండి ఆగని అశ్రువులు పెద్దనీటిబొట్లుగా ఆమె నేలను తుడస్తున్న ప్రాంతంలో కారుతున్నాయి. ఎన్ని బాధలున్నా ప్రశాంతవదనంలో పనిచేసుకుపోతున్న సీతపై లతపట్ల చాలా ఆప్యాయత కనపర్చింది.

"సీతా, ఏమిటీ రోజంతా చింతగా వున్నావు. ఏదో దాస్తున్నావు చెప్పమ్మా" అని అడిగింది.



40 Grace Vijaya 5


# యేసుక్రీస్తు ప్రభుని స్వస్థత ప్రభావం నన్ను తాకింది.

మంగల్ "అమ్మా మీ పని చేసే సమయంలో ఏడ్చినందుకు మన్నించండి. నా గుండెవేదనతో బరువెక్కింది. నా భర్త చనిపోయిన తర్వాత ఒంటరి విధవరాల్నిగా తొమ్మిది సంవత్సరాల వయస్సు కూతురి భారం నాపై పడింది. మంగల్ అనే నా పాప తెలివైనదీ, అందమైనది. గనుక ఆమెను పెంచు భారము యుక్తవయస్సు వస్తే తేలిక కాదని తెలుసు. యింట్లో ఆమెను వదలి మీ ఇంటిలో పనికిరాకపోతే మాకు అన్నం లేదు. మేము నివసించే ప్రాంతంలో రౌడీ ప్రజలుంటారు. ఆమె చురుకైన పాప. నాకు చదువులేదు. కాయకష్టం చేయకతప్పదు. నా బిడ్డకు చదువు చెప్పిన బాగుచేసుకుందామంటే కుదరదనే చింతతో దుఃఖపడ్తున్నానమ్మగారు" అంది సీత. అకస్మాత్తుగా, అవసరతలో నున్న పేదరాలికి అండగానున్న పండితరామా బాయిగారి ముక్తి మిషన్ సంస్థ గూర్చి స్నేహితురాలి ద్వారా విన్న లత వెంటనే వివరాలన్ని వివరించింది. ఆ విరియపూసిన పూతోటలో అందమైన పుష్పాల పేరుతోనున్న విభాగాలు గల సంస్థలో ప్రవేశం సంపాదించారు. అత్యద్భుతంగా ఆప్యాయతల పెన్నిధిగా నున్న ఆ సంస్థలో ఆనందంగా గడిపే మంగల్‌కు దూరమైతున్నానన్న బాధ తల్లి సీతమ్మను బాధించేది. అయితే అతిక్షేమంగా, అతి జాగ్రత్తగా తీసికొని ఉచిత విద్యాభ్యాసమిచ్చే గొప్ప క్రైస్తవ ప్రేమతో నడిపించేవారి చేతుల్లో హాయిగా జీవిస్తున్న మంగల్‌ను గూర్చి ఆనందించింది. మంగల్ నివసించే గుంపులో నున్న తోబుట్టువుల ప్రేమను పంచే సోదరీమణులు 21 మంది వున్నారు. వారికి మేట్రిన్‌గారు సునీత. ఆమె మంగల్‌ను చేతుల్లోకి, పోగొట్టుకున్న తల్లిప్రేమ నందించి సక్రమంగా చదువుకొనుటకు ప్రోత్సహించేది. భక్తిగల సునీత పరిచర్యలో బైబిల్‌లోని కథలు, సువార్తను విని, విగ్రహాలనారాధించే మంగల్ క్రీస్తును స్వంతరక్షకునిగ అంగీకరించింది. మంగల్ ఆమె 13 సంవత్సరాల వయస్సులో క్రీస్తుకొరకు సాక్ష్యమివ్వగలదు. తన కిష్టమైన బైబిల్ వాక్యము యిర్మియా 29:11. నిత్య నిరీక్షణనిచ్చి నిత్యం నడిపించే క్రీస్తు ప్రభువును ప్రార్ధించుట మంగల్‌కు చాలా యిష్టం. ఆమె నిరీక్షణతో భవిష్యత్తులో సమర్ధవంతమైన స్త్రీగా జీవించి అనేకులను ఆదుకోవాలనే ఆకాంక్షతో ఉంది.

ఆమె తల్లి సీతమ్మ మంగల్‌ను చూడడానికి వస్తే, వెంటనే తను నేర్చుకున్న పాటలు, బైబిల్ కథలు, వాక్యాలు చెప్పి, "అమ్మా, దిక్కులేనివారికి దేవుడే దిక్కు. నన్ను ఇంత ఆనందంగా జీవించుటకు కారణమైన వీరంతా క్రీస్తు భక్తులు. నీవు కూడా క్రీస్తును నమ్మి ప్రార్ధించు" అంటూ బోధచేయడం సీతమ్మను ఆశ్చర్యపరుస్తుంది. మంగల్ ఆశయాలు నెరవేరి గొప్ప సాక్షిగా జీవించాలని ప్రార్ధించుదామా?

పండిత రామాబాయి మిషను హాస్టల్లో 15 పూలపేర్లతో కుటుంబాలున్నాయి. ప్రతి కుటుంబంలో 20–25 సభ్యులుంటారు. ప్రతి కుటుంబానికి ఒక తల్లిగా మెట్రిన్ ఉంటుంది. వారికి సంరక్షకులలో భార్య భర్త లేదా ఒకరు తోడుంటారు. అవసరాలన్ని కనిపెట్టి చూచుకుంటారు.

# నయన




"నయన" అనే చిన్నారి, ఒక పేదకుటుంబంలో కుగ్రామంలో అంగవైకల్యంతో జన్మించి ఎవరూ పట్టించుకోని పరిస్థితిలో ఆశ్రమంలో చేర్చబడింది.

ఆమె వారి కుటుంబానికి ఆమె ఒక భారంగా ఉంది. పసితనంలో పోలియో సోకింది. దానితోపాటు విపరీతమైన జ్వరతీవ్రత, మూర్చలతో బాధపడేది. దీని పర్యవసానంగా ఆమె కాళ్ళు నీరసించాయి. కాళ్లు వంకరలు తిరిగాయి. బాగా బలహీనమయ్యాయి.

తల్లిదండ్రులు ఆఖరు పైసావరకు ఖర్చుపెట్టి మూడు ఆపరేషన్లు చేయించుట ద్వారా చాలా దీనస్థితికి చేరారు. నడుచుటకు చంకలలో ఊతకర్రలు కావాలి.

ఆమె నిత్యవసరాలు గమనించి తీర్చుటకు, సుదూరంలో నున్న స్కూలులో చేర్పించి చదివించుటకు తల్లిదండ్రులు చాలా ప్రయాసపడి సమయము వెచ్చించవలసి వచ్చేది. దేవుని సువార్త సేవకుల ద్వారా పండిత రామాబాయి గారి ఆశ్రమమునుగూర్చి, క్రైస్తవ సువార్త ప్రభావంతో ప్రేమతో నడిపించే సంస్థ కార్యక్రమాలనుగూర్చి విన్నారు. స్కూలు చదువు పూర్తి కాగానే తల్లిదండ్రులను చేరు నియమముతో వారు నయనను హాస్టల్లో చేర్పించారు.

నయన తన ఆరవ యేట క్రొత్త దేవుని ప్రార్ధనలు అర్ధం కాక తన చిన్న తనంలో పూజించే విగ్రహాలకై వెదికేది వారింట్లో చెక్కతో, రాయితో చేసిన విగ్రహాలుండేవి. ఆమెతల్లి రోజూ కొబ్బరికాయ కొట్టి పలహారాలన్ని విగ్రహాల ముందుంచి పూజలు చేసేది.

యిదేమిటో వింత! ఒక్క దేవుడి విగ్రహం కూడా యీ ప్రాంతంలో లేదేమి? అని ఆశ్చర్యపడింది.

నయన చేరిన గుంపులో చాలా ప్రేమగా చూసే సోదరీలు నచ్చారు. ఆటలాడుటకు





తన కాళ్ళు సరిలేవు గనుక ఆమె చదువుకోవడంలో ప్రత్యేక శ్రద్ద తీసుకొంది. ఎంతో ఆనందంతో స్కూల్లో చదువుకొనసాగింది. ఆమెకెంతో యిష్టమైన పెద్దపుస్తకము బైబిల్ గ్రంధమే.

ఆమె చదివిన కథలన్నీ ఆమెకు బాగా అర్ధము కాగా, ఆనందంగా చదివి నమ్మింది. క్రీస్తు చిన్న పిల్లలను ప్రేమించి తన యొద్దకు రమ్మని పిలుచుట, చిన్న పిల్లవాడు అందించిన 5 రొట్టెలు 2 చిన్న చేపలను దీవించి అద్భుతం చేయుట, వ్యాధిగలవారిని బాగుచేయు దయగల మనస్సు నయనను ఆకర్షించింది. ప్రార్ధించుట నేర్చుకుంది. క్రీస్తుజీవితం సుబోధలు, పాపులరక్షణకై శ్రమలు సహించి సిలువపై మరణించిన వివరాలు ఆమె హృదయాన్ని కదిలించాయి. తన పాపాలకొరకు తన నిత్యజీవం కొరకు మరణించిన సత్యాన్ని నమ్మి క్రీస్తును రక్షకునిగా స్వీకరించింది.

2001 సంతో విరామ బైబిల్ పాఠశాలలో క్రీస్తును అంగీకరించింది. తన జీవితంలో ఎంత దయచూపించారో తనలో మార్పు తెచ్చారో సాక్ష్యమివ్వసాగింది. ముక్తి సంస్థ ఆద్వర్యాన ఆస్పత్రిలో చికిత్స నందుకుంది. నయన కాలి స్వస్థతకై అందరూ కన్నీటితో బారంగా ప్రార్ధించేవారు ఒక శస్త్ర చికిత్స ద్వారా కాళ్లు బలపడ్డాయి. ఒక్కఊచకర్ర చాలని తలంచింది. క్రమేణ కాళ్ళు ప్రభువు స్వస్థపరచగా నేడు సాధారణవ్యక్తివలె రెండుకాళ్ళతో నడువగల్గుతుంది. క్రీస్తు పరమవైద్యుడు అద్భుత స్వస్థత నిచ్చాడని నమ్మింది.

యషయా 53:5: శారీరకంగా ఆధ్యాత్మికంగా క్రీస్తు గాయము ద్వారా స్వస్థత కలుగునని నమ్మింది. నయన తల్లిదండ్రులు ఈ మార్పును చూచి అమితాశ్చర్యంలో అత్యానాందభరితు లయ్యారు. కొన్ని వారాల తర్వాత నయనను చూడడానికి వచ్చారు. పోకెట్‌మనీగా కొంత సొమ్మిచ్చి ఏమైనా స్వీట్లు కొనుక్కోతల్లి అన్నారు.

అమ్మా, నాకు మంచి బైబిలు కావాలి. యీ డబ్బుతో కొంటాననగా సరేనన్నారు. మరొక సంవత్సరంలో స్కూలు వదలి తల్లిదండ్రులను చేరాలంటే నయన చాలా భయపడుతూ విచారిస్తుంది. ఎందుకంటే విగ్రహాల పూజచేసే వారి తల్లిమాట వినాలేమో ననే భయం. తల్లిదండ్రులంటే చాలా ప్రేమ ఉంది. తల్లిదండ్రుల రక్షణకై వేదనతో నయన ప్రార్ధిస్తుంది.

చదువరీ, నయన జీవితం క్రీస్తుప్రేమతో సాగాలనీ, ఆమె తల్లిదండ్రుల రక్షణకై చేయుప్రార్ధన ఫలించి వారు క్రీస్తును అంగీకరించేలా ప్రార్ధించగలరా?

యాకోబు 5:16. నీతిమంతుని విజ్ఞాపన ప్రార్ధన బహుబలము కలదైయుండును.

దానియేలు 12:3 ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరమును ప్రకాశించెదరు. నయన అట్లు నక్షత్రం కావాలని ప్రార్ధిద్దాం.

# ఎలిజబెత్

ఎలిజబెత్ నాలుగు సంవత్సరాల వయస్సులో తండ్రి చనిపోయాడు. ఆ కుటుంబంలో ఐదుగురు సభ్యులుంటారు. అందరిలో చిన్నమ్మాయి ఎలిజబెత్ తల్లి పనిమనిషిగ పనిచేస్తూ వీరందరినీ బ్రతికిస్తుంది. వారు సమాజంలో చాలా పేదకులంలో జన్మించారు. ఆదరించేవారు లేరు. వారికి ముక్తి మిషన్ హాస్టల్ గూర్చి తెలిసింది. సన్‌ఫ్లవర్ గుంపులో 18 మంది సభ్యులున్నారు అందరూ ప్రేమతో మెలిగేవారు. మొదటిసారిగా స్కూల్లో చదువుట ఆసక్తిగా ఉండేది. ఆడుకొనుటకు తోడుండేవారు చదువులో అంతగారాణించలేకపోయింది. యింటి వాతావరణం అంతా ప్రోత్సాహకరమైనది కాదు గనుక మొండితనంలో చిరాకుగా ఉండేది. తల్లిగా నున్న మెట్రిన్ వారిని ప్రేమించేది. కాల క్రమేణా చెవినొప్పి ఆరంభమయింది. శస్త్రచికిత్స కావలసివచ్చింది. చెవికాస్త బాగయింది కాని మాట తేడా వచ్చింది. మాట్లాడుటలో నేర్పరికానందున చదువుటలో యిష్టత కనపరచింది. అందరూ ప్రార్ధించుట చూస్తూ, ఆమెకూడా అలవాటుగా ప్రార్ధించుట నేర్చుకుంది. అప్పట్లో అంతగా శ్రద్ధలేదు.

7వ తరగతి రాగానే బైబిల్ శ్రద్ధగా చదవటం నేర్చుకుంది. ఆమెకు మోషే కథ చాలా యిష్టం.

ప్రత్యేక ఉద్దేశ్యంతో మోషేను దేవుడు ప్రత్యేకించుకున్నాడని గ్రహించింది. అతనునత్తివాడే. కానీ దేవుడుఎన్నుకున్నాడు  ఇశ్రాయేలీయులను బంధకాలనుండి బ్రతికించాడు. ఎలిజబెత్ సవ్యంగా మాట్లాడుట సరిగా చేతకానందున మోషేవలె తననుకూడా వాడుకుంటాడని  తలంచింది.

ఒక ఆదివారం ఉదయం ఎలిజబెత్తు తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించింది. తన జీవితం గూర్చి శ్రద్ద వహించి ఆయన తన ఉద్దేశానుసారం వుపయోగించుకోవాలని భక్తితో ప్రార్ధించంది. 8వ తరగతిలో తన తోటివారిలో, క్రొత్తగా చేరిన వారిలో క్రీస్తు తనపై చేసిన గొప్పకార్యాలను గూర్చి సాక్ష్యమిచ్చింది. దేవుని తెలిసికోకపూర్వము చాలా అనాసక్తిగా, బోరుగ, కలవరం నిండిన భావాలతో నిండి వుండవచ్చుగానీ దేవుని ప్రేమను గూర్చి యితరులకు చెప్పి సాక్షిగా నుండునట్లు ఎలిజబెత్తును  వాడుకుంటున్నారని నమ్మింది. తన నమ్మకాన్ని ధైర్యంగా వివరించడంలో ప్రావీణ్యత పొందింది.








# రచన

రచన యవ్వనదశలో నున్న రోజుల్లోనే విశాదమైన మలుపు ఎదుర్కొంది. తన తల్లికి ఊహించలేనంత బాధ కల్గింది. స్వల్పమైన తలనొప్పి చివరకు మెదుడులో కణితి రూపంలో బాధించసాగింది. ఆలస్యం లేకుండా శస్త్రచికిత్స చేసినప్పటికీ రెండునెలలలో రచనను విడిచి పరలోకాన్ని చేరింది. తల్లి ఆమెకు సమస్తమై, అండగా నిలిచేది. తోడుగా నిలిచి నడిపించేది. పరిస్థితులు మరీ దీనస్థితికి చేరాయి తల్లి ఒక ఆస్పత్రిలో నర్స్‌గా పనిచేస్తున్న రోజుల్లో క్వార్టర్లు యిచ్చారు. తల్లి మరణం తర్వాత ఖాళీ చేయాలనే ఉత్తర్వులందాయి చివరకు ఖాళీచేసి చిన్నయింట్లో నివసించసాగింది. ఆ యింటి పరిసరాలన్ని సరియైనవికావు. రౌడీ జనంతో, అనాగరికంగా ప్రవర్తించేవ్యక్తుల సమాజంలో, ఈ క్రొత్త మార్పుగల జీవితం విలవిల్లాడగా, భవిష్యత్తు అగమ్యగోచరం కాగా రచన తల్లడిల్లిపోయింది. వాళ్ళ నాన్నగారు దేవునిని ఎరిగినవాడైననూ, రచన భావోద్రేకాలకు సరిగ్గా దారిచూపి ఆదరించి మంచి మార్గంలో నడిపించగల సమర్ధతలేనివాడు. పెద్దన్నయ్య తెలివితక్కువ నిర్ణయాలు తీసికొనే అజ్ఞానిగా ఉండేవాడు. రచన జీవితం జవాబు లేని ప్రశ్నగా మిగిలింది. ఇక చేసేది లేక టీవిని ఆశ్రయించి, అదే తన సర్వప్రపంచంగా కాలాన్ని వినియోగించుట ఆరంభించింది. టీవి చూడడం వ్యసనంగా మారింది. ప్రక్కయింట్లో పోకిరీ అబ్బాయి ఆమె ఒంటరితనం, బలహీనతలాధారంగా రచనతో స్నేహాన్ని ఆరంభించాడు.

ఈ పరిస్థితి తండ్రి గమనించాడు. వెంటనే పరిస్థితులను అదుపులోకి తీసికోలేకపోతే రచన జీవితం, చేదురచనగా మారగలదని నిర్ణయించాడు. రచన ఒంటరిజీవితానికొక ఆలంబనకావాలి. సంరక్షణ కల్గించే మంచి చోటు అన్వేషించాలని స్థానిక పాస్టరుగారితో సంప్రతించి భక్తిగల భద్రతగల పండిత రామాబాయి ముక్తిమిషన్‌లో ఆశ్రయముకల్గించారు. రచనకు రుచించని వాతావరణంగా భావించి తిరుగబడింది. అసహనంగా మొండివ్యక్తిగా మానసిక క్షోభతో నలిగిపోయింది.  మొదట్లో టీ వి లేకపోతే ఏడ్పువచ్చేది. దేవుడంటే యిష్టత ఉండేది కాదు. ఆ తోటలో కలుపు మొక్కలు ఏరడం 500 మందికి వంట చేయుటలో సహకరించడం, గదులు శుభ్రం చేయడం యిలా కాలం గడిపేది. క్రమంగా అందరనీ ఆనందంగా ఉండే దేవుని ప్రేమ ఆమెను తాకింది.  కొన్ని రాత్రులు తన యింటికి తిరిగి రమ్మని అరిచి పిలిచే స్వరాలు వినిపించేవి అందరూ లేచి ఆమెకు ఊరట నిచ్చేవారు. మానసిక వైద్యులను సంప్రతించగా ఆమె మానసిక స్థితి కాస్త కుదుటపడింది. నిదానంగా దేవుడు తన ఒంటరితనంలో, అవసరంలో ఈ స్థలం మేలైనదీనిని మెల్లగా అర్ధంచేసికోసాగింది. ఆప్యాయతగల అమ్మలేని యింటికంటే ప్రభువుప్రేమతో అమ్మలా

ప్రేమించే మెట్రిన్‌గారు, ఎంతో విలువైన ప్రేమలనందించే తోబుట్టువుల వంటి సోదరీమణుల సన్నిధి ఆమెకు పెన్నిధిగా తోచింది. వారితో కలిసి ప్రార్థన, సంగీతాలు, కార్యక్రమాలలో లీనం కాసాగింది. గతం మర్చిపోవాలని ప్రయత్నించింది.

యోహాను 3:16 వాక్యాన్ని వివరంగా బోధించగల్గిన తన సహధ్యాయిని రేఖ మాటలు రచనను తట్టిలేపాయి. క్రీస్తు తనను కూడా లోకంలో ఒక వ్యక్తిగా ఎంతో ఎంతో ప్రేమించి ప్రాణమిచ్చారు సంపూర్ణంగా అవగాహన చేసుకుంది. వాక్యం చదవాలనే ఆసక్తి కలిగింది. ఒకరు రక్షణానుభవాన్ని పొందాలంటే పరిశుద్ధాత్మ నడిపింపు చాలా అవసరము అది స్వప్రయత్నంతో జరిగేది కాదు. దేవుని ప్రేమ రచనను వెంటాడి, ఆమె హృదయంలో స్పందన కల్గించింది. వాక్యం చదువుచుండగా 2 కొరింథి 5:17 ఎవడైన క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను. సమస్తం నూతనమాయెను. పరమాద్భుతం! రచన పాపాలన్ని క్రీస్తు రక్తంలో ప్రక్షాళన కావించబడిన స్థిర అనుభవాన్ని పొందింది.

క్రొత్తపలకవలె స్పష్టంగా, స్వచ్ఛంగా నున్న నూతన జీవితం కొరకై దేవుని స్తుతించి ఘనపర్చింది. యిక తనకు కొండంత అండగా నున్న క్రీస్తు తన రక్షకుడని ధృఢంగా నమ్మింది. రచన అమ్మ మరణంతో విషాదంగా మలుపు తిరిగిన తన జీవితం అద్భుతంగా నూతన పిలుపు నందుకుంది. సిగ్గుమాలిన తన మొండి జీవితానికి బదులు ఆ క్రీస్తు ప్రేమతోపాటు చెప్పనశక్యమైన ఆనంద తరంగాలు రచన హృదయంలో నూతనంగా ఉత్సాహం ఉప్పొంగింది.

రచన విశ్వాస జీవితం చిగురించి మంచి స్థితిలో ఎదుగుచున్న రోజుల్లో ముక్తి ఆశ్రమము సంఘంలో బాప్తీస్మఅనుభవాన్ని పొందింది. నిత్య జీవానికి వారసురాల్ని అనే నిశ్చింత రచనను అధికంగా ఆనందపర్చగా నమ్మకమైన సాక్షులలో ఒక సాక్షిగా రాజుల యాజకుల సమూహానికి చెందానని గుర్తించింది.

నేడు రచన ముక్తి ఆశ్రమ ఆఫీసులో గుమస్తాపనిచేస్తూ దేవుని సేవకై సహకరిస్తుంది. రచన నీ స్థితికి తీసికొని వచ్చిన క్రీస్తు ప్రేమికుల ప్రేమను, చేయూతనిచ్చి ఆదరించి, ఆత్మీయంగా బలపర్చిన ప్రతి వ్యక్తిపట్ల కృతజ్ఞత కనపరుస్తుంది. నేడు కంపూటర్లు నేర్చుకొనే పనిలో నిమగ్నమైంది.

యెషయ 43:19. ఇదిగో నేనొక నూతన క్రియను చేయుచున్నాను."


"నూతన జీవితంలో రచన కారుచీకటిగానున్న తన జీవితంలో కాంతిరేఖగా ముక్తి చేయూతనిచ్చింది. దేవుడు నడిపించే యీ సంస్థలో రచన భావాలలో తన వంటి అయోగ్యురాల్ని యోగ్యురాల్నిగా తీర్చిదిద్దిందెవరూ? క్రీస్తు ప్రభుని అపారకృపా కనికరాలే కదా!





# సతీష్

సతీష్ బాల్యదిశలో కోలుకోలేని వ్యాధికి గురయ్యాడు. తల్లిదండ్రులు విగ్రహారాధికులు.



ఎన్నో పూజలు చేసేవారు. ఎన్నో త్యాగకృత్యాలు చేసారు. కొడుకుపేర బలులర్పించారు. సతీష్ కూడా పూజల్లో ఏకీభవించాడు. చాలా సొమ్ము వ్యయంచేసి వైద్యసలహాలు, వైద్య పరంగా మందులకు ఖర్చుచేసాడు. 2001 సం॥లో అసాధ్యమైన జబ్బుతో నుండగా తన 17వ యేట ఆస్పత్రి పరుపుపై క్షీణిస్తూ గడిపాడు. మరణావస్థలో ఉన్న కుమారుని చూస్తూ తండ్రి, "బాబూ నీ బదులు నేను మరణించడానికి సిద్ధంగా ఉన్నాను నా ముందు నీవు మరణించుట భరించలేనంటూ రోదించేవాడు. డాక్టర్ అత్యంత శ్రద్ధతో వైద్యం చేయగా, కాస్తకోలుకున్నాడు. కొంత ఆరోగ్యం మెరుగయ్యాక తిరిగి ఇల్లుచేరాడు. దురదృష్టవశాత్తు ఏ మాత్రం ఆరోగ్యంలో తేడారాలేదు. మరెన్నో మందులు వాడవలసి వచ్చింది. సతీష్ ఏదో ఒక ఉద్యోగం చేయకపోతే యిల్లు గడవడం కష్టం. ఆర్థికంగా కుటుంబం దీనస్థితిలో ఉంది. గుండెల్లో వేదన తోడుగా ఉండేది. దేవుళ్ళకు పూజలు చేయుట పూర్తిగా మానివేసాడు. దేవుడున్నాడా లేదా అని ఆలోచించసాగాడు.

అతని పరిస్థితి క్షీణించే సమయంలో అద్భుతరీతిగా ఆమె స్నేహితుడు క్రైస్తవుడయ్యాడు. సతీష్ యింతవరకు క్రీస్తెవరు? క్రైస్తవులంటే ఎవరు? అనే వివరాలు వినలేదు. స్నేహితుని వాత్సల్యం, క్రీస్తును నమ్మినరీతి, క్రీస్తు తోడుగానుండి తన స్నేహితునికిచ్చిన ఆనంద జీవితరహస్యాలు వినేకొలది తన స్నేహితుడు నమ్మిన క్రీస్తును గూర్చి తెలిసికోవాలనే ఆరాటం కలిగింది. తన స్నేహితుడు రవి, సతీష్‌ను చర్చికి తీసుకొనివెళ్ళాడు. పాస్టర్ గారు వీరికి బైబిల్ ఇచ్చి ప్రార్థించారు. సతీష్ తన 19 వ యేట క్రైస్తవ ఆలయములో ప్రప్రథమంగా కూర్చుని, వారు ఆరాధనలో భక్తితో క్రీస్తునుగూర్చి స్తుతిగానాలు పాడుట విని ఎంతో ప్రశాంతతపొందాడు. దేవుని ప్రేమనుగూర్చి పాస్టర్ గారు వివరించిన వాక్యాలు శ్రద్ధతో ఆలకించాడు. ఒక విషయం తనను ఆకర్షించింది. క్రీస్తు పాపములకై మరణించాడు. పాపిస్థానంలో మరణించాడు. ఇహలోకపు తండ్రి తన పడకపై చేసిన ప్రమాణం ప్రకారం, ఈ లోకచావు తాత్కాలికంగా దూరం కావచ్చు. బ్రతుకవచ్చుకాని నిత్యజీవమిచ్చే క్రీస్తు త్యాగం అపురూపమై వింతైనదిగా తోచింది. అతని హృదయం చలించింది. క్రీస్తును తన రక్షకునిగా స్వీకరించాడు. శాంతి నిరీక్షణ వరదవలై తన హృదయంలో ఉప్పొంగింది. దైవారాధన యింకా ఉంటే బాగుండును ముగింపు వద్దనిపించింది. సతీష్ దైవప్రేమతో సాగిపోతున్నాడు. అయితే ఉద్యోగంలేదు. భారంతో

ప్రార్థించసాగాడు. సర్వశక్తిమంతుడగు క్రీస్తు దయచూపి సతీష్‌కు శారీరక, ఆత్మీయ స్వస్థత నిచ్చాడు. యిచ్చిన శరీరారోగ్యానికై స్తుతిస్తూ ఉద్యోగం నిమిత్తము ప్రార్థించసాగాడు. 2002లో ప్రార్థన, సహవాసంగల క్రైస్తవసంస్థలో పనిచేయాలని ఆశించి ముక్తి సంస్థలో చేరాడు. అద్భుతమైన ఉద్యోగం లభించింది. సహ విశ్వాసుల విశ్వాసం, దైవప్రేమ తనకు ప్రీతిపాత్రం కాగా దేవునిదయ మనుష్యుల దయలో వర్ధిల్లసాగాడు. నేడు సతీష్ ముక్తి ఆర్థిక విభాగంలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అనారోగ్యం పోయింది. క్రీస్తులో విశ్వాసంతో విజేతగా సాగిపోతున్నాడు. యితరులను క్రీస్తు ప్రేమలోనికి నడిపించాలనే తపన కల్గియున్నాడు. తన కుటుంబీకులంతాదేవుని నమ్మాలనే నమ్మకంతో ప్రార్థిస్తున్నాడు. తనకిష్టమైన వాక్యం కీర్తన 103:2,3,4 తన స్వకీయులు క్రీస్తును నమ్మునట్లు సతీష్ ప్రార్థనలో ఏకీభవిద్దామా? దేవుని శిష్యరికంలో లోతైన ఆత్మీయ అనుభవాల్ని స్వకీయులకు, యితరులకు పరిచయంచేసుకొనేందుకు ప్రార్థిద్దామా?

# తాయ్

తాయ్ అనే చిన్నారి ముక్తి సంస్థలో చదువుకొని ప్రభువును అధికంగా ప్రేమించే బాలిక ప్రతి అవసరంలో దేవుని సహాయాన్ని అధికంగా కోరుకుంటుంది. యితరులకు అంతగా ప్రాముఖ్యత లేకపోవచ్చు గానీ ఆమెకు అతి ప్రాముఖ్యమైన విషయం తను ఒక వర్షం పడిన వేళ తనకు అవసరమైన గొడుగును కోల్పోయింది. ఎన్నో చోట్ల వెదకింది. ప్రతి సందర్భములో కృతజ్ఞత చెల్లించాలనే దేవుని వాక్యాధారంగా ప్రార్థించి స్తుతించి కనిపెట్టింది. అప్పటికి 4 రోజులయింది. స్నేహితులే తమ గొడుగు పట్టి స్కూలుకు వెళ్ళుటలో సహాయపడ్డారు.

ఒకరోజు స్కూలు బెంచిపై కూర్చొని వేదనలో ప్రార్థించింది. దేవుని పరిశుద్ధాత్మశక్తి ఆమెను కమ్మింది. తప్పక గొడుగు ఆమెను చేరుతుందని నమ్మింది. తన స్వంత గొడుగు తనకు చేరుతుందని ప్రగాఢ విశ్వాసంతో నిలిచింది. 4 రోజులతర్వాత ఒకరోజు ఒక స్త్రీ తనగదిలోకి ప్రవేశించి “ఈ గొడుగు ఎవరిది? అంటూ వచ్చింది. దేవుని అపార నమ్మకత్వము ఆధారంగా తన చేతికి అందుకుంది. ప్రతి చిన్న విషయంలో దేవునిపై ఆధారపడి గొప్ప అద్భుతాలు అందుకోవడం తాయ్ అనే బాలిక దృఢ విశ్వాసమే ఆమె నమ్మిన వాక్యం. 1 థెస్స 5:17,18 ఎడతెగక ప్రార్థన చేయుడి. ప్రతివిషయంలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించండి.

# అశోక్ దైవప్రేమ ప్రార్థన ద్వారా సాధన స్వస్థత.

సాధన ఒక యవ్వన స్త్రీ. ఒక త్రాగుబోతు భార్యగా జీవించింది. సైతాను శక్తుల చేతబడి ప్రభావము వల్ల బహుగా పీడింపబడేది.





“నీవు నా సొత్తు, నా కబంధ హస్తాలలో చిక్కావు. ఎటూ పోలేవు అంటూ సైతాను శక్తులు నిరంతరం వేధించేవి. ఆధ్యాత్మికంగా శారీరకంగా శాంతి కరువై వేదనలు చేరువయ్యాయి. అశోక్ దేవుని రక్షకునిగా స్వీకరించి దేవునికొరకై సాక్షంగా జీవిస్తూ అనేకులకు క్రీస్తు సుబోధలు వినిపిస్తూ ఆత్మీయజీవితంలో ముందంజవేస్తున్న రోజుల్లో సాధన పరిస్థితి చూచుట తటస్థించింది. యింటింటికి సువార్త బోధిస్తూ కరపత్రాలు పంచుతూ దేవుని సేవలో ఒక భాగంగా దుష్టశక్తుల ప్రభావంతో పీడించబడువారి పట్ల ప్రత్యేక ఉపవాసప్రార్థనలు చేయుట, క్రీస్తు అనుచరులు నేడు అత్యవసరము అశోక్‌పాదాలు ఒకరోజు సాధన యింటిముందు నడిచాయి. అశోక్‌ను చూడగానే సాధన ముఖం దాచుకుంది. సైతాను శక్తుల ప్రభావంవల్ల క్రీస్తు గలవారిని ఎదుర్కోవడానికి సాహసించలేదని అర్థంకాసాగింది. ఆమె చరిత్రను సేకరించగా, సాధన బౌద్ధమతానికి చెందిన స్త్రీకాగా, ఒక మిలటరీ ఆఫీసరుకు భార్యగా సుఖజీవనం గడిపేది. అతను క్యాంపు నిమిత్తము విభిన్నప్రాంతాలు తిరిగే సమయాల్లో చెడుస్నేహాలు అలవడ్డాయి. వ్యామోహపు చూపులు, మధ్యపానీయాలు సేవించుటవల్ల అనేక శోధనలకు గురై భావోద్రేకాలతో మరొక స్త్రీతో అక్రమసంబంధాలు ఏర్పరచుకున్నాడు. అసలు భార్య సాధన మరణిస్తే, ఆఫీసరు భార్యగా ఉండాలనే తపనతో సీమ ఒక ఆఫీసరును లోపర్చుకోవాలని నీ కుయుక్తితో పన్నాగాలు పన్నింది. ఆ గ్రామంలో అలవాటుగా చేతబడి ప్రభావాలు చేయుట పరిపాటి సాధన నిద్రించేవేళ ఆమెను నగ్నంగా నిలిపి ఆమెపై ఆకులు కప్పి దేవతలముందు నృత్యం చేస్తూ ఆ దుష్టశక్తులను ఆహ్వానించి, ఆమె ఏమి కోరిక తీరాలో ఒక చిన్న మట్టిలేదా పిండి బొమ్మను చేసి, మంత్రాలు వల్లిస్తూ సూదులతో ఆ బొమ్మను గ్రుచ్చుట చేస్తారు. సత్యదేవుని ఆశ్రయించుటను గూర్చి తెలియని ప్రజలు ఎందరో వున్నారు. అందుకే వెళతారా? నా ప్రేమను చెపుతారా అని ప్రభువుని మెల్లని స్వరాన్ని వినునట్లు ఉపేక్షించే క్రైస్తవులకు యీ సాక్ష్యాలు మేలుకొలుపు కావాలి. ఉద్యోగాల్లో, యింటిప్రక్క జీవించే అనేక హిందూ కుటుంబాల దురవస్తలు గమనించి, వారి ఆత్మీయ అవసరతలపట్ల జాగ రూకతతో మెలిగి అవసరాల్లో క్రీస్తును గూర్చి తెలియజేసి ప్రార్థించుట సువార్తనందించు సాహసం చేసే క్రైస్తవ విశ్వాసులు లేవాలి. ప్రభువు కోరే సేవ యిట్టిదే. అందరూ పాపం చేసి దేవుడనుగ్రహించు రక్షణకు దూరంగా జీవిస్తున్నారు. చిన్న బొమ్మకు సూదులు గ్రుచ్చుట అనగా వారు ద్వేషించే వ్యక్తికి బాధలు కల్గుటకే. ఇక ఆ పూజల ప్రభావం సాధనను తాకింది. నొప్పి, బాధ, మానసిక సంక్షోభంతో విలవిలలాడింది. తను ఎటు వెళ్లినా ఒక ఆకారం వెంబడించి బెదిరించడం గమనించి భయపడేది. నిద్రలేక పరుగెత్తి పారిపోవాలని తలంచేది. ఎటువెళ్ళలేని దుస్థితిలో నలిగిపోయింది.

సాధన ఆరోగ్యం క్షీణించి, బక్కచిక్కిపోసాగింది. బాధపడకు అని సలహాలిచ్చేవారే గాని ఏ విధంగా కోలుకోవాలో జవాబులు లేని ప్రశ్నగా మిగిలింది. సరిగ్గా ఆమె ఆందోళనతో సతమతమయ్యే రోజుల్లో అషోక్ ఆమెను దర్శించాడు. ఆమెకై కన్నీటితో ఉపవాసంతో ప్రార్థించాలని ప్రభువే అషోక్‌లో భారాన్నుంచారు. సాధన కాస్త మనస్సు కుదుటపడగా అశోక్ ఆ ప్రాంతంలో ఉండేవాడిగా గ్రహించి తన యింటిలో ప్రార్థన పెట్టమని ప్రాధేయపడింది. అషోక్ ప్రార్థనాఫలితమే ఆమె ప్రార్థన కోరుటగా గ్రహించి ఆమెకు క్రీస్తుసువార్త తెల్పి ప్రార్థించాడు. క్రీస్తు సేవ దయ్యాలనెళ్ళగొట్టుట అనేక రోగాలను బాగుచేయుట వివరాలన్ని ఆసక్తితో విన్న సాధన ఆలోచించసాగింది. క్రీస్తు ప్రేమ, ఆయన దయ, కరుణ, త్యాగం, సిలువమరణానుభవం పునరుత్థానుడై సజీవంగా జీవించుట వివరాలన్ని ఆశ్చర్యపర్చాయి. ఆవారంలో ఆదివారం సాధన సంఘానికి హాజరయ్యింది. ఆరాధనలో పాల్గొనగానే సైతాను శక్తులు బాధించసాగాయి. గట్టిగా అరుస్తూ "నేను నిన్ను నాశనం చేయడానికే వచ్చాను" అంటూ కలవరపర్చాయి. క్రీస్తు నిన్ను ప్రేమించి రక్షించడానికి వచ్చానన్న వ్యతిరేక సందేశం ఎంత విలువైనదో సాధన గ్రహించింది. యేసునాములో, యేసురక్తంలో విడుదలకై సంఘమంతా అత్యాసక్తితో ప్రార్థించగా దేవుని శక్తి ప్రభావాల్ని సాధన చవిచూచింది. క్రీస్తు నామం, రక్తంలో సైతాను పారిపోవుట స్పష్టంగా అనుభవించింది. సరిగ్గా మాడువారాలు క్రమంగా సంఘానికి వేంచేసిన సాధనలో కొట్టొచ్చిన మార్పుచూచింది.

దుష్ట ఆత్మ ప్రభావం మూడువారాల తర్వాత పూర్తిగా సమసి పోయింది. అందరూ సంతోష గానాలతో స్తుతి, ఆరాధన ద్వారా దేవుని ఘనపర్చారు. సాధన క్రీస్తులో గొప్ప ఆదరణ, శాంతి సైతాను శక్తినుండి విమోచన పొంది తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించి గొప్ప విశ్వాసంతో క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. క్రమంగా బైబిలుపఠనం చేస్తుంది. గృహకూడికలకై హాజరవుతుంది. బాప్తీస్మముకై సంసిద్ధంగా ఉంది. సాధన తన ముగ్గురు బిడ్డలతో ఆమె రక్షణానుభావాన్ని వివరిస్తూ వారిని క్రీస్తుప్రేమలో నడిపించగల్గుచున్నది. ఆమె బిడ్డలు ఆమె భరింపరాని బాధల్ని ఉపశమనం పొందిన వైనం గమనించినందున సులభంగా క్రీస్తునాశ్రయించారు. తన భర్తలో మార్పుకై ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో అనే వాక్యానుసారంగా ప్రార్థిస్తుంది. ఆత్మీయ యుద్ధంలో విజేతలుగా నిలవాలంటే, ఎఫెసి 6:13 సర్వాంగ కవచాన్ని రోజూ ధరించి ముందుకు సాగాలి, విశ్వాసం, వాక్యం ప్రార్థన, సిద్ధమనస్సు సత్యమను దట్టితో నిత్యము సర్వసిద్ధంగా ఉండి సైతాను తంత్రాలను గ్రహించి అవగాహనలో ఆత్మీయ మెళకువతో జీవించాలని గ్రహించి ప్రార్థించాలి.



45 Grace Vijaya 5

# మాలతి

యెషయ 45:22. భూదిగంత నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి.



విభిన్న విశ్వాసాల వ్యక్తులలో మాలతి ఒకరు.

మాలతి చదువుకొనే రోజుల్లో ఆధ్యాత్మిక తపన కల్గి అనేక గ్రంధాలు ఖురాన్, భవద్గీత చదివినా కలవరం తగ్గేదికాదు. తోటివారితో తరచుగా వాగ్వాదాలకు దిగేది. కొందరు క్రైస్తవులు క్రీస్తునుగూర్చి వివరాలు చెప్తూ క్రీస్తును నమ్మితే నెమ్మది దొరుకుతుందనేవారు వారి మాటలు లక్ష్యపెట్టలేదు. ఆమె సాక్ష్య వివరణ.

ఒకరోజు సజీవుడైన దేవుడు జవాబులిచ్చే దేవుడెవరై యుంటారని ఆలోచించి నిద్రించే సమయంలో కళ్ళు మిరుమిట్లు కొల్పుకాంతితో గొప్పకాంతి గదంతా నిండింది. అది యేసేనని గొప్ప నమ్మిక కల్గింది. వెనువెంటనే మోకరిల్లాను. నా పాపరోత జీవిం నాకు తెలియసాగింది. క్రీస్తు పరమ పవిత్రుడని గ్రహించి, క్షమాపణ దయకై బ్రతిమిలాడి ప్రార్థించసాగాను. ఆ క్షణమే నా జీవితాన్ని క్రీస్తును సమర్పణ చేసాను. ముక్కచెక్కలైన నా గాబరా జీవితము సరిగా సాగింది. అది సరిచేయబడి పరిపూర్ణంగా సవ్యంగా అమరినట్లు కన్పించింది.

నాగతంలో నేను ఉత్తర భారతదేశంలో అనాధ శరణాలయములోనే పెరిగాను. నా తల్లిదండ్రులెవరో తెలియదు. నా బాల్యం నా గతం అంతా పచ్చిపుండులా బాధించేది. ఆ భద్రతాభావాలు, ఆత్మ న్యూనతాభావాలు నా జీవితమంతా కృంగదీసాయి. చదువుపూర్తయిన తర్వాత ఒక క్రైస్తవ సంస్థలో లైబ్రరీలో పనిదొరికింది. అది రాజస్థాన్‌లోనె ప్రభువునుగూర్చి మరింత వివరంగా తెలిసికున్నాను. నా విశ్వాసాన్ని అభివృద్ధి చేసికున్నాను. నాకొక యవ్వనస్తుడు పరిచయమయ్యాడు. అతనే సరియైన భర్తగా లభించాడని ఆనందించే సమయంలో వేరొక వ్యక్తితో వివాహం చేసికొని స్థిరపడ్డాడు. మరింత ఏకాంత జీవితంలో ఎవరూ నన్ను కోరుకోని దౌర్భాగ్యురాల్నిగా దుఃఖించాను. ఈ తృణీకారం నన్ను నిరాశలో పూర్తిగా నింపేసింది. యిట్టి చీకటి తలంపుల భారంతో పని సరిగా చేయనిస్థితిలో ఆ సంస్థను వదిలిపెట్టే స్థితి కల్గింది. ఎటుపోవాలి?

పండిత రామాభాయిగారి ముక్తిమిషన్ నన్ను చేర్చుకొని ఆదరించింది. నా మానసిక గాయాలకు ఆధ్యాత్మిక వ్యాయామాన్నిచ్చి నన్ను సామాన్యమైన యవ్వనస్తురాల్ని చేసింది. దయను, ప్రేమను, ఆదరణను పూర్తిగా పొందాను. నావలె యవ్వన దశలో గాయపడిన తోటివారి

జీవితాలు వారిలో క్రైస్తవుల ఆత్మఫలాలు ప్రేమ, సహనం, త్యాగగుణాలు, సంతోషం సమాధానం నన్ను ఆకర్షించాయి. దైవశక్తితో జీవితాన్ని సమగ్రంగా అవగాహన చేసికొని సరియైన మార్గంలో సహచరులిచ్చిన ఆత్మ ధైర్యంతో సాగిపోవు కృప దేవుడిచ్చారు. నేడు, నా క్రీస్తుతో స్థిరురాల్నిగా జీవిస్తున్నాను. నాకు ప్రభువిచ్చిన తలాంతులన్ని ప్రయోగించుటలో నేర్పు, ఓర్పు తోటివారినుండి నేర్చుకున్నాను. క్రైస్తవ జీవితం ఒక ఆనందయాత్ర క్రీస్తుతో పయనం, వింతానుభూతి ప్రతిదినము వాక్య పఠనంలో క్రీస్తు ప్రభోధాన్ని గ్రహించి సమర్ధవంతంగా ఆహ్లాదంగా తోటివారిని ప్రేమిస్తూ సమయాన్ని సద్వినియోగం చేస్తూ నా దేవుడు సంతోషపడేలా జీవితాన్ని గడుపు ధన్యత అనాధలైన నాకు అండగా నున్న నా ప్రభువు క్రీస్తే ఇక నా భవిష్యత్తును ప్రభువే చూస్తారన్న నిరీక్షణగల నాకోసం ప్రార్ధించండి. ఇటువంటి అనేకమంది బాలబాలికలు ముక్తిమిషన్‌లో వున్నారు వీరందరికోసం ప్రార్ధిద్దాము.

# దేవునికసాధ్యమైన దేమైనా కలదా?



దుఃఖమంటే తెలియని పరిశుద్ధులుంటారా? మన బాధలలోనుండి కన్నీళ్ళలో నుండి అందాల్ని సృష్టించేది ఆ దేవుడే.

కాళ్ళు చేతులు లేని అభాగ్యుడు జీవించడం సాధ్యమా? అనర్ఘమైన జీవి ఆనందంగా సాక్ష్యమిస్తూ సాగిపోవుట అసాధ్యమే.

దేవుని కష్టాల బడిలో ప్రతివ్యక్తీ పాఠాలు నేర్చుకోవాలి. ఆ దుఃఖంలో ఆదరణ లభించింది. అంటూ సాక్ష్యమిస్తున్న నిక్ అభినందనీయుడు. నిక్ పుట్టుక వింతగా తోచి డాక్టర్లకు జవాబులేని ప్రశ్నగా నిలిచింది. అతనికి చేతులు లేవు. కాళ్ళు తొడ భాగాలు కూడా లేవు. కేవలము మొండెము మిగిలింది. ముఖము స్వచ్ఛంగా ఉంది. నిక్ నేటికి జీవిస్తున్నాడు. విద్యాభ్యాసం సునాయాసంగా ముగించాడు. ఎన్నో సవాళ్ళు అష్టకష్టాలు అనుభవించాడు. అయితేనేమి? దేవుని మహిమపర్చేందుకు విలువైన పాత్రగా ప్రభువుకు సాక్షిగా నిలిచియున్నాడు. దుఃఖ గానుగలో నలగకుండా ఎవరికీ ఘనవిజయం రాదని నిరూపించాడు. ప్రతి బలహీనతను భరించే





సత్తువ, ప్రతి దుఃఖాన్ని గెలిచేందుకు నిబ్బరము దేవుడు యిస్తాడన్న నిరీక్షణతో నిక్ జీవితం నేడు అనేకులకు అసమానమైన ఉత్తేజాన్ని స్ఫూర్తిని కల్గిస్తుంది.

యాకోబు 1:10 శోధనలను జయిస్తే ప్రతిఫలముందని తెలుసు నిక్ తల్లి దండ్రులు భక్తిగలవారు. ప్రతి గుండెగాయం, బాధ, పోరాటాలు, యివన్నీ మనకు ప్రయోజనకరమా? నిక్ తండ్రి సంఘకాపరి. దైవవాక్యం బాగా తెలిసిన పాస్టరుగారు. ఆస్ట్రేలియాలో 1982 డిసెంబరు నాల్గవ తేదీన నిక్ జన్మించాడు. ప్రధమ సంతానాన్ని యీ అంగవైకల్యంతో చూచిన దేవుని భక్తులు వాడిన పదం “దేవునికి స్తోత్రం” "Praise the Lord!"

నిక్ తర్వాత యిద్దరి సంతానములో ఒక బాబు, పాప సవ్యంగా జన్మించారు. నిక్ పరిస్థితి చూచిన ప్రతి వ్యక్తి కన్నీరు కార్చడం తప్పలేదు. అంకిత భవంతో పూర్ణ హృదయంతో సేవించే సంఘకాపరి వంటి క్రైస్తవులకీ బాధలెందుకు కల్గిస్తాడు దేవుడు? యోబు కూడా ఎదుర్కొన్న ప్రశ్నయిది. డాక్టర్ మూన్ గ్రుడ్డివాడయినప్పుడు చేసిన ప్రార్ధన ఎంతో అపురూపమైనది “దేవా, గ్రుడ్డితనం అనే యీ తలాంతును స్వీకరిస్తున్నాను. దీన్ని నీ మహిమ కొరకై వాడగల్గేలా నీ రాకడలో వడ్డీతో సహా నీకు అప్పగించేలా సహాయం చెయ్యండి.” ఆయన ప్రార్ధనా ఫలితంగా మూన్ అక్షరమాల గ్రుడ్డివాళ్ళకై కనిపెట్టి, ఎందరో చూపులేని వాళ్ళు దైవ వాక్యం చదివే భాగ్యాన్నిచ్చారు. నిక్ తన అంకవైకల్యాన్ని స్ఫూర్తితో గొప్ప సాక్షిగా అనేక దేశాలు పర్యటిస్తూ అంగవైకల్యం, విద్యార్జనకు గానీ, సాక్షిగా రాణించడానికి ఏమాత్రం అడ్డురాదని నిరూపించాడు.

నిక్ డాక్టర్లు, తల్లి, దండ్రులు ఆశ్చర్యపడే విధంగా ఆరోగ్యంగా వుండేవాడు. నిక్ స్కూలులో చేరు సమయం ఆసన్నమయింది. అంగవైకల్యం గలవారు సామాన్య పాఠశాలలో చేరు అవకాశాలు లేవు. నిక్ తల్లి మాత్రం, విద్యాకేంద్రంలో నియమాన్నీ ఉల్లంఘిత దీక్షతో, అవిరామంగా, పోరాటం సల్పి, అందరితోపాటు స్కూల్లో చేర్పించిన ప్రప్రధమ అంగవైకల్యం గలవాడు నిక్ మాత్రమే. నిక్ శరీర పరిస్థితినిబట్టి తోటి విద్యార్థుల అవహేళనలు నిరాదరణ బాధించేది గానీ, ప్రతి పరిస్థితిని అధిగమించి నేర్పు ఓర్పుతో సాగిపోవు సమర్ధత నిచ్చాయి. తోటివారెవ్వరూ నిక్ సామీప్యానికి చేరి స్నేహభావాన్ని చూపక పోవడంతో, కొన్నిసార్లు స్కూలు ఎగ్గొట్టి యింట్లో వుండిపోయేవాడు. తల్లి దండ్రుల ప్రోత్సాహంతో నిక్ తనకు తానుగా యితరులతో స్నేహం చేయగా మంచివాడు, బాగా మాట్లాడుతున్నాడని స్నేహం చేయసాగారు.

అనేక అవరోధాలు, అవమానాలు, అడ్డంకులన్నీ మానసిక స్థైర్యంతో, తల్లిదండ్రులు ఆప్యాయతతో నేర్పిన సుబోధల స్ఫూర్తితో నిబ్బరంగా నిలిచేవాడు. తనను లక్ష్యపెట్టనివారిని ఉపేక్షించడం నేర్చుకున్నాడు. భవిష్యత్తు కోసం మహత్తరమైన బాధ్యతలు పుష్కలమైన దీవెనలు

మనకివ్వడం కోసం దేవుడు మనకు శిక్షణ నిస్తున్నాడు. అని ఎప్పుడూ నిక్ దేవునితో ఏకాంతంగా గడిపిన అనుభవంతో నేర్చుకున్నాడు. ఒక్కొక్కసారి బేలభావంతో కృంగిపోయి మౌనంగా రోదించేవాడు. ప్రభూ అందరివలె నన్ను నీవు పుట్టించలేదేమి? అందరికీ కాళ్ళు చేతులున్నాయి. నడువగలరు. చేతితో తినగలరు. వ్రాయగలరు. నీవు ప్రేమిస్తావని జాగ్రత్తతో సంరక్షిస్తావని, స్కూలులోనే గాక సండేస్కూల్లో నీ గూర్చి గొప్పగా వింటున్నాను. నేను బ్రతుకుటకు యితరులపై పూర్తిగా ఆధారపడవలసివస్తుంది. యిది భరించలేకపోతున్నాను. నన్ను నీ సన్నిధికి చేర్చుకో" అంటూ ప్రార్థించేవాడు. నిక్ బాధను తల్లి గమనించి నిక్ క్షోభిస్తూ కృంగిన వేళల్లో, అక్కున చేర్చుకొని ధైర్యపరచి, బాబూ నిక్, దేవునికి నీ పట్ల ప్రత్యేక ప్రణాళిక ఉండి వుంటుంది. కాస్త ఓర్పుగా కనిపెట్టు." నిక్ ఒక మంచి నిర్ణయాన్ని తీసికున్నాడు. "ఔను, నేను ధైర్యంగా, నిరాశకు గురికాకుండా నిలుస్తాను. నావలె శోధనల్లో బాధలో నున్నవారిని ధైర్యపర్చగల్గేంతగా ఎదిగిపోతాను. నాలో దేవుడుంచిన తలాంతులను, సృజనాత్మక శక్తిని సరియైన పద్ధతిలో సద్వినియోగపరచి సమర్థవంతంగా జీవిస్తాను. అనేకులకు మాదిరినిస్తాను. విజేత జీవితాన్నెదుర్కుంటాను." అని నిర్ణయించుకున్నాడు. నిక్ తన అంగవైకల్యతనంగీకరించుట, దేవుడు తననెందుకు పుట్టించారో ఆయన చిత్తం గ్రహించుటకు, రోమాలో వాక్యాన్ని గ్రహించుటకు ప్రయత్నించి సఫలుడయ్యాడు.
రోమా 8:28. చేదు అనుభవాలను, దుర్ఘటనలనెదుర్కొనుటకు కారణము అదృష్టం అనిగానీ, యాదృచ్ఛికమని గానీ, అవకాశమని గాని తలంచరాదు. కేవలము అది దేవుని సంకల్పము చొప్పున జరుగుతున్నాయనీ, బాధనే గానుగలోనే దేవుని వాగ్దానాలనే చిక్కటి ద్రాక్షారసం బయటకు వస్తుంది. వివిధ రకాల సంగీత స్వరాలు అపస్వరాలు అపశ్రుతులు గీతంగా కలిపితే మధుర సంగీతమయినట్లు, వాక్యానుసారంగా ఎదుర్కొన్న అనుభవాలన్ని కలబోసి మధురానుభావం గల సాక్ష్యం రాబట్టే నేర్పు దేవుని హస్తానికుందని నిక్ గ్రహించాడు.
హెబ్రీ 13:5,6. ఉన్నవాటితో తృప్తిపొంది విడువను ఎడబాయనని తెల్పిన క్రీస్తు వాగ్దానాన్ని చేపట్టాడు. తన బాల్యము నుండి యవ్వన ప్రారంభంలో 15వ యేట వాక్యధ్యానం యోహాను 9 ఆకర్షించగా క్రీస్తును తన స్వకీయరక్షకునిగా స్వీకరించాడు. క్రీస్తు పరిచర్యలో గ్రుడ్డివాడిగా పుట్టింది ఎందుకు? అనే ప్రశ్నకు జవాబుగా దేవుని కార్యాలు మహిమపర్చబడుటకే. తన జీవితం అంతేకావాలని నిక్ ఆశయం. నిక్ నేర్చుకున్న ముఖ్య సత్యమేమనగా దేవుని అసమాన్యమైన శక్తి సంపదకు ప్రత్యక్ష సాక్షిగా నిక్ నిలవాలి, క్రీస్తు సువార్తను నలుదిశలా చాటిచెప్పాలి. దేవుని ఘనపర్చాలని ఆశించాడు. అనేక ప్రాంతాలనుండి నిక్ సాక్ష్యం వినాలని ఆశించి ఆహ్వానించగా, తనదైన శైలిలో, దృఢంగా, తన నమ్మకాలను ప్రభువు కృపలను, సువార్త సత్యాలను విడమరచి ఆకర్షణీయంగా చెప్పుట విన్నవారు





కన్నీటిబాష్పాలతో, ఆనంద బాష్పాలతో తెలియక అభినందించేవారు. దేవుడీ అంగవైకల్యంగల వ్యక్తినుండి పరవశించేవారు. నేడు నిక్ వయసు 25 సంవత్సరాలు మాత్రమే. తను విద్యాభ్యాసంలో రాణించాడు. కామర్స్ డిగ్రీ, ఆర్థిక ప్రమాళికలు విభాగంలో నేర్పుపొందాడు. వాక్‌శుద్ధిగల సమర్థవంతుడైన వక్తగా నేటి యువతకు తన స్వీయానుభవాల్ని, ఉన్నత ఆశయాలను విడమర్చి వివరించేవాడు నేడు చైతన్యాన్ని కల్గించి యువతలో ఉత్సాహాన్ని,



ఉత్తేజాన్ని కల్పించే ప్రణాళికలతో కూడిన ప్రావీణ్యతగల ప్రసంగాలు అనేకులను ప్రభావితం చేస్తున్నాయి. "నా యేసుతో నేనెందునైనా యేగుదున్ భీకరింపు వారదినైనా నేదాటుదున్ యే సమయమైన యేస్థితికైనా ఎక్కడేని నే వెళ్ళెదన్. వెల్గులో చీకటిలో ఆయన దయగల హస్తం ఆదరించగా జయముతో ధీరతతో సాగిపోతాను. కలలు గనే కళ్ళనిచ్చాడు విను చెవులు, మాట్లాడు నోరునిచ్చాడు. వీటితో దేవుని ఘనపర్చగలను. నేడు తన పర్యటనలతో, దేవుని ప్రేమ, నిరీక్షలకు అతి ప్రాముఖ్య సాక్షిగా అంతర్జాతీయ స్థాయిలో ప్రేమను ప్రేరణను పంచే ప్రముఖ వ్యక్తిగా వక్తగా ప్రపంచమంతా గుర్తించేరీతిగా ప్రసంగించి, తనలాంటి అభాగ్యులపట్ల దేవుని సంకల్పం ఎంత గొప్పదో తెలియజేయాలని దేవుని ఎరిగినవారికి, ఎరుగనివారికి అందుబాటులో నుంటూ తన భావాలు వ్యక్తీకరించాలని నిక్ ఆకాంక్ష, అపేక్ష. తను స్వయకృషితో ధనార్జన చేసికొని, ఏదైనా వ్యాపారం చేయాలని, కారు కొనుక్కొని ప్రయాణించాలని (Oprah Show) ఓప్రా షోలో నిలవాలని తన జీవితగాధ పుస్తక రూపంలో ఎందరికో అందుబాటులో నుండాలని ఎదురు చూస్తున్నాడు. తనే తన పుస్తకం

పేరు నిర్ణయించాడు. చేతులు లేవు, కాళ్ళు లేవు, చింతలు, దుఃఖాలు కన్నీరు అసలేలేవు. నిక్ నమ్మిన దేవుని సహాయంతో తప్పక నెరవేరునని ఆశిస్తున్నాడు. తగిన కాలంలో, తగిన పద్ధతిలో, దేవుని చిత్తంలో ప్రతివ్యక్తికున్న ఆశలు, కలలు దీక్ష నిరీక్షణ తప్పక దేవుని సమయములో జరుగుననే దేవుని వాగ్ధానాలపై ఆనుకున్నాడు. ప్రతివారు వారి సమర్థతకు పరిధులు నిర్ణయించుట శోచనీయము.

ఫిలిప్పీ 4:13వ వచనము. నేను దేవుని బట్టి సమస్తము చేయగలను. అనే క్రైస్తవ నిరీక్షణ శ్రేష్టమైనది. మనము దేవుని ఒక పెట్టెలో మూసిపెట్టి బంధిస్తున్నాము. క్రీస్తు శక్తిని, ఆయన చేయుపరమాద్భుతాలకు నమ్మకమనే తాళాన్ని వుపయోగించుట లేదు. అసమాన సమర్థుడైన సర్వశక్తిమంతుని కొరకు ఏమైనా చేయదలిస్తే మన స్వయశక్తిపై ఆధారపడుటకు బదులుగా అందుబాటుగా నుండుట మేలైన పనిగా గ్రహించాలి. ఏపనైనా సవ్యంగా పూర్తికావాలంటే కలలు ఫలించాలంటే అది కేవలము దేవుని ద్వారానే సాధ్యమని నమ్మి ఆయన శక్తిపై పూర్తిగా ఆధారపడాలనేది నిక్ విశ్వాసం దేవుని పనికై ఆయన ప్రేమకు సాక్షిగా నిలవాలంటే ఆయన సర్వశక్తిగల సర్వాంతర్యామిగా గుర్తించి సర్వచిత్తం నీదే. ఏ రూపంలో మలచినా పొంగుపొరలు పాత్రగా పరమకుమ్మరియైన దేవుని చేతిలో తనుకోరిన పాత్రగా, అనేకులకు ఉపకారిగా నిలవాల్సినప్పుడు నిక్ భయంకర బాధ అంగవైకల్యం, అట్టి లోపాలనే ఊబిలో కూర్చుకుపోయి కూడా జయశీలిగా ధైర్యంగా జీవించే నిక్ జీవితం, అనేకులకు ఆదర్శప్రాయం, ప్రోత్సాహం అని చెప్పాలి. దేవుని చేతిలో మలచిన వ్యక్తి ఏ రూపంలో నున్నా అసాద్యాల నదిగమించి సుసాద్యము చేసికోగల నేర్పరి. దేవుని కసాద్యమైన దేదైనా కలదా? జీవంగల విశ్వాసం కారు చీకటిలో కూడా కీర్తిస్తుంది.

మార్కు 9:23 నమ్ముట నీ వలనైతే నమ్మువానికి సమస్తము సాధ్యమే. నిక్ జీవితంలో నమ్మదగిన క్రీస్తు అసాద్యమైన విజయాలతో నిలవాలని ప్రార్థిద్దాం.







# నిండు నూరేళ్ళు జీవితాన్ని కొనసాగిస్తున్న ఆదర్శ మహిళ

న్యూయార్క్, అమెరికాలో ప్రముఖ సంస్థ గైడ్‌పోస్ట్‌వారి అధినేత విన్సెంట్ పీలే గారి సతీమణి శ్రీమతి పీలే, రూత్‌గారు 100 వ సంవత్సర పుట్టుక రోజు వేడుకలు 2006 లో జరుపుకున్నారు. నేటికి సజీవంగా నిలిచి సంస్థకు స్ఫూర్తినిస్తు ఆరోగ్యంగా జీవిస్తున్నారు.

ఆమెను ఎందరో ప్రశ్నిస్తూ ఉంటారు. దేవుని నమ్మకుండా ధనాత్మక ఆలోచనా జీవితాలు జీవిస్తూ ఉండగలమా? అని ప్రశ్నించారు. అందుకామె యిచ్చిన జవాబేమనగా చాలా గొప్ప ప్రగతి యీ లోకంలో సాధించిన వారంతా క్రీస్తు భక్తులేకానవసరం లేదుకదా! దేవుడు జోక్యం కలుగజేసికొన్న విజయములలో దేవుని దూరంగా నిలిపిన స్థితిలో, ఆ పరిస్థితి ప్రమాదకరమైన ఆలోచనే కాగలదు. కానీ, దీనికి వ్యతిరేకించలేను. దేవునిగూర్చి అవగాహనతో నిజభక్తితో, నిండుతనముగల విశ్వాసి విజయము ఫలభరితమై అర్థవంతంగా ఉంటుంది. ఆమె అభిప్రాయాలలో ముఖ్యమైనవి లోతైన భావాలతో నిండిన తృప్తిగల జీవితము కేవలము దేవునితోనే ఆరంభము కాగలదు.

విజయమెన్నడూ దేవునితోనే ఆరంభమగును. నేను లోకాన్ని జయించాను. జయించు వానికి సింహాసనంలో ఆసీనుణ్ణి చేస్తానన్న క్రీస్తుతో అది అంతం కాగల విజయము. క్రీస్తుతో సహపనివారం, విజేతలమే. రూతుగారి అనుభవాలు ప్లస్ అనే గైడ్ పోస్టువారి రచనలలో పంచుకున్నారు.

“నేను బాల్యంలో దేవునెరిగిన భక్తిగల వాతావరణంలో, దేవునిప్రేమించే కుటుంబంలో

జన్మించాను. దైవవాక్యపఠనం తప్పనిసరిగా ప్రతిరోజూ చదివే అనుభవం ఉంది. అమ్మా నాన్న ప్రార్ధనలు చేసేవారు. పిల్లలము మాత్రం వాక్యము చదివేవారం. దేవుని కృపను బట్టి దేవుని క్రమంగా ప్రేమించి సేవించే భర్తను పొందాను. నా భర్తకు ధనాత్మక భావాలంటే ప్రీతి. ఆయనకు చాలా విలువైన భావాలుండేవి. ప్రపంచ వ్యాప్తంగా వీరి రచనలకు, పత్రికలకు, కరపత్రాలకు గొప్ప గుర్తింపు లభించింది. నా భర్త ఆశయాలలో ప్రాముఖ్యమైనది. ప్రతి జీవికి సవాళ్ళు తప్పవు. శ్రమలు తప్పవు. కొన్ని శ్రమలు, సవాళ్ళు ఎదుర్కొనడానికి దేవుని సహాయమే ఆధారము గనుక తప్పక విజేతలము కాగలము. భార్యగా ఆ సత్యాన్ని ఆకళింపు చేసికోవడానికి కొంత కాలము పట్టింది. దేవుని సన్నిధి, ప్రసన్నత దినదినాభివృద్ధి కాగలదని నమ్మాను.

కొన్ని సంవత్సరాల క్రితము నేను క్రిందపడి తొడ ఎముక విరిగినప్పుడు నా కుమార్తె ఎలిజబెత్ ఆదుకుంది. ఆమె నేడు ప్రముఖవ్యక్తిగా నా భర్తపరిచర్యలన్ని కొనసాగించి సమర్ధురాలిగా తండ్రి విన్సెంట్ పీల్‌గారి పేరు నిలుపుతుంది. నేను కాలుబాధతో ఉండగా ఆస్పత్రిలో చేర్పించింది. విశ్రాంతి అవసరమని డాక్టర్లు చెప్పారు. నేను అనేక సభలలో ప్రసంగాలిస్తూ ఉంటాను. యీ అడ్డంకువలన నేను కొన్ని ప్రసంగాలు మానుకోవలసి వచ్చిందన్న నిరుత్సాహం నన్ను కృంగదీసింది. అయినా "నేను సదాకాలము నీతో ఉన్నాను" అని అభయమిచ్చిన క్రీస్తు నాతో ఈ శ్రమలో తోడుగా ఉంటారని నమ్మాను.

కాస్త బాగయిన కాలుతో ఫిజియోథెరఫీలకు హాజరు కావడం, సుదీర్ఘచికిత్సల ఫలితాలు నన్ను కాస్త ఇబ్బందిలో పెట్టాయి. ఆ శ్రమలో, బాధలో, కనిపెట్టుటలో ఒంటరితనంలో అద్భుతమైన అనుభవాలను పొందాను. ఆశ్రమకై ఆ తర్వాత నిండు మనస్సుతో నా దేవునికి కృతజ్ఞత చెల్లిస్తాను.

ఈ అల్పకాల శ్రమలనుభవింపగా అనుదినము కృపనిచ్చి, నాథుని అడుగుజాడలలో నడుచుటకు నన్ను పిలిచాడని గ్రహించాను. నాతో మా కుటుంబీకులంతా గొప్ప భక్తులమని చెప్పుకోవడం లేదుగానీ, దేవునిపట్ల ప్రగాఢవిశ్వాసం మాలో యిమిడి వుందని రూఢిగా చెప్పగలను. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు తీస్తున్నంత సహజంగా ఆ దేవునిపై ప్రేమ విశ్వాసాలు మాత్రం చెక్కు చెదరలేదు. దేవుని ఉనికిని గూర్చిన చర్చ నాజీవితంలో రాలేదు. నేడు గొప్ప శక్తి సంపదలుగల ఆధ్యాత్మిక ఔన్నత్యం పొందుకోగల పునాది కేవలం వ్యక్తిగత ప్రార్ధన, విశ్వాసం, బైబిలు పఠనమేనని నొక్కివక్కాణిస్తాను. బైబిలులోగల ప్రముఖ వ్యక్తుల జీవితానుభవాలు ఎందరికో తరతరాలుగా స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. బలహీనతలు సరిచేసుకోగలనేర్పు నిస్తున్నాయి. ఆత్మీయ పరిపక్వత, పరిణితి స్పష్టంగా చూడగల్గాను. నా విశ్వాసం అభివృద్ధిగాంచింది. నా ఎముక పూర్తిగా సరియైనందున బాగా నడువగల్గాను.

నాకొక ప్రశ్న కల్గింది. యదార్ధంగా ఆలోచిస్తే శ్రమల్లో నేర్చుకొనే విశ్వాసులెంద రున్నారు? ఆ శ్రమ దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని పెంచుతుందని ఎరుగుదురా? నా





కయితే బాల్యం నుండీ, క్రీస్తుకు ప్రథమ స్థానమిస్తూ నా జీవిత కేంద్రంగా నిలిపి జీవించే జీవితమే నాకు కావాలని ఆశించేదాన్ని. మా తల్లిదండ్రుల వివాహం జరిగిన ఐదవ పెళ్ళిరోజున రెండవ సంతానంగా ఏకైక కుమార్తెగా జన్మించాను. నా పెద్దన్నయ్య చుక్ నా కన్నా 3 సం॥లు పెద్దవాడు. నా తర్వాత రెండు సంవత్సరాలకు బిల్ నా ప్రియమైన తమ్ముడు పుట్టాడు. జీవితంలో కష్టాలు ఎదుర్కోడానికి కోర్కెల్ని చంపుకొని దైవచిత్తం మాత్రమే జరిగించడానికి లేఖనాలే ఆధారము. సకల మానవులకు తల్లి హవ్వ చేసిన పాపం వల్ల ఆధ్యాత్మికంగా పతనమై దేవునితో మానవుని సహవాసం ధ్వంసం చేయబడింది.

మత్తయి 4:1-11. దేవుని వాక్యాన్ని హత్తుకొని వాక్యం ద్వారా జీవించడం వల్ల మనిషి శోధనలు జయించగలడని క్రీస్తునిరూపించారు. శారా, గౌరవప్రధంగా లిఖింపబడ్డ ఓ గొప్ప స్త్రీ శారా అబ్రహామును యజమానుడని పిలుస్తూ విధేయురాలై జీవించింది. మనమూ యోగ్యంగా ప్రవర్తిస్తే ఆమెకు వారసులం కాగలము.

లూకా 16:8. రాహాబు జీవితం పరిశీలిస్తే, అవిశ్వాసులైనా సరే వాళ్ళ యధార్ధ విశ్వాసాన్ని దేవుడు యిష్టపడసాగాడు. విశ్వాసమే ఎరికో గోడలు పడిపోవడానికి కారణము.

హెబ్రీ 11:3,31 ప్రతి అంశంలో మంచిని వెతుక్కుంటూ పరిశీలించగా విలువైన ఆణిముత్యాల వంటి ధనాత్మక భావాలతో గుండెల్ని నింపుకోగలము. ఇంత వరకు జీవింపజేసి నాకు గొప్ప నమ్మకమైనవాడుగా, సహాయకుడు, పోషకునిగా నున్నాడు.

నేనొక పాస్టర్ గారి భార్యగా నుంటానని ఎన్నడూ తలంచలేదు. నాకు లభించిన అపురూప వరం నా భర్తగారైన నార్మన్ విన్‌సెంట్ పీలేగారి ద్వారా నాకు దేవునిపట్ల ప్రత్యేక అవగాహన, నా విశ్వాస జీవితంలో గణనీయమైన ధృఢత్వం లభించిందని స్పష్టంగా చెప్పగలను. అందుకై నేనెంతో స్తుతి చెల్లిస్తాను. నాకు తెలిసినంతవరకు నా భర్త తను నమ్మిన విశ్వాసాన్ని నిజాయితీగా నమ్మారు. అదే అనుసరించారు. మా వివాహజీవితం (50) అర్ధ శతాబ్దం పైగా అన్యోన్యంగా ఆహ్లాదంగా గడిచింది. మా యిద్దరి బంధాలకు మధ్య దేవుని సన్నిధి ఎన్నడూ వెన్నంటి ఉండేది. క్రైస్తవ జీవితమంటే కొన్ని నియమాలు తప్పక పాటించాలి. అంతేగాని సనాతనాచారాలు గల అనుభవం మాత్రంకాదు. అది కేవలం వ్యక్తిగత జీవితంలో క్రీస్తుతో కలిసి జీవించు అనుభవం ప్రతివ్యక్తికి నూతన ఉత్తేజాన్ని కల్గించి, అనంతమైన ఆనంద తరంగాల్లో తేలియాడే కృపనిస్తుందనేది వాస్తవము. ఉత్తమ సాక్షి జీవితమెలా లభిస్తుందనగా క్రీస్తుతో జీవించు జీవిత ప్రభావమువల్ల వారి తోటివారు, కుటుంబీకులు కూడా ధనాత్మక ఆలోచనా సరళినవలంబించి, 'విజేతలుగా నిలుస్తారనేది మా వ్యక్తిగత అనుభవము.

దేవుని నమ్మడం అనేది అనుదిన జీవితంలో ప్రాముఖ్యమైన భాగం. ఆ నమ్మకం వ్యర్ధం కానేరదు. అది యితరులను ఆపదలో ఆదుకొనేందుకు ఉపయోగిస్తుంది. అవసరతలన్ని తీర్చుతుంది. ఎన్నో ఘర్షణలను, విభిన్నక్లిష్ట సమస్యలను సౌమ్యంగా, దయతో

కూడిన మాటలతో సరిచేయగల నేర్పునిస్తుంది. ఎందరికో గొప్ప సమస్యలతో వాగ్వాదాలతో తీర్పులతో, ఆందోళనలతో గొప్ప పరిష్కారాన్నిచ్చింది. ఒకరోజు నా కుమార్తె ఎలిజబెత్ బాల్యంలో 7 లేక 8 సంగిరాల వయస్సులో కంటినిండా నీరు కారుతుండగా యిల్లు చేరింది.

"అమ్మా ఎందుకేడుస్తున్నావు? అని అడిగాను. అమ్మా, నా స్నేహితురాలు చాలా నీచంగా నా పట్ల ప్రవర్తించి బాధించింది. నేనిక ఎన్నడూ ఆమెతో ఆడుకోను. అసలు మాట్లాడనుకూడా" అంటూ అసహనాన్ని వ్యక్తపరిచింది. ఏడ్పు ఆపకుండా చెప్తూనే వుంది.

"ఎలిజబెత్, ఒకసారి ఆలోచించి నీవున్న కుటుంబ పరిస్తితులలో నీ ఫ్రెండ్ బిక్కీ ఇంటి పరిస్థితులు గమనించు. నీకు ఆమె స్థితి తెలుసా? కాస్త నెమ్మదితో ఉండి నేనిచ్చిన కేకుముక్కలు కొరుకుతూ "లేదమ్మా, బిక్కీ గురించి నాకేమీ తెలియదు" అని చెప్పింది. తల్లీ ఆమె స్థితి చాలా దీనమైనది. ఆనందంతో తృప్తిగా జీవిస్తున్న కుటుంబం కాదు. తల్లి తండ్రి విడాకులు తీసికొన్నారు. తల్లి, బిక్కీ పరిస్థితి గ్రహించక మరొకరిని పెండ్లిచేసుకొంది. మారుటి నాన్న అంటే ఆమెకసలు యిష్టంలేదు. ఎంతో ప్రేమగా ఉండే నాన్న అమ్మని వదలి దూరంగా వెళ్ళిపోయాడు. అసలు తలంచడు చూడాలనే కోరిక లేక పట్టించుకోడు. కలవరంతో, నిరుత్సాహంతో దుఃఖంతో జీవిస్తున్న పసిహృదయం బిక్కిది. నీతో అసభ్యంగా ప్రవర్తించింది. ఎందుకో తెలుసా? నీపై ప్రేమలేక కాదు. ఆమెలో నున్న ఆత్మన్యూనతా భావాలు, అభద్రతాభావాలు ఒంటరితనం, జవాబులేని ఆమె కోరికలకు ప్రతిగా అసభ్యమైన ప్రవర్తన కనపరుస్తుంది. ఆమె మానసిక బాధలన్నీ గుర్తుంచుకని దయగల హృదయముతో బిక్కీని క్షమించగలవా ఎలిజబెత్? అని అడిగాను.

నిజంగానే ఎందరో మానసిక క్షోభకు అసంతృప్తితో అసహనంతో చేయు నిర్ణయాలు ఎందరిని బాధిస్తాయో గ్రహించలేరు. ఎందరో అసహనంతో ప్రవర్తించే తీరువల్ల ప్రతి చర్యగా విడాకులు, వివాదాలు, హత్యలు దీర్ఘకాల విరోధ భావాలతో పగ సాధింపులు, అశాంతితో నిండిన గృహ కలహాలు ఎదుర్కొంటూ ఉంటాము. కాస్త నిదానంగా ఆలోచిస్తే సంతోష నిలయాలుగా జీవితాలు పండించుకొనే అవకాశాలు వినియోగించుటలో ప్రతి విశ్వాసి మెళుకువలను పొందాలనేది నా ఆశయము. నా బిడ్డ నా మాటలన్నీ శ్రద్ధతో విని కాస్త ఆలోచించసాగింది.

అమ్మా, ఎందుకు బిక్కి అలా ప్రవర్తించిందో యిప్పుడు నా కర్థమయింది. నాలో ఆమెపై కోపాన్ని తీసివేసికొని ప్రేమగా ఉండాలని చెప్తున్నావు. అంతేనా? సరి, తప్పక దయతో(ప్రేమతో ఆమెను అర్థం చేసికొని ప్రవర్తిస్తానమ్మా" అంది. యిది ప్రతి కుటుంబాల్లో సాధారణంగా జరిగే చిన్న సంఘటన కావచ్చు. యిది మతబోధకు క్రియాచరణకు నిత్య జీవితంలో ఎదుర్కొనే సవాళ్ళు. మన ప్రతిచర్యను దేవుడు గమనిస్తాడు. సైతాను మనం ఓడిపోవాలని ఆశిస్తుంది. ఆహా! నా బిడ్డను ఏడ్పించినదెవరు? ఎన్ని గుండెలుండాలి?





కేవలము చిన్నపాటి ఉద్యోగి కూతురు బిక్కి, ప్రపంచ ఖ్యాతిగడించిన తండ్రికి గల కుమార్తెను బాధించేదమ్ముందా? రేపు స్కూల్లో తేల్చుకుంటాను." యిటువంటి చర్యకై సైతాను కనిపెట్టు ఉంటుందని నాకు తెలుసు ప్రార్ధనాత్మతో ఉంటూ మంచి సలహాలనిచ్చే ఉత్తమ లక్షణం క్రీస్తు అందించగలరని నాకు తెలుసు.

తీర్పు తీర్చకుడి. మీకు తీర్పు తీర్చబడును. మీ శత్రువులను ప్రేమించుడి. గిన్నెడు చల్లనీళ్ళిస్తే ప్రతిఫలముంటుంది. ఈ బోధలకు అద్దం పట్టే జవాబులు కోకొల్లలు. నా చిన్న బిడ్డ ఎలిజబెత్తు బైబిలు సత్యాన్ని గ్రహించింది. అది ఆమె భావిజీవితంలో గణనీయమైన మార్పు తెచ్చింది. తోటి వారి స్థితిగతులు గమనించే అవగాహనను పెంచింది. అమిత వాత్సల్యం ప్రేమ కనికరంగల మనస్సుతో యితరులు పడు శ్రమల పట్ల ప్రదర్శిస్తున్న తీరు, ఆమె ఆధ్యాత్మిక పరిణిత నేడు నన్ను ముగ్ధురాల్ని చేస్తుంది. నేడు గైడ్‌పోస్ట్‌వారి సంస్థలో గణనీయమైన సేవలు చేస్తూ, యితరులు ప్రశంసించి గుర్తించగల సుగుణాలను అలవరచుకుంది. కేవలం తల్లిదండ్రులముగా మేము నేర్పిన బైబిలు సత్యాలు క్రియాచరణలో చూపించాము సకారణంగా వివరించి తప్పులు సరిచేసాము. బైబిలు సుబోధలను సున్నితంగా వారిలో జీర్ణమయ్యేరీతిగా స్ఫూర్తితో ఆపాదించాము.

ఒకసారి మేమంతా క్రిస్మస్ కాలంలో షాపింగు చేయాలని వెళ్ళాము. యిద్దరు దంపతులను చూచాము. చిన్న బిడ్డలకు వారు డబ్బులిచ్చారు.

"ఇదిగో, మీరీ డబ్బుతో మీవయస్సులో నున్న యిద్దరికి క్రిస్మిస్ బహుమతులు కొనాలి. మీకన్నా పేదస్థితిలో నున్న అభాగ్యులకు మీరందరించాలని చెప్పారు. వారెంతో శ్రద్ధగనేర్పుతో ఎంపిక చేసికొనాలి. ఆ పేదబిడ్డలందరు అందుకోదగిన ఒకే బహుమతి అదేనని వారికి తెలుసు.

ఎక్కువ సుదీర్ఘ బోధలు చేయకనే క్రియాత్మకంగా నిస్వార్ధంతో యితరులను సంతోషపెట్టడంలో ఆనందాన్ని ఇచ్చుట పుచ్చుకోవడంకన్నా మేలని గ్రహించారు. అట్టి ఆనందం కబుర్లతో రాదు గాని చేసి చూపిస్తే లభించే అనుభవం గొప్పది.

బైబిలు వాక్యాలు

మత్తయి 7:7 అడుగుడి మీకివ్వబడును అనే వాక్యం పేదవారిపట్ల నెరవేరింది. బీదలకిచ్చిన దేవునికి అప్పిచ్చువాడు అని సామెతలలో ఉంది.

మత్తయి 25 ఈ నా సహోదరులలో ఎవరికి సహాయపడినా దేవునికి చేసినట్లే. ఒకసారి మా వద్దకు వచ్చిన వ్యక్తులు అనేక చిక్కు ప్రశ్నలతో సంధించేవారు. ఒక సమాన్య వ్యక్తికి క్లిష్ట సమయాల్లో ఒక సమస్యకు జవాబు క్రీస్తునందే గుప్తమైయుంటాయి. కోరుకోగల గమ్యాన్ని చేర్చుస్ఫూర్తి, క్లిష్టపరిస్థితులలో పరిష్కార మార్గం లభించుటకు అవసరమగు సమయోచిత జ్ఞానం ఆసక్తి సంపద క్రీస్తు నుండే లభిస్తుంది. సొలొమోను జ్ఞానమెక్కడిది? యెహోవాయందు భయభక్తులు కల్గియుండుట జ్ఞానమునకు మూలం దైవిక నడిపింపును

స్పష్టంగా గ్రహించి జీవించే జీవితమెట్లో నా భర్త, నేను చాలా స్పష్టంగా గ్రహించాము. ఇట్టి అనుభవం ఆత్మీయ నడిపింపుకై మేమిద్దరము నిత్యము ప్రార్థించేవారము. ప్రతి చిన్న, పెద్ద అవసరతలకై నా భర్త ప్రార్థించుట నేను తరుచుగా వినేదాన్ని, వినయముతో మోకరించి దేవుని ప్రత్యక్షత పొందిన వునికిని అనుభవిస్తున్నట్లు, ఎదురుగా స్నేహితునితో సహజంగా మాట్లాడేతీరు కన్పించేది. ప్రార్థనా విధానము. ప్రభువా యిదిగో, యీ సమస్య నా ముందుంది. మేము మీతో చెప్పుకొనక ముందే మీకు పూర్తిగా తెలుసు.

సరియైన మార్గంలో మమ్ములను నడిపించండి. నీవు చూపించేమార్గాన్ని మేము సద్భావంతో అంగీకరించే కృప నివ్వండి. నీ విస్తున్న సహాయ సహకారానికై ప్రార్థనా జవాబులకై వందనాలు ప్రభూ, “ఆమెన్” కొందరిరాక, పోక, మన జీవితాల్లో ఎంతో కాంతిని ఆహ్లాదాన్ని కల్గిస్తుంది.

సంధ్యాసమయంలో సూర్యకాంతి అందాలు చిందించే వాస్తవంగా కొందరి రాక అమితోత్సహాన్నిచ్చి అలరిస్తుంది. అప్పటివరకు ఏదో సమస్యతో కలవరంతో ఉన్న వ్యక్తికి తలుపు తీసి ఆనందంతో ఎదుర్కొని అక్కున చేర్చుకొని హల్లో

H appy
E evnt to say that I
L ove you
L onged to see you
O h, my dear

అని చెప్పిన ఆహ్లాదకరమైన కలయిక చీకటిని ఛేదించే వెలుగు రేఖలానిలుస్తుంది. అట్టి స్నేహితులు, బంధువులు నైపుణ్యతగల నాణ్యమైన బహుమానాలే. వారి ఆనంద రహస్యమేమనగా వారి దేవుని సన్నిహిత సాంగత్యమును భవించినవారే. దేవుని కాంతిని పూర్తిగా పొందుకున్నవారే కాంతి విరజిమ్మగలరు.

నిర్గమ 6:25

గొప్ప సాక్షులైన డాక్టరు విన్సెంట్ పీలేగారు గొప్ప విశ్వాసి వారి సతీమణి రూత్ గణనీయమైన సేవలో వయస్సు 101 సం॥ ఎదుర్కొంటున్నారు. దీర్ఘాయువుతో పక్షిరాజు యవ్వనంతో సేవలో కొనసాగిపోతున్నారు. వారి కుమార్తె ఎలిజబెత్ నేడు అండగా ఉంటున్నారు.

2 సమూయేలు 12:24,25 నాతాను ప్రవక్త సొలొమోనును యదీద్యా అని పిలిచాడు. దేవుని చేత ప్రేమించబడ్డవాడు. ఈ మాట రూతుగార్కి కూడా వర్తిస్తుంది.ప్రసంగి 2:26 యదార్ధ జ్ఞానానికి మూలమైన దివ్యజ్ఞానంతో ఆమె వర్ధిల్లింది.

ఆమె నుండి ఈ తరం జానపాఠాల్ని నేర్చుకోవాలి. రూత్‌గారు శక్తివంతమైన స్వభావముగల మంచిభార్య ప్రభువుని గూర్చి సాక్ష్యమిస్తూ ప్రకటించే ఈశక్తి వంతమైన





మంచి వాగ్ధాటిగల స్త్రీ 101 సం॥ నిండిన ఓ వృద్ధస్త్రీ పగిలిన హృదయాన్ని స్వస్థపర్చేవాడు గాయాల్ని కట్టే వాడు దేవుడేనని జీవితంలో ఆమె అనుభవించింది. కొన్నిసార్లు ప్రార్థించికూడా కలవర పడుట తప్పదు. కాని అది తగదు. ప్రశాంతంగా అందుకొనేందుకు శాంతితో కనిపెట్టాలి.

కీర్తన 40:16, యోహాను 30:15, కొన్నిసార్లు ప్రార్థన చేసినతర్వాత ప్రశాంతంగా కనిపెట్టుట ద్వారా సమస్యలు సద్దుమణుగుతాయి. కొన్నిసార్లు మనము కోరినట్లు జవాబులు రావు. అన్ని కోణాలలో జవాబును గ్రహించి విశ్లేషించాలి.

అది దైవిక జ్ఞానం ఒక్కొక్కసారి గొడవ పడిన దంపతులతో వాదించేందుకునా భర్తను పిలిపించేవారు ఎట్టి నిర్ణయాలు చెప్పినా, సంప్రతించినా యిద్దరూ ఏకీభవించడానికి ఒప్పుకోలేని సున్నితమైన క్లిష్టపరిస్థితి ఎదుర్కోవలసి వచ్చేది. పంతాలు పట్టింపులలో గుండెల్లో భారాలతో నిండినవారిని ఒప్పింపచేయుట సామాన్యం కాదు. విజయవంతమైన జీవితం కోరుకొనేవారు తప్పక కొన్ని క్లిష్ట పరిస్థితులకు గురికాక తప్పదు అది చాలా సహజమైనవే.

ప్రకృతిలో సూర్యాస్తమయంలో వింతైన అందమైన రంగుల కలయిక, ఎత్తైన కొండపై నుండి లోయలో రంగుల పుష్పాల అందమైన దృష్యాల సొంపు వర్ణించుట సులభమా?

నీలి ఆకాశంలో, తెల్లని మబ్బులవింత కదలికల తీరు, సొంపు, సూర్యుని గమనంలో చివరి అంచు స్పర్శించిన సుందర దృశ్యాల నిండుదనం, ఎఱ్ఱని కాంతిరేఖలు కొన్ని మైళ్ళ వరకు ప్రసరించు కాంతుల ప్రత్యేక సౌందర్యం ఎంతో సహజమైనవే. అని దేవుని బహుమానమే. నిత్యం మన ఊపిరి అందరికీ లభ్యమైన బహుమానమే. అట్లే మనం ఎదుర్కొనే సమస్యల పరంపరలు అంత సహజమైనవే. దేవునితో గల సన్నిహిత బంధం వల్ల మాత్రమే ప్రతి విశ్వాసి తమ ప్రవర్తనలలో లోపాలను సరిచేసికోగల నేర్పు ఓర్పు దేవుని నుండే కల్గుతుంది. ప్రకాశవంతమైన రూత్‌గారి జీవితం ఆదర్శం అనేకులకు మాదిరి నిస్తుంది. దేవునికి ప్రధమస్థానాన్నిచ్చారు. శుభవార్త ప్రకటనలో భర్తకు సాటిలేని జత సేవకురాలు చరిత్రలో పేరు వ్రాయబడుట కంటే యుగాల తరబడి ప్రజలు అనుసరించేందుకు అవరసరమైన స్పందనగా యీ కుటుంబం రూపొందించబడింది. పుస్తక పరిచర్య ద్వారా ప్రపంచ మారుమూల ధనాత్మక భావాల సంపద సమృద్ధిగా ప్రకటించబడుట రూత్, ఆమెభర్తగా అవిరామ కృషి ఫలితమే.

ఈ తరంలో 101 సం. బ్రతికిన శక్తివంతమైన ఏకైక సాక్షి, ముదిమి వచ్చువరకు ఎత్తుకొని సంరక్షిస్తున్న దేవుని కీర్తిస్తున్న ప్రతిభా శీలి రూత్‌గారు ఈ తరం యేసుసాక్షులలో ప్రత్యేక సాక్షి.

సాక్షమిచ్చెదా! మన స్వామియేసు దేవుడంచు సాక్ష్యమిచ్చెదా!

**Praise the Lord**

# సర్వకృపానిధియగు క్రీస్తు నా రక్షకుడు



**పరిచయము :** సర్వ కృపానిధియగు క్రీస్తు నామమున మీకు శుభములు.

నా పేరు రూపా మైఖేల్, హైందవ సాంప్రదాయంలో పుట్టి పెరిగాను. నా భర్త మైఖేల్ గారు క్రైస్తవుడగుట వలన ఆదివారాలు ఆయనతో చర్చికి వెళ్ళడమే కాని అప్పట్లో క్రీస్తు గురించి అవగాహన లేదు. క్రీస్తు కూడా ఒక దేవుడని నమ్మేదాన్ని హిందూ దేవాలయాలు దర్శిస్తూ, పండుగ సమయాల్లో వ్రతాలని, పూజలని మా అన్నగారింటికి వెళ్ళేదాన్ని నా భర్తతో చర్చికి వెళ్ళడం ప్రార్ధనా సమావేశాలకు కూడా వెళ్లడం జరిగేది. క్రైస్తవులు విగ్రహారాధనకు దూరముగా ఉండుటమే కాకుండా, అది పాపమని, క్రీస్తే సజీవుడని నిత్య, సత్య దేవుడని, ఏకైక రక్షకుడని, పాపవిమోచకుడని, బోధించుట చాలా వింతగా ఉండేది. ఈ ద్వంద మత బోధనలకు పొత్తు కుదరక తికమక భావాలతో ఆందోళనగా మిళితమై మానసిక క్షోభకు గురై చింతించేదాన్ని. అట్టే అవ్యస్తస్థితిలో మౌనంగా ప్రార్ధించ సాగాను. ప్రభూ నీవే నిజమైన సత్య దేవుడవైతే నాకు కనబడి తెలియచేయండి. నాకు నిరూపించు ప్రభూ"! ఇదే భావాలతో తీవ్రతపనతో ప్రభువుని కనుగొన్నాను.

## క్రీస్తు రక్షకునిగా దర్శనమిచ్చుట మారుమనస్సు నిశ్చయత.

ఒక ఆదివారం భర్త, పిల్లలతో సంఘారాధనకు ప్రవేశించాను. ఆరాధన ప్రారంభం కాలేదు. వినయంతో కళ్ళు మూసుకొని ధ్యానించసాగాను. ఆ క్షణంలో మనోనేత్రాలకు దర్శనభాగ్యం కలిగింది. 5,6 అడుగుల దూరంలో గాడాంధకారంలో నాకు ముందుగా కాంతివంతమైన సిలువ కనిపించింది. మనస్సులోనే ప్రార్ధించుకున్నాను. ప్రభు నన్ను మీలో చేర్చుకోండి. అంతలో రెండు రాగి వర్ణంలో నున్న ఆకులు సిలువను తాకి భూమి మీద చేరుట చూచాను. ఆ సమయంలో నా ఉనికి గాని, ఈ ప్రపంచానికి సంబంధించిన ఏ విషయాలు కూడా నాకు గుర్తులేదు. ఏదీ తట్టలేదు నేను, నా ప్రభువు అంతే, సిలువ





దర్శనానికి నాలో పరవశం కలిగింది. నన్ను మీలో చేర్చుకోండి. అని అడిగాను. తక్షణమే ఒక విధమైన అయస్కాంత ఆకర్షణ నా హృదయమునుండి సిలువ వైపుకు లాగ బడిన భావము నాలో కలిగింది. నా ప్రార్ధనను ప్రభువు అంగీకరించారని నాకు అవగాహనమైంది. ఆ ఆనందానికి అంతులేదు. లోకానికంతా చాటి చెప్పాలన్న ఆతృత, ఆనందంకలిగింది. సర్వశక్తిమంతుడైన ఏసుక్రీస్తు సర్వంతర్యామి. మత్తయి 7:7 "అడగండి, మీకు ఇవ్వబడుతుంది. వెదకండి, మీకు దొరుకుతుంది. తలుపుతట్టండి, మీకు తెరువబడుతుంది." అన్న విధంగా నా హృదయవాంఛలను, సంశయాలను తీర్చి తన్ను, తాను ప్రత్యక్షపరస్తున్నారు.

క్రీస్తు భూలోకానికి నరావతారిగా జన్మించి సుబోధలు చేసి మరణించి, సిలువలో కార్చిన రక్తధారలు పాపికి రక్షణ నిస్తాయని అది నా కొరకేనని నాకే చూపించారని పూర్తిగా క్రీస్తును విశ్వసించాను.

అపోస్తులు 2:41,42 ఆధారంగా "అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తీస్మం పొందిరి. వీరు అపోస్తుల బోధ యందు, సహవాసమందున, రొట్టెవిరుచుట యందును, ప్రార్ధన చేయుట యందును ఎడతెగక యుండిరి." ప్రభువు ప్రేమలో నిలిచాను. ఇక విగ్రహాల జోలికి పోలేదు. "నేనే మార్గం, సత్యం జీవమని బోధించిన క్రీస్తును వెంబడించడంలో ఆసక్తి కనపరచి కీర్తనలు 31లో "నా కొండ, నా కోట నీవే నన్ను విమోచించు సత్యదేవా" అని కీర్తించాను.

## భర్త మైఖేల్ గారి వ్యాధి ప్రార్ధన ద్వారా స్వస్థత పొందుట

మా కుటుంబ విశ్వాస యాత్రలో పెనుతుఫాను వలె క్యాన్సర్‌కి సంబంధించిన కణితలు కడుపులో నా భర్తగారికి ఏర్పడి బాధించసాగాయి. కొలెస్ట్రాల్ చెక్‌చేయిస్తామని ఆయనను రక్త పరీక్షకు తీసుకొని వెళ్ళాను. ఆ పరీక్షలో కణితల విషయం బయటపడింది. ప్రభువు ఈ విధంగా రానున్న ఆపదను తెలియజేసారు. శస్త్ర చికిత్స తప్పని సరిగా చేయాలని డాక్టర్లు నిర్ణయించారు. ఆలస్యమైనచో లివర్, మరికొన్ని బాగాలకు వ్యాపించే ప్రమాదం ఉందని ఆయన కడుపులోని సగభాగం తియ్యాలని, పూర్తి కడుపే తీసేయ్యాలని తొందర చేసారు. న్యూయర్క్, న్యూజెర్సీలో ఉన్న ప్రముఖ క్యాన్సర్ నిపుణులతో సంప్రదించాము. మూడు సార్లు ఆపరేషన్ కని నిర్ణయించి అనుకోని రీతిగా విఫల ప్రయత్నం అయింది. ప్రాణభీతితో దేవుణ్ణి ప్రార్ధించసాగాము. హిజ్కియా జీవితంలో ప్రాణాపాయంలో చేసిన ప్రార్ధన అనుసరించాము. గోజాడి విలపించి, మొఱ్ఱపెట్టు అన్న అను భావం నేర్పారు. క్యాన్సర్‌తో బాధ నెమ్మదిగా నున్నదని తలచి స్వంత ప్రాంతమైన యిండియాలో ప్రకృతి

వైద్యాన్ని ఆశ్రయించాం. పలు విధాలుగా తిరిగి ఫలితమేమీ లేక సిలువయెదుటనే నిలిచాను. అనేక సంఘాలు, విశ్వాసులు, స్నేహితులు భారంతో ప్రార్ధించారు.

యోహాను 16:23" మీరు తండ్రిని నా పేరిట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."

ఈ వాక్య భావాన్ని పూర్తిగా నమ్మాము. అద్భుతం ఆశ్చర్యకరుడు, పరమవైద్యుడు నా భర్తను కరుణించాడు. డాక్టర్లు ఏ విధమైన కణిత ఛాయలు లేవని నిర్ధారణ చేసారు. యెషయా 57:19 "యదార్ధముగా మొరపెట్టినందుకు జవాబుగా" సమాధానమని తెల్పుచు నేనేవారిని స్వస్థపరిచెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడు. ఆయన సెలవిచ్చినట్లే స్వస్థత నిచ్చారు. ఆ దేవదేవుని స్తుతించి ఆరాధించి ఘనపర్చుము. సమస్త మహిమ ఘనత క్రీస్తుకే సదా చెల్లుతుంది.

## కుమార్తెకు అస్వస్థత వ్యాధిసోకుట, ప్రార్ధన ద్వారా అద్భుత స్వస్థత:

క్రీస్తులో ఉత్సాహంగా సాగిపోతున్న మాకు మరొక శోధన ఎదురయింది. మా కుమార్తె శరీరముపై తెల్లని మచ్చలు పొడచూపాయి. పాండురోగం లక్షణాలు కనబడ్డాయి. చికిత్స లేదన్నారు. కీర్తనలు 91 అధ్యాయం చివరి భాగంలో వాక్యం "అతడు నన్ను ప్రేమిస్తున్నాడు గనుక అతనిని తప్పించెదను. శ్రమలో తోడుగా ఉంటాను." ఈ వాగ్ధానం నమ్మి మొఱ్ఱపెట్టుకున్నాము. మా కొరకై దేవుడు సిద్ధపరచిన నూతన వైద్యం "మౌంట్ సీనాయ్" ఆస్పత్రిలో క్రొత్త ప్రయోగం లేజరు కిరణాల ద్వారా చికిత్స జరిగింది. పాపలో విశ్వాసం పెరిగింది. పూర్తి స్వస్థత నిచ్చి మరొకసారి మాపై క్రీస్తుప్రేమను కనపర్చారు.

మత్తయి 28:20 "సదాకాలం మీకు తోడుగా ఉంటాను." యిదే మాటలో మాకు ధైర్యం కలిగింది. ఎట్టి సమస్యకైనా ఏ సమయమైనా, యే స్థితికైనా యేసు చాలును.అనే తృప్తిలో జీవించసాగాము.

## ఆర్ధిక విషయాల్లో విశ్వాస పరీక్ష ఘన విజయము :

కొన్ని పరిస్థితులలో మేమున్న ఇల్లు అమ్మవలసి వచ్చింది. ఎక్కడ నివసించుట దేవుని చిత్తమో గ్రహించాలని మరలా దేవుని ఆలయంలో మోకరించి ప్రార్ధించాను.

"ప్రభూ మా పరిస్థితిలో మీరే దిక్కు, దారి చూపండి." అని కన్నీరు కార్చాను. "రూపకు నేను సహాయపడాలని కోరుకుంటున్నానని" నాకు వినిపించింది. అదొక విచిత్రమైన, విభ్రాంతిపొందిన ఆనందము. ఆ అనుభవం మా వారికి వెంటనే తెలిపాను. అదే రోజు అద్భుతంగా ఇల్లు అమ్మడం నిలిపివేసాము. సమయోచిత సహాయం లభించింది.





ఒకసారి ఆటో ప్రమాదంలో మాపై నేరముమోపి మా సొమ్ము కాజేయదలచారు. భీమావారు, బ్యాంకువారు మా వెంటపడ్డారు. మరలా శ్రమలో దేవుని సిలువను ఆశ్రయించాము. సామెతలు 3:25,26 "అకస్మికముగా భయము కలుగునప్పుడు నీవేమి బెదిరిపోకు, దుర్మార్గుల మీదికి నాశనము ముంచుకు వస్తే నీవు భయపడకు" "యెహోవా నీకు అండగా ఉంటాడు. నీకాలు ఉచ్చులో చిక్కుకోకుండా ఆయన కాపాడుతాడు." వింతైన రీతిలో కొంతకాలంలోనే కేసునుండి తప్పించి ఆర్ధికంగా నిలబెట్టి ప్రభువే దారి చూపించారు. ఎన్నో శ్రమల్లో తప్పించి కాపాడిన క్రీస్తుకేమివ్వగలను? నా రక్షణ పాత్రను చేబూని సర్వకృపానిధియైన ఆ క్రీస్తును కీర్తించాను.

ప్రభువు మా కుటుంబమును దీవించి ముగ్గురు బిడ్డలను భక్తిమార్గములో నడిపారు. వాక్యాధారముగా మా బిడ్డ మారుమనస్సు పొంది, దైవ పరిచర్యకై, దేవుని చిత్తము గ్రహించి సమాలియా కెన్యా నైరోబీలో మిషనరీ సేవకై అంగీకరించింది. మన బిడ్డల కందించే గొప్ప పెన్నిది, దైవసన్నిధి, వాక్యంలో వాగ్ధానాల వజ్రాల మూటయని నమ్ముతాను. ఈ ప్రపంచంలో ఏ ఆస్తులు, అంతస్తులు మన బిడ్డలను ఆదుకొనవు. దేవుని వాక్యం. ఆయన రక్షణ తప్ప ఏదీ విలువైనది కాదు.

క్రీస్తును నమ్మిన వారికి పరలోకంలో ప్రవేశించుభాగ్యం ఎంతగొప్పది; ఈ గొప్ప క్రీస్తు ప్రేమను రక్షణను అంగీకరించి క్రీస్తును వెంబడించు భాగ్యం నా స్వకీయులు, నాకు తెలిసిన క్రీస్తుప్రేమను చవిచూడని వారంతా పొందాలని నా ప్రగాఢవాంఛ. అందుకొరకై నిండుమనస్సుతో ప్రార్ధిస్తున్నాను. మంచి క్రైసస్తవునిగా జీవించుట సామాన్యముకాదు. క్రమంగా బైబిల్‌పఠనము ప్రార్ధన, సహవాసము, సన్నిహితంగా దేవునితో గడిపే తపన కావాలి. క్రియాత్మక క్రైస్తవ విశ్వాసిగా అనేకులను ప్రభువు వైపు ఆకర్షించునట్లు నేను నాకుటుంబము నిత్యం క్రీస్తుసేవలో నిలుచునట్లు చదువరులు ప్రార్ధించమనవి.
ఈ రక్షణానుభవమిచ్చిన సర్వకృపానిధియగు క్రీస్తుకు కృతజ్ఞతలు.

"నీ పాదం మ్రొక్కెదన్, నిత్యము స్తుతించి
నిన్నే పాడి కీర్తించెదను యేసయ్యా,
నీ ప్రేమ పొంగుచున్నది" దేవునికే మహిమ హల్లెలూయ.

ఈ సాక్ష్యాన్ని ప్రచురించుటకు సహకరించిన ఆత్మీయ సోదరి గ్రేస్ విజయ గార్కి నా కృతజ్ఞతలు తెలియజేస్తు, ఇంకా ఎన్నో సాక్ష్యాలు సేకరించే కృప దేవుడివ్వాలని ప్రార్ధిస్తున్నాను. ఇట్లు ఈ సాక్ష్యము నందించువారు. – రూపా మైఖెల్.



# ప్రేమ నమ్మకమైన క్రీస్తు నా బలము నాగానము

**నిర్గమ 14:13.** యెహోవా మీకు నేడు కలుగజేయు రక్షణను మీరు ఊరక నిలుచుండి చూడుడి.

నా పేరు రోశయ్య. క్రీస్తును నమ్మి ఏలియాగా మారాను. ఖమ్మం జిల్లాలో మారుమూల పల్లెటూరు భీమవరంలో మా జీవితం గడుపుతున్నాము. క్రీస్తు నన్ను వెదకి వెంటాడి, దండించి రక్షించి, ప్రేమించి నన్ను తన సాక్షిగా మార్చారు. నా భార్య పుల్లమ్మ నేడు ఎస్తేరు, ఆమె కన్నీటి విజ్ఞాపన ప్రార్థనాఫలితంగా నాలో దేవుని గూర్చిన ఆలోచన అంకురించి, నమ్మకమైన క్రీస్తు సువార్త చాటి చెప్పు సాక్షిగా నిలిపిన క్రీస్తు స్తుతిపాత్రుడు.

**నా జీవితంలో క్రీస్తు లేని రోజులు :**

అది 1986 సం॥ జనవరి 5వ తేదీ స్థానిక పాస్టరుగారైన భూషణం గారి భార్య సంస్కరణ కార్యక్రమానికి మా వూరి ప్రక్క వూరు గోసవీడులో జరిగే ప్రార్థన కూటానికి ట్రాక్టరు మీదే అందరూ ప్రయాణమయ్యారని కొందరు విశ్వాసులు ఎస్తేరమ్మ గార్కి చెప్పి పిలువడానికి వచ్చి నా అంగీకరాన్ని కోరారు. నేను తోకత్రొక్కిన త్రాసువలె రౌద్రంతో అరిచాను." ఎవరో ఆమె కులం తక్కువ స్త్రీ చనిపోతే, మీరంతా నా భార్యతో సహా వెళ్ళాలా? వారితో మీరు చావండి. అందరూ భయంతో వెళ్ళిపోయారు.

ఈ రీతిగా చాలా సందర్భాల్లో దుర్భాషలాడాను. నా భార్య క్రీస్తునంగీకరించి ఆత్మీయంగా బలపడే సహవాసం వారంతా చర్చి నిర్మించడానికి ఆ సంఘ డైరెక్టర్ గారు యం. జాషువా గారు వచ్చి సంఘదేవాలయ నిర్మాణానికి ప్రయత్నాలు చేయసాగారు.



భూషణం గారు రాలేనిరోజుల్లో దానియేలు గారు వచ్చి వాక్యం చెప్పేవారు. వారిలో విభేదాలు కల్గాయి. అందరూ భారంతో ప్రార్థించారు. వూరి పెద్దగా నేనుతిరువూరు వెళ్ళి జాషువా గారి సహకారంతో మా భీమవరంలో మంచి మందిరాన్ని నిర్మించుటలో సహకారమందించగా మరలా భూషణంగారు, పాస్టరుగారువచ్చారు.

నేను మాత్రము ఆరాధనలో పాల్గొనడానికి మనస్సు పెట్టలేదు. జాషువా గారు పండుగలు, ప్రత్యేక ప్రార్థనా సమావేశాలలో మా వూరు దర్శించి నన్ను పలుకరించి "దేవాలయ నిర్మాణానికెంతో పాటు పడ్డారు. ఒక్కసారైనా హాజరు కాలేదేమి? ఆ రోజుల్లో స్పందన మాసపత్రిక ఆధినేత ప్రఖ్యాత రేడియో ప్రసంగీకులు ఆచార్య ఆరార్కే మూర్తి అయ్యగారు వారికి చెందిన శేఖర్ జాన్‌గారు వచ్చారని ఆ గ్రామమంతా ఎంతో ఆనందపడ్డారు. వీరు గొప్ప కులస్తులు. మంచివేదాంతాలు తెలిసిన పండితులనియు, రామాయణము, భారతము, భాగవతం, ఉపనిషత్తులన్నీ క్షుణ్ణంగా బోధించగల సమర్థులు. వారు వారి మతాన్ని వదులు కొని బైబిలు నమ్మి క్రీస్తును స్వీకరించారు. చాల వివరంగా బైబిలులో సత్యాలు బోధిస్తున్నారు. ఏ గ్రంథంలో లేని గొప్ప వివరాలున్నాయి బైబిలు నమ్మితే, గొప్పశాంతి సుఖసౌఖ్యాలు లభిస్తాయని అందరూ చెప్పారు. నేను ఆలోచనలో పడ్డాను. ఆ రోజు రాత్రి కలలో దర్శనము నా విశ్వాస జీవితానికి ఆరంభము.

**నా రక్షణ స్వీకరణ :**

అది ఒక శుక్రవారం. ఉపవాస కూడికకు రావలసినదిగా భూషణము పాస్టరుగారు ఆహ్వానించారు.

"సరే వస్తాను లెండి" అని మాటవరుసకు జవాబిచ్చాను. నా భార్య ఆసక్తిగల విశ్వాసి గనుక ప్రార్థనకు వెళ్ళిపోయింది. నేనుకూడా నిద్రపోవడానికి ఉపక్రమించాను.

కలతనిదుర సమయంలో ఒక చిన్నపిల్లవాడు కన్పించాడు. కల లేదా దర్శనముగా తోచింది. 4 సంవత్సరములు వయస్సున్న అందమైన బాలుడు తెల్లని అంగీవేసుకొని వచ్చి గేటుముందునిలిచి "అయ్యా, ప్రార్థనకు వస్తానన్నావుగా, రావేమి?" అని సూటిగా ప్రశ్నించాడు. "ఎవడ్రా నీవు? నన్ను ప్రశ్నిస్తావా?" అంటూ గట్టిగా అరిచాను.

మా అత్త నా కుమార్తె నా అరుపులు గూర్తించారు. ఏమిటో మాటలు కలవరిస్తున్నావు. తుళ్ళిపడి లేచావు" అని అమ్మాయి అడిగింది. కాసేపటికి మా మామగారి ఆకారంలో ఎత్తుగా, గంభీరంగా నలిచి,

"లేవయ్యా, ప్రార్థనకు వెళ్దాం" అన్నారు. చేయి పట్టుకొని లాగి బలవంత పెట్టారు.

"నేనిక్కడికి వస్తానని ఎవరికి చెప్పలేదు. రాను" అన్నాను. మరొక్క సారి కలవరించాను. మూడవ పర్యాయము మరలా ఆ చిన్న బాబు కన్పించాడు. యీ సారి

కొరడా పట్టుకొని నిల్చాడు.

"లేవరా, రారా," అంటూ గద్దించి లేపాడు. "ఎవడివిరా, నన్ను విసిగిస్తున్నావు" అని మళ్ళీ ప్రశ్నించి ప్రశ్నించక ముందే ఆ బాబు నన్ను కొరడాతో రెండు దెబ్బలు కొట్టాడు. అంతే, కరంటుషాకు కొట్టినట్లు తృళ్ళిపడి లేచి ఒక్కటే పరుగున ప్రార్ధనాస్థలానికి గుడి వద్ద చేరాను. తెలియని స్తితిలోనే ఒళ్ళంతా భయంతో చెమటలు పట్టాయి. ఏదోరీతిగా స్థంభాలు పట్టుకొని, చొక్కాధరించి చర్చి ఆవరణ చేరగా, ఆలయాన్ని శుభ్రపరిచే ముసలమ్మ పలుకరించి "అయ్యా కాళ్ళు కడుక్కొని రావాలి. నీళ్లు తీసికొండని" చెప్పగా ఎందుకని ఈ స్థలానికి వచ్చాను? అని ఆలోచించి వెనుదిరిగాను లోనికి రాకుండా వెళ్ళరాదు బాబూ అంటూ ఆమె నా కాళ్ళు కడిగి లోనికి నడిపించింది. ఎన్నడూ చర్చిముఖంచూడని నన్ను చూచిన విశ్వాసులంత సంఘానికి అయ్యగారు వచ్చారని సంబరపడ్డారు.

ప్రార్ధనకు ముందుగా సంగీత గానాలు భక్తిపరవశంతో పాడే పాటలు నాకు ఆనందానిచ్చాయి. గొప్ప ప్రసంగికులు దైవవాక్య బోధనలు క్రమంగా 12 రోజులు సాగాయి. నాలో దైవ భయంకల్గింది. చిన్న పిల్లవాడు కొరడా దెబ్బలు జ్ఞాపకమొచ్చేవి. హిందూవేదాలు, బైబిలు తేడాలన్ని విశదీకరిస్తూ క్రీస్తు ఔన్నత్యాన్ని స్పష్టీకరించారు. నాకు బైబిలుపై క్రీస్తుపై గురి ఏర్పడింది. రక్షణలో పూర్తి స్థిరత లేని వానిగా కనీసం నాలుగు సంవత్సరాలు గడిపాను. అనేక బైబిలు వాక్యాలు, సువార్త సత్యాల బోధలలో సుంకరి ప్రార్ధన నన్నాకర్షించింది. సుంకరి అయోగ్యుడనని గ్రహించాడు. నేను అంతే యేసు నామమున అడిగితే ఇస్తారని నమ్మకం కల్గింది. దేవుని ప్రేమ, త్యాగమును బట్టి ప్రార్ధనకు యోగ్యుడను కాగలననే ధైర్యం కల్గింది.

కీర్తనలు 66:18 హృదయంలో కాఠిన్యము తగదని తెలిసింది.

గర్వమనే పాపం లక్ష్యం చేస్తే దేవుడు మనవి వినడనియు, పశ్చాత్తాపం లేకుండా చేయు ప్రార్ధన వ్యర్ధమని తలంచాను సుంకరి రొమ్ము కొట్టుకొనుచు హృదయము క్రుమ్మరించి చేసిన ప్రార్ధనాధారంగా నా జీవితాన్ని క్రీస్తుకు అప్పగించాను. క్రీస్తు నా హృదయంలో జన్మించారు. నాలో క్రొత్త జీవితం నెమ్మది, చెప్పనశక్యమైన సంతోషాన్ని పొందాను. నా భార్య వినయం, కన్నీటి ప్రార్ధన, ఓర్పు నాలో క్రీస్తును అంగీకరించే మనసిచ్చాయి. ఆమెతో కలిసి పాడుట, ప్రార్ధించుట సంఘారాధనలో పాల్గొనుట, యివన్ని గొప్ప అనుభవంగా ప్రభువు దీవించారు. నా భార్య 1980లో బాప్తీస్మం తీసుకొన్నారు. నాకు మాత్రం ఆనుభవం లేదు. కానీ, ప్రభువు నన్ను ప్రేమించి, ఒక చిన్న పిల్లవాని రూపంలో హెచ్చరించి కొరడాతో కొట్టి లేపి ఆరాధనకు నడిపించి తన బిడ్డగా చేసుకున్నారు.

ఇద్దరం కలిసి అవసరాలకొరకు మా సంతానం కొరకు, సంఘస్తులకొరకు



ప్రార్ధించుట ఆరంభించాము. పొలాలలో తెగులు వస్తే మందులువేయగా తగ్గిపోవడం లేదని ప్రార్ధించి, జవాబులు పొంది శాంతిగా జీవించుట గమనించిన మా స్వకీయులంతా "మీ దేవుడు నిజంగా గొప్ప దేవుడే సుమా! మీ సమస్యలన్నీ తీర్చేస్తున్నాడు" అంటూ వుంటారు. నా భార్య మాత్రం నా బాప్తీస్మం గూర్చి హెచ్చరిస్తూనే ఉంది. మనము బస్సు ప్రయాణం చేసేటప్పుడు టిక్కెట్టు కావాలికదా! అది లేక పోతే ప్రయాణం కొనసాగదు. ఆ పరలోకం గమ్యంగా చేరాలంటే ఆ నిత్యరాజ్య వారసులము కావాలంటే రక్షణ, బాప్తీస్మ అనుభవాలు కావాలి. ఆ జీవాహారం రొట్టెగా, క్రీస్తురక్తము గుర్తుగా ద్రాక్షరసంతో పాలుపంపులు పొందాలి. అదే క్రైస్తవ విశ్వాస జీవితం. ప్రభువు ప్రత్యేకంగా మరొక దర్శనంద్వారా బాప్తీస్మానికి సిద్దపరిచి 1995 లో బాప్తీస్మం ద్వారా నన్ను దీవించారు.

**బాప్తీస్మం కొరకు సిద్ధపాటు, దర్శనము :**

యెషయా 30:15.ఊరకుండుటయే వారికి బలము. నేను మౌనంగా దేవుని సమయం కోసం కనిపెట్టాను. ఆవిధంగా కనిపెట్టుట ఆత్మీయబలమని గ్రహించాను. ఎన్ని భాగ్యాలనైనా క్రీస్తు ప్రేమానుభవం కొరకు వదిలివెయ్యడానికి సిద్ధమయ్యాను. నిశ్చయతతో కూడిన విశ్వాసం నాకు కరువైనప్పుడు ఆధారపడే విశ్వాసంతో జీవించసాగాను. నేను నా భార్య క్రీస్తు సందేశాలపట్ల కనపర్చు ఆసక్తిని బట్టి నన్ను గమనించి బాప్తీస్మంకై సరియైన సిద్ధపాటుందని బాప్తీస్మమిస్తానన్నారు. ఆ రోజు రాత్రి గడిచి తొలిరేయి సమయములో ఉదయం 3.30 లో కలలేదా దర్శనంగా గుర్తుంది. కల వివరమేమనగా నేను చేని నుండి తిరిగి వస్తున్నాను. నా భార్య ఎస్తేరు చిన్న పిల్లవాడిని ఎత్తుకొని చేతిలో నీళ్ళగ్లాసుతోనాకు గేటుముందు ఎదురైంది. ఆ నీళ్ళగ్లాసును పిల్లవాడు ఎగురగొట్టేసాడు. ఆ నీళ్ళుతృళ్ళిపడి నా తలపై పడ్డాయి. నాకు ఆశ్చర్యంగా తోచి, నా భార్యకు కల వివరించాను.

నా భార్య ప్రార్ధనాత్మగల మంచి విశ్వాసిగనుక వెంటనే జవాబిచ్చింది.

"ఏమండీ, మాకు బాప్తీస్మమిచ్చిన చిన్నవాడు దేవుని ప్రతిరూపమే. గతంలో కొరడాతో కొట్టి రక్షణకు సిద్ధపరిచారు. యిప్పుడు తలపై నీరు జల్లి బాప్తీస్మంకు నడిపిస్తున్నారు. ఎవరో ఒకరు ఈ రోజే మీకు బాప్తీస్మమిస్తారని నాకు దేవుని ప్రేమరణ ద్వారా తెలుస్తుంది ప్రార్ధిద్దాం" అంది. నేను మాత్రం ఏమీ మాట్లాడలేకమౌనంగా కనిపెట్టసాగాను.

అనుకోనిరీతిగా ఆ రోజే మా వూరిలో మరొక సంఘంవారు "బైబిలు మిషన్ అధికారిగారైన సెల్వరాజుగారు వస్తున్నారని చెప్పారు. ఆ పాస్టరుగారు వారి సంఘస్తులలో ఎనిమిదిమందికి ఆ రోజే బాప్తీస్మమిచ్చే కార్యక్రమంలో ఉన్నారు. సెల్వరాజుగారు ప్రార్ధనాపూర్వకంగా సిద్ధపడిన గొప్ప విశ్వాసిగా దేవుని ప్రేరేపణను బట్టి మా గ్రామంలో మరొక పురుషుడు ఒక స్త్రీ మరిద్దరికి బాప్తీస్మమివ్వాలని నడిపిస్తున్నారు. ఒక వ్యక్తికి ఏలియా

అని పేరుపెట్టాలి అన్నారు. వెంటనే నేను సిద్ధంగా ఉన్నాను గనుక ముందుకు వచ్చాను. మధిర నుండి వచ్చిన స్త్రీకి, నాకు కూడా బాప్తీస్మమిచ్చి పేరు క్రొత్తగా ఏలియాగా మార్చారు. యిది కేవలము దేవుని చిత్తములో ఆయన ప్రేరణలో నా పట్ల జరిగిన అద్భుతానుభవంకై మనస్సారా స్తుతించి దేవుని ఘనపరిచాము. నేటి దేవుని వెలుగులో రానున్న రోజుల్లో పరలోకవారసులుగా నిలవాలనే నిరీక్షణతో క్రీస్తునామాన్ని విలువైన రక్తాన్ని దాని ప్రభావాన్ని ఆశ్రయించాను. మా వూరి బాప్టిస్టు సంఘానికి కాపరిగారితో సేవచేయుభాగ్యం దేవుడిచ్చారు. నేడు క్రీస్తులో మాకు గల విశ్వాసాన్ని ప్రకటిస్తూ మేమున్న వూరిలో రోజూ చర్చి ఆవరణంలో మైకు పెట్టి ప్రార్థించుట నాకు కర్తవ్యంగా భావిస్తున్నాను. 40 లోపు సభ్యులు ఆరాధనకు చేరి దేవుని ఆరాధిస్తున్నాము.

ఉపవాసకూడికలు క్రమంగా సాగుతున్నాయి. మనము క్రీస్తు అనుచరులముగా ఎదుర్కొనే ప్రతి యుద్ధరంగమూ కత్తిదూసి శత్రువు నెదిరించే ప్రతి సమయము విజయ వంతమే. ఆశీర్వాదకారణమే. మనము ఎత్తే ప్రతిబరువుతోను దానికి తగిన బలమిచ్చేది మన ప్రభువే.

2007 సం॥లో నా మూడవకుమారుడు కుటుంబ సమేతంగా అమెరికాలో నూజెర్సీలో స్థిరపడి మమ్ములను ఆహ్వానించాడు. దేవుని రెక్కల క్రింద ఆశ్రయం కల్గిన మేము మారు మూల పల్లెటూరు నుండి అమెరికా చేరాము. అమెరికా లో న్యూజెర్సీ ప్రాంతంలో ఆంధ్రజనంలో క్రైస్తవులు స్వచ్ఛందంగా రావె చర్చిలో తెలుగు ఆరాధనలో పాల్గొనే భాగ్యాన్ని దేవుడు మాకిచ్చారు. మా సాక్ష్యాలు వినిపించి, మాకు తెలిసిన పాటలుపాడగా క్రైస్తవవిశ్వాసులెంతో ఆనందించారు. వారిలో రూపామైఖెల్ హిందూమతం నుండి క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ఆమెసాక్ష్యాన్ని తెలుగులో వ్రాసిన ఈ తరంలో యేసు సాక్షులు సేకరించిన శ్రీమతి గ్రేస్‌విజయ గారితో పరిచయం కాగా ఆమె మా డాక్టరమ్మ గారైన వసంత గారి చెల్లెలుగా తెలిసి ఆనందించాము.

మా యిద్దరిసాక్ష్యాలు వారు సమీక్షించారు. ప్రభువు మహిమార్థం నా సాక్ష్యము ఉపయోగపడాలని నా ప్రార్థన. ప్రియచదువరీ, నేను నమ్మిన నా ప్రియమైన నమ్మకమైన క్రీస్తు నా బలము, నా గానమై నడిపించుట ఆ ప్రభుని అపారకృప. కులమతాలకతీతమైన క్రీస్తు సాక్షులముగా క్రీస్తు ప్రేమ తెలియని వారికి సువార్తనందింది వారికై ప్రార్థించుట మనకర్తవ్యము శోధనలు మన చుట్టువచ్చినా సైతాను అంబులెన్ని తగిలినా, యేసురాజుముందుగా ధ్వజముపట్టి నడువగా సాధనంబెవరు నీవు నేనేగా! మనమంతా యేసుతో ఠీవిగా సాగిపోవాలని ఆ దేవుని ప్రార్థిస్తూ మీ సోదరుడు **ఏలియా.**







# రక్షణ, స్వస్థత నిచ్చిన రక్షకుడు నా క్రీస్తు ఎస్తేరు (పుల్లమ్మ)

2 కొరింధి 2:12. మా ద్వారా ప్రతిస్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనపరచుచు ఆయనయందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సాహముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రములు.

క్రీస్తును గూర్చి తెలియని హిందూ స్త్రీగా నా జీవితమంతా ఖమ్మం జిల్లాలో భీమవరమనే చిన్న గ్రామంలో గడిచింది. నా అసలుపేరు"పుల్లమ్మ" నా భర్తగారి పేరు "రోశయ్యగారు. క్రీస్తును నమ్మిన తర్వాత నా పేరు "ఎస్తేరుగా" నా భర్తపేరు "ఏలియాగా" మారింది.

నాకు పూజలు చేయుట యిష్టంగా ఉండేది. క్రీస్తునుగూర్చి ఎవరైనా యింటింటికి వచ్చి బోధించే బోధకులను తక్కువ కులములోని వారిగా భావించేవారము. పాడిపంటల సమృద్ధితో నలుగురి సంతానంలో ముగ్గురు వంశోద్ధారకులను మగపిల్లలు, ఒక ఆడపిల్ల కల్గి ఆనందంగా సాగిపోవు సంసార జీవితాన్ని గడిపాము. నా జీవితంలో గణనీయమైన మలుపు తిరిగిన నా అనారోగ్యం కారణమే. అది 1978 సం॥ము మార్చి 12వ తేదీ బిడ్డలు పుట్టకుండా ట్యూబెక్టమీ ఆపరేషను చేయించుకోదలచాను. మధిరలో ఆపరేషన్ క్లిష్టమైనదిగా డాక్టరు వసంతమ్మ గారు తెల్పారు. మధిర చేరాము. అరగంటలో జరుగవలసిన ఆపరేషను 2 గంటలు పట్టింది. నా భర్తను పిలిచి డాక్టరమ్మగారు జాగ్రత్తలు తెలిపారు.

"పుల్లమ్మగారు కుట్లు చాలా బలహీనంగా ఉన్నాయి. ఒంటరిగా బలపడాలి. మందులేవాడాలి. తిరిగి ఆపరేషను ప్రమాదము. వేరే డాక్టర్లను సంప్రదించితే మీ యిష్టము." అన్నారు. అన్నిజాగ్రత్తలు తీసికొన్నాను. బలహీనతనుండి కోలుకోలేకపోయాను. సమీపంలో గంపల గూడెంలో డాక్టర్లను సంప్రతించగా ఆపరేషన్ కావాలన్నారు. వివిద డాక్టర్లతో

విజయవాడ "సీతరత్నమ్మ" గారు పరీక్షించి డాక్టరు వసంతమ్మ గారి వైద్యం తిరుగులేనిది. ఆమెనే సంప్రదించమన్నారు. అప్పటికే గర్భసంచి సంబంధించిన ఒక విధమైన రక్తస్రావరోగం బాధించసాగింది. చివరకు డాక్టరమ్మగారు "మీకు అనుమానం రాకుండా వేరే డాక్టర్లను సంప్రదించమన్నారండీ. మందులే మీకు అత్యవసర వైద్యం అన్నారు. అనుభవంలో మన శ్రమలే మనకు గొప్ప అవకాశాలు. చాలా సార్లు వాటిని ఆటంకాలుగా భావిస్తాము. ఇకపై మనకొచ్చే యిబ్బందులన్నీ దేవుడు మన ప్రేమను మనపట్ల కనపరచడానికి ఎన్నుకున్న మార్గాలని గుర్తించి ఆయన సన్నిధిని ఆ కష్టకాలంలో మనము వెదకినట్లయితే మన జీవితమంతా విశ్రాంతి, ప్రోత్సాహం, సమృద్ధిగా శక్తితోనిండి వుంటుంది. ప్రతి కారుమేఘమూ ఇంద్రధనస్సు అయిపోతుంది. ప్రతి పర్వతమూ మన స్వర్గారోహణకు దారితీస్తుంది. యీ సత్యాలు ఎడారిలో సెలయేర్లు అనే పుస్తకంలో ఒక భక్తురాలి భావాలు. అవి సరిగ్గా నా జీవితానికి సరిపోయాయి. ఇక నా బాధలో వున్న రోజుల్లో యింటింటికి వచ్చి ప్రార్ధన చేసే స్త్రీ, మాణిక్యమ్మతో పరిచయంకల్గింది. ఆమె 70 సం॥ల వయస్సులో దేవుని సేవకై అంకితం చేసుకుంది. సువార్తను బోధించు వారి పాదములు అతిసుందరంగా ఉంటాయనే మాటసత్యము. నా కొరకై కొన్ని వారాలు క్రమంతప్పక క్రీస్తు సువార్త వివరించి, ప్రార్ధించేది. ఆమె చెప్పే మాటలు నాకిష్టంగా ఉండేది. అమ్మా నేను నమ్మిన దేవుడు. చెప్పిరమ్మన్నాడు నాతో, చెప్పిపోతున్నాను మీతో" అనేది. దైవ భక్తులు యింటి గడపత్రొక్కితే దేవుడు దీవెనలు నిండుగా కుమ్మరిస్తాడమ్మా అనేది.

**ఆమె సందేశంలో వివరాలు:**

ప్రార్ధనలో విశ్వాసముంచే స్త్రీలు కావాలి. ఈనాడు అతి గొప్ప ప్రార్ధనాపరుల ప్రార్ధన విశిష్టమైన ప్రక్రియ. దేవుని తెలుసుకున్న స్త్రీ యింటిలో ఉంటే యితరులను ముందుకు నడిపించే శక్తి దేవుడిస్తారు. సరిగ్గా క్రీస్తులో ఎవరైనా స్థిరపడితే ప్రజ్వరిల్లి ప్రయోజకులవుతారు.

బైబిల్ అసాధారణ గ్రంథము. రక్షణ నూతన జీవితాన్ని, ఉజ్జీవాన్నిస్తుంది. మన పాపాలు బలహీనతలు దేవుని ముందు ఒప్పుకుంటే, రక్తము చిందించి, ప్రాణమిచ్చి ప్రేమించిన క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరిస్తే మన పాపరోగాలతోపాటు శరీరరోగాలు తీసివేస్తారమ్మా, పుల్లమ్మా, దేవుని నమ్ముకో. అని ప్రాధేయపడింది. ఆమె మాటలు నమ్మాను. అలాగే ప్రార్ధించాను. పరమాద్భుతం. త్వరలోనే నా గర్భసంచిలో రోగం మటుమాయమయింది. మందులు ముట్టలేదు. చాటు మాటుగా ప్రార్ధనా మందిరంలో ప్రార్ధనలు, దైవవాక్య బోధలలో బలపడ్డాను. భర్త రోశయ్య గారు బహు రోషముగల కోపిష్టి. విగ్రహారాధన మాని క్రీస్తును నమ్మి క్రైస్తవుల మతం అవలంబించినందుకు నన్ను తిట్టి బాధించగలరనే భయంతో జీవించాను.





రక్షణానుభవాన్ని పొందాను. నా ఆనందాన్ని లోలోపలే దాచుకున్నాను. బైబిలు పఠనం ప్రార్ధన నా ప్రథమ కర్తవ్యంగా భావించాను. కృతజ్ఞతతో దేవుని సేవించసాగాను. లూకా 9:62 నాగటిమీద చేయివేసి వెనుకతట్టు చూచేవాడు దేవుని రాజ్యానికి అర్హుడు కాదు. క్రీస్తును నమ్మి వెంబడించే విశ్వాసికి జీవితంలో ఒక గురి, నిత్యజీవం కొరకు తపన తప్పదు. "అమ్మా, పుల్లమ్మా, భయపడవద్దు. స్థిరంగా నిలబడు. వెనక్కు విగ్రహాలజోలికి పోవద్దు. మన స్వకీయులు, సన్నిహితులు ఈ క్రొత్త నమ్మికను బట్టి నోటి మాటలచే బాధించి కష్టాలపాలు చేస్తే, అది దేవుడే చూచుకుంటాడు. ఆ క్రీస్తు కొరకు నిందలు భరించే ఓర్పు కేవలము ఆ క్రీస్తుపట్ల ప్రేమకు గుర్తు. నీవు భరించే భయాలు బాధలకు ఆ దేవుడు ఏమేలు చేయకుండా వదలడు. నీకు తోడుగా యుగాంతమువరకు చేయిపట్టి నడిపిస్తానన్న వాగ్ధానము బైబిలులో ఉంది. నీ భక్తితో నీ భర్తను మార్చుకొందువేమో! ప్రార్ధించు. "ఈ మాటల ద్వారా సాటి విశ్వాసులు ధైర్యమిచ్చారు.

**క్రీస్తు స్వరం విన్న అనుభవాలు :**

నహూము 1:3 యెహోవా తుఫానులో సుడిగాలిలోనుండి వచ్చువాడు. ఒకరోజు నేను ప్రార్ధించు సమయంలో క్రీస్తు ఆ స్వరాన్ని విన్నాను. కొన్నిసార్లు నిద్రించే సమయాల్లో దర్శనాలు కలలు రావడంవల్ల ప్రభువు ఆదరణపొందేదాన్ని "చింత నాపై యుంచండి నేను మీతోనే ఉంటాను" ఫిలిప్పి 4:6 వాక్యము ద్వారా కూడా ఆత్మీయ బలంపొందసాగాను. ఒకసారి విలువైన మా గేదెలు తప్పిపోయాయి. మా పొలములో మోకరించి హన్నావలె హృదయాన్ని క్రుమ్మరించి కన్నీటితో విశ్వాసంతో ప్రార్ధించాను. "ప్రభువా, ఎప్పటికీ నిన్నే నమ్ముకుంటాను. నీకు సాక్షిగా ఉంటాను నీవు నాకీసమస్యలో జవాబిస్తేనే గానీ అన్నం ముట్టను అంటూ, యాకోబు బేతేలువద్ద పెనుగులాడి ప్రార్ధించినట్లుగా మొఱ్ఱపెట్టగా దేవుని స్వరం జవాబిచ్చింది.

ఆది.32:26 "భయపడకమ్మా, నీకేమి పర్వాలేదు. గేదెలు తప్పక దొరుకుతాయి" అనే స్వరము విన్నాను. ప్రభువు చల్లని మెల్లని స్వరం నా ఆధ్యాత్మిక తపన తీర్చి నా సమస్యకు ఆరోజే జవాబు దొరికింది. సజీవుడైన నా క్రీస్తు గేదెలు దొరుకునట్లు సహాయంచేసారు. నా రక్షణానుభవం స్థిరమైనదని తలంచి పాస్టర్‌గారు నాకు బాప్తీస్మముకై సిద్ధపర్చగా నేను ముంచుట ద్వారా బాప్తీస్మానుభవంపొంది జీవాహారమైన రొట్టెద్రాక్షరసం సేవించడం ఆరంభించి, క్రీస్తుప్రేమలో నడుస్తున్నాను. నా భర్త రక్షణ గూర్చి భారంతో ప్రార్ధించసాగాను. గతంలో ప్రార్ధనలకు చాటుగా వెళ్ళినప్పుడు ఆలస్యమునకు కారణమడుగగా, ముత్తయ్య గారింటికి క్రొత్త వైద్యుడొచ్చాడట వెళ్ళానని మరొక రోజూ చెప్పసాగాను. ఒకరోజునన్ను వెంబడించి వచ్చి ముత్తయ్య గారిల్లు చేరి వివరాలు

సేకరించసాగారు. "పందిరిక్రింద క్రీస్తు బోధలు చెప్తున్నారు. ప్రార్ధనకు వెళ్ళింది పుల్లమ్మ" అని చెప్పారు. నా భర్త కోపోద్రేకాలు గమనించిన వెంకారెడ్డిగారి భార్య బాబాయి గారు కాస్త ఆగండి, అంటూ గారెలు పెట్టి కాస్త నెమ్మది చెందగానే పుల్లమ్మ పిన్ని చాలా మంచిది. బంగారు తల్లి ఏ దేవుడైనా ఒక్కటేకదా! ఈ దేవుడిని నమ్మాక మందులువాడడం మాని వేసానని నాతో చెప్పింది." అని ఆ మా ఊరిపెద్దగా నా భర్తను గౌరవించి ఆ స్థానిక సంఘంలో దేవాలయం నిర్మించాలని తిరువూరులో పెద్దలను సంప్రతించు భారము పెట్టారు.

చాలా సమర్ధవంతంగా చర్చి నిర్మాణంలో సహకరించారు. క్రీస్తు ప్రేమ తెలియకుండానే చర్చికి సహాయపడ్డారు. యిది దేవుని పనిగా దేవుని ఘనపర్చాను.

**నా భర్త రక్షణ, దర్శనము :**

ఎన్నోసార్లు గుడికి రమ్మని పాస్టరుగారు పెద్దలు వస్తున్నారు రమ్మని చెప్తేరాని నా భర్త నన్ను వేదించుట తగ్గించిన తర్వాత ఒకరోజు దర్శనము కల్గింది. పాస్టరుగారు ఆలయానికి రమ్మని నా భర్తను ఆహ్వానించగా "వస్తానులెండి అన్నారు. ఒక బాబు తెల్లని అంగీ ధరించి వచ్చి "అయ్యా ప్రార్ధనామందిరానికి వస్తానన్నారు. రారేమి?" అని అడిగాడు. నీవవడివిరా? అని బెదిరించారట మానాన్న గారిరూపంలో వచ్చి "బాబూ, ప్రార్ధనకురా"అన్నారట మూడవ సారి చిన్న బాబు వచ్చి కొరడాతో రెండుసార్లు బలంగా కొట్టి ప్రార్ధనకు రారా? అన్నాడంట వెంటనే భయంతో కరెంటుషాకని భ్రమపడిన భర్త ఆయనకు తెలియకుండానే ఆలయానికి నా భర్త ప్రవేశించారు. మొదటిసారి ప్రార్ధనామందిరంలో ఆరాధనా సంగీతాలు, వాక్యపరిచర్యలో పాల్గొన్నారు. ప్రత్యేక ఆసక్తితో లేదా ఆ పిల్లవాడు మళ్ళీ కొడ్తాడన్న భయంతో వరుసగా 12 రోజులు వాక్యాన్ని విని స్పష్టంగా క్రీస్తును వెంబడించదలచారు. నేను బాప్తీస్మమిచ్చిన సంఘంలో యిద్దరము 1980లో నేను పొందిన బాప్తీస్మం తర్వాత 15 సం॥లు నాభర్తకు బాప్తీస్మ అనుభవం దర్శనం ద్వారా చూపించారు. అద్భుతంగా ప్రక్క సంఘంలో బైబిలు మిషను వారికి ఎనిమిదిమంది బాప్తీసమ్మ క్రమంలో యిద్దరు వ్యక్తులను చేర్చాలని సెల్వరాజు గారిని ప్రభువు తెలియజేసి, ఏలియా నామకరణం చేయాలని ప్రేరేపింపబడి నా భర్తను క్రీస్తుకు సాక్షిగా నిలబెట్టారు. నేడు నా భర్త స్థానిక బాప్టిస్టు సంఘానికి పాస్టర్ గారితో ఉంటూ రోజూ సాయంత్రం మైకులో పాటలు పాడి అవసరమైన ఆత్మీయ సలహాలిస్తూ క్రీస్తుతో సాగిపోతున్నారు.

నేను, నా భర్త ప్రతిచోట సాక్షిగా నిలిపి 2007 సం॥లో నా కుమారుడు అమెరికాలో ఇంజనీరుగా స్థిరపడి మమ్ములను ఆహ్వానించారు. పల్లెటూరు నివాసులకు అమెరికాలో ఆంధ్రుల మధ్య ఆప్యాయత నందుకొనే దివ్య దీవెననిచ్చారు. ప్రభువు న్యూజెర్సీ ప్రాంతపు రావే చర్చి తెలుగు వారు మా సాక్ష్యాలు మా పాటలు విని ఎంతో అభినందించు దేవుని



58 Grace Vijaya 5

స్తుతించారు. వారిలో రూపమైఖేల్ గారు హిందూమతం నుండి ప్రభువును నమ్మినవారు గ్రేస్ విజయగారిని పరియము చేసారు. ఆమె డాక్టర్ వసంతమ్మ గారి చెల్లెలు గారని తెలిసి, వారి ఈతరం సాక్షుల పుస్తకాలు చదివి ఆనందించాము. మా సాక్ష్యాలు వారే సేకరించారు. అనేక విగ్రహారాధికులను ప్రభువు ప్రేమతో పిలిచి, నరకాన్నుండి విమోచించి తన పరలోక రాజ్యంలో చేరుధన్యత నిస్తున్నారు. ఎన్నికలేని నన్ను నా భర్తను రక్షించిన రక్షకుడు నా క్రీస్తు.

మనమంతా క్రీస్తు రక్త బంధువులమే. కులమతాల తేడాలు క్రీస్తులో లేవు. యెషయా 41:14 పురుగువంటి యాకోబు, స్వల్ప జనమగు ఇశ్రాయేలు భయపడకు, పదునుగల ఆయుధాలుగా రూపొందించు క్రీస్తు సర్వశక్తిమంతుడు. దేవునికే స్తుతి మహిమ. దేవుని మాట "నన్ను అనుసరించగా, నేను నిన్ను సరిచేస్తాను. నీవు సాధించలేని దానిని నీకిస్తాను."

ప్రేమ, నిరీక్షణ, పరిశుద్ధతతో నింపుతాను. నా రూపానికి నిన్ను మారుస్తాను. నన్ను నా భర్తను దేవుడు తన స్వకీయ జనాంగంలో చేర్చుకొన్నారు. చదువరీ, మీరీసాక్ష్యం చదివి మాకొరకు మా కుటుంబం కొరకు ప్రార్ధించమనవి.

ఇట్లు మీ సోదరి ఎస్తేరు.

# నన్ను వెదకిరక్షించిన క్రీస్తు నాకు ఆశ్రయము కేడెము.

By, Mrs. Rao U.S.A

సామెతలు 30:5 దేవుని మాటలన్నియు పుటముపెట్టినవే.

ఆయనను ఆశ్రయించు వారికి ఆయన కేడెము. నేను తెనాలి ప్రాంతంలో నా బాల్యాన్ని గడిపాడు. ఆ సమీపప్రాంతమైన గుంటూరులో ప్రముఖ క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసము చాలా విలువైనదని ఎంచి, హిందువుగానే స్టాలుగరల్స్ హైస్కూల్‌లో హాస్టలువసతి ఉందని నా తల్లి దండ్రులు నన్ను చేర్చారు.

చరిత్రలో పేరు వ్రాయబడుట కంటే సంవత్సరాల తరబడి క్రీస్తు విశ్వాసులు క్రీస్తుననుసరించు క్రైస్తవ సంస్థలద్వారా క్రీస్తును అనేకులకు పరిచయం చేయుటయేకాక వారి నమ్మకమైన సాక్షి జీవితాలు సువార్తగా అందిస్తున్నారు. నేనుకూడా ఆ స్కూలులో జరిగే బైబిలు తరగతులలో బోధలలో, ప్రార్ధన చేయు విధానాలలో ఆసక్తి చూపించేదాన్ని క్రీస్తు జీవితం ఆయన నామము యొక్క శక్తి నాకు సూటిగా తాకింది. ఎన్నో మంచి పాటలు పాడేవారు. క్రీస్తును కీర్తించి ఘనపరిచి ఆరాధించేవారు. ఆయన నామం శాశ్వతమైనది, ఆయనకు భయపడాలి, పాపంలేని క్రీస్తునామంలో రక్షణ ఉందని, అన్ని నామములకన్నా పైనామము కనికరంగల శ్రేష్టమైన నామములను ధ్యానించి క్రీస్తు రక్షణను స్వీకరించి బాప్తీస్మ అనుభవం కోరుకున్నాను. నాలోని వింత మార్పును నా తల్లిదండ్రులు గమనించి, “అమ్మా, మన సాంప్రదాయాలకు విరుద్ధంగా ఏమీ చేయకు, ఆడవారికి వివాహసమస్య చాలా క్లిష్టమైనది. నమ్మకంగా ఉండు బాప్తీస్మం మాత్రం తీసికోవద్దు అని హెచ్చరించారు.

నాదినచర్య ప్రార్ధనతో ఆరంభించి స్థానిక లూథరన్ చర్చి ఆరాధనలో పాల్గోనేదాన్ని.

కాలేజి చదువునకవకాశం లేక నర్సింగ్ విద్యను చేపట్టాను. ఆ ప్రాంతంలో తగిన సహవాసం లేక అనుకూల పరిస్థితులు కానరాక తిరిగి నులివెచ్చని ఆత్మీయ స్థితికి దిగజారిపోయాను. 1960 సంవత్సరంలో రావుగారితో నా వివాహం జరిగింది. యిద్దరు సంతానం కల్గగా నా రెండవ పాప చనిపోయింది. నాకు ఉద్యోగం హైదరాబాదులో దొరికింది. జీవితం సామాన్యంగా గడుపసాగాను. దైవచింతనకు దూరమయ్యాను. నా స్నేహితురాలి సోదరి చికాగో నర్స్‌లకు ఆ రోజుల్లో అవకాశాలున్నాయని ప్రోత్సహించారు. నేనసలే పిరికిగా ఉండేదాన్ని అమెరికా జీవితం గూర్చి కలలోకూడా తలంచలేదు.

మనుష్యులు కృప ఆశీర్వాదాలనే పంటను పచ్చగా ఉన్నప్పుడే కోసుకోవాలని చూస్తారు. దేవుడయితే పరిపక్వమయ్యే దాకా వేచియుంటాడు.





యెషయా 30:18 కావున మీయందు దయచూపవలెనని యెహోవా ఆలస్యము చేయుచున్నాడు. మిమ్ములను కరుణింపవలెనని ఆయన నిలబడియున్నాడు. ఆయన నిమిత్తము కనిపెట్టుకొనువారు ధన్యులు. ఒకరోజు చికాగోలో పనిచేస్తున్న సోదరి తండ్రి నా భర్త రావుగార్ని కలిసి, “మీ భార్యను అమెరికా పంపండి. కొన్ని సంవత్సరాలుండి యిష్టంలేకపోతే తిరిగి రావచ్చు. కనీసం రెండు సంవత్సరాలు పనిచేయనీయండి” అంటూ ప్రోత్సహించారు. నేనిక కాదనలేక, సరే చూద్దాం లెండి అన్నాను. వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. నేను మాత్రం అపనమ్మకంతో, నాకెలా వస్తుందిలే అని సరిపెట్టుకున్నాను.

ప్రభువు నాకుటుంబాన్ని సందించారు. నేను గతంలో చేసిన ప్రార్ధనలు నన్ను వెంటాడి నాలో గొప్ప ఆశీర్వాదాన్ని నింపడానికి అనేక వ్యూహాల్ని దేవుడే నియమించారని నేడు గ్రహించి నిండు మనస్సుతో స్తుతిస్తాను. జగదుత్పత్తి వేయబడకముందే దేవుని కృపకు పాత్రురాల్ని కాగల్గే ధన్యత నిచ్చారు. గొప్ప భక్తుడైన భక్తసింగ్ గారి అనుచరుడైన విశ్వాసి సుందరపాదాలు సువార్తను మోస్తూ మా యిల్లు, నా భర్త హృదయాన్ని తెరిచే మహా భాగ్యం కల్గింది. నా భర్తకు క్రీస్తు బోధలు నచ్చాయి. విగ్రహారాధన తగ్గుముఖం పట్టింది. నర్స్ కోర్స్ చదివిన వారు అమెరికాలో ఉద్యోగానికి అర్హులు కాగల్గితే టెంపిల్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన ఒక పరీక్షవ్రాయాలి. అది ఇండియాలో నిర్వహిస్తారు. నా భర్త ప్రోత్సాహంతో ఆ పరీక్ష వ్రాసాను.

నా భర్త ప్రవచించినట్లుగా స్పష్టంగా చెప్పారు. “నీవు తప్పక పాస్ అవుతావు” అమెరికా నుండి ఉద్యోగాహ్వానం వచ్చింది. ప్రార్ధనలకు ఫలితమని నా భర్త దేవుని విశ్వాసిగా మారినానుభవంతో స్తుతించారు. ఒక్క ఆడపిల్లను వదిలి ఒంటరిగా ఎలా వెళ్ళాలి? అనే భయం ఆవరించింది. నా భర్త సహకారంతో ఏమీ ఆటంకాలు లేకుండా 1970లో అమెరికా ప్రయాణం కొనసాగింది.

ఆ ప్రయాణ సమయంలో నాకు ఎక్స్‌రేలు ఆరోగ్య సంబంధమైన రిపోర్టులు కావాలన్నారు. వాటితోపాటు కొన్ని విగ్రహాలు తెచ్చాను. బైబిల్‌లో రాహేలు దాచుకున్న విగ్రహాలు వారి ప్రగతికి ఆటంకాలైనట్లుగా నా సర్టిఫికెట్లన్నీ పోయాయి. అమెరికా ప్రయాణం బదులు లండను తెచ్చి ఆ రాత్రి ఒక హోటలులో పెట్టి సర్టిఫికెట్లు ఉంటేనే అమెరికా ప్రవేశించగలవని దృఢంగా చెప్పారు.

ఆ రోజు యాకోబు ఏశావును కలసికోబోవునప్పటి భయం ఆంధోళనా అనుభవలె “ప్రభువా, నన్ను దీవించు. నన్ను క్షమించు. నా కదే బేతేలుగా భావించాను. నన్ను కనికరించు. ఈ అయోమయ పరిస్థితిలో నీవే దిక్కు. నీ వాక్యము మరిచాను. నేడు ఆ దీవెనకరమైన సత్యాలను నా ఆత్మకు జ్ఞాపకం తెచ్చి బలపర్చుచున్నావు. విశ్వాసిలో నివాసముండే పరిశుద్ధాత్మ దేవుని వాక్యాన్ని, ప్రభువుతో నా సంబంధాన్ని ఉత్తమమైన నా గమ్యం గూర్చి నేను అర్ధం చేసికొనేలా చేస్తాడనే గట్టి నమ్మిక కల్గింది. ఒకప్పుడు నేను

పరదేశిని ఇప్పుడు ప్రార్థన ద్వారా దేవుని బిడ్డనని 1 కొరింథి 3:22,22 సహితం నన్ను పాటలు పాడేలా చేసింది. ఎందుకనగా ఆ ఉదయమే మరలా పరీక్షపెట్టి పాసయ్యాక వెంటనే అమెరికా పంపారు. దేవునికే స్తుతిమహిమ. అమెరికాలో ప్రవేశించగానే నా స్నేహితురాలు ఆదరించింది. పూర్తిగా లోతైన అనుభవాలేమీ లేవు. పూజలు మాత్రం మానివేసాను. క్రైస్తవ సహవాస క్రమం మంచి క్రైస్తవునిగా స్థిరపరుస్తుందని క్రమేపి గ్రహించాను. సామ్రాజ్ సోదరుడి ప్రసంగాలు, వారి హెచ్చరికలతో నేను పూర్తి విశ్వాసిగా నిలిచాను.

ఒక విశ్వాసికొరకు జరిగించే క్రియలలో నాలుగు దశలుంటాయని తెలిసికొన్నాను. మొదటిగా మనము క్రీస్తులో స్థిరపరచబడ్డాం. ఆత్మద్వారా పవిత్ర పరచబడుట ఆత్మద్వారా క్రొత్తగా జన్మించుట ఆత్మద్వారా బాప్తీస్మానుభవం ఇందులో ఫలాలు ఆత్మనింపుదల ఉంటుందని అర్థమయింది. నా భర్త బిడ్డతో అమెరికాలో స్థిరపరిచారు. ఇండియాలో గొప్ప భక్తుల సహవాసంతో నా భర్తను ఆధ్యాత్మికంగా పదును చేసే సమయంలో అమెరికాలో నన్ను సామాజ్‌గారి సందేశాలద్వారా క్రీస్తు నన్ను వెదకి రక్షించారు. ఒకే సమయంలో యిద్దరినీ ఆత్మీయంగా బలపరిచారు.

హెబ్రీ 13:5 నిన్ను విడువను ఎడబాయనని వాగ్దానం చేసిన క్రీస్తు నా రక్షకుడై, ఆశ్రయదుర్గమై, నా కేడెమై చేయిపట్టి ప్రతిదినము నడిపిస్తున్నారు. తప్పిపోయిన గొర్రెలను చేర్చుకున్నట్లు నన్ను తిరిగి ఆయన మందలోకి చేర్చుకొన్నారు. నా భర్త నేను యిద్దరము బాప్తీస్మం తీసికోవడానికి అమెరికాలో సిద్ధమయ్యాము.

1974 లో కుటుంబమంతా అమెరికాలో స్థిరపడ్డాము. కాని అనేక మతశాఖలవారి సిద్ధాంతాలన్ని మమ్ములను గలిబిలి చేశాయి. సెవెంత్ డే, లూథరన్, మెథడిస్ట్, బాప్టిస్ట్ సంఘాలు ఆహ్వానించారు.

వింతగా తెలుగువారైన వినోల్యా బేతాళ గారు డాక్టర్ మధులత అనిన్ గారు సెరాక్యుస్‌లో జరిగే భక్తసింగ్ గారి కూటములకు ఆహ్వానించారు. ఇండియాలో భక్తసింగ్ గారి అనుచరులు తెల్లని బట్టలు వేసికొని బొట్టు తీసివేసి కొన్ని కఠిన నియమాలు పాటించుట తెలుసు అందువల్ల బాప్తీస్మం వీరి విశ్వాసంలో ఉంటే కష్టమని భావించాను. ఏదైనా ప్రభువు చిత్తమును బట్టి మేము ఆసక్తిగా వాక్యం మాత్రమే వినాలని వెళ్ళిన మేము, వారి బోధకు ఆకర్షితులమై ముంచుట ద్వారా బాప్తీస్మం తీసికున్నాము. గతంలో వేరుశాఖలో చిలకరింపు ద్వారా బాప్తీస్మం యిచ్చినా, యీ నమ్మకం మమ్మును స్వేచ్ఛతో ఆరాధించు కృపనిచ్చి దేవుని ఘనపర్చాము.

ఆనాటినుండి యీ నాటివరకు ప్రభువు ప్రేమ మమ్ములను వెన్నంటి దీవెనలతో నింపుతుంది. ఎన్నో అనారోగ్యపరిస్థితుల్లో దేవుడు జవాబిచ్చి స్థిరపరిచారు.

ప్రభువునకు సన్నిహితంగా నుండి, ప్రార్థనా పరులుగా పవిత్ర తండ్రి, పరిశుద్ధాత్ముని



సహకారంతో వివేచన కల్గి దృఢ విశ్వాసంతో ప్రభువు పేరట కార్యాలు ప్రారంభించుట కారంభించాము. సహ స్థానిక విశ్వాసులము నలుగురం కలిసి బేతనీ సహవాసం అనే సంఘ నిర్మాణం బాధ్యత వహించి భక్తసింగ్ గారి వాక్య పద్ధతిలో ఆరాధన ఆరంభించాము. నాలుగు మూల స్థంభాలుగా నిలిచి కొన్ని సంవత్సరాలుగా ఆరాధన క్రమం కుంటుపడకుండా ప్రార్థనలో కాపాడుకుంటున్నాము. యిటీవల రెండు మోకాళ్ళు ఆపరేషన్ జరిగినను తిరిగి కాళ్ళిచ్చి ప్రభువు అద్భుతంగా స్వస్థత నిచ్చారు.

నా భర్త నేను కన్నీటి ప్రార్థనతో నా బిడ్డ ఆత్మీయ స్థితికై ప్రార్థించగా, ఆమె డాక్టరుగా ఆమె కుటుంబంతో నమ్మకంగా ప్రభుని స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు సాక్ష్యం ద్వారా ప్రభువును మహిమపర్చుట చూచి దేవుని నిండు మనస్సుతో స్తుతిస్తున్నాము. గతంలో నా హిందూ ఆచారంతో బొట్టుపెట్టుకొనుట నాకు యిష్టంగా ఉండేది. భర్త లేనివారే బొట్టు లేనివారుగా భావించేదాన్ని. బొట్టుతో చర్చిలో ఆరాధించుట చూచి పాస్టర్‌గారు దుఃఖపడి ఎలాగైనా హెచ్చరించాలని మరలా నొచ్చుకుంటానని ఉపేక్షించారు. అయితే ఒక రోజు పరిశుద్ధాత్ముడు నాకు అవగాహన కల్గించారు. ప్రతీసారి, బొట్టు గూర్చి ఎవరో ఒకరు అడుగుతూ వుండేవారు. నేను ఎప్పుడూ ఏదో సంజాయిషీ చెప్పేదాన్ని. ఒకసారి ప్రభువు మెల్లని స్వరం నన్ను తాకింది. “నీవు చేస్తున్నది హిందూ ఆచారము ప్రతిసారి సవివరంగా సంజాయిషీ యివ్వడం అవసరమా”?

సరే ఎందుకు పెట్టుకోవాలీ బొట్టు. అంటూ పూర్తిగా మానివేసాను. క్రైస్తవ విశ్వాసులంతా, పాస్టరు గారితో సహా అందరూ ఎంతో ఆనందించారు. క్రీస్తును నమ్మినందుకు శ్రమలు రావని కాదు. లోకంలో మీకు శ్రమకల్గును అని వాక్యంలో ఉంది. రోమా 8:38 కానీ మరణమైన హింసఅయినా ఏదీ క్రీస్తుప్రేమనుండి వేరుచేయలేదని మా నిండు విశ్వాసం. దేవుని చిత్తం కనుగొని ఆయనపై ఆనుకొని జీవించే ఆనంద క్రైస్తవ యాత్ర ఎంతో విలువైనదిగా మేము ఎంచుచున్నాము. బైబిలు చరిత్రలో కథలు నన్నాకర్షించేవి. హాగరు, ఆమె అత్యవసరతను క్రీస్తు తీర్చాడు. లేయా, అందం లేకపోయినా అంతరంగములో స్తుతించే భావం మానవ జాతికే ఆశీర్వాదాన్ని తెచ్చింది. రూతు అన్యస్త్రీ నీ దేవుడే నా దేవుడు కావాలని ఆశించి దీవెనలను పొందింది. షీబారాణి సొలమోను జ్ఞానం గూర్చి విన్నది. కాని స్వయంగా చూచినదానిని బట్టి మరింతగా దేవుని స్తుతించి ఆరాధించింది. విగ్రహారాధనలో రాజీపడి జీవించే మమ్ములను క్రీస్తు వెదకి రక్షించి, రక్షణ కేడెము నా కందించి అక్షయముగ తన పక్షము జేర్చిన యెహోవాయే నా బలము యథార్థమైనది నీ నామము పరిపూర్ణమైనది నీ నామముకు నీకే స్తుతి ఆరాధన ఘనత చెల్లును గాక! “ప్రేమించి నన్ను వెదకితివి. ప్రీతితో నన్ను రక్షించితివి. పరిశుద్ధ జీవితం జీవించుటకై పాపిని నన్ను రక్షించావు హల్లెలూయ. ఆమెన్!

ఇట్లు, శ్రీమతి రావ్, అమెరికా.

# నాకు నిరీక్షణ కల్గించిన నమ్మకమైన ప్రభువు

Dr. Surya U.S.A



నేనెవర్ని?

క్రీస్తు రక్షించిన నూతన వ్యక్తిని గుర్తించి నూతన జీవితంలో నూతనానుభవాలతో నూతన మార్గంలో క్రీస్తు హస్తాన్నందుకొని సాగిపోవు సామాన్యవ్యక్తిని.

నా పేరు సూర్య. మధ్య తరగతి కుటుంబంలో మా తల్లి దండ్రులు ఆరు మంది సంతానంతో మొదటి పుత్రిక గా జన్మించాను. జేష్టపుత్రికగా మాతృత్వం మొదటిగా అనుభవంలోకిరాగా, అపురూప ప్రేమ లందుకున్నాను. నా తల్లి నేను పుట్టగానే నన్ను వైద్యవృత్తి చేపట్టి ప్రముఖ డాక్టర్ కావాలని వినయంలో ప్రార్ధించింది. ప్రభువు దయ, కృప నన్ను వెన్నంటి ఉండేది.

బాల్యంలో నా (10) పదవ యేట బావిలో పడిపోయాను. ఆ ప్రమాదం నుండి రక్షింపబడ్డాను. బంధువుల ప్రేమ సరియైనది కాక అసూయవల్ల మానవసికంగా గాయపడి దూరంగా పట్టణంలో విద్యాభ్యాసం గావించాను.

దేవుని అద్భుత దయతో వర్ధిల్లి, కాలేజీ చదువు ఆరంభించాను. ప్రార్ధనాత్మగల తల్లి దండ్రుల పెంపకముతోపాటు మంచి భక్తిగల సహవాసం ప్రభావంతో రక్షణ గూర్చి ఆసక్తిగల్గి దేవుని వాక్యాన్ని శ్రద్ధతో వినేదాన్ని

కీర్తనలు 40:1 యెహోవా కొరకు సహనముతో కనిపెట్టుకుంటిని. ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను. యుక్త వయస్సులోనే క్రీస్తు బోధలు, ఆయన నా కొరకు సిలువ మరణము పొంది తిరిగిలేచి సజీవునిగా పరిశుద్ధ రూపంలో ఆదరించుట విలువైన అనుభవంగా భావించాను.

కీర్తనలు 125:1 యెహోవాయందు నమ్మిక యుంచువారు కదలక నిత్యము నిలుచు సీయోను కొండవలె నుందురు. స్థిర విశ్వాసిగా నా తల్లి ఆశయం మేరకు ప్రార్ధించి కనిపెట్టగా డాక్టర్ సీటు లభించింది. విద్యాభ్యాస సమయంలో రెండవ సంవత్సరం డాక్టర్ చదివే సమయంలో నన్ను అభిమానించి ప్రేమించే వ్యక్తి ప్రభువు విశ్వాసి కాగా తల్లిదండ్రులకు వ్యతిరేకముగా కోర్సు మధ్యలో వివాహానుభవాన్ని పొందాను. యీ విషయంలో నా ప్రార్ధన నన్ను నిలబెట్టింది. క్రీస్తు నన్ను చేయి విడువలేదు. నా పొరపాటు క్రీస్తు వద్ద, తల్లి దండ్రుల





వద్ద ఒప్పుకొన్నాను.

2 సమూయేలు 17:15 నిన్ను స్థాపించుటకై నేను కొట్టి వేసిన సౌలుకు నా కృప దూరమైనట్లు అతనికి నా కృప దూరముచేయును అనెను. దేవుని కృపను బట్టి 1963 లో డాక్టరు కోర్సు పూర్తి చేసి కోగల్గాను. క్రీస్తు నాతో వాక్యము ద్వారా మాట్లాడుట ఎంతో ఆనందాన్ని శాంతిని కల్గించేది.

2 సమూయేలు 23:5 నా సంతతి వారు దేవుని దృష్టికి అనుకూలులే కదా! ఆయన నాతో నిత్య నిబంధన చేసియున్నాడు అది నిశ్చయముగా నెరవేర్చును.

కీర్తన 66:20 దేవుడు నా ప్రేమను త్రోసివేయలేదు. నా యొద్దనుండి తన కృపను తొలగింపలేదు. ఆయన సన్నుతించబడునుగాక!

మత్తయి 12:34 హృదయమందు నిండియుండుదానిని బట్టి నోరు మాట్లాడును. ఆశావాదంలో నా దేవుడు నా కొరకు గొప్ప భవిష్యత్తును దాచాడని నోటిలో సాక్ష్యమివ్వడాన్ని బట్టి అమ్మ ప్రార్ధనలను బట్టి నాకు మే 1. 1964 లో డాక్టరుగా పట్టా పొందాను. దానికి ముందు ప్రభువు మా కుటుంబ జీవితాన్ని దీవించి పాల్ అనే ప్రధమ పుత్రుని దయచేసారు. సర్జన్ కాలంలో బిడ్డతల్లిగా కొంతకాలము డిగ్రీకై కనిపెట్టవలసివచ్చినను దేవుడే నాకు మంచి కాపరిగా నుండి నడిపించారు.

కీర్తనలు 23:1 నాకు లేమి లేని జీవితాన్నిచ్చారు. లోకాశలకు దూరంగానే భక్తితో జీవించుటకు దేవుడే కృపనిచ్చారు.

సామెతలు 8:17 నన్ను ప్రేమించు వారిని నేను ప్రేమించుచున్నాను. నన్ను జాగ్రత్తగా వెదకువారు నన్ను కనుగొందురు. ఐశ్వర్య ఘనతలు, స్థిరమైన కలిమియు నీతియు నా యొద్దనున్నవి. మేలిమి బంగారంకంటెను అపరంజికంటెను నా వలన కలుగు ఫలము మంచిది. వైద్య వృత్తిలో రాణించు భాగ్యమిచ్చిన ప్రభువు కొన్ని సంవత్సరాల క్రితం, ఫిలదెల్ఫియాలో భక్తసింగ్‌గారి బోధలానుసారం వారి పద్ధతులలో ఆరాధనక్రమాన్ని జరిగించు బేతనీ ఫెలోషిప్ ఆలయాన్ని స్వతంత్రించుటలో ప్రముఖ పాత్రవహించాను. ఆ సహవాసానికి పాస్టరుగారు నా భర్త గణనీయమైన సేవలందించారు. అనేకులు తెలుగు వారు భక్తితో దేవుని ఆరాధించు భాగ్యం నేటికి కల్గుటకు ఆయన కృపయే ఆధారము 1976 మే 16వ తేదీన బాబు పుట్టిన 12 సంవత్సరాలతర్వాత అద్భుతరీతిగా మరొక పాపను పొందాము. ఆమెకు దేవుని దయగల ఉచిత కృప అనే అర్ధమిచ్చు రీతిగా వేనియా అని పేరు పెట్టాము. యిద్దరు బిడ్డలు పుట్టాక ఫిలదెల్ఫియాలో డాక్టరుగా రెసిడెన్సి పూర్తిచేసాను. గొప్ప వాగ్ధానాన్నిచ్చారు. ఫిలదెల్ఫియా చేరిన తర్వాత బెతేనీ సహవాసాన్నిచ్చారు.

యెషయా 41:10 వాక్యమే శరీరధారిగా నాతో సంధించింది. నేను నీతో చెప్పియున్నాను, నీకు తోడైయున్నాను. దిగులుపడకుము. నేను నిన్ను బలపరతును. నీకు సహాయము చేయువాడను నేనే. నీతియను దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందును. ఉద్యోగ

# సజీవునిగా మాట్లాడు ప్రభువు నా రక్షకుడు

శ్రీమతి. చంద్రావతి



నేను ఉయ్యూరులో నివసిస్తున్నాను. నా పేరు చంద్రావతి. హిందూ ఆచారాలు విపరీతంగా అవలంబించే కుటుంబంలో అందరి కంటే అధికంగా పూజలు చేసేదాన్ని. నవరాత్రులు, నోములు, ఉపవాసాలు జరిగించేవారము. ఉయ్యూరులో దేవాలయ పూజారికి కోడలినయ్యాను. నా భర్త బాబురావు గారు. నాకు పూజల ప్రీతివల్ల పూనకాలు వచ్చేవి. దసరా సమయాల్లో డప్పులమోతలు వినబడినప్పుడు నా స్థితి మారిపోయేది. పరుగు పరుగున ఆ సంబరాల్లో గంతులు వేసేదాన్ని. నా అర్చన స్థానము పెద్ద నాంచారయ్య దేవాలయం. మా మామగారు సైతాను శక్తుల ప్రభావముచే శకునాలు, జ్యోతిష్కాలు, జాతకాలు చూసి చెప్పేవారు. సంబరాలు చేసే వారము. నేను గర్భవతిగా నున్న సమయాల్లో కూడా వేడి పాయసం కుండ తలమీద పెట్టుకొని బ్యాలెన్సు చేస్తూ గంతులు వేస్తూ నడిచేదాన్ని. పాములాగా ప్రాకుతూ గుడిలో తిరిగేదాన్ని. నిప్పుల గుండంలో దేవత విగ్రహాన్ని మోసుకొని నడిచేదాన్ని. నాకు ఇద్దరు సంతానము. పెద్ద ఆపరేషన్ ద్వారా ప్రసూతి కల్గింది. ఒకసారి నా కుమారునికి చెవి తెగింది. మా అమ్మగారు అదే గుడిలో మ్రొక్కుకున్నారు. ప్రతి జాతర సమయంలో సంబరాల్లో ఒక ప్రప్రథ రాత్రి దేవాలయ ప్రాంగణాల్లోనే జాగరణ చేసేవారము. ఆ తర్వాత నా అరోగ్యం క్షీణించ సాగింది. నిజ దేవుని తెలుసుకోలేక జీవగ్రంథంలోగల విలువైన సత్యాలు గ్రహించలేని వారిగా జీవించాము.

కీర్తనలు 115:4-8 అన్యుల విగ్రహములు వెండి బంగారువి

అవి మనుష్యుల చేతిపనులు, వాటికి నోరుండియు పలుకవు
కన్నులుండియు చూడవు, చెవులుండియు వినవు.
ముక్కులుండియు వాసన చూడవు, చేతులుండియు ముట్టుకొనవు
పాదములుండియు నడువవు, గొంతుకతో మాటలాడవు.

వాటిని చేయువారును, వాటి యందు నమ్మిక యుంచువారందరును వాటివంటివారైయున్నారు. విగ్రహాల వంటివారమైన మాకు దేవుడు వ్యాధుల ద్వారా స్వస్థత నిచ్చి, సజీవునిగా మాట్లాడి ఆదరించి రక్షణ నిచ్చిన కృపగల రక్షకుడు. నాకు కిడ్నీలలో రాళ్ళుతయారయినవి. గర్భసంచి ఆపరేషను చేసి తీసివేసారు. పూర్తి స్వస్థత లేక కిడ్నీస్‌లో నొప్పి నలిచిపోయింది. డాక్టరు రేడియేషన్ చికిత్స ద్వారా కరెంటు పెట్టారు. ఈ శారీరక బాధలన్ని భరించలేక ఆత్మహత్య చేసికోదలిచాను. అదేరాత్రి ఉయ్యూరులో సినిమాహాలు





సమయములో పలు శోధనలు ఎదుర్కున్నాను. నా అధికారి సరియైన ఉద్యోగానికి నన్ను ప్రోత్సహించి క్రొత్త సంస్థకు ప్రవేశార్హత ఉన్ననూ పంపనందున, రెండు నెలలు యింటిలో గడిపాను. ఆ సమయంలో చాలా నిరుత్సాహంతో కృంగిపోయాను.

ఆ రోజుల్లో గొప్ప భక్తుడైన భక్తసింగ్ గారి అమెరికా రాక నన్ను ఉత్తేజపరిచింది. నా కోసం ప్రార్థించి, ఉద్యోగం లభిస్తుందని అభయమిచ్చారు. ఆ నాటి నుండి నేటివరకు దాదాపు పాతిక సంవత్సరాలుగా దేవుడు ఉద్యోగం చేయు ధన్యతనిచ్చి కాపాడుచున్నాడు. నా క్రైస్తవ జీవితంలో నేర్చుకొనిన విలువైన పాఠం చదువరులెల్లరూ గ్రహించాలని నా ఆపేక్ష. మన ప్రభువు నమ్మదగినవాడు. నిరాశతో ఏనాడూ కృంగిపోరాదు. నిరీక్షణను ఏనాడూ విడనాడరాదు.

విలాపవాక్యాలు 3:23

అనుదినము నూతనముగా ఆయనకు వాత్సల్యత పుట్టుచున్నది. నీవు ఎంతైనా నమ్మదగినవాడవు. ఈ నమ్మకమైన నా జీవితాన్ని నడిపించింది. నేనెవర్ని అని ప్రశ్నించుకొనగా జవాబు దైవవాక్యం నుండే స్పష్టంగా లభించింది.

కీర్తనలు 139:14

నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాను. దేవుని సంకల్పంలో జీవించుట ప్రతి విశ్వాసి బాధ్యతగా క్రీస్తుప్రేమను బట్టి అంకితభావంతో క్రీస్తుకు సాక్షిగా ప్రతిచోట ఉండాలనేది నా భావం. ఆయన నామమునకు కృతజ్ఞతలు. పౌలు చెప్పిన రీతిగా నా జీవితయాత్ర ముగింపులో మంచి పోరాటము పోరాడితిని. నా పరుగు తుదముట్టించాను. నా విశ్వాసం కాపాడుకున్నాను. నా కొరకు నీతికిరీటం ఉంచబడింది. ఈ మాట ప్రతి ఒక్కరము చెప్పగల్గిన జీవితాన్ని జీవించుట మన పరమవిధి.

జకర్య 3:6,7

సైన్యములకధిపతియగు యెహోవా సెలవిస్తున్నదేమనగా
“నా మార్గములలో నడుచుచు నేను నీ కప్పగించిన దానిని
భద్రముగా గైకొనినయెడల నీవు నా మందిరము మీద అధికారివై
నా ఆవరణములను కాపాడువాడవగుదువు ఇక్కడ నిలువబడు వారికి
కలిగినట్లు నా సన్నిధిని నిలుచు భాగ్యము నీ కిత్తును.

ఈ వాక్యాధారముగా అనేక సంవత్సరములు అమెరికాలో ఒక మందిరాన్ని నడిపించు బాధ్యత నా భర్తకు కలిగింది. నేను వారిని ప్రార్థనతో నిలబెట్టుభాగ్యం కల్గింది. అనేక ఆత్మలకు సేదదీర్చు కృప కల్గుతుంది. వృద్ధాప్యంలో విజ్ఞాపనా పరిచర్యలో నున్న మా కొరకు ప్రార్థించండి. నిన్నే ప్రేమింతునూ... నిన్నే సేవింతును నీ సన్నిధిలో మోకరించి, నీ నామమున ప్రార్థించెదన్ నిన్నే ఆరాధింతును ప్రభూ – ఆమెన్.

వీధిలో దైవజనులు నివసిస్తున్నారు. రెవ. మద్దాల ప్రేమానందంగారి కుటుంబసభ్యులు. వారు గొప్ప భక్తులు. వారి తదనంతరము వారి అమ్మాయలు సుగుణమ్మ గారు, సాత్వీకం గారు రెండు సంఘాలకు కాపరులుగా అనేకులు అన్యులను సత్యమార్గంలోకి నడిపిస్తున్నారు. మన బ్రతుకుల్లో కొన్ని కష్టాలు రాకపోతే పలానా కీర్తనలో విలువైన భావాలుంటాయనీ, ఆత్మ గొప్పగా పనిచేస్తుందనీ, క్రైస్తవ బాధ్యత ఏమిటో అర్థం కాదు. ఈ కుటుంబము, ఈ తరంలో యేసు సాక్షులు రచయిత గారికి అతి సన్నిహితులు. ఆమె సాత్వీకం గారికి ప్రియ స్నేహితురాలు. కలిసి కాలేజీలో చదివారు. అకస్మికముగా దుష్టశక్తుల ప్రభావం ఆవరించి చాలా సంవత్సరాలు సాత్వికంగారు మంచం పట్టారు. పడకలో నుండి కీర్తన 20:1 ఆపత్కాలంలో యెహోవా ఉత్తరమిచ్చారు. ప్రక్క ఇమ్మానుయేలు పాస్టరుగారు క్రీస్తుని రక్షకునిగా అంగీకరించుటకు సహకారాన్నిచ్చి నడిపించారు. అనేక గొప్ప దర్శనాలనిచ్చి, క్రీస్తే స్వయంగా కనబడి స్వస్థత కావాలా? అని ప్రశ్నించి, లేపారు. ప్రతి దర్శనానికొక బైబిల్ వాక్యాన్నిచ్చేవారు. ఒకసారి మగతలో పడిపోగా నల్లని ఆకారాలు ఆవరించగా దేవుడే యుద్ధాయుధాలను అందించారట. బాణంతో ఒక్కొక్క చీకటి ఆకారాల్ని గురి చూచి సంధించగా అవి దూరమయ్యాయి. ఆ మరుసటి రోజు వాక్యభాగం ఆ దర్శనాన్ని స్థిరపరిచేది. కీర్తన 18:34 నా చేతులకు యుద్ధము చేయనేర్పువాడు ఆయనే. కీర్తనలు 144:1 ఆయన నా చేతులకు యుద్ధమును నా వేళ్ళకు పోరాటమును నేర్పువాడైయున్నాడు.

సాత్మికము పాదిరమ్మగారి స్వస్థతానుభవం క్రీస్తు సజీవంగా 38 సంవత్సరాల వ్యాధిగ్రస్తుని బాగు చేసిన రీతిగా నుండగా అనేక ప్రజలు స్థానికంగా ఎరిగినవారు. అన్యులు గుంపులు గుంపులుగా వచ్చి దేవుని స్తుతించి ఘనపర్చారు. లేటు శ్రీ. ఎ.బి. మాసిలామణి గారు సుపరిచితులు కాగా "అమ్మా సాతీ, కాపరిలో సీరియల్‌గా నీ సాక్ష్యాన్ని పంపమ్మా" అన్నారు. దైవచిత్తానికి కనిపెట్టి యిస్తానంకుల్" అని వినయంగా జవాబిచ్చారట. ఆమె ఒక సంఘకాపరి కాగా, వారి అక్క సుగుణమ్మ గారు మరొక పెద్ద అక్కయ్య సంఘాన్ని నిర్మించగా పెద్దక్కయ్య ప్రార్థనలో సహకరిస్తూ ముచ్చటగా ముగ్గురు మాలాటి వారిని ప్రభువులో దగ్గరకు నడిపిస్తున్నారు. సువార్త బోధించువారి పాదాలు సుందరమైనవి. సుగుణమ్మ గారు ఒక రోజు మా బజారులో ప్రార్థన పెట్టారు. ఆమె దైవజనులను దూరప్రాంతం నుండి ఆహ్వానించి అనేకులకు ఆత్మీయ మేలు చేయు పద్ధతిగలదు. మా వీధిలో మా చెల్లి ప్రభువును నమ్మి దేవుడు ఫోటో క్యాలెండరు నాకిచ్చింది. అది నా మంచం దగ్గర తగిలించుకున్నాను. నాకు కడుపులో విపరీతమైన నొప్పి కల్గి మూలుగుతూ లేవలేక కండ్లు తెరువలేని స్థితిలో నున్నప్పుడు ఒక ప్రార్థన వినిపిస్తుంది. అతి కష్టము మీద కండ్లు తెరిచాను. ఆ ఫోటో వైపు చూచాను.

"అమ్మా, నీవు లేచిరా, నీవు లేచిరా" అనే మాట పలికిన భావం కల్గింది. ప్రభువు నిజంగా ఆహ్వానిస్తున్నారని తలంచి వీధిలో ప్రసంగానికి వెళ్ళి కూర్చున్నాను. తెలియని





రీతిగా ప్రసంగీకునికి వేసిన పెద్దకుర్చీ ఖాళీగా ఉంటే, నేనే వెళ్ళి దర్జాగా కూర్చొనుట అందరినీ ఆశ్చర్యపర్చింది. నాకేమీ తెలియని స్థితి. మత్తులో, వెఱ్ఱిదానివలె ప్రవర్తించాను. నన్ను లేపడానికి కొందరు ప్రయత్నించారు. ఏది ఏమైనా దేవుని వాక్యం నా చెవులను తాకింది.

మత్తయి 11:28 వినుట వలన విశ్వాసము కల్గును. ప్రయాసపడి భారం మోయువారలారా నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతిని కల్గిస్తాను. రక్షిస్తాను. ద్విమనస్కులారా నేడే మీ పాప స్థితికై పశ్చాత్తాపపడండి. క్రీస్తు రక్తధార సిలువలో నీ పాపాలు తుడిచివేయుటకు వేచియుండి రండి, త్వరపడండి. నేడే అనుకూల సమయం, రక్షణదినం. ఇలా చెప్పు దైవజనులని స్వరం, రమ్మని పిలిచిన స్వరం నన్ను వెంబడించింది. యింటికి ఎలాగో వెళ్ళాను. మరలా రమ్మని పిలుస్తున్న భావం కల్గింది. వెంటనే నావైపు చూస్తూ పలుకరిస్తున్నట్లున్న క్యాలెండర్ సమీపానికి వెళ్ళాను. క్రీస్తు ముఖం చూడగానే భయం కల్గింది. వెంటనే ప్రభువు ముఖము నుండి మాట్లాడుట నన్ను ఆశ్చర్య చకితురాల్ని చేసింది. "నా కుమారీ, నీవు బయటకురా" అన్నట్లు వినబడింది. వెంటనే సుగుణమ్మ పాస్టరమ్మ గారి దగ్గరకు వెళ్ళాను.

"అమ్మా, నా ఈ పరిస్థితిలో నేనేమి చేయాలి?" చెరసాల యజమాని రక్షణ పొందుటకు నేనేమి చేయాలి అని పేతురుతో సంప్రతించినట్లు నాకు మంచి వాక్యాల సారాన్ని అందించి ఆదరించి హెచ్చరికలనిచ్చారు. సాత్మీకమ్మగారి సేవ యింటిలోనే చేస్తారు. వారు నన్ను ఆత్మీయంగా బలపర్చారు. సుగుణమ్మగారు సాత్మీకం గారింట్లో నేను అనేక బోధలు సందేశాలు, శక్తిగల ప్రార్థనలు ఉపవాస ప్రార్థనలు, సంఘప్రార్థనలలో నేను రక్షణ గూర్చి తెలిసికొన్నాను.

" ప్రభువును నమ్ముకో, ఆయనను ఆశ్రయించు ప్రభువే నిన్ను పూర్తిగా బాగు చేసి ఆరోగ్యమిచ్చు శక్తిమంతుడు" అన్నారు. వెంటనే ఆ రోజు నా పాపాలన్ని క్రీస్తు సిలువ చెంత ఒప్పుకొని రక్షణానుభవాన్ని పొందాను. వాక్యంచే బలపడ్డాను. నా స్వస్థతను చూచిన వెంటనే నా భర్త బాబురావుగారు కుమారుడు నన్ను స్వస్థపర్చిన క్రీస్తును వెంబడించుటకు ఆశించారు. వాక్యము శ్రద్ధగా విని రక్షణ పొందునియమాలు పాటించి, రక్షణపొందగా అందరము సాత్వీకంగా సుగుణమ్మగారి సంఘాల నియమాలను బట్టి వారు ఆహ్వానించిన దైవజనుల ద్వారా కాలువలో నీటి బాప్తీస్మము పొందాము. దేవుడు చాలా మహిమగలవాడు. అన్యదేవతాచారాలనుండి క్రైస్తవులగుట అనేకులను ఆశ్చర్యపర్చింది.


యెషయా 60 ఆధ్యాయాన్ని స్వతంత్రించుకున్నాము. "లెమ్ము తేజరిల్లుము. యెహోవా మహిమ మా అందరిపై ఉదయించింది. ఆయన మహిమను ఎల్లవేళలా అన్ని చోటుల్లో ప్రకటించసాగాము. మా కుటుంబాల్లో అద్భుతాలు ఆరంభమయ్యాయి. నాకు కమల అనే మనుమరాలుంది. ఆమెకు నీరుడు ఆగిపోయి కడుపు ఉబ్బిపోయింది. ప్రమాదమయింది.

"ప్రభువా, యీ బిడ్డకు స్వస్థతనీయండి నేను బహిరంగంగా సాక్ష్యంగా నిన్ను ఘనపరుస్తానని" ప్రమాణము చేసాను." ప్రభువు ఆయన యందు భయభక్తులు గలవారికి జ్ఞానమిస్తానన్న వాగ్దానం అనుసరించి పంపు(కుళాయి)లో నీరు వచ్చు శబ్దానికి పాపను నిలువబెట్టి కనిపెట్టాను. వెంటనే నీరుడు విడుదల కాగా కడుపు తేలికై స్వస్థత పొందింది. ఆయన గాయములచే మనకు స్వస్థత కల్గునని నమ్మాను. రాతిబండలున్న దారిగుండా పంపేటప్పుడు గట్టి చెప్పులనిస్తాడు. మనకు సరియైన వస్తువులనే యిచ్చి ఈ జీవిత ప్రయాణానికి చక్కగా సిద్ధపర్చగలడు ప్రభువును విశ్వసించిన తర్వాత రెండవ సారి మూత్రపిండాల్లో రాళ్లున్నాయని డాక్టర్ నిర్ధారణ చేసి 40 వేలు కట్టి ఆపరేషన్ చేయించుకోమని సలహాయిచ్చారు. నమ్మికతో దేవుణ్ణి ఆశ్రయించేవారు  వారు సీయోను శిఖరముగా నిలబడతారనియు తొణకక, బెణకరనియు, గడగడ వణుకుచు భయపడక ధైర్యంగా ఉంటారని. ఇనుములా ఉక్కులా వీరి విశ్వాసముంటుందని ప్రసంగాలలో నమ్మిన నేను ప్రభువుని వినయంగా ప్రార్థించాను.

"ప్రభువా, నా స్థితి, నాగతి నీకే తెలుసు. దయతో కనకరించి స్వస్థత నీయరా" అని మొఱ్ఱపెట్టాను. సంఘము కూడా అత్యాసక్తితో ఎడతెగక ప్రార్థించ సాగింది. ఆది సంఘములో నున్న ప్రేమ, వాక్యము ప్రార్థన, సహవాసం ఎడతెగక ఉంటుంది. నాకు ఆత్మీయ మేలులనిస్తుంది. ఆ మరుసటి రోజు ఆస్పత్రిలో పరీక్షకు వెళ్ళాను. డాక్టర్ గారు చెప్పిన దేమనగా "అమ్మా, ఆపరేషను అవసరం లేదు. ఇంజక్షన్ల ద్వారా సమస్తమూ చక్కబడుతుంది. వెంటనే కిడ్నీలో రాళ్ళు పడిపోయాయి. అదొక గొప్ప ప్రార్థనా విజయం. నా భర్తగార్కి నడుములో నొప్పి వచ్చి బాదపడగా ఎన్. ఆర్. ఐ ఆస్పత్రికి తరలించాము. వెన్నుపూసలో ఎముకలు అరిగిపోయాయి. ఆపరేషను చేయాలన్నారు. నా విశ్వాసము, నా స్వస్థత గుర్తించిన నా భర్త తానే స్వయంగా తన కష్టంలో దేవా అని ప్రార్థించగా దేవుని వాగ్దాన సంపదలో ఆనుకొని దృఢముగా ప్రార్థించగా, దైవ గ్రంథములోనున్న వాక్యాలు వరాల మాటలు గనుక ఏవిధముగా మేలుదాటి కీడురాగలదు? అన్నట్లుగా నా భర్తకు క్రీస్తు దర్శనంలో కన్పించి జీవగ్రంథాన్ని చేతిలో ఉంచారు అని  కల చెప్పారు. దేవుని కృపలో స్వస్థత నిచ్చారు. యెహోషువా వలె నేను నా యింటివారును నేడు యేసుకు సజీవసాక్షులుగా నున్నాము. మమ్ము క్రీస్తు యొద్దకు నడిపించిన సాత్వీకం అమ్మగారు సుగుణమ్మ గారు,  వారి అక్క గారికి సదా కృతజ్ఞతలు. అన్నింటికన్నా మిన్నగా ప్రేమించి స్వస్థత నిచ్చిన సజీవుడగు క్రీస్తు నా రక్షకుడు. రక్షకా నా వందనాలు. ఆమెన్!







# సజీవ దహనం - సమీక్ష

*ఒరిస్సాలో కుష్ఠురోగుల మధ్య సేవ చేస్తున్న గ్రేహం స్టూవర్ట్ స్టెయిన్స్ ఆయన యిద్దరు కుమారులు ఫిలప్, తిమోతీలను దుండగులు సజీవ దహనం చేశారు. అది జనవరి 1999, 22 వ తేదీ అర్ధరాత్రి మనోహర్ పూర్, రాజధానికి 250 కి॥మీ దూరంలో కుగ్రామం. 150 సంతాల్ నివాసులుంటారు. ఆరోజు ఆ ప్రాంతంలో అగ్ని జ్వాలలకు ఆహుతి చేసిన కిరాతకులను గూర్చి, భారత రాష్ట్రపతి కె. ఆర్. నారాయణన్ చెప్పిన మాటలు.*

*"ఎన్నో సంవత్సరాలు కుష్ఠురోగుల కొరకు తమ జీవితాన్ని వెచ్చించి, సేవ చేసిన వారికి కృతజ్ఞత చూపలేదు సరికదా, ఈ విధమైన మరణానికి అక్కడున్న వాళ్ళు కారకులయ్యారు. హిందూ దేశం మత సహనానికి, మానవత్వానికి పెట్టినది పేరు. ఈ ఘాతుక చర్య ప్రపంచపు చీకటి క్రియల ఉత్పాదనేమో అనిపిస్తుంది."*
*హెబ్రీ 2:10.*

*కాల్చబడుటకు శరీరాలనప్పగించిన హతసాక్షుల శ్రమల ద్వారా దేవుడు సంపూర్ణులను చేసారు. గ్రెహెమ్ గారి భార్య, భర్త ఆకస్మీక మరణం, తన యిద్దరి కుమారుల*

మరణం, గొప్ప విశ్వాసిగా ఎదుర్కొనుట క్రైస్తవ విశ్వాసానికి వన్నెతెచ్చింది. యిబ్బంది కొలిమిలో పరీక్షించారా దేవుడు?

"నాలో ఉన్న కొలిమిని దేవుని వూపిరి ఊదుతుంది. ఎర్రగా కాలిన హృదయాన్ని బండపైవేసి బరువైన సుత్తెతో బాదినప్పుడు దేవుని చిత్తప్రకారమే జరుగుతుందని గ్లాడిస్ గ్రెహెమ్ ఆమె ఏకైక పుత్రిక ఎస్తేరు కూడా విశ్వసించి యోబువలె, స్తెఫనువలె మౌనంగా తలవంచారు. గ్రెహెం గారు బిడ్డలు అగ్నికాహుతి కాగల్గారు. కన్నీరే లేని, కష్టాలేలేని ఆకలి బాధలు లేని, ఆనందతరంగాలలో తేలియాడే పరలోక నిత్యనివాసంలో ఉన్నారు. అయితే అగ్ని గుండం వంటి మండే బాధలో నుండి దాటుటకు అంతులేని విశ్వాసం కావాలి. అల్పవిశ్వాసం పనిచేయదు. అంతులేని విశ్వాసిగా నిలిచింది గ్లాడిస్. విశ్వాసి గమ్యం చేరడానికి అగ్ని వంటి శ్రమలు ఒక రాజ మార్గమే. శ్రమల ద్వారా మనుష్యులు పరిశుద్ధులవుతారు. విధేయత అనే శిక్షణ పొంది శ్రమ ద్వారా మహిమలో ప్రవేసిస్తారన్న పాఠం గ్రెహం కుటుంబానికి తెలుసు. గ్రెహెమ్ స్టెయిన్స్ గారు, ఆయన సతీమణి గ్లాడిస్ గ్రెహమ్ భారత దేశాన్ని ప్రేమించి మిషనెరీలుగా కుష్టురోగుల మధ్య గణనీయమైన సేవ చేయడానికి దేవుని చిత్తాన్ని సంపూర్ణంగా కనుగొనగల్గి ఒరిస్సా ప్రవేశించినారు. ఆ స్థలంలోనే వివాహం జరిగింది. బిడ్డలతో అల్పకాల భోగాలాశించక సామాన్య జీవితం కొనసాగించారు. దైవ వాక్కును నమ్మి క్రియాత్మకంగా నిరూపించగల స్తెఫను జీవితాన్ని అనుకరించారు. శ్రమలు వారి తలుపుతట్టినప్పుడు క్రీస్తు మాటలు ఉచ్చరించారు.

"వీరేమి చేస్తున్నారో వీరికి తెలియదు క్షమించే నేర్పు క్రీస్తే నేర్పారు. అందుకే క్రీస్తు బోధలు భిన్నమైనవే. మత్తయి 5 అధ్యాయము. జనులు మిమ్మును శ్రమ పాలు చేస్తారు. మీరు నా నిమిత్తము సకల జనులచే ద్వేషింపబడతారు. సాత్వీకులు ధన్యులు. దీనులు ధన్యులు.

గ్లాడిస్, తన భర్త, తన యిద్దరు పుత్రులు సజీవ దహనము గావించబడిన వార్త విన్న వెంటనే.

"సార్వ భౌముడైన దేవుని చిత్త ప్రకారమే నా భర్త మరణించాడు." యీ మాట విశ్వాసులకు సవాలు. ఆయన చిత్తములో జరిగిన సంఘటనగా గుర్తించగల్గిన ఆత్మస్థైర్యంగల స్త్రీ ధన్యురాలు. అభినందించగల భళా నమ్మకమైన మంచి దాసురాలు. యోబు, యేసేబు శ్రమలలో నిబ్బరంగా నిలిచారు. ఎదురించి ప్రశ్నించనే యీ మరణాల వార్త యావత్ప్రపంచాన్ని మేల్కొలిపింది. వారు, హతసాక్షులయ్యే ధన్యత పొందారు. హతసాక్షుల రక్తం క్రైస్తవ సంఘానికి పునాది విత్తనాలు. స్తెఫను సాక్ష్యం పునరుద్ధీకరించారు. నిర్లిప్తంగా నిలిచిన క్రైస్తవుల విశ్వాసాన్ని తట్టి మేల్కొలిపింది. ఎర్రని మంటల మధ్య మరణాన్ని కల్గించిన ఆ జ్వాలల వేడి అందరినీ తాకిందా! అనిపించింది. శ్రమలకు విజయమార్గం చూపింది. పగను పగతోగాని, ద్వేషాన్ని హింసను రక్తపాతంతో గాని ఎదుర్కోనక్కరలేదని నేర్పింది.





స్తెఫను నుండి స్టెయిన్ వరకు క్రైస్తవ చరిత్రకు హతసాక్షులు కిరీటంగానున్నారు. శ్రమలకు ఆశ్చర్య పడనవసరములేదని పేతురు స్పష్టంగా హెచ్చరించారు. 1 పేతురు 4:12

ప్రియులారా, మిమ్మును శోధించుటకు మాకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమలను గూర్చి మీకేదో యొక వింత సంభవించుచునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమా సమయంలో ఆనందం ఉంటుంది. అందుకే సంతోషించాలి మీరు నింద పాలైతే ఆత్మ మీ మీద నిలుస్తుంది. మీరు నిజంగా ధన్యులు అట్టి విలువైన సందేశాలతో ధైర్యం కల్గించారు. అంతేకాదు. 1 యోహాను 5:19, ఎఫెసి 6:12

లోకనాధులతో పోరాడాలి. సైతానును ప్రతిరోజూ సర్వాంగ కవచాన్ని ధరించి ఎదరించాలి. స్తెఫను (ప్రార్ధన). క్రీస్తు ప్రార్ధనలలో "తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు గనుక వీరిని క్షమించు" అన్న మాటలో నిజంగా తెలియదా? ఒక కోణంలో ఆలోచిస్తే అన్ని తెలుసు. ఆధ్యాత్మికంగా ఆలోచిస్తే, దేవుని రాజ్యం, ఆయన సుబోధల సారాంశం తెలియక, క్రీస్తు ప్రేమను అనుభవించక, నిత్యశిక్ష వివరాలు గ్రహించక, దీనతతో దేవుని ఆశ్రయిస్తే తగిన ప్రతిఫలము విలువలు అనుభవం లేక, దుష్టులుగా ప్రవర్తించారు.

## కొండమీద ప్రసంగాలలో క్రీస్తు

తన రాజ్యం యొక్క రూపు రేఖలు బయలుపర్చారు. రాజ్య వారసుల లక్షణాలు, వ్యతిరేఖులు చేయు హింస చూపారు. కన్నీరు వెనుక అత్తరు వాసనగల సువాసనగల అనుభవాలకై నిరీక్షించాలని ఆదేశించారు.

క్రీస్తు రాజ్యంలో విమోచింపబడినవారు ఎంత రెచ్చగొట్టినా తిరుగబడరని గ్రహించాలి. తన్ను బాధించుచున్న లోకము కల్గియున్న ఆత్మకు భిన్నమైన ఆ ఆత్మ క్రైస్తవుడు కల్గియున్నాడు. ఆత్మ విషయమై దీనులంటే హెబ్రీ 11 అధ్యాయంలో సాక్షి సమూహాన్ని అనుసరించినవారే. వారందరి అనుభవాలు పరీక్షిస్తే, కొందరు యాతన పెట్టబడ్డారు. తిరస్కారం, కొరడాదెబ్బలు, బంధకాలు, జైలు అనుభవించారు. రాళ్ళతో కొట్టబడ్డారు. రంపములతో కోయబడ్డారు. శోధించబడి ఖడ్గంతో చంపబడ్డారు. గొర్రె, మేక చర్మాలు ధరించి, దరిద్రులుగా శ్రమపడి అడవులలో, కొండలలో గుహాలలో సొరంగములలో తిరుగాడుచూ సంచరించిరి. ఆత్మలో దీనత్వముతో అహంకారులకు వ్యతిరేకమే.

గ్రెహం స్టీవెన్ గారి కుటుంబము కనికరము గలవారు. హృదయ శుద్ధిగలవారు, సమాధానపర్చు వారు, పరలోకాన్ని ఈ భూమిపై చూపించే దేవుని పిల్లలు. వారు దేవుని ద్వేషమునకు బలై, దేవుని ప్రేమించే వారి జీవితాశయాల్ని గ్రహించలేక, అమానుష్యంగా సజీవ దహనం గావించిన కిరాతక పూరిత హింస, కేవలం సైతాను ప్రేరణయే. మత్తయి 5:10,12. పూర్వమందు ప్రవక్తలను కూడా హింసించారని యీ కుటుంబానికి బాగా తెలుసు. యోహాను 15:20.

లోకం నన్ను హింసిస్తే మిమ్ములను కూడా హింసిస్తారు. నా మాట గైకొంటే మీ

మాటలు వింటారని క్రీస్తు తెల్పారు. యోహాను 16:33

లోకములో మీకు శ్రమ కలుగును. అయినను ధైర్యం తెచ్చుకొనుడి. నేను లోకాన్ని జయించాను. శ్రమలో, ద్వేషంలో, బాధలో, మరణంలో, ప్రతి క్రైస్తవుడు ధైర్యాన్ని సంతోషాన్ని కనుపర్చాలి. అనే భావంతో ఎస్తేరు, గ్రెహం గారి ఏకైక పుత్రిక సమగ్రంగా గ్రహించింది. బాల్యంలోనే సృష్టికర్తను స్మరణకు తెచ్చుకుంది.

"దేవుని కొరకు స్వకీయులను దూరం చేసుకుంటే పరలోకంలో మేలుంటుంది అని గ్రహించింది.

"దేవుని కొరకు చనిపోవడానికి నా తండ్రి యోగ్యుడుగా ఎంచబడినందుకు గర్విస్తున్నాను." అమూల్య అమృత వాక్యాన్ని తన తండ్రి, ప్రియతమ సోదరుల మృతదేహాల చెంత పల్కింది. అవి అద్భుత వాక్కులే. యీ సజీవదహనం పుస్తక సమీక్ష, క్రైస్తవ విశ్వాసపు లోతుల్లో సాగిపోవుటకును, వీరు యీ దేశానికి అభాగ్యులైన కుష్టురోగులపట్ల త్యాగపూరిత అమూల్య పరిచర్యను వారి అంకిత భావంతో దేవుని చిత్తాన్ని గ్రహించిన తీరు గ్రహించాలనే ఆకాంక్ష. ప్రతి విశ్వాసియొక్క మనస్సాక్షి వారిని సరియైన గొప్ప కార్యాలు తలపెట్టి, చేయు కృపనివ్వాలనేది దేవుని ఆశయం.

"నిన్ను పిలిచిన పిలుపుకు నమ్మకము కల్గియుండుము. "వెళ్ళి పొమ్ము" "వదలి వేయుము" అనే శోధనలకు భయము హింసలకు లొంగవద్దు"

యివే, గ్లాడిస్ స్టెయిన్ వాక్కులు. గ్లాడిస్ గొప్ప సందేశాన్ని యిచ్చుటకు, భర్త, బిడ్డల మరణాన్ని నిబ్బరంగా తట్టుకున్న విధము ఆత్మీయ పరిపక్వతకు పునాది.

## ఆమె బాల్యం, ఆమె సేవకై పిలుపు

గ్లాడిస్ జన్మం ఆస్ట్రేలియా. ఆమె 1964 సం॥లో ఫ్లిండడ్స్ కాంగ్రిగేషనల్ చర్చిలో కెల్ విల్లిస్ వాక్య పరిచర్యద్వారా తన 13వ సం॥లో క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించింది. బ్రదరన్ అసెంబ్లీ, కాగా విద్యాభ్యాసము నర్స్ ట్రైనింగ్ మాత్రమే. అందరూ అసహ్యించుకునే అంటరానివారిగానున్న కుష్టువారిపై క్రీస్తు ప్రేమ ఆమెను ఆకర్షించి అయోగ్యులకు సేవ చేయుటలో తర్ఫీదు పొందింది. అంతర్జాతీయముగానున్న సేవ సంస్థలో పనిచేయుటద్వారా వివిధ దేశాలతో అనుబంధమేర్పడి భారత దేశాన్ని దర్శించే అవకాశం కల్గింది. ఆ కాలంలోనే గ్రెహం గారితో పరిచయము, ప్రభువు తన భాగస్వామిని మన దేశంలో భారత దేశంలోనే కలుసుకోగల భాగ్యాన్నిచ్చారు. గ్రెహం ఆస్ట్రేలియా నుండి ఇండియాకు మిషనెరీగా వచ్చిన సేవకుడు. వారిద్దరి నివాసాలు 30 కి॥మీ దూరమైనా కలుసుకోలేని అనుభవమైనా, దేవుని దివ్య ప్రణాళికలో ఏకమాయ్యరు. క్రైస్తవ నాయకుల ప్రార్ధనా ఫలితమే.

గ్రెహం యెడల భార్యకు గల భావం గొప్ప మిషనెరీ అనియు, మంచి భర్త, మంచి తండ్రి, దయా స్వభావి, మృదుశాలి, దైవ కార్యాలపట్ల ఆసక్తిగలవాడని, బిడ్డల ప్రేమ కొరకు ప్రత్యేక సమయాన్ని వినియోగించేవాడని తెలిసింది. వారిద్దరి వివాహ జీవితకాలము



66 Grace Vijaya 5

16 సం॥ మాత్రమే. సామెతలు 31 లో వివరాలన్ని గ్లాడిస్ ధన్యజీవిగా పొగడ్తలకు అర్హురాలు.

వీరిద్దరి విశ్వాస లక్ష్యణం, గురి ఒక్కటే. ఆత్మల సంపాదన, క్రీస్తు ప్రేమ క్రియారూపంగా అభాగ్యుల సేవలో వారి యిష్టాలు ఒక్కటే మయూర్ భంజ్ కుష్టురోగ కేంద్రం నుండి శ్రీమతి గ్లాడిస్ జాన్ స్టెయిన్స్ వ్రాసిన కొన్నిమాటలు ఎంత శ్రేష్టమైనవి. "జనవరి 14 లేదా, అనగా భర్త మరణం జనవరి 22 లో సంభవానికి ముందు ఆమెను మానసికంగా శ్రమకు దేవుడే సంసిద్ధం చేసారు.

## ఒకరోజు గ్రెహమ్ గారి భార్య స్వీయానుభవం :

నేను ఉదయకాల ధ్యానమాలికలో యేసే ఆశ్రయము, నా శక్తి, కటిక చీకటిలో వెలుగు నిచ్చువాడు. ఈ నా జీవితము ఆయనదే. క్రీస్తే నా మంచి కాపరి. నాకు దేనికి కొదువలేదు. నా ప్రభువు నాతో ఉన్నాడు. గాడాంధకారపు లోయలో సంచరించినను ఏ అపాయానికి భయపడను. నేను ఎవరినీ ద్వేషించను భారత దేశంలో ప్రతి వ్యక్తి క్రీస్తు తనను ప్రేమిస్తున్నాడనే సత్యం తెలిసికోవాలి. ఆయనను నమ్మాలి. ద్వేషాన్ని కాల్చి ప్రేమ జ్వాల రగిలించాలి. క్రీస్తు ప్రేమ జ్వాల అంతటా జ్వలింపజేయాలి.

ఈ వివరాలద్వారా అందరూ నా భర్త చరిత్ర తెలిసికోగలరని, మనమంతా ఆయన కొరకై జీవిస్తూ, సేవిస్తూ, సేవను పున ప్రతిష్ట చేసుకొనుటకు సవాలుకావాలి. క్రీస్తు ప్రేమ, దయ పరిచర్యలు చేయుటకు సేవకులు లేవాలి. ముందుకు రావాలి. మనము క్రీస్తు పట్ల గల ప్రేమను కొలిచేది తోటి వారికి చేయు సేవయే. గనుక అట్టి సేవలో సంతోషము సమాధానంతో జీవించాలని నా ప్రార్ధన" భక్తిగల భర్తకు తగిన భార్యగా క్రీస్తు ప్రేమను సంపూర్ణంగా ఆకళింపు చేసికున్న ధన్య మహిళగా ఎందరో అభినందనలందుకున్న ఆదర్శ మహిళ గొప్ప విశ్వాసులుగానున్న మిషనెరీ హతసాక్షుల జీవితాలు, సామాన్య క్రైస్తవునికి ఉత్తేజపర్చి క్రీస్తుపై అపార ప్రేమ పెంపొందేలా సహకరిస్తుంది. హతసాక్షిగా క్రీస్తుకై జీవితాన్ని మౌనంగా గ్రెహమ్ గారు సజీవ దహనమై తన బిడ్డలను హత్తుకొని పరలోకాన్ని చేరిన గొప్ప సాక్షి జీవితం అభినందనీయం.

## గ్రెహమ్ గారి బాల్యము – సేవ :

గ్రెహమ్ తల్లిదండ్రుల పేర్లు విలియమ్, ఎలిజెబెత్‌లు గ్రెహం గారు భక్తిగలవారు గనుక వీరి ప్రభావము తన కుమారుని తాకింది. ప్రధమంలో తండ్రి త్రాగుబోతయినా చర్చికి వచ్చేవాడు. విశ్వాసిగానే ఉన్నాడు. కుమారుని ప్రేమించేవాడు. ఆ స్ట్రేలియాలో క్వీన్స్‌లాండులో పామ్ముఉడ్ అనే ప్రాంతం అతని జన్మస్థలము. తన పదవ యేట సువార్త కూటంలో దైవ పిలుపును గూర్చిన సందేశాలు అతనికి ఇష్టంగా ఉండేవి. ఒకరోజు గొప్ప ప్రసంగీకుడైన అలాన్ కన్నింగ్ వారి ప్రసంగము విని, తల్లి నేర్పిన ఆత్మీయ జ్ఞానంతో ఆ మాటలు శ్రద్ధతో ఆలకించి క్రీస్తును విశ్వసించిన వారికి నాశనము లేదు. నిత్య జీవం

కలదని బాల్యంతోనే నమ్మాడు ఆ తర్వాత ప్రెసిబిటేరియన్ చర్చిలో తన జీవితాన్ని సమర్పించుకున్నాడు. బాప్టిస్టు చర్చిలో బాప్తీస్మం తీసికొని విశ్వాసంలో నిలకడగా ఉండి మొదటి సారిగా మిషనెరీ పిలుపు తన జీవితంలో ముఖ్యమని గ్రహించాడు. దేవుని సంపూర్ణ చిత్తం గ్రహించాలని తలంచి కనిపెట్టి ప్రార్ధించసాగాడు.

హిందూ దేశంలో ఒరిస్సాలో గల మయూర్ భంజ్ తో మిషనెరీ స్త్రీ, అక్కడ పనిచేయు కుష్టురోగుల ఫోటోలు పరిచర్య స్లైడ్సు ద్వారా చూపించింది. వారిలో జోషియా అనే కుష్టురోగి కొండ జాతివాని కళ్ళలో మరణభయం అతనిని వెన్నంటి భారంతో ప్రార్ధించసాగాడు.

మార్కుసువార్తలో కుష్టురోగులను గూర్చి చదివి కన్నీరు కార్చాడు. ఎందరో వైద్య సదుపాయంలేక నిత్యత్వం చేరకనే మరణిస్తారని భావం. గ్రెహం గార్ని తీవ్రంగా బాధించింది. మార్కు 35:42

యేసు కుష్టురోగితో సంభాషణ నా కిష్టమే నీవు శుద్ధుడవు కమ్ము" ఈ మాటల ద్వారా దేవుని పిలుపునందుకొని తనగత జీవిత ఉద్యోగాన్ని విరమించుకొని దేవుని సేవించుట ఉత్తమ సేవగా ఎంచుకున్నాడు.

గ్రెహం గార్కి బంధువుల ద్వారా ఆటంకాలెదురయ్యాయి. చిన్నాన్నకు కొడుకులు లేనందున, పెద్ద ఉద్యోగం ఎరచూపి ఆ దేశంలో ఉండమని ప్రాధేయపడ్డాడు. ఈ శోధనలన్నీ జయించి రాజు బిడ్డ రాజకార్యాలే చేయగలడని గ్రహించాడు. గ్రెహమ్ గార్కి పరిచయమయిన ఒరిస్సా మిషనెరీ వేరా స్టీవెన్సు పరిచయం చేసిన కోయవాడు సంతాను సత్పలి. వీరి జన్మదినాలు ఒకరోజు జనం 18, 1941. 8 సంవత్సరాలుగా వీరు కలం స్నేహం చేపట్టి ఎన్నో కబుర్లు పంచుకొనేవారు. గ్రెహం గారికి 1965 సం॥ జనవరి నాటికి 24 సం॥ నిండాయి. బైబిలు స్టడీ 2 సం॥ కోర్సు పూర్తయింది.

1965 సం॥ జనవరిలో భారత దేశం చేరాడు. బిచ్చగాళ్ళు వీధుల్లో పండుకొనుట ఆశ్చర్యపడ్డాడు. గ్రెహం గారి పట్టుదల సేవా దృక్పథం సమర్పణ చెరగనిదని సంతాల్ చెప్తూ ఉంటాడు. ఐదు మంది చేసే పని ఒక్కడే చేస్తాడు. చుట్టూ చేరిన వారి ఆత్మీయ చీకటికై విలపించేవాడు. ఆ ప్రాంతాలలో అనాగరీకులు మానవుల్ని బలిగా యివ్వడం, భూత వైద్యులు, దురాత్మల నుండి విడుదలకై కడ్డీకాల్చి నొసటిపై ఉదర భాగంలో వాతలు కాల్చుట చూచి చాలా దుఃఖించేవాడు. క్రొత్త వంతెనలు నిర్మించే సమయంలో నరబలిగా మానవుని చంపి పునాదుల్లో పాతిపెట్టే వారు.

గ్రెహం గొప్ప విశ్వాసమేమనగా ఎంత చీకటి శక్తుల పనులనైనా దేవుని వెలుగు పారద్రోలగలదు. మానవుల సమస్యలు పరిష్కరించేది యేసే. సమస్యకు పరిష్కారానికి మద్య ఉండేది కేవలం ప్రార్దన. ఏ మానవుడు మరొక ప్రాణిని మార్చలేడు. కుష్టురోగి స్వస్థతకు మతమార్పిడీకి చాలా వ్యత్యాసముంది అని భావించేవాడు. గ్రెహం గారి అభిప్రాయాలలో నిజమైన మారుమనస్సు నోటి మాటలతో కాదు. అది వివాహబంధం





వంటిది. హృదయము, మనస్సు, చిత్తము సంపూర్ణంగా మారాలి. అది మానవ శక్తికి అతీతమైన మూలము నుండే రక్షణానుభవము సంభవిస్తుంది.

గ్రెహంగారు ఎప్పుడూ ఎవరినీ క్రైస్తవునిగా మార్చుటకు వస్తువులు ధనాన్ని ఉపయోగించలేదు. పేదల నుండి డబ్బు తీసికొనేవాడు కాదు. చేతలు, మాటలు ఒకేలా ఉండేవి. అతని జీవితం తెరిచిన పుస్తకంలా స్పష్టంగా గాజులాగా ఉండేది. మత మార్పిడీ అనే నిందవేసి ఆ నెపంతో ఘోర మరణానికి సజీవ దహనం చేసి అగ్నిజ్వాలలకు అమాయక ప్రాణుల్ని బలితీసికొన్నారు. ఎంత దారుణం! ఎంతటి హింస! ఎంత అమానుష చర్య! వీరి జీవితాలు సమసిపోయిన తీరు చదివిన వార్త ప్రపంచాల్ని తీవ్రంగా కదలించి కన్నీటిమయం చేసింది. గ్రెహం గారు క్రీస్తు మరణముతో పాలివాడయ్యాడు. స్తెఫను సోదరుడయ్యాడు.

క్రీస్తును ద్వేషించిన వారే స్తెఫను మరణం సమ్మతించారు. అట్లే ధర్మ శాస్త్రాన్ని వఅతిక్రమించాడనీ, దైవ దూషణ చేసాడని, దూషకుడని, వంచకుడని నిందలు మోపి క్రీస్తును సిలువ కెక్కించారు.

గ్రెహం గారు గ్లాడిస్ వారిద్దరూ మిషనెరీసేవ ద్వారా ఇండియాలో కలసికోగా 1983 ఆగస్టు 6వ తేది వివాహం చేసుకున్నారు. భార్య గ్లాడిస్ భర్తను ప్రశంసించేది. "గ్రెహంను బట్టి దేవునికి వందనస్థురాలను. అంతే సమానంగా గొప్ప భర్త, గొప్ప తండ్రి. ప్రతి విషయంలో స్తుతించేవాడు. ఆనందంగా ప్రశాంతంగా మెలిగేవాడు. డబ్బుకై ఎవరినీ యాచించే వాడు కాదు.

మేము విశ్వాసంతో దైవ పరిచర్యలో ఏకమనస్కులం. వారి సంతానం ముగ్గురిలో ఎస్తేరు 1985 నవంబరు 7న జన్మించింది. ఫిలిప్పు గ్రెహం 1988 మార్చి 11న జన్మించాడు. తిమోతి 1992లో జన్మించాడు. ఉదకమండలం (ఊటి) హెబ్రోనులో వారిని విద్యకై పంపారు. వారు సెలవులకు తల్లిదండ్రుల దగ్గర ఒరిస్సాకు వచ్చేవారు. వీరి ముగ్గురు బిడ్డలు దేవునిని, తోటి వారిని ప్రేమించేవారు. వీరికి పాటలంటే కడు ప్రీతి. చిన్నవాడు 6 సం॥ల వయస్సులోనే పాటలు వ్రాసి పాడేవాడు. ఫిలిప్పుది మిషనరీ హృదయం. అందరినీ ప్రేమించేవాడు. అభాగ్యులను అనారోగ్యంగలవారిని ప్రత్యేక శ్రద్ధతో చూచేవాడు. స్నేహితులు గాయపడిన వేళ నేర్పరివలె కట్లు కట్టి ప్రథమ చికిత్స చేసేవాడు. కుష్టురోగులు పరిచర్యలో సహకరించేవాడు. మీటింగ్‌లకు కుర్చీలు వేసేవాడు.

**చిన్నవాడి పాటలో ఒక భాగం :**

"మహిమగల పరలోక ఆసీనుడా
నేను, దేవుడవైన నిన్ను ప్రేమిస్తున్నాను
నీవు నన్ను ప్రేమించు
యేసు ఎన్నడూ చావదు

నేను ఎన్నడూ చావను
నేను పరలోకం చేరినప్పుడు
యేసు నా రక్షకుడు
ప్రభువా, నా దేవా, శక్తిగల దేవా
నేను నిన్ను ప్రేమిస్తున్నాను."

మహిమగల పరలోకాసీనుడిగా నున్న దేవుడిని, ఆ పసిబాలుడు ఎంతగానో ప్రేమించాడనీ, పరలోకం చేరినప్పుడు ఆయనే రక్షకుడని నమ్మాడు. ఆ పసిబాలుడు నిజంగానే 6 సంవత్సరాల ప్రాయంలో లోకంలో ఏమీ అనుభవించకనే ఆ ప్రభుని చెంతకు చేరాడు. 1997 సం॥ కుటుంబమంతా కలిసి ఆస్ట్రేలియా చూడాలని వెళ్ళారు. స్వల్పకాలంలోనే బిడ్డలందరికీ తిరిగి ఒరిస్సాలో గృహంలో స్వంత గృహమని తిరిగి ఆ ఇల్లు చేరాకనే స్థిమితపడ్డారు. గ్రెహం గారి చివరి రాత్రి, ఆ తర్వాత రోజు జనవరి 22, 1999 రాత్రి 12 గం॥ల సమయంలో సంతాలీయు అనేకులు థాంగ్రీ నృత్యం చేయసాగారు. అసలు చీకటి రాత్రి సజీవ దహనం జరిగిన కాళ రాత్రి జనవరి 22, 1990 రాత్రి 11 గం॥ వేళ, జమద్ వార్ నుండి ధారాసింగ్ అనే దుష్టవ్యక్తి, హంతకుని పేరు రబీంద్ర పాల్ సింగ్ ఈ పాతకానికి నాయకత్వంతో ఒక గుంపు బయలుదేరింది. ఆ హంతకుని నేరస్తునిగా 9 సంవత్సరాలుగా పేరు నమోదు చేసారు. పోలీసు శాఖకు సుపరిచితుడు. కొన్ని తెగలు అతనికి అండగా నిలిచాయి. అతనే చివరిలో నేరస్తునిగా ఒప్పుకున్నాడు.

అవుట్ లుక్ అనే పత్రికకు వార్తలు సంపాదించిన సౌతిక్ బిస్వాస్ చెప్పిన వివరాలను బట్టి, ఒక మనోహర్ పూర్ గ్రామస్తునికి తానే స్టెయిన్స్‌ను చంపానని సింగ్ చెప్పినట్లుంది. ఇదంతా ఒక కుట్ర అన్నట్లు పేర్కొన్నారు. పొలాలనుండి లారీలతో, త్రిశూలాలలతో పరుగున ఆ ప్రదేశానికి చేరారు. వారు గురి చూచింది వ్యాన్ మాత్రమే. గట్టిగా అరవడం మొదలు పెట్టారు. చేతిలోని గొడ్డలితో వ్యాన్ టైర్లు గాలి తీసారు. కిటికీలు పగుల గొట్టారు. వారినంతా పారిపోకుండా చూచారు. గ్రెహం గార్ని ఇద్దరి బిడ్డలను దారుణంగా కొట్టారు. త్రిశూలాలతో పొడవబడ్డారు. వ్యాన్ క్రింద ఎండు గడ్డిపెట్టి నిప్పు పెట్టారు.

గ్రెహం గారు యిద్దరి బిడ్డలను కౌగలించి పట్టుకున్నారు. గుండెల్లో దాచుకొని గుసగుసలు చెప్పి ధైర్యం కల్గేలా తప్పక ప్రార్థించి ఉండే ఉంటారు. క్రీస్తు శ్రమలకు అర్హుడని ఆయనకు పూర్తిగా తెలుసు. ఆయన పెదవులపై ఉచ్చరించిన ఒకే విలువైన ఘనమైన నామము "యేసు క్రీస్తు" మాత్రమే. హంతకులు ముగ్గురి మరణాన్ని కళ్ళారా చూచారు.

ఆ మంటల్ని ఆపాలని కొందరు ప్రయత్నించగా, వారిని బెదిరించారు. యీ అనుభవానికి ముందు జరిగిన వివరాలు మరొక స్నేహితుడు తెల్పాడు.

"ఆ రాత్రి 9 గం॥ల సంయంలో రాత్రి భోజనం ముగించారు. రాత్రి 9.45 ని॥ గిల్బర్ట్ అనే విదేశీయుడు కూడా ఉన్నాడు. గుడిసెలలో పడుకున్నాడు. వీరు వ్యాను ప్రాంతానికి 200 మీ॥ దూరంలోనే ఉన్నారు. అర్ధరాత్రి కేకలు విన్పించాయి. తలుపులు బాదారు. 50 లేదా 60 మంది, మండుచున్న కాగడాలు చేతిలో పట్టుకొని వున్నారు. చంపండి, చంపండి, జిందాబాద్ అంటూ అరిచారు. గ్రెహమ్ గారు యిద్దరు బిడ్డలు నిర్దాక్షిణ్యంగా బాధింపబడ్డారు. 1 గం॥ తర్వాత అందరూ దూరమయ్యారు. రూలియా నూరన్ నాయకత్వంలో సైకిళ్ళపై ట్రా గూర్ ముండలోని పోలీసు స్టేషనుకు ఈ వార్త అందించుటకై మనుష్యులను పంపారు. అది మనోహర్ పూర్‌కు 18 మైళ్ళు మాత్రమే. దీనికి ప్రత్యక్ష సాక్షి గ్రెహం గారి డ్రైవర్ హస్ధా. గత 20 సంవత్సరాలుగా స్టెయిన్‌కు తోటి పనివాడు. అతనే మంటార్పుటకు ప్రయత్నించగా అతన్ని తరిమివేశారు. హస్థా తల్లి దండ్రులు కుష్ఠ రోగులు. వారిని ప్రేమతో చూచి వ్యాధి నివారణ చేసినందుకు కృతజ్ఞతగా ఉండేవాడు. తన తల్లి దండ్రులను సంరక్షించిన వార్ని కాపాడుకోలేనందుకు చాలా దుఃఖపడ్డాడు. "నన్ను కూడా వారు బిడ్డలాగే చూసేవారు. నా పిల్లలు వారి పిల్లలు సర్దాగా ఆడుకొనేవారు. పసిపిల్లలను పొట్టనబెట్టుకున్నారని" బిగ్గరగా ఏడ్చాడు.

అంత భీభత్సంలో కూడా ఆ గ్రామస్తుల్లో వింత కాంతి ఆకాశంనుండి తిన్నగా వ్యాన్ వెనుక ఉన్న స్థలంలో ప్రసరించుట చూచామని సాక్ష్యమిచ్చారు. ఈ వార్త తెలిసిన గ్లాడిస్ "నా భర్త, నా పిల్లలు నా దేవునిచేత, దూతల సమూహం చేత బలము పొందియుంటారనేది ముమ్మాటికి నిజం." అని కన్నీటితో స్తుతించారు.

యోహాను 16:33, లోకంలో మీకు శ్రమకల్గును లోకాన్ని జయించాను. ధైర్యం తెచ్చుకోవాలని క్రీస్తు నేర్పారు. గ్లాడిస్ తన కుమార్తె యీ ఘోరమైన శోకాన్ని గుండెల్లో యిముడ్చుకొని ధైర్యంగా నిలిచారు.

చైనీయులు నమ్మకాన్ని బట్టి తమ కున్న బిడ్డలకన్న అధిక సంవత్సరాలు బ్రతికిన తల్లి దండ్రుల బాధను మించిన బాధలేదంటారు. తన భర్త, తన కొడుకులు యికలేరన్న బాధ తన విశ్వాస జీవితానికి విషమ పరీక్షయే. గ్రెహం అన్నయ్య గుండెల్ని పిండే బాధతో కృంగిపోయాడు. ఆయన పలికిన మాటల్లో "హంతకులకు సిగ్గు కలుగునట్లు వీరిపై పగతీర్చుకోరాదు." అన్నాడు.

క్రైస్తవులు క్రియను బట్టియే కాక ప్రతి క్రియలను బట్టి తెలియబడతారన్న మాట నిజమే. ఈ ప్రపంచానికి స్టెయిన్స్ యింటివారు నిజమైన క్రైస్తవ విశ్వాసుల సాక్షమెట్లుండాలో లోకానికి ప్రదర్శించారు. రెండు రకాల సాక్షులను చూడగలము. త్యాగం చేసిన హతసాక్షులు గ్రెహం వారి యిద్దరు బిడ్డలు కాగా, గ్రెహం భార్య గ్లాడిస్ ఆమె కుమార్తె ఎస్తేరు, యిద్దరూ కఠిన శ్రమలో శత్రువులపై చూపిన క్షమ. తోటి కుష్ఠరోగుల పరిచర్యలో అంకితమగు త్యాగం మరువరానిది.



# భూస్థాపన

ఒరిస్సాలో కటక్‌లో శవపరీక్ష జరిగిన తర్వాత పూలతో శవపేటికలను అలంకరించారు. దొరకు అంతిమ నివాళులర్పించాలని వేలాది ప్రజలు విచ్చేసారు. యీ వార్త విని చలించి వారి అంతిమ నివాళలర్పించాలని వివిధ ప్రాంతాలనుండి అనేకులు విచ్చేసారు.

దుకాణాలు మూసివేసారు. ఆనాటి కార్యక్రమాలన్ని స్థంభించాయి. ప్రభుత్వ ఉద్యోగులు ప్రదీప్ మొహంతీ మరియు అనేక ప్రముఖులు విచ్చేసారు.

ఈ భూస్థాపన సామాన్యమైనది కాదు. విభిన్నమైనదే. ఎందువలననగా సామాన్యంగా బంధువులు స్నేహితుల రాకకు బదులుగా స్థానికులు అనామకులు, సమూహికంగా చక్కని క్రమంలో జరిపించారు. సమస్త ఏర్పాట్లు దేవుడే నిర్వహించారు. సమృద్ధియైన దేవుని కృపతో అతి చిన్న పెద్ద పనులన్నీ సవ్యంగా సమాప్తమయ్యాయి.

విశేషంగా గ్లాడిస్ గారు తనను ఓదార్చేవారు దుఃఖిస్తుండగా ఆమె వారిని ఓదార్చారు. బైబిలులో యోహాను 14 అధ్యాయము కీర్తనలు 91 వంటి ఆదరణ వాక్యాలు చదివి వినిపించి సంతాలీ భాషలో పాటలు పాడారు. ఈ సంఘటన భూస్థాపనకు విచ్చేసిన జన సమూహాలు కన్నీరు కార్చారు.

ఆమె జీవితంలో జీవముగల దేవుని వాక్యాన్ని నమ్మి, ప్రతి వాగ్ధానాన్ని





స్వతంత్రించుకొనిన అనుభవంలో విశ్వాసయాత్ర ఒంటరిగా ధీరురాలిగా ఆరంభించింది. ఆమె పాడిన పాట పలువురి హృదయాన్ని ద్రవింపజేసింది.

దీనుడైన యేసు వంటి మిత్రుడు ఎవరూ లేరు. ఒక్కరైనా లేరు. మన ఆత్మరోగాలు బాగుచేయువారు ఒక్కరైనా లేరు. యేసు మన ఈతి బాధలన్ని యెరుగును. దినారంభం నుండి అంతం వరకు నడిపించేది యేసే.

2. మనకు దేవుడు సమీపంగాలేని ఘడియలేదు. ఇంత నిశీధరాత్రి మరొకటిలేదు. అయినను, యేసు ప్రేమ త్రాణపుట్టించును." పాట మధ్యలో తన ముద్దుల బిడ్డల రూపం లేని వారి శవపేటికలు చూస్తూ" తిమోతి చిన్న బాబుకు గులాబీలంటే ఎంతో ప్రీతి. ఎన్నో పూలలో అలంకరించుట బాగుంది. అంటూ గ్లాడిస్‌గారు ప్రశంసించారు.

రోమా 8:38, మరణమైన హింసయైన మరి యేదైనా క్రీస్తు ప్రేమ నుండి ఎడబాపున దేమీ లేదనే వాక్యం వీరిపట్ల అక్షర సత్యము. యేసు ప్రేమ నిత్యం నిలిచేది. సూర్యుడున్నంత కాలము చిగిర్చేదే రేపటిని ఎదుర్కొనగల నిరీక్షణ నిచ్చేది. ఆ నిత్యమైనది క్రీస్తు ప్రేమయే. మరణవార్త నందుకున్న గ్లాడిస్ నిబ్బరంగా నిలిచింది.

భర్త మరణించాడు. తన యిద్దరి బిడ్డలను పొదవి పట్టుకొని, ముగ్గురు కలిసి సజీవ దహనకాండలో ధగ్నమై బూడిదగా మిగిలారని, మూడు ఆకారాలు బూడిదగా స్పష్టంగా కౌగలించిన రూపాలు కన్పించాయని యీ వివరాలు వెంటనే తెల్పుటకు ప్రజలు భయపడి, వ్యాను మాత్రం కాలిందని చెప్పారు. ఆ తర్వాత తెలుసుకున్న ఘోరవార్తను అశనిపాతకంగా తగిలింది. కాస్త తేరుకొని ఏకైక కూమార్తెను కన్నీటితో కౌగలించుకొని

"అమ్మా, ఎస్తేర్, యిక మనమిద్దరము ఒంటరిగా మిగిలాము 14 జనవరి 1999 వాక్య ద్యానంలో సందేశం అమెను వింత ఓర్పు ధైర్యాన్నిచ్చింది. ఒక గ్రుడ్డిపాప అనుభవం ఆమెను మానసికంగా స్పందించింది.

ఒక 12 సంగల వయస్సుగల గ్రుడ్డి పాప కంటి చూపు క్రమేణా పోగొట్టుకుటుంది. ఆ స్థానిక పాస్టరుగారితో "అయ్యా, నా చూపును దేవుడు తీసికుంటున్నాడు" అని చెప్పింది. వెంటనే పాస్టర్ గారి జవాబు.

"జెస్సీ తీసికొననీయకు తిరిగి దేవునికిచ్చివేయి." ఆభాగము చదువగానే" నా భర్త, నా పిల్లలు, సమస్తాన్ని దేవునికై యిచ్చివేయగలనా? ఆ ప్రశ్న దేవుడడిగినట్లు భావించింది. తెలియకనే కళ్ళల్లోనుండి నీరు కారాయి.

ప్రభువా నాకున్న సమస్తము నీకు సమర్పిస్తున్నాను" అని ప్రార్ధించింది. అబ్రహాము ఇస్సాకును బలిగా యివ్వలేదా? అట్లే దీవెన కర్తయగు దేవుడు ఆమెను అసాధారణ రీతిగా బలపర్చాడు. ఆమె పెద్దకుమారుని తలంచి దుఃఖిస్తూ ఆలోచింపసాగింది. ప్రతి సెలవులలో అతనీ పాట తప్పక పాడేవాడు అది మరణ సమయాల్లో పాడే పాట.

పల్లవి : అంత్యదినమందు దూత బూరనూదు చుండగా
నిత్యవాసరంబు తెల్లవారగా - రక్షణందు కొన్నవారి
పేర్లు పిల్చుచుండగా - నేను కూడ చేరియుందు నచ్చటన్
నేను కూడ - చేరియుందున్ - నేను కూడ చేరియుందున్
నేను కూడ - చేరియుందున్ - నేను కూడ చేరియుందు నచ్చటన్

ఆ తల్లి ఆ పాటను ఆ సందర్భాన్ని గుర్తుంచుకుంది. ఈ పాట రచయిత జె.యు. బ్లాక్. ఒక పాస్టరుగారు లేని సంఘంలో సండేస్కూలు పిల్లలపేర్లు పిలిచినప్పుడు 14 సం॥ల పేద బాలిక ఆహ్వానింపబడింది. తరచుగా ఆమె ఆత్మీయ మేలుపొందింది. కాని ఒకరోజు హాజరు కాలేదు. పేర్లన్నీ పిలువగా ఆమె హాజరు కానందున ఎంత బాధపడిందో ఆలోచిస్తూ, పరలోకంలో "దేవా నా పేరు పిలువ బడుచుండగా నేను హాజరు కావలెనని" అక్కడే ప్రార్థించి యింటికి వెళ్ళాడు. యింటి వద్ద యీ భావంలో నుండగా నీవే ఎందుకు వ్రాయకూడదు? అనే భావం వెంటాడగా 15 ని॥ల్లో పాట వ్రాసి ముగించాడు. భార్య సంగీతం జతచేసింది.

ఎట్టిమార్పులేక ఆ పాట అనేకుల అభిమానాన్ని చూరగొంది. ఈ పాప గ్లాడిస్ గార్ని మరొకసారి గుండెల్లోతుల్లో తాకి, క్రీస్తు హాజరుపట్టి పిలిచినప్పుడు పేరుందని చెయ్యెత్తి పిలిప్పు, వెళ్ళిపోయే వయస్సు కాదు గానీ నా బిడ్డలిద్దరి పేర్లు నా భర్తతోపాటు పిలువ బడ్డాయని తలంచింది. స్టెయిన్స్‌గారు కూడా యీ ఆకస్మిక మరణానికి సిద్దపడ్డారని తలంచింది. ఎందువలననగా ఆయన చివరిగా చదివిన పుస్తకము హతసాక్షి గురించియే. జంగిల్ ఫైలెట్ 1956లో హతమార్చబడ్డారు. ఈ మరణ హోమంకు బలైన తన వారిపట్ల ప్రభువు చిత్తముందని గ్రిహం భార్య, ఎస్తేరు క్షుణ్ణంగా గ్రహించారు.

"హిందూ దేశం వదలి వెళ్ళిపోతారా? అమ్మగారూ" అని అమాయకంగా బెంగతో కుష్టువారు ప్రశ్నించారు. "వెళ్ళనే వెళ్లను. నా భర్త, నా పిల్లలు ఈ దేశం కోసం వాళ్ళు ప్రాణ త్యాగం చేసారు. హిందూ దేశం నా దేశము. యిక్కడ వుండడం నా కెంతో సంతోషము. క్రైస్తవ జీవితంలో అతి ప్రాముఖ్యమైనది దేవుని చిత్తాన్ని తెలిసికోవడం నేను యీ దేశాన్ని చేరక ముందే దేవుని పిలుపును నమ్మాను. ఒరిస్సాలో నాకు కుష్టురోగుల సేవయే. దేవుని సంపూర్ణ చిత్తమని తెలిసికున్నాను. నేను విశ్వసించిన నా క్రీస్తును రుచి చూచి యెరిగితిని. ప్రభువు నన్ను వారి దగ్గరకు పిలుచువరకు ఆ సేవలో నన్నుంచగలరు. బైబిల్ ప్రకారము శరీరాన్ని వదలి దేవుని సన్నిధిలో నుండుటయే క్రైస్తవుని మరణము గురి. మంటలు లేని పరలోకం నన్ను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నారు. మిషన్ ఫీల్డులో, మలేరియా, పచ్చకామెర్లు, కలరా వ్యాధులకు గురికాకుండా మత ద్రోహుల చేతిలో సాక్షులుగా మరణించుట ప్రభువుకు ప్రీతికరము ప్రతి ఒక్కొక్కరిని దేవుడు తన లక్ష్యం కొరకు దేవుడు పిలుస్తాడు. యిచ్చిన కార్యం ముగించిన పిదప దేవుడు తనతో ఉండడానికి వాళ్ళను తన గృహానికి పిలుస్తాడు. రేపటి గూర్చి భయం లేదు. పేదవారికి, కుష్టురోగులకు సేవ చేయాలని పిలిచిన దేవుడు వారిని ఎంతో ప్రేమిస్తున్నాడు. వారు దేవునికెంతో ప్రశస్తమైనవారు. నా భర్త, నా పిల్లలు వీరిని ప్రేమించారు. నేను ప్రేమిస్తున్నాను. క్రీస్తే నా శక్తి, నా ఉనికి.

హెబ్రీ 13:5, నిన్ను విడువను ఎడబాయననే వాగ్దానం నా కిష్టం. తన కిష్టమైన పనివారిని సేవకై ప్రభువు పిలుచుకొని మధుర వాసనలు వెదజల్లే త్యాగపూరిత జీవితం జీవించాలని కోరుతున్నారు. నన్ను పిలిచిన పిలుపుకు నమ్మకంగా ఉండాలి. విడిచిపెట్టి వెనుకకు వెళ్ళు అనే శోధన శ్రమ, బెదిరింపుకు లొంగరాదు.

గ్లాడిస్ గారి సందేశ సారాంశమంతా ఆ ప్రాంతీయులందరికీ అవగాహనయ్యింది. "దేవుడు గొప్పవాడు. మేము అనాధలుగా విడువ బడలేదు." అని దేవుని స్తుతించి, మరింత ప్రేమతో గ్లాడిస్ నేడు సహకారానందిస్తున్నారు. గ్లాడిస్ యింటిలోని పటంలో ఒక మంచి మాట ఉంది. **దేవుడే నా కాశ్రయం. నా దుర్గం** మన దేవుడు తమ ప్రాణాలను సహితం యిష్టంగా అర్పించే త్యాగవంతులు; నీ చిత్తమే అని అంతము వరకు సహించి దేవుడు యోగ్యుడని నమ్మే విశ్వాసులకై ఎదురు చూస్తున్నాడు.

హెబ్రీ భక్తుడు చెప్పినట్లుగా తన చిత్తము నెరవేర్చుటకు సంపూర్ణముగా లోబడువారి ద్వారా దేవుడు ఏమి చేయగలడో లోకం చూడవలసియున్నది."

నిజమే మారుచున్న యీ లోకంలో మనుజులు మారినా మారునా ప్రభు యేసు ప్రేమ! మారనే మారదు. "సజీవ దహనం" సందర్భంలో పలువురు తమ భావాలు వ్యక్తం చేసారు. ప్రధాన మంత్రి వాజ్‌పాయ్ గారు

1 నేను సిగ్గుతో తలను దించుకున్నాను." సుప్రీము కోర్టు ఆద్వర్యమున ఒక న్యాయ విచారణ కమిటీ ఏర్పాటు చేసారు. 2. ఇండియా టుడే పత్రిక అట్టపై దహించు అవమానం అని వ్రాశారు. అంతర్జాతీయ పత్రిక టైమ్స్ లండన్ వారిది, న్యూయార్క్ టైము, చికాగో ట్రి, బ్యూన్ టీ ఆస్ట్రేలియన్ సిడ్ని మార్నింగ్ హెరార్ట్ యీ చర్యను ఖండించాయి.

హతసాక్షుల మరణ వార్త ప్రపంచాన్ని కుదిపేసింది.

3. వియాదవ్ జిల్లా సంబ్ కలెక్టర్
"పట్టణానికి వెలుగైయున్నాడు. ఆస్ట్రేలియాలో గుర్తింపులేనివాడు.

4. స్థానికంగా జీవించే కుష్టువారు కన్నీరు కార్చారు.

"మా ప్రపంచం చీకటి మయం మృత్యువును సమీపించేవారం. మేము యోచించినప్పుడు రాళ్ళు రువ్వేవారు. అంటరాని వాళ్ళమని నీచంగా చూచేవారు. పూర్వజన్మ పాపంవల్ల వ్యాధి వచ్చిందని పురుగుల్లా అడవుల్లో చనిపోవాలని కోరుకొనేవారు. దొరగారు, అమ్మగారు మమ్ములను ఆప్యాయంగా చూచి మా పుండ్లు కడిగి మాకు క్రీస్తు బోధలన్ని

కథలుగా వివరించి చెప్పేవారు. అంత దయగల బాబు మాకు దూరమయ్యాడని" ఏడ్చారు.

5. మిడ్ డే పత్రిక వారు "మిలియన్ల హిందూ దేశస్తులు గ్లాడిస్ గారితోను ఆమె కుమార్తె. ఎస్తేరు వెంట ఉన్నారని" ప్రకటించారు. మార్కు 10:43,47.

ప్రముఖుడవ్వాలని కోరేవాడు దాసుడై యుండాలి గ్రెహం గారు అతని కుటుంబము కుష్టురోగులను మానవులుగా మార్చారు. వీరి మరణము క్రైస్తవ్యము కంటే మానవత్వానికి తీరని నష్టం. ఏ హిందూ కుష్టురోగులకు ఆయన సేవ చేసాడో వారు తమ రక్షకుని పోగొట్టుకున్నారు. రోమా 12:14,17

మిమ్ములను హింసించు వారిని దీవించుడి. కీడుకు ప్రతికీడు ఎవరికినీ చేయవద్దు. 1 యెహాను 4:4. చిన్న పిల్లలారా, మీరు దేవుని సంబంధులు. మీలో ఉన్నవాడు లోకంలో ఉన్నవాని కంటే గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు. రోమా 12:18-21

ప్రియులారా, పగతీర్చుకొనక ఉగ్రతకు చోటియ్యుడి. మేలు చేత కీడుజయించాలి. గ్రెహం స్టెయిన్ గారి కుటుంబమే కాక కుష్టురోగుల సేవలో నిమగ్నమైన త్యాగ శీలురున్నారు. వేరా 42 సుదీర్ఘ సం॥ సేవలో మధురమైన స్వభావంతో ఎందరినో తాకి సేద తీర్చింది.

కేట్ ఆలెన్‌బే సోదరి గ్రేస్, కుమారి డాసన్, శ్రీ గ్రిమ్స్, శ్రీ నికల్సన్ మొ॥ లగు ప్రముఖులు. వీరి జీవితాలు దాదాపు మన జీవితాలులాగే దీప స్థంభం మీద చిన్న వెలుగు, కానీ ప్రభువునకు మనలను సమర్పించుకొన్నట్లైతే చిన్న వెలుగు దేదీప్యమైన వెలుగుగా మారుతుంది. బలహీనులైన వీరు అందరూ చదివి తెలుసుకుంటున్న పత్రికలు. వీరు నశించుచున్న లోకమునకు నిరీక్షణ కలిగించు వారుగానున్నారు. ధైర్యముగా వీరివలె మనము మన సమస్తమును సమర్పించుకోగలమా?

స్టెయిన్స్ భార్య గ్లాడిస్ తాను నిజ క్రైస్తవురాలినని, యేసుక్రీస్తు అనుచరురాలినని లోకానికి ఋజువు చేసింది. ఆమెకు ఎంతో విషాదం ఎదురైనా, "నాకు ఎవరిమీదా కోపంలేదు. వారు చేసిన ఆ తప్పు క్షమించబడాలి.

"నా దేవా, వారు ఏమిచేయుచున్నారో వారెరుగరు వారిని క్షమించు" అని యేసుక్రీస్తు చెప్పిన మాటలు పలికారు.

శతాబ్దాల తరబడి సంఘం శ్రమల పాలవుతుంది. ఇరవై శతాబ్దము హతసాక్షుల శతాబ్దమని గుర్తింపబడుతుంది.

ఈ శతాబ్దంలో 3100 మిలియన్లకంటే ఎక్కువ హతసాక్షులైనట్లు WEF ప్రపంచ సౌవార్తికుల సహవాసం లెక్కలు తేల్చాయి.

స్వామి వివేకానంద మాటల్లో యేసుక్రీస్తు మనకు తెలియనివాడు కాదు. మన ఈశాన్యలోకానికి చెందినవాడు. యేసుక్రీస్తు ఆ హింస సూత్రంను భారత దేశము మాత్రమే





గ్రహించగలడు." అన్నాడు. గాంధీగారు కూడా బైబిలులో చెప్పారు. చదవాలని ప్రయత్నించానన్నాడు. ఇతని జీవిత ప్రారంభంలోనె యేసు బోధలకు ఆకర్షితుడయ్యాడు. నెహ్రూ లేఖనాలలో ఏప్రిల్ 12,1932 లో ఇంగ్లాండు పశ్చిమ యూరఫ్ 1 రోమ్ దేశాలకు వ్యాపించకముందే క్రైస్తవ మతం మన దేశంలో ఉంది. యేసు చనిపోయిన 100 సం॥లోపే క్రైస్తవ మిషరీలు సముద్రయానం చేసి దక్షిణ హిందూదేశంలో ప్రవేశించగా ఆనందంగా ఆదరించి విశ్వాసం గూర్చి ప్రకటించుటకు అనుమతించారని వ్రాసారు. క్రీస్తును స్వీయ రక్షకునిగా యెరుగనప్పటికీ క్రీస్తు విలువ తెలిసిన విశ్వాసులు కాని వారు గొప్పగా సాక్ష్యమిస్తుంటే క్రైస్తవులమైన మనము క్రీస్తు బోధలు పాటించబద్ధులమే. అపో. 1:8

శిష్యులను బూదిగంతాల్లో సాక్షులుగా ఉండమన్నట్లు వాక్యం ద్వారా నేడు మనతో మాట్లాడుచుండగా క్రీస్తు ప్రేమ జ్వాలల వేడిమి నిన్ను నన్ను తాకుతుందా? ప్రశ్నించుకోవలసిన సమయం ఆసన్నమైంది. మనం వెలుగుగా ఉన్నామా? పత్రికలుగా లోకంలో చదువు చుండగా ఏది నీ సాక్ష్యం? ఏది నీ త్యాగం?

యేసు వార్తను చాటించగ లేచి రారమ్ము ఓ క్రైస్తవా అని పాడుతున్నాము. లేమ్ము తేజరిల్లుమనే దేవుని స్వరాన్ని విందామా? వెళ్ళెదవా లేక పంపెదవా ప్రశ్నకు మన జవాబేమి? మందిరము పడియుండగా మందుడవై యుంటూ సరింబీ గృహాల్లో సంతోషించే సమయమా?

క్రీస్తు అనుచరులముగా పదండి ముందుకు ప్రియయేసు సేవకు సాగిపోదాం సర్వాంగ కవచంతో సైనికులముగా కాల్చబడుటకై నా శరీరం అప్పగించనను ప్రేమలేని వాడనైన వట్టి వాడనే అని గ్రహించుచున్నామా? సజీవయాగముగా నా శరీరము సమర్పించుటకు చివరకు సజీవ దహనమగుటకు నీ చిత్తము ప్రభువా అని అనే ధైర్యం గల విశ్వాసులంగా సాగిపోదాం.

అట్టి కృప మనకు దేవుడే దయచేయును గాక.

నరులెల్లరు నన్ను విడిచినను - శరీరము కుళ్ళి కృశించినను
యేసు చాలును - చాలును - యేసు చాలును - చాలును
ఏ సమయమైనా - ఏస్థితికైనా - నా జీవితములో యేసు చాలును.

# వేదనలు శోధనలు, అవసరాలలో ఆదుకున్న రక్షకుడు నా క్రీస్తు



హిందూ సాంప్రదాయ కుటుంబంలో సామాన్యంగా పూజలు చేసే కుటుంబంలో జన్మించాను.

నా పేరు వేణు. మా తల్లిదండ్రులకు వరుసగా ఐదుమంది మగపిల్లలు కల్గారు. ఆడపిల్ల కావాలనే ఆశగల మా అమ్మ, తన స్నేహితురాలు ఇంటి ప్రక్కగా నివసిస్తూ, క్రీస్తును నమ్మిన వారైనందున, తన కోరిక తెల్పింది. ఆమె ఎంతో భారంతో ఆడపిల్ల కావాలని ప్రార్ధించారు. దాని ఫలితంగా నేను పుట్టాను. అమ్మలో కాస్త విశ్వాసం కల్గింది. కానీ 15 సంవత్సరాలుగా యేసును గూర్చి తలంచలేదు.

నేను 10వ తరగతి వరకు చదివాను. నాకు బంధువులబ్బాయితో వివాహం కుదిరింది. నా భర్త చాలా యోగ్యుడు. ఆప్యాయత గలవాడు. చిన్న తనం నుండి నన్నే పెండ్లి చేసుకోవాలని కోరుకొని, అందరినీ ఒప్పించి నన్ను తన భార్యగా చేసికున్నాడు. మంచి భర్తను పొందినందుకు చాలా ఆనందించాను. కొన్ని నెలలో నా జీవితం తల్లక్రిందులయింది. శ్రమలు వేదనలు చుట్టు ముట్టాయి.

కీర్తనలు 34 నీతిమంతునికి కల్గు ఆపదలనేకములు వాటన్నిటినుండి విడిపించగల శక్తిమంతుడు క్రీస్తేనని ఆ ప్రభువును స్తుతిస్తున్నాను. మా నాన్న గారికి అకస్మాత్తుగా అనారోగ్యము కల్గింది. కోలుకోలేదు. కాని మరణించారు. నేను పుట్టింటికి చేరాను. కొన్ని నెలలు అమ్మకు తోడుగా ఉన్నాను. తిరిగి నా భర్తను చేరాను. నేను భర్తతో సుఖ జీవనం సంసార జీవనం కాలము కేవలము మూడు నెలలు మాత్రమే. సైతాను కబంధ హస్తాలలో నలిగిపోయి నా భర్త వ్యాధిగ్రస్తుడై నన్ను వదలి వెళ్ళిపోయాడు. మరణం ఎదుర్కున్న నాతో దుఃఖం, వేదనా భారంతో నలిగిపోయాను. వ్యాధికి కారకులు వారి మేనమామ గారే తన కుమార్తెను నా భర్తకు పెండ్లి చేయదలచి ఎన్నో సంవత్సరాలు వేచియున్నాడట. చివరకు నన్ను పెండ్లాడుటను బట్టి, నా భర్తపై విరక్తి, కక్ష, పగతో చేతబడి ఉపయోగించగా, దాని ఫలితంగా నా భర్త మరణించుట, హృదయ విదారకంగా నా బ్రతుకు కన్నీటిమయమయింది.

అన్నయ్యల పంచాన చేరాను. తిరిగి కొన్ని సంబంధాలు చూచి బలవంతంగా పెండ్లి చేసి భారంగా లేకుండా వుండాలని నా అన్నయ్యలు తీవ్ర ప్రయత్నాలు చేసారు. విధవరాలిననే జాలితో ముందుకు వచ్చిన వారి ప్రశ్నలు "నీ భర్త ఎందుకు చనిపోయాడు? నా మానసిక క్షోభతోపాటు, జవాబు లేని ఈ యక్ష ప్రశ్నలకు తలఒగ్గి సహించలేక



72 Grace Vijaya 5

వివాహమనే ఆలోచన ప్రక్కకు నెట్టినాను. అన్నయ్యలకు నా ప్రవర్తన చాలా క్రోధానికి దారితీసింది. నాతోపాటు అమ్మను నన్ను పోషించుట భారమని, స్వంత ఇంటిలో జీవించుటకు ఎట్టి యోగ్యత లేని వ్యక్తిగా అమ్మను ముందుగా ఇంటినుండి తరిమివేశారు. నేను అమ్మను వెంబడించి, ఆస్థి దూరమైనా మనశ్శాంతితో దూరంగా జీవించాలని ఆశించి, సుబ్బాయమ్మ గారి యింటికి సమీపంలో చిన్న ఇల్లు అద్దెకు తీసుకొని, మా జీవనమారంభించాము. నేను దగ్గరలో నున్న ఒక రెడిమెడ్ షాపులో పనిచేయసాగాను. నాకు వచ్చే జీతంతో, నా స్వంత కష్టార్జితంగా కుట్టు పనులు చేస్తూ దివ్యంగా అమ్మను పోషించగల్గుట దేవుని అపార దయ, కృప మాత్రమే.

అన్నయ్యలు మమ్ములను యింటినుండి గెంటివేసిన రోజుల్లో మా అమ్మ మాత్రం చాలా కృంగిపోయి, "ఈ కష్టాలు నేను భరించలేను" అంటూ రైలు క్రింద పడుటకు పరుగెత్తింది. విజయమ్మ అనే క్రైస్తవ సోదరి ఈ స్థితిని గ్రహించి రైలు పట్టాల నుండి అమ్మను తొలగించారు.

"అమ్మా లక్షమ్మా, యిది మంచి పనికాదు మరణము వద్దు." అని ఆదరించి ధైర్యం చెప్పి పంపారు. ఆవిధంగా మరణము తప్పింది. అదే సమయంలో దేవుని మెల్లని స్వరం మా అమ్మను ఆదరించి నిలబెట్టింది.

"నేనున్నాను. ఆదరించగల సమర్ధుడను." ఆ మాట ప్రప్రధమంగా క్రీస్తును ప్రేమించుటకు పునాదిగా నిల్చింది.

అమ్మను, నన్ను, స్టీవెన్ గారు రోకళ్ళ పాలెం సహవాసంలో వారి అక్క మనోహరమ్మ గారు మా ఇంటికి సమీపంలో నివసిస్తూ అనేకులకు సాక్షిగా ఉండేవారు. వారింట్లో ప్రార్ధనా గీతాలు వాక్యాలు విని సుబ్బాయమ్మ గారు రక్షింపబడ్డారు. వీరంతా కలిసి నన్ను, అమ్మను బలపర్చారు. ప్రకాష్ గారు యువతీ యువకులకు ప్రత్యేక సందేశాలిచ్చే వారి వారి వాక్య ప్రభావం నా హృదయాన్ని తెరిచింది.

2004 సం॥ నుండి మా అమ్మ సహవాసంలో పాల్గొని సుబ్బాయమ్మ గారి మేడగదిలో ప్రార్ధించుట క్రైస్తవ సహవాసంలో ఎడతెగక నిలిచి నన్ను కూడా నిలబెట్టింది. క్రీస్తు ఎందుకీలోకానికి వచ్చారు?

మత్తయి 1:21 ప్రజలను వారి పాపములనుండి విడిపించుటకే అని నేను నమ్మాను.

యోహాను 1:14 యేసు మన మధ్య నివసించి, మన కష్టాల్లో ఆదరించడానికే వచ్చారని తెలిసికొన్నాను.

ద్వితి 28 అధ్యాయంలో మనం విధులన్నీ పాటిస్తే దేవుని ప్రేమించి కట్టడలను అనుసరిస్తే ఆశీర్వదిస్తారని ధృఢంగా విశ్వసించాను.

రెండు సంవత్సరాలుగా నేను వాక్యములో బలపడి రక్షణకు సిద్ధముగానున్నానని గ్రహించి బాప్తీస్మ అనుభవాన్ని పొందాను. ఆయన సిలువలో కార్చిన రక్తధారలే నా వంటి

నిర్భాగ్యురాలినైన పాపికి ఆశ్రయమని దేవుని సంపూర్ణంగా ఆశ్రయించిన తర్వాత చెప్పశక్యమైన శాంతి ఆనందం నా హృదయంలో ఉప్పొంగసాగింది.
రోమా 8. మరణమైన హింసయైనా మరి ఏదైనా క్రీస్తు ప్రేమనుండి ఎడబాటు కల్గించలేదని, ధరలో ప్రేమలన్ని అశాశ్వతమని నమ్మాను. లోకానికి భయపడి పుస్తెల తాడు ఉంచుకున్నాను. యివత నన్ను ఆశించరని భావించాను. అవమానాలు రాకుండా జాగ్రత్తపడాలని ఆశించాను.

“విజయ అనే సోదరి అన్నీ సమర్పించుకొన్నారు. ఆమెకిచ్చిన ధన్యత నీ కిస్తానన్నారు. అపనమ్మకం వద్దని స్వయంగా ప్రభువే నాతో మాట్లాడి నన్ను ధైర్యపర్చాడు. ప్రార్థిస్తూ ఉండగానే దేవుని మెల్లని స్వరం నేను భాగ్యం ప్రభువిచ్చారు. హల్లెలూయ. సామెతలు 1 అధ్యాయంలో జ్ఞానమును ఉపదేశిస్తానని రక్షణ విలువ గ్రహింపజేసారు. పాస్టర్ గారి రూపంలో సామెతలు 1వ అధ్యాయము చదవమన్నారు. స్పష్టంగా చదువు. దానిలోని మర్మాలు గ్రహించు అన్నారు. ఈ అనుభవం మా దైవజనులకు తెల్పాను. అప్పుడే బాప్తీస్మంకై సిద్దపాటు ప్రభువిచ్చారని గ్రహించి 2004 సం॥ నవంబరు 8వ తేదీ ముంచడం బాప్తీస్మం తీసుకున్నాను. ఏ లోటు లేకుండా ప్రభువే నన్ను పోషిస్తూ నడిపిస్తూ నన్ను మా అమ్మను మంచి కాపరిగా శాంతికరమైన సహవాసంలో నడిపించి ప్రేమిస్తున్నారు. నాకు కల్గిన దానిలో నుండి నాకన్నా లేని వారికి సహాయపడు కృపనిస్తున్నారు. వ్యక్తిగతంగా ప్రతి అవసరంలో దేవునినే అడిగి పొందుకొనుట నేర్పించారు.

అనారోగ్యాల్లో, ఆర్థిక సమస్యలో ప్రార్థించగల్గుతున్నాము. అనేక ఆత్మల భారాన్నిచ్చారు. సమస్యలు పట్టించుకోవడం మానేసాము. మా అమ్మ విశ్వాసాన్ని గమనించి మా మూడవ అన్నయ్య భార్య ప్రభువును నమ్మి మా సహవాసంలో పాల్గొంటుంది. అది ప్రభువు చేసిన గొప్ప అద్భుతం. ఇటీవల త్రాగుడుకు బానిసగా నున్న మూడవ అన్నయ్య ప్రభువును నమ్ముటలో ఆసక్తి చూపుచున్నారు. మా స్వంత ఇల్లు ఆస్తిగా మిగిలించి మా అన్నయ్యల రాతి గుండె తీసివేసి మాంసం గుండె నిచ్చి మా అమ్మ పట్ల జాలి కలిగి ఇల్లు అమ్మి సొమ్ముయిస్తానని మాట ఇచ్చారు.

హబక్కూకు, నాకు మా అమ్మకు, అంజూరపు చెట్లు పూయకున్నను, ఉన్నా లేకున్నా దేవుని దయ చాలును యేసయ్యా అని సంతోషంతో విశ్వాస యాత్రలో సాగిపోతున్నాము. మా దీన కుటుంబానికై ప్రార్థించండి. “ధరలోని ప్రేమలన్నియు స్థిరము కావు కరిగిపోవును. క్రీస్తు యేసు కల్వరి ప్రేమ కడవరకు నిలిచి ఆదరించును. ఆమెన్!

నా కొరకు అమ్మ కొరకు ప్రార్థించండి. నా ప్రభువుకు మీకు వందనములతో ప్రభువునందు సోదరి

వేణు





# బోధించి భక్తి నేర్పిన గురువు నా రక్షకుడు

శ్రీమతి. సురేఖ



నా పేరు సురేఖ. ప్రభువును నమ్మిన తర్వాత షారోను రూతు అని పేరు మార్చారు.

నా బాల్యమంతా విజయవాడ వన్‌టౌన్ లోనే గడిపాను. హిందూ హైస్కూలులోనే విద్యాభ్యాసం, తర్వాత బి.ఎ. చదివాను. అమ్మ గారిల్లు దగ్గరగా ఉండేది. చాలా ఉల్లాసంగా గడిపిన, నాకు ఒక అక్క ముగ్గురు అన్నయ్యలున్నారు. అందులో చిన్నదాన్ని, గానీ వివాహం 1997 సం॥లో విజయవాడు మారుతీ నగర్‌లో ఒక పెద్దకుటుంబానికి పెద్దకోడలనై గొప్ప బాధ్యతలెన్నో స్వీకరించు భారంపైబడింది. నన్ను వెంటనే ఆదరించి ధైర్యం చెప్పే అమ్మను కోల్పోయాను. మెట్టింటిలో జీవితంలో కష్టసుఖాలు చెప్పుకొనే అలవాటు లేక మౌనంగా నిలిచి నా పనులు నిర్వహించుకొనుట అలవాటయింది. అనుకొనని రీతిలో విగ్రహాలు లేని క్రైస్తవ విశ్వాసిగా మా అత్తగారున్నారు. గత 30 సంవత్సరాల క్రితము క్రీస్తును నమ్మి విగ్రహారాధనకు దూరమై మంచి సహవాసంలో ఉండే వారైనందున నేను పూజలు చేయు అవసరత కుదరలేదు. నా భర్త వ్యాపారము చేసేవారు. బాల్యంలో నేను పూజలపై ఎక్కువ మమత చూపేదాన్ని కానందున తేలిగ్గా విగ్రహాల జోలికి పోకుండా సరిపుచ్చుకున్నాను. కానీ నాకు క్రీస్తును గూర్చి, రక్షణానుభవాన్ని గూర్చి వివరించి బాధ్యతగ బోధ చేసినవారెవరూ లేదు.

బాల్యంలో యింటింటికీ తిరిగే ఒక ముసలమ్మ గారు మా యింటి లోనికి ప్రవేశించి, క్రీస్తును నమ్ముటకు ఏ కులమైనా పర్వాలేదు. క్రీస్తులో మహిమ ఉంది. స్వస్థత ఉంది. శరీర మానసిక వ్యాధుల్ని బాగుచేయు శక్తిమంతుడు. అందరితో మాట్లాడినట్లు మాట్లాడవచ్చు ఒక్కొక్క సారి కలలోకి వచ్చి బోధిస్తారు. వివరంగా నేర్పుతారమ్మా. నాకయితే తెల్లని దేవ దూతలు కన్పించారు. మా యింటి షాపులో చిల్లర కొట్టుకు వచ్చే కాగితాల్లో బైబిల్ దొరికింది. అది యింట్లో దాచుకున్నాను. మా అత్తగారు ప్రభువును ఏ నాడో నమ్మారు. సురేఖకు బైబిలు అవసరంవస్తుంది. నీవు వుపయోగిస్తావో అన్నారు. సరదా కొరకు అన్నమాట భవిష్యత్తులో నెరవేరింది. అత్తగారింట్లో పూజలు లేకపోయినా పెండ్లయిన 3వ నెలలో తిరుపతి వెళ్ళాము. నా భర్తకు తల్లి విశ్వాసం తెలుసు పూజలంటే ఆమెకు విపరీతమైన భయం. ఏదో ఆటంకాలు చెప్పి ఆపాలని చూసేవారు. సరే నేను నా భర్త వెళ్ళినప్పుడు ఏక్సిడెంట్ వల్ల నా భర్త కాలికి దెబ్బతగిలింది. మీరు పూజ చేయుటను బట్టే ఈ ప్రమాదం జరిగింది అన్నారు. క్రీస్తు నా ప్రార్థనవల్ల నా బిడ్డకు ప్రమాదం తప్పిందన్న అత్తగారి

మాటలు పట్టించుకోలేదు. ఎవరు పూజ చేస్తున్నా సరే అత్తగారికి దడ వచ్చేది. అసహనంలో ఆవేశంతో ఉక్కిరి బిక్కిరయ్యేవారు.

అతి రోషంతో క్రీస్తు కొరకు నిలిచిన విశ్వాసిగా అత్తయ్య ఒక మంచి స్నేహితురాలు ఇచ్ఛా పురం పార్వతాంటీ ఉండేవారు. ఆమె మా యింటికి వచ్చి మా కుటుంబ మంతటికీ క్రీస్తు వార్తను తెలిపి, అతి శ్రావ్యమైన గొంతుతో గొప్ప మహాసభల్లో క్రీస్తు పాటలు పాడే గాయని. పార్వతాంటీ అమ్మగారు గొప్పవిశ్వాసి, ఇచ్ఛాపురంలో వేలాది హిందువుల మధ్య గణనీయసేవలందించారు. ఆమె పరిచర్యను పార్వతాంటి కొనసాగిస్తూ వారంతా దేవుని ఆలయమైయున్నారు. వారు దేవుని సొత్తు. విలువ పెట్టికొనబడ్డారు.

1 కొరింథి 6:19,20. మీ దేహంతో దేవుని మహిమపర్చాలి.అపో. 7:48-50

"సర్వోన్నతుడైన దేవుడు హస్తకృత్యాలయాలలో నివసింపడు" మనలనే ఎన్నుకున్నారని ఆయనకు మనము పరిశుద్ధ నివాసములుగా ఉన్నామనియు, మనము ప్రార్ధనా గృహములుగా స్తుతికి పాత్రులముగా ఉన్నాము. ప్రతి క్రైస్తవుడు ఒక ఆలయము మనము మాట్లాడుచు నడుచుచున్న సజీవమైన ఆలయముగా ఉన్నాము. దేవుడు తన ప్రజల మధ్య నివాసము చేయుటకై దిగి వచ్చి యున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును. నేను వారి దేవుడనై యుందును. వారు నా ప్రజలై యుందురు. పార్వతమ్మ గారు మాతో చెప్పున్న మాటలు శ్రద్ధతో వినేదాన్ని. చాలా ప్రేమతో ఒక తల్లిలాగా ప్రేమించే ఆంటీ అంటే యిష్టంగా ఉండేది. నాకు తల్లిలోని లోటు తీర్చి దేవుని మాటలు చెప్పు రీతి నన్ను ఆకర్షించి నెమ్మదిగా క్రీస్తును గూర్చి ఆసక్తి చూపాను. నేడు మేమంతా క్రీస్తును రక్షకునిగా స్వీకరించుటకు పార్వతి గారే ముఖ్య సాధనంగా ఉన్నారు.

కృపానిధి సంఘంలో గాంధీనగరునందున్న ఉషా ఆంటీ లలితాంటీ అప్పుడప్పుడు పార్వతాంటీతో వచ్చి వాక్యం చదివే తీరు నేర్పించారు. పాటలలో భావాలన్ని నాకు యిష్టంగా ఉండేవి. నాకు గర్భవతిగా ఉండు యోగ్యత కరువైందని అత్తగారు బంధువులు బాధపడేవారు. ఎందుకనగా మూడు సార్లు మూడు నెలలు గర్భము పోవుట చాలబాధ కల్గించింది. 2000 సం॥లో మా మరిది గార్కి హిందూ పద్దతిలో వివాహమయింది. వినుట మాత్రమే తెలుసుగాని, నేను స్వయంగా ప్రార్ధించుట తెలుసుకోలేదు. ఒకసారి చిన్నత్తగారింట్లో భోజనం చేయగానే వాంతులు వచ్చాయి. కడుపులో నొప్పి విపరీతంగా రాసాగింది. అంత నీర్సంగా ఉన్నావేమ్మా అంటూ ఆస్పత్రికి తీసికొని వెళ్ళారు. ట్యూబులో గర్భము యిరుక్కు పోయి, ఎదుగుదల లేక ప్రాణాపాయ స్థితి ఏర్పడింది. " అమ్మా, నీవీ స్థితిలో ప్రాణాలతో నుండుట అసాధ్యమే. అద్భుతంగా బ్రతికి సజీవుల్లో ఉండుట ఆశ్చర్యమే అని అర్జెంటుగా స్టక్చరు పై వేసి తీసి కొని వెళ్ళి ఆపరేషన్‌కు సిద్ధము చేసారు. నేనేమీ ప్రార్ధన చేసికోలేదు. అందరూ గాబరాగా మాట్లాడు కొనుట నేను గ్రహించే స్థితిలో లేను.





**క్రీస్తు దర్శించుట :-**

ఆస్పత్రిలో ఆపరేషన్‌కు సిద్ధము చేయుసమయాన తెల్లని వస్త్రాలలో అకస్మాత్తుగా క్రీస్తు కన్పించారు. క్రీస్తు ఆప్యాయంగా చూస్తూ నన్ను సమీపించి తుంటికి రెండువైపులా ఇంజక్షను చేసారు.

"అమ్మా, నిన్ను మరణానికి అప్పగించను. నిన్ను నేను కాపాడు కుంటాను." ప్రభువు నన్ను దర్శించారు. గానీ నేనేమీ దేవునిలో స్థిరంగా లేను. కాని ఆ మాటలు చాల ధైర్యాన్నిచ్చాయి. నిబ్బరంగా ఆపరేషన్ ఎదుర్కున్నాను. వెంటనే రెండు నెలలలోనే ప్రభువు ఆరోగ్యమిచ్చి గర్భం తెరిచారు. గతంలో జీన్సు ప్రభావము వల్ల నిలువని గర్భాలు మూడుసార్లు వేధించగా ప్రభువు మధురస్వరంతో కూడిన అభయంనాకు ఆరోగ్యం, పిండోత్పత్తికి గొప్ప అద్భుతము ప్రభువే చేసారు. పార్వతాంటీ బెంగుళూరు నుండి ఫోను చేసి మా అత్త గారైన సుబ్బాయమ్మ గారికి తెల్పిన సత్యమేమనగా

"అమ్మా, నీ కోడలు గర్భవతి కానున్నది. మీరు శుక్రవారాల ఉపవాసంతో కనిపెట్టి ప్రార్ధించండి."

మేమంతా ప్రభువు మాటకు విధేయతతో మూడు వారాలు ప్రార్ధించగానే నా గర్భాన్ని తెరిచి అద్భుతం చేసారు. దేవుని మహిమ కొరకు ఆయన చేయు అద్భుతాలకై చాలా నమ్మకముతో ప్రభుని ప్రార్ధించుట ఆరంభించాను.

గతంలో పార్వతి ఆంటీ దైవ వాక్యవివరణలో బైబిలులో నమ్మదగిన దేవుడని వ్రాయబడిన వాక్యవివరణ నన్ను ధైర్యపరిచింది. 1 తిమోతి 1:15 పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు ఈ లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినది. పూర్ణాంగీకారమునకు యోగ్యమైనది. ఈ మాట నమ్మదగినది, ఏదనగా మనమాయనతో చనిపోయిన వారమైతే ఆయనతో కూడా బ్రతుకుదుము. 2 తిమోతి 2:1.ఆయనను ఎరుగమంటే మనలను ఆయన ఎరుగడు నాలో దేవుని భయం నిండుగా ఆవరించింది. 1తిమోతి 4:10, ఈ వాక్యము నమ్మదగినది పూర్ణాంగీరమునకు యోగ్యమైనదియునై యున్నది. మనుష్యులందరికి రక్షకుడును, మరి విశేషముగా విశ్వాసులకు రక్షకుడైన జీవము గల దేవుని యందుమనము. నిరీక్షణయుంచి యున్నాము. గనుక అందు నిమిత్తము ప్రయాసపడుచున్నాము.

పార్వతాంటి చేయుపరిచర్య ప్రయాసతో కూడినదని అది విలువైనదని గ్రహించి నేను విశ్వాసములో క్రీస్తును సేవించుటకు ప్రార్ధించుటకు ఆసక్తి చూపించసాగాను. గర్భవతిగా 3వ నెలలో బ్లీడింగ్ ఉండరాదు కాని నన్ను సైతాను బెదిరించి అట్టి పరిస్థితుల్లో స్కానింగ్‌లో బిడ్డ సరిగ్గా నుండుట మరొక అద్భుతమే.

తిరిగి 7వ నెలలో గర్భవతిగా నుండుగా పొంగుపోసి ఒళ్ళంతా భయంకరమైన మచ్చలతో బాధపడ్డాను. ఎందుకీ బాధలన్నీ కల్గుచున్నాయని ఏడుస్తూ దేవుని ప్రార్ధించాను. అత్తగారు వంటగదిలో కూలబడి" ప్రభువా నా కోడలిని కనికరించి మంచి బిడ్డనిస్తే నీ

సేవకై అర్పిస్తానని" నిబంధన చేసుకొని ప్రార్థించారు. మా అందరి ప్రార్ధనలనాలకించిన ప్రభువు సిజరీయన్ ఆపరేషన్ ద్వారా బాబును పొందగా దేవుని స్తుతించి ఘనపర్చాను. బాబును పొందకముందు దేవుడు నా దుఃఖం చూచి ఒక దర్శనమిచ్చారు. బల్లి ఎట్లుందును? తెల్లగా మచ్చదాగు లేనిది ఉన్నట్లు నీ బాబును మంచి రంగు ఆకృతిలో ఉంచి నీ కందిస్తానమ్మా" కళంకం లేని బాబుగా ఉంటాడు" అని చెప్పి బాబును చూపించారు. సంతోషించాను. అదే మాట ప్రకారము ఆపరేషన్ ఉదయం 10 గం॥లకు జరిగింది. సాయంత్రం 5గంటల తర్వాత బాబును చూచాను. ప్రభువు దర్శనంలో చూపిన బాబువలె ఉండుట నన్ను అత్యాశ్చర్యాన్ని కల్గించింది. ఆ తర్వాత నాతోటి కోడలుకు రెండవ సారి గర్భము ధరించింది. నాకు ఒక్క బిడ్డ ఉండుటవల్ల మా అత్తగారు బంధువులు నన్ను విమర్శించసాగారు. "ఎన్నో యిరుకులలో 5 సంవత్సరాలు బిడ్డలు లేకపోగా, అతి కష్టం మీద ఒక్క బిడ్డ పుట్టాడు. బలహీనురాలు గాన, రెండవ సారి గర్భం వచ్చుట అసాధ్యము కావచ్చు" ఈ మాటలు నోటి మాటల బాధకలుగ కుండా నన్ను కాపాడి దేవుని వైపు చూస్తూ మొఱపెట్టి ఆదరణపొందాను.

"ప్రభువా, నీవే నాతో మాట్లాడి, బాబును చూపించి తల్లిని చేసి ఆదరించావు. రెండవసారి బిడ్డను నీవే యివ్వాలి. యీ నిందను తొలగించాలి. ఏ బిడ్డ అయినా పర్వాలేదు. ఆరోగ్యంగా నుండే బిడ్డ కావాలని" ప్రార్థించాను. రెండవసారి నా గర్భాన్ని తెరిచారు. యూదా పుట్టినప్పుడు యాకోబు భార్య లేయా దేవుని ప్రార్థించినట్లు స్తుతిచేయు బిడ్డను నాకిచ్చి అద్భుతం చేసారు. హల్లెలూయా!

గర్భము ద్వారా ఆటంకాలు, రక్తస్రావణ తప్పలేదు. లోపలి బిడ్డను భద్రంగా కాపాడారు. పడకపై విశ్రాంతి పొందాను. నా భర్త తల్లికి దూరమై ఒంటరిబాధతో నున్న నన్ను చాలా ఆదరించి పరిచర్య చేసారు. అది ప్రభువు చూపిన ప్రేమగా గుర్తించాను.

ఆస్తి పంపకాలలో స్వకీయులలో చాలా పేచీలు చిరాకుతో నా భర్త నలిగిపోయేవారు. దేవుడే కనికరించి ప్రార్ధన ద్వారా సమస్యలన్నీ చక్కపర్చారు. దేవునికే స్తుతి' రెండవ బాబును గర్భవతిగా నుండగా చాలా నీర్సంగా ఉండేదాన్ని,కడుపు నొప్పితో బాధపడి ఆస్పత్రికి వెళ్ళాను. "అమ్మా, నీ పరిస్థితి చాలా బలహీనంగా ఉన్నదమ్మా, అని ఆ డ్యూటీ నర్సు ప్రార్థించి ఆపరేషన్‌కు అన్ని సంసిద్ధము చేసింది. అరగంటలో 3 సార్లు నొప్పివస్తే ఆపరేషన్ చేసెయ్యాలమ్మా అన్నారు. సరేనని ఆపరేషన్ ఆరంభించగానే కుట్ల నుండి ఉమ్మనీరు అకస్మాత్తుగా చిందింది. లోపల బాబు నీరుడుపోసినట్లు గ్రహించి, పరిస్థితి ప్రమాదకరమైన ది. బాబును ఆపరేషన్ ద్వారా తీసిననూ ఏడ్వలేదు. కొంతసేపటికి స్పృహవచ్చి ఏడ్చాడు. వెంటనే ప్రభుని ప్రార్థించి స్తుతించాను. ఓ ప్రభూ, నా బిడ్డపై దయయుంచి బ్రతికించావు. బాబుకు యాకోబనియు, పెద్దబాబుకు అభిషక్తుడని పేర్లు పెట్టాము. నేను ఈ బిడ్డలను పొంది అద్భుతాలు అనుభవించగా స్థిరమైన భక్తితో క్రీస్తును ప్రేమించాను.





యెషయా 9:6 నాకు అండగా, కోటగా, ఆశ్రయముగా ఆదరణకర్తగా, బలవంతుడిగా అద్భుతకరుడుగా నున్న క్రీస్తుకే మహిమ. మా అత్తగారి స్నేహితురాలు లక్ష్మి ఆంటీ క్రీస్తు విశ్వాసి. ఆమె కుమార్తె వేణుది చాలా గొప్ప సాక్ష్యము. ఆమె మాకు సమీపంగా ఉండే రవి గారిని పరిచయం చేశారు. ఆయన దేవుని స్వరానికి లోబడి విజయవాడ చుట్టుగుంటలో దైవ కృపా మందిరానికి కాపరిగా నున్నారు. వారు వ్యక్తిగత పరిచర్య విలువైనది. యిటీవల ప్రభువు స్వస్థతా వరాన్నిచ్చి సేవలో చేయూతనిచ్చారు. నా అత్తగారు రోకళ్ళ పాలెంలో స్టీవెన్ పాస్టర్ గారి అక్క మనోహరమ్మ గారి వల్ల క్రీస్తు అనుచరులయ్యారు. నాకు పసిపిల్లల బాధ్యత, నడువలేని 36 సం॥ల ప్రభుకుమార్ పరిచర్యలో దూరం వెళ్ళలేక దగ్గరగా నున్న మంచి విశ్వాసుల మందిరానికి క్రమంగా హాజరగుట కారంభించాను. పార్వతాంటీ వలె, రవి పాస్టరు గారి వాక్యసందేశం చాలా శక్తిగలదిగా నాకు అర్ధమగునట్లు సున్నితంగా శాంతంగా వివరించు వాక్యం నాకు ఆత్మీయాభివృద్ధిని కల్గించి, బాప్తీస్మమునకు పునాదిగా నిల్చింది.

**రక్షణ బాప్తీస్మ అనుభవం :-**

నా భర్తగారు నా భక్తి జీవితానికెట్టి ఆటంకాలు కల్గించలేదు. అది నీ వ్యక్తి గతం అనేవారు వారి అమ్మవారి విశ్వాసం గూర్చి గ్రహింపుతో ఉన్నారు గనుక నాకు క్రీస్తును వెంబడించుటలో ఆటంకాలు లేవు.

కానీమా బంధువుల ఆక్షేపణలకు నేను బెదరలేదు. వారి ఆర్థిక పరిస్థితులలో ఆదుకొని మేము యిరుకున పడ్డాము. చాలా కాలము లక్షలలో సొమ్ము అందనందున ఆందోళనతో ఉండేవారము నేను ఉపవాసముండి నా భర్త ఎదుర్కొనే భారాలు భరించాను. ప్రార్థించాను. మరుసటి రోజు ఇల్లు శుభ్రపరుస్తూ ఉన్న సమయంలో ప్రభువు మెల్లని మృధుమధుర స్వరంలో నన్ను పలుకరించారు. దేవునికి స్తోత్రం. క్రీస్తును నేను నమ్మాను. ఆయన సజీవుడు మామూలు వ్యక్తులతో సర్వశక్తిమంతుడు మాట్లాడుట అద్భుతానుభవం అట్టి దీనురాలను, అయోగ్యురాలనైన నన్ను ప్రేమించి, నా మౌనమును, ప్రార్ధనను, హృదయ వాంఛను ఎరిగిన దేవుడు నిత్యుడగు ప్రభువు.

"అమ్మా, అప్పు తీసుకొన్న వ్యక్తి ఫోన్ చేస్తాడు చూడమ్మా" అని ప్రభువే స్వయంగా చెప్పారు. వెంటనే ఫోన్ మ్రోగుట అద్భుతానుభవం. అప్పు తీసుకొనిన వ్యక్తి కొంత సొమ్ము తిరిగి యిచ్చి వేశారు. మిగిలిన సొమ్ము చెల్లించలేనని ప్రాధేయపడ్డాడు. పోనీ, కనీసం కొంత సొమ్ము సమకూడునట్లు ఆదరించి ఆదుకున్న ఆదరణకర్తను ఆనందంతో సన్నుతించాము. బాప్తీస్మమును గూర్చి పాస్టర్ గారు క్రీస్తు రక్షణ స్థిరత గూర్చి సువార్త తెల్పేవారు. నా అనుభవంతో క్రీస్తు స్వరం వినుటను బట్టి క్రీస్తు నా కొరకు చనిపోయారు. ఆయన పొందిన గాయములచే నాకు స్వస్థత, ఆయన నామములో, కార్చిన రక్త ప్రభావములో

నా రోత హృదయాన్ని నూతన పర్చారని నమ్మి స్తుతించుట. రక్షణానుభవమని గ్రహించాను. ఇక బాప్తీస్మ అనుభవానికి వేచియున్న సమయంలో మంచి స్పష్టమైన దర్శనాన్ని నాకు చూపించారు. నాకాలోచన కర్తయై, ప్రతి అనుభవంతో చెప్పి చేస్తున్న గొప్ప రక్షకుడు క్రీస్తు నా ప్రభువు.

బాప్తీస్మము కొరకు దేవుడిచ్చిన దర్శనమేమనగా ఒక కొండపై నుండి స్వచ్ఛమైన నీరు గల గలా ప్రవహిస్తూ ఉన్నాయి.క్రింద రాళ్ళ గుట్టలున్నాయి. నేను నీటిలో మునుగుతున్నాను. "నన్ను ముంచవద్దు" అన్నాను. నాకేమీ అర్థం కాలేదు. మా యింటిలో అద్దెకున్న వారి కటుంబమునకు ఒక పాస్టర్ గారు వచ్చి వాక్యం తెల్పేవారు. దివాకరు పాస్టర్ గారు నా దర్శనానికి వివరణ నిచ్చారు.

"అమ్మా, క్రీస్తు నిన్ను దర్శించారు. బాప్తీస్మమునకు నీవు సిద్ధమయ్యావు. నీవు నిరాకరించి వద్దనవద్దు. ప్రభువు కార్యానికై లోబడు" అన్నారు. నేను పట్టించుకోలేదు. ఇది జరిగిన రెండు నెలల తర్వాత ఏ చర్చికి వెళ్ళాలి? అని ప్రార్థించాను. జయజీవితము యొక్క ప్రథమ షరతు ఏదనగా బాధ్యతను పాటించుటయే లక్ష్మి ఆంటీ పరిచయం చేసిన రవి గారి సందేశాలు వినుటకు ముందుగా నేనీదర్శనాన్ని పొందాను. దేవుని కృపను బట్టి మరొక విలువైన దర్శనాన్ని ప్రభువు చూపించితన బిడ్డగా నిరూపించుకొని నన్ను ఎంతగానో ఆత్మీయంగా బలపరచి దృఢపర్చారు. దేవునికే స్తోత్రము.

ఒకే స్థలములో యిద్దరు వ్యాపారులు విభిన్న ఫోటోలను అమ్ముతున్నారు. అన్య దేవుతల ఫోటోలు ఒకరు అమ్మగా క్రీస్తు ఫోటోలు రెండవ వ్యాపారి అమ్మసాగాడు. ఆ వ్యక్తి నన్ను చూచి, "అమ్మా, ఈ ఫోటో తీసికుంటావా? నా ఆలయానికి వస్తావా? "అని అడిగారు. మొదటి వ్యాపారి విగ్రహారాధికుడు. "ఏమయ్యా, ఈమె అన్యురాలే. నీ ఫోటోలు ఎందుకు కొంటుంది?" అని ఎదురు ప్రశ్నించాడు. "ఈ బిడ్డ, నా బిడ్డయే. నేను యేర్పరచుకున్నాను. ఆమె ఎందుకు కొంటుంది? అని అంటున్నా వెందుకు? ఆమె నన్నే నమ్ముకుంది." ఆ దర్శనం నాకు పూర్తిగా అర్ధమయింది. నేను నీ బిడ్డను యేసయ్యా, అనుదినం అనుక్షణం నీదు శక్తి నాకు కావాలయ్యా అని వినయముతో ప్రార్థించాను.

"ఈ నా చిన్నబాబుకు 2 సంపూర్తయి 3వ ఏడు యీడుగలబాబులో ద్వారా బోధించారు. నాకు చాలా ఆశ్చర్యం కల్గించి, కేవలం క్రీస్తు ఆ బాబు ద్వారా గుర్తు చూపించి నన్ను బాప్తీస్మమునకు సిద్దపరుచుటకు పిలుపు నాకు స్పష్టంగా గ్రహింపు కల్గి, యింటికి వెళ్ళుటకు బదులుగా ఉపవాసాలు జరిగే మందిర విశ్వాసుల సహవాసానికి త్వరగా చేరి, బాప్తీస్మం తీసికొనుటకు నేను సంసిద్ధమేనని చెప్పాను. అమ్మా, ఈ తరుణం యెంచితే నీవు ఆత్మీయంగా వెనుకబడిపోతావు. దేవునిపై ఆధారపడి సాగిపో, ఆయనపై ఆనుకోవాలమ్మా" అని పాస్టరుగారు సిద్ధపర్చారు. నేను అదే సమయంలో ఆ క్షణమే సిద్ధంగా ఉన్నాను. నా ఇంట్లో పార్వతాంటి వచ్చి మూడు రోజులయింది. అత్తగారితో కబుర్లు చెప్పువేళ ప్రభువు



76 Grace Vijaya 5

యిద్దరినీ హెచ్చరించుట అద్భుతము. ఆయన చేయు కార్యములు ఆశ్చర్యకార్యములే అత్తగారితో ప్రభువు చెప్పింది." అమ్మా, నీ కోడలు సురేఖ బాప్తీస్మం తీసికొనుటకు సిద్ధంగా ఉంది. రవిగారి మందిరం వద్ద ప్రార్ధనలో ఉంది. త్వరపడి వెళ్ళు." ఆ తర్వాత రోజుల్లో మూడు రోజులు వరుసగా ఉపవాసకూడికలు రవి పాస్టర్ గారి మందిరంలో జరిగాయి. నా భర్త అనుమతి కోరాను. "నీ యిష్టం" అన్నారు. నేను చేస్తున్నది దొంగపని కానప్పుడు భయమెందుకని నన్ను నేను ధైర్యపరచుకొన్నాను. బాప్తీస్మం తీసుకోవాలని ఆశించి నా భర్తను అడిగితే, శ్రమలు వస్తాయేమో చిన్న వయస్సులో ఈ బాధలేమిటి? అని బంధువులనేవారు. అందుకై నేను అసలు బాప్తీస్మ సమయంలో ఎవరికీ తెలుపలేదు. భర్తకు కూడాతెలుపలేదు. ఎందుకంటే అది అద్భుతంగా ఆశ్చర్యంగా అకస్మీకంగా జరుగుకృపను దేవుడే నిర్ణయించారు.

సరిగ్గా 2007 డిసెంబర్ 17వ తేదీన, నా బాబుకు స్కూలుకు టిఫెన్ క్యారియర్ పట్టుకొని వెళ్ళి చిన్న బాబుతో తిరిగి వస్తున్న సమయంలో నా చిన్న బాబును పరిశుద్ధాత్మ తాకింది. శరీరంలో సన్నని వణుకు ఆరంభమైంది. నోరు స్తుతి, స్తుతి, స్తుతి అనుట ప్రారంభించి గ్లోరీ గ్లోరీ అని ఆహ్లాదంగా నవ్వుతున్నాడు. అమ్మా, పార్వతీ, నీవు సురేఖను బాప్తీస్మంకై సిద్దపరుచుటకు బదులుగా తిని త్రాగుచూ మూడు రోజులుగాగడిపేస్తున్నావు. త్వరగా వెళ్ళు ఆమెను ధైర్యపరచు" అన్నారు.

పార్వతిగారి వద్ద ఆమెరికాలో ఎవరో బహుమతిగా యిచ్చిన చీరెను నాకు బాప్తీస్మం తర్వాత కట్టుకొనుటకు నాకు బహుకరించారు. అది కూడా దేవుని సంకల్పమే. ఎంతో భక్తి భావంతో అందరి సమక్షంలో బాప్తీస్మం తీసుకోగల ధన్యత నిచ్చారు. హల్లెలూయా. దేవుని స్తుతిస్తూ ఆ తర్వాత రోజు నా యింట్లో జరిగిన ఉపవాస కూడికలో సాక్ష్యమిచ్చాను. ఈ తరంలో యేసు సాక్షులు సేకరించు గ్రేస్ విజయ ఆంటీ ఆ రోజు వాక్యపరిచర్యకై వచ్చి నా సాక్ష్యం విని. ఆత్మతో నిండిన బాబును ముదాడి చాలా ఆనందించి, నా సాక్ష్యాన్ని సేకరించి ముద్రించుటకు ఇష్టడ్డారు.

ఒకే సమయంలో మా అత్తగారి సాక్ష్యము 30 పైగా సంవత్సరాల ఆత్మీయ అనుబంధాలు లక్ష్మి ఆంటీ పాప వేణు సాక్ష్యము, నా సాక్ష్యము లభ్యమగుటను బట్టి గ్రేస్ ఆంటీ దేవుని ఎంతో ఘనపరిచి మమ్ములను ఆత్మీయంగా ప్రోత్సహించారు. ఇట్టి గొప్ప ధన్యత నిచ్చి క్రీస్తుకు సాక్షులముగా విగ్రహారాధనలతో నిండిన మమ్ములను క్రీస్తు ప్రేమతో కులమత విభేదాలు మరచి చిరుతపులి గొర్రెపిల్లతో కలిసి స్నేహించురీతిగా అందరం కలిసి భోజనం చేస్తూ, క్రీస్తు ప్రేమను పంచుకుంటూ క్రీస్తు సహవాసంతో ఎడతెగక నిలిచే భాగ్యమిచ్చిన క్రీస్తుకే స్తుతి స్తోత్రం. నా స్వకీయుల రక్షణకై ప్రార్థించండి. నేనెహోవాను స్తుతించెదనూ నా బ్రతుకు కాలమంతయూ నా దేవుని కీర్తింతును. ఆ ఆ ఆ హల్లెలూయా, నా ప్రాణము యెహోవాను స్తుతింతున్. ఆమెన్!

# ఎన్నికలేని నన్ను ఎన్నుకున్న గొప్ప దేవుడు నా ప్రభు క్రీస్తు.



శ్రీమతి. సుబ్బాయమ్మ.

నా పేరు సుబ్బాయమ్మ. నా బాల్యమంతా కనిగిరి దగ్గర నాగులవరం. అందరిలో పెద్దదాన్ని 15 సం॥ వయస్సులో కటకం సత్యన్నారాయణ గారితో వివాహమైంది. చాలా కాలమువరకు సంతానం లేదు. కాకానిలో శివ పూజలు చేసాను. శివుడి గుడిచుట్టూ 108 ప్రదక్షిణాలు చేసేదాన్ని మధ్యరాత్రి 12 గం॥లకు ఆరంభించి ఉదయం వరకు తిరిగేదాన్ని లెక్కించుటకు పసుపు కొమ్ములు వాడేదాన్ని. బ్రహ్మం గారి మతానికి వెళ్ళేదాన్ని.

తిరుపతిలో వెంకటేశ్వర స్వామి గుడికి సంవత్సరంలో రెండుసార్లు వెళ్ళేదాన్ని. నిత్యమూ ఇంట్లో దీపారాధన చేసేదాన్ని. రాముడి పీఠముపై కూర్చొని కళ్యాణం చేయించాము. చాలా కాలం తర్వాత సంతానం కల్గింది. దేవుళ్ళ పేర్లు పెట్టాము. వీర వెంకట చెంచు సాంబశివరావు. తర్వాత అమ్మాయి లక్ష్మి.

నాకు కల్గిన మూడవ కాన్పులో కుమారుడు గర్భములో చలనము లేని వాడిగా ఉన్నాడు. చాలా క్లిష్ట పరిస్థితుల్లో కాన్పు కాగా, మగ బిడ్డను ప్రసవించింది. ఒక నర్సు క్రీస్తును నమ్మిన స్త్రీ. గనుక భారంతో ప్రార్థించింది. చనిపోయాడని బిడ్డను పంపేసారు. వెంటనే ఊపిరందుతుందని తోచి అమెరికన్ ఆస్పత్రికి తీసుకొని వెళ్ళాము. తల్లిబిడ్డ చనిపోయే స్థితి అని అర్థం అవుతుంది. తల్లిని కూడా పరీక్ష చేయాలన్నారు. నేను క్షేమంగానే ఉన్నాను. బాబు కూడా బ్రతికాడు.

పూజల్లోనే మా జీవితాన్ని సాగించాము. ఆ తర్వాత యిద్దరు బిడ్డలు అబ్బాయి, అమ్మాయి పుట్టారు. వారంతా క్షేమంగా ఆరోగ్యంగానే ఉన్నారు. మూడవ బిడ్డ చిన్న బ్రహ్మం మాత్రం. పసివయస్సులో అందరి లాగా లేదు. ప్రాకుట లేదు. మొదటి ఐదు సంవత్సరాలు నడకలేదు. తల వాల్చేవాడు. ఏదో గణనీయమైన లోపం ఉందని గ్రహించి గుంటూరు వారి రాజులుగారి దగ్గరకు తీసికొని వెళ్ళాము.

మతి స్థిమితం లేదు. మానసిక వికలాంగుడే జీవించలేడని స్పష్టంగా చెప్పారు. ఫిజియో థెరఫీ చేయడం అవసరమన్నారు. కాళ్లలో సత్తువ లేదు. అందరి లాగా నడవ లేడు. చిన్న వస్తువు కూడా పట్టుకోలేడు. కొన్ని సంవత్సరాలు ఫిజియో థెరఫీ చేయించాక





అన్నము ఎవరో ఒకరు తినిపించేస్థాయి నుండి ఎడమ చేత్తో స్పూనుతో తినుటకు ఆరంభించాడు. స్వంత పనులు స్వల్ప సహాయంతో చేసికోగలడు. యిలా హిందూ మతస్తులుగా మా జీవనం సాగిపోయేది.

మేము విజయవాడలో చిల్లరకొట్టు వ్యాపారం చేసేవారం. శీతారాం పురములో నెహ్రూ వీధిలో కాపురముంటున్నాము. మా యింటికి దగ్గరలో క్రీస్తును నమ్మిన విశ్వాసి మనోహరమ్మగారు కూడా హైందవ మతం నుండి ప్రభువుని రక్షకునిగా అంగీకరించిన వారే. వ్యాపారము చేయుమాతో సరుకులు కొనుక్కునే సమయంలో క్రీస్తును గూర్చి ఎంతో ఆసక్తిగా వివరించేది. చాలా సంవత్సరాలు వింటూ వుండేవారము. ప్రార్థనలు, పాటలు, ఆరాధన చురుకుగా జరుగుతూ ఉండగా ఎదురుగా మా మేడ నుండి శ్రద్ధగా గమనించే వారము. సరదాగా ఉండేది.

ఒకరో మా మేనత్త, అత్తగారు యిద్దరూ మా ఇంటికి వచ్చారు. నేను శ్రద్దగా వాక్యం వింటూ ప్రార్ధనలో ఏకీభవిస్తూ ఉన్నప్పుడు వారు నన్ను ప్రశ్నించారు. “నీవీ క్రైస్తవ మతం పుచ్చుకున్నావా?” అయ్యో, లేదు అని చెప్పి, వాళ్ళను తీసికొని వెళ్ళి ప్రార్ధించే స్థలములో స్నేహితులని చెప్పి వారినక్కడే పెట్టి నేను యింటికి వచ్చాను.

యింటికి రాగానే బాబుతో పండుకున్నాను. ఒక గొప్ప వెలుగు ఆవరించింది. ఒకబావి, ఒక బక్కెట్టు, పొలము గట్టు కనపించాయి. దేవుడు, దేవుడు అంటూ బిగ్గరగా కేకలు వేయసాగాను. చుట్టు ప్రక్కల అందరూ పోగయ్యారు. “కొబ్బరి కాయ కర్పూరం తెద్దాం అన్నారు.” “మాకు అయిదుగురు పిల్లలున్నారు. నా భార్యకు పిచ్చెక్కింది. ఈ భారం భరించలేను. ఆత్మ హత్య చేసికోవాలని నా భర్త విసుక్కోసాగాడు. వెంటనే మనోరమ్మగారు వచ్చారు. నా భర్త వెంటనే దేవుడు అని కేక వేస్తుంది. నీ తమ్ముడు పాస్టర్ గారు కదా వారిని పిలిపించు అన్నారు. రెవ. స్టీవెన్ గారు భక్తిగల క్రైస్తవ సేవకుడు. దైవజనుడు. ఆయన వెంటనే వచ్చారు. ఆ రాత్రంతా బైబిల్ దగ్గరుంచి చాలా ప్రార్ధించారు. ఒక శనివారం మందిరానికి తీసుకొని రమ్మని అడిగారు. మనోరమ్మ గారు నన్ను కూడా తీసికెళ్ళారు.

నా మనస్సు సరిగ్గా ఉండేదికాదు. ఏదో రీతిగా పరధ్యానంలో నా ఒంటరి తనంలో వస్తువులు ఒక్కొక్కటి పోయాయి. ఎలా పోయాయో నాకు తెలియలేదు. ఆత్మావేశంతో ఎగిరేదాన్నట. నాకు తెలియకుండా నా బంగారం కోల్పోయాను. ఆ తర్వాత బంగారం వేసికొన్నాను కానీ అది దేవునిచిత్తం కాదని నాకు అర్ధమయింది. ఎందుకంటే ఒక్కసారి నా భర్తకు అనారోగ్యం వాటిల్లగా ప్రార్ధించుచుండగా ఆత్మావేశంతో నున్న సమయంలో మరలా బంగారపు వస్తువులు క్రింద పడిపోయాయి. ఇక దేవుని చిత్తంలో వెండి బంగారం వుపయోగించుట మాని వేయాలని కోరినట్లుగా భావించి వాటిపై ఆపేక్ష మమత లేకుండా ప్రభువే ఆ మనస్సు తీసివేసారు. మనోరమ్మ గారితో సహవాసంలో ఉంటూ ప్రార్ధలకు

హాజరవుతూ ఉండే రోజుల్లో ఒకరోజు చేసిన దీపారాధన చేయుచుండగా నాకు దడ వచ్చేది. ప్రతిసారీ అనారోగ్యం వాటిల్లేది. నా భర్త నాకు మతి భ్రమణం కల్గిందని, గాలి సోకిందని తాయత్తులు, అంత్రాలు తెచ్చి కట్టుటకు ప్రయత్నించేవారు.

నేనయితే అవి తాక లేదు గానీ పడవేసేదాన్ని. కార్తీక మాసంలో పౌర్ణమిలో అందరూ నోములు నోచుకునే సమయంలో అద్దెకున్న స్త్రీ, "ఏమ్మా, మీరు ఇంటిలో నోచుకోలేదా?" అని అడుగగా ఇంటిలో చేయడానికి అన్నీ సమకూర్చుకున్నాము. దేవుడి పటాలదగ్గరదీపారాధన కుందులు వీటిని దీపాలు అంటారు. నూనెపోసి వెలిగిస్తారు. రెండు లేదా నాలుగు దీపాలు పెడ్తారు. నేను రెండు దీపాలు పెట్టగా ఒకటి వెలిగింది.మరొకటి ఆరిపోయింది. బ్రాహ్మణుని పూజకై ఆహ్వానించగా, అతను శ్లోకాలు చదివి పూజాక్రమం చేస్తాడు.

ఒకసారి వెంటేశ్వరస్వామి దగ్గర ఒక మూకుడు (పెద్దమట్టిపాత్ర)లో దూది వత్తిలో నూనెపోసి దీపారాధన చేసాక క్రొత్తబట్టలు చదివిస్తారు. భార్యా భర్తలము మేము పీటల మీద కూర్చుని ఉండగా, పుట్టింటి వారు యిచ్చుట పద్ధతి వెంటనే దేవుని ఆత్మ నాపై ఆవరించింది. క్రొత్త బట్టలు ఉపయోగించలేదు. వాటిని ప్రక్కన పెట్టేశాను.

పూజా క్రమము పాటించనందువల్ల నాకు మతి పోయిందని నిర్ధారణ చేసి ఒక సారి చీకటి గదిలో నన్ను మూసి పెట్టారు. అందరూ సంబరంగా పూజ భోజనాలు చేసికొని ఆహ్వానితులంతా వెళ్ళిపోయారు.

దీపావళి పండుగ రోజు దీపారాధనచేయు వేళ పాస్టర్ గారు వచ్చారు. అకస్మాత్తుగా పూజ ఆగిపోయింది. బైబిల్, క్రైస్తవ ఆచారంమాకు కావాలనే వింత ఆశ కల్గింది. కొంత సొమ్ము పాస్టర్ గారి చేతికిచ్చి పరిశుద్ధ గ్రంధాన్ని కొనిపెట్టమని అడిగాము. నా భర్త, నేను కలిసి ఈ విషయములో ఏకీభవించాము. యిద్దరము కలిసి దేవాలయానికి వెళ్ళడం ఆరంభించాము. బైబిల్ చదవడం నా భర్త ఆరంభించారు. 1981 లో రక్షణానుభవానికి పూర్తిగా సిద్ధపడి డిసెంబరు 12వ తేదీ బాప్తీస్మము పుచ్చుకున్నాము. నాకు గతంలో వచ్చిన దర్శనం అర్థం క్రమంగా అవగాహన కల్గింది. బావి నీరు సమరయ స్త్రీని రక్షణలోనికి తెచ్చి జీవజల ఊటగా మార్చు రీతిగా నన్ను మార్చగలరని అర్థమయింది. నేనే వెలుగు అన్న క్రీస్తు ప్రత్యక్షం అని తెలిసింది. బకెట్, చేద తట్ట, ఈ బావిలోని పూడిక తీసికొని తట్టలో వేసి నీటిని శుభ్రపర్చుట, నీటిని చేదుకొనుట యివన్నీ ఆత్మీయ అర్థాలని గ్రహించాను.

రెండవదిగా వరి పైరు పంట వుండగా ఆ గట్టుపై నడిచినట్లు ప్రభువు దర్శనమిచ్చారు. ఆత్మీయ పంటకోతకొచ్చింది. కోయడానికి మనుష్యులు కోత విస్తారము పనివారు కొద్దిమంది. పాట:

కన్నులనెత్తి పైరుల చూడు
కోయగా లేరెవ్వరు? ఓ యువకా





యువతీ తినుచు త్రాగుచు సుఖించుదువా?

నా భర్త, నేను దేవుని మందిరానికి వెళ్ళి ప్రభురాత్రి భోజన క్రమంలో పాల్గొంటూ, సహవాసంలో ఎడతెగక ఉండేవారము. నా భర్త 1987లో క్రీస్తు విశ్వాసిగా మా కులంలో క్రైస్తవ సమాధి జరిగిన ప్రథమ వ్యక్తి నా భర్తగారే. బంధువులంతా చాలా వాఖ్యానించారు. నా భర్త తల్లిగారు విగ్రహారాధన చేసేవారు. కానీ నా కొడుకు నమ్మిన విశ్వాసంతో సమాధి చేసికోనియ్యండి అని చెప్పగా బంధుమిత్రులంతా మౌనం వహించుట దేవుని గొప్ప కృప. నా మానసిక ఆరోగ్యం చాలా బలహీనంగా ఉండేది. ఆవేశంతో ఉండుట మతి భ్రమణం లేదా పిచ్చి పట్టిందనే వారు. కానీ నాకు దేవుని గూర్చిన అత్యధిక తపన ఆవేశం ఉండేది. కీర్తన 99:5 ఆయన పాదపీఠం ఎదుట సాగిలపడుడి. ఆయన పరిశుద్ధుడు.

ఆయన కిష్టులైన వారికి భూమిపై సమాధానము అనే మాట, యెహోవా పాద పీఠంపై మొదటిగా సాగిలపడాలనే ఆసక్తితో దేవుని రాజ్యాన్ని నీతిని ప్రప్రధమంగా వెదకాలనే ఆశ ఉండేది.

కీర్తన 45:1

రాజును గూర్చి సాక్ష్యమివ్వాలని, నా నాలుక త్వరగా వ్రాయువాని కలము వలె ఎప్పుడు అవకాశము వచ్చినా సాక్ష్యము చెప్పేదాన్ని.

కీర్తన 42:1 దుప్పి నీటి కొరకు గల ఆశ నాకుండేది.

సమయమున్నప్పుడు నా బిడ్డలకు వాక్యాన్ని చెప్పేదాన్ని కీర్తన 23 లో కృపా క్షేమాలు రావాలంటే దేవుని కాపరిగా అధిపతిగా ముందుగా స్థానమివ్వాలని నేను నమ్మి నా బిడ్డలకు చెప్పేదాన్ని. నా భర్త ఒక్కరే విశ్వాసిగా నాకు తోడుగా ఉండేవారు. ఆయన మరణం నన్ను ఒంటరి తనంలో మతి స్థిమితం లేని వ్యక్తిగా ఆస్పత్రి పాలయ్యాను. స్టీవెన్ పాస్టర్ గారి అక్క మనోరమ్మ గారి ఇల్లు దగ్గర కావడం వల్ల, ఆమె నన్ను చాలా ఆదరించారు. వారి అల్లుడు ప్రకాష్ గారు పాస్టర్ గారే. వారికి మా కులంలో గొప్ప ప్రవక్తగా, గాయకురాలిగా పేరున్న ఇచ్ఛాపురం పార్వతమ్మ గారిని పరిచయం చేసారు. ఆమె మా కుటుంబంలో కోడలికి రక్షణ, బాప్తీస్మము, నన్ను ఆత్మీయంగా ఉజ్జీవింపచేయుటకు చాలా శ్రమించారు. నా బిడ్డలందరికీ యింట్లో ఎక్కువ సమయము గడుపుటవల్ల క్రీస్తు సువార్త చెప్పేవారు. నా పెద్ద కుమారునికి గొప్ప పూజలు చేసే కుటుంబంలో ఒకమ్మాయిని వివాహం చేశాము. బిడ్డలు కలుగలేదు. డాక్టర్లు గర్భసంచి చిన్నదనీ మందులు వాడమన్నారు. నిరీక్షణతో ప్రార్ధించుటకు నేను ఒక్కదాన్నే ఉన్నాను. చిన్నబ్బాయి తెలివైన ఇంజనీరుగా ఉన్నాడు. అతనికి కూడా హిందూ పద్ధతిలో వివాహము జరిగింది. నా విశ్వాసం నా బిడ్డల రక్షణకు శక్తి లేనందున చాలా దుఃఖంతో ప్రార్ధిస్తూ విగ్రహారాధనకు దూరంగానే ఉండేదాన్ని. దేవుడే కొన్ని గొప్ప శ్రమలు నా కుటుంబానికి రప్పించారు. క్రొత్త దంపతులు సత్యన్నారాయణ వ్రతము నోముల సమయంలో భోజనాలు చేసే వేళ కరెంట్ పోయింది. అంతా చీకటి

క్రమ్మింది. మా పెద్ద కోడలికి భయంకరమైన కడుపు నొప్పి వచ్చింది. స్నానం చేసే సమయంలో కూలబడిపోయి స్పృహ కోల్పోయింది. ఒళ్ళంతా చల్లబడి రక్తం గడ్డలుగా మారి రక్త స్రావం జరుగగా ఆస్పత్రికి తరలించాము. స్కానింగ్ అర్జెంట్‌గా తీసారు.

గర్భసంచి ద్వారాల వద్ద ట్యూబ్‌లలో పిండము యిరుక్కొని పెరిగే దారిలేక నాళాలు పగిలి పోయాయన్నారు. "ఇది బ్రతికే పరిస్థితిగా లేదు. యింత తీవ్ర పరిమాణాలు గల స్థితిలో ఇంకా బ్రతికి ఉండుట ఆశ్చర్యం. ఏ దేవుడో బ్రతికించి ఉంచారని" డాక్టర్లు వైద్యం చేయుట కారంభించారు. వరుసగా ఆరుగురికి రక్తము అవసరమైంది. ఆక్సిజన్ పెట్టారు. ప్రభువును గూర్చి నేను ఆమెతో ముచ్చటించుటను బట్టి, ఆమె క్రీస్తును రహస్యంగా నమ్ముటను బట్టి ప్రభువే ఆయన మృధు మధుర స్వరంతో ధైర్యం చెప్పి బ్రతకించగలనని చెప్పారట.

అట్టి దీనస్థితిలో ధైర్యంగా క్రీస్తు మాటల్ని నమ్మింది. సురేఖ నా పెద్దకోడలు. ఆమె తల్లి పెండ్లయిన వెంటనే చనిపోయింది. నేనే తల్లిగా ఆమెను సంరక్షిస్తున్నాను. పెద్ద ఆపరేషన్ ద్వారా మా కోడలు సురేఖ గర్భసంచికి పోవు ఒక ట్యూబ్ తొలగించి, గర్భం వస్తే రావచ్చు, లేదా రాకపోవచ్చు. అంతా దేవుని చిత్తము అంటూ డాక్టర్లు వదలివేశారు. నేనయితే నా కొడుకుకు సంతాన యోగ్యం కావాలని గొల్లున మొఱ్ఱపెట్టూ ప్రార్ధించసాగాను. ఇచ్ఛాపురం పార్వతిగారు గొప్ప ప్రార్ధనాత్మగల విశ్వాసి ప్రార్ధనలో కొన్ని విషయాలు దేవుడే ఆమెకు బోధించేవారు. కోడలు సురేఖ ఆపరేషన్ తర్వాత కొన్ని నెలలకు పార్వతమ్మ గార్కి దర్శనములో పెద్ద కోడలు గర్భవతిగా నున్నట్లు ప్రభువు చూపిస్తున్నారనియు, కొన్ని వారాలు ఉపవాసంలో కనిపెట్టాలనియు, దేవుడు గర్భము తెరుస్తారని ధృఢంగా తెల్పారు. నాతో కూడా వాక్యము ద్వారా మాట్లాడారు. మూడు శుక్రవారాలు ఉపవాసంతో ఉండగానే గర్భము ధరించిన కోడలిలో మాలో గొప్ప విశ్వాసం కల్గింది. కానీ 3వ నెలలో రక్త స్రావం కలుగగా ఆందోళనపడ్డాము. స్కానింగ్‌లో బిడ్డ పరిస్థితి సవ్యంగా ఉండేది. బయట పరిస్థితి గాబరా కల్గించేది. నేనయితే వంటగదిలో కూలబడి "ప్రభువా, ఈ గర్భస్థ శిశువును కాపాడు. ఈ బిడ్డ బ్రతికితే దేవుని పనికే అప్పగిస్తాను" అని ప్రార్ధించాను. 7వ నెలలో కోడలికి జ్వరం వచ్చింది. మా కుటుంబంలో మూడవ వ్యక్తి రక్షణ పట్ల సైతాను ఉగ్రుడై అనేక శోధనలు కల్గించసాగాడు.మేము ఎలాగైనా దేవుని చిత్తమునకు లోబడి, సైతానును ఎదిరించి నిబ్బరంగా నిలిచాము.

నా కుమారునికి క్రీస్తుపై తగిన విశ్వాసం లేదు. చర్చికి వెళ్ళుటకు ఆటంకపర్చాడు. వెంటనే తన భార్యకు కడుపు నొప్పి వచ్చింది. 7వ నెల గర్భము గనుక కాన్పు ప్రీ మెచూర్ బేబీ పొందగలమని తలంచాము. పార్వతమ్మ గారు నేను భారంతో ప్రార్ధిస్తున్నాము. కాన్పు రాలేదు గానీ, పెద్ద పొక్కులతో పొంగువచ్చింది. చాలా బాధపడిన కోడలిని చూస్తూ మరి ఎక్కువగా ప్రార్ధించాము.

పోరాటంలో క్రైస్తవ యాత్ర సాగించాను. పార్వతమ్మ గారి హెచ్చరికలు ప్రార్ధన





మమ్ములనాదరించాయి. సుఖ ప్రసవం జరిగింది. బాబు పుట్టి ఆనందానిచ్చాడు. చిన్నబ్బాయి ఉద్యోగంలో నష్టాలు వచ్చి సరిగ్గా సాగలేకపోయాడు. పార్వతమ్మగారు ప్రత్యేకంగా బెంగుళూరులో నుండి ప్రార్ధించగా అమెరికా వెళ్ళుటకు చిన్నబ్బాయికి దైవ సంకల్పంలో ఉన్నాడని చెప్పారు.

ఎన్నో శ్రమలు తట్టుకున్న మా కోడలు సుఖ ప్రసూతి ద్వారా బాబు పుట్టాడు. నాకు, విగ్రహారాధనకు పోరాటం ఉండేది. యింట్లో వారు ఎప్పుడూ పూజలు చేసినా నాలో ఆవేశం, మతి స్థిమితం లేకపోవుట గమనించి నా కోడలు విగ్రహారాధన పూర్తిగా మానివేసి క్రీస్తును సేవించుట ఆరంభించింది.

గతంలో 7వ సంవత్సరమందే నా చిన్న కుమారుని అమెరికాకు పంపుతానని దేవుని వాగ్ధానం పార్వతి గారి ద్వారా తెలియపర్చారు. ఏదో వ్యాపారం చేస్తున్న చిన్నబ్బాయి నషాల పాలయ్యాడు. పార్వతమ్మ గారు చిన్నబ్బాయితో కలిసి ప్రార్ధించారు. కారు, మేడ కొంటాడని చెప్పిన మాట నా కుమారుడు నమ్మాడు. విగ్రహ పూజ మానేశాడు. బాప్తీస్మము తీసుకొని వాక్యం పట్ల శ్రద్ధతో వుంటాడు.

నా చిన్నబ్బాయి కాళ్ళు సరిగ్గా లేనివాడు. అతి కష్టంగా అడుగులు వేస్తాడు. అందంగా ఉండుట గానీ మంచి చిరునవ్వుతో ఉంటాడు. దేవుని వాక్యాన్ని శ్రద్ధగా వింటాడు. కొన్నిసార్లు నాకు వాక్యంలో భాగాలు జ్ఞాపకం చేస్తాడు. వాడు జూరెడు కుర్జీలో కూర్చొని ఒక స్థలం నుండి మరొక స్థలానికి ఎవరైనా సహాయం చేస్తే వెళ్ళగలడు. వాడికి దేవుడు అద్భుతం చేసి కాళ్ళను లేడి కాళ్ళుగా గంతులువేసేలా చేయాలని నా నిరంతర ప్రార్ధన.

మా కోడలు సురేఖ ఎంతో యిష్టతతో క్రీస్తును వెంబడిస్తూ, ప్రార్ధిస్తూ వాక్యధ్యానం చేస్తుండగా రెండవ బాబును గర్భం దాల్చింది.

యోవేలు 2:28 సర్వజనుల మీదను నా ఆత్మను కుమ్మరింతును. కుమారులు ప్రవచనాలు చెప్తారు.

ఎంతో అద్భుతము 9వ నెలలో ఆ పసి బాబు ఆత్మపూర్ణుడై వణుకుచు కన్పించాడు. నోటితో అస్పష్టంగా స్తుతి చేయుట ఆశ్చర్యపర్చింది. అప్పుడప్పుడీ అనుభవాన్ని తల్లి గమనిస్తూ దేవుని స్తుతిస్తూ వరపుత్రుడని దేవుని కీర్తించేది. బాప్తీస్మానికి జంకింది. పెద్ద కోడలిగా మతము పుచ్చుకుంటే బంధువర్గమంతా చిన్న చూపు చూస్తారని భయంతో ఉండేది. పార్వతమ్మగారు మా కోడలి తల్లిగారిని ఎరుగును. కావున ఆమె తరుచుగా హెచ్చరించే వారు. విశ్వాసికి పశ్చాత్తాపంతో క్రీస్తు రక్తం ద్వారా రక్షణానుభవం కావాలి. ఆ తర్వాత ముంచుట ద్వారా బాప్తీస్మానుభవం, సహవాసం, రొట్టె ద్రాక్షారసం పుచ్చుకొను సహవాసం, ఆ తర్వాత పరిశుద్ధాత్మ పెంతెకోస్తు అనుభవం కావాలని ఆమెతోపాటు సంఘ కాపరుల హెచ్చరికలు సురేఖలో తీవ్రమైన సంచలనాన్ని కల్గించి కనిపెట్టి ప్రార్ధించసాగింది. నా భర్త విశ్వాసిగా మరణించాక నాకు విశ్వాసులుగా నా యింటివారు తోడు లేరని ప్రార్ధించగా

నా కోడలిని శ్రమల ద్వారా స్వయంగా దర్శించి బాప్తీస్మంకై సిద్ధపరుచుట నాకు కొండంత ధైర్యాన్ని ప్రోత్సాహానిచ్చి మరింత శ్రద్ధతో ప్రభు పాదాలు ఆశ్రయించి ప్రార్థించసాగాను. ఒకరోజు పార్వతమ్మ గారు మా యింటికి వచ్చారు. నా యింట్లో 3 రోజులు బహిరంగ ప్రార్థనలు జరిపాను. ప్రభువు నా కోడలిని గూర్చి పార్వతమ్మగార్కి స్పష్టంగా చూపించి మాట్లాడారు.

"అమ్మా, వీరిమధ్య 3 రోజులుగా ఉండి, వీరి విశ్వాసాన్ని బలపరుస్తున్నావు. అయితే కోడలు సురేఖ బాప్తీస్మము సిద్ధపాటు ్చిలో సంప్రతింపులు జరుగుతున్నాయి. త్వరపడి వెళ్ళు" అని హెచ్చరించారు. సరిగ్గా అదే సమయంలో పెద్ద బాబుకు భోజనం తీసికెళ్ళి మధ్యహాన వేళ 3 సం॥ లోపు చిన్న బాబును చేతిలో నుంచుకొని స్కూలునుండి వస్తున్నప్పుడు అకస్మాత్తుగా బాబుకు ఆత్మాభిషేకం వల్ల సన్నని వణుకు శరీరంలో కన్పించింది. సంఘారాధనలో ఆరాధనా సమయంలో స్తుతి పలుకువేళ పెద్దవారు ఉచ్చరించిన రీతిగా గ్లోరీ, గ్లోరీ, స్తుతి, స్తుతి అంటూ ఆవేశంతో అరచి చెప్పుట తల్లిసురేఖను దిగ్భ్రాంతురాల్ని చేసింది. ఆ స్తుతితో ఆమెకు బాప్తిస్మము సమయము అనే సందేశాన్ని గ్రహించింది.

ఆమెకు రెండు రోజులుగా సంఘంలో 8 మంది బాప్తీస్మంకై సిద్ధపడుట, శాలోమ్ రాజుగారు దైవకృపా మందిరం పాస్టర్ గారు రవి గారితో ఈ కార్యక్రమము నిర్ణయించినట్లు ఆమెకు తెలుసు. వెంటనే ఇంటికి వెళ్ళకుండా సరాసరి సంఘము ప్రార్థిస్తున్న మందిరంలోప్రవేశించి నేను బాప్తీస్మం తీసుకోదలిచానని స్పష్టంగా చెప్పింది.

అత్తగారినైన నాతో కూడా ఆమె నిర్ణయం ఏనాడూ చెప్పేది కాదు. తన భక్తి లోపల దాచేది. పార్వతమ్మ గారితో నేను ఆ దినం ప్రార్థించుచుండగా పార్వతమ్మ గారి హెచ్చరికను బట్టి ఆమెవద్ద తెల్లని అందమైన చీర యివ్వవలసినదని దేవుడు ప్రేరేపించగా, దేవుని గద్దింపు రెండవసారి చేసారు. వెంటనే బాప్తీస్మ స్థలానికి తరలి వెళ్ళారు. అందరూ కలిసి గొప్ప బాప్తీస్మ వేడుకలో పాల్గొని దేవుని మహిమపర్చారు.

నా కోడలికి గతంలో బాప్తీస్మం గూర్చిన హెచ్చరికలు నమ్మి బాప్తీస్మం పొందాలి. ఆత్మానుభవం కావాలి. అని హెచ్చరించారు. స్వరంతో దర్శనంతో బలపర్చారు. ఒంటరిగా ప్రార్థిస్తున్నప్పుడు ఎత్తైన స్థలం నుండి పాలు జలపాత ధారగా ఒక కొండపై నిలిచిన ఆమెపై పడునట్లుగా కన్పించిందట. అది ఆమెకు స్ఫూర్తి నిచ్చింది. బాప్తీస్మం తర్వాత దేవుని మహిమపర్చి యిద్దరము అత్యానందభరితుల మయ్యాము. నా కొక విశ్వాసి కోడలుగా నిలిచింది. హల్లెలూయా!

నా యిద్దరి ఆడపిల్లల ఆత్మీయ స్థితికై కన్నీటితో ప్రార్థించగాను. పెద్దమ్మాయికి విశ్వాసముంది. నాతో చర్చికి వస్తుంది. భర్త విగ్రహారాధికుడైనందున విశ్వాసంతో సాగలేకపోయాడు. ఆమె 8వ యేట కంటి చూపులో దోషం ఉండేది. ప్రార్థన ద్వారా పాస్టర్ రవి గార్ని యింటికి పిలిపించుకొని ఆటోనగర్ యింటిలో భర్తతోపాటు ప్రార్థనలో





ఏకీభవించుట ద్వారా గొప్ప మార్పు లభించింది. ఆ అమ్మాయి ఇంటి నిర్మాణంలో పూజలు లేవు గాని స్లాబ్ వేయు సమయంలో భోజనాలు పెట్టే తరుణంలో ఎందుకో ఆగిపోయింది. వెంటనే మాలోపాలు సవరించి కనికరించమని నేను పెద్దమ్మాయి ప్రార్థించాము.

దేవుడు దర్శనం ద్వారా చూపించారు. మా అమ్మాయి ఒడిలో నిప్పులున్నాయి. ఇంటి చుట్టూ తిరుగుట చూపారు. ప్రభువు నాతో మాట్లారు "నేను నీ కున్నాను భయపడకు" దేవుని మాటను బట్టి ధైర్యపడ్డాను. ఆ తర్వాత కొన్ని సంవత్సరాల తర్వాత నా కుమార్తె గృహంలో నిప్పువంటి శ్రమ వచ్చింది. నా అల్లుడి గార్కి ఎయిడ్స్ వ్యాధి సోకింది. దానికి మందులేదు. కుటుంబమంతా దుఃఖించాము. నాకు ప్రార్థనా భారమధిక మయింది. ఈ శ్రమ ద్వారా నా కుమార్తె దేవునిని ఆశ్రయించింది. ఆమె భర్తగారు దుఃఖంలో దేవుని పాదాలుపట్టుకొని పశ్చాత్తాపంతో క్రీస్తు చెంతచేరారు. త్వరలో రక్షణ స్వస్థతకై నిరీక్షిస్తున్నాము. ప్రార్థించండి. నా కుమార్తె 2007 డిసెంబరులో బాప్తీస్మం తీసుకుంది.

ప్రభువు సజీవుడు. సర్వశక్తిమంతుడు. మాట్లాడుదేవుడు. నడిపించే దేవుడు. దేవుడు అజ్ఞానమును కృపతో ఎన్నుకొని జ్ఞానులను సిగ్గుపరచుటకు వెఱ్ఱివారిని దేవుడు ఏర్పరచుకొనునను వాక్యము నా పట్ల నెరవేరింది. క్రీస్తు ప్రేమతో, ఆయనిచ్చు జ్ఞాన వివేకములలో నా ఒంటరిజీవితంలో ఇమ్మానుయేలుగా శ్రమలో తోడుగా, సదాకాలము నాతో, నా కుటుంబంలో నుండి ప్రతి అనుభవంలో చాలిన దేవుడిగా నున్నాడు. ఆయనకే సదా మహిమ ఘనత స్తుతి స్తోత్రములు హల్లెలూయా!

క్రీస్తునెరిగి కూడా విశ్వాసములో స్థిరులుగా లేని మిగిలిన కుటుంబ సభ్యులకై ప్రార్థించండి. నేను క్రీస్తుకై జీవించి సాక్షిగా క్రీస్తు ప్రేమను ప్రకటించు ధన్యతకై దిన దినము ప్రార్థిస్తున్నాను. మీరంతా క్రీస్తుకు గొప్ప సాక్షులుగా నిలవాలని ప్రార్థిస్తున్నాను. ప్రభూ, ప్రతిచోట నీ సాక్షిగా ఉండునట్లు ఆత్మాభిషేకము నీయుడి ఆమెన్!

# రక్షణ పరిమళం గల వాడబారని పుష్పం.



శ్రీమతి. రాజమ్మ గార్ని గూర్చి శ్రీమతి. పార్వతి వివరణ.

నా పేరు పార్వతి. నా తల్లి పత్తి గంగరాజమ్మ రక్షణానుభవమే నా జీవితానికి పునాది. నా తల్లి క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ఆమె పడిన పాట్లకు ప్రత్యక్ష సాక్షిని. మత్తయి 6:28. అడవి పువ్వులు అలంకరించబడిన విధంగా దేవునిచేత సృష్టింపబడిన పుష్ప సౌందర్యం ఎంతో ఆహ్లాదాన్నిస్తూ శోభిల్లి మైమరపించే పరిమళాలు వెదజల్లుతాయి. నా తల్లి జీవితం వాడబారిన పుష్ప సుగంధంలో ఎందరి జీవితాలనో రక్షణ వెలుగులోనికి నడిపించారు. వారంతా పరిశుద్ధాత్మ సంరక్షణలో విరజిల్లి రక్షణ పరిమళాలు వెదజల్లిన అనుభవంలో నేను ప్రభావితం చెందాను. నా సాక్ష్యంనకు పునాది నా తల్లి సజీవ సాక్షి అనుభవాలను వివరించాలని ఆశిస్తున్నాను.

సిలువ మూర్తి పండించిన ఆత్మీయ పుష్పాల పంటలో విరబూసిన కలువరి పరిమళ సుమమే పత్తి గంగరాజమ్మగారు ఆధ్యాత్మిక ప్రేరణ కల్గించి, సమర్పణ జీవితానికి కావలసిన ఆత్మీయ ప్రోత్సాహమిచ్చిన ఒక పుస్తకం వాడబారని పువ్వు. అనే పేరుతో రెవ. వి.ఎ. సుధాకర్ గారు ఎ.బి. చర్చి ఇచ్ఛాపురం శ్రీకాకుళం చర్చిలో గంగరాజమ్మ గారి ద్వారా రక్షింపబడిన కుటుంబాలకు ఆత్మీయ పోషకుడై వ్రాసిన ఉత్కంఠభరితమైన సాక్షి జీవితంలో కొన్ని భాగాలు సేకరించి పొందుపర్చుట గొప్ప ధన్యత.

**గంగరాజమ్మ గారి బాల్యము – కుటుంబ పరిస్థితులు:**

అగ్రకులస్తుల కుటుంబానికి చెందిన వెంటకటరాజు లక్ష్మినరసమ్మ దంపతులకు క్రీ.శ. 1927 ఫిబ్రవరి 22వ తేదీ శివరాత్రి వేళ జన్మించారు. ఆమెకు సంవత్సరం నిండక ముందే తండ్రి దూరమయ్యాడు. వీరి తండ్రి బట్టల వ్యాపారము చేసేవారు. ఈమె ఐదుమంది తోబుట్టువులలో చిన్నవారు. 5వ తరగతి వరకు విద్యాభ్యాసము కావించారు. హిందూ సాంప్రదాయాలు, నిష్ట అవలంబిస్తూ చాలా నోములు వ్రతాలు, ఎందరో దేవతలను పూజించేవారు. యిష్ట దైవం శివ పార్వతులు.

**వివాహ జీవితము, హైందవ ఆచారము:**

గంగరాజమ్మ గార్కి వారి అక్కగారి పెత్తనంలో రాజారావుగారితో వివాహం





గావించారు. ఇచ్ఛాపురం, ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాలసరిహద్దు ప్రాంతము.వ్యాపారకూడలి. గుఱ్ఱప్ప అనే దేవతను ఇలవేల్పుగా కొలిచేవారు. ఈ దేవతా స్థానము గుడిడొకూరు కుగ్రామము. మచ్చలేని మేకపిల్లను ప్రతి సంతానానికి బలిచ్చుట పరిపాటి. ఎన్నో బలుల నిచ్చినను వీరి సంతానం జీవించలేదు. ప్రప్రధమంగా బాబు, తర్వాత పాప పుట్టి పోయారు. శనీశ్వరుడైన ఈశ్వరుడు శని పోగొట్టును గాన శివునితోపాటు, రాముడిని కూడా ఆరాధించండని ఆదేశించారు. ఆ తర్వాత ఇద్దరు కవల పిల్లలు కలిగారు. రాముడు, లక్ష్మణుడు అని పేర్లు పెట్టుకున్నారు. వీరిలో ఆనందంగా కాలం గడిపే వేళ వీరు కూడా మరణించారు. గర్భశోకంతో దుఃఖసాగరంతో దిక్కుతోచని పరిస్థితులు కల్గినను ఈశ్వరారాధన పై మక్కువ పోలేదు.

రాజమ్మగార్కి గృహదేవతలపై అనుమానం కొంతకాలానికి ఆమె వివాహ జీవితంలో కాంతిరేఖలు విరజిమ్మాయి. రెండేసి సంవత్సరము తేడాలో నలుగురు పిల్లలు కల్గారు. ఆ తర్వాత పుట్టిన కుమారునికి గోపాల్ అని పేరు పెట్టారు. వీరిని కూడా కుల దేవత తినివేస్తుందని, క్రొత్త ఇంటిలో జీవించాలని ఆశించారు కాని ఇల్లు పంపకాలలో పాత ఇల్లు వారికిభాగం రాగా ఏ ఇల్లు అయితే ఏముందిలే అంటూ ఆలోచించగా చెంపమీద ఒక హస్తంతోకొట్టినట్లుగాఅనిపించింది, పాతగృహానికి చేరుకున్నారు. భర్తకు వివరాలు చెప్పగా మండిపడ్డాడు. ఆ తర్వాత ఆమె భర్తకు భయంకర పుండు పుట్టింది. మందులు పని చేయలేదు. క్రైస్తవులంటే వీరికి పరమ అసహ్యం గనుక ప్రక్క ఇంటివారి బట్టలు గోడపైఆరవేయగా పొరపాటుగా తాకితే సముద్రపు నీటిలో ఉతుక్కొని వ్రతాలు చేసికొనేవారు. రాజమ్మ కుల వివక్షత, హైందవ భక్తి మతాచారాల ప్రీతితో ఉండే రోజుల్లో క్రైస్తవ పరిచర్య ఎదురైంది. భర్త ఆస్పత్రిలో చికిత్స సమయంలో ప్రతి వారికి క్రీస్తు ప్రేమను పంచి యిచ్చే ధనంతురాలైన క్రైస్తవురాలు కన్పించింది. ఆమె చూపు ప్రేమ ఆదరణ పరామర్శతోపాటు, వారిని ఆప్యాయంగా తాకి ప్రార్థించుట వింతగా తోచింది. ఆమె ప్రవర్తన పద్ధతి రుచించలేదు. ప్రార్ధన అంటే అయిష్టత వున్నా కాదనలేక మౌనంగా వున్నారు. ప్రభువు వీరి పక్షాన చేసిన విజ్ఞాపన బహుబలమైనది. స్వస్థత సమకూరింది.యాకోబు పత్రిక 5లో ఉంది.

రాజమ్మ తనకు తెలియకుండానే దేవుని పరిశుద్ధ అనుభవమును ఒప్పుకున్నట్లుంది. అదేరోజుల్లో రాజమ్మ హృదయం విలవిలలాడు సంఘటనల నెదుర్కొంది. నలుగురు బిడ్డలను పోగొట్టుకున్నను, తర్వాత ఐదు మంది సంతానాల్ని చూస్తూ సంబరంగా సంసారయాత్ర సాగిస్తున్న రోజుల్లో 1952 – 53 సం౹౹ కాలంలో మశూచికం (అమ్మవారు) మహమ్మారిగా విరుచుకుపడేది. రాజమ్మ బంధువులు కొందరు మరణమయ్యారు. 10 సం౹౹లోపుపిల్లలు తట్టుకోలేకపోయేవారు. అకస్మాత్తుగా నలుగురు బిడ్డలకు యీ వ్యాధి సోకి 20 రోజులుగా ఆ వ్యాధి తగ్గలేనందున భయకంపితులయ్యారు. భూమిమీద దేవతలందరినీ వేడుకున్నారు. మరొక సారిక్రీస్తు ప్రేమ వారిని తాకింది. క్రైస్తవ నర్స్ వారినుద్దేశించి “ఒక్కసారి

సర్వశక్తిమంతుడైన యేసుక్రీస్తును నమ్మి ప్రార్థించండమ్మా" అని సలహాయించింది. కుల నిష్ట, మతం, సాంప్రదాయాలు, జాతిపట్టింపులు నిండిన రాజమ్మ తీవ్రద్వేషాన్ని వెళ్ళగక్కింది. మా ఇంటికి రావద్దు. నాకు ఏమీ చెప్పవద్దని నర్స్‌ని గెంటేసారు. బిడ్డల పరిస్థితి విషమించింది. ఆకులపై పరుండ బెట్టారు. రాజమ్మ గతాన్ని ఆలోచించగా, ప్రసూతి సమయంలో ఆస్పత్రిలో ప్రక్క పడకపై నున్న తోడికోడలుకు రెండు సార్లు బిడ్డలు పోగా యేసు ప్రార్థనలో మూడవ బిడ్డ బ్రతికిందని రాజమ్మ విన్నది. ఆమె మాట మరలా గుర్తుకు తెచ్చుకోగా" దేవుడు తప్పకుండా మీకు ఇప్పుడు మంచి బిడ్డను ఇస్తాడు. ఆ బిడ్డను దేవుడే బ్రతికిస్తాడు. యేసు ప్రభువును ప్రార్ధనచేసికోండి." ఇదే ఆ నర్స్ మాటలు. ఈ ప్రార్ధనాబలం గూర్చి ఆలోచన కొంచెం ఆశను రగిలించింది.

ఒకరోజు యింటిలో ఎవరూ లేని సమయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. ఈ క్రొత్త దేవుడు తనే బిడ్డలను బ్రతికించగలడనే ఆశతో ఒక్కసారి ప్రార్థించాలని ఆశించింది. క్రైస్తవులంటే తక్కువ కులస్థులనీ, హైందవ ధర్మం, కుల ప్రతిష్ట బిడ్డల ప్రాణం కంటే ముఖ్యం కాదని తలంచి సిగ్గు విడిచి ప్రార్థించింది.

"క్రైస్తవుల దేవుడా, నీవెవరివో నాకు తెలియదు. నా పిల్లల పరిస్థితి మరణావస్థలో నున్నారు. నీవు చనిపోయినవారిని కూడా బ్రతికించగల దేవుడవని నాకు క్రైస్తవ నర్స్ తెల్పింది. నీవే నిజమైన దేవుడవని సాక్షమిస్తాను. దయతో నా బిడ్డలను బ్రతికించండి." యెషయా 9:6 ఆశ్చర్యకరుడైన దేవుడు పరమాద్భుతం చేసారు. మరణశయ్యపై ఉండే నలుగురు బిడ్డలు జీవం కలిగి ఆడుకుంటున్నారు. కలా? నిజమా? నమ్మలేని నిజము. ఆమె తన కళ్ళను తనే నమ్మలేకపోయింది. వినూత్న ఆనందంతో తన హృదయం పులకరించింది. నామకార్థంగా ప్రార్థిస్తేనే క్రైస్తవుల దేవుడు గొప్ప అద్భుతాన్ని చేశారు. ఇక రోజూ సేవిస్తే ఎన్నో అనుభవాలు పొందవచ్చునని ఆశించింది. రాజమ్మ ఎవరినీ లక్ష పెట్టక, యేసును నమ్మి ప్రార్థించుట వల్ల భర్త హింసకు యిరుగు పొరుగు తీవ్ర వ్యతిరేకత నింద బాధలలో నలిగిపోయింది. రాజమ్మ బావగారు, బిడ్డల భవిష్యత్తు మంటకలుపుతున్నావు. యింటికి రామని వేదన కల్గించారు.

## పరలోక దర్శనము - బాప్తీస్మ అనుభవం

రాజమ్మ ఒక రోజు కలలో దివ్యానుభవాన్ని పొందింది. కలలో నిచ్చెన కన్పించింది. ఆమె భాషలో వైకుంఠముఅనగా పరలోకము. అది పంచరంగులలో ప్రకాశవంతంగా ఉంది. అంతేకాదు వీధులు బంగారు పూతతో మెరిసిపోతూ రాజవీధులను పోలివున్నాయి. శోభాయ మానమైన వెలుగులో తెల్లని వస్త్రాలలో గొప్ప సమూహం ఎదురయ్యారు. యిద్దరు దేవదూతలు "యిదే పరలోకం చేరు మార్గమన్నారు." అక్కడనే అమూల్యమైన రత్నములలో ద్వారములు దాటుతూ వుండగా, దేవదూతలెందరో వీణెలు మీటుతూ మధురంగా పాటలు



82 Grace Vijaya 5

పాడుతున్నారు. చిన్న పిల్లలు ఏదో వ్రాస్తున్నారు. రాజమ్మ గది ప్రకాశమానంగా ఉంది. అక్కడొక సింహాసనముంది. ఆసీనుడైనవాని స్వరూపం సరిగ్గా లేదు. కాని రెండు హస్తములు కన్పించి, "నా యొద్దకు రా" అనే స్వరం వినిపించింది.
మత్తయి 11:28 ప్రయాసపడి భారము మోయువారలారా రండి అని ఆహ్వానించే క్రీస్తు రాజమ్మగార్ని పిలిచి ఆదరించి,ఆమె ప్రార్ధనకు జవాబిచ్చారు.

"నా బిడ్డగా ఉండు" అనే స్వరము రెండుసార్లు వినిపించింది. "నీవు గర్భంతో ఉన్నావు వారం రోజుల్లో నీవు ప్రసవిస్తావు మరలా నా దర్శనము నీవు చూస్తావు.నా వెలుగు నీలోనికివస్తుంది. "జీవ గ్రంధము చదువుకో" అన్నారు. వెంటనే వింతైన ప్రశాంతత హృదయమంతా విస్తరించింది. ఆ పాట సారాంశము ప్రభువైన యేసుక్రీస్తు అను దివ్యగానమునుగ్రోలిన యే జీవితమైనను ఒక కోయిలయై దేవుని మహిమను పాడును. అది నెమలియై నృత్యము చేయును. ఒక సుగంధపుష్పమై దేవుని పాదార్చన చేయును.

ఒక ప్రతిధ్వనియై రక్షణ సంగీతాన్ని ప్రసారము చేయును. ప్రభువు మాటను బట్టి ఆమెలోనికి వెలుగు రావడం ప్రసవ సమయంలో గ్రహించి స్తుతించారు. 1956లో రాజమ్మగారు దాస్‌బాబు అని స్వయంగా పేరుపెట్టుకోగా, బ్రాహ్మణుల సహాయంతో భర్త శ్రీరామ మూర్తిగా నామకరణ చేసారు.

పండితులకిచ్చే భోగాలు అనగా అర్పణలు యిస్తూ ఆమె జీవ గ్రంధం తెచ్చివ్వగలరా అని అడిగేవారు. ఎక్కడా లేదమ్మా అని చెప్పలేక ఆమెకు దూరమయ్యారు. ఆమె అన్వేషణ ఆపలేదు. ఆమెకు పురుడు పోసిన నర్స్ క్రైస్తవ మహిళ కనుక "అమ్మా జీవగ్రంధము ఇదిగోనండి. యిదే పరిశుద్ధగ్రంధం" అని ఇచ్చారు. "నాకిది వద్దు. జీవగ్రంధమే కావాలి" అని అడుగగా ప్రకటనలో వాక్యభాగాన్ని చూపి దృఢపర్చారు. వెంటనే తపనతో ఆ గ్రంధాన్ని రహస్యంగా చదువుటకు ఆరంభించారు.

## విశ్వాసములో అభివృద్ధి - శ్రమలు

బైబిలులో భావాలు త్వరగా జీర్ణించుకో గల్గి లోకంలో కల్గు శ్రమ వేదన అవమానము యేసునుండి వేరుచేయవనియు, మహిమనుండి మహిమకు కృప వెంబడి కృపకు అర్హులగుదురని గ్రహించారు.

కొండ మీద ప్రసంగం ముగిస్తూ తుఫానుకూ గాలికి, వరదలకు కూలబడని బండమీద కట్టిన ఇల్లు రాజమ్మగారి జీవితం విశ్వాసంపై కట్టబడినది. అనేకులు ఆమె విశ్వాసాన్ని గ్రహించి దేవుని స్తుతించారు.

దేవుని కొరకు ఎదురుచూచేవారు నానాటికి బలాభివృద్ధినొంది విశ్వాసంతో స్థిరులౌతారు. రాజమ్మగారు అట్లే కృతజ్ఞతగల హృదయం సారవంతమైన నేలవలె దేవుని గుండె ఒడిలో గుప్తంగా ఒదిగిపోయేది. గొప్ప ఆత్మీయ పంటకు హేతువైంది. ముత్యపు

చిప్పలో వాన బిందువువలె వెలకట్టలేని ఆణిముత్యంగా ఆమెను క్రీస్తు రూపాంతరీకరించాడు. ఆమె ఇంటి సమీపంలో ఉండు క్రైస్తవ విశ్వాసలు ఆమెను ఆత్మీయంగా బలపర్చుటకు చేయూతనిచ్చారు. వారిలో, సుందరమ్మగారు, దీనమ్మగారు, సుబ్బారావుగారు, భాగ్యమ్మగారు, రహస్యంగా వాక్య వివరణ ద్వారా స్థిరపరిచారు. ఈ రహస్య విశ్వాసం ఇంట్లో విగ్రహారాధికులకు అర్ధమయింది. ఆమెపై భర్తకు బంధువులకు ఫిర్యాదు చేయగా కౄరంగా హింసించేవారు. యిది గమనించి అమ్మ ఈ దేవుడిని నమ్మడం వల్లే నీచంగా చూడబడుతుందని బిడ్డలు కృంగిపోయేవారు. భర్త, అన్నగారు రాజమ్మ విశ్వాసంపై అసహ్యతలో పొలం పంటను 8 సంవత్సరాలు దూరపరిచారు. ఆమె బంగారాన్ని చవగ్గా అమ్మేశారు. నగలు కొన్ని అమ్మి భర్త వ్యాపారానికి సహకరించగా, బెల్లం వ్యాపారిగా కొంతకాలం చేసి చివరిగా ఇనుము వ్యాపారిగా మారారు. ఆస్థి అందనీయక బంధువులు పెట్టు శ్రమల వల్ల ఆర్ధిక ఇబ్బందులు తలెత్తాయి. ఆరుమంది సంతానంతో భార్యా భర్తలు పోషణకై శ్రమించారు. భర్తసేవ, పిల్లల పెంపకము రాజమ్మ పనిమనిషి లేకుండా డబ్బులేకుండా నడుపుట చాలా క్లిష్టపరిస్థితిగా బాధించింది.

బియ్యం కూడా తినడానికి లేక నూకల జావ చేసేది. భర్త కోపిష్టి గాన సరియైన సహకారం లేదు. యివన్నీ లక్ష్య పెట్టక క్రీస్తును గూర్చి తెలిసికొంటూ, ఆయన ప్రేమను అనుభవిస్తూ ఆనందంగా సాగిపోయేది. వర్షపు నీటి బిందువును తనలో యిముడ్చుకున్న ముత్యము సముద్రపు హోరునుండి వీచే సుడిగాలి నుండి, పనికిరాని సముద్ర జలముల నుండి తనలో ఉన్న బిందువును గట్టిగా పట్టువిడువక కడవరకు కాపాడితేనే విలువ కట్టి తన ముత్యంగా రూపొందినట్లు రాజమ్మ జీవించారు.

అదే రీతిగా హృదయాంతరాగాలలో పడిన వాక్యపు విత్తనాన్ని శోధనలు, శ్రమలు అనే సుడిగాలుల నుండి, ఉపద్రవాలనుండి కాపాడడానికి విశ్వాసి స్థిర నిశ్చయత గలవాడైతే అతని జీవితములో క్రీస్తు సర్వపరిపూర్ణత రూపుదిద్దుకుంటుంది.

రాజమ్మ తల్లి దీనస్థితి చూచి ఆర్ధికసహాయము చేసేవారు. పార్వతమ్మ యింటి పనుల్లో సహాయపడుతూ ఎక్కువగా చదువులేదు. రాజమ్మ గార్కి మరొక నలుగురు బిడ్డలు జన్మించగా ఒక పాప చనిపోయింది. ముగ్గురు మగపిల్లలు తోడయ్యారు. రాజమ్మగార్కి తొమ్మిదిమంది సంతానం. అందరికీ ప్రభువును గూర్చి శ్రద్ధతో చెప్పి ప్రార్ధించేవారు.

## దైవ సన్నిధి – రహస్య విశాసులగుంపు

రాజమ్మ చోట కొలువు పరివారమున్నట్లే క్రీస్తున్న చోట, క్రైస్తవ సంఘము, సహవాసుల గుంపు ఏర్పడుతుంది. నీతి సూర్యుడైన క్రీస్తు ఎవరి హృదయంలో ఉదయిస్తాడో వారు లోకమందు జ్యోతులవలె ఉంటారు. యితరులను వెలిగిస్తారు. ప్రతి శుక్రవారము ఉదయం 7 నుండి సాయంత్రం 7 వరకు ప్రార్ధనలో గడిపేవారు. దానినే సన్నిధి అనిపిలిచేవారు.



83 Grace Vijaya 5

నలుగురు భక్తులలో రహస్య ప్రార్ధన జరిగేది.

పరిమళ వాసన వ్యాపించకుండా ఎవరూ నిరోధించలేరు. అద్భుత స్వస్థతలు గూర్చి ఇతరులకు తెలిసేవి. అనారోగ్యంగా ఉన్నవారు, ఆలోచన కావలసినారు ఆయన సన్నిధికి వచ్చి ప్రార్ధన చేయించుకొనేవారు. నలుగురితో ఆరంభమైన గొలుసు ప్రార్ధనా ఫలితంగా పరదాలు దుప్పట్లు కప్పుకొని కొందరు వచ్చేవారు. రహస్య సన్నిధి సంఖ్య పెరిగింది. భర్తలు వ్యాపారానికి వెళ్ళాక, స్త్రీలు మెల్లగా గోడలు దాటి వచ్చేవారు యిరుగు పొరుగు వారిని దేవుని సన్నిధిలోనికి నడిపించి దేవుని గూర్చిన అనేక ఆధ్యాత్మిక సంగతులు తెలియపరచి బలపరిచేవారు. ఇచ్ఛాపురంలో శక్తిగల ప్రార్ధనా గుంపు ఏర్పడింది.

**బాప్తీస్మము సిద్ధపాటు :**

రాజమ్మ బ్రతుకులో రక్షణానందముంది గానీ బహిరంగ సాక్ష్యము లేదు. ఆమె దీనంగా ప్రార్ధించేది.

“దేవా, నేను బలహీనురాలను నా బంధువర్గంలో ఎవరినైనా నీ బిడ్డలుగా చేసికుంటే నాకు ధైర్యము కల్గుతుంది. అప్పుడే బాప్తీస్మం పొంది సేవ చేయుటకు వీలు నీయండి. ఆమెన్”

అద్భుత రీతిగా రాజమ్మ అక్క గారు ప్రభువును ఎరుగుట దేవుని జవాబుగా స్తుతించారు. అది 1963 సం॥ పెద్దమ్మాయి శంకరమ్మ వివాహం నిశ్చయమయింది. వివాహం జయకరంగా జరగాలని ప్రార్ధనా గుంపు ప్రార్ధించుట రహస్యముగా చేసే పని. యీ వివాహానికి బొగ్గరపు సావిత్రమ్మ గారు అనకాపల్లి నుండి విచ్చేసారు. బహు పూజలు నిష్టతో చేసే వ్యక్తి. ఒక రాత్రి ఆమె ఈ రహస్య ప్రార్ధనలను గమనించింది.

“వీరెందుకు ముసుగులు కప్పుకొని ఏడుస్తున్నారు? శుభకార్యంలో ఈ ఏడ్పు ఎందుకు?” రాజమ్మ బైబిల్‌లో వాక్యాలు వివరించి తెల్పారు. అద్భుత సృష్టికది మొదలు క్రీస్తు ప్రథమ, ద్వితీయ రాకడ వరకు సువార్త తెల్పి. తిరిగి రానైయున్న క్రీస్తును ఎదుర్కొనుటకు అవసరమగు రక్షణానుభవం పొందురీతి, బాప్తీస్మము, పరిశుద్ధాత్మ నడిపింపును గూర్చి క్షుణ్ణంగా వివరించగా ఆమె హృదయము లూదియావలె తెరువబడగా నాటబడిన ఆ వాక్యం ఫలించింది.

ఆమె వివాహానంతరం ఎవరో చెప్పినట్లు “అనకాపల్లి వెళ్ళు” ఆజ్ఞ విని పాటించింది. ఆమె భర్త వ్యాపారములో కాగితాలు కనపడక మిక్కిలి ఆందోళనతో నుండగా, సావిత్రమ్మ క్రీస్తు బోధలు అద్భుతాలు విప్పి ప్రార్ధించింది. అద్భుతంగా కాగితాలు వెంటనే దొరుకునట్లు దేవుడు సమకూర్చారు. నిజదేవుని యిద్దరూ విశ్వసించి బహిరంగంగా ఒప్పుకొని బాప్తీస్మం తీసుకున్నారు. నింద దూషణలు ఉమ్మడిగా సాత్వీకముతో ఎదుర్కొని విశ్వాసంతో జయించారు. అపొస్తలు కార్యాలు 2:38, 22:16 యెహెజ్కేలు 36:25–37 ద్వారా బలపడి,

కుల వెలివేతను, హేళనలు, తిరస్కారము, భర్త ఆగ్రహము చివరకు రాజమ్మ గారు చావునైనా భరించుటకు సంసిద్ధమయ్యారు. చేప నీటిలో ఉంటేనే బ్రతుకగలదు. వ్రేళ్ళు భూమిలో ఉంటేనే మొక్క నిలువబడును. విశ్వాసి క్రీస్తులో ఉంటేనే గాని బ్రతుకలేదు. ధైర్యంతో పెద్ద కుమారుని తీసికొని సోంపేట వచ్చి

"అంకితం నీకే దేవా అందుకోవయ్యా" అని పాడుతూ సాగిపోయారు.

1965లో గల్సన్ దొరగారి వద్ద ముంచడం బాప్తీస్మం తీసుకున్నారు. విజయవాడ పెంతెకోస్తు మహాసభలు గుణదలలో జరుగగా వెళ్ళి ఆనందంగా గడిపారు. పరిశుద్ధాత్మ సమృద్ధిగా పొందుకొని దేవుని స్తుతించారు. క్రైస్తవ్యం అనగా మారుమనస్సు అనుభవమే బలవంతంగా మారుట కాదు.

**అద్భుత పరిచర్య:**

రాజమ్మ గారి సేవ సాక్ష్యం ద్వారా అద్భుతాలు జరిగాయి. అనేకులు క్రీస్తువైపు ఆకర్షింపబడ్డారు. అనేక ఆధ్యాత్మిక విజయాలు దేవుడు ఆమెకిచ్చారు. బిడ్డలు లేనివారు, వ్యాధి గ్రస్తులు, కుటుంబ కలహాలతో నున్నవారు, కుష్టు వ్యాది గ్రస్తులు దయ్యాలు పట్టినవారు, చావుకు సిద్దపడ్డవారు, రక్తస్రావ రోగము కల్గినవారు. భయంకర విగ్రహారాధనలో నున్నవారు స్వస్థపడ్డారు. ఈ విజయాల వెనుక ఉన్నది ప్రార్ధన. క్యాన్సరు రోగులలో, కుష్టురోగులను క్రీస్తు ప్రేమతో ఆలింగనం చేసికొని ఆతిధ్యమిచ్చేవారు. దినమునకు 10 గం॥లు ప్రార్ధించుట ద్వారా అద్భుత శక్తితో అనేక అద్భుతాలు జరిగేవి.

**అద్భుతాలు:**

1. ఒక లారీ డ్రైవర్‌కు నాగుపాము కాటువేసింది. నీలిరంగుగా మారాడు. గంగరాజమ్మ గారి దగ్గరకు తెచ్చి ప్రార్ధించమని ప్రాధేయపడ్డారు.

"ఇతని గూర్చి నేనేమి చేయగలను?'' అమ్మా; మీ దేవుడు గొప్పవాడు. ప్రార్ధనచేయండి" ఆమె చేసిన గొప్ప చిన్న ప్రార్ధన.

"ప్రభువా, ఈ బిడ్డదు కూడా నీవు సృష్టించిన వాడే కదా! దయతో బ్రతికించు నాయనా" ఏడ్చి విజ్ఞాపన చేయగా బ్రతికాడు. డబ్బు తెచ్చి కాళ్లమీద పెట్టాడు." వద్దు బాబు మీరు నెమ్మదితో క్రీస్తు అద్భుతాన్ని గూర్చి సాక్ష్యమివ్వండి" అన్నారు.

2. రాజమ్మ బంధువులు ఆమె ప్రార్ధనా ప్రభావాన్ని గుర్తించి, మాటలు రాని మూగవానికి తెచ్చి ప్రార్ధించమనగా తేనె నాలుక మీద వ్రాసి ప్రార్ధన చేస్తే మాటలు వచ్చాయి.

3. బాప్టిస్టు సంఘంలో వాచ్‌మెను మట్లా జోగయ్య ఉండేవాడు. ఒకప్పుడు గజదొంగ కొందరి దొంగల నాయకుడు పోలీసులకు భయపడి స్మశానంలో చెరువు గట్ల వద్ద దాక్కొనేవాడు. అతని భార్య క్రీస్తు విశ్వాసి. హనుమంతుడి భక్తులుగానుక "నీ బలం నాకు కావాలి అని పూజలు చేసేవాడు. జోగయ్య ప్రార్ధిస్తున్న భార్యను కాలితో తన్నాడు.





కొంతకాలానికి కాలు చేయి పక్షవాతంతో పడిపోయింది. సీత రాముడికే ప్రార్ధించమని భార్యను నిర్భందించాడు. ఎంతో హింసించినా బొట్టు కాటుక ఆమె వాడక భక్తితో బ్రతికేది. భర్త స్థితి దిగజారి ఒళ్ళంతా పగిలిపోయింది. శరీరం దుర్వాసనతో నిండింది. వారింటిలో ఆస్థి అంతా అమ్మేసి వైద్యం చేయించారు. రోగం నయం కాలేదు. రైలు క్రిందపడి నిరాశతో ఆత్మహత్య ప్రయత్నం చేసాడు. దుఃఖంలో కూలబడ్డాడు.

"ఎందుకు నాయనా నీతనువు పోగొట్టుకుంటావు? నీ భార్య ప్రార్ధిస్తుంది నీవు కూడా చేయి వెంటనే బాగుపడతావు." అనే స్వరం విన్నాడు. నీకు ఆరోగ్యము సంపద, జీవితం అన్ని యిస్తాను. నీవు నీవూరికి వెళ్ళు దారి మరలితే, ఎటూ వెళ్ళలేవు కాళ్ళు కదలవు చూచుకో" అని ప్రభువు మరలా మాట్లాడారు. ఇంటిలో భార్య "నాయనా! నా భర్తను రక్షించు" ప్రార్ధనలో ఏడుస్తూ ఉండుట చూచాడు. నా దేవుడా? నీ దేవుడా? తెల్లవారగానే, ఎవరు బాగు చేస్తారో చూస్తాను. నీ దేవుడే అయితే విగ్రహాలన్నీ కాల్చి నమ్ముకుంటానన్నాడు. జోగయ్య భార్య అతనిని రాజమ్మ చెంతకు తెచ్చింది. "అయ్యా, యేసు ప్రభుని నమ్ముకో. నీకేమి చిన్నతనము? నీ రోగం బాగవుతుంది" అన్నారు.

రాజమ్మ అపాయంలో తన ఇంటిలో ఆతిధ్యమిచ్చింది. నేనుండలేను వాసనగా నున్నాను అన్నాడు. ""నా కొడుకైతే వదిలిపెడ్తాన బాబూ! చేతితో నూనె రాసి ప్రార్ధించగా

3 రోజుల్లో రోగం తగ్గు ముఖం పట్టింది. ఫోటోలన్నీ కాల్చాడు. బిడ్డలు లేని అతనికి 6 గురు పుట్టారు. తిండిలేక పోయినా నా దేవుని వదలనని సాక్షిగా ఉన్నాడు.

4. జయమ్మ అనే స్త్రీ రక్తస్రావరోగంతో 2 సం॥ల నుండి బాధపడేది. ఎన్నో మందులు వాడారు. పుణ్యక్షేత్రాలు తిరిగారు ఆమె అక్క కూతురు హేమగిరి క్రీస్తు విశ్వాసి. జయమ్మను రాజమ్మ గారి దగ్గరకు తెస్తుండగా గొప్ప వెలుగు కన్పించింది. రాజమ్మ గారి ప్రార్ధనా ఫలితంగా జయమ్మ శారీరక మానసిక స్వస్థతలో సాక్షిగా ఉంది. రాజమ్మ గారు కాలినడకన వెళ్ళి అనేకులకు సాక్ష్యం సువార్త తెల్పేవారు.

5. పురుషోత్త పురంలో ప్రభావతి ఉండేది. భర్త చాల బాధించేవాడు. ఆత్మ హత్యకై ప్రయాణిస్తూ రాజమ్మ పనిమనిషి రాజులమ్మ ద్వారా మార్గంలో రాజమ్మ గారితో మాట్లాడి దేవుని గూర్చి తెలిసికొని యింటికి వెళ్ళగా భర్త మారాడు. యిద్దరూ కలిసి సేవ చేస్తు క్రీస్తు భక్తులుగా ఉన్నారు.

6. లక్ష్మి అనే స్త్రీకి కుష్టురోగం వచ్చింది. రైలు పట్టాలపై ఆత్మ హత్య ప్రయత్నం చేయగా ఎవరో లేపారు. ప్రార్ధనా గుంపుగానున్న స్త్రీలకు ప్రక్కలో రక్తం స్రవిస్తూ ఉండగా కన్పించింది. రాజులమ్మ బట్టలిచ్చింది. రాజమ్మగారి దగ్గరకు తెచ్చారు. అప్పుడు 100 మంది ప్రార్ధనలో ఉన్నారు. పురుగులు వాసనగల శరీరాన్ని రాజమ్మ గారు తొడపై కూర్చుండబెట్టుకొని తల తనపై ఆనించుకొని ఆప్యాయంగా ప్రార్ధించగా, వ్యాధి తగ్గింది. పురుగులన్నీ పోయాయి. విశ్వాసిగా ఉంది హల్లెలూయా!

7. నాయుడు, అచ్చుమ్మ రిక్షా వల్ల జీవించు పేదవారు. అచ్చుమ్మకు క్యాన్సర్ వచ్చింది. నోటినుండి రక్తపు బిళ్ళలు పడేవి. రిక్షా అమ్మేసారు. రాజమ్మ ఒక్కసారి ప్రార్థించగానే రక్తధార ఆగింది. పూర్తిగా స్వస్థత కల్గి స్తుతించి సాక్షులయ్యారు.

8. రాజమ్మ పిల్లలకు ట్యూషన్ చెప్పు హిందీ టీచర్ క్రీస్తు అనుచరులను హేళన చేయగా కాళ్ళు ముఖం వాచిపోయాయి. రాజమ్మ ఆదరించి స్నానం చేయించి భోజనం పెట్టి ప్రేమచూపగా, సిగ్గుపడి జీవితం మార్చుకొని హైదరాబాదులో నేడు సేవకుడయ్యాడు.

9. విమల అనే స్త్రీ ఒంటి కాలితో జపంచేసేది. పూజారిణి వంటిది. 20 సంవత్సరాలు భర్త వదిలిపెట్టాడు. రాజమ్మ ప్రార్థించగా కుటుంబంలో సమాధానం, రక్షణపొందగా విశ్వాసిగా సాక్షిగా జీవిస్తూ దేవుని మహిమపరుస్తుంది. రాజమ్మగారి మనుమడు వ్యాధిగ్రస్తుడై బాధలోనుండగా "దేవా, నా మనుమడి శవాన్ని వూరికి తీసికొని వెళ్తే నిన్ను నమ్మని వారు ఏమంటారు. నా బిడ్డను బ్రతికించు లేదా నన్ను కూడా తీసికో" అని రాజమ్మ ప్రార్థించగా అద్భుతంగా బాబు లేచాడని డాక్టర్స్ ఆశ్చర్యపడ్డారు. రాజమ్మ కుమారుడు విజయకుమార్ సంఘ పరిచర్యలో అత్యాశక్తితో పాల్గొంటూ దేవుని ఘనపరుస్తున్నాడు.

11. కృపావతి గారి మూడవ అమ్మాయి గర్భంలో బలహీనత కల్గింది. చనిపోవు స్థితికి చేరింది. భర్త వేదనలో ఉండగా వారి కోసం ప్రార్థించి సమస్త లోటులలో జయమిచ్చారు. వీరంతా రక్షణానుభవాన్ని పొందారు. వీరి మాట "ఆ మహా తల్లి దేవుని ప్రేమలో ఏ విధంగా ప్రార్థనలో గడపాలో నేర్పించిన ఆత్మీయ తల్లి అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ ఆమె నడిచిన బాటలో ప్రభువు బాటలో నేను నా కుటుంబం సాగు కృపనీయండి" అని ప్రార్థిస్తారు.

12. రాజమ్మ అన్నయ్యగారింటికి వెళ్ళారు. జీవిత అంతిమయాత్రా సమయం గనుక ఆమె అన్నయ్యను చేరారు. స్నానం చేయబోతుండగా "నా కుమారీ, స్నానం చేయుటకిది సమయమా? అని హెచ్చరించగా వెంటనే మోకరించి ప్రార్థించారు. అన్నయ్య ఆరోగ్యం తిరిగి రాగా రాజమ్మ నమ్మిన ఈ అద్భుతకరుడైన దేవుడిని కొనియాడారు.

13. నారాయణమ్మ అనే విగ్రహారాధికురాలి తల తిరగడం వస్తే రాజమ్మ నూనె వ్రాసి ప్రార్థించారు. ముఖంపై మచ్చలన్నీ మాయమయ్యాయి. విగ్రహాలు పడవేసి ప్రభువుని నమ్మింది.

14. తులసయ్య గారు భార్యను బాధించేవారు. సంఘంలో గొడవలు కలతలు దెబ్బలాటలు. త్రాగుబోతులను క్షమిస్తాడని భార్యా, చెల్లి బోధలు విన్నాడు. రాజమ్మ దగ్గరకు వచ్చాడు. నాకు శాంతి సమాధానం లేదు. నా బ్రతుకుపై అసహ్యం కల్గుతుందన్నాడు. "ఈ బిడ్డను మార్చు ప్రభువా" అని రాజమ్మ గారు ప్రార్థించగా వెంటనే పశ్చాత్తాపం కల్గి దేవుని రక్షకునిగా నమ్మి బాప్తీస్మం తీసుకొని బలమైన విశ్వాసిగా వేడుకున్నారు.

సువార్త

మత్తయి 26:6-13 రాజమ్మ, అనేక తలాంతులతో ప్రియ బిడ్డగా ఫలభరితమైన





సాధనంగా జీవించారు. గొప్ప తెగింపుతో, ఎంత దూరమైన నడిచి వెళ్ళి సేవ చేసారు. తిమోతి 2:9 బందీ చేయబడని స్వేచ్ఛా జీవిగ సేవ చేసారు. సువార్తను గూర్చిన తపన వర్ణించలేనిది. అనేక భక్తులను ఆహ్వానించి సేవకులను బలపర్చేవారు. ప్రయాణాల్లో తన సంచి ఎవరైనా మోస్తే, కాదనేవారు.

"బాబూ ఇప్పుడే ప్రభువు వస్తే నా చేతిలో పరిశుద్ధ గ్రంథం లేకపోతే నేను దోషినవుతాను" అనేవారు. నిద్ర, అలసట లేక ప్రార్థనలో ఎక్కువగా గడిపేవారు. భర్త కుమారులు చిత్ర హింసలు చేసేవారు. బట్టలు కుట్టేవారిలాగా రాజమ్మ ఇంటింటికి రహస్యంగా వచ్చి బోధించి ఆమెను గతంలో బలపర్చారు. అంతర్వేది పాలెం వాళ్ళు 20 వేల మంది యవ్వనులు సాక్షమిచ్చారు. పెద్ద ఎత్తున సువార్త సభలు నిర్వహించేవారు. అల్లుడు మారాడు స్టూవర్ట్‌పురం సుధాకర్ పాస్టర్ గారితో ఎక్కువ సేవ చేసేవారు. సేవ ప్రబలింది. మద్రాస్‌లో పాల్‌యాంగిచో గారి సభలకు వెళ్ళారు. 1979లో భక్తసింగ్ గారి మీటింగ్‌లకు హాజరయ్యారు. కవిటంలో గొప్ప ఉజ్జీవ సభలు నిర్వహించగా మధ్యరాత్రి బాప్తీస్మం కావాలని ఒక వ్యక్తి పట్టుపట్టాడు. అర్ధరాత్రి బాప్తీస్మం జరిపారు. దారిలో రాజమ్మ గార్కి దర్శనములో "మీరేమి విత్తుతారో ఆ పంటకోస్తారు." ఆమె మహాజ్ఞాని మహనీయురాలు, మూర్తీభవించిన ప్రేమ గొప్ప దైవజనురాలు ఆమె మాటలు ఆధ్యాత్మికమైన విషయాల్ని లోతుగా బోధించేవిగా ఉండేది. ఆమెపొందిన హింసలను బట్టి పరిమళ వాసనతో శోబిల్లే గంధపు వృక్షాలను వ్యర్థ ప్రయోజనాల కోసం రంపపు కోతలకు గురి చేసినా వాటినుండి సహజముగా నున్న సుగంధాన్ని వేరుచేయలేము. బాధించిన భర్త చాటుగా రాజమ్మ ఉత్తరాలు షాపులో చదివేవాడు. ఆమె కోసం వచ్చే వారు చూచి దేవుని వెదకారు.

1980 - 82 లో క్రీస్తును నమ్మి బాప్తీస్మం పొందారు. 1990 ఫిబ్రవరి లో చనిపోయేనాటికి మంచి విశ్వాసిగా ఉన్నారు. ఆమె కుమారుల్లో 5వ వాడు మొదటిగా నమ్మాడు. 1998లో పెద్ద కుమారుడు విశ్వాసిగా మారాడు. క్రమంగా తన బిడ్డలందరూ విశ్వాసులగువరకు ఆమె ప్రార్థించుచునే ఉన్నారు. తల్లిగా, భర్యగా, అత్తగా ఇంటిలోనివారికి, గొప్ప విశ్వాసిగా మారగా సంఘంలోని వారికి విశ్వాసులకు ఆమె జీవితం మార్గదర్శకం.

బొట్టుపట్ల నిర్ణయం తీసికొని ధైర్యంగా లోక నటన, తృణ ప్రాయంగా ఎంచి మానివేసారు. రాజమ్మ గారు మిక్కిలి ఆసక్తితో దేవుని సేవచేసారు. నిత్యం దేవుని తలంపులతో ఆమె సమర్పణ జీవితం జీవించారు. 6 నెలలకు మరణించనైయుండగా తెల్లకాగితం చూచారు. కన్నీటితో నిరీక్షించారు.

ప్రభువా "అమ్మా నీ చేతికున్న ఉంగరమిమ్ము" అన్నారు. 1994 ఆగస్టు 3. ప్రభువునందు నిద్రించారు. ఆమె కుటుంబీకులు, బంధువులు స్నేహితులు అనేక విశ్వాసులు అంత్యక్రియలు ఎంతో ఘనంగా చేసారు. ఆమె తర్వాత ఇచ్ఛాపురం పార్వతిగారు ఆమె తల్లిసేవను కొనసాగిస్తున్నారు. సువార్త ప్రకటించువారి పాదములు సుందరములు.



# అగ్నిజ్వాలల వంటి నేత్రాలు గల క్రీస్తు నా రక్షకుడు

డా॥ శ్రీధర్ గారు

క్రైస్తవుని జీవితమే ప్రపంచానికొక వేద గ్రంథం. క్రైస్తవులు క్రీస్తు మహిమా కిరణాలను లోకానికి ప్రసరింప చేయడంలో కిటికీల్లాంటి వారు. నాపేరు శ్రీధర్, క్రీస్తుతో పరిచయము ఆయనతో జీవించడం నా జీవితానికి గొప్ప భాగ్యమని తలస్తున్నాను.

క్రీస్తు మరణించాడని విశ్వసించడం ఒక చారిత్రక సత్యము అవుతుంది. ఆయన నా కొరకై చనిపోయాడని విశ్వసించడం రక్షణానుభవం అవుతుంది. నా కాభాగ్యం కల్గిన రీతి సాక్ష్యంగా వ్రాయుటకు కృపనిచ్చిన ప్రభువునకు స్తుతులు.

**బాల్యము - విద్యాభ్యాసము :**

ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమ గోదావరి జిల్లానడుమ కుగ్రామంలో నా బాల్య దినాలు గడిపాను. సనాతాచారాలుగల హిందూ మతంలో పూజలు చేయు కుటుంబంలో జన్మించాను. మేము నలుగురం. మా ఉనికి దేవుని దీవెనగా నమ్మాము. మా గ్రామంలో హిందూ దేవాలయ నిర్మాణానికి మా నాన్న గారు కీలక పాత్ర వహించేవారు మేమంతా వేడుకలన్ని భక్తితో ఆరాధనలో ఆచరించేవారం ప్రతి దినము మా కుటుంబం పేర దేవాలయములో అర్చనలు చేస్తూ యింటికి దైవ ప్రసాదం పంపేవారు. అది కొబ్బరి ముక్కలు, పులిహోర యిలా ఏదైనా ఆహార పదార్థాలు వాడేవారు. దక్షిణ భారత దేశంలో వివిద దేవతలను వివిధ ప్రాంతాలకు ప్రయాణించి దర్శించేవారం. ఆంధ్రప్రదేశ్‌లోని తరుపతిలో వెంకటేశ్వరస్వామిని ఆపదల మ్రొక్కుల వాడిగా తలంచి వెళ్ళి తల నీలాలను సమర్పించేవారము.

మా గ్రామములో అన్ని ఋతువులలో జరుగు ఉత్సవాలలో జాతర్లలో పండుగలలో ప్రెసిడెంటుగా కార్యనిర్వాహకులలో ముందుండేవారు. ఆ రోజుల్లో రాత్రి వేళ నృత్యాలు, నాటికలు సినిమాలు మొదలగు అసభ్యకరమైన వ్యాసోక్తులతో గడిపేవారము. నా చిన్నతనంలో చాలా ఆశ్చర్యపడు విషయము ఏమనగా, ఎందుకీ భయానక దయ్యాల కార్యక్రమాలు దేవుని పేర చేస్తున్నారు? అయినా వారందరితో ఉత్సహంగా పాల్గోనుట





తప్పేది కాదు. నా కయితే దేవుళ్ళయినా పాపమన్నా నరకమన్నా చాలా భయముగా ఉండేది. గొప్ప దేవాలయాల్ని ఆరాధనా భావంతో దర్శించేవాడ్ని. అలా చేస్తే జన్మ తరిస్తుందని నమ్మేవాడిని. ఈ భక్తి భావాలలోనే డిగ్రీ, పోస్ట్‌గ్రేడ్యుయేట్, ఫార్మసీ చదువు ఆంధ్ర విశ్వవిద్యాలయము విశాఖలో కొనసాగించాను. బెంగుళూరులో లెక్చరరుగా ఆ తర్వాత ఒకకాలేజీ ప్రిన్సిపాలుగా పదవులు స్వీకరించాను. నా గ్రామీణ ప్రాంతంలో వుండే దేవుతలకు భిన్నంగా కర్ణాటక ప్రాంతంలో దేవతలు ఆరాధన జరుపుట నన్ను ఆశ్చర్యపరించింది. కర్ణాటకలో రాఘవేంద్రస్వామిని ఆరాధించేవారు. విమర్శిస్తే శపిస్తారని భయపడేవాడ్ని. నాలో కొన్ని దురభ్యాసాలు ఆరంభమయ్యాయి. మద్యపానం పొగత్రాగుట యిష్టంగా ఉండేది.

**వివాహము ఉన్నత పదవి:**

ఫార్మసీలో డాక్టరేటుకు సెలక్ట్ అయ్యాను. న్యూఢిల్లీ ప్రయాణమయ్యాను. అదే రోజుల్లో నా భాగస్వామి ఎన్నిక కూడా ఒక క్రైస్తవ విశ్వాసి యగుట నా భాగ్యం. దైవ సంకల్పమని చాలా కాలం తర్వాత గ్రహించాను. నా హిందూ ఆచారాలను ప్రేమిస్తూ యితర మతాలను గూర్చి తెలిసికోదలచలేదు. క్రైస్తవులను అవహేళన చేసేవాడిని. బహిరంగంగా ద్వేషించేవాడని. అయ్యప్ప, సంతోషిమాత, సాయిబాబా క్రొత్త దేవుళ్ళు వెలిసారు. ఏమన్నా అంటే నాకు నష్టాలు వస్తాయని శ్రమవస్తుందని భయం వెన్నంటి ఉండేది.

ఈ స్థితిలో నా భార్య నిర్ణయించిన అమ్మాయి క్రైస్తవ విశ్వాసి అని తర్వాత తెలిసి చాలా ఆందోళన చెందాను. క్రీస్తు తల్లి మరియను రహస్యముగా విడనాడినట్లు ఆలోచించాను. ఆమె గవర్నమెంటులో ఫార్మసీ ఉద్యోగిని. ఆమె విశ్వాసాన్ని గూర్చి ప్రశ్నించగా మౌనంగా ఉండిపోయింది.

"పర్వాలేదు, నా దేవతలను మ్రొక్కునట్లు చేయగలనులే" అని భావించాను. రెండు కుటుంబాల పరువు పోతుందని భావించాను. సైతాను యీ వివాహాన్ని రద్దుపర్చుటకు తీవ్ర ప్రయత్నాలు చేసాడు. మా మామగారు డబ్బు అందుబాటులో లేక పెండ్లి చేయలేనను అసహాయతతో ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు తరువాత తెలిసింది. నాకు కాబోయే భార్య, ఆమె తల్లి, మా అత్తగారు గొప్ప ప్రార్ధనా పరులైనందున, వారి ప్రార్ధనల వల్ల ఆర్ధికంగా సమయోచిత సహాయమందుట, మామగారు బ్రతుకుట దైవికమే. అద్భుతంగా వివాహం జరిగింది. "నీవు కోరినట్లు యేసును నమ్ముకో కాని నా దేవుళ్లను కూడా ఆరాధించాలని" ఆర్డరు వేసాను.

మా విభిన్న పూజల ఉనికివల్ల మా ఇంటిలో శాంతి కరువైంది. విచారాలు హెచ్చుగా ఆనందం కరువైంది. నా స్టయిఫండు డబ్బులు చాలేవి కావు. రెండు పడవలపై కాళ్ళు పెట్టాము.

## ప్రప్రథమంగా క్రీస్తు దర్శనం :

బైబిల్ గ్రంథమంటే నాకేమీ తెలియదు. నా భార్యకు బైబిలంటే ప్రాణం. ప్రతి వాగ్దానాన్ని మన దేవుని జ్ఞానం ఆయన శక్తి ఆవరించి యుంటాయని నాకు తెలియదు. ఒకడు తన సత్కార్యాల ద్వారా రక్షణను అనుభవించలేడని తీరిగ్గా తెలిసికున్నాను.

ఒకరోజు రాత్రి నా భార్యతో వివాదంలో పాల్గొని భోజనం మాని పడక చేరాను. అదినాకు అద్భుత రాత్రిగా దేవుడు చేసారు. రాత్రి ఒక వింత కల వచ్చింది. నా భార్య నన్ను “నా నోరు చూడండి” అని అడిగింది. “నీ నోటిలో ఏముంటుంది? పురాణగాథలో కృష్ణుడి నోరా! విశ్వాన్ని చూపుతావా? అంటు ఎగతాళి చేసాను. ఎన్నోసార్లు ప్రధేయపడి కలలోనేఅడుగుతూనే ఉంది. అయిష్టంగా ఆమె నోరు చూచాను. ఆమె నోటినుండి గొప్ప అగ్నిజ్వాలలుగా మంటలు కన్పించాయి.

మహిమా యుతమైన అగ్ని ఉనికి ఒక వ్యక్తిగా రూపమిచ్చింది. ఆశ్చర్యంతో ఆత్రంగా చూడసాగాను. ఆ వ్యక్తి రూపం మెరయుచున్న అపరంజిని పోలివుంది. యోహాను పత్మసులో చూచిన క్రీస్తు సూర్యకాంతికి సమీపంగా 3 లేదా 4 దూరంగా నున్నట్లు గ్రహించాను. చిన్న గడ్డంతో గంభీరంగా నిలిచి చాల ప్రశాంతంగా శాంతియుతంగా మందుచూనే మహిమ ఆవరించినట్లున్నారు. చాలా అప్యాయంగా కరుణగల చూపుగా ఆనందించాను.

నేను చూస్తూ ఉండగానే అదృశ్యదయ్యాడు అకస్మాత్తుగా నా శరీరమంతా కంపించ సాగింది. భయాక్రాంతుడనయ్యాను.

## దేవుని ఉనికి పట్ల నా అవగాహన :

నన్ను దర్శించింది క్రీస్తు అని తెలిసింది. ఎందుకు నన్ను అగ్నిలోనుండి దర్శించాడు? మాట్లాడే ప్రయత్నం చేయలేదేమి? నా భార్యను కోపగించుకున్నందుకు ఆమె ఆరాధించే దేవుని ఉగ్రత నాకు తగులుతుందా? ఈ రీతిగా ఆలోచించసాగాను. ఇక నా కర్తవ్యమేమి? అతని సందేశమేమి? ఏ దేవుని నేను నమ్మాలి? దేవుడెవరు? దేవుని నిజవ్యక్తిత్వమేమి? ఎందరో దేవుళ్ళునాకు పేరు పేరున తెలుసు. వారంతా సజీవులా? అసలైన దేవుడితనే అని తెలియకుండా చూడకుండా ఆరాధించుట వ్యర్ధము కాదా? మనమర్పించే కొబ్బరికాయలు తింటారా? అలాగయితే ఆ దేవతలు ప్రసాదాలు తింటూ, జీవిస్తూ, పోట్లాడుతూ వంశోత్పత్తి చేస్తూ, శ్వాసిస్తూ, స్నానం చేస్తూ వృద్ధులవ్వాలి కదా!

నేను చూచిన శాంతమూర్తి మహిమ రూపము గలవాడైనట్లయిన, హిందూ దేవతల మాటేమి? గత 30 సుదీర్ఘ సంవత్సరాలు ఆరాధించి పూజించిన దేవతలేనాడూ నాకు కన్పించలేకపోగా, ఈ క్రీస్తు నాకెందుకు కన్పించారు? ఈ ఆలోచనలో నున్న నాకు నా స్నేహితుల ద్వారా పరవస్తు చిన్నయసూరి మనుమడైన పరవస్తు సూర్యనారాయణ శాస్త్రి



87 Grace Vijaya 5

గారి సాక్ష్యము. వారి శ్లోకాల రూపంగా వారి శాస్త్రాలలో దాగిన లోకపాపం మోయు దేవుని గొర్రెపిల్ల మనుష్యకుమారుడు దేవుడైన ప్రభు యేసు క్రీస్తును గూర్చిన ప్రత్యక్ష వివరణ నన్ను పరమానందభరితుడిని చేసింది. స్వచ్ఛందంగా సత్యాన్వేషణ కొనసాగించాను. శ్రీ సూర్యనారాయణ శాస్త్రి గారు ఒరిస్సాలో పాండురంగ దేవాలయంలో ప్రథమ పౌరహిత్య బాధ్యతలు స్వీకరించి దేవతలను ఆరాధించేవారు. వీరి అనుభవాలన్ని నన్ను క్రీస్తు ఎవరు? పరిచర్య ఏమి? నాకు క్రీస్తుతో సంబంద బాంధవ్యాలు పెనవేసుకోగల జవాబులనిచ్చి గణనీయంగా నావైఖరిలో భక్తితో క్రీస్తును వెంబడించు ధన్యత నిచ్చాయి. హల్లెలూయ! పూజారులను దేవుళ్ళతో సమానంగా కొలుస్తారు. యాజకులే. వీరు ఎఱ్ఱగా కాలిన మూడు గీతల గుర్తును తాజా నేయిలో ముంచి, వ్యక్తుల శరీరాలపై కన్పించిన మచ్చ కాలిన మచ్చ ముద్ధించుట యాజకుల పని.

శాస్త్రిగారు సకల వేదాలు తెలిసిన పండితుడు. ఒకసారి వేదాలు వల్లించువేళ త్రొట్రిల్లాడు. పత్రాలపై లిఖించబడిన వేదాలలో సారాన్ని చదువునేర్పుగలవాడు.
అయితే ఆ వేదాలలో ముఖ్యాంశాలు :- వేల కొలది సంవత్సరాల పెన్నిధి దేవీభాగవతంగాదాచిన వేదాల సారాంశం :

కర్మ దేదై నా ద్విజమ్ అనగా మానవ జాతి అంతా పాపులే వారు పుట్టుకలో పాపులు మరియు వారి తప్పుడు పనులవల్ల వారి పాపము కూడా చెల్లుబడుతుంది.

మన బైబిలులో అందరూ పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు.

2. మనుస్మృతి పాఠ్యభాగంలో

పాపోహం పాపకర్మ
పాపాత్మ పాప సంభవ
పాహిమామ్
కృపయ దేవశరణాగత వస్తరా.
దేవుడే ప్రథమ సృష్టి కర్త.

జన్మ పాపకర్మ పాపము వలన పాపములో మునిగిపోయాము. పాపంలో మునిగి, పెరిగి బైబిల్ పాపము తీవ్రత వివరిస్తూనే ఉంది.

ఓ సర్వాంతర్యామి యగు దేవా
ఈ పాప కూపము నుండి నన్ను విమోచించు
ఈ పాప బంధాలనుండి నన్ను విడిపించు ప్రభూ

3. అసతోమా సద్గమయా

తమసోమా జ్యోతిర్గమయా

మృత్యోర్మా, అమృతంగమయా

ఓమ్ శాంతి, ఓమ్ శాంతి

ఓ దేవా, మా జీవితాల్లో శాంతి లేదు

నీ శాంతిని మాకు ప్రసాదించండి

మేము చీకటిలో నున్నాము

వెలుగు సత్యాన్ని అనుగ్రహించండి

శాశ్వతమరణాన్నుంచి, నరకము నుండి విమోచించండి నిత్య జీవమగు మోక్షాన్ని ప్రసాదించండి. బైబిల్‌లో అనేక భావాలున్నాయి.

యోహాను 14 లో నా శాంతి మీకిస్తాను. పాప బంధాలు నరక బంధాలు మరణమైన హింస నన్ను కదిలించలేదని పౌలు అన్నాడు.

4. యజుర్వేద పాఠ్యభాగంలో గాయిత్రీ జపమంటారు పరిశుద్ధాత్మ నెలకొల్పండి అనే ప్రార్ధన ఉంది.

5. తండ్య మహాభారతంలో ప్రతి పాపకార్యానికి పరిహారం పొందదగిన ఏకైక కార్యం రక్త ప్రోక్షణ కావాలి.

సర్వశక్తి మంతుడు సర్వాంతర్యామియగు దేవుని ద్వారా దేవుని పరిశుద్ధ రక్తము మాత్రమే మానవాళిని పరిశుద్ధపరచి పరిపూర్ణులుగా చేయగలదు.

బైబీలులో ఉన్నవాడను, అనువాడను. గొర్రెపిల్ల రక్తం, క్రీస్తు రక్తంలో విమోచనగలదు. ప్రతి పాపం నుండి పరిపూర్ణులను చేస్తుంది అని వివరణ ఉంది.

6. దామ వేదసారాంశంలో లిప్త్య గోస్త్రము మహా త్రోధేనా, కార్యంతి, అవ్యాయనా పర్వతాసి.

సర్వశక్తి మంతుడైన సర్వేశ్వరుడు కన్యక గర్భాన పశువుల పాకలో జన్మిస్తాడు.

7. అహరి యజ్ఞోశ్మ

యాగము ద్వారా, యజ్ఞము ద్వారా దేవుడు అనే అర్ధము, భూమిపై అవతరించి సజీవయాగముగా అతని జీవితము సమర్పించవలసి యుంటుంది.

8. శతపత బ్రాహ్మణం అనే వచనాల్లో దేవుడు భూమిపై అవతరించుటలో ఒక ప్రత్యేక ఉద్దేశ్యములు గలదు. అది పరిశుద్ధ క్రియకే కేవలము రక్తము చిందించుట ద్వారానే. అట్టి వారు దైవిక లక్షణాలు కల్గియుంటారు.

యజ్ఞము ద్వారా కాల్చబడుట గాని, యాగము ద్వారా బలిగ అర్పింపబడుట ద్వారా పాపవిమోచన కలదు. యింకా వివరాలెన్నో. పరవస్తుగారి సాక్ష్యంలో నేర్చుకున్నాను నా





సాక్ష్యాన్ని వివరంగా ప్రత్యేకంగా పుస్తకం వ్రాయ ప్రయత్నిస్తున్నాను.

**దేవుడు విశ్వం :-**

ప్రియ చదువరీ, మనకొక శుభవార్త ఉంది. మనమంతా దేవుని సృష్టిలోనే నివసిస్తున్నాము. దేవుడు లోకాన్ని ప్రేమిస్తున్నారు. క్రొత్తగానున్న గ్రహాలలో 11 గ్రహాలున్నాయి. సూర్యుడు చిన్న నక్షత్రమంటారు. నక్షత్రమనగా మండే గ్రహం. "సుపర్నోవా" అనగా కొన్ని నక్షత్రాలు నశించిపోతాయట. క్రొవ్వొత్తి ఆరిపోవుటకు ముందుగా కాంతినిచ్చునట్లు నేడు మరింత సూర్యకాంతిని చూస్తున్నామనగా త్వరలో రాకడ గుర్తులు నెరవేరతాయి. భూమి వేంద్రములో గతించిపోగల దుర్ధినాలు రాబోవుతాయని బైబీలులో పొందుపరిచారు. సైన్సు పరిమితిలో గణనీయ సంచలనం కల్గుతుంది.

ఈ రీతిగా ఎన్నో వివరాలను బట్టి గ్రహించగల సారాంశము ఏదనగా పాప విమోచనతోపాటు చీకటి నుండి వెలుగు లోనికి నరకము నుండి తప్పించుటతోపాటు నిత్యత్వపు శక్తితో పరలోక వారసులను చేసేది యేసుక్రీస్తే యీ సత్యం తెలిసికోగల్గాను. బైబిల్ చరిత్రాధారాలలో నాడు నేడు జరిగిన విశ్వంలో గల విశేషాల సంపుటి. భూమిని గూర్చి, మానవ జాతిని గూర్చిన సంపూర్ణ వివరణ తెల్పుతుంది.

ఒకసారి మన పాప సంకెళ్లనుండి విడిపించబడినట్లయితే నిత్య జీవశక్తిని పొందుతాము. రక్షణానుభవం పొందాలని నేను గ్రహించాను. తద్వారా, పరిశుద్ధాత్మ బలంతో సైతానును, దాని అంధకార శక్తులను, యేసునామాన్ని రక్త బలాన్ని ఉచ్ఛరించుట ద్వారా సైతాను శక్తులను నిర్వీర్యము చేయగలము.

**గొప్ప అద్భుతకార్యము:**

నా భార్య సుజాతకు కల్గిన రక్షణానుభవం ఒక అద్భుతము. స్థానికంగా ఒక సంఘంలో 40 రోజులు ఉపవాస కూటాలు జరుగుచుండగా మేము వెళ్ళాము. ప్రేరేపించబడినవారు ఒక పూట కూడా ఉపవాసముండవచ్చు అన్నారు. ఎందుకో 15 రోజులు నేను ఉపవాసం చేయుట ఆరంభించాను. నాలో ఎందుకో దైవ ప్రేరణ కల్గి మరొక 40 రోజులు వరుసగా ప్రార్ధించుట కొనసాగించాము. బాప్తీస్మం కోరువారిని ఆహ్వానించారు. మా అత్తగారు లావణ్య గారు తీసికోదలచారు. నాకు కొన్ని సంశయాలుండేవి. మా తల్లి దండ్రులు నా ఈ కొత్త మతపిచ్చిని ఏమనుకుంటారు? నేను నిజంగా బాప్తీస్మానికి సిద్ధమేనా?

ఈలోగా క్రీస్తు వస్తే నేనేమయిపోతాను? నేను మాత్రం రక్షింపబడితే నా స్వకీయుల గతి ఏమి? నేను నా భార్య బాప్తీస్మము తీసుకోదలిచినట్లు పాస్టర్ గారికి తెలిపాము. యోహాను జీవితంలో క్రీస్తుకు బాప్తీస్మం ఇచ్చు సమయంలో ఆకాశము తెరువబడుట

పావురము కన్పించుట, ఈయన నా ప్రియకుమారుడు ఆనందించండంటూ స్వరం వినిపించుట నాకు జ్ఞాపకం వచ్చింది. అద్భుతంగా పాపినైన నన్ను కరుణించి గొప్ప దర్శనాన్నిచ్చి నన్ను ఆత్మీయంగా ప్రోత్సహించిన వందనీయుడు.

యేసు అకస్మాత్తుగా ఆకాశమంత ఆకృతితో ఏడుస్తూ కన్పించారు. మా వైపు చూస్తున్నారు. క్రీస్తు కన్నీరు వర్షపు జల్లువలె భూమిని తాకింది. ఆ దృశ్యాన్ని చూచి అమితాశ్చర్యంలో నిశ్చేష్టుడనయ్యాను. యింత ఆలస్యం చేసి సంశయంతో కాలయాపన చేసినందుకు దుఃఖించరని నా ఆత్మలో గ్రహించాను.

బాప్తీస్మం అనగా యేమి? ఈ భావం ఏదనగా దేవుని హృదయంలో ఒప్పుకొని పాపాత్ములమేనని గ్రహించి, కేవలము క్రీస్తు రక్త శక్తితో విమోచింపబడి, క్రీస్తు చనిపోయి 3 రోజులలో తిరిగి లేచెనని పూర్తిగా, క్రీస్తు కార్చిన రక్తం మాత్రమే పాప పరిహారము చేయు అర్హతగలది. నీటి బాప్తీస్మం ద్వారా లోకంలో మరణించిన క్రీస్తు, పునరుత్థాన జీవంతో లేచి, క్రొత్తగా క్రీస్తు ప్రేమతో సాక్షి జీవితం జీవించుట నిజ క్రైస్తవ జీవిత ఘట్టమే బాప్తీస్మమని నమ్మాను.

**బాబు వ్యాధి, స్వస్థత :-**

నేను మద్రాసులో శాస్త్రజ్ఞునిగా ఒక సంస్థలో పనిచేయు రోజుల్లో ప్రథమ సంతానముగా బాబుకు 6 నెలల వయస్సులో విరోచనాలు వింత ప్రమాదానికి దారి తీసాయి.

ఏ పదార్థం కడుపులో యిమిడేది కాదు. గొప్ప డాక్టర్లు ఏమీ చేయలేకపోయారు. అసహాయస్థితిలో విజయవాడు చేరాము. నేను సిరీస్ కంపెనీలో మేనేజర్గ జాయిన్ అయ్యాను. ఒక ప్రార్థన చేయు విశ్వాసి బాబును తాకి ప్రార్థించి" దేవుడు అద్భుతంగా తక్షణం స్వస్థత నిస్తున్నాడని తెల్పింది. అదే క్షణం, పాలు, ఆహారం పెట్టాము. ఈ గొప్ప స్వస్థత చూచిన నాలో గొప్ప విశ్వాసం కల్గింది.

యాకోబు 5:14 విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపర్చును పేద స్త్రీ ప్రార్థనాశక్తి ఎంత గొప్ప నెమ్మది, స్వస్థత నిచ్చి ఆదరించిందని దేవుని స్తుతించాను. నీతిమంతుని ప్రార్థన బహు బలముగలది అని గ్రహించాను.

**నా జీవితంలో రెండవ అద్భుతం :-**

నా తమ్ముడు అమెరికాలో ఉద్యోగం ప్రయత్నించి రానందున నిరాశతో వెనుకకు తిరిగి వచ్చుటకు సిద్ధమయ్యాడు. నేనయితే "నా దేవుడు క్రీస్తు గొప్ప అద్భుతాలు చేస్తాడు. 15 రోజుల్లో ఉద్యోగం వస్తుంది. నీవు యితర పూజ మానివేసెయ్యాలి. అని దృఢంగా తెల్పాను. ఆశ్చర్యంగా "సరే అన్నయ్యా, విగ్రహాలు పడవేసేస్తానన్నాడు. నేను నా భార్య





ఉపవాసప్రార్థన చేశాము. ప్రభువు నాకు వాక్యం ద్వారా విజయాన్ని చూపించారు. భార్యకు చెప్పాను. వెంటనే అమెరికా నుండి ఫోన్ వచ్చింది. "అన్నయ్యా, మీరు చెప్పినట్లే నాకు ఉద్యోగం లభించింది." దేవునికే మహిమ ఘనత చెల్లించాము.

**3 మూడవ అద్భుతము :-**

నా విశ్వాస జీవితం ఎంతో శాంతిని ఆనందాన్నిస్తున్న తరుణంలో నా భార్య సుజాత రెండవసారి గర్భవతిగా ఉన్నది. బాబు విపరీతమైన బరువు పెరుగుటనుబట్టి అందరం ప్రార్థించాము. 4.2 కేజీలు బరువున్న బాబును సుఖప్రసవం పొందుట డాక్టర్లు ఆశ్చర్యపడు రీతిగా దేవుడే అద్భుతం చేసాడు.

4. ఉద్యోగంలో, నాతోటి వారు పనివారి మధ్య చిన్న చిన్న యంత్రాలలోపాల్ని ప్రార్థన ద్వారా సరిచేసే ధన్యతనిచ్చి ఆశ్చర్యపరిచేవారు. నేడు ప్రముఖ మందుల కంపెనీ గోవాలో ఉద్యోగిగా ఉన్నాను. మందులు వాడు అవసరత లేకుండా విశ్వాసం ద్వారా మా కుటుంబమంతా జీవిస్తున్నాము. సదా ప్రేమించే దేవుడు వివేచన జ్ఞానాన్నిచ్చి దీవించారు.

యితరుల జీవితాల్లో సంఘటనలు మనోభావాలు గుర్తించి, వారిని హెచ్చరించు వరాన్నిచ్చి దీవించారు. అది ఎలా గ్రహించాననగా ఒకసారి ఒక వ్యక్తిని గూర్చి హెచ్చరించమని వివరంగా బోధించారు.

"నీతి గల వ్యక్తి నీ యజమాని అవిధేయతగా ఉంటున్నాడు. నేనెన్నో మేళ్ళు చేసినా తన అవినీతికి దూరం కావడంలేదు. గద్దించు" అని తెల్పారు. నేను ప్రార్థించి ధైర్యం చేసి చెప్పాను. ఆయన పూర్తిగా ఒప్పుకొని ఆశ్చర్యపడ్డారు. లోకాన్ని తల్లక్రిందులు చేయు శిష్యులనుగా మనల్ను చేయగలరు. ఒక్కొక్కసారి ధైర్యంతో బోధించే వాడిని" మా సాధువులను పిలువండి వేదాల సారమంతా క్రీస్తును గూర్చి ఉంది. అన్ని మతాలలో అగ్రజుడు క్రీస్తే." అందరి పాపాలు విమోచించు రక్షకుడు క్రీస్తే నని నొక్కి వక్కాణించాను. క్రీస్తు చరిత్ర ధన్యమైనది. ప్రియ చదువరీ, దేవుడొక్కడే అందరు దేవుళ్ళు ఒకటేనని ఏనాడు భావించవద్దు.

**దేవుని వాక్యంలో లోతైన సస్సంబంధాలు :-**

ఎందరో భక్తుల సందేశాల సారంతో మాలో అంచెలంచెలుగా వాక్యాన్ని గ్రహించి విశ్వాసాన్ని అభివృద్ధి చేసికొను కృపనిచ్చారు. దేవుని చిత్తాన్ని గ్రహించే అవగాహననిచ్చారు. ఆధ్యాత్మిక పరిణతలో ఆత్మఫలాలు పండించసాగాము.

ఎఫెసి 6:10-20 మా యుద్ధోపకరణాలు వాక్యం, విశ్వాసం ఉపయోగించుట నేర్చుకున్నాము. మా అత్తగారు వేరైన విజయవాడలోనే ఆత్మీయంగా బలపడ్డాము. ఈ సాక్ష్యాన్ని అనేక గుంపులలో, సంఘాలలో, మీటింగులలో బహిరంగంగా ధైర్యంగా క్రీస్తు రక్షకుడని చాటుచున్నాము. పరిశుద్ధాత్మ ఉనికిని స్పష్టంగా అనుభవిస్తున్నాము.

## గొప్ప దర్శనం ద్వారా సేవను దృఢపరచుట :-

ఒక రోజు దిన చర్యగా ప్రార్ధనలో సమయాన్ని హెచ్చించు వేళలో దేవుడొక దర్శనాన్నిచ్చారు. అకస్మాత్తుగా ఒక తెరను చూచాను.

మైకు ముందు స్టేజీపై నిలబడి దేవుడు గొప్ప రక్షకుడని ఆయన శక్తిని వివరించసాగాను. దైవ శక్తి అగ్ని రూపంగా నాపైకి ఆవరించింది. అది నన్ను దహించసాగింది. అదే అగ్ని ప్రసరిస్తూ వింటున్న ప్రజల్ని తాకు అగ్ని జ్వాలలుగా రూపొందింది. దీని అర్ధము నాకు గల పరిశుద్ధాత్మ తాకిడి నా నుండి వాక్యము వినువారిని ప్రభావితం చేస్తుందని పూర్తిగా అర్ధమయింది.

దేవుని కృపను బట్టి దేవుడందించు అమూల్య వాక్య సంపద దహించు అగ్నిగా మనుష్యులు గ్రహించు కృపనిచ్చి వారి జీవితాలు కూడా మండే అగ్నితో ప్రక్షాళన చేయబడి గొప్ప విశ్వాసులగుదురని ప్రభువు చూపించారు. నేడు గుజరాత్ రాష్ట్రంలో ATUL Valsad అనే ప్రాంతంలో ఉద్యోగం నిమిత్తం నివసిస్తున్నాము. నాకీస్థలంలో ప్రశాంతంగా ఉంది. ఎక్కువ కాలం దైవ సన్నిధిలో, వాక్య పఠనం, ప్రార్ధనా జీవితానికి వీలు లభిస్తుంది. అదే భావం దేవుడే తెలిపారు. ఒకరి కొరకు ఒకరం ప్రార్ధించాలనీ అందరం గ్రహించాలి.

ప్రభువుపై విశ్వాసం ద్వారా మనం పవిత్రీకరణ చెందగలం. ప్రభువు పట్ల విశ్వాసం కలిగి ఉంటే సారవంతమైన జీవితాలు కల్గి యుంటాం. అదే విశ్వాసం దత్తపుత్రత్వం అను గొప్ప ఆశీర్వాదం లభిస్తుంది. యోహాను 1:12. పరలోకంలో జీవకిరీటం ధరించాలంటే భూలోకంలో సిలువను భరించాలి. ముండ్ల కిరీటం లేకుండా మహిమ కిరీటం దొరకదు. అట్టి ధన్యత నీకు నాకు దేవుడిచ్చును గాక! హల్లెలూయా!

4. నా సేవను గూర్చి మా స్నేహితులు, ఆత్మీయంగా బలపడిన విశ్వాసికి ప్రభువు కలను చూపించాడు. నా సేవను స్థిరపరచుటకు దేవుని ప్రణాళిక ఉందని గ్రహించాను. కలలో ఎందరో బ్రాహ్మణులు జంధ్యాలు పంచెలతో హాలంతా నిండి యున్నారు. శ్రీధర్ గారు యేసు యేసు యేసు అని మాత్రము ఉచ్చరించసాగారు. వెను వెంటనే వారంతా కదిలింపబడి. ప్రక్కకు జరిగిపోవుట గమనించారు. యేసు నామము యొక్క శక్తి ప్రభావం వారిని తాకుట చూచారు. ఎటు స్వరం వినిపిస్తే అటు కదులుట ఆశ్చర్యపర్చింది.

భవిష్యత్తులో అనేక హిందువులను యేసు నామము యొక్క శక్తి ప్రభావముచే కదిలింపబడుదురని ఆమె తెల్పగా దేవుని ఘనపర్చాను.



90 Grace Vijaya 5



# భూదిగంతాల వరకు సాక్షిగా నుండుటకు పిలిచిన దేవుడు నా ప్రభువు

నా పేరు విజయలక్ష్మి. నా జీవితంలో యదార్ధ సంఘటనలు జరిగాయి. యధార్ధ భావాల్ని చవిచూచాను. సైతానుతో యధార్ధ పోరాటాన్ని పోరాడాను. ప్రతికూల పరిస్థితుల్లో విశ్వాసము ద్వారా దేవుని నడిపింపుతో సాక్షిగా నుండు ధన్యత నిచ్చిన ప్రభువునకు స్తోత్రాలు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన తర్వాత విజయ ధ్వనిగా, భూదిగంతాలవరకు సాక్షిగా ఉండాలన్న క్రీస్తు స్వరానికి విధేయురాలిగా నేడు జీవితాన్ని సాగిస్తున్నాను. అపో. 1:8

మాది తూర్పు గోదావరి జిల్లా. ఎదురులంక గ్రామము. అగ్రకులానికి చెందిన రెండు కులస్తులతో నిండివుండేది. క్రైస్తవులను మతనమ్మకాల్ని చాలా చీదరించుకొనేవారం. వారైతే ఊరికి దూరంగా నివసిస్తూ మాకు సహాయపడేవారు. హిందూ మతాచారాలన్నా దైవభక్తి అయినా చాలా అధిక శ్రద్ధ చూపు కుటుంబంలో పుట్టాను. మా వ్యాపారం సంపాదననలో పదవవంతు ఆ దేవుని కార్యాలకే వాటా యిచ్చే వారము. నాకు ఒక అన్నయ్య, ఒక తమ్ముడు ఉన్నారు. బాల్యం నుండి నేను కూడా పెద్దవారితో కలిసి పూజలు పునస్కారాలతో నా పదునాల్గవ సంవత్సరాల వయస్సులోనే అరవై సంవత్సరాల వృద్ధులు చేయు పూజలన్నీ చేసేశాను. ప్రతిగడప లక్ష్మిగా తలచి గడప దాటినప్పుడెల్లా పూజలు జప దండలతో గడిపాను.

మాకు ముసలయ్య అనే క్రైస్తవుడు నమ్మకమైన పనివాడుండేవాడు. దైవ వాక్యానుసారం నియమ నిబంధనలు పాటించిన తిమోతివలె దైవ భక్తి అంకురించిన వ్యక్తి. దైవిక జ్ఞాన సంపద, భక్తి విశ్వాసాలు సమయ స్ఫూర్తి, వివేకావగాహనాలు గల వ్యక్తి. అలనాడు నయమాను స్వస్థతకై ప్రవక్త గూర్చి తెల్పిన చిన్న దానివలె, మా జీవితాల్లో క్రైస్తవ మతభావాల్ని, క్రీస్తు జీవిత సారాంశాన్ని ముసలయ్య నేర్చుకున్న క్రీస్తు జీవిత వివరాలు

సువార్త, క్రీస్తు పుట్టుక వింతలు, స్వస్థతలు చేయు దయగల స్వభావం గూర్చి, స్వకీయులు మత ద్వేషంతో చంపుట, సిలువ మరణము వివరాలన్నీ చెప్తూ, నేడు సజీవుడని తోడుగా ఉంటాడని మాట్లాడు దేవుడని చెప్పేవాడు.

2 రాజులు 5:1 నయమాను స్వస్థ కథలో చిన్నది విశ్వాసి. నయమాను సైన్యాధిపతి సిరియాలో కుష్టువ్యాధి నివారణలో విశ్వాసి అయిన చిన్నదాని పాత్రవలె నా జీవితంలో క్రీస్తు మత బోధల్ని, నాకు చెప్తూ ఉండేవాడు. నశించిన దానిని వెదకి రక్షించి, పేరు పెట్టి పిలిచిన జక్కయ్య మారి జీవితము, శతాధిపతి పనివానికొరకు క్రీస్తు మాట యిస్తే చాలన్న నమ్మిక వివరాలు నా చెవిని సోకుట దైవ చిత్తమని చాలా కాలము తర్వాత అవగాహన చేసికోగల్గాను.

"ఒరేయ్, క్రీస్తు చనిపోయినవారిని బ్రతికించే దేవుడని చెప్పావు. అయితే ఆయనెందుకు చనిపోయినట్లు?" యీ రీతిగా వితండ వాదానికి దిగి నిర్లక్ష్య భావాల్ని వెలిబుచ్చేదాన్ని. తిరిగి జవాబు చెప్పుటకు భయపడేవాడు.

అదే గ్రామంలో ముగ్గురు ఉన్నత కులస్తులు క్రీస్తును అంగీకరించి పాస్టర్ గారితో తమ ఇంట్లో ప్రార్ధనా సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వారంతా దేవుని ఎక్కువ ప్రేమించారు. భక్తులు ఇతరులు చెప్పింది విన్న హిందువులు క్రీస్తును ప్రేమించారు. కొద్ది సత్యాలే వారిని క్రీస్తును అంగీకరించి దైవ భక్తులుగా తీర్చి దిద్దాయి. లోతైన ఆధ్యాత్మిక సత్యాలతో కూడిన జీవితమే నిజ శాంతికి నిలయమని నమ్మారు. ఇదే సమయం కనిపెట్టిన సైతాను తన అనుచరులైన హిందువుల ద్వారా పాస్టర్ గారిని చిత్ర హింసలు గావించి, బెదిరించి యింటినుండి తరిమివేసారు. ఈ వార్త ఊరంతా ప్రాకింది. నాకు క్రైస్తవులపై గల ద్వేషాన్ని బట్టి స్త్రీలు అలనాడు హింసించిన క్రైస్తవుల స్థితిని పోలిన ఈ ఘటన నన్ను సౌలుతో ఏకీభవించిన రీతిగా ఆనందించి ఉత్సహించాను. అంతటి ఘోరపాపిని, మత ద్వేషంతో నున్న నన్ను క్రీస్తు శ్రమల ద్వారా తన కౌగిలిలో చేర్చుకొని విలువైన పాఠాల్ని నేర్పి అనేక చోట్ల క్రీస్తు బహిరంగ సాక్షిగా నిలిపి వాడుకొనుట నా గొప్ప ధన్యతగా గ్రహించి నేడు కన్నీటితో స్తుతిస్తున్నాను.

నాకు 16 సం॥ల వయస్సులో వివాహమయింది. నా భర్తగారి పేరు సూర్యనారాయణ రాజు. 17వ సంవత్సరములో ప్రథమ సంతానం కల్గింది. ఎంతో సంతోషించాము. బాబు పసివయస్సు నెలల ప్రాయంలో తీవ్ర అనారోగ్యానికి గురైనాడు. ఈ శ్రమయే నన్ను క్రీస్తుతో పరిచయం కాగల మహా భాగ్యాన్నిచ్చింది. హల్లెలూయ. విపరీతమైన విరోచనాలు వాంతులతో బలహీనమయ్యాడు. ఆ నీర్సంతో మూర్ఛలు రావడంతో బిడ్డ నీలిరంగుగా మారుట చూచి ఆస్పత్రికి పరుగెత్తాము. చేతకాని డాక్టర్ వైద్యం చేయగా చేతులలో సెలైన్ పెట్టుటకై నరం కోసం వెతుకుతూ గాయాలు చేసి రక్తస్రావం కల్గించాడు.కడుపు ఉబ్బిపోయింది. ఎగశ్వాసతో మరణ భయం కల్గించే స్థితికి దిగజారాడు. కళ్ళు తేలి వేయుటతో





భయకంపితురాలినయ్యాను. డాక్టర్ చేసేది లేక మాట మార్చి, యింత ముదిరిపోయాక కలరా రోగిని తెచ్చారా? అని పంపించివేయగా, మరొక డాక్టర్‌ను ఆశ్రయించాము. పరమ డాక్టరయిన ప్రభువైన క్రీస్తు నా బాబును రక్షించుటకు వేచియున్నాడనియు, నన్ను రక్షకునిగా ఆదుకొనుటకు సిద్దపడిన రీతి నా మనోనేత్రాలకు గ్రుడ్డితనం కల్గించింది. ఆపద మ్రొక్కులవాడని, ఎందరి దేవతలపేర్లు తెలుసో అందరికీ పేరు పేరు వరుసగా ప్రార్ధించాను. ఆ విగ్రహాలని, నోరు లేనివని నాకు అర్ధం కాలేదు. అకస్మాత్తుగా క్రైస్తవ విశ్వాసి ముసలయ్య మాటలన్నీ దేవుడే నాకు జ్ఞాపకం చేసాడు. "సకల వ్యాధులను స్వస్థతనిచ్చి బాగుచేయువాడని, రమ్మనుచున్నాడు. ప్రభుయేసు వాంఛతో తన కరమును చాచి రమ్మనుచున్నాడని పాడిన పాటలు పనిచేస్తూ పాడుట నాకు జ్ఞాపకమొచ్చింది. దగ్గరలో క్రీస్తు దేవాలయాన్ని గమనించి పరుగెత్తి లోనికి ప్రవేశించి "ప్రభూ, నిన్ను గూర్చి నాకు తెలియదు. నీవు గొప్ప దేవుడవనియు, ఆపత్కాలంలో నమ్మితే ఆదుకుంటావనియు, ముఖ్యంగా రోగులను ముట్టి బాగుచేస్తావని చనిపోయిన వ్యక్తులను బ్రతికిస్తావనియు ముసలయ్య చెప్పగా విన్నాను. నేను క్రీస్తును నమ్మిన రీతి కేవలము భయంతోనే. మరలా నమ్మకపోతే బిడ్డను ఏం చేస్తారోననే అల్ప విశ్వాసంతో గడిపాను. అన్యదేవతలన్నింటికీ దూరమయ్యాను. క్రీస్తునే ప్రార్ధించాను

కన్నీరు తుడిచి ఆదరించే సజీవుడైన దేవుడు నా బాబును శతాధిపతి సేవకుని వ్యాధి మాటతో బాగుచేసినట్లు, నేను ఆస్పత్రిలో బాబును చూచేసరికి, నీరుడు (Urine) పోయగా కాస్త తేటగా కన్పించాడు. ప్రాణాపాయం తప్పిందని డాక్టర్ తెలిపారు.

క్రీస్తు ప్రభువే బ్రతికించారని తాత్కాలికంగా నమ్మాను. నా బాబు కిషోర్‌కు విరోచనాలు వాంతులన్నీ తగ్గాయి. ఆ తరువాత తొమ్మిది నెలలకు మెల్లగా మాట్లాడాడు. క్రీస్తును ప్రార్ధించుట ఎట్లో తెలియదు. వచ్చీరాని మాటలతో ప్రార్ధించుచూ ఉండేదాన్ని పూర్తి ఆరోగ్యము గల బాబును దయగల దేవుడు స్వస్థపర్చి నా ప్రార్ధనకు జవాబిచ్చారు. దేవుని స్తుతించాను. ఆయనకే సంపూర్ణ మహిమ ఘనత. హల్లెలూయ. నాకు మరొక బాబును దేవుడే యిచ్చారు. పేరు ప్రవీణ్. నా భర్త కాంట్రాక్ట్ పని చేసేవారు. చెప్పుకోదగిన లాభాలు లేవు. కానీ పాత రోత పూజలు విగ్రహాలపై మమత పూర్తిగా పోలేదు. ప్రక్కింటి వారికి బంధువులకు బిందెపై కొబ్బరికాయ అమర్చి, పిండితో అవయవాలన్ని అమర్చి రంగులు పూసి ఆనందించే దాన్ని. పూజల్ని ప్రోత్సహిస్తూ బొమ్మలు బహుమతిగా యిచ్చేదాన్ని. అది పాపమనే గ్రహింపు అసలు లేనేలేదు. నా బలహీనతలను సరిచేసి విలువైన పాత్రగా సాక్షి పాత్రగా చేయదలచిన నా క్రీస్తు నన్ను వెంబడిస్తూనే ఉండుట నేను గ్రహించలేదు.

వ్యాపార రీత్యా నా భర్త జంగారెడ్డిగూడెంలో కాపురము మార్చవలసి వచ్చింది. ఆ రాత్రి స్వప్నంలో క్రీస్తు పటము స్పష్టంగా కన్పించింది. నాకు చాలా ప్రశాంతంగా ఉండి అది దేవుని చిత్తమని నమ్మాను. మేమంతా సామాన్యులలో ఒక హిందువులకు చెందిన కుటుంబము. క్రీస్తును స్వీకరించిన వారి కుటుంబం ప్రక్కవాటాలో అద్దెకు రావలసి యుండగా

ఇల్లు చేరి గుమ్మము పైకి చూడగానే అద్భుతం! గతరాత్రి చూచిన అదే పటములో క్రీస్తు కన్పించారు. క్రీస్తు ప్రేమలో ఇల్లుగల స్త్రీ నన్ను ఆప్యాయంగా ఆదరించి, విరామ సమయాల్లో క్రీస్తును గూర్చిన వివరాలలో నన్ను వివేకిగా తీర్చి దిద్దింది. నాయక్క ప్రశ్నలకు ఓర్పుతో సమాధానమిచ్చేది. యితరులకు అవసరమైన సేవ స్వచ్ఛందంగా చేస్తూ తనకున్న క్రీస్తు జ్ఞానాన్ని యితరులకు పంచుటలో దోర్కాను పోలింది. జీవితంలో "ప్రభువా నా చేతిలో ఒకసూది దారం మాత్రం ఉన్నాయి" అన్నీ ఆమె సాక్షిగా జీవించింది. క్రైస్తవ మహిళలు ఎన్నో విలువైన అనుభవాల ద్వారా సాక్షులుగా ఉండగలరన్నది నిజమే.

క్రీస్తు ఎవరు? క్రీస్తును స్వంత రక్షకునిగా నమ్ముటెట్లు? ప్రార్ధించు విధమేమి? విశ్వాసమనగా నేమి? ఉపవాసం అవసరమా? ఎందుకు? సహవాస శక్తి ఎట్టిది? మంచి క్రైస్తవ విశ్వాసికి గల లక్షణాలేవి? అవి పొందుకొనుటెట్లు? నా మనస్సులో మెదిలే భావాలకు నా ఇల్లుగల మహిళ అతి ఓర్పుతో ఎన్నో అనుభవాలన్ని వివరించగా, వినుట ద్వారా నా విశ్వాసం బలపడింది.

ఎవరైనా తెలియజేయకపోతే క్రీస్తును నమ్ముట సాధ్యమా? సువార్త బోధించు పాదాలు సందరాలు. ఎంత అద్భుతమైన సుందరమైన వాక్యమోనని నేను నేడు గ్రహించాను. నిజ జీవితంలో అనుభవిస్తున్న ఈ భోగభాగ్యాలు, సిరిసంపదలు శాశ్వతంకాదు. అందచందాలు, తెలివి తేటలు ఎన్న దగినవి కావు. మేడ మిద్దెలు, బంధు బలగాలు స్థిరము కాదనియు, ధరలోని ప్రేమలన్నియు స్థిరము కాదు. కరిగిపోవునని సదాకాలము దేవుడు తోడు ఇమ్మానుయేలున్నాడు, కల్వరి ప్రేమ మాత్రమె స్థిరమైనదనే సత్యాలు క్రమంగా గ్రహించాను. ఆ రోజుల్లో పాస్టర్ గారిని పిలిచి ప్రార్ధన మీటింగ్ ఏర్పాటు చేసుకున్నాను. "అమ్మా కళ్ళుమూసికొని వుండాలి. నేను ప్రార్ధించి ముగించేవరకు కళ్ళు తెరువరాదని చెప్పారు. అంతా గాఢాంధకారంగా ఉంది. నాకు మాత్రం వెయ్యి దీపాలు ఒక్కసారిగా వెలిగినట్లు గొప్ప వెలుగు నా ముఖంపై ప్రసరించింది. ఒక తెల్లని పావురము నా తలపై నిల్చింది. అది చిన్నగా తలపై ముక్కుతో పొడుస్తున్నట్లుగా గ్రహించాను. తీరా కళ్లు విప్పి చూస్తే చీకటిగా ఉంది. మరలా గొప్ప వెలుగు ప్రకాశించింది. ఈ అనుభవాన్ని పాస్టర్ గారితో వివరించగానే వారికి చాలా బాగా అర్ధమయినట్లు ముఖ కవళికలు గమనించాను. "అమ్మా, నేనే వెలుగును అని క్రీస్తు చెప్పారు. ఆయన వెలుగు ప్రభావం నీపై ఆవరించింది. పరిశుద్ధాత్మ సన్నిధి నిన్ను కమ్ముతున్నది. పావురము పరిశుద్ధాత్మకు చిహ్నం." అన్నారు.

ఈ గొప్ప అనుభవం నాలో విశ్వాసాన్ని పెంచింది గాని ప్రార్ధనలో విజ్ఞాపన చేయుట చేతకాలేదు. ఎందువలననగా నా అవసరాలు తీర్చమని లోకానుసారమైన అవసరాలకే ప్రాధేయపడేదాన్ని. దేవుని సంతోషపెట్టి మహిమపర్చు ప్రయత్నం చేయలేదు. నిర్లక్ష్యాన్ని చూపేదాన్ని తిరిగి పాలకొల్లు చేరాము. నాకున్న భూసంబంద కోరికలకు అంతులేదు. నా కన్నా ఆధునికమైన వస్త్రాలు ఎవరూ వేయరాదు. క్రొత్త నమూనాలో నగలు నేనే ముందుగా





వేసికోవాలి. ప్రతి సినిమా మొదటి ఆట చూడాలి. హుందాగా బడాయిగా అందరికన్నా మిన్నగా కన్పించాలనే తపనతో పూర్తి లోకస్తురాలిగా ఆడంబరంగా జీవించేదాన్ని. మనుష్యులను సంతోషపెట్టాలని విపరీతంగా ఖర్చుపెట్టేదాన్ని మంచి స్నేహితులు చుట్టూ తిరుగుతూ పొగడాలని లోలోపల దురాశ ఉండేది. ప్రభువు దీన మనస్సు గలవాడై ఈ మనస్సు కల్గి ఉండాలని తగ్గింపు జీవితాన్ని నేర్పి నూతన వ్యక్తిగా మార్చుట నాతోటి వార్ని అధికంగా ఆశ్చర్యపర్చెడి నా సాక్ష్యానికి గొప్ప ప్రతిఫలం కల్గుటకు నాగత జీవితమే గొప్ప అనుభవం.

నా భర్త వ్యాపారం చేయాలని ఆశించి విజయవాడలో కాపురానికి నిర్ణయించగా, 1996లో విజయవాడ చేరాము. 1997లో కాస్త స్థిరపడి లోటు లేని జీవితం కానీ మనసులో తీవ్రమైన అశాంతి, చిరాకు కోపం, ఓటమి వెన్నంటి ఉండేవి.

నిజమైన ఆనందం. శాంతి నాలో లేవు. నేటి సమాజం ఎదుర్కొంటున్న విచ్ఛిన్న కుటుంబ వ్యవస్థ, ఆర్ధిక బాధలు, ఆందోళనలు, నలిగిన హృదయంలో ఆదరణ లేక హృదయం వేసే మౌన కేకలు వినేవారే లేరు. యివన్నీ చూస్తూ మరొక సారి ఆధ్యాత్మిక చింతన ఆరంభమైంది. నా మనో వేదనతో వేసిన హృదయం కేకల్ని దేవుడు విని కనికరించాడు. మరొక గొప్ప శోధన బాధ, వ్యాధి ద్వారా నా భర్త బాధింపబడ్డారు. పలువిధ పధములరసి ఫలితమేమి లేక సిలువ చెంత చేరాను. ఆయన పొందిన గాయాలచే స్వస్థత చేకూరుననే సత్యాన్ని గ్రహించాను. మరణపు అంచున చేరిన నా భర్త రోగం నన్ను ఆత్మీయంగా మేల్కొల్పింది. సరిగ్గా 1997 సం॥లో జనవరి 13వ తారీఖున భయంకరమైన తలనొప్పితో విలవిల్లాడాడు. పసుపురంగు వాంతులు భీభత్సాన్ని కల్గించాయి. కలవరపడిన హృదయాలతో మరలా ఆస్పత్రి చేరాము. తలలో దోషముంది. మెదడు స్కానింగ్ తీయదలచారు. జ్వరం వున్నందున దానికై చికిత్స చేసి ముందుగా యింటికి పంపేద్దామని తలంచగా, నేను ప్రభువు ప్రేరణ బట్టి తప్పక స్కానింగ్ తీసి వివరంగా ఫలితాలు తెలిసాక వెళతామని ప్రాధేయపడ్డాను. స్వస్థత నిచ్చుటకు సిద్ధపడిన ప్రభుని కృప, వ్యాధి లక్షణాలను వివరించగా 1 కిలో బరువుగల కణిత ఉందని తేలింది. చివరకు అపోల్లో, లేదా నిమ్స్ తప్పదన్నారు. బంధువులు ఆప్తులు చుట్టుముట్టారు. మరణ భయంతో కలవరంతో నున్న నన్ను "చిన్న గడ్డ ఆపరేషన్ ద్వారా తీసి వేస్తే పూర్తి స్వస్థత వస్తుందని ధైర్యపర్చారు. పిల్లలు పసివారు. ఆర్ధిక స్తోమత లేదు. శ్రమనెదుర్కునే ధైర్యం సన్నగిల్లుచుండగా చివరకు అది ఘోరమైన వ్యాధిగా బ్రెయిన్ క్యాన్సర్ అని తేల్చి చెప్పారు. ఇక మా కుటుంబం పూర్తిగా కూలిపోవుననే భయంతో గుండె పగిలేలాగ రోదించుట తప్ప నాకేమీ చేతకాలేదు. ప్రక్క పడకలోని తోటి క్యాన్సర్ రోగుల సానుభూతి మరీ కృంగదీసేది.

నా భర్తకు మెదడులోని గడ్డతీసి బొంబాయి పంపుతాము. రిపోర్ట్‌ను బట్టి ట్రీట్‌మెంట్ చెప్తామన్నారు. "నా దేవా, నా బ్రతుకు వ్యర్ధము. నా బిడ్డల నెవరు పోషిస్తారు? నా బిడ్డల

దీనస్థితి నేను చూడలేనని" ప్రార్థించాను.

"నీ పని ముగిసింది." అనే సైతాను స్వరం పలికింది. ఆయనకు 105 డిగ్రీల జ్వరముతో బాధ సహించలేక, నేనెలాగూ బ్రతుకనులే అనేవారు. ఆపరేషన్ తారీఖు మార్చారు. గతంలో మాకు దగ్గరయిన క్రైస్తవ విశ్వాసి 50 రూ డబ్బు కట్టించి "యేసు పిలుచుచున్నాడు" మాసపత్రికను తెప్పించుకొను భాగ్యమిచ్చింది. అందున్న ఫోన్ నెంబర్లు కనుగొని వెంటనే నా భర్త ఆరోగ్యం కొరకు స్వస్థతా ప్రార్ధన చేయించాను.

నా దుఃఖాన్ని గమనించి ఆ విశ్వాసవీరులు ఆపేక్షతో ప్రార్ధించారు. నేనెరుగని ప్రజలు క్రీస్తు రక్త బంధంతో నా భారాన్ని వారి భారంగా క్రీస్తు నన్ను ప్రేమించినట్లే నన్ను వారు ప్రేమిస్తూ చేసిన విజ్ఞాపన ప్రార్ధనను బట్టి క్రీస్తును నమ్మిన వారి ప్రేమ ఎట్టిదో గ్రహించి కృతజ్ఞతతో కన్నీరు కార్చాను. వీరిని నేను ద్వేషించాను. "అద్భుత జవాబు దేవుని ద్వారా వీరి ప్రార్ధనలో పొందాను. "అమ్మా ఈ రాత్రే, నీవు అద్భుతము చూస్తావు నమ్ము." అన్నారు.

"అయ్యా, నేను నా భర్త మద్రాసు వచ్చి సాక్ష్యము చెప్పుటకు సిద్ధంగా ఉన్నానండీ" అని జవాబిచ్చాను. గొప్ప డాక్టరు రాజారెడ్డిగారితో కూడా 'అయ్యా నా భర్తను బ్రతికించండని చెప్తూ ఏడ్చాను. నా భర్త పరిస్థితి అతి ప్రమాదకరంగా నుండుట వల్ల బంధువులు నాకు "బ్రతుకుతాడు లేమ్మా ధైర్యంగా ఉండు" అని చెప్పిన వారే లేరు. ఆపత్కాలములో నమ్ముకొనదగిన సహాయకుడగు క్రీస్తు పాదాలను గట్టిగా పట్టుకొని యాకోబు వలె పెనుగులాడు పట్టుదల ప్రార్ధన చేయసాగాను. అయ్యా, నేను నీ బిడ్డనే యేసయ్యా, అనుదినం అనుక్షణం నీదు శక్తి నా కవశ్యము" స్వస్థపర్చు యెహోవాను నేనే అన్న వాగ్ధానంపై ఆధారపడ్డాను.

అద్భుతము చేయు ఆశ్చర్యకరుడు ఆలోచన కర్త. బలవంతుడైన ప్రభువు నిత్యుడగు తండ్రి సమాధాన కర్త నా ప్రభువే." వాగ్ధానాల నానుకొని జీవించు రీతిని మొక్కుపెట్టు మెళకువలన్ని శ్రమదినమున ఆయన కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలాయనని నేడు గ్రహించాను. ప్రార్ధనకు ఫలితంగా ఆపరేషన్ చేసారు గానీ ఒక కిలో గడ్డ మాయమయింది. కేవలం చీము ఉంది. ఐ.సి.యు నుండి బయటకు తెచ్చిన వెంటనే నా భర్త నన్ను గుర్తించారు. పప్పుకూరలతో భోజనం తిన్నారు. త్వరలో నీరసం నుండి కోలుకున్నారు. రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు చూచిన వారు ఆశ్చర్యపడ్డారు.

"అమ్మా, నీ భర్త షోకేసులో గాజు బొమ్మగా ఉండడమే, నీ జీవితం ఎలావుంటుందో అనేవారు. అనారోగ్య పరిస్థితుల్లో ఏ వ్యాపారానికైనా అర్హుడు కాదు గనుక బంధువులు, స్నేహితులంతా దూరమయ్యారు.

"నా భోగమంతా బుగ్గయి పోయింది" అన్నారు. చూపులో తేడా, కాలు చేయి పడిపోవచ్చునన్నారు. నా ఆస్థి, కట్నం పుచ్చుకున్న మామగారు కూడా "ఏమీ లేదుఫో' అన్నారు. 7వ తరగతి స్కూలు ఫీజు పెద్ద బాబు కిషోర్ కట్టే స్థితిలో లేదు. నాకు నిరాశ ఆవరించింది. నేను చనిపోతే, తల్లిలేని పిల్లలని ఆస్థి తిరిగి యిస్తారన్న ఆశ కల్గింది. దేవునిపై విశ్వాసం మరలా పునరుద్ధీకరించుకున్నాను.

2 తిమోతి 1:12 నేను నమ్మిన వానిని నేను ఎరుగుదును గనుక నేను సిగ్గుపడను.

యెషయా 43:1-3 భయపడకు నన్ను, విడిపించి రక్షించగల వాడు దేవుడే.

జెకర్యా 2:8 కంటి పాపవలె కాపాడువాడు దేవుడే ఈ వాక్యాలన్నీ ధ్యానించాను. దావీదు కీర్తనా ధ్యానం నాకు ఊపిరిపోశాయి.

కీర్తన 23 గాఢాంధ కారపు లోయలలో కాపాడే కాపరి యేసయ్యే. నా బలహీనతలు, పాపాలు మరొకసారి నాముందు నిల్చాయి. దేవుని కంటే బట్టలు, నగలు, హోదా బంధువుల మంచితనం నేను అధికంగా కోరాను. వాటికి దేవుడు కావాలనే దూరం చేసారు. వాటి వల్ల సమస్యలు తలెత్తుతాయని గ్రహించాను. భర్త వ్యాపారంలో ఉమ్మడి వ్యాపారులంతా నష్టం చూపారు. వారే ఎదురు తిరిగారు. ఒంటరితనంలో రోధించాను. సద్భక్తితో బ్రతుక గోరువారు హింసపొందుతారని గ్రహించాను.

1 యోహాను 4:4 మీలో ఉన్నవాడు లోకంలో వున్నవాని కంటే గొప్పవాడు. యేసు లోకాన్ని జయించారు.

యోబు కూడా రోధించాడు.

కీర్తన 119:143 శ్రమ వేదన పట్టింది గొప్ప నిరీక్షణ ఆనందం వాక్యం మాత్రమే ఇవ్వగలదు.

కీర్తన 94:19 నా అంతరంగంలో విచారములు హెచ్చగా నీ వాక్యం ఆదరించింది. దేవుడే తన రెక్కల క్రింద ఆశ్రయమిచ్చి నన్ను ఆదరించి సేదతీర్చాడు. నా భర్త కాస్త కోలుకున్న తర్వాత 3 నెలల తరువాత కాలు చేయి పడిపోయాయి. మాట తడబడుట, అస్పష్టతగా మాట్లాడుట. రోడ్డుపై సరిగ్గా నడువలేని స్థితికి వచ్చారు. నిరీక్షణతో ప్రార్ధించగా క్రమేణా, స్వస్థత నిచ్చి సంపూర్ణ ఆరోగ్యంతో బలపర్చారు. కాస్త కుదుట పడ్డామని భావించే రోజుల్లో గుండె జబ్బు వచ్చి గుండెలో రంధ్రముందన్నారు. మేము సైతానును ఎదిరించే విశ్వాస వీరులమై అత్యధిక విజయాన్ని సాధించాము. నా భర్త స్వస్థత ద్వారా క్రీస్తును ప్రేమించి ప్రార్ధించుట ఆరంభించారు. వాక్యం ద్వారా దేవుని చిత్తం కనుగొనే వారు క్రీస్తు బోధలు, క్రీస్తు సిలువలో కార్చిన రక్త ప్రభావం స్వస్థత రక్షణ నిస్తుందని నమ్మారు.

మాకు అతి సన్నిహితంగా నుండే సహ విశ్వాసులు డాక్టర్ శ్రీధర్ గారు, వారి భార్య సుజాత వారి తల్లి దండ్రులు లావణ్య, డాక్టర్ శ్రీధర్ గార్కి గొప్ప సాక్ష్యం నన్ను నా భర్తను మరింత విశ్వాసపు లోతుల్లోకి నడిపించింది. వారు స్థానిక సంఘాలు దర్శించి ఆది అపోస్తుల సంఘంలో నుండు వాక్యపరిచర్య, ప్రార్ధన, సహవాసం, రొట్టె విరుచుట వీటిపట్ల గౌరవం కల్గి ఆచరించు క్రొత్తనిబంధన సంఘాన్ని ఎన్నుకున్నారు. పాస్టర్ హేమిల్టన్ గారు

నిర్వహించు సంఘంలో అంతా సభ్యులయ్యారు. నా భర్త రాజుగారు బాప్తీస్మం తీసుకున్నారు. నేనైతే గతంలో బాబు స్వస్థత పొందగానే భయంతో బాప్తీస్మం తీసుకున్నాను గానీ, నా భర్త స్వస్థత వచ్చాక నిజమైన ప్రేమ, ఆసక్తితో బాప్తీస్మం విలువ గ్రహించి రక్షణానందం తిరిగి పునరుజ్జీవాన్ని పొందింది. ఆత్మీయంగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ప్రభువు ప్రేమలో సేవలో సాగిపోతున్నాము. ప్రభువు మా ఆర్థిక స్థితిని గూర్చి సూటిగా మాట్లాడారు.

"అమ్మా, ఒక వ్యాపారాన్ని సృష్టించి మీ కుటుంబాన్ని పోషిస్తానమ్మా" అన్నారు. నేను నమ్మిన దేవుడు సజీవుడే కాదు మెల్లని స్వరంతో మాట్లాడు దేవుడు. అవసరాలు తీర్చు దేవుడు. ఆదరించు ప్రభువు 7 వ తరగతిలో ఫీజు కట్టలేని మా స్థితి గతి మార్చి నేడు ప్రముఖ శ్రీరామ చంద్రా మెడికల్ కాలేజీలో మా బాబుకు ఫార్మసీ కోర్స్‌లో సీటు భద్రపరిచి ఆర్థిక స్తోమతనిచ్చి చదివించింది నా ప్రభువే.

నా భర్తకు పూర్తి స్వస్థత రాని రోజుల్లో నాకు దర్శనమిచ్చి ధైర్యపరిచారు. "నా భర్త మోటారు సైకిల్‌పై డ్రైవ్ చేసినట్లు చూపించారు. నా భర్తకు మోటారుసైకిల్‌పై ప్రయాణము సాధ్యమా? అని సందేహించాను. ప్రభువు స్వరం వినిపించింది.

"అమ్మా, నా వాక్కు నమ్మవా?"

దేవుని మాటలు నమ్మాను. ఆ తర్వాత సమయం లేనంత వ్యాపారాన్నిచ్చారు. గతంలో అపనమ్మకంలో ఎన్నో సార్లు దుఃఖంతో ప్రభువును ప్రార్థించేదాన్ని. "ప్రభూ, నాకెన్నో కష్టాలు పెట్టావు. వీటికి నేనే దొరికానా?" అని దుఃఖిస్తున్న సమయంలో, ప్రభువు దర్శనమిచ్చారు. ఎదురుగ నిల్చి ప్రభువు కూడా ఏడుస్తున్నారు. ఆశ్చర్యపడ్డాను. ఆయన వైపు చూస్తూ ఉండగా "అమ్మా, నీవీస్థితిలో ఉండాలని కోరుకోవడంలేదు. ఈ స్థితి నుండి విడిపించాలనే సర్వదా కోరుకుంటున్నాను. నీవు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకొనే ప్రథమ వ్యక్తిని నేనే. నీవు ఎన్నడూ ఓడిపోరాదనే నా కోరిక. అమ్మా, భూదిగంతాల వరకు నా సాక్షార్థమై మీ కుటుంబాన్ని నిలబెడతాను. నీవలె ఎన్నో బాధలు అనుభవిస్తున్న అనేకులు నీ చెంతకు వస్తారు. నీవు నా ద్వారా వారి పరిస్థితులన్నీ అర్థము చేసికోగలవు. నీ విజ్ఞాపన ద్వారా అద్భుతాలు చేస్తాను. నేను నిన్నెన్నడూ విడిచిపెట్టలేదు. నిన్ను గమనిస్తూనే ఉన్నాను. నీవు నా కంటే లోకాన్ని ఎక్కువ ప్రేమించావు. నా ప్రేమలో ప్రత్యేకత, లోకం ప్రేమ, బంధువుల ప్రేమ, స్నేహితుల ప్రేమ అర్థం కావడానికే యీ శ్రమలన్నీ కల్గించాను. భయపడకు. నిన్ను ఎక్కడ సిగ్గుపర్చిన పరిస్థితులెదుర్కున్నావో, అదే చోట ఖ్యాతినిస్తాను. యెషయా 35 అధ్యాయం చదువు. యీ వాక్యం స్వతంత్రించుకో. ప్రభువు మాటను బట్టి చాలా చోట్ల నేను సాక్ష్యమిచ్చే ధన్యత నిచ్చారు. మా బంధువులు గ్రామస్తులనేకులు క్రీస్తును విశ్వసించు ధన్యత నిచ్చారు.

యెషయా 19:22 స్వస్థపరచవలెనని యెహోవా వారిని కొట్టును. వారు యెహోవా వైపు తిరుగగా ఆయన వారి ప్రార్థన అంగీకరించి వారిని స్వస్థపరచునను మాట నెరవేర్చారు.





ఒక రోజు ప్రార్థన చేస్తున్న సమయంలో గది కంపించింది. పెద్ద నల్లటి ఆకృతిలో వ్యక్తి కన్పించాడు. అతని సమీపంలో చిన్నవారుకూడా ఉన్నారు.

ఒక చెక్క మేడ కట్టి ఉంది. ఆ గోడల పేర్లు, సమస్యలు, యిబ్బంది. రోగం, దరిద్రత, ఓడిపోవుట, ఒంటరితరము, యివన్నీ చూచాను. క్రీస్తు నామాన్ని రక్తాన్ని ప్రయోగించగా సైతానును ఎదురించి గద్దించగా ఆ పెద్ద మేడ గోడలు కుప్పగా కూలిపోయాయి.

పెద్ద ఆకారంగల వ్యక్తి మాట్లాడాడు. "యిక్కడ మన పని పూర్తికాదు. సాద్యం కాదు పదండి." అంటూ పిల్లలతో చెప్పి వెళ్ళిపోయాడు. ఆత్మ కుమ్మరింపు అనుభవించాను. ఒళ్ళంతా చమటలు పట్టాయి. కానీ గొప్ప శాంతి ఆవరించింది.

మా ప్రేమ పరిచర్య, మమ్ములను దూరం చేసిన అత్తమామలను తాకింది. నిర్మల ప్రేమ అనే ఆయుధం ప్రయోగించాము.

**కుమారుల విద్యాభ్యాసము:**

మా బిడ్డల విద్యాభ్యాసంలో మాతోపాటు వారుకూడా దేవుని దీవెనను చవిచూచాము. ఫార్మసీ కోర్సులో సీటు ఆంధ్రలో రాలేదు. డోనేషన్ లేకుండా మద్రాసులో సమయోచితంగా సీటు నిచ్చారు. 4నెలలు ఖాళీగా ఉన్న ఒక్క సీటు నా బిడ్డకై దాచి యిచ్చారు. అందు పనిచేయు ప్రొఫసర్ గారు మాకు స్నేహితులకు స్నేహితుడు. నిండు మనస్సుతో బాబుతో కూడా దేవుని స్తుతించి ఘనపర్చాము. చిన్న బాబును గతంలో 9వ తరగతి చదివే రోజుల్లో ఆగస్టు 15 పంక్షన్ నిమిత్తం డ్రమ్ము వాయిస్తూ ఉండగా కఱ్ఱ వచ్చి కంటి గ్రుడ్డుకు సూటిగా తగిలి నల్లగ్రుడ్డు తీవ్రంగా గాయపడింది. 24 గంటల వ్యవధిలో ఆపరేషన్ జరగాలని డాక్టర్లు తెలిపారు. కానీ 40 గంటల తర్వాత చికిత్స చేసి కుట్లు వేశారు. 1 నెల తర్వాత ఆపరేషన్ చేస్తే కాస్త చూడగలడన్నారు. రెండవసారి 22 వేలు కట్టి లోపల స్కాన్ తీసారు. ప్రభువు అద్భుతంగా ప్రార్థనవిని స్వస్థపర్చారు. కళ్లల్లో తేడావుంది అని ఆపరేషన్ చేసి డబ్బు తిరిగి ఇచ్చేసారు. అద్భుతరీతిగా ఆర్థిక సహాయం స్వస్థత పొందాడు.

చచ్చిన చేప ప్రవాహానికి వాలుగా కొట్టుకు పోతుంది. ఆత్మీయంగా బ్రతికితే బ్రతికిన చేపలా ప్రవాహంలో ఎదురీది విజేతలం కాగలము. నన్ను నా భర్త బిడ్డలను ఆత్మీయంగా అభివృద్ధి చేస్తూ క్రీస్తుపై ఆనుకొని జీవించే ధన్యతనిస్తున్నారు. లోకం సైతాను మమ్ములను చెదర గొట్టాలని విశ్వ ప్రయత్నం చేసినా అది మమ్ములను కదల్చలేదు. క్రీస్తే మా కోట, దుర్గమై, కాపరిగా ఉన్నారు.

గతంలో క్రీస్తు సిలువకు శత్రువునైన నన్ను ప్రభువు రక్షించారు. నా జీవితంలో దేవుడు చాలా అద్భుతాలు ఆశ్చర్యకార్యాలు చేసారు. ఎన్నిక లేని నన్ను ఎన్నుకొని, బలహీనమైన పాత్రగానున్న నన్ను ఘనమైన పాత్రగా అనేకులకు సాక్షమిచ్చు పాత్రగా

నిలబెట్టి ఘనపర్చుచున్నారు. నేను సదాకాలము ఆయనను ఆరాధించి ఘనపరిచి సాక్షిగా ఉండాలనే నా నిర్ణయం కనీసం 55 స్థలములలో ప్రభువు నాకు బలమిచ్చి సాక్ష్యము చెప్పు తరుణాల నిచ్చారు.

నా సాక్ష్యము విని కవిత అనే రాజమండ్రి ప్రిన్సిపాల్ గారు సన్నిహితులయ్యారు. ఆమె అగ్రకులస్తులు, సంపన్నులు. ప్రభువు ప్రేమలో అనేక మహా సభలు ఏర్పాటు చేసి దేవుని ఘనపర్చుట విశేషము. క్రీస్తు ప్రేమ జాతి, కులమత, పేద, గొప్ప అంతస్తులను అధిగమించేదిగా గ్రహించాను.

గతంలో పూర్తిగా విశ్వాసిగా స్థిరపడని రోజుల్లో, దినకరన్ గారి మీటంగ్‌లు 1997లో గుంటూరులో జరిగినవి. నా పేరు పిలుస్తారని తలంచలేదు. "అమ్మా లక్ష్మీ, నన్ను కాదు పిలిచేది అని తలస్తున్నావు. నీవు బిడ్డతో వచ్చావు. ఎవరూ నిన్ను తెచ్చువారు లేక ఒంటరిగా భారమైన హృదయంలో వచ్చావు. నీవు నాకు దూరమైపోతున్నావు. నేను దుఃఖపడుతున్నాను. సైతాను ద్వారా నీ జీవితం నాశనం చేయకుండా ఉండాలంటే నీవు నా వైపు తిరగాలి." వెంటనే నేను వేదికమీదికి వెళ్ళాను.

దినకరన్ గారు నన్ను పిలిచారు. నేను బాబు మోకరిరంచాము. ఎంతో విలువైన ప్రార్థన మా కోసం చేసారు. ప్రభువు నన్ను ఆత్మీయంగా లేవనెత్తి ఉజ్జీవింపజేసారు. గతంలో నా భర్త ఆపరేషన్ సమయలో దినకర్ గారికి ప్రార్థనా గోపురంకు ఫోన్ చేయగా అభయమిస్తూ ఏమి ప్రమాదం రాదన్నారు. ఆయన జబ్బు అద్భుతంగా స్వస్థత పొందిన తర్వాత కుటుంబ సమేతంగా మద్రాసు చేరాము. మమ్ములను చూచి పాల్‌దినకరన్ గారు కన్నీటితో స్వాగతం చెప్పారు. ఎంత గొప్ప అద్భుతాలు చేసే ప్రభువునే మనము సేవిస్తున్నామనే భావం కల్గింది. "అమ్మా, చిన్న బాబు దేవుని బిడ్డ" అన్నారు.

నేటికి 6 సం॥రాల క్రితము మా కుటుంబాన్ని దినకరన్ గారి యేసు పిలుచుచున్నాడు. పరిచర్యల సాక్షుల విభాగంలో ఇంటర్వ్యూ చేసారు. దానిని టీవీలో, మా టీవీలో, గాడ్ చానల్) లో చూపించి మమ్ములను ఆదరించి ఘనపర్చారు. మద్రాసులో వారి టీవిలో కూడా ఇంగ్లీషులో మార్చి చెప్పగా ఫోన్ ద్వారా స్నేహితులు తెల్పి ప్రభువును స్తుతించారు. నాతో స్పష్టమైన దైవాత్మ నడిపింపు చూస్తున్నాను. ప్రభువుకు ప్రార్థన చేసాను.

"ప్రభువా, నీవు కోరినట్లు, నీ కిష్టమయిన వారితోనే సంప్రతించు నేర్పునివ్వండి. నా యింటకి నీ చిత్తంలో ఉన్నవారినే పంపండి. ఆడంబరాలు, లోక ప్రేమవద్దు.

దేవుని బిడ్డల ప్రేమ చాలును. ఫోన్‌లు చేయుట మానివేస్తాను." యిలా ప్రార్థించి అన్ని విషయాల్లో మితంగా ఉండుట అలవాటు చేసికున్నాను. "నీ సమయంలో 4 గంటలు నా కొరకు వినియోగించాలి" అని ప్రభువు తెల్పారు.

తెల్లవారగానే 4 గం॥లకు లేచి దేవుని ప్రార్థించుట స్తుతించుట అలవాటు చేసికొన్నాను. ఉదయాన్నే రైలు కొరకు కనిపెడితే లేచి సిద్ధపడగలము కదా! అట్లే దేవదేవుని సంప్రతించడానికి త్వరపడుతున్నాను. తెల్లవారి చేసే ప్రార్థన ద్వారా 90% సైతానును జయించినట్లే, నిద్ర బంధకాల్ని త్రెంచారు. గిద్యోను గర్తు అడిగినట్లు నన్ను ద్వారా లేపి అద్భుతంగా ప్రార్థన చేయు ధన్యత నిచ్చారు. దైవ సేవకుల కోసం, దేశం కోసం, స్నేహితుల కోసం ప్రార్థించుట, ఖర్చుచేయు విషయాల్లో వివేకం నేర్పారు. నా భర్తకు స్వస్థత తర్వాత కాలునొప్పి చేయినొప్పితో బాధపడ్డారు. ప్రార్థన ద్వారా గోరునుండి వ్యాధిపోయినట్లు దర్శనం ద్వారా చూపించారు. దేవునికే స్తుతి మహిమ.

ఒక రోజు రాత్రి వేళ ప్రార్థన చేసి నిద్రపోవుట అలవాటు గనుక, నేను బద్ధకించి నా పనివానిని ప్రార్థన చేయమన్నాను. మాకు ఎ.సి. గదిలో వేసవిలో వేడి బోధకు ఉపశమనముకై నా పనివారిని నా గదిలో చాపమీద పండుకొనుటకు అవకాశమిచ్చే దాన్ని, మంచి ప్రార్థన చేసాడు. నా పిల్లలు కూడా నాతోనే ఉన్నారు. మగత నిద్రలో ఉన్నాను. తలుపు తట్టిన శబ్దం విన్నాను. నాకు తెలియకుండానే లేచి తలుపు తీసాను. దేవుని మహిమ ప్రసన్నత గది అంతా ఆవరించింది. నా ప్రభువు మహిమ నాపై ఉదయించింది అని గ్రహించాను. ఒక తెల్లని ఆకారమును క్రీస్తుగా గుర్తించాను. "మీరు ఎవరు?" అని అడిగాను. "నేనే" అన్నారు. "మీరా? ఏమిటండీ" అన్నాను. "అమ్మా, నీవు ఉదయాన్నే 4 గం॥లకు లేస్తే '60' అరవై ఇస్తాను. 60 అనగా 60% ఫలితము కావచ్చు లేదా అరవదంతలు ఆ తర్వాత చాలా కాలమునకు అది యెషయా 60వ అధ్యాయము వాగ్దానమిచ్చినట్లు గ్రహించాను. "లెమ్ము, తేజరిల్లుము. నీపై మహిమ వచ్చింది." గొప్ప సాక్ష జీవితం గూర్చిన వివరములన్నీ ఉన్నాయి దేవునికే స్తోత్రం. క్రైస్తవులను ద్వేషించిన నేను క్రీస్తును ప్రేమించి, క్రీస్తును అనుసరిస్తూ, సడలిన చేతులను బలపరుస్తూ, మోకాళ్ళను దృఢపరుస్తూ క్రీస్తుకు సాక్షిగా, విజయలక్ష్మిగా కాక, విజయ ధ్వనిగా, బూరగా, సాక్ష్యంగా క్రీస్తు కొరకు సాక్షిగా సాగిపోతున్నాను. దినదినమూ అద్భుత కృపలతో పోషించి, సంరక్షించి కాపాడు దేవునికి కృతజ్ఞులము.

మానసికంగా బాధలు, శోధనలు, శ్రమలలో గాయపడిన వారిని లేవనెత్తి ఆదరిస్తూ, క్రీస్త నామాన్ని రక్తాన్ని ప్రయోగిస్తూ క్రీస్తు రాకడలో ఎత్తబడే గుంపులో మాతో పాటు చదువరులంతా చేరాలని క్రీస్తుకు ప్రియయేసుని సైన్య వీరులుగా సిలువను ధ్వజముగా మోయుచూ సాగిపోవాలని నా ప్రార్థన. క్రీస్తులో ఎన్నటికీ జయించు విజేతలమే. ప్రభువుని అపార కృప మనతో ఉందునుగాక! ఆమెన్! "కన్నీటి లోయలో కష్టాలలో కీర్తించి పాడెదనూ. నష్టాల ఊబిలోన నన్నాదుకున్న నామమును స్తుతింతును.

# అసాధ్యములను సుసాధ్యము చేసిన నా సారథి క్రీస్తు

నీకీర్తితోను నీ ప్రభావముతోను దినమంత నా నోరు నిండియున్నది. కీర్తనలు 71:8.

దేవుని ఎరుగని హిందూ కుటుంబంలో జన్మించాను. నా పేరు లక్ష్మి. క్రీస్తు నెరిగిన తరువాత నా పేరు లావణ్య. పరలోకము చేరు కాంక్షతో అనేక పూజలు చేసేదాన్ని శుక్రవార పూజలు, ఉపవాసాలతో అనేక దేవతలనాశ్రయించి విలువైన జీవితాన్ని వ్యర్థపర్చుకున్నాను.

నా బాల్యం విద్యాభ్యాసం విజయవాడలోనే గడిపాను. 1967 సం. బాస్కర రావు గారితో వివాహం జరిగింది. రైల్వే ఉద్యోగిగా మంచి పేరుంది. నాకు చిన్నప్పటి నుండీ మంచి స్నేహితులుగా క్రైస్తవులుండేవారు. వారి ఆచారాలన్నీ వారి క్రీస్తు బోధలు, పండుగలన్నా నాకు యిష్టత ఉండేది. కానీ క్రీస్తును ప్రేమించమని ఎవరూ చెప్పలేదు. రక్షణా అవశ్యకత వారికే అర్థమయినట్లుగా లేని నామకార్థ క్రైస్తవులే.

మనలను దేవుని సన్నిధికి తెచ్చి స్తుతించుట నేర్చుకోలేదు. దేవుని వాక్యం ద్వారా ఆత్మలో ప్రార్థన చేయాలని రక్షణానుభవం ముందుగా పొందుటకు పశ్చాత్తాప హృదయంతో క్రీస్తు సిలువను ఆశ్రయించి, ఆయన కార్చిన పవిత్ర రక్తం పావనునిగా చేయునని తర్వాత తెలిసికొన్నాను. నన్ను నా భర్తను దేవుడు దీవించి ముగ్గురు బిడ్డలనిచ్చి, విద్యావంతులను చేసి స్థిరపరిచారు. నన్ను రక్షించుటకై ఆయన వేచియున్నారని గ్రహించాను. నా కుమార్తె బాల్యం నుండి క్రీస్తు అంటే చాలా ప్రేమకల్గి వారిని గూర్చి చాలా వివరంగా తెలిసికొని ప్రార్థన నేర్చుకొని జీవించడం వల్ల ఆమె భక్తి నాకు స్ఫూర్తి నిచ్చింది. ఆమె విగ్రహార్పిత పదార్థాలకు చాలా దూరంగా ఉండేది. స్నేహితుల ద్వారా క్రీస్తుకు దగ్గరయింది. నాకే బోధ చేసేది.

“అమ్మా, క్రీస్తు నీకోసం, నా కోసం సిలువ బాధలుపడ్డారు. రక్షించ సమర్థుడు. ఆయనను నమ్ముకుంటే, అన్నివిషయాల్లో ఆయనను సంప్రతిస్తే విజయాలే ఉంటాయి. మనస్సు తేలిగ్గా ఉంటుంది.

అయితే స్తుతించాలంటే మననోళ్ళు పవిత్రంగా ఉండాలి. మనకొదువలు గూర్చి కాక మనకెన్నో మేళ్ళు చేసారని గ్రహించి స్తుతిస్తామో అవన్నీ దేవుని ఆత్మ ద్వారా తెలిసికోగల





అనుగ్రహాన్నిస్తారని” హెచ్చరించేది.

అపో. 10:30 క్రీస్తు అందరికీ ప్రభువనియు, ఎఫెసి 2:8 కృపచేతనే రక్షింపబడ్డామని నమ్మాము.

నాకు 1992 లో అనారోగ్యం కల్గి నీర్సమయ్యాను. రక్తస్రావరోగిగా, ప్రభువు అద్భుతాన్ని కోరాను. అదేవ్యాధి గలనాకు ప్రభువు తెల్లని వస్త్రాలతో నడిచినట్లు, నేనే బైబిలులో స్త్రీగా వస్త్రపు చెంగు ముట్టినట్లుగా భావించి విశ్వాసంతో ప్రార్థించాను. ఎవరికీ నా బాధ తెలియదు.

యేసు క్రీస్తే నాకు స్వస్థనిచ్చి, తనను వెంబడించువారికి పరిశుద్ధత, సాత్వీకము పరిశుద్ధ పేదరికము, పరిశుద్ధ ఆలోచనలు, పరిశుద్ధమైన కోరికలు, పరిశుద్ధ ప్రార్థన పరిశుద్ధ విధేయత నేర్పించుచున్నారు. దేవునికే స్తుతి. హల్లెలూయ. ఈ గొప్ప అద్భుతానుభవం తర్వాత దేవుని మహా కృపనిచ్చే అద్భుతాలు చేయురీతిగా గొప్ప సాక్షిగా నా అల్లుడిని క్రీస్తులో నిలిపి నేడు గోవాలో అనేకులకు మార్గదర్శకునిగా మలచిన నా ప్రభువు కీర్తనీయుడు. దేవుని మహిమపరచుటకు మనము నేర్చుకొనునట్లు యేసుప్రభువు బోధించసాగారు. మనందరి పట్ల దేవుని కోరిక అదే ఆ పరిశుద్ధ లక్షణాలతో ప్రతి విశ్వాసి ముందుకు సాగాలని దేవుని సంకల్పమైయున్నది.

ఈ ఆత్మీయ అనుభవం నేర్పి వివాహానికి సిద్ధం చేసారు. మా అమ్మాయిని దేవుడు దీవించి తన విద్యలో తోడుగా నుండి ఫార్మసీలో ఉద్యోగం వచ్చింది. అదే ఫార్మసీలో డాక్టరేటు చేసిన శ్రీధర్ గారితో వివాహము జరిగింది. ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలతో స్థిరపడ్డారు.

పెండ్లి సంబంధము స్థిరమగులకు ముందుగా మేము ప్రార్థించాము. మాకే సహవాసం తెలియదు. సంఘారాధన క్రమం అసలే అర్థం కాదు. ఏ పాస్టరు గారితో సంప్రతింపులు వేయలేదు. మనస్సులో ఈ దేవుడు యేసుక్రీస్తు ఇమ్మానుయేలుగా తోడుగా నుంటారు. మత్తయి 1:42 యేసు పాపాలనుండి సంరక్షిస్తాడు అని తెలుసు. మౌన ప్రార్థన చేసికోసాగాము. అంతే “ప్రభువా, మేమంతా అన్యులమే. నీవంటి ప్రేమ నమ్మకంతో ఉన్నాము. మాకు మధ్య వర్తిగా మీరే ఉండండి. అమ్మాయికి ముఖ్యంగా నీ వంటే అధిక అపేక్ష ఉంది. నీవే నిజరక్షకుడనని నిన్నే హత్తుకొని జీవిస్తుంది. నిన్ను ఎరుగని భర్తతో వివాహ జీవితం ఎన్ని శ్రమలకు గురి చేస్తుందో మీరే మాకు మధ్యవర్తిగా ఉండి మాకు ఆలోచన చెప్పండి.” అని వినయంతో భయంతో ప్రార్థించాను. ప్రార్థనా ఫలితంగా మమ్ములను చాలా ఆప్యాయంగా ఆహ్వానించారు.

1994 జనవరి 13వ తేదీ పెండ్లిచూపులు కార్యక్రమం జరిగింది. మా అమ్మాయి విశ్వాసం గూర్చి తెలుపలేదు. యేసు పిలుచుచున్నాడు ప్రార్థనా గోపురానికి ఫోన్ ద్వారా ప్రార్థించాము. దేవుడు దీవెన ఉందని జవాబు పొందాము. 1994 జూన్ 3వ తేదీ పెండ్లి

నిర్ణయించారు. సరిపడినంత సొమ్ము లేదు. నేను ప్రార్థనలో గోజాడి సహాయాన్ని అర్థించాను. ఒక రోజు కలలో దినకరన్ గారు నా భర్తతో కలిసి కన్పించారు. వారి చేతిలో పోస్ట్ ఉంది. కుర్చీలలో కూర్చుని యుండుట చూడగానే చాలా దుఃఖం వచ్చింది. “ఎందుకమ్మా ఏడుస్తున్నావు?” అని దినకరన్ గారు ప్రశ్నించారు. అన్నీ సవ్యంగా జరుగుతాయిలే. అని ధైర్యంగా చెప్పారు. మనము పొందే అనేక ప్రార్థనా జవాబులను బట్టి స్తుతించాలని పరిశుద్ధాత్మ దేవుడు మన హృదయాల్లో జ్ఞాపకం చేస్తారు. దావీదు జీవితాన్ని దేవుడు జ్ఞాపకం చేసేవారు. ఆయన దేవునితో నడిచాడు. మాట్లాడాడు, ఆత్మీయంగా ఉన్నతమైన మెట్టుకు ఎదిగాడు అట్లే మనము స్తుతిచేత మన భవిష్యత్తు గురించిన ప్రణాళికను చేరు ధన్యత పొందగలము. వివాహకాలమదు సమీపిస్తుంది. డబ్బుకై స్నేహితులందరినీ అర్థించాము. ఫలితము శూన్యము అందరి ముందు పరువుపోతుంది, ఒప్పుకున్న కట్నము డబ్బులు, పెండ్లి ఖర్చులకు డబ్బులేదు. యీ పెండ్లి ఆగిపోతే మంచిదని నా భర్త లోకాను సారునిగా తలంచారు. నేనయితే విశ్వాసంలో నిబ్బరంగా ప్రార్థిస్తూ కనిపెట్టూనే ఉన్నాను.

అనుకోని రీతిగా ప్రక్కవారే తగిన సొమ్ము సమయానికి అందించారు. 50 వేలు వెంటనే పొందాము. చీటి డబ్బులు రాగానే తీర్చుకున్నాము. అద్భుతంగా మేము అర్జీ పెట్టుకున్న లోను ద్వారా దాదాపు లక్షరూపాయలు వచ్చాయి. అవసరాల్లో సహాయపడు దేవుడు మేము నమ్మిన ప్రభువని కీర్తించి మహిమపర్చాము. నా భర్త రక్షణకై ప్రార్థిస్తూ, ఆయనలో అంచలంచల విశ్వాసం రావాలంటే యోసేబుకు, మరియను చేర్చుకొనుటకు దూత దర్శించురీతిగా ప్రభువే నా భర్తలో దేవుని పట్ల విశ్వాసం రప్పించుటకు ఆశించి ప్రార్థించాను. ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకుందువేమో! అనే వాగ్ధానము నేను ముందుగా స్వతంత్రించుకున్నాను. ఆ తర్వాత నా కుమార్తె భక్తి జీవితం అల్లుడిని క్రీస్తు చెంతకు చేర్చింది.

మీ చింతా యావత్తు క్రీస్తుపై వేయుమన్న మాట పాటించాను. ఆ మరుసటిరోజు శనివారం ఉదయాన్నే నా దీన ప్రార్థనకు జవాబుగా ఉదయం 4 గం. ప్రాంతంలో నా భర్తగారి కొక దర్శనం కల్గింది.

“తెల్లని బట్టలతో చుట్టబడిన సొమ్ము లెక్కించుట” చూచారు. కీర్తన 24:8 యెహోవా నామముననే మనకు సహాయం లభిస్తుంది. ఆర్థిక సహాయము “నా భార్య నా కుమార్తె నమ్మిన దేవుడే యిచ్చాడని” నా భర్తకు విశ్వాసం హృదయంలో అంకురార్పణ కావించిన ప్రభువుకే స్తుతి.

యెషయా 55:8 “మీ తలంపులు నా తలంపుల వంటివి కావు” అని దేవుని మాటను నమ్మి “ప్రభువా, నిన్ను నమ్మిన మాకు అవమానము రానీయకండి. మీరే తండ్రిగా అధిపతిగా నుండి ఈ వివాహాన్ని జరిపించండి. ఎలా చేస్తారో మీకే అప్పగిస్తున్నాను.” అంటూ ప్రార్థించాను.





మత్తయి 9:29 మా అమ్మాయి గొప్ప విశ్వాసి ప్రార్థనా యోధురాలు. ఆమె వివాహం శుభంగా జరుగునట్లు దీవించారు. వివాహ సమయంలో చిన్నబాబు పరీక్షలు జరుగుచున్నందున కోరిన మార్కులు వస్తాయో రావోనని నేను నా బిడ్డపక్షంగా విజ్ఞాపన ప్రార్థన చేసి బాబుకు విజయం కోరుకున్నాను. నా ప్రార్థన ఆలకించి బాబుకు ఫస్ట్‌క్లాస్‌లో విజయమొచ్చింది. మమ్ములనందరినీ ఆనందింపజేసారు.

ఆది 18:14 దేవుని కసాధ్యమైనది ఏదైనా కలదా?

1996 లో నా కుమార్తె శ్రీధర్ గారితో క్రొత్త కాపురానికి వెళ్ళింది. కానీ పాప పూజలు చేయనందున భర్తతో వివాదం జరిగేది. మౌనంగా సహించేది. ఒక సంవత్సరం వారికి ఐక్యత కరువైంది. యింతలో బాబు పుట్టాడు. బాబుకు అకస్మాత్తుగా భయంకరమైన వ్యాధి ఎవరికీ అర్థం కానిరీతిగా విరోచనాల తీవ్రతతో నీరసించిపోయాడు. ప్రముఖ ఆస్పత్రిలో మద్రాసు డాక్టర్లు అయోమయంలో పడ్డారు. చిన్న వ్యాధిని నివారించలేని వారమయ్యామని బాధపడేవారు. కానీ వ్యాధి నివారణ సూచనలు లేవు. మద్రాసు వదలి జబ్బుగానున్న బాబుతో నేను, నా భర్త అండగా ఉండుట వీలుందని విజయవాడలో స్థిరపడ్డారు. బాబు తీవ్రవ్యాధి ఆ శ్రమ ద్వారా అల్లుడు శ్రీధర్‌కు ప్రభువైన క్రీస్తుతో పరిచయం కలిగింది. అదే ప్రప్రథమంగా క్రీస్తు అనుచరులతో సహవాస ప్రార్థన అంటే అర్థంకాసాగింది. యింటింటికి పరిచయంగా వెళ్తూ సువార్త బోధించే వారి పాదాలు సుందరాలు. ఆమె అట్టి ప్రేమతో చిన్న బాబు కోసం ప్రార్థించి, అన్నం గుజ్జుగా కలిపి పెట్టండి అని చెప్పారు. యాకోబు 5:14 నీతిమంతుని విజ్ఞాపన బహుబలముకలది కావున బాబుకు వెంటనే అద్భుత స్వస్థత కలిగింది. ఈ సంఘటన మా అల్లుడు శ్రీధర్‌లో క్రీస్తుపట్ల విశ్వాసాన్ని కల్గించింది.

అపో. 10:1

నేనయితే నా ప్రార్థనలలో కుటుంబం కొర్నేలి కుటుంబమువలె నా వాళ్ళంతా దేవుని యందు భయభక్తులతో రక్షణానందంతో క్రీస్తు ప్రేమలో కొనసాగాలని దేవుని రోజూ ప్రార్థిస్తూ ఉంటాను.

1996 సంవత్సరంలో నా పెద్ద కుమారునికి వివాహమయింది. నా కోడలు భానురేఖను క్రీస్తును నమ్మాలని బలవంత పెట్టలేదు. కనీసం చెప్పలేదు గానీ మౌనంగా ఆమె రక్షణ గూర్చి వేదనతో ప్రార్థించసాగాను.

యెషయా 30:19 నా మొఱ విని కరుణించు దేవుడు మా కోడలికి అన్ని సమస్యల ద్వారా రక్షణానుభవాన్నిచ్చారు. నా భక్తిని, నా కుమార్తె విశ్వాసాన్ని చూచి ప్రభావితమయ్యానని తెల్పింది. 1997లో ఒక బాబునిచ్చారు. మా అమ్మాయికి రెండవ కాన్పులో చాలా క్లిష్టపరిస్థితుల నెదుర్కొంది. కడుపులో శిశువు విపరీతంగా బరువెక్కాడు. అది గొప్ప సమస్యగా మారింది.

7 రోజులు ఉపవాసమున్నాము. దినకరన్ గారికి ఫోన్ చేసి ప్రార్థించుకున్నాము.

దేవుడే సుఖ ప్రసవాన్నిచ్చి మా స్తుతి అందుకున్నారు. మనము గ్రహింపులో శ్రేష్ఠమైన రీతిలో ఎంతవరకు స్తుతించగలమో అంతగా దేవుని స్తుతించుట ప్రారంభించుట తెలిసికున్నాము. అనారోగ్యముతో బాధలలో ఉన్నవారి పట్ల దేవుడు మొదట దేవునిపట్ల కృతజ్ఞత కలిగిస్తారు. తర్వాత పొందిన అరోగ్యంపట్ల కృతజ్ఞులమై ఉండునట్లు చేస్తారు. మేమంతా నేర్చుకొనిన పాఠమొక్కటే మన జీవితం స్తుతి గీతాలు కావాలి. ప్రజలు మనలను చూచి దేవుని స్తుతించాలి. మనము నడుస్తూ వెళ్ళుచున్నప్పుడు ప్రజలు దేవుని స్తుతించాలి. వారు మనలను చూచినప్పుడు మన జీవితల్లో దేవుని వాక్యాన్ని వారు చదవాలి.

మొదట ప్రార్థన నేర్చుకొని స్తుతినేర్చుకోవాలి. స్తుతి, దేవుని గూర్చి గ్రహింపుతో, ప్రేమతో, కృతజ్ఞతతో ఉండుట మా అందరికీ నేర్పించిన క్రీస్తు వందనీయుడు.

ఈ అనుభవాలన్ని గమనించిన అల్లుడు శ్రీధర్ గార్కి ప్రభువే స్వయంగా కన్పించారు. సత్యాన్వేషణలో గొప్ప క్రీస్తు శిష్యుడయ్యాడు. మందుల కంపెనీలో ప్రధాన వ్యక్తిగా ఉద్యోగం చేస్తూ ఏ మందూవాడని విశ్వాసంతో జీవిస్తుంటే, మందులు వాడనందుకు దేవుడు వారికి బోనస్ రూపంలో సొమ్ము నిచ్చి మహిమపర్చుకున్నారు.

కీర్తనలు 103:13, 1 పేతురు 5:6,

దేవుని యందు భయభక్తులు గల వారిపట్ల జాలిపడునని గ్రహించాము. అందరమూ దేవుని చేతిక్రింద దీనమనస్కులమై జీవించుట నేర్చుకున్నాము. ప్రభువు ఆశీర్వదించగా చిన్నబాబుకు ఉషారాణితో వివాహమైంది.

కీర్తనలు 13:5

యెహోవా మా పట్ల మహోపకారాలు చేసియున్నాడు. నేను ఆయనను కీర్తించెదను. ఈ అనుభవాన్ని ఇచ్చారు. నేనును నా యింటివారును నేడు యెహోవాను ఏకముగా కూడి సేవించుట స్తుతించుట, నేను కోరిన కొర్నేలి కుటుంబముగా ఏ పోరాటాలు, వాగ్వదాలు లేని రీతిలో అద్భుతంగా మార్చారు. క్రీస్తు సారూప్యంలోకి మలచుచున్నారు. 2000 సం॥ ఆగస్ట్ 12 వ తేదీ నేను నా కుమార్తె అల్లుడు బాప్తీస్మం తీసుకున్నాము. మా అల్లుడుగారికి విశ్వాసం కల్గాక ఎన్నో సంఘాలు దర్శించి, తగిన రీతిగా వాక్యానుసారంగా బోధించు సంఘముకై వెదకి చివరకు క్రొత్తనిబంధన సంఘం పాస్టర్ గారైన హేమిల్టన్ గారి ఆధ్వర్యంలో జరిగే ప్రార్థనా మందిర సభ్యులుగా పెజ్జోను పేటకు వెళ్తూ, ఆత్మీయంగా గొప్ప విశ్వాసుల సహవాసంలో, వాక్య బోధలు, ఉపవాసకూడికలలో ఎడతెగక ప్రభువు ప్రేమలో సాగిపోవు కృపను మా అందరికీ యిస్తున్నారు. హల్లెలూయ. మా అల్లుడు బైబిల్ క్షుణ్ణంగా పఠించి పరవస్తు గారి సాక్ష్యం ద్వారా ప్రభావితుడై, తను ఉద్యోగం చేయు వారిమధ్య గొప్ప క్రైస్తవ సాక్షాన్నందిస్తూ క్రీస్తు కొరకు పరిచర్య చేస్తున్నారు. వారు తెలిసుకున్న ఆయన భావాలు.

1. పరిచర్య పిలుపే గాని పంచుకొనుటకు ఒక పదవికాదు.



2. పరిచారకులు ప్రజలకన్నా అధికులు కారు సంరక్షకులే.

పరిచర్య ఒక పళ్ళెము, ఒక తువాలు సమర్పణ లేని పరిచర్య నీరులేని చేను ఒక్కటే. ఎవరికైనా పరిచర్యలో అహం ఎంత తగ్గుతుందో, ఆనందం అంత హెచ్చుతుంది. విశ్వాసజీవితం తగ్గింపులోనే గానీ కిరీటాలు ధరించుటలో కాదు. అనుభవంలో పరిచర్య మగ్గుతుంది. నిస్వార్థంతో గుమాళిస్తుంది. నిజాయితీతో వర్ధిల్లుతుంది. చేయవలసిన సేవ చేయలేమేమోనని ఏమీ చేయక పోవడం విచారగ్రస్తము. మన జీవితాలను గూర్చి యితరులు దేవుని అనుచరులని తెలుసుకోవాలన్నదే మా అందరి విశ్వాసంలో కీలక భావన.

2 రాజులు 2:4.

మన ఇంటికి వచ్చుచూ పోవుచున్న వాడు భక్తిగల దైవజనుడని నేనెరుగుదును. సహోదరులు ఐక్యత ఎంత మనోహరమో గ్రహించాము.

2001 లో చిన్న బాబు బాప్తీస్మం తీసుకొన్న తర్వాత పెద్ద బాబు ఇంజనీరు రక్షణ పొంది నాన్నగారితో కలిసి ముంచడం బాప్తీస్మం పొందిరి. నేడు నమ్మకమైన విశ్వాసులుగా క్రీస్తు ప్రేమలో అభివృద్ధి పొందుతున్నారు.

కీర్తన 20:5 యెహోవా రక్షణను బట్టి విజయోత్సాహాన్ని పొందాము. అవసరాల్లోనే కాక అన్ని సమయాల్లో ప్రార్థిస్తాము. చిన్న బాబు సంతానముకై ప్రార్థించాము. 1 సమూ 7:37 వారికి దేవుడు సంతానభాగ్యమిచ్చారు.

కీర్తనలు 20:7 నీ కోర్కెలను సిద్ధింపజేసి, నీ కోరిక సఫలము చేయు వాగ్దానం విలువైనది. 2004 సం॥లో చిన్న కోడలు బాప్తీస్మం ద్వారా క్రీస్తును నమ్మింది. పెద్ద కోడలు ఆమెతో ఏకీభవించి రక్షణ బాప్తీస్మం పొందింది. నా ప్రార్థనా ఆలకించిన ప్రభువునకే ఘనత.

కీర్తనలు 29:11 దేవుడు తన ప్రజలకు సమాధానం కలుగజేసి ఆశీర్వదించును. అనే వాక్యము ఆధారంగా ఆయన ఇచ్చిన శాంతి, సమాధానాలు చాలా సమృద్ధిగా మాలో ఫలించాయి. మేము మా కోడలు, అల్లుడు వారి తల్లి దండ్రులను క్రీస్తు ప్రేమలో సహనం చూపుటనుబట్టి వారంతా మమ్ములను ఊహించలేనంతగా ప్రేమిస్తారు. ప్రేమ ఇస్తే మనం పొందుతాము. ఇంటి అవసరాలకోసం స్థలంలో పేచీలు వచ్చినప్పుడు అంతా ప్రార్థించాము. ఆ స్థలాలు కోల్పోకుండా కాపాడారు. మా అల్లుడు శ్రీధర్ అనేక స్థలాల్లో వాక్యోపదేశం, రక్షణాహ్వానం, అందించుట, యిట్టి అనుభవాల్లో కొనసాగుతున్నారు.

ప్రతి స్వల్పమైన, పెద్దవైన సమస్యలలో అద్భుత జవాబు పొందుతున్నాము. ఒకసారి నీటి కొరతకై ప్రార్థించగా ప్రభువు సహాయపడ్డారు. ఆ సమయంలో వవేచన జ్ఞానాత్మ ద్వారా ప్రార్థన చేసి సందేశాన్నిచ్చేవారు. గొప్ప వరాలనిచ్చారు. ఎందరో ఆత్మీయాభివృద్ధికి సహకారులుగా నుంటున్నారు.

**బొట్టు తీసివేయు అనుభవం :-**

బాప్తీస్మము తర్వాత బొట్టు పెట్టుకొనుట తీసివేయుట కూడా ఆందోళన కారణమైంది. చర్చిలో ప్రవేశించునప్పుడు బొట్టు తీసివేయుట, బంధువులు స్నేహితుల మధ్య బొట్టునుంచుకొనుట ద్వారా నా హృదయంలో కలవరంగా ఉండేది. మనుష్యులను సంతోషపెట్టి, నా విశ్వాసాన్ని దాచిపెట్టుట నాకు మనోబాధ కల్గించేది. బంధువుల నోటిమాట బాధ తగులకుండా జాగ్రత్తపడ్డాను గానీ దీనిపై జయము కావాలని భారంతో ఉపవాసముండి ప్రార్థించుకున్నాను. యెహోవా యందు భయభక్తులు కల్గియుండుట బహు ధైర్యము పుట్టించును. నిజమే ఇక ఎవరేమన్నా సరే క్రీస్తుకు సాక్షిగా ఉండుటకు నిర్ణయించుకొని బొట్టు పూర్తిగా తీసివేసాను. మనస్సు శాంతితో నిండింది. తృణమాత్రపు నరుల కేల భయపడాలి? అని ధైర్యం తెచ్చుకున్నాను.

క్రీస్తును తప్ప మరే యితర వ్యక్తులకు ప్రాధాన్యత నివ్వరాదనే నిర్ణయించుకున్నాను. ఇట్లు ప్రశాంతంగా జీవించే తరుణంలో నా భర్త బీ.పి.తో బాధపడే రోజుల్లో తగిన సమయంలో మందులు వాడనందున ఇంటి పని చేయించు సందర్భంలో ఎత్తునుండి క్రింద పడ్డారు. స్పృహలేదు. వెల్లకిలా పడినందున తల బొప్పికట్టింది. ఇక కోమా స్థితికి చేరుట తప్పదని భయపడ్డాము. స్కానింగ్‌తీసారు. వైద్యం చేసారు.
హెబ్రీ 13:5 నిన్ను ఎన్నడూ విడువను ఎడబాయని ప్రభువే అండగా ఉన్నారు. రక్తము గడ్డ కట్టిందని డాక్టర్స్ తెల్పారు. అల్లుడు గారి ద్వారా దేవుడు వర్తమానమిచ్చారు. నా భర్త బలహీనతలో పక్షవాత లక్షణాలు బయలుపడ్డాయి. బ్రెయిన్ ఆపరేషన్ చేయాలన్నారు. మా బిడ్డలు, సంఘస్తులు ఏక మనస్సుతో భారంతో ప్రార్థించారు. ప్రార్థన అసాధ్యములను సాధ్యము చేయునని నా భర్త కోలుకొనుట ద్వారా మా విశ్వాసం మరొక మెట్టెక్కింది.
యెషయా 53:5 ఆయన పొందిన గాయముల ద్వారా నా భర్త స్వస్థత పొందారు.

నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే. మా కుటుంబానికి గొప్ప వాగ్దానము. మరొక పర్యాయము నా భర్త (డయబెటీస్) షుగరు వ్యాధి ద్వారా నీరసించి పోయారు. మూత్రపిండాల్లో రాళ్ళున్నాయన్నారు. ప్రార్థనాయుధాన్ని ఉపయోగించాము. ఒకసారి నా భర్త ఒంటరిగా ప్రయాణిస్తుండగా చాలా నీర్సపడి (హైపోగ్లిసీమియా) అకస్మాత్తుగా షుగరు తగ్గుటవల్ల ప్రమాద స్థితి సంభవించింది. ఒక అపరిచితుడు పరిస్థితి గమనించి పంచదార నీళ్ళందించారట. వెంటనే ఆరోగ్యాన్ని పుంజుకున్నారట. ప్రభువే ఆ వ్యక్తి రూపంలో జీవజలాన్నందించారని నా భర్తగారి విశ్వాసం దృఢపడింది.

దేవుడు మా కుటుంబ సభ్యులనందరినీ స్వల్ప వ్యవధిలోనే కొర్నేలీ కుటుంబీకుల మాదిరిగా దీవించిన ప్రభువును సన్నుతించుచున్నాము.
కీర్తనలు 103:2 “నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారాల్లో దేనిని మరువకు. ఈ వాక్యం మాకు శిరోధార్యంగా శిరసావహించుట కిష్టపడువారంగా



99 Grace Vijaya 5

ఉన్నాము. ప్రభువునకే మహిమ.

ముగింపులో నా హృదయాంతరంగాల్లో ప్రభువు ఇచ్చిన ప్రార్థన వ్రాస్తున్నాను.

“పరలోకపు తండ్రీ, మీ పాదాలకు వేలాది స్తుతులు, వందనాలు చెల్లిస్తున్నాను. జికటమంటినుండి ఊబినుండి లేవనెత్తి అత్యున్నత వెలుగులోనికి నడిపించిన దేవా నీకు స్తోత్రము. మమ్ములను ప్రేమించి భూమిపై అవతరించి మా పాపాలకై సిలువలో బలియైన మీకు మా వందనాలు. మీ విలువైన పరిశుద్ధ రక్తంలో నాకు మా కుటుంబాలన్నింటికి రక్షణ నిచ్చి శాంతి సమాధానాలను నింపి, ప్రేమాను రాగాలతో జీవించు కృపనిచ్చిన మీకు ఎట్లు మా ఋణాన్ని తీర్చుకోగలము? మీరు ప్రేమించి ఇచ్చిన మా స్వంత గృహానికై మా నిండు వందనములు. మాకు ఆత్మీయ ప్రేమను పంచుచున్న విశ్వాస సభ్యులకు, ఆత్మల కాపరిగానున్న సంఘపాస్టరు గారికి క్షేమాన్ని దయచేయండి వారిని బట్టి మీకు కృతజ్ఞత చెల్లిస్తున్నాను. మాకు మంచి కుటుంబాన్ని, అల్లుడు కోడండ్లు విగ్రహారాధికులను నిన్ను ప్రేమించు వారిగా మాతో కలిసి నిన్ను ప్రేమించు ధన్యత నిచ్చినందులకై వందనాలు. యివన్నీ నీ ఉచిత కృపా బహుమానాలే. వీటినే నీ పట్ల ఎట్లు కృతజ్ఞత చూపగలను? ఏమివ్వగలను? నా మరణ పర్యంతరము మీకు విశ్వాసనీయంగా మంచి నమ్మకము గల సాక్షిగా జీవించి నిన్ను ఘనపరచి మహిమపరచు కృపనీయండి. నా యీ దీన ప్రార్థన పరలోకములో నీ దవళ సింహాసం చేరునట్లు కృపనీయండి. ప్రతి ఫలము ప్రసాదించండి. సమస్త ఘనత మహిమ ప్రభావాలు యుగ యుగములకు సదా చెల్లును గాక!

ఈ నా వినయంతో చేయు విన్నపాలు గల ప్రార్థన మా ప్రభువును మా ప్రియ కుమారుడు అయిన యేసయ్య నామమున తండ్రీ, కుమార పరిశుద్ధాత్మ నామములో మిక్కిలి వినయముతో బ్రతిమిలాడి వేడుకొనుచున్నాను నా ప్రియ తండ్రీ”, ఆమేన్! “నీ సన్నిధిలో మోకరించి, నీ నామమున సాగెదన్. నిన్నే ప్రేమించి సేవిస్తాను. నిరంతరము సాగెదన్, నే వెనుతిరుగను.”

నా ప్రభువునకు సదాస్తుతి ఘనత మహిమ చెల్లిస్తూ, చదవరులంతా మా ఆత్మీయ అభివృద్ధికి ప్రార్థించమనవి.

ప్రభువునందు మీ సోదరి, లావణ్య.



# స్వస్థపరచు యేసు సజీవుడైన నా కాపరి క్రీస్తు

శ్రీమతి. శైలజ

నిజ దేవుడైన క్రీస్తుకు వ్యతిరేకంగా జీవించే హిందూ సాంప్రదాయంగల కుటుంబంలో నేను జన్మించాను. నా పేరు శైలజ. నా బాల్యం అమ్మమ్మ తాతయ్యలవద్ద తెనాలిలో పామర్రు అనే గ్రామంలో గడిపాను. మతాచారాలు పాటించే పెద్దవారి మధ్య హిందూదేవతల పూజలు భక్తితో చేసాను. మా అమ్మగారి వూరు పెనుమత్స. నా విద్యాభ్యాసం కాకినాడలో పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేశాను.

1985 సంగలో వివాహమయింది. 1986 సంగలో ఒక బాబుకు తల్లినయ్యాను. నా భర్త ఒక వ్యాపారి. నాకు క్రీస్తు బోధల వివరాలు తెలియనప్పుడు 10వ తరగతి చదివే రోజుల్లో మా అమ్మ గారు అనారోగ్య పరిస్థితుల్లో క్రీస్తు స్వస్థత నిచ్చినందున, ఆమె క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. ఆమె ప్రభావం నాపై పడింది. ఒక్కొక్క శ్రమ ద్వారా క్రీస్తు సిలువకు ఆకర్శింపబడ్డాను.

**అమ్మగారి సాక్ష్యము :-**

నేను 10వ తరగతి చదివే రోజుల్లో అమ్మ రోగానికి గురై మరణావస్థకు చేరగా కృష్ణాజిల్లాలో ఇష్మాయేలు గారు ప్రార్ధించి అమ్మకు క్రీస్తు గురించి స్వస్థతాశక్తి గూర్చి తెల్పి, రక్షణ అనగా ఏమి? ఎలా ప్రార్ధించాలి? ఎట్లు సాక్షిగా జీవించాలి అనే వివరాలు అమ్మకు నచ్చాయి. పశ్చాత్తాపంతో క్రీస్తును ఆశ్రయించగా ప్రభువు తనను తాను బయలుపర్చుకొని ప్రేమతో ఆదరించి రక్షణానుభవాన్నిచ్చారు. మా నాన్న గారు రక్షణ పొందుటకు చాలా కాలం పట్టింది. తమ్ముడు కూడా అమ్మా, నాన్నల భక్తి ప్రభావానికి లోబడి క్రీస్తును నమ్మాడు. ఇష్మాయేలు గారి నడిపింపులో నున్న అమ్మకు ఒకసారి క్రీస్తు కన్పించి "అమ్మా, నీవు నన్ను నమ్మితే నిన్ను బ్రతికించి పూర్తిగా స్వస్థతనిస్తాను.'' అంటూ అభయమిచ్చి రక్షణానుభవాన్నిచ్చారు. అత్తగారి అనుమతితో మామిళ్ళ పల్లిలో క్రైస్తవ ఆరాధనలో పాల్గొని ఆధ్యాత్మింగా బలపడ్డారు.

మా అమ్మగారు నమ్మకంగా క్రీస్తును వెంబడిస్తూ భక్తి జీవితం జీవిస్తూ, బిడ్డలమైన నన్ను, తమ్ముడిని రక్షణలోనికి తేవాలని చాలా ఆశించారు. నేను ఆమె మాటలను నిర్లక్ష్యము చేసేదాన్ని.

"అమ్మా, నీవు నమ్మితే నమ్మావు మమ్ములను కూడా ఆ మతంలోనికి దింపకు నీకు బొట్టు లేదు. నాకు పెండ్లి జరుగుటకు ఆటంకాలుంటాయని నీ కాలోచన లేదా? కనీసం





మా యిద్దరి పెండ్లి పూర్తయ్యాక క్రీస్తు మతం స్వీకరించకపోయావా?" అంటూ విసుగ్గా ఉండేదాన్ని. మా అమ్మ మౌనంగా ఉండేది. అమ్మను సంతోషపెట్టాలనే ఆశతో పండుగలకు మాత్రమే అమ్మతో చర్చికి వెళ్ళుట కారంభించాను.

చదువుకొనేరోజుల్లో కాకినాడలో భోజనవసతి సరిగ్గా లేక చాలా అనారోగ్యం కల్గింది. చాలా బలహీనురాలినయ్యాను. అమ్మ నమ్మిన దేవుడిని కాదని మంగళ వారాలు ఆంజనేయస్వామి దగ్గరకు వెళ్ళి పూజించి కార్తీక మాసంలో ఉపవాసాలు నెలలతరబడి చేస్తూ కృష్ణానది స్నానాలకు వెళ్ళేవారం.

నా జీవితంలో గుర్తుంచుకోగల శ్రమలు, వ్యాధులు నిజదేవుని కనుగొనుటకు పునాదిగా మారింది. 1994 సంగలో నా దేహంలో వింత వ్యాధి కల్గింది. కుడి ప్రక్క వీపు వెనుక బాగంలో విపరీతమైన నొప్పివల్ల తరచుగా క్రిందపడిపోయేదాన్ని కొన్నిసార్లు కోమాలోకి వెళ్ళడం జరిగేది. ఈ పరిస్థితి గమనించి అమ్మగానీ, అత్తగారు గానీ నన్ను వెన్నంటి ఉండేవారు. ప్రభువు నాకు దయ ప్రేమ గ్రహింపు గల భర్తనిచ్చారు. వారు నా కష్ట పరిస్థితుల్లో కలిమి లేమిలో అండగా నుంటానన్న వాగ్ధానం నెరవేర్చువారైనందున దేవునికే నా కృతజ్ఞత చెల్లిస్తాను.

విభిన్న డాక్టర్లతో చికిత్స చేయించుకుంటున్న రోజుల్లో వేర్వేరు స్కానింగ్‌లు అవసరమగుట వల్ల కొన్ని వేల రూపాయలు వెచ్చించినను తగిన ఫలితము కన్పించలేదు. గాయిత్రీ నగర్‌లో గల మోజెస్ చౌదరి గారు, గుంటూరులో శాంతవర్ధన్ గారు క్రైస్తవ సాధువులను ఆశ్రయించి క్రైస్తవ పద్ధతిలో ప్రార్ధనలు చేయించుకున్నాను. స్థానికంగా ఉండే ఒక దైవజనుని సలహా మేరకు 7 సార్లు సంఘారాధనలో పాల్గొంటే విశ్వాసము కల్గుతుంది. వాక్యము నమ్ముట ద్వారా స్వస్థత కల్గుతుంది అని చెప్పగా నేను ప్రప్రధమంగా ఆరాధనలకు వెళ్ళాను. మొదటి వారంలోనే క్రిందపడే అనుభవం తగ్గింది. ప్రభుని కృప వల్ల 7 వ వారంలో పూర్తిగా తగ్గిపోయింది. మందులు వాడలేదు. కేవలం విశ్వాసం, ప్రార్ధన, వాక్యం ద్వారా ఆరాధనలలో పాల్గొనుట ద్వారా స్వస్థత పొందాను.

దేవుని మహాకృపవల్ల మా యింటికి సరిగ్గా ఎదురుగా నివసించే క్రైస్తవ విశ్వాసి ధనలక్ష్మి హయ్యర్ గారు నాకు ఆత్మీయ సోదరిగా ఆత్మీయంగా మెళుకువలు హెచ్చరికల ద్వారా నన్ను ఒక్కొక్క మెట్టు క్రైస్తవ విశ్వాసయాత్రలో తోడ్పడ్డారు. అమెరికాలో గ్లోబల్ తెలుగు క్రైస్తవుల అధినేత డాగచిగురుపాటి డేవిడ్ గారి వియ్యపురాలు ధనలక్ష్మి అక్కయ్య ప్రార్ధన తెనాలిలో విజయాంటీ ప్రార్ధన, నన్ను ప్రార్ధన ద్వారా దైవిక స్వస్థతకు మార్గాన్ని చూపించాయి.

నేను అనుభవానికి వచ్చుటకు పూర్వము అన్యురాలైన మా అత్తగారు ఏమంటారో నని భయపడి ప్రార్ధన చేసికొని అనుమతి అడిగాను. విగ్రహారాధన మానితే ఎలా? అని బెదిరించి ఆపుతారని తలంచాను. నా ప్రియ ప్రభువు ఆమె నోటిని మూసేశారు. "పోనీలేమ్మా,

ఏ దేవుడయితే నేమి? మనకు తగ్గుట చాలు వెళ్ళు" అన్నారు. ధనలక్ష్మి అక్కయ్య తోడుతో తరుచుగా గుంటూరులో నేడు అద్భుత ఘడియ టీ.వి ప్రసంగీకుల దగ్గరకు శాంతవర్ధన్ గారి దగ్గరకు ప్రార్ధనకు వెళ్ళుట అలవాటైంది. గతంలో ధనలక్ష్మి గారు నామకార్ధ క్రైస్తవులుగా ఉండేవారు. దేవుని శక్తి తెలియదు. బాబు వ్యాధి ద్వారా రక్షణ పొందారు. వారి చిన్న బాబుకు చాలా అస్వస్థత కల్గి, ఆ బాబు 8వ ఏట కోమా స్థితిలో నుండగా, శాంతవర్ధన్ గారు ప్రార్ధించారు. ప్రభువు ఆయనకు బయలుపర్చిన రీతిగా "మీ బాబు బ్రతుకుతాడని బాబుకు స్వస్థత ఉంది" అని తెల్పారు. నామకార్ధజీవితంలో నున్న ఆమె అప్పటినుండి గొప్ప విశ్వాసిగా మారి అప్పటినుండి నేటి వరకు ఆత్మల జాలరిగా నాలాంటి వారికి అండగా నున్నారు.

నాలో క్రీస్తుపట్ల విశ్వాసం స్థిరపడింది. నా వ్యాధి ఛాయలన్నీ రెండు నెలలో సమసిపోయాయి. నెలకొకసారి మాత్రమే సంఘారాధనలో పాల్గొనేదాన్ని. అందరూ ఎలా ప్రార్ధన చేస్తారో, వాక్య పరిచర్యలో వాక్యాన్ని ఎలా అర్ధవంతంగా తెల్పుట, గ్రహించి రక్షణానుభవం కల్గుటకు అవసరము ప్రాముఖ్య అంశాలను అవగాహన చేసికున్నాను. ధనలక్ష్మి అక్కయ్య చిన్నబాబు మాట నన్ను దేవునిలో క్రమంగా ఎదుగుటకు క్రమమైన పద్ధతిలో ప్రతి ఆదివారం చర్చికి వెళ్ళుటకు తోడ్పడింది. "నెలకొక సారి చర్చికి వెళ్ళుట ఏమి? తరుచుగా వెళ్ళలేవా?" ఆ చిన్నబాబు ప్రశ్న నన్ను ఆలోచింపజేసింది. ఏ సంఘంలో ఆత్మీయ అభివృద్ధి కల్గుతుందో ప్రార్ధన ద్వారా బయలు పర్చబడాలని ఆశించాను.

స్థానికంగా బేతేలు సహవాసం దొరికింది. బాప్తీస్మం తీసుకోవాలని ఆశపడ్డాను. అంతలో నా భర్తకు కాలు నొప్పి ఆరంభమయింది. ఎక్కువ సమయం నడువ లేకపోయేవారు. నాలో క్రైస్తవ విశ్వాసం అంకురించిన రీతిగా నా భర్త నన్ను గమనించి ఆయన కూడా క్రైస్తవ ఆరాధనలకు రావడం ఆరంభించి సరిగ్గా ఒక నెల వచ్చారు. మోజెస్ చౌదరి గారి సహవాసంలో ప్రసాద్ గారు దైవసేవకుడు తగిన వాక్యము ద్వారా శ్రద్ధతో ఉపవాస ప్రార్ధనానుభవానికి నడిపించగా నా భర్త ఆరోగ్యము కుదుటపడింది.

1998లో నా భర్తతో కలిసి బాప్తీస్మము స్థిరత కొరకే నా భర్త వ్యాధి ద్వారా క్రీస్తు మమ్ములనందరినీ సిద్ధపరచారు. మా బాబుకు 12 సం॥ మాత్రమే గాని చాలా భక్తితో మెలిగేవాడు. నా భర్త తన అవివేకాన్ని గుర్తించి, పశ్చాత్తాపపడి రక్షణానుభవాన్ని పొందారు. రోమా 8:28 దేవుని బిడ్డలకై సమస్తం సమకూడి జరుగుతాయని నమ్మాము.

దర్శనము ద్వారా నా కుమారునికి నీటిలో మునుగుట చూపించారు. నాకు నా భర్తకు కూడా రొట్టె ద్రాక్షారసం. తీసికొను విధానాన్ని చూపించారు. మా తల్లి మాత్రం "అమ్మా, విశ్వాసికి బాప్తీస్మం ద్వారా శ్రమలు వస్తాయి. తట్టుకోగలవా?" అని ప్రశ్నించింది. ఎవరికి చెప్పినా నిరుత్సాహ పరుస్తారని తలంచి ఎవరికీ తెలియకుండా ముగ్గురు కలిసి నిడుమోలు విశ్వాస మందిరంలో బాప్తీస్మం తీసుకొన్నాము. బాప్తీస్మము తర్వాత బొట్టు



తీయాలని తలంచిన నాకు, ముందుగానె దానిపై మమత తీసివేసారు. ఆటంకాలు లేనిస్థితిలో నన్ను భద్రపరచుట గొప్ప దైవసంకల్పం. 2 కొరింథి 5:1 యేసుక్రీస్తును హృదయంలో చేర్చుకున్న వారెవరైనా **బొట్టు తీయుట** నూతన సృష్టిగా మారిపోతారు.

ఒక జనవరి నెలలో సువార్త కూటాలు మా ప్రాంతంలో జరిగాయి. ఆ ఉదయం నుండి బొట్టు పెట్టుకోవాలనే ఆలోచన ఆరంభమయింది. అనుకోని రాతిగా నొసటిపై దురదగా ఉంది. బొట్టు ఆ స్థానంలో పెట్టాలనిపించలేదు. ఈ అనుభవాన్ని మా అమ్మతో చెప్పాను. అమ్మ గొప్ప ప్రార్ధనాత్మగల విశ్వాసి. చాలా అనుభవాలు దర్శనాలద్వారా పొందింది. నా ఆత్మీయ స్థితి కవసరమగు సలహాలనిచ్చేది. ఆ రోజుల్లో మేము వ్యాపారంలో కొందరి స్నేహితులలో ఉమ్మడి వ్యాపారం ఆరంభించాము. కొంత మోసం వల్ల 5 లక్షల సొమ్ము నష్టపడ్డాము. సొమ్మును తీర్చువీలు కుదురలేదు. వడ్డీ కట్టవలసి వచ్చేది. ప్రార్ధన చేయసాగాము. మా అమ్మకు దర్శనంలో ప్రభువు స్పష్టంగా బొట్టును గూర్చి వివరించారు. "అమ్మా, నీవు బొట్టు తీసివేస్తే క్రైస్తవ విశ్వాసిగా నిలిస్తే, మంచి ఆరోగ్యమిచ్చి 40 రోజులలో మీ అమ్మాయి ఋణాలన్నీ తీర్చి వేస్తాను. మీ అమ్మాయికి తెలియజేయి" అని చెప్పారు. యోహాను 14:6 విశ్వాసముంచి క్రీస్తు మీద ఆధారపడాలి. దేవుని మాటలను పూర్తిగా నమ్మాను. ఆశతో వేచియున్నాను. సరిగ్గా 40 రోజులలో అప్పులన్నీ తీరిపోయాయి. స్థిరాస్తులేమీ కోల్పోలేదు. వ్యాపారములో అభివృద్ధి కల్గింది.

అప్పులన్ని తీర్చేసాము. ఆ ప్రభువే లక్షరూపాయలు నిలువ మిగిల్చారు. దేవునితో శాశ్వత ఆనందం కోసం తాత్కాలిక సంతోషాన్ని పోగొట్టుకోవల్సి వస్తుంది. నిత్యానందాన్ని పొందేముందు మార్గంలో అసంఖ్యాకమైన బాధల్ని ఎదుర్కోవాలి.
1 కొరింథి 10:13

ఏ మానవుడు ఎదుర్కోలేనంత బలమైన శోధనల లేదనీ, దాని నుండి తప్పించుకొనే మార్గాన్ని దేవుడే ఏర్పాటు చేస్తాడని నిరూపించబడినవి. ఒకసారి మా అమ్మ మా వ్యాపారము కోసం ప్రార్ధిస్తూ ఉండేది. మా ఇల్లు అవసరమని చాలా మంది సలహాయిచ్చారు. కానీ జీవిత పోషణకై షాపు అవసరమని తలంచి దేవుని చిత్తానికై అందరమూ కనిపెట్టసాగాము. కీర్తనలు 147:3 గుండె చెదరిన వారిని బాగుచేసేవాడు దేవుడే.

ఆశ్చర్యపడే రీతిగా మా అమ్మకు చాలా సార్లు సందేశాన్ని ప్రార్ధనలో దర్శనం ద్వారా తెలియజేస్తూ ఆదరించే ప్రభువు కీర్తనీయుడు. మా గూర్చి దేవుని సందేశము ఏమనగా. బెంజీ సర్కిల్ దగ్గర ఒక షాపు మీకు అందునట్లు సహాయపడతాను. అది కుడి ప్రక్క భాగం తీసుకోండి. మీరంతా నా పట్ల విశ్వాసాన్ని కనుపరచి నమ్మి బాప్తీస్మం ద్వారా నన్ను ఘనపరచినందువల్ల ఈ షాపు స్థలాన్ని నీకు బహుమతిగా నేను ఇస్తాను. అని మాట్లాడారు. అంతేకాదు. 10 లక్షల ఖరీదు చేయు స్థలమునకు మొదటిగా 70 వేలు కట్టవలసి వస్తుంది. 7 వేలు మాత్రం చెల్లించి ఆ స్థలము భవిష్యత్తులో మీకు చెందుటకు

అంగీకరిస్తారు. దేవుడు చెప్పిన మాట ఖచ్చితంగా నెరవేర్చారు. 7 వేలు మాత్రం కట్టగలమని అడుగగా, సరే చాలునని అంగీకరించుట దేవుని మహా కృపగా భావించి స్తుతించాము. నా జీవితంలో ప్రభువు స్పష్టంగా చూపిన మరొక అద్భుత కార్యము.

నాకు అప్పుల బాధ తీరిన తర్వాత ఒక లక్షరూపాయలు ఆదాయము మిగిలింది. గనుక మా పుట్టింటివారి అవసరాల్లో సహాయపడుటకై అమ్మకు ఆ సొమ్ము అందించాను. అయితే ప్రభువు దర్శనం ద్వారా మాట్లాడారు. తన బిడ్డలను ఆస్థికర్తలుగా చేయు దేవుడు వందనీయుడు.

"అమ్మా, నీ కుమార్తె సొమ్ము ఆమెకే తిరిగి ఇచ్చివేయి."

అయితే అమ్మ ప్రార్థన ఆశ్రయించి ఆ సొమ్ము ఏమి చేయాలో అడిగి తెలుపమన్నాను. ప్రతి చిన్న అనుభవానికి దేవుని సంప్రతించు విధానాన్ని అలవాటును నేను, మా అమ్మ విశ్వాస జీవితంలో నేర్చుకున్నాము. డబ్బు బంగారు రూపంలో ఉంచితే మంచిదని ప్రభువు సలహా యిచ్చారు. నడుముకు వడ్డాణం కొనడానికా డబ్బు సరిపోతుంది. మధ్య సిలువ గుర్తు ఉండాలి. ఆస్తి నేను ఆశీర్వాదంగా యిచ్చాను అన్నారు.

వివరాలు తెల్పారు. ఒకటిన్నర బిస్కెట్ బంగారంతో ఉండాలని కూడా తెల్పారు. దేవుని మాట పాటించి వస్తువు చేయించి సిలువ రాళ్ళతో చేయించి "దేవుని మాట" అని వ్రాయించాము. ఎవరి విశ్వాసాన్ని బట్టి దేవుడు వారికి జవాబిస్తారని నమ్మాము. ఆస్థి బంగారు రూపంలో భద్రపరిచిన క్రీస్తును కీర్తించాము.

**మాకు కల్గిన ఏకైక పుత్రుడు విద్యాభ్యాసం :-**

విగ్రహాలకు దూరంగా మా బాబును విశ్వాసంలో పెంచాము. వాడు బాల్యము నుండి మా అమ్మ ప్రార్థనలో బయలుపర్చిన రీతిలో చదివిస్తున్నాము. విద్యాభ్యాసం ఖర్చుకూడా ఆమె తన యిష్టతలో సహకరించి ఆనందిస్తుంది. మొదటి తరగతినుండి 9 వ తరగతివరకు విజయవాడ బిషప్ అజరయ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదివేవాడు. ప్రతిరోజు ఆటపాటలతో కాలం వ్యర్థపరుస్తున్నాడని బాబు 7వ తరగతిలో నున్నప్పుడే దేవుని హెచ్చరికను బట్టి దూర ప్రాంతాల్లో చదవడానికి ప్రోత్సహించారు.

మా దగ్గర బంధువులు కర్నాటకలో మంచి స్కూల్ కాలేజి అధినేతలుగా నున్నారని ఎరిగి బాబును 9వ తరగతిలో స్థలంలో అతి అద్భుతంగా సంవత్సరములో మధ్యకాలంలో పరిమితంగానున్న విద్యార్థుల సంఖ్యనుబట్టి క్లిష్ట పరిస్థితులలో ఒక్క సీటు ప్రభువే సిద్ధపరచి దేవుడే మాకిచ్చాడు. ఈ నిర్ణయము దేవుడు జరిగించాడు కావున ఏ బెంగ చింతా లేక మమ్ములను దివ్యంగా దేవుని ఘనపర్చి సేవించు ధన్యతనిచ్చారు.

బాబు యింటర్ చదివే రోజుల్లో అమ్మ బంధువుల ఇంటిలో అమెరికాలో వుండేది. ఆమెకు ప్రభువు డాక్టర్ చదువుతాడని చూపించి వాగ్ధానమిచ్చారు.



102 Grace Vijaya 5

బాబుకు మాత్రము ఇంజనీరింగ్ చదువు ఆశ ఉండేది. మంచి మార్కులతో పాసయ్యాడు గనుక రెండు కోర్సులలో ప్రవేశానికి అవకాశముంది. ఇంజనీరింగ్ సీట్లకై కౌన్సిలింగ్ సమయంలో ఇంటర్ సర్టిఫికెట్లు అందలేదు. అప్పటికే మెడికల్ కౌన్సలింగ్ పూర్తయింది. ఖాళీ లేమీ లేవు. దేవుని చిత్తంలో బాబు ఉన్నాడు. గనుక మెడికల్ కౌన్సిలింగ్ రద్దయింది. ఆ తర్వాత రెండు నెలకు తిరిగి కౌన్సిలింగ్‌కై బాబు పేరు పిలిచారు.

మా అమ్మకు దేవుడిచ్చిన మాట ఆధారంగా ఈ పిలుపు సమకూడి జరిగిందని దేవుని స్తుతించాము. బాబు స్వయంగా తానే ఇంటర్వ్యూలో తన నిర్ణయాన్ని తెలిపి ఫీజు కట్టి డెంటల్ డాక్టర్ కోర్సులో జాయిన్ అయ్యాడు.

ఇట్టి రీతిగా మా కుటుంబమునకు అనేక రీతులలో ఆదుకొని మేలుచేస్తూ, మా విశ్వాసాన్ని దర్శనాల ద్వారా స్థిరపరుస్తూ నడిపించుచున్నారు. మా స్వకీయులంతా ఈ గొప్ప దేవుని నమ్మాలని ప్రార్థించుచున్నాము.

ఒకసారి నా భర్తకు కడుపు నొప్పివచ్చింది. చాలా బాధపడ్డారు. ప్రక్కింటివారి సహాయంతో ఆస్పత్రిలో చేర్పించాము.

I.C.U లలో ఉంచారు. తగ్గలేదు. దేవుని విశ్వాసంతో ప్రార్థించి వేచియున్నాము. "ప్రభువే సందేశమిచ్చి ఆస్పత్రి మార్చండి." అన్నారు. ఆస్పత్రి వారిని ఒప్పించి వేరే ఆస్పత్రికి మార్చాము. మందులిచ్చారు. స్వల్ప వ్యవధిలో పూర్తి స్వస్థత పొందారు. ఒక్కవారంలో స్వస్థత నిస్థానని దేవుని మాట మా అమ్మ ద్వారా తెలియ జేసి మాట స్థిపరచిన ప్రభువు వందనీయుడు.

నేడు మా బాబు విశ్వాసిగా స్నేహితుల మధ్య ప్రభువును ఘనపరుస్తున్నాడు.

అమ్మా" మనం క్రైస్తవులమే కదా" అని అడుగుతాడు. అంతేకాదు స్నేహితులతో కలిసి బెంగుళూరులో ప్రార్థనలకు వెళ్తూ ఆత్మీయ మేలు పొందుతున్నాడు. ఉపవాసంతో ఉంటూ స్నేహితులతో తమ హాస్టల్‌లో ప్రార్థించు కుంటూ విశ్వాసంలో ఎదుగుతున్నారు.

దేవుని ఎరుగుట వ్యర్థంగా కాలయాపన చేయు యువతకు భిన్నంగా పిన్నవయస్సులో ప్రభువు కృపవల్ల రక్షణాను భవంలో ఆత్మీయంగా ఎదుగుతూ సాగిపోతున్న ప్రభువు ప్రేమ కృప నడిపింపుకై దేవుని స్తుతిస్తున్నాము.

**నాన్న గారి రక్షణ :**

నాకు ఒకే ఒక తమ్ముడున్నాడు. 1990 లో మా తమ్ముడు యింటిలో అలిగి పారిపోయాడు. 7 సుదీర్ఘ సంవత్సరాలు మేమంతా చాలా దుఃఖంతో కనిపెట్టాము. అమ్మ బెంగపెట్టుకొని 12 సం॥ ఉపవాస దీక్షతో రొట్టె పానీయాలతో అన్నం మాని జీవించింది.

ఒక భక్తుని ప్రవచనము ప్రార్థనలో కనిపెట్టి చెప్పారు. దేవుడే ఓదార్చాడు. మా నాన్నగారు ఒక షరతుపెట్టుకున్నాడు. మా తమ్ముడు క్షేమంగా యింటికి వస్తేనే రక్షణ బాప్తీస్మం తీసికుంటాననుకున్నారు.

అద్భుతంగా తప్పిపోయిన కుమారునివలె వచ్చిన తమ్ముని ఆప్యాయంగా చేర్చుకొని వెంటనే బాప్తీస్మం ముంచడం ద్వారా తీసికొని దేవుని స్తుతించారు. బాబు కాస్త యోగ్యుడైన తర్వాత, వయస్సు 40 సంవత్సరాలయింది. ఎవరు చేసికుంటారని అందరూ తలంచారు. ప్రభువు మరలా మాట్లాడారు.

“మోషేకు ఎంత వయస్సులో పెండ్లయింది? 40 సం॥ తర్వాతనే కదా! నేనే అమ్మాయిని చూపుతానన్నారు. అదే రీతిగా వయస్సు సరిపడిన విశ్వాసి, ఉద్యోగం ప్రభువు మా తమ్ముడికిచ్చి మా విశ్వాసాన్ని బలపరచారు. తమ్ముడు కూడా నమ్మి రక్షణను స్వీకరించి బాప్తీస్మం నాన్నగారితోనే తీసుకున్నారు. ఇక నా విశ్వాస యాత్రలో అనేక గొప్ప వాగ్ధానాలిచ్చి నడిపించారు.

ప్రకటన 3:10 నేను నిన్ను కాపాడెదను.

“అమ్మా పరలోకపు తాళపు చెవినిస్తాను. అన్యజనులలో నిన్ను సాక్షిగా ఉంచుతాను నిన్ను తలగా ఉంచుతాను గాని తోకగా ఉంచను. నా కృప నీకు చాలు అనే మాటను గాలిలో అక్షరాలు రూపంలో చూపించారు. అంతము వరకు నా చేయిపట్టి నడిపిస్తాను. నమ్మకస్తురాలిగా జీవించు విశ్వాసంలో సాగిపో

‘నడిపిస్తాడు నా దేవుడు” అనే పాట నిత్యము పాడుకుంటాను.

అనేక పాటలు నోటితో పాడుటకు ప్రభువే సాయం యిస్తాడు. ఒంటరితనంతో నా సన్నిధి ఉంచి నిన్ను లోక పరిస్థితులు వేరు పర్చేలా దేవుని ప్రార్ధిస్తాను.  మాకు స్వస్థత నిచ్చిన సజీవునిగా మాట్లాడే క్రీస్తు నా రక్షకుడు.

నడిచెదనే ప్రభు యేసునిలో నడిచెదన్ ప్రభు హస్తములో హల్లెలూయా!







# మాట చెప్పి నెరవేర్చిన ప్రభువు నా రక్షకుడు

శ్రీమతి. ధనలక్ష్మి.

నా పేరు ధనలక్ష్మి. హిందూ కుటుంబంలో పూజలు చేస్తూ మా పూర్వీకులు, నేటి తరంలో ఎందరో హిందువులుగానే ఉన్నారు. నా పట్ల ప్రభువు దయకల్గి నా యింటి ప్రక్క హిందూ మతంలోనుండి క్రీస్తును నమ్మిన విశ్వాసుల మాటలు, వారిలో క్రీస్తు ప్రేమ నన్ను క్రీస్తుకు పరిచయం చేశాయి. మాది కృష్ణాజిల్లా వేటూరు దగ్గర ఒక పల్లెటూరు. అత్తమామలు తోట్లవల్లూరులో చాలా స్థిరపడి  బలగమున్న కుటుంబాలలో చివరి అబ్బాయికి కోడలినయ్యాను. నా పుట్టింటి వారు 5 గురు అన్నదమ్ములు, నలుగురు అమ్మాయిలలో చివరమ్మాయిని. నా భర్తకు డ్రామాలు, పేకాటపిచ్చి. సరదారాయుడు. పెద్ద ఉద్యోగం చేసేవారు. ఉద్యోగరీత్యా అనేక ఊర్లుతిరిగాము. నాకు యిద్దరు కుమారులు ఒకే ఒక కుమార్తె కల్గారు. నా కూతురును ఆడపడుచు అబ్బాయికే పెండ్లి చేశాము. నేను మాత్రమే ప్రభుని ప్రేమ తెలిసికొన్నాను. కుమార్తె నా మాట పట్టించుకోక లోకాశ, ధనాశతో వడ్డీ వ్యాపారంలో సంపాదనలో జీవించేది.

మా అన్నయ్యకు మా అక్కకూతురినే వివాహం చేసాము. అన్నయ్యకు నేను క్రీస్తు గొప్ప దేవుడని, రక్షకుడని, వ్యాధులు బాగు చేయువాడని, మన పాపాలకై చనిపోయి లేచాడని మరలా రెండవ రాకడలో రాజుగా వస్తాడనీ, మనము మంచి జీవితం జీవించి దేవుని వైపు చూస్తూ బ్రతకాలనీ ఎన్నో దైవ సంబంధమైన సత్యాలన్నీ నాకు తెలిసిన రీతిలో చెప్తూ ఉండేదాన్ని. దేవుడు మా కుటుంబాల్లో రక్షణ కార్యాన్ని సిద్ధపర్చినందున వ్యాధి ద్వారా మా అన్నయ్యను సంధించారు. చాలా భయంకరమైన వ్యాధిలో చాలా బలహీనమయ్యాడు. నా మాటలు విన్నాడు. యేసుప్రభువు మందిరానికి వెళ్ళి దేవుడిని ఆశ్రయించి. తన బలహీనతలు, పాపాలు సిలువ చెంత ఒప్పుకున్నారు. పశ్చాత్తాపంతో గొల్లున ఏడ్చాడు. స్వస్థత నిమ్మని కోరిప్రార్ధించాడు. ప్రభువు అద్భుతంగా అన్నయ్యను దర్శించారు.

ప్రభువు తెల్లని సింహాసనంపై ఆశీనుడై గంభీరంగా కూర్చున్నట్లు చూచాడు. నీ పేరు యేసేబుగా మార్చుకో నిన్ను రక్షించి నడిపించగలను. నీ భార్య పేరు సువార్తమ్మగా మార్చుకోమని చెప్పు. నీ కుటుంబం నా సేవ చేస్తారు. నా హృదయానుసారుడైన దావీదు పేరు నీ కుమారునికి దావీదని చెప్పు.” ఈ విషయాలన్నీ యోసేబుల అన్నయ్య భార్యకు చెప్పగా నమ్మలేదు.

వెంటనే భార్యపై తెల్లని పావురము వచ్చి వ్రాలింది. నీపేరు సువార్తమ్మ నమ్ము. నా సేవకు సహకరించు అని హెచ్చరించారు. ప్రభువు మా అన్నయ్యతో

"యోసేబూ, భయపడకు. ప్రభువుమైన నేను నీకు, అందరికీ నూతన జన్మయిచ్చాను. నీ ప్రార్థన ఆలకించాను" అన్నారు.

"ప్రభువా, నీ సేవ ఎలా చేయాలి? ఎలా బ్రతకాలి? నాకే దైనా దారిచూపు ప్రభూ అని మా అన్నయ్య దీనంగా ప్రార్థించాడు. దయామయుడు పేదవాడయిన మా అన్నయ్యను మరలా దర్శించారు.

"యోసేబూ, నీవు పొలము వెళ్ళి కష్టపడేపని లేదు. నీకు అర ఎకరపొలము నిస్తాను. గేదెనిస్తాను." వారి అవసరాలన్ని ప్రభువే స్వయంగా చెప్పి తీరుస్తూ నడిపిస్తున్నారు. నేడు పాస్టర్‌గా మారి అనేకుల రక్షణకు సంరక్షకుడై దేవుని మహిమ పర్చు మంచి సాధనముగా నుంటున్నాడు.

నా జీవితం చాలా యిరుకులు యిబ్బందులమయమై పోయింది. తాను నిలిచి ఉన్నానని తలంచేవాడు పడిపోకుండా చూచుకోవాలి అనే మాట పాటించలేదు. మా అన్నయ్య సేవకునిగా మారుటకు నా సాక్ష్యాన్ని తెల్పి క్రీస్తు దగ్గరకు నడిపించిన నేను చాలా వెనుకకు జారి పోయాను.

ఒకసారి "అన్నయ్యా, నాకు ఆర్థిక స్థితిసరిలేదు. నీవు, నీకు పుట్టిన కుమార్తెను బాగా చూచుకుంటున్నావు. నేను నీ తోడబుట్టిన చెల్లెల్ని కదా! ఏమయినా సహాయం చేయలేవా?" అని ఆర్థించాను. దేవుడు గొప్ప దేవుడని తెలిసి కూడా తిరిగి హిందూ దేవతలను ఆశ్రయించి అనేక పుణ్య క్షేత్రాలు తిరిగాను. దేవుడు నా జీవితాన్ని గమనిస్తూనే ఉన్నారు. ఒకసారి "ఏయ్" అని పిలిచినట్లుంది. వెంటనే ఎవరయ్యా నన్ను పిలిచింది?" అని అడిగాను.

ఒక తాటి ఆకు చేతితో పట్టుకొని నిప్పు ముట్టించి, అది కాలుచుండగా, నాకు చూపించి ఇలా కాల్చివేసేస్తాను. అగ్నికాహుతి అవుతావు. నీ జీవితం సరిలేదు. అనే భావంతో నన్ను మందలించారు.

నన్ను నేను గుర్తుంచుకో గల్గాను. ఎంతగా దేవుని సన్నిధికి దూరమయ్యానని తిరిగి "అయ్యా, పాపిని నన్ను క్షమించు" నాకు తెలియలేదు. నేనే స్థితి ఎదుర్కొనగలనో నేను ఆలోచించలేదయ్యా. ప్రభువా నాకు నీ పరలోకం, నరకం చూపించయ్యా, నన్ను నీ బిడ్డనుగా చేసి నడిపించయ్యా" అని ప్రార్థించాను. నా హృదయ స్థితి ఎడారిగా ఉన్నదని చూపించారు. రాయిరప్పలు ఉన్న పచ్చదనం లేని స్థితిని నేను చూచుకున్నాను. "నన్ను నా భర్తను కూడా మార్చుండయ్యా అని ప్రార్థించగా, మరలా మరొక దర్శనం చూపించారు.

పచ్చని తోట, మడులు, చెట్లు పూలతో చూచాను. అవి చాలా అందంగా ఉన్నాయి. ఒక పెద్ద తెల్లని పూవు ఎవరినీ అడగకుండా కోసేశాను. మా అన్న భార్య తెల్లని వస్త్రాలతో నన్ను నేరస్తురాల్నిగా చూస్తుంది. వెంటనే ఆమె కాళ్ళు పట్టుకున్నాను.





దయతో క్షమించు అని వేడుకున్నాను. దేవునికి దేవుని సేవకులకు వ్యతిరేఖంగా జీవిస్తున్నానని గ్రహించాను. దేవుడు నన్ను పూర్తిగా క్షమించారు. క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాను. నేను ఆత్మీయంగా దగ్గరలోనున్న సహవాసంలో క్రీస్తును ప్రేమిస్తూ వాక్యాన్ని శ్రద్ధగా చదువుకుంటూ ఆత్మీయంగా బలపడ్డాను.

నా ఏకైక కుమార్తెను లోకాశల నుండి విముక్తి చెంది క్రీస్తును ప్రేమించమని పశ్చాత్తాపంతో క్రీస్తు రక్తంద్వారా లభించే రక్షనానుభవం పొందాలని నాకు తెల్సిన బైబిల్ వాక్యాలెన్నో తెల్పి హెచ్చరించాను. అయోగ్యురాల్ని, ఎన్నికలేని వెట్టిదాన్నయిన నన్ను ప్రభువు ఎన్నుకొని నా బిడ్డ దర్శనం పొందు కృపనిచ్చారు. నా కుమార్తెకు ప్రభువు దర్శన భాగ్యమిచ్చారు.

"అమ్మా, నీ కొరకు నేను మరణించాను నా చేతులు చూడమ్మా, నా కాళ్ళు చూడు." ఆ మాట విని గాయాలలో రక్తం కారడం చూచి ఏడ్వసాగింది. చొక్కా జరిపి ప్రక్కలో గాయాన్ని కూడా చూపించారు." దుఃఖంలో పశ్చాత్తాపంతో నా కుమార్తె తన పాతరోత జీవిత విధానానికై సిగ్గు పడింది క్షమాపణ కోరింది.

"అమ్మా, వడ్డీవ్యాపారం మానెయి. నన్ను వెంబడించు అని హెచ్చరించారు.

నా కుమార్తె క్రీస్తును. రక్షికునిగా స్వీకరించింది. ఆమెకు అనేక శ్రమలు వచ్చాయి. బిడ్డలకు వివాహాలు చేసింది. భర్త యిల్లు వదిలి ఎటూ వెళ్ళి పోయాడు. ఒంటరిగా ఉంటూ క్రీస్తు సహవాసంలో ఎడతెగక ఉంటూ ఆత్మీయంగా శక్తిని పొందింది. వడ్డీ డబ్బులు కొన్ని లక్షలు నష్టమయిన ప్రభువు మాట పాటించి అన్నీ వదలిపెట్టింది. దొంగలు పడి మిగిలిన డబ్బు బంగారం తీసికెళ్ళారు.

దేవునిలో ఉండే రోజుల్లో ప్రభువా నాకు విశ్వాసం నీపై బలపడుటకొక గుర్తుగా ఈ పెరట్లో చెట్టు ఎండింది. దాని బ్రతికించి చూపించవా? అని అడిగింది. గిద్యోను గుర్తు అడిగినట్లు అడిగింది. దీర్ఘ శాంతంగల కృప గల దేవుడు తెల్లవారేసరికల్లా ఆమొక్క పచ్చనిదిగా చూచింది.

అత్యాసక్తితో దేవుని మహిమను గూర్చి దేవుని ఘనపరచి, ఆరాధించింది. దేవుడు స్పష్టంగా స్వరంతో మాట్లాడాడు. "అమ్మా, శ్రమల వల్ల నీవు సువర్ణంగా మార్చబడతావు." తెల్లని బట్టలతో ప్రభువు కన్పించి" భయపడి చూస్తున్నావేమ్మా అంటూ తలపై ప్రభుని చేయి పెట్టి ఆశీర్వదించి ప్రార్థించాడు. 2005 సం॥లో బాప్తీస్మం తీసికుంది. నేనుకూడా ఆత్మీయంగా స్థిరపడి 2004 లో బాప్తీస్మం తీసికున్నాను.

నా కుమార్తె బాప్తీస్మం తీసికొనిన 15 రోజులకు మా అక్క తెల్లని దేవదూత రూపంలో వచ్చి పైకి ఆకాశంవైపు పయనిస్తున్నట్లు చూచింది. మా అమ్మాయికి 50 సం॥లో వయస్సుంది మరణించే వయస్సు కాదుగాని మరణాన్ని చూపిస్తున్నారేమోనని గ్రహించి. "ప్రభువా నన్ను కూడా యిదే స్థితిలో చేర్చగా పరలోకానికి పైకి వెళ్తానా?" అని అడిగింది. పాస్టరు గారి

రూపంలో ప్రభువు మరలా మాట్లాడారు. "వస్తావా?" ప్రభువా, అప్పుడే రానయ్యా, ఈ లోకంలో కొన్ని రోజుంటాను. అని ప్రాధేయపడ్డాను.

ఆ రోజు దర్శనంలో "ఇదిగో ఈ చీటీ తీసికో నీకు 23 నంబరు గది నిర్ణయించాను. నీకు పరిచర్య చేయడానికి పెద్దమ్మ వస్తుంది." అని చాలా స్పష్టంగా నేను స్థలం యోహాను 14:లో నేను స్థలం సిద్దపరచ వెళ్తున్నాను. నా యింట అనేక నివాసములు గలవు అన్నమాట ప్రకారం ఆమె గది నంబర్ 23 స్పష్టంగా చూపారు. ఆ తెల్లవారి ఉదయం 3 గం. సంయములో చాలా ప్రశాంతంగా అందరూ నిద్రిస్తున్న సమయంలో ప్రభువు చెప్పినట్లు ఆయన సన్నిధిలో చేరింది. ఏ వ్యాధి లేదు. ప్రభువే తన రాజ్యానికి అహ్వానించి నివాసం 23 వ గది అని తెల్పి. ఆమెను నిత్య విశ్రాంతిలో, శృంగార నగరంలో కన్నీరు కష్టాలు లేని ప్రదేశానికి చేర్చారు. హల్లెలూయా!

నా భర్త త్రాగుడు మాన్పించారు. మూడు సంవత్సరాల క్రితమే నేను బాప్తీస్మము తీసుకొని క్రీస్తు ప్రేమలో స్థిరపడ్డాను. చుట్టుగుంట విజయవాడలో మా అమ్మాయి కాపురం కాగా బెజవాడ భక్తులు మా స్వగ్రామం మంటాడలో మమ్మును విశ్వాస జీవితంలో స్థిరపరిచారు.

నేను దేవుని తెలిసికొన్న రోజుల్లో ఒక అద్భుతం జరిగింది. నా కుమారుడు డ్రైవరుగా ఉండే రోజుల్లో స్మగలింగు వస్తువులు చోరీలో లారీలోడు వేయగా అతను కూడా జైలుపాలయ్యాడు. అన్యాయముగా సహిస్తున్న నా బిడ్డను చూడడానికి రాజమండ్రి జైలుకు వెళ్లగా అతను జడ్జీగారింట్లో పరిచర్య చేయుట గమనించాను. కన్నీటితో జడ్జీగారి భార్యతో నా బిడ్డ అమాయకుడని విడుదల చేయవలసిందిగా ప్రాధేయపడ్డాను. దేవుని ప్రార్థించుట నేర్చుకున్న నేను నా పాపాల్ని నా బిడ్డ పాపాల్ని క్షమించమని అబ్రహాము లోతుకోసం ప్రార్థించనట్లు ఏడ్చాను. ప్రభువును కన్నీటితో ప్రార్థన చేయుట ద్వారా వెంటనే దర్శనం గానీ, స్వరం గానీ నన్ను ఆదరించేది. నా బిడ్డను గూర్చి ఒక బిస్కెట్ ప్యాకెట్‌తో నా ప్రభువు వచ్చి" అమ్మా, నీ కుమారుడు 2 రోజుల్లో విడుదలయి వస్తాడు. ధైర్యంగా ఉండు" అన్నారు. దేవునికి స్తోత్రం చెల్లించాను.

నా బిడ్డ కడుపులో ఉన్నప్పుడు నా భర్త నన్ను ఆదరించని పరిస్థితుల్లో ప్రభువుకే మొఱ్ఱపెట్టాను. అనుకోని విదంగా నన్ను ఆర్థికంగా నిలబెట్టి పోషించారు. "దుఃఖపడవద్దమ్మా, నా బిడ్డనుగా నిన్ను చేసికున్నానని" అభయమిచ్చారు. నీ ధనము పరలోకంలో ఉంది. ఈ లోకాశలు నీకు వద్దు అన్నారు. విలాప 2:18 రోజూ రేయి మొదటిఝామున ప్రార్థించుట అలవాటయింది. నా ఏకాంతంలో దేవునితో గడుపుట శ్రేష్ఠమైన సమయంగా భావిస్తాను. 2007 సంIIలో నీ భాష్ప బిందువులు తుడుస్తానమ్మా, నీ బిడ్డ నా దగ్గరలో ఉంది." అని ఆదరించిన నా ప్రభువే నాకు అండ. ఆశ్రయము. ప్రార్థన ద్వారా నా అనారోగ్యాలకు స్వస్థతనిస్తూ నన్ను కనిపెట్టి చూచుకుంటున్నారు. దేవుడేనా ఆశ్రయము. నా కోట, నా





దుర్గము నమ్మదగిన నా సహాయకుడైయున్నాడు. బైబిల్ క్రమంగా చదవాలని తలంచి ఆదికాండం మొదలు అపోస్తలుల కార్యల వరకు నేటికి చదివాను. ప్రవక్తలతో ఎలా మాట్లాడారో దేవుని ఉద్దేశ్యాలు మనుష్యులపట్ల ఎట్లుండునో గ్రహించే కృపనిచ్చారు.

"అయ్యా, నాకు నీ వాక్యంలో ఆశ్చర్యమైన సంగతులు గ్రహించునట్లు నా ఆత్మీయ నేత్రాలు తెరవండి. అని ప్రార్థించాను. ప్రభువే నాకు ఆధిక్యతనిక్చి నడిపిస్తున్నారు.

"నీ స్వరంతో మాట్లాడు ప్రభువా" అని ప్రాధేయపడి ప్రార్థించుచున్నాను. అదే రీతిగా నన్ను గుర్తుంచుకొని కాపాడు ప్రభువు అని ఆయన పాదాలపై పడి స్తుతించి కృతజ్ఞత చూపుతున్నాను. నాకు జక్కయ్య కథ అంటే ఇష్టం. పేరుపెట్టి పిలిచి, యింటికి చేరిన యసయ్య మంచిదేవుడు. శతాధిపతి సేవకుని కోసం అడిగితే మాట మాత్రంగా సెలవిచ్చి స్వస్థపర్చిన ప్రభువు. అద్భుతాలు చేసే ఆశ్చర్యకరుడైన యేసు.

కీర్తనలు, సామెతలు యెషయా గ్రంథంలోని వాగ్దానాలు ఎక్కువగా ధ్యానం చేయడం నాకు పరమానందాన్ని కల్గిస్తుంది. పాపినైన నన్ను రక్షించి, పేదరికంలో నాకు అండగా నుండి, వెఱ్ఱినతంలో నున్న నాకు జ్ఞానము మిచ్చి నడిపించిన నా ప్రభువు, నా రక్షకుడు. 1 కొరింథి 1:27-30

దేవుడు వెఱ్ఱివారిని ఏర్పరచుకొని జ్ఞానులను సిగ్గుపరచువాడు. లోకంలో ఎన్నికలేని వారిని, తృణీకరింపబడినవారిని ఏర్పరచుకున్నాడు. ఎట్టి అర్హతలేని నన్ను ప్రేమించిన యేసుకు నేనేమివ్వగలను?

నా రక్షణ పాత్ర చేబూని దేవుని కృపకై వేడుకుంటున్నాను
నా కోసం నా కుటుంబం రక్షణ కోసం దయయుంచి ప్రార్థించమనవి.
"నీ పాదం మ్రొక్కెదన్ నిత్యము జీవించి నిన్నే పాడి కీర్తించెదన్.



# అక్షరాలు రాని నన్ను అద్భుతంగా కాపాడిన రక్షకుడు నా క్రీస్తు

శ్రీమతి.సుశీల.

నా పేరు సుశీల. నా తండ్రి, తల్లి విగ్రహారాధీకులు, పేదవారు. వెంకటేశ్వర్లు, అమర లింగమ్మ గార్లు. మేము నలుగురము బిడ్డలమూ ఆడపిల్లలమే. నేను మూడవ అమ్మాయిని. నాకు 17 సంవత్సరాల వయస్సులో కడుపులో గడ్డ ఉందని డాక్టర్లు పరీక్ష వలన తెలిసింది. ఆపరేషన్ తప్పదన్నారు. ఎన్నో ఆస్పత్రులు తిరిగి మందులు వాడాము. ఆ గడ్డ కరుగలేదు.

దేవుడు తనను ప్రేమించుటకై కొందరిని సిద్ధము చేసి, సువార్త చెప్పుటకు ఏర్పరచుకొని, కొన్ని వ్యాధులు, బాధలు, శోధనల ద్వారా క్రీస్తు ప్రేమను గుర్తించువారిగా సిద్ధపరిచగలరని నేను తెలుసుకున్నాను. స్పష్టంగా మాట్లాడగల్గిన నన్ను ఆయన నోటి బూరగా సువార్తికురాలిగా సిద్ధపర్చుటకై, కీర్తనలు 119:72 శ్రమనొందుట ఆయన కట్టడలు నేర్చుకొనుటకు మేలాయనని గ్రహించాను. నా శక్తికి మించిన శోధన ఆయన రానీయలేదు. క్రైస్తవ సోదరి గొప్ప విశ్వాసి క్రీస్తును గూర్చి సాక్షమిచ్చుటకు ముందుకు వచ్చి క్రీస్తు సువార్త మహిమలు బయలుపర్చి అద్భుత స్వస్థతలు వివరించారు. చదువురాని నేను అమాయక హృదయంతో క్రీస్తును గూర్చి శ్రద్దగా విన్నాను. క్రీస్తు చేయగల స్వస్థతను కూడా నమ్మి, కన్నీటితో క్రీస్తు సిలువచెంత చేరాను. ప్రభువు గొప్ప దర్శనమిచ్చారు. డాక్టరు రూపంలో వచ్చి నాకు స్వయంగా ఆపరేషన్ చేసినట్లుగా నేను చూచాను. “నీ గడ్డ తీసివేస్తానమ్మా” అంటూ సూటిగా నాతో మాట్లాడారు. అద్భుతంగా నాకు స్వస్థత లభించింది. క్రీస్తు అందించే రక్షణ భాగ్యాన్ని పశ్చాత్తాపం ద్వారా సిలువ రక్తాన్ని ఆశ్రయించి పొందుకున్నాను. స్థానికంగా క్రీస్తును వెంబడించే విశ్వాసులు పోవు మందిరములో బాప్తీస్మ అనుభవం తర్వాత క్రీస్తును ప్రేమిస్తూ సాగిపోయాను. మరలా నాకు 25 సం॥ల తర్వాత ప్రభువు స్వరం మరలా వినిపించింది.

“అమ్మా సుశీలా, నా సేవ చేస్తావా?” “అయ్యా, నాకు చదువు రాదుకదా ప్రభువా, అని జవాబిచ్చాను. దేవుని చిత్తాన్ని కనిపెట్టసాగాను. వెంటనే పరిశుద్ధాత్మ అభిషేకము నన్ను తాకింది. అన్యభాషలలో మాట్లాడసాగాను. ప్రభువు మరలా మాట్లాడారు. “అమ్మా, నీకు చదువిస్తాను. నేను తోడుగా ఉంటాను” అన్నారు. నేనెట్లు ప్రకటించాలో ప్రార్ధించాను.

నా జీవితంలో అందరూ ఆశ్చర్యపడురీతిగా నన్ను దీవించి బైబిల్ చదువు జ్ఞానమిచ్చారు. పాటలు పుస్తకము చూచి పాడగలను. ఇది నిజంగా అద్భుతమే. ప్రభువు



106 Grace Vijaya 5

నేర్పించిన విద్య. మా స్వకీయులెవ్వరూ నా మతాన్ని అంగీకరించలేదు. నాపై నిందలు వేసారు. వేదనలు, శోధనలు యిరుగు పొరుగు వారి ద్వారా శ్రమలు తప్పలేదు. ప్రభువు నా చెయ్యిపట్టి ధైర్యం చెప్పి, నన్ను ఆశ్చర్యంగా నాటి నుండి నేటివరకు 1978 సం॥ నుండి 2007 సం॥ వరకు ఆయన సేవలో నన్నుంచారు. క్రీస్తును నమ్మిన వ్యక్తిని ఒక క్రైస్తవుని నా కులం కాని వారిని సేవలో కలిసి చేయుటకు ప్రభువే అనుగ్రహాన్నిచ్చి వివాహం జరిపించారు. నా భర్తతో కలిసి సేవ చేస్తూ ఒక చిన్న మందిరాన్ని నిర్మించు ప్రయత్నంలో ఉన్నాము.

మా జీవితంలో దేవుడు చేస్తున్న అద్భుతాలు మా శాంతి సంతోషాలు, నిబ్బరమైన అచంచల విశ్వాస జీవితాన్ని, సాక్ష్యాల్ని గమనించిన నా తోబుట్టువులు ఈ మధ్య క్రీస్తు ప్రేమకు ఆకర్షింపబడ్డారు.

మత్తయి 11:28 ప్రయాసపడి భారము మోయువారలారా నా యొద్దకు రండి మీకు విశ్రాంతిని కలుగజేస్తానన్న క్రీస్తు ఆహ్వానాన్ని అంగీకరించి క్రీస్తును నమ్మారు. నీవును నీ యింటివారు రక్షింపబడుదురను వాక్యం ద్వారా నా స్వకీయుల రక్షణ భాగ్యముకై నా సువార్తలో ఫలితాన్నిచ్చిన క్రీస్తుకే స్తుతి స్తోత్రములు. నా తల్లిదండ్రులు కూడా వృద్ధాప్యంలో రక్షణానుభవాన్ని పొందారు. హల్లెలూయా!

1978 సం॥లో నేను పొందిన రక్షణను బట్టి క్రీస్తు నా కిచ్చిన వాగ్దానము హెచ్చరికను బట్టి భూదిగంతముల వరకు సాక్షిగా ఉండాలని అనేకులను రక్షణ మార్గములో నడిపించాలనే భారంతో, దగ్గరున్న పల్లెలు, ప్రాంతాలన్నీ తిరుగుచూ చిన్నగా గృహకూడికలలో పాటలుపాడి, వాక్యము విరించగల వాక్చాతుర్యము ప్రభువు వరమిచ్చిన కృపతో సేవలో సాగిపోతున్నాను. లూకా 19:10 నశించిన దానిని వెదకి రక్షించుటకు క్రీస్తుయేసువచ్చెనను వాక్యాన్ని బోధిస్తూ క్రీస్తుకు ప్రతినిధులుగా సాక్షులుగా సాగిపోతున్నాము. మా స్వకీయులెందరో దేవునిని ఎరుగని వారున్నారు. వారి రక్షణకై దయతో ప్రార్ధించండి.

నే యేసుని వెలుగులో నడిచెదను
రాత్రింబగలాయనతో నడిచెదను
యేసే నా రక్షకుడు”

క్రీస్తే మార్గం, సత్యం, జీవం. మా జీవిత యాత్రలో క్రీస్తు గురిగా పరలోక యాత్రలో సాగిపోతూ అందరమూ రాకడలో ఎత్తబడేలా ప్రార్ధిద్దాము.



# నీకు నా కృప చాలునని అభయమిచ్చిన యేసు నా రక్షకుడు

శ్రీమతి. శ్రీ దేవి.

నేను విజయవాడలోనే బాల్యాన్ని గడిపాను. పెద్ద కుటుంబంలో ఐదు మందిలో నాకు యిద్దరు అన్నయ్యలు, యిద్దరు అక్కలు ఉన్నారు. ప్రభువును నేనే ప్రధమంగా తెలిసికున్నాను గనుక దేవుని దృష్టిలో ప్రధమఫలాన్ని నా పుట్టింటికి సమీపంలో ఆదిలక్ష్మి పేరుగల ఆంటీ ఉండేవారు. క్రీస్తును నమ్మిన గొప్ప విశ్వాసి "ఇతరుల భారం భరించు దేవుని ఆశీర్వాదం ధరించు." అనే మంచి పొరుగు వానివలె మానసిక గాయాలతో యాజకులు, లేవీయులు పట్టించుకొని బాట సారిని సమరయ్యుడు ఆదరించి సేదతీర్చిన రీతిగా ఆంటీ నా జీవితంలో ఎంతో ఆప్యాయత చూపి క్రీస్తు ప్రేమను రుచి చూపించారు. నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించు అనేమాట తు.చ తప్పకుండా పాటించిన ఆంటీమాటలు పూర్తిగా విశ్వాసనీయంగా గౌరవించాను.

మంచి మనస్సాక్షితో, పరిశుద్ధాత్మ నిండిన హృదయంతో విశ్వాస సంపూర్ణ నిశ్చయత కలిగి యదార్ధ హృదయంలో గొప్ప సాక్షిగా క్రీస్తు ప్రతినిధి జీవించు జీవితం ప్రతి క్రైస్తవ విశ్వాసికి అత్యవసరమని ప్రత్యక్ష సాక్ష్యంగా చెప్పింది. క్రీస్తు అనుచరురాలు ఆంటీ అనవచ్చు.

యెహోవా దేవుడుగా లేని జనంగా ఉన్న నేను తీవ్ర బాధలలో చెదరిన గుండె గాయాలలో, అశాంతితో బాధపడేదాన్ని. చెదరిన గుండెల్ని బాగుచేయగల సర్వ శక్తిమంతుడైన క్రీస్తే. సత్తా కలిగిన వాడుగా, అనేక సమస్యలు, శ్రమలలో నుండి రక్షించిన నా ప్రభువు నాకు మంచి స్నేహితుడయ్యారు. ఆయనే గొప్ప విగ్రహారాధనా పాపం నుండి నన్ను తప్పించారు. గతంలో చాలా పూజలు చేస్తూ దసరా సంబరాలు చేసే వారం ఇంట్లోనే చాలా పెద్ద విగ్రహం ఒక అమ్మవారిది ఉండేది. రెండు పూటలా దానికి నైవేద్యం పెట్టి ఆరాధించే పాపం చేయు గృహం నుండి నన్ను ప్రత్యేకించి, అగ్నిలోనుండి లాగినట్లు తప్పించి రక్షించారు.

కీర్తనలు 33:12 యెహోవా తమకు దేవుడుగా గల జనులు ధన్యులు. ఆయన తనకు స్వాస్థ్యముగా ఏర్పరచుకొను జనులు ధన్యులని గ్రహించాను. నా దేవుడే నాకు కావాలని ఆయన ప్రజగా ఉండాలని ఆశించాను. ఆదిలక్ష్మి ఆంటి నాకు దైవ గ్రంధం బైబిల్‌ను బహుమతిగా యిచ్చారు. ఆ సత్యవేద గ్రంధము ఎంతో విలువైన వాగ్ధానాల సంపుటి. దేవుడు నా కిచ్చిన ప్రప్రధమ వాగ్ధానము.





"అన్యజనాంగాలనుండి నిన్ను వేరుపరచి ఇశ్రాయేలు యొక్క జనాంగంగా చేస్తాను." హల్లెలూయా నేను క్రీస్తు జనాంగంలో ఒక వ్యక్తిగా నున్నాను. నాకు బాల్యం నుండి నిజదేవుడెవరు? ఎలా తెలిసికోవాలోనన్న తీవ్రతపన ఉండేది. దేవుని గొప్పతనాన్ని అనుభవ పూర్వకంగా రుచిచూచి తెలుసుకోవాలనే ఆశ ఉండేది.

తెలియని రీతిగా క్రైస్తవ విశ్వాసి ఆదిలక్ష్మి ఆంటి ద్వారా క్రీస్తును కనుగొన్నాను. 10 సం॥లుగా క్రీస్తు ఆయన ప్రేమతో నన్ను నడిపిస్తున్నారు. ఆయన ప్రేమ కృపలనుభవిస్తున్న నేను, మా స్వకీయులందరికీ ఆ ప్రేమ పంచాలనే నా కోరిక. నాకు కూడా గతంలో జీవితం చాలా నిరాశ, నిస్పృహతోఉండేది. అది ప్రతి జీవితంలో ఉండే ఒక శూన్యాన్ని దేవుడే నింపాలి. జీవితానికొక గురి, గమ్యం ఉండాలి. ఒక అర్ధం ఉందని గ్రహించాలి. క్రీస్తు ప్రేమ, సిలువలో నా పాపాలకై చిందిన రక్తధారల విలువ, ఆయన కరుణ, క్షమా గుణం, ఆయన న్యాయ తీర్పు, గద్దింపు, శిక్ష తెలిసికొన్నాను. ఆయనిచ్చు బహుమానాలైన ఆత్మ వరాలుండాలి ఆయన కృప దీవెనలకై భారంతో ప్రార్ధించేదాన్ని. దేవుని చిత్తాన్ని గ్రహించుట ఎట్లో అవగాహనమైంది. క్రీస్తు కొన్ని సమస్యలుచ్చి, దానిని వాక్యజ్ఞానంలో, వినయ ప్రార్ధనలో జవాబిచ్చిన అనుభవం మరుపురానిది. సమస్యలు పరిష్కరించు ప్రతి సంవత్సరం క్రొత్త వాగ్ధానాలు చేపట్టాను.

"పురుగు వంటి యాకోబూ, భయపడకు నీకుతోడైయుంటాను."

"నా కృప నిన్ను విడువదు"

" నా కృప నీకు చాలును.

మన జీవితములో సరియైన గురిలేక, ఏదో ఒకటి జరుగకమానదు. జీవితంలో ఏదీ సాధించలేము అని చింతించక, నిరాశను దూరం చేసికొని ఒక ప్రత్యేక పద్ధతిలో దేవుడు తన స్వంత ప్రణాళిక చొప్పున నడిపించగలడని నమ్మాలి. ఆయన అధికారానికి వినయంగా తలవంచాలి. అదే క్రైస్తవుని కర్తవ్యము. దేవుని కృప నా దృషిలో అక్షయపాత్ర. అడిగిన కొద్దీ పొందగలము. 5 రొట్టెలు 2 చేపలు క్రీస్తు దీవించి పంచగా ఇంకా మిగిలనట్లు, గిన్నె నిండి పొర్లి పారే కృపలెన్నో దేవుడు మనకై దాచియుంచునని నమ్మాలి. నేను నా జీవితంలో నేను నిరాశనిండి నిరీక్షణ పొందిన అనుభవాల్ని నావలె గతంలో బాధల్లో ఉన్నవారికి గొప్ప దేవుడని చెప్పుట కాదు, క్రీస్తు గొప్ప రక్షకుడు. జీవితాల సంరక్షకుడని సాక్ష్యమివ్వాలనే ఆశ. క్రీస్తు కేంద్రంగా ఉండు ఆప్యాయతలో నమ్మకమైన ఆప్యాయత, తీవ్రమైనది, జ్ఞానం నిండినది. కృతజ్ఞత గలది. సంతోషంగల ఆప్యాయత నందించే దేవుడని అనుభవించాలి. క్రీస్తు ప్రేమ నన్ను తొందర చేస్తుందని పౌలు భక్తుడు చెప్పారు. ఆదిలక్ష్మి ఆంటీలో అట్టి భారం మా పట్ల ప్రభువుంచిన క్రీస్తుకే నా వందనాలు చెల్లిస్తున్నాను.

ఆమె తన వంటా, వార్పు కుటుంబ భారాన్ని సమర్ధవంతంగా నెరవేర్చుటే కాక, ప్రతి రోజూ, ఒక్కపూటైన మాతో దేవుని విషయాలు తెల్పి. మంచి పాటలు పాడి ప్రార్ధన

చేసేవారు. ఆమె మాట్లాడుచూ వున్నప్పుడు దేవుడే మాట్లాడుచున్నారా? అనే భావాలుండేవి. ఆమె దయగల మాటలు, క్రీస్తు ఆమెలో ఉండి నా కవసరమైన మాటలను అందిస్తున్నారా? అని తలంచే దాన్ని. ఆమె నిజ విశ్వాసి, క్రీస్తు స్వరూపంలో రూపాంతర అనుభవం పొందిన క్రీస్తు అనుచరురాలు. ఆమె ప్రజలకు చేయు సేవ డబ్బురూపంగానే కాక తను స్వయంగా ఉపచారం చేస్తూ అవసరతలో నున్నవారిని ఆదుకొను ఉపకారి. దేవునికి మానవులకు వారధివలె విజ్ఞాపన కర్తగా నున్నారు.

దేవుని ప్రేమ రక్షణ అవసరత గ్రహించి రక్షణానుభవాన్ని పొంది చెప్పశక్యమైన ఆనందంతో క్రీస్తును వెంబడిస్తున్న నేను కొద్దిమందిమి కలిసి రోజూ ప్రార్థన సహవాసం చేయు ఫలితంగా చిన్న స్థలంలో మందిరముగా ఏర్పాటు చేసికున్నాము. దేవుని పని సవ్యంగా జరుగుటకు సైతాను కిష్టలేదు గనుక రక్షించబడుచున్న ఆత్మల అభివృద్ధి, గీతాలు పాడిస్తుతించుట ప్రార్థనలు జరుగుటను బట్టి మండిపడిన సైతాను మా నాన్నగారి ద్వారా ఆటంకాలు కల్గించారు. నాకు చాలా భయాంధోళన కల్గింది. దేవుని సన్నిధిని వ్యతిరేకించుటలో శాపం వల్ల మా నాన్నను దేవుడు శిక్షిస్తాడనే భయం కల్గింది. ఒంటరిగా దేవుని మొఱ్ఱపెట్టాను.

"ప్రభువా, మా నాన్న గారేమి చేస్తున్నారో వారికి తెలియదు. వారిని క్షమించు. ఏ ఉగ్రత రానీకండి. మొఱ్ఱపెట్టె పెనుగులాడి చేసిన బేతేలులో యాకోబు ప్రార్థన, బిడ్డలకై హన్నా దుఃఖంతో ప్రార్థన, విధవరాలు గోజాడి మాటి మాటికి వేడుకొని ప్రాధేయపడ్డాను. భారంతో ప్రార్థన చేయగా, మా నాన్న గారికి శిక్ష తప్పించారు.

ఆ రోజుల్లో నాకు నిద్ర పట్టేది కాదు. ఇంట్లో గలిబిలి, చిరాకు, చిక్కులు చిరాకులతో ఉన్న మాతో ఆంటి సహకరించి మేమందరము కలిసి ప్రార్థించి కనిపెట్టాము. "ప్రభువా, నా తండ్రికి పడు శిక్ష నాకు వేయండి. నేనే భరిస్తాను. మా నాన్నగార్ని వారి పాపం వలన శిక్ష వేయకండి." రోషముగల దేవుడు, న్యాయం చేయగల సమర్థుడు యాక్సిడెంట్ ద్వారా స్వల్ప గాయాలతో తప్పించి రక్షించారు. నా వ్యక్తిగత జీవితంలో నా బావగారితో నా వివాహం నాకు సమ్మతమే గనుక అది జరగాలని ఆశించి ప్రార్థించే దాన్ని. కొన్ని ఆటంకాలు చెలరేగాయి. దేవుని సన్నిధిలో దేవుడు నేను ఎలా ప్రార్థించి జవాబు పొందాలో నాకు నేర్పించారు." నాకు సరియైన రీతిగా వివాహం జరిగించండి" అనుటకు బదులుగా

"ప్రభువా, నీ చిత్త ప్రకారం నా వివాహ జీవితం నిర్ణయించండి. అని అడగాలని తెలిసింది. మన స్వంత ఆలోచనలకు చోటియ్యక యెహోవా ఆధీనమునకు ఆధారపడాలి. చిన్న సమస్యలలో కూడా గొప్ప జవాబిచ్చు దేవుని ఆశ్రయించాను గనుక ఎన్నడు భయపడక ఆయనను పూర్ణమనస్సుతో సేవిస్తూ నా మనస్సు దేవుని మీద అనుకొనినప్పుడు ఆయన నన్ను పూర్ణ శాంతితో నింపారు. నా వివాహమునకు క్రీస్తే అధిపతిగా ఉండి ఘనంగా నేను కోరినట్లు ఒక 25వ తేదీ వచ్చు నట్లుగా ప్రార్థించగా అదే రీతిగా జరిపించారు. నేను





ఆత్మీయ స్థితిలో బాల్యవయస్సుగా నా స్వంత కోరికలు నేను నిర్ణయించుకొని క్షేమంగా చేయమని అడిగేదాన్ని. కానీ ఆత్మీయంగా ఎదిగిన తర్వాత అన్నీ "నీ చిత్తమైతే నీవే చూడండి ప్రభువా అని సంపూర్ణ సమర్పణ ప్రార్థన చేయుట నేర్చుకున్నాను.


నా వివాహ జీవితం విజయవాడలో కృపానిధి సంఘంకు సమీపంగా నున్న యింట్లో నివాసం ద్వారా దేవుడు దీవించారు. మా అత్తగారింటి వారంతా విగ్రహారాధీకులు కానీ మా చిన్నత్త గారు క్రీస్తు విశ్వాసిగా నుండుట నా భాగ్యము. రోజూ దేవుని మందిరంలో పాటలు ప్రార్థన నా యింటికి విన్పించుట ద్వారా చాలా ఆనందించుచున్నాను. నేనెరిగిన వ్యక్తి అత్తవారి కుటుంబంలో చేరాలని మా చిన్న అత్తగారు ప్రార్థించినట్లు నేను క్రీస్తు విశ్వాసిగా చేరుటను బట్టి ఆమె సాక్షమిచ్చి ఆనందపడుట నాకు పరమానందం కల్గింది. గురి చూచి దేవుని వైపు చూచుచూ, విశ్వాసమునకు కర్తయు దాని కొనసాగించువాని వైపు చూస్తూ నా ఈ జీవిత పరుగును ఓపిగ్గా కొనసాగిస్తున్నాను.

యెషయా 40:31 యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలాన్ని పొందుట పక్షిరాజులా రెక్కలు చాచి ఎగురుతారని, అలయక పరుగెత్తుతారని సొమ్మసిల్లక నడుస్తారని స్పష్టంగా తెలిసికుంటున్నాను. అన్ని దిక్కులకు పరిగెత్తేవాడు చివరకు ఏ దిక్కులేనివాడవుతాడు. గురితో ప్రారంభించిన వారికి ప్రతిఫలం లభించక తప్పదు. ప్రియ చదువరీ తేనెలూరే ప్రభుని మాటలు బైబీలులో ఎన్నో వున్నాయి. మన మంత నమ్మాలి. విశ్వాసంతో జీవితం గురితో సాగించాలి. అట్టి కృప నీకు నాకు దేవుడివ్వాలని ప్రార్థిస్తూ, నా స్వకీయులంతా ఈ రక్షణానుభవాన్ని పొందునట్లు ప్రార్థించండి. ప్రభువు మనకై మరణించాడు. మన పాపాలకై నిత్యజీవము నిచ్చుటకే సజీవుడయ్యారన్నది నమ్మదగిన నిజము.

వెళ్ళుదమా వెళ్ళుదమా
కల్వరి గిరివరకు వెళ్ళుదమా,
దూరంబు, భారంబు చేరలేమని చెప్పక
శాంతి దొరుకునక్కడే, సమాధాన మక్కడే
వింత మనోభావమంతా
తొలగు నక్కడే

యిదే విశ్వాసిగా మన గమ్యం. నా ఆత్మీయ యాత్రకు కృపానిధి సంఘ కాపరి, వారి సభ్యుల ప్రేమ ఎంతో సహకారిన్నిస్తున్నారు. వారికి కృతజ్ఞతలు. వీరు ఈ తరం యేసు సాక్షులే. నేనుకూడా ఆ గొప్ప సాక్షి సమూహంలో ఒక వ్యక్తిగా చేరుటకు సహకరించిన ఉషా ఆంటీకి, నా సాక్ష్యాన్ని ప్రచురించుటలో సహకరించిన గ్రేస్ టీచర్ గార్కి నా కృతజ్ఞతలు. ప్రభువుకై సదా మహిమ కల్గును గాక ఆమేన్!

ప్రభువు పాదములచెంత, మీ సోదరి, శ్రీ దేవి.



# మరణపు అంచున నిల్చిన నన్ను బ్రతికించిన జీవాధిపతి క్రీస్తే

శ్రీమతి. మాలిని.

నా పేరు మాలిని. బంటీ అంటారు. పశ్చిమగోదావరి జిల్లా నిడిదవోలులో నా బాల్యాన్ని గడిపాను. మా తల్లి దండ్రులు స్థానికంగా మంచి పేరున్న క్రైస్తవులు. దైవ సేవాకార్య క్రమాలలో లీనమై యుంటారు. శ్రీ నేతల కృపావరం గారు, శ్రీమతి విజయలక్ష్మి గార్లు విద్యారంగంలో గణనీయ సేవలందించి పదవీ విరమణ గావించి, దైవసేవ చేస్తున్నారు. నేను మా తమ్ముడు ఆనంద్, కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసి కుటుంబాలతో అమెరికాలో నివసిస్తున్నాము. మా అమ్మగారి పెద్దన్నయ్య డాక్టర్ కాలి భాస్కర్ గారు అమెరికాలో స్థిరపడిన కుటుంబికులు. పిన్ని రత్న గారు, జగదీష్ గారు మాకు అండగా ఉంటారు. ఎంతో గొప్ప బలగమున్న ఆర్థిక స్థోమత కల్గియున్ననూ, క్రీస్తు జీవిత అధిపతిగా ఉండాలని, ప్రతి సమస్యలో దేవుని చిత్తాన్ని గ్రహించాలని నాకు దేవుడు నా శ్రమలో నేర్పించిన ప్రాముఖ్య పాఠము. పసితనం నుండి విశ్వాసం గూర్చి తెలుసుకోగల్గాను. విశ్వాసం దేవుని ఆజ్ఞను ఆశ్రయిస్తుంది. విశ్వాసకార్యాలు పరంపరంగానే ఉంటాయి. తిరుగు లేని విశ్వాసానికి అలవాటుపడితే నూతన అద్భుతాలతో జీవితాన్ని అలరిస్తాడు. ఆ జీవితం అదృశ్యమైన వాటిని విశ్వాస నేత్రాలతో చూడడము నేర్చుకుంటుంది. దేవుడు పెట్టిన పరీక్షల ద్వారా





సత్యాన్ని రక్షణ హామీని, విశ్వాస నిరూపణ అర్థం చేసికోగలదు. శ్రమ, రోగం ఒంటరిగానే వస్తాయి. వ్యక్తిగతంగా బాధను కల్గిస్తాయన్న సత్యము నా పట్ల నెరవేరింది. నేను వింత వ్యాధికి గురైనాను. తల్లి దండ్రులకు దూరంగా ఉన్ననూ, గొప్ప ప్రేమగల భర్త, ఆదర్శాలు, ఆశయాలుగల విశ్వాసుల కుటుంబంలో ఏకైక పుత్రుడు నాకు భర్తగా ప్రభువే ఇచ్చారు. దానికై సదా దేవునికి, నా భర్త తల్లి దండ్రులకు కృతజ్ఞత కల్గి ఉంటాను.

1972 మార్చి 28 తేదీ జన్మించాను. ఎమ్.సి.ఎ. చదివి సామ్యేల్ ప్రమోద్ గారిని వివాహమాడాను. వారు ప్రవాసాంధ్రులుగా అమెరికాలో స్థిరపడ్డారు. 1997 ఫిబ్రవరిలో వివాహం జరిగింది. బాల్యం నుండి ముస్లీం సోదరులవలె ఉపవాస దీక్ష. క్రమంగా ప్రార్థన చేసికొని అతి భక్తితో గడిపాను. ఆరాధనలకు హాజరగుట యిష్టతగా ఉంటూ సుఖ జీవనం జీవిస్తున్న నేను గొప్ప వ్యాధి అనే శోధన ఎదుర్కున్నాను. 1998 సం॥లో గర్భం ధరించానన్న ఆనందంతో ఉత్సాహంగా ప్రేమించే భర్త, ఆదరించే అత్తమామలు, ఫోన్ ద్వారా సన్నిహితంగా ఉండే పిన్ని, మామయ్యలతో హాయిగా బ్రతికే నేను దుఃఖాన్ని ఎదుర్కొన్నాను.

నేను మోసే గర్భం సహజమైనది కాదని ముత్యాల గర్భిణి అని నిర్ధారణ చేసారు. () అది గర్భసంచిలో అసాధారణ స్థితికి చేరింది. లోపలభాగంలో రక్తకణాలు చిట్లిపోయాయి. అతి ప్రమాద స్థితికి చేరింది. అది లోపలి భాగాలకే పరిమితి కాకుండా మెదడులో నరాలలో గణనీయమైన మార్పులు కల్గించి అలజడి రేపు అనార్యోంతో కృంగిపోవు స్థితికి తెచ్చింది. నా పరిస్థితికి నా భర్త లోపల బాధ కల్గినను అచంచల భక్తి విశ్వాసాలను ప్రదర్శించి నన్ను ధైర్యపరిచి అనురాగంతో కలిమిలో, లేమిలో, బాధలో, అనారోగ్యంలో మంచి భర్తగా అండగా నిలిచారు. దేవునికే స్తుతి. కొన్ని నెలలు అత్త మామలు మాతో ఉండి. ఉపవాస ప్రార్థనలు, గొలుసు ప్రార్థనలు చేశారు. ఎందరో సుపరిచితులు, బంధువులు ఎడతెగక ప్రార్థించారు. మెదడు నరాల స్థితి క్యాన్సర్‌కు దారితీయు ప్రమాదమున్నదని ఎంచి, ముందు జాగ్రత్తగా మెదడు ఆపరేషన్ ద్వారా చికిత్స ఆరంభించారు. మా తల్లి దండ్రులకు సందేశాన్నివ్వగానే అమెరికా వచ్చేసారు.

యాకోబు 5:13-16

మీలో ఎవరికైనా శ్రమ సంభవించెనా అతడు ప్రార్థన చేయవలెను. ఎవరైన రోగియై యున్నారా? మీ పాపములు ఒకరితో నొకరు ఒప్పుకోవాలి. ఈ ఒక్క ఆజ్ఞను విధేయతతో ప్రతి ఒక్కరము పాటిస్తూ నమ్మకంగా వినయంతో ప్రార్థించాము. ప్రతి ఒక్కరము త్యాగధనుడైన క్రీస్తు సిలువ చెంత చేరాము. క్షమాపణ కోరాము. కృపకై కనిపెట్టాము.

"ప్రభువా! నాకు జీవాన్ని ప్రసాదించండి. ఎంతో ప్రేమించే భర్తతో, నా స్వకీయులతో నీ ప్రేమ పంచుకొని, నీకు సాక్షిగా అనేక స్థలాలో నీ మహిమ ప్రచురము చేయు పాత్రగా దీవించండి." అని పడకపై నిరీక్షణతో రోదించేదాన్ని. నా కన్నా నా భర్త ఎక్కువగా ప్రార్థన చేస్తూ బైబిల్ వాక్యాన్ని ఆపరేషన్ నీర్సంలో, కీమోథెరఫీ ఇచ్చిన బాధలో నుండగా కీర్తనలు 23 ప్రతివచనాన్ని ధ్యాన పూరితంగా వినిపించే వారు. నేను అసహాయంగా సొమ్మసిల్లి. కోమాస్థితిలో నున్న తరుణంలో తల్లడిల్లిన హృదయ ఘోషలో అమ్మ నాన్న నా ప్రక్క చేరారు. అమ్మ చల్లని చేతి స్పర్శ నాకు తీయని స్పృహనిచ్చింది. యిహలోక తల్లి తీయని మమతానురాగాలు గల తాకిడి యింత గొప్ప ధన్యత నిస్తే తల్లి మరచినా తండ్రి విడచినా, కనుపాపగా కాసే నా పరలోకపు తండ్రి ప్రేమ వర్ణించతరమా? యిదే అనుభవించాను. కియోథెరఫీ శరీరాన్ని క్షీణింపజేసింది. దాని పర్యవసానంగా తల వెంట్రుకలు రాలిపోవుట రక్తము బలహీనమై కౌంటు గణనీయంగా తగ్గిపోవుట, రక్తస్రావం మొదలగు వ్యాధులు బాధించసాగాయి. నా భర్త ఎన్నడూ నిరాశకు చోటివ్వలేదు. నన్ను కూడా దిగులు పడకుండా కాపలా కాస్తూ సంరక్షించేవారు. మనలను కాపాడు వాడు కునుకడు నిద్రపోడు సజీవుడు, జీవమిచ్చు వాడు శాంతి ప్రధాత అని నమ్మక ముంచుటే కాదు, క్రియారూపంగా ఆ విశ్వాసం ధృఢమైనదిగా, ఆశాభావాలనిచ్చి అందరిలో ప్రభువు గొప్పకార్యాన్ని చేసారు. ప్రభువునకే స్తుతి మహిమ చెల్లించాము. క్రమంగా నేను వ్యాధి తీవ్రత నుండి కోలుకోసాగాను. శ్రమలనేవి ధృఢమైన విశ్వాసము తాళం చెవులని సంతోషాన్ని మబ్బు దాగిన సూర్యునిగా నిలుస్తాయి. కష్టకాలంలో నడిపిచేది విశ్వాసం.

యోహాను 15:18, ఇట్టి విశ్వాసాన్నే క్రీస్తు తన శిష్యులకు నేర్పాడు. శ్రమ పరీక్షలలో విజేతలుగా నిలిచాము. మా బంధువులలో ఏకత్వం, ప్రేమానురాగాలు అధికమయ్యాయి. ఈ ప్రార్థించిన తరుణాల్లో, ఆధ్యాత్మిక అభివృద్ధికి స్పష్టంగా చూచాము. విశ్వాస శిఖరాలు చేర్చిన క్రీస్తు ప్రశంసనీయుడు.

"నా చెంత నీవు చేరియుండగా ఏ చింత అయినా నన్ను సోకునా? ఏ అపాయమునకు నేను భయపడను. గాడాంధకారపు లోయయైన, మరణము, హింస అయినా ఏదీ క్రీస్తు ప్రేమ నుండి దూరపర్చదని నేర్చుకున్నాము.

విశ్వాస వీరులుగా ప్రతి క్రైస్తవ వ్యక్తి వుండాలన్న క్రీస్తు ఆశయాన్ని మా జీవితాల్లో మార్గదర్శకులుగా నిజ సాక్షులుగా అగ్నిలో నుండి సువర్ణమును పరీక్షించిన సొగసుతో నన్ను, మమ్ములను నిలిపిన క్రీస్తు ప్రేమకునే సాక్షిని. భాసురంభగు ప్రభుని సిలువను





గాంచితిని. యేసూ నేను సదా నీ దాన్ని అని ప్రార్థించాను.

క్రమంగా నాలో సంపూర్ణ స్వస్థత చేకూరింది.

సామెతలు 3:5,6 స్వబుద్ధిని ఆధారము చేసికొనక పూర్ణ హృదయంతో క్రీస్తును వెంబడించుట నేర్చుకున్నాను.

నా వివాహ జీవితంలో ఇక గర్భం ధరించే యోగ్యముండునో లేదోనని కొందరు డాక్టరు పలువురు సంశయాన్ని బయలుపర్చారు. ప్రభువా, నాకు తల్లిని కాగల ధన్యత నివ్వగల వాడవు నీవే. అద్భుతంగా భయంకర మరణపు అంచున నిల్చిన నన్ను బ్రతికించావు. సర్వ చిత్తము నీదే. నీ చిత్తము ప్రభూ" అని కనిపెట్టి ప్రార్థించాము.

కీర్తనలు 127:3

దేవుని కసాధ్యమైన దేమైనా కలదా? యెహోవా స్వాస్థ్యముగా ఆరోగ్యముగల మంచి బహుమానముగా బాబు నిచ్చారు. అది 2001 మేనెలలో అద్భుతమని, బాబును మిరకల్ చైల్ట్ () అనే వారు ఎంతో చెప్పనశక్యమైన ఆనందాన్ని మాకిచ్చిన దేవుడు ఆరాధనకు పాత్రుడు. "ఆనంద్ జాషువా" అని పేరు పెట్టుకునాం.

కీర్తనలు 116:12-14

నీవు చేసిన ఉపకారములకు నేమి చెల్లింతును? నా రక్షణ పాత్ర చే బూని కృతజ్ఞతను అందించగలను. నా జీవితం నేర్పిన పాఠం దేవుడు శ్రమలను సహించుటకు అవసరమైన సంతోష కరమైన మనోభవాలు, గ్రహించే మనస్సు, లోబడు స్వభావం, విశ్వసించే మనస్సు, లోబడుస్వభావం, విశ్వసించు హృదయము, వినయ విధేయత గల జీవితం అత్యవసరమైన క్రైస్తవ విధి.

ప్రతి వ్యక్తి అట్టి అనుభవాలు గల క్రైస్తవునిగా ఉండాలి. "ఎల్లప్పుడు, ఎల్లప్పుడూ సంతోషమే. యేసు నాతో కూడా నున్నందున దేవునికి మహిమ. హల్లెలూయా!



# సజీవ సాక్ష్యం

శ్రీమతి సున్నతి

నేను కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్‌లో ఒక కుగ్రామంలో జన్మించాను. విగ్రహారాధన చేయు కుటుంబంలో పెరిగాను. వివాహము కూడా విగ్రహారాధికుల్ని చేసుకున్నాను. నా కిద్దరు కుమారులు. 1984 సం॥లో కొన్ని సమస్యల ద్వారా క్రీస్తుతో పరిచయం కల్గింది. అబ్రహాము గారు దైవ జనులు. ఆత్మల భారం కలవారు. క్రీస్తులో రక్షణ, ఆత్మీయ అనుభవాలు, క్రీస్తును వెంబడించుటలో మెళకువలన్నీ నేర్పించారు.

దేవుని భక్తులు ఎలా ప్రార్థిస్తారో, క్రీస్తు అనగా ఎవరు? క్రీస్తును రక్షకునిగా స్వీకరిస్తే ఎట్టి మంచి అనుభవాలు పొందగలమో వివరించి తెల్పుట ద్వారా నేను క్రీస్తు సిలువ త్యాగాన్ని క్రీస్తు రక్తము యొక్క శక్తిని, ఆయన నామాన్ని ఘనపర్చుటకు గల ఔన్నత్యాన్ని గ్రహించాను. క్రీస్తు పాదాల చెంత చేరి క్రీస్తు అందించిన ఉచిత రక్షణానుభవాన్ని పొందాను.

అబ్రహాము గారు ఒక దైవజనుడు నా సమస్యలలో ప్రార్థన చేసి నన్ను ధైర్యపరిచి, ఆత్మీయంగా బలపర్చారు. క్రీస్తులో సమస్యలన్నింటికి పరిష్కారముందని పూర్తిగా గ్రహించి స్తుతించాను. అబ్రహాము గారి ద్వారా వాక్య బోధల సారాంశాన్ని తెలిసికొనుట, వాక్యము చదువుట ధ్యానించుట, ప్రార్థించే రీతిని నేర్చుకొని క్రీస్తు ప్రేమలో సాగిపోయాను. నాకు వ్యక్తిగతంగా వాక్యం వాగ్దానంగా యిచ్చారు.

ద్వితి 26:19 సమస్త జనముల కంటె నీకు కీర్తి ఘనత సౌందర్యములు కలుగునట్లు నిన్ను హెచ్చించెదను. అని సెలవిచ్చినట్లు నీ దేవుడైన యెహోవాకు పతిష్టిత జనమై యుందువు.

"అమ్మా, నీ వ్యక్తిగత రక్షణతో సరిపెట్టుకోవద్దు. నీ కుటుంబము దీవించబడాలంటే యెబ్బేజు ప్రార్థన చేసికో. 1 దినవృ. 4:9,10.

1. నా సరిహద్దులను విశాలము చేయండి.
2. నా గుడారములో పాపం తొలగించండి.
3. నన్ను నిశ్చయముగా దీవించండి.





నీవు దేవుని సేవలో నిలబడితే నీ పిల్లలు హెచ్చింపబడతారు. అని వాగ్దానం చేశారు. నేను వెంటనే నా జీవితాన్ని సమర్పించుకున్నాను. సమర్పించుకున్న క్షణం నుండి ఎన్నో ఆశ్చర్య కార్యములను చూసాను. నా పిల్లల పక్షాణ ఎన్నో అద్భుతకార్యాలు దేవుడు చేశాడు. చదువులో, ఉద్యోగాల్లో ఎంతో దీవించారు. నన్ను లేని స్థితినుండి లేవనెత్తి నా పిల్లలను U.S.A. లో నివాసము చేయుటకు అధికారము ఇచ్చిన దేవునికి వేవేల కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. నేను కూడా U.S.A. లో అడుగు పెట్టడానికి దేవుడు నాకిచ్చిన కృపకొరకు వందనాలు చెల్లిస్తున్నాను. యెషయా 61:9. దేవుడు చేసిన వాగ్దానములు అన్నీ నెరవేర్చిన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాను.

నీ పిల్లలు హెచ్చింప బడాలంటే కీలక భావమిదే నేను ప్రభువు సన్నిధిలో నిబంధన చేసికొని మందిరాన్ని నిర్మించి అనేకుల ఆత్మీయ భారం వహించు కృపనిచ్చుటను బట్టి నా బిడ్డ పక్షంగా అద్భుతాలు ఆశ్చర్యకార్యాలు చూడగల్గాను. దీన స్థితి నుండి ఉన్నత స్థితికి హెచ్చించి బిడ్డలు అమెరికాలో నివాసులుగా నుండు ధన్యత నిచ్చి దీవించారు. దేవునికే మహిమ ఘనత.

నేను నా భర్త అమెరికా ప్రయాణం కొనసాగించి జయప్రదముగా స్వదేశం చేరి స్తుతించాము. అమెరికాలో తెలుగు వారి మధ్య నా సాక్ష్యాన్ని పత్రిక రూపంగా పంచాను. ఎందరో ఆశ్చర్యపడు రీతిగా సాక్షిగా నిలిపిన క్రీస్తు వందనీయుడు.

యెషయా 61:9 నా రక్షణ స్థిరత గ్రహించిన వాక్యమిదే. ఆయన రక్షన వస్త్రములను నాకు ధరింపజేయున్నాడు.

దేవుడు చేసిన వాగ్దానములన్నీ నెరవేర్చిన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాను. సంఘములో అద్భుతాలు.

1 కొరింథి 12:9 ఆత్మీయ వరాల వివరణలలో స్వస్థపర్చు వరాన్ని ప్రభువిచ్చారు.

దేవుడు నాకు ప్రత్యేక వరాలనిచ్చి ఆశీర్వదించారు. దయ్యములపై అధికారాన్నిచ్చారు. ఉపవాస ప్రార్ధనా బలంతో మాటలు లేని వారికి మాటలు, కళ్ళు లేనివారికి కళ్ళు చూపునిచ్చి నా దీన ప్రార్ధనకు ఫలాన్నిచ్చారు. కీడ్నాల వ్యాధి, కాన్సర్ వ్యాధి స్వస్థతలు, మానసిక రుగ్మతలపై జయము, ఉద్యోగము లేని వారికి ఉద్యోగము ప్రవేశాలు. ఆత్మీయంగా నిరుత్సాహంతో వెనుకబడినవారు మందిరములో పునరుజ్జీవాన్ని పొందుకొను కృపనిచ్చి మా మందిరంలో జరుగు ప్రార్ధనా విజ్ఞాపలను అంగీకరించి మమ్ములను దేవునిలో ఆనందాన్నిచ్చి ఆదరిస్తున్నారు. దేవుడు ఎంత


పాపినైన రక్షించి, ఆయనకిష్టమైన పాత్రగా మలిచి వాడుకుంటారని నా స్వీయ అనుభవం.

ప్రియ చదువరీ, నిన్న కూడా క్రీస్తు రాకడలో పరలోకానికి అర్హులుగా చేసి వట్టి చేతులతో కాక అనేక ఆత్మలను రక్షించి అనేక ఆత్మలపట్ల భారము కల్గి ప్రార్ధించి క్రీస్తులో విజేతలు కావాలని ప్రార్ధిస్తున్నాను.

క్రీస్తను యింకా తెలిసికోవాలని, క్రీస్తువలె ఉండాలని, క్రీస్తువలె జీవించాలని, క్రీస్తును మహిమపరచాలనే నూతన లక్ష్యాలు మనలో ఉండాలి. అలాంటి కోరికలు మన జీవితాల్లో నెరవేరాలని ప్రార్ధిస్తూ  మీ సోదరి సున్నతి.







# నన్ను సిలువ చెంతను చేర్చిన యాత్ర

గంటా సామ్యేల్, కెనడా.

నేను మంచి క్రైస్తవ విలువలున్న కుటుంబంలోనే పుట్టి పెరిగాను. నా జీవితంలో బాల్యకాలము బందరు, కృష్ణా జిల్లాలోనే. తప్పు త్రోవను కోరుకోవడం నా సహజ ప్రవృత్తిగా గ్రహించాను. నా జీవితంలో నిరాశతో నా జీవితాన్ని అంతమొందించు ప్రయత్నం చేసాను. నా జీవిత వివరాలన్నీ మీదో పంచుకోవాలని నా అభిలాష.

మా కుటుంబములో తల్లిదండ్రులు క్రీస్తును సేవించే విశ్వాసం మీద ఆధారపడి జీవించిన సువార్తికులు. శ్రీ గంటా ఏబెల్ గారు, పద్మగారు మా తల్లి దండ్రులు. మద్రాసులో దానియేలు అయ్యగారు స్థాపించిన సంస్థలో ఒక విభాగంలో సేవ చేసారు. నాకు ఒక అక్క తమ్ముడున్నారు. నిత్యవసరాలకు మా కుంటుంబం ఎన్నో విభిన్న అనుభవాలెదుర్కోవడం నాకు తెలుసు.

ప్రతి సంఘటనల ద్వారా క్రీస్తు బోధలను బోదించు పరిశుద్ధ వాతావరణంలోనే గడిపాను. ప్రతి ఉదయము పాటపాడి, బైబిల్ పాఠాలు చదివ ప్రతి ఒక్కరము చిన్న ప్రార్ధనలు తప్పక చేయుటమా విధి. ముగింపులో ఆశీర్వాదం మా నాన్న గారి ముగించేవారు. ఎంతో ప్రార్ధనా వాతారణమున్న నా కుటుంబంలో పెరిగినను అబద్ధాలు, మోసం నన్ను వెన్నంటాయి. యింట్లో జేబుల్లో నుండి చిల్లల డబ్బులు తీసుకొనే వాడిని. బాల్యంలో చదువులో ప్రతిభావంతునిగా చాలా మంచి ర్యాంక్ పొంది తెలివిగా ఉండేవాడిని . పెద్దగు కొలది లోకాశలపై మమత పెంచుకొని చదువు అశ్రద్ధ చేయడం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అలక్ష్యము చూపుట నాన్నగారు గ్రహించి హెచ్చరించేవారు.

## గురిలేని కాలేజీ, విశ్వ విద్యాలయ విద్యాభ్యాసం

నా హైస్కూల్ బిల్డింగ్ వద్దనే కాలేజీలో ఇంటర్‌లో ప్రవేశం కాస్త నిరుత్సాహంతో మొండివాడిగా ఎదిరించు స్థాయికి చేరాను. మార్కులు చాలా తగ్గాయి. అయినా పట్టించుకోలేదు. మా నాన్న దగ్గర ఆత్మీయంగా బలపడు కుటుంబీకుల యవ్వన బిడ్డలు ఎంతో వినయంతో రైలుకట్ట పక్క ఒంటరిగా ప్రార్ధించుటను బట్టి ఎందరో నా జీవితాన్ని

ప్రశ్నించేవారు. నా కోరికలన్నీ చంపుకోవాలనే బయంతో మారుమనస్సు పొందుటకు చాలా భయపడే వాడిని. నా లోకాశలు నిండిన భావాలు, భయాలు, నా గుండెల్లోనే దాచుకొని, సన్నిహితులతో కూడా పంచుకోలేదు.

బి. ఎస్సీ సైన్సు గ్రూపులో చదువుటకు చాలా శ్రమ అవసరము. కానీ నా నిర్లక్ష్యత వల్ల తక్కువ మార్కులు రావడం బాదకల్గించేది.

నా తల్లిదండ్రుల నిర్మలమైన పరిశుద్ధ విజ్ఞాపనా ప్రార్ధనా ఫలితంగానే నేను కృతజ్ఞుడనయ్యాను. అద్భుత రీతిగా విశాఖలో విశ్వ విద్యాలయంలో ఎమ్.ఎస్.సి. () కోర్సులో ఫిజిక్స్ లో చేరాను. హాస్టల్ జీవితం క్రొత్త గనుక కాస్త భయమేసేది. చదువులో ఏమీ మార్పు లేదు. పరీక్షలు ఎగ్గొట్టేసే వాడిని. ఇంటిలో అమ్మ నాన్నల హెచ్చరికలు లేనందున స్వేచ్ఛా జీవితం గడిపాను.

వేషధారణ జీవితమంటే నేను గడిపిన జీవితమే. ప్రతి ఆదివారం చర్చికి వెళ్ళుట, ముఖంలో నవ్వు పులుముకొని ఆప్యాయంగా మాట్లాడినట్లు కనబడుట, లోలోపల లోకం పట్ల ప్రేమ దాచుట. నా రెండవ సంవత్సర విద్యలో డబల్ రూమ్‌లో మరొక విద్యార్ధిలో నివసించాను. గమ్యము లేక రోడ్ల వెంట తిరిగుట నాకు సర్దాగా ఉండేది. చదువుట లేదు. గనుక చాలా తక్కువ మార్కులు వచ్చేవి. ఇక డిగ్రీ పొందాలంటే ఒకే ఒక సెమిస్టర్ పరీక్ష మిగిలింది. అనుకోని రీతిగా నాకు నిద్రపట్టరాని రాత్రుల ప్రభావంతో అతి బలహీనస్థితికి చేరాను. ఆ రోజుల్లో డాక్టర్ల స్ట్రైయిక్ వల్ల వైద్యం చేయించుకోలేని అనారోగ్యంతో దూర ప్రాంతంలో డాక్టర్ల సహాయం కోసం వెళ్ళు అసహాయ స్థితికి చేరాను. నా వ్యర్థ జీవితం పట్ల నాకే అసహ్యత కల్గింది. నా తల్లి దండ్రుల ప్రేమ పట్ల అంతులేని భక్తి భావం నన్ను తాత్కాలికంగా ఆత్మహత్య ప్రయత్నాన్ని పాపింది. నేను బందరు వెళ్ళి తిరిగి వస్తున్న వేళ మా అమ్మ విలువైన ప్రార్ధన చేశారు. అమ్మ ప్రార్ధనను శ్రద్దగా ఆలకించాను.

“ప్రభూ, నా బిడ్డను మరొక్కసారి చూసేసరికి నీ బిడ్డగా మార్చి చూపించండి.” మారు మనస్సు అనుభవంగల బిడ్డనే నేను చూడాలి.” పాపం ఉప్పు నీటి లాంటిది. తాగే కొద్ది దాహం ఎక్కువవుతుంది. గతం నుండి పాఠాలు నేర్చుకొననివాడు మళ్ళీ అదే చేయవలసిన శాపానికి గురి కాగలననే భావాలు చెలరేగాయి. పాపినని గ్రహించి, పశ్చాత్తాపపడి యేసు ప్రభువు వద్ద పాపాన్ని ఒప్పుకొని క్షమాపణ కోరుకొని, అది పొందాక శాశ్వతముగా క్రీస్తుకు అంకితమై శిష్యునిగా చేరుట. ఈ భావాలన్నీ నాన్నగారు అమ్మ నేర్పిన సుపరిచిత పాఠాలే నేను వ్రాసిన మూడు సెమిస్టర్లలో తక్కువ మార్కులనే పొందాను. చివరి పరీక్ష మిగిలింది. గుండెల్లో వేదనతో కుమిలిపోయేవాడిని. నా జీవితంలో ప్రప్రధమంగా సినిమా చూడాలనే కోరికతో నా బాధలన్నీ మర్చిపోగలననే తీవ్ర వాంచతో తాత్కాలికానందం కోసం వెళ్ళాను. నా తల్లిదండ్రులకు హేయమైన కార్యమని తెలుసు. “మనము సినిమాకి వెళ్దామా” అన్న ప్రశ్న నా ఫ్రెండ్స్‌ను ఆశ్చర్యపరచి, జోక్ చేస్తున్నావా అని అడిగారు.



113 Grace Vijaya 5

సరేనని ఆ పట్టణంలో ప్రముఖ సినిమాహాలు చేరాము. ఇంగ్లీషు సినిమాలో బాల్యంలో స్కూలు జీవితానికి సంబంధించిన సినిమా కథ. నాకు సినిమా కథ బదులుగా నా తల్లిదండ్రుల ఆశయాలు, వారి ప్రేమ సినిమా రీలుగా తిరుగసాగింది. కంటిలో నీరు ధారాపాతంగా కారసాగింది. చర్చిలో ఉండుటకు బదులుగా సినిమా హాల్‌లో ఉన్నానా? అనే భావం నన్ను నలిపివేసింది. నా ప్రక్కవాడు చూడ కుండా కళ్ళనీళ్ళు తుడుచుకొనుట చాలా క్లిష్ట పరిస్థితిగా తోచింది. నా వయస్సు 21 సం॥రాలు మొదటి సినిమా చూచు అనుభవం. ఇంటర్‌వెల్‌లో బయటికి వచ్చాను. తిరిగి లోపలికి వెళ్ళుటకు సెక్యూరిటీ మనిషి అనుమతించలేదు. అతి కష్టం మీద స్నేహితుని అభ్యర్ధనను బట్టి సినిమాలో ప్రవేశానికి అనుమతించాడు.

విశాఖ హాస్టల్ రూమ్ కిటికీ నుండి సముద్రతీర ప్రాంతం చూచుట చాలా సౌందర్యమైన దృశ్యము. ఓడలు ఒడ్డునకు చేరురీతి, నిర్మలమైన నీలి ఆకాశం, క్రింద నీలిరంగు నీరు, యిట్టి ప్రశాంత ప్రకృతి దృశ్యాలు శాంతితో నిండినట్లుండగా అశాంతితో నా హృదయం విలవిలలాండింది. భారమైన హృదయంతో పడకచేరాను. నిద్రావస్తలో రెండు సైతాను శక్తులు తీవ్రంగా పోరాడుట గమనించాను. గొంతుపూడుకపోయింది. ఊపిరి సలుపుట లేదు. గొంతంతా నొక్కేసి చంపుతున్నట్లుంది. నా చేయి గోడకు బలంగా కొట్టుకుంది. ఎన్నడూ చేయని నేరం సినిమాకి వెళ్ళుట ద్వారా సైతాను సులభంగా నన్ను చేరిందని తెలిసికున్నాను.

**నా జీవిత మలుపు :**

నా క్లాస్ వారంతా ఉదయాన్నే లేచి యధావిదంగా కాలేజికి వెళ్ళిపోయారు. నేను ఒంటరిగా గదిలో మిగిలాను. నిరాశ, నిస్పృహలు చుట్టుముట్టాయి. పోస్ట్‌మెన్ వుత్తరమిచ్చాడు. అది దైవ సందేశంతో నిండిన హెచ్చరికలు గల పత్రిక. అది ఆశగా చదువుట ఆరంభించుట పరిశుద్ధాత్మ క్రియ. కేవలము మా తల్లిదండ్రుల పట్టుదల ప్రార్ధన నన్ను నిలబెట్టింది. గదిలో ఎవరూ లేని ఏకాంతం. నేను ఎంత భ్రష్టుడనై ఎడారిలో సంచరించే అడవి మృగం వంటి వాడిగా నా పాపస్థితి ఎరిగాను. దేవునినుండి ఎంతదూరముగా సంచరించానో అంతే దూరము తిరిగిరాగలనని గ్రహించి తిరిగి క్రీస్తు సిలువ నాశ్రయించాను.

దైవసేవకుని పిల్లలో కొందరు నాలాంటి మానసిక క్షోభకు తప్పక లోనవుతారని నా జీవిత సంక్షోభం యితరులకు మేలుకొలుపు కావాలనే నా ఆకాంక్ష. నా ముందు రెండు నిర్ణయాలు నిలిచాయి. ఇక నా జీవితంలో ఒక్క క్షణమైనా నిష్ప్రయోజనము చేయుటకు సంసిద్ధంగా లేను. నేను మారుమనస్సుతో చిత్తశుద్ధిగా దేవునిలో నా తల్లిదండ్రులతో నిబంధన చేసికొని నవ్యభావలతో నూతన జీవిత మారంభించుటకు నిశ్చయించాను. శ్రీ. సి. పుష్పరాజు

గారు అదే యూనివర్సిటీలో ఎమ్. ఫిల్ చేస్తున్నారు. ఆయన రూమ్‌లో ప్రవేశించి బందరు వెళ్తున్నానని చెప్పగానే ఆశ్చర్యపడ్డారు. ఈ మధ్యే వెళ్ళావు. వెంటనే వెళ్తున్నావేమి? అనగానే నా కళ్ళనిండా నీరు నిండగా, నా పరిస్థితి, నాలో ప్రభువు ఇచ్చిన మార్పు గణనీయమైన మార్పుగా గ్రహించి, ఆనందంగా అభినందించి ప్రార్ధన చేసి పంపారు.

కీర్తన 119:105 దేవుని వాక్యము మంచి చెడులను వివేచించుటకు నేర్పేది. అని ప్రభువే బోధించారు. క్రీస్తు విశ్వాసుల బాంధవ్యం శరీర బాంధవ్యం కంటె బలమైనదని మేమంతా గ్రహించాము. ఆ తర్వాత మధ్యరాత్రి ఇల్లుచేరాను. నాన్నగారు వేరు ప్రాంతంలో ఉన్నారని అమ్మ నన్ను చూచి ఆశ్చర్యపడ్డారు. నా హృదయ వేదనంతా కుమ్మరించి నా మోసకరమైన జీవితాన్ని అమ్మ ముందుంచి క్షమాపణకోరాను. అమ్మ చాలా ఆనందించి ప్రార్థించగా పడకలు చేరాము.

ఆ తర్వాత రోజు నాన్నగారు వచ్చారు. అది ఉపవాస కూడిక సమయం. నాన్నగారు నన్ను ప్రభాకర్ అన్నయ్యకు అప్పగించారు. నాన్న గారి పర్యవేక్షణలో రక్షణానుభవాన్ని పొందిన అన్నయ్య నన్ను ఆప్యాయంగా పరమర్శించి ఒంటరిగా ప్రార్ధించాలనే ఆశ కల్గిన నన్ను రైలు కట్టమీదుగా నడకసాగించాము. తిరిగి నాన్నగారిచ్చు ప్రసంగ సమయంలో ఆ సందేశం నా కోసమే అన్నట్లు సూటిగా నా హృదయాన్ని తాకింది. బిగ్గరగా రోదిస్తూ, దాగబడిన పాపాల్ని ఒప్పుకుంటూ, యితరులున్నారన్న గమనిక లేనివాడిగా నా హృదయాన్ని దేవుని సిలువచెంత పరిచాను.

నా పాత జీవితంలో మోసాలన్నీ నాన్న దగ్గర కూడా ఒప్పుకున్నాను. యిద్దరం దాదాపు రాత్రంతా ప్రార్ధనలోనే గడిపాము. స్వచ్ఛందంగా క్రొత్తవ్యక్తిగా ఆ ఉదయాన్నే లేచాను. ఆదివారం సహవిశ్వాసులతో శుభప్రదమైన క్రొత్త అనుభవాల్ని ఆరంభించాను.

విశ్వాస జీవితము:

నా తల్లిదండ్రులే కాక యితర వ్యక్తులతో నేను మోసకరంగా గడిపిన సంఘటనలకై క్షమాపణ అడుగగా, వారికే గుర్తులేని రీతిగా నన్ను నేను తగ్గించుకొని సంపూర్ణ స్వేచ్ఛా జీవిగా నిలిచాను.

తిరిగి విశ్వవిద్యాలయాన్ని చేరి, ప్రతి ఉదయం సాయంత్రం క్రమంగా ప్రార్ధించాను. సైతాను నన్ను కృంగదీయాలని విశ్వప్రయత్నాలు చేయసాగాడు. నా హృదయ భారాలు, భావాలు సంతోషం దుఃఖంతో ఎత్తు పల్లాలుగా కొనసాగింది. కాని చాలా కష్టపడి చదవాలని నిర్ణయించుకున్నాను. సైతాను శోధనలకు లొంగలేదు. సైతాను నిరుత్సాహపర్చేవాడు.

"నీవు పాస్ కాగలవా? నీకు సాధ్యమా?" మూడవ సెమిస్టర్ పరీక్షలు తృప్తికరంగా వ్రాశాను. అది నాకు చాలా ప్రోత్సాహన్నిచ్చింది. ఎన్నో విమర్శలు హేళనలు నన్ను ఆవరించాయి. అవన్నీ ప్రక్కకు నెట్టాను.

ఫిలిప్పీ 4:13 నన్ను బలపర్చు వానియందే సమస్తం చేయగలనని నమ్మాను. వెనుక



114 Grace Vijaya 5

ఉన్నవి మరచి ముందువాటికై వేగిరపడి పందెములో ఓపిగ్గా పరుగెత్తుటకు సాహసించాను. పరిశుద్ధాత్ముని ప్రత్యేక నడిపింపుతో నా పరీక్షల సమయంలో ఏ ఏ అంశాలు ఎక్కువ చదవాలో దేవుడే బోధించి గురిచూచి సిద్ధపడు రీతిగా నడిపించి క్రీస్తే నా చేయిపట్టి సమర్ధవంతంగా పరీక్ష పూర్తిచేయు ధన్యత నిచ్చి దీవించాను. దేవునికే స్తుతి మహిమ.

అసలు పరీక్ష వ్రాయుసమయంలో ఆశ్చర్యపర్చిన దేమనగా సరిగ్గా దేవుడునాకు చూపించి చదివించిన భాగంలోనే అన్ని ప్రశ్నలు ఉండేవి. అది కేవలము దేవుని ప్రబోధమే. గతంలో నా జీవితాన్ని ఆత్మహత్యతో ముగించదలచిన నాకు ప్రభువు కృపతో గొప్పగా విజయాన్నిచ్చి ఘనపర్చిన క్రీస్తు స్తుతిపాత్రుడు. ప్రభువు దయవల్ల ఆంధ్రాలో 5 విభిన్న గవర్నమెంట్ కాలేజీలలో ఉద్యోగం చేయు ధన్యతనిచ్చారు. ఎన్నో శోధనలు, విమర్శలకు గురైనాను. చివరకు నేను గ్రహించిన సత్యమేమనగా క్రైస్తవ జీవితం ఒక్కరోజు జయ జీవితం గానీ, కొంతకాలములో గొప్ప అనుభవాలు గానీ కాదు. అయితే క్రైస్తవ జీవితం పూర్తి జీవితకాలమంతా క్రీస్తు ప్రభువా, నీ అధికారానికి నేను తలయొగ్గి జీవించుటకు నిబంధన చేసికుంటున్నాను." అని తెల్పుట.

నా జీవితాన్ని వెనక్కి తిరిగి ఆలోచిస్తే, క్రీస్తు చూపిన అద్భుత కృపలను తలపోస్తే, పాపినైన నన్ను తిరిగి తన జనాంగములో ఒకనిగా చేర్చుకొనిన వైనం నన్ను కృతజ్ఞతతో సాగిలపడేలా చేస్తుంది. మహిమలో నిండిన రక్షించే కృపను బట్టి, నా విశ్వాసం, నా స్థిరమైన భక్తి జీవితంలో నిరంతరమూ యేసు వైపు చూస్తూ సాగిపోవడమే. ఎన్నో ప్రమాదాలనుండి, బాధల నుండి దేవుడే నన్ను తప్పించారు. నేను బలహీనుడనని దేవుడే బలవంతుడని స్పష్టంగా గ్రహించాను.

సిలువకు దూరమైన రోజుల్లో తిరిగి సరియైన దారికి చేర్చింది నా రక్షకుడే. నేడు క్రీస్తుతో నా జీవితం ఇరవై ఆరు సుదీర్ఘ సంవత్సరాలు. మా తల్లిదండ్రులు గతించారు వారి తీయని అద్భుత జ్ఞాపకాల్లో వారి అసమానమైన భక్తి అనుభవాలు యిప్పటికీ ఎప్పటికీ మమ్ములను వీడవు. పునాదిగా నిల్చాయి. క్రీస్తును వెంబడించే విలువైన కుటుంబంలో అమ్మాయిని భార్యగా ఇచ్చి ప్రభువు నన్ను దీవించి ఒక పాపకు తండ్రిగా నిలిపారు. నేడు కెనడాలో క్రీస్తుకు సాక్షిగా నున్నాను. "నే యేసును వెంబడించెదన్ ఎల్లప్పుడూ" ప్రభువు ఈ సాక్ష్యాన్ని దీవించును గాక! ఆమేన్!

# సజీవ సాక్ష్యం

శ్రీమతి. పద్మజ
బే ఏరియా, కాలిఫోర్నియా

తెలుగు పాఠకులకు ప్రభువు పేరిట వందనములు. నా పేరు పద్మజ. నేను నిష్టాగరిష్టమైన హిందూకుటుంబంలో పుట్టి పెరిగాను. నా మాతృభాష తెలుగు. బహు ప్రేమగల కుటుంబం మాది. అమ్మా, నాన్నల అనురాగం, తోబుట్టువులతో గాఢానుబంధం అన్నీ వున్నా వయసులో పెరుగుతున్న కొద్దీ నాలో చెప్పలేని శూన్యం, దిగులు, విచారం వుండేవి. నా చుట్టూ ఎంతమంది వున్నా వంటరితరంతో బాధపడేదాన్ని. నాకు కావలసినదేదో పోగొట్టుకున్నాననే దిగులు నిరంతరం నన్ను వెన్నాడుతుండేది. నా హృదయంలో శాంతి, సమాధానం లేవని నాకు బాగా తెలిసినా అవి ఎలా పొందగలనో అర్ధమయ్యేది కాదు. ఏం చేస్తే నేను సంతోషంగా వుండగలను; అని నిత్యం తలస్తూ వుండేదాన్ని. నా మనోవ్యధ ఎవరికీ తెలియదు. ఇంతలో మా కుటుంబం ఆర్ధికమైన ఇబ్బందుల్లో పడిపోయింది. అప్పుడు నాకేమనిపించిందంటే, "ధనమూలమిదం జగత్" అని ఊరికే అన్నారా పెద్దలు. చేతినిండా డబ్బుంటే అప్పుడు నా మనసులో ఈ దిగులు, అశాంతి పోతాది కాబోలు, చాలీ చాలని డబ్బువలనే నాకు సంతోషం లేదు. కాబట్ట ఎలాగైనా డబ్బు సంపాదించాలనే పట్టుదల నాలో పెరగసాగింది. ఇప్పుడు నా లక్ష్యం ఒక్కటే. అది డబ్బు సంపాదన. నాకు అవసరమైనదానికంటే ఎక్కువ సంపాదించాలి, అప్పుడు నా కుటుంబం అంతా సంతోషంగా వుంటారు, అంతేకాక పేదవాళ్లకి కూడా సాయం చేయొచ్చు..... ఇదీ నా ఆలోచన. నా మనసులో దిగులుకు కారణం ఇదీ అని, దానికి పరిష్కారం కూడా తెలిసేసరికి నాకు నిశ్చింతగా అనిపించింది.

ఈ లోకపరమైన భోగభాగ్యాలు సంపాదించడం ద్వారా నాకు మనసులో శాంతి, సంతోషం కల్గుతాయని, వాటిని సంపాదించే మార్గాన్వేషణ మొదలుపెట్టాను. అలాగే అవసరంలో వున్న వారిని ఆదుకొని వారికి సాయంచేసేదాన్ని. దాని వలన నేనొక అపూర్వమైన వ్యక్తినని నలుగురిలో గుర్తించబడ్డాను కాని, నేను పొందాలనుకున్న శాంతి మాత్రం కొరతగానే మిగిలిపోయింది. ఇలా వుండగా, నేను కంపూటర్ ఇంజనీరు చదువు ముగించాను. చాలామందిలాగే అమెరికా వెళ్తే మా కుటుంబం కష్టాల్లోనుండి బైటపడుతుందనే ఆలోచనతో పెద్ద ప్రయత్నం లేంవీడానే అమెరికా వచ్చేశాను. అనుకున్నట్లుగానే చేతినిండా పుష్కలంగా డబ్బు రావడం మొదలైంది. ఇంటికి పంపిస్తున్నాను. హమ్మయ్య, ఇక దిగులు పడనక్కరలేదు కదా అనుకున్నాను. కాని, విచిత్రంగా నా గుండెలోని ఇగులు, వంటరితనం అలాగే స్థిరంగా వున్నాయి. నాకు ఏం పాలుపోలేదు. పోనీ పెండ్లి చేసుకుంటే, ఈ వంటరితనం నుండి బైటపడగలనేమో అన్న ఆలోచన వచ్చింది. భగవంతుని దయవలన



115 Grace Vijaya 5

నన్ను అమితంగా ప్రేమించే వ్యక్తి నాకు భర్తగా నా జీవితంలోకి ప్రవేశించాడు. విచిత్రం, నా గుండె పొరల్లోని అశాంతి, వంటరితనం, విచారం అన్నీ చెక్కుచెదరకుండా అలాగే వున్నాయి. మరి నా విచారానికి కారణమేమై వుంటుందని తీవ్రంగా ఆలోచిస్తే తట్టిందేమంటే, స్వంత ఇల్లుండడం అమెరికన్ డ్రీమ్ అంటారు కదా, బహుశా నాకది లేకపోవడం వల్లనేమో అనిపించింది. అందుకని స్వంత ఇల్లు, కారు కొనుక్కున్నాం. అయితే నేను మాత్రం శాంతి అన్వేషణ చేయడం లేదు.

లౌకికమైన అవసరాలు నాకు సంతోసాన్నిస్తాయన్న భ్రమలో వున్నాను. దేనికోసం నా యీ అన్వేషణ అని తీవ్రంగా ఆలోచించసాగాను. ఎన్నో తత్వగ్రంధాలు, మానసిక స్థితిని తెలిపే పుస్తకాలు చదివాను. మరెన్నో పుస్తకాలు గాలించాను. నాలోని అశాంతిని పోగొట్టుకొనే మార్గం ఏమైవుంటుందోనని. ఈ అన్వేషణలోనే నా మనసు లోకరక్షకుడైన, శాంతి ప్రధాతయైన యేసుప్రభువు వైపు ఆకర్షించబడింది. యేసు ప్రభువు పేరు నాకు క్రొత్త కాదు. నా చిన్నతనంలో స్కూల్లో చదువుకొనే రోజుల్లో మా టీచర్లు యేసుప్రభువును గూర్చి చెప్పడం గుర్తుంది. ఎందుకో గాని ఆ ప్రభువును తలంచుకోవడంలోనే నాలో చెప్పలేని నెమ్మది కల్గింది. అలజడి తగ్గింది. ఇంకా ఆయన్ని గూఇ్చ తెలుసుకోవాలంటే చర్చికి వెళ్లడం మంచిదనిపించింది. అవి క్రిస్మస్ రోజులు. నేను చర్చికి వెళ్ళాను. ఆ రోజు పాస్టరుగారు చెబుతున్న వాక్యం కేవలం నన్ను ఉద్దేశించే చెబుతున్నారా అనిపించింది. కాదు కాదు ప్రభువే నాతో మాట్లాడుతునాన్రి గ్రహించుకున్నాను. యేసుప్రభువు తన తండ్రి చిత్తమును చేయడానికి, మానవాళి పాపమంతా పోగొట్టడానికి, ఆ పాపాన్ని తన మీద మోపుకుని, ఈ లోకానికి అతి సామాన్యమైన మరియమ్మ గర్భాన పుట్టాడన్న వర్తమానం నాకు ఆశ్చర్యాన్ని కల్గించింది. అంతేకాక ఆయన సామాన్య మానవునిగా మనందరి మధ్య జీవించి మన పాపాలని పోగొట్టడానికి సిలువమరణం పొంది మూడవ దినాన మృత్యుంజయుడై లేచాడన్న సత్యం నన్ను విస్మయపరిచింది. అంతవరకు నా కళ్ళకు కప్పిన పొరలు తొలగిపోసాగాయి. ప్రభువును గురించి మరింత తెలుసుకోవాలని నా మనసు ఆరాటపడసాగింది. నేను జన్మతః పాపినని, నా పాపాలనుండి కేవలం యేసుప్రభువే నన్ను రక్షిస్తాడని నాకు బాగా అర్ధం కాసాగింది.

ఇప్పుడు నా స్థితి నాకు భూతద్ధంలో కనబడినంత స్పష్టంగా కనబడసాగింది. ప్రభువు లేని జీవితం ఎంత అసంపూర్ణమైనదో నాకు తెలిసింఇ. నా హృదయంలోని పెద్ద అగాధం (శూన్యం) పూడ్చబడాలంటే కేవలం నా రక్షకుడైన యేసుప్రభువు వలనే సాధ్యం అని గ్రహించుకున్నాను. అవును ఆయనే నాలోని బలహీనతలను బాగుచేసి నన్ను తనకోసం పరిపూర్ణమైన వ్యక్తిగా చేసుకోగలడు.

కేవలం ప్రభువును విశ్వసించి నా హృదయంలోనికి ఆహ్వానిస్తే చాలు ఆయనే నాకు సంపూర్ణమైన సంతోషాన్నిస్తాడని బాగా అర్ధం అయింది. విశ్వాసంలో నెమ్మదిగా

ఒక్కొక్క మెట్టు ఎక్కడం ప్రారంభించాను. ఆయన నా ప్రక్కనే వుండి నా చేతిని పట్టుకుని నడిపిస్తున్నారని నేను గ్రహించాను. అంతే, ఉన్నట్టుండి అంతవరకు నన్ను బాధించిన వంటరితనం ఒక్కసారిగా మటుమాయమై పోయింది. నా గుండెలో ఎప్పుడూ వుండే దిగులు, విచారం కూడా పోయింది. అంతేకాకుండా చెప్పలేనంత సంతోషం, సమాధానం నాలో నిండిపోయాయి. నాకు కల్గిన ఈ నూతనానుభవాన్ని మా శ్రీవారితో పంచుకున్నాను. విచిత్రం, ఆ క్షణంలోనే ఆయన కూఆ తన పాపాలను ప్రభువు యెదుట ఒప్పుకుని, యేసుప్రభువును తన నిజరక్షకుడిగా అంగీకరించారు. మా యిద్దరి ఆనందానికి అవధులు లేవు. భార్యాభర్తలు ఒకే విశ్వాసంలో ఉండడంలోని సంతోషం మాటల్లో వర్ణించలేనిది. దేవునికి స్తోత్రం, హల్లెలూయా!

మేమిద్దరం నూతన క్రైస్తవులుగా మా బాధ్యతలు, కర్తవ్యం ఏమిటి అన్నది నిర్ణయించుకున్నాం. పర్యవసానమేమంటే మొదటి స్థానం దేవునికి, ఆ తరువాతే మిగిలినవి అనుకున్నాం. నాకిప్పుడు డబ్బు సంపాదన ముఖ్యం కాదు. ఈలోగా ప్రభువు నన్ను దర్శించి, దీవిచడం వలన మేమిద్దరం తల్లిదండ్రులం కాబోతున్నామనే సంతోషం ఇంతంత కాదు. నేను పిల్లల్ని చూసుకోవడం కోసం ఉద్యోగానికి స్వస్తి చెప్పి ఇంట్లోనే ఉంటున్నాను. ఇక అప్పుడు నాకేమనిపించిందంటే నేను వెతికిన సంతోషం నాకు దొరికింది. అన్నివిధాలా సహకరించే భర్త, దేవుని ప్రేమని వారిలో చూచి ఆనందించే పిల్లలు, నిరంతరం ప్రార్ధనలు. ఈ స్థితి ఇక ఎప్పటికీ ఇలాగే మిగిలిపోతుంది. నాకేమీ కొరత లేదు. కన్నీళ్ళు, కలవరం నా జోలికి రావు అనుకున్నాను.

అదిగో, అప్పుడే ఇది జరిగింది. ఏ స్త్రీ కూడా కలలో కూడా వినడానికి ఇష్టపడని సంగతి అది. మా డాక్టరు ఫోను చేసి, నాకు బ్రెస్ట్ క్యాన్సర్ అని చెప్పాడు. పసి పిల్లలు ఒక ప్రక్క. నేను ఎలాగో ధైర్యం చేసి, మా వారికి, దగ్గరి స్నేహితులకి చెప్పాను. ఈ సంగతి జీర్ణించుకోడానికి నాకు ఎక్కడలేని ధైర్యం వచ్చింది. అది కేవలం నా ప్రభువు దయవలనే నని చెప్పగలను. రిగ్రెట్స్ అంటూ ఏమీ లేవు. దేవుని మహాకృప వలన జరగబోయేది ఏమైనా నేను సిద్ధంగా వున్నాను. నాకు చావును గురించి భయం లేదు. ఒక వేళ ఈ రోగం ముదిరి చచ్చిపోవలసి వస్తే, నేను నా ప్రభువుతో నిత్యరాజ్యంలో వుంటానని నాకు ఖచ్చితంగా తెలుసు. ఈ క్యాన్సర్, చావు నా ప్రభువునుండి నన్ను విడదీయలేవు. నిజానికి దీనివలన ఆయనతో మరింత సాన్నిహిత్యాన్ని నేను పొందాలనిపిస్తుంది. ఈ అనారోగ్యం నాలోని సంతోసాన్ని ఏమాత్రం తీసేయలేకపోయింది. నిజానికి ప్రభువు నన్నెంత ప్రేమించారో, ఎంత దీవించారో ఆలోచించుకోడానికి ఇదొక మంచి తరుణం. మహిమ గల దేవుడు నా జీవితానికి సారధి. అధికారి.

నా అనారోగ్యం గురించి తెలిసినప్పటినుండి నేను, నా కుటుంబం, విశ్వాసులైన నా స్నేహితులు పట్టుదలగా ప్రార్ధనలు చేయసాగాం. ఫలితంగా నేను ప్రభువుహస్తంచేత



తాకబడిన అనుభవాన్ని పొందగలిగాను. నేను వంటిరిగా లేను అనే ఆలోచన నాకు ధైర్యాన్నిచ్చింది. నలభై ఆరవ దావీదు కీర్తనలో చెప్పినట్లు, ఆయనే నా కొండగా, కోటగా, ఆశ్రయ దుర్గంగా, ఆపత్కాలంలో నమ్ముకొనదగిన సహాయంగా వుండి నన్ను బలపరిచారు. నేను భయపడాల్సిన అవసరం లేదనిపించింది. నిజానికి ఈ అనారోగ్యం వలన ఆయన ప్రేమని నేను చవిచూడగలిగాను. నా పట్ల ఆయన కృప ఎంత అధికంగా వున్నదో కూడా నాకు బాగా అర్థం అయింది. నా బలహీనతలోనే ఆయన శక్తిని నేను చూడగలిగాను. కీమోథెరపి క్యాన్సర్ కణాల్ని ఎంత నిర్వీర్యం చేయగలదో కాని, రోగిని మాత్రం బహు కృంగదీసేస్తుంది. అదిగో అలాంటి సమయంలో నా ప్రభువు నన్ను బలపరిచారు.

ఇది యిలావుండగా, ఇటీవల కాలంలో రొటీన్‌గా చేసే సి.టి. స్కాన్‌లో నా ఎడమ వైపు లంగ్‌లో కొన్ని క్యాన్సర్ తాలూకా ఛాయలున్నట్లు, వాటికి మరల కీమోథెరపి చేయాలని డాక్టర్లు అన్నారు. నేను విశ్వాసంతో నా ప్రభువుకే మొరపెట్టకొన్నాను. ఆ క్షణంలోనే, ఒకవిధమైన ప్రశాంతత, నెమ్మది నా హృదయంలోనికి వచ్చింది. నేను పదే పదే ప్రభువును స్తుతిస్తున్నాను. నా గురించి నా భర్త, బంధువులు, స్నేహితులు మరల ప్రార్ధనలు చేయసాగారు. బయాప్సి చేయడానికి ముందు మరొకసారి సి.టి. స్కాన్ చేశారు. డాక్టర్లు ఆశ్చర్యపోయేట్లు ఈ సారి రిపోర్టులో అసలు క్యాన్సర్ ఛాయలే లేవు. నా ప్రభువు తన చేతితో నా లంగ్ లోని క్యాన్సర్‌ను తుడిచివేశారు. దేవునికి స్తోత్రం. హల్లెలూయా!

నేనీరోజు ఇలా సజీవంగా వున్నానంటే అది కేవలం నా ప్రభువు నా చేయిపట్టి నడిపించడం వలనే. ప్రతి సూర్యోదయం నాకు అత్యంత అపురూపమైనది. నేను గాఢాంధకారపు లోయలో నడిచినప్పుడు ఆయనే నా కాపరిగా వుండి. నాతోపాటు నడిచి, నాకు సేదదీర్చి, నన్నాదరించారు. నా ఆదరకర్తగా నా బాధలో నా ప్రక్కనే వున్నారు. ఈ నా సాక్ష్యం ద్వారా నా ప్రియ ప్రభువు. నా రక్షకుడు, నా ప్రియ స్నేహితుడు అయిన యేసు ప్రభువును ఇంకా ఆయనను ఎరగనివారికి పరిచయం చేస్తున్నాను. దయచేసి ఆయన ప్రేమని నిర్లక్ష్యం చేయకండి. ఈ రోజే మీ హృదయంలోనికి ఆయనని ఆహ్వానించండి. నిత్యజీవాన్ని పొందండి. సమస్త ఘనత, మహిమ, ప్రభావం ఆయనకే చెల్లును గాక! ఆమేన్! ఆమేన్!



# ప్రేమతో పిలిచి రక్షించి, సేవా పిలుపునిచ్చిన క్రీస్తు నా అధిపతి

శ్రీమతి. కవిత

యేసు క్రీస్తు శుభనామమున మీకు శుభములు. దేవుని మహిమార్ధము నా స్వీయ సాక్ష్యాన్ని వ్రాయు కృపనిచ్చిన క్రీస్తుకై నా స్తుతి స్తోత్రము చెల్లిస్తున్నాను.

నా పేరు కవిత. గుడివాడ, కృష్ణాజిల్లాలో జన్మించాను. 1962 సం॥లో పుట్టిన 3 నెలలలో కలకత్తాలో నాన్నగారు నివాసమేర్పరచుకున్నారు. రైల్వేలో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరుగా ఉండేవారు. నాకు యుక్తవయస్సు వచ్చేవరకు ఇంగ్లీషు మీడియములో కలకత్తాలోనే విద్యాభ్యాసం ముగించాను.

వివాహ సమయానికి విజయవాడ చేరాము. నా వివాహానికి లక్షల కొలది కట్నం యిచ్చు బాధ్యత మా తల్లిదండ్రులు వహించవలసి వచ్చింది. మా అమ్మమ్మ గారు గొప్ప క్రీస్తు విశ్వాసిగా ఉండేవారు. ఆమె మా అమ్మగార్ని ఆత్మీయంగా బలపర్చారు. శేషరత్నమ్మ గారి సాక్ష్యము బోధలు కూడా బలపర్చాయి. నేను పెద్దమ్మాయిని గనుక నా వివాహానికి చిన్నతనం నుండి మా అమ్మ క్రీస్తును నమ్మి నా వివాహం కోసం ప్రార్ధించేవారు.

దేవుని మహా కృపచే ఏమీ కట్నం లేకుండా పెద్ద ఉద్యోగిని భర్తగా పొందాను. సెంట్రల్ గవర్నమెంట్ ఇన్సూరెన్సు ఉద్యోగిగా ఉద్యోగం చేసేవారు. నా అందాన్ని, విద్యను, కులాన్ని సమాజంలో పరపతిని చూచి నా భర్త వివాహమాడారని కాస్త గర్వంగా ఉండేదాన్ని

దేవునితో రక్షణానుభవంలేదు. లోకానుసారంగా మంచి జీవితాలు బి.యిడి. పూర్తి చేసి గౌతమి స్కూల్లో ఉద్యోగం చేస్తూ, మంచి యిల్లు, వసతులు, కారు కొనుక్కున్నాము.

మా హోదాకు తగ్గ స్నేహితులతో సినిమాలు, పార్టీలు దర్జాలతో సుఖ జీవనానికి అలవాటయ్యాను. గడపసాగాను. లోకాశలతో ఉప్పొంగుచూ క్రీస్తు మార్గాలకు దూరంగానే ఉన్నాను. శ్రమల రూపంలో నన్ను విశ్వాసంలోనికి క్రీస్తు తన చెంతకు ఆకర్శించారు. 1987 సంవత్సరము మా జీవితాల్లో భయానక సంఘటన మా జీవితాల్ని తారుమారు చేసింది. ఒక గురువారం, నా భర్తగారు మా నాన్నగారు ఒక అనామకునికి సహాయపడదలచి ఒక సంస్థకు ఉద్యోగులను ఇంటర్వ్యూ చేయదలచి యిబ్బందిలో యిరుకున పడ్డారు. ఆ ప్రత్యేక కంపెనీ కేవలము భోగస్ కంపెనీగా తేలింది. అమాయకంగా తోటి వారికి సహాయపడదలచి, చివరకు





అంతా అరెస్ట్ అయ్యారు. ఎంతో సిగ్గుకరమైన ఘట్టం ఎదుర్కున్నాము. ఈ విషయము విన్న వెనువెంటనే దేవుని చెంత చేరి మా అమ్మ దుఃఖంతో రోదనతో మొఱ్ఱపెట్టుట ఆరంభించింది. మా యింట్లో దేవుని ఎరిగిన వ్యక్తి అమ్మ మాత్రమే. ఆమె కూడా హిందూ మతం నుండి క్రీస్తు విశ్వాసిగా మంచి సహవాసమైన గాస్పల్‌హాల్ సంఘ కూడికలకు హాజరై భానుమతిగారి సాహచర్యంలో గొప్ప విశ్వాసిగా నిలబడింది. మమ్ములను ప్రార్ధించమని ప్రాధేయపడేది. మా కుటుంబములో ఈ అవమాన సంఘటన నన్ను దీనురాల్ని చేసింది. గర్వంతో, అహంతో అమ్మమాటలు లెక్కచేయని నాలో ప్రరివర్తన ఆరంభమయింది.

ప్రార్ధన తప్ప ఏ రకమైన సహాయం లేదని అర్ధమయింది. పశ్చాత్తాపంతో నన్ను నేను సరిచేసుకుంటూ, "ప్రభూ, నా భర్తను నా తండ్రిని ఈ విపత్తు నుండి రక్షించండి. మా అమ్మ, అమ్మమ్మ ఎన్నో సంవత్సరాలుగా అచంచల విశ్వాసంతో నీ పాదాలు ఆశ్రయించుచున్నారు. నాకు కనువిప్పు కల్గించేలా ఈ శ్రమలో అద్భుతంగా విడిపించి మమ్ములను రక్షించు, రక్షకా" అంటూ కన్నీరు మున్నీరుగా విలపించాను.

ప్రతి బాష్పబిందువు తుడిచే దేవుడు, ప్రతి కన్నీటి చుక్కలను కవెలలో (బడ్డిలో) దాచగల్గిన క్రీస్తు నా మొఱ్ఱ ఆలకించారు. క్రీస్తు రెప్పవేయక, కనుపాపగా కాపాడుచు, కునుకక, నిద్రపోక సంరక్షించు వాడు. ఆ శుక్రవారం ఉపవాసదినమైనందున ప్రప్రధమంగా అమ్మతోపాటు ఉపవాసంతో పాల్గొన్నాను. నిరీక్షణతో కోర్టుచేరి కారులోనే బయటకూర్చుని కనిపెట్టుచున్నాము. మద్యాహ్నం వరకు ఏ సహాయము దొరకలేదు. ఎవరూ పలుకరించి ఆదరించలేదు. జీవితంలో వెనుకకు చూచి సిగ్గుపడే కన్నా ముందుకు చూస్తూ క్రీస్తును వెంబడిస్తూ సిద్ధపడుట మేలని తలంచి, ప్రార్ధన చేయుట ఆరంభించాను.

నాకు తెలిసిన విషయమేమనగా ఏదైనా గవర్నమెంటు ఉద్యోగి పోలీస్ కస్టడీలో 48 గం॥లు బందీలయితే వారి ఉద్యోగాలు సస్పెండు చేయు ఉత్తర్వు ఉంటుంది. ఈ విషయము నన్ను నిర్విర్ణ్ణ రాల్నిగా ఖిన్నురాల్ని చేసింది. ఇక చేసేది ఏమీ లేక క్రీస్తు సిలువను ఆశ్రయించాను. మేము నిస్సహాయులము ప్రభూ, నీవే మాకు దిక్కు ఈ రీతిగా ప్రార్ధిస్తూ, ఓర్పుగా తగిన జవాబుకై కనిపెట్టసాగాను.

గాస్పల్ హాలులోనున్న బి.యిడి చదివిన క్లాస్‌మెంట్ విశ్వాసిగానున్న నా గేశ్వరరావు గారు నన్ను ధైర్యపరిచి క్రీస్తును గూర్చి, క్రీస్తు మహిమలు గూర్చి సవివరంగా తేల్పేవారు. శ్రమదినమున కృంగిన యెడల చేతకాని వారవుతారని.

కీర్తనలు 119:1, యెహోవా కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలని పూర్తిగా

గ్రహించాను. అధైర్యపడవద్దన్న ఆదరణ నన్ను నిబ్బరంగా నిలబెట్టింది. అంతేకాదు సహవిశ్వాసులతో కలిసి నాగేశ్వరరావు గారు మా భర్త నాన్నగారి విడుదల కొరకై పేతురు చెరసాలలో నుండగా అత్యాసక్తితో ప్రార్థించిన సంఘంవలె ప్రార్థించారు. నీతిమంతుల ప్రార్థన విశ్వాస సహితమై జవాబునిస్తుందని అమ్మ కూడా ఎప్పుడూ చెప్తూ ఉండేవారు. యింత గొప్ప సాక్షి సమూహం, మేఘమువలె ఆవరించగా ప్రతి సుళువుగా చిక్కులు బెట్టు భారాలను ప్రభుపై మోపి అమ్మా, నేను నిరీక్షణతో కనిపెట్టాము. గుండెల నిండా ధైర్యాన్ని పుంజుకొని ప్రార్థనాపూర్వకంగా కోర్టులోనికి ప్రవేశించాను. కోర్టులో వాతావరణమంతా చాలా విభిన్న రీతిలో నుండుట గమనించాను.

ప్రతి ఒక్కరూ ఆహాలు విడిచిపెట్టుటకు సంసిద్ధంగా నున్నారు. శని ఆదివారం సెలవులు గనుక వెళ్ళుటకు త్వరపడుట చూచాను. అక్కడ నిలిచిన లాయర్లు మమ్ములను చూచారు. "అమ్మా, సాయంత్రం 5 గంబలు దాటింది. యిప్పుడు పదవిలో నున్న జడ్జిగారు మహిళ. బహు కఠిన హృదయంగలదిగా పేరుంది. చాలా ఖచ్చితమయిన స్త్రీ, ఆమె కూడా కోర్టుహాల్ నుండి నిష్క్రమించుటకు చాలా సిద్ధంగా ఉంది. కాని ప్రభువే ఆ జడ్జిగారి రాతిహృదయాన్ని మాంసపు హృదయంవలె సున్నితంగా మార్చి, మేము చెప్పు విషయాలన్నీ చాలా ఓర్పుతో విన్నారు. అద్భుత కార్యం క్రీస్తు మా పట్ల చేశారు. కాలాతీతమైనను, సభికులందరినీ ఆహ్వానించి, సంప్రతింపులు జరిపి, జడ్జిగారు మా న్నాగార్ని నా భర్తను విడుదల చేశారు. హల్లెలూయా! దేవుడు ఆశ్చర్యకరుడు. క్రీస్తుకే సదా మహిమ కల్గునుగాక దేవునిని కన్నీటితో స్తుతించాము. నా భర్త ఉద్యోగము తిరిగి పునరుద్ధాకరించారు. అంతేకాక ఈ కేసులో నిందుతులందరిని శిక్షించారు. చివరకు ఆ కేసంతా కొట్టివేసారు. క్రీస్తు పెళ్ళగించి విరుగగొట్టి నాటువాడు.

ఇదిగో సమస్తము నూతనమాయెనన్నట్లు మా జీవితాల్లో క్రొత్త పుటలు తెరిచాము. గతంలో కలకత్తాలో నుండగా పూజలు చేస్తూ ముఖ్యంగా కాళిమాతను సేవించువారము అమ్మ తప్ప అందరమూ విగ్రహారాధికులమే. నా భర్తను నాన్నగార్ని ఆపద, అవమానం నుండి రక్షించిన యేసును గూర్చి ఎక్కువగా తెలిసికోగల్గాను. యేసు ఎవరు? ఎట్టివాడు? క్రీస్తు ముఖ్యమైన మూలరాయిగా, విశ్వాసమునకు కర్త, దాని కొనసాగించువాడు.

ప్రభువు గొప్పవాడును, అధికశక్తి సంపన్నుడు జ్ఞానమునకు ఆయనే మితియులేనివాడు. 1 కొరింథి 10:4; మత్తయి 5:17; 1 యోహాను 2:1 యుగ యుగములందలి బండ న్యాయాధిపతి, నీతిమంతుడగు ధర్మశాస్త్రవేత్త, వకీలునకు ఆలోచనకర్త ఉత్తరవాది.

పరోపకారి చెప్పలేనట్టి బహుమానము. 2 కొరింథి 9:15; యోహాను 1:14; బోధకునికి





దేవుని వాక్కు ఒంటరిగా నున్న వారికి సమీపమందుండు చెలికాడు.

1 కొరింథి 1:34 దుఃఖములో నున్న వారికి ఆదరణకర్త పాపికి పాపపరిహారి.

హెబ్రీ 9:18, క్రైస్తవునికి దేవుని కుమారుడు, రక్షకుడు, విమోచకుడు, నీకును నాకును ప్రతి వారికి చేరువగా నున్న ప్రభువు. నాకు చేరువయ్యాడు. హల్లెలూయా! అన్నిటి కన్నా మిన్నగా క్రీస్తు దయను చూపువాడని ప్రసన్నత ప్రసాదించువాడని శ్రమలో తోడైయుండువాడని స్పష్టంగా తెలిసికోగల్గాను. నేను పొందిన అనుభవాల్లో కఠిన హృదయం గల జడ్జి ప్రసన్నతను పొందాము. రెండవదిగా గవర్నమెంటు రూల్సులన్నీ దేవుని ఆధీనంలో నున్నట్లు గ్రహించాను. మూడవదిగా కాలతీతమైనను ఆ తర్వాత జడ్జీగారు మీటింగ్ పెట్టి విడుదల నిర్ణయం చేయు విధం అసాధారణమైనది. ఎంత గొప్ప క్లిష్ట పరిస్థితులైనా, అట్టి పరిస్థితులన్నీ అధిక మించి అతీతుడగు గొప్ప దేవుని హస్తము పైచేయిగానే ఉంటుంది.

అట్టి గొప్ప క్రీస్తు ప్రేమలో పడిపోయాను. ఆయన ఆచంచల దయకు లొంగిపోయాను నా జీవితాన్ని సంపూర్ణంగా సమర్పణ చేసికున్నాను. నా స్నేహితుడు అమ్మ రక్షణ భాగ్యము పొందురీతి వివరించారు. క్రీస్తు సిలువ చెంత నా గత జీవిత దంభం, గర్వము లోకాశలన్నీ అర్పించి దాని బదులుగా క్రీస్తు సిల్వలో ప్రసాదించారు. విమోచన రక్షణానుభవాన్ని పొంది, చెప్పనశక్యమైన ఆనందంతో తేలియాడను. రక్షణానుభవానికి ముందు శరీరాశ నేత్రాశ జీవపు దంభము గూర్చిన పూర్తి అవగాహనతో క్రీస్తును చేరిన తర్వాత 1996లో ఉపవాసంతో క్రీస్తును కనుగొని క్రీస్తు నా పాపాలన్నీ ఆయన పవిత్ర రక్తంతో కడిగివేసాక క్రీస్తు ఇచ్చిన దైర్యంతో తల్లి దండ్రుల పట్ల విరోధముగా చేసిన పాపములను గూర్చి స్వయంగా క్షమాపణ అడిగాను. నా పనమ్మాయితో సహా క్షమాపణ అడిగిపొందాను అప్పటి నుండి క్రీస్త దర్శనముల ద్వారా వాక్యం ద్వారా సూటిగా మాట్లాడారు. 1 పేతురు 1:18.

1996 జనవరి 21 తేదీ బాప్తీస్మ అనుభవాన్ని పొందిన క్రీస్తు యాజక సమూహంలో సభ్యురాలనాయ్యను. క్రణా నా కుటుంబీకులంతా ఒక్కొక్కరూ వరుసగా రక్షణానుభవాన్ని పొందుట ప్రభువు కృప 200 సంవత్సరములో నా జీవనోపాదికై ఒక స్కూలు ప్రిన్సిపాలుగా ఉద్యోగం చేపట్టాను. దేవుడు నన్నుఉ పూర్తిగా ఆయన పరిచర్యకై స్పష్టంగా పిలిచారు. ఆదర్శనము వివరాలు : క్రీస్తు ప్రశ్నించిన ఈ ప్రశ్న నన్ను సేవకు పిలిచింది.

ఒక పబ్లిక్ స్థలములో ఎందరో జనులు పోగయి ఉన్నారు. అందరి చేతుల్లో బైబిళ్ళు ఉన్నాయి. ఒక పండ్ల సంచి నిండుగా వివిద పండ్లు పట్టుకొన్న విదేశీ స్త్రీ కన్పించారు. ఆమె నాకోఫలాన్నిచ్చారు.

1 కొరింథి 12:9, క్రీస్తు ఫలభరిత మైన సేవ చేయుటకు వరాలు ఫలాలతో నన్ను నింపి సిద్ధము చేసికొన్నారని స్పష్టంగా గ్రహించి వెంటనే ఉద్యోగాన్ని వదులు కున్నాను. 2003 సంIIలో దాదాపు 4 లేక 5 సంవత్సరాలుగా కరపత్రాలు స్వయంగా ముద్రించి పంచుట, ఊరూరూ వెళ్ళి విశ్వాసులకు సువార్త ద్వారా హెచ్చరించుట లేదా వాక్య పరిచర్య ద్వారా క్రీస్తును పరిచయం చేయుట. తద్వారా రక్షణ పొందుటకు సహకరించు పరిచర్య ఉంటున్నాను. నాకిటీవల పరిచయమయిన విజయలక్ష్మి నేడు విజయ ద్వనిగారు ద్వారపూడి ప్రార్ధనా మందిరములో ఆమె గంభీర సాక్ష్యాన్ని విని ప్రభావితురాలనై నా సహవాసాని కాహ్వానించాను. ఆమె ఆత్మపూర్ణురాలు. ఆమె ద్వారా ఆమెతో ఉపవాస ప్రార్ధనలు, సహవాసం ద్వారా పరిశుద్ధాత్మ బాప్తీస్మ అనుభవాన్ని అపోస్తలుడు మేడ గదిలో పొందిన అనుభవాన్ని ప్రభువందించారు. దేవునికే స్తుతి నా భర్త గారు నా సేవకై ఎంతగానో సహకారాన్నిస్తారు. నేటికి 66 గ్రామాలు దర్శించుటకు నా భర్త గారు అనుమతించుట క్రీస్తు హస్తము తోడుండుటయే. నా 33వ యేట రక్షణాను భవం కల్గింది. అయితే నా ఏకైక కుమార్తె, నా జీవితానుభవాలు నా అమ్మ, అమ్మమ్మ విశ్వాసం ఆమెలో క్రియ చేయగా తన 12వ యేట క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. ఈ అద్భుత అనుభవం క్రీస్తు అందించిన గొప్ప కృపయే. నా కుమార్తె వాక్యానుసారంగా క్రీస్తులో స్థిరపడింది. 1 యోహాను 1:5. ప్రకటన 2:6.

ఈ వాక్యాల ద్వారా అమెకు రక్షణలో నిశ్చయత కల్గింది. నేను గౌతమి పబ్లిక్ స్కూల్‌లో ఉద్యోగిగా నుండగా ఎందరో పాస్టర్లకు ఆచార్య ఆరార్కే మూర్తి గారు బైబిల్ తరగతులుగా సేవకు తర్ఫీదు చేయుట తెలిసికొని ఒక విద్యార్థిగా 6 నెలలు ట్రైనింగ్ పొందాను. నా కొక సర్టిఫికెట్ బహుకరించారు. నేడు నా దీన పరిచర్యలో క్రీస్తు గూర్చి తెలిసికొనుట ఎంతగానే ఉపకరిస్తుంది. ఆచార్య మూర్తిగార్కి ముందుగా దేవునికి నేను కృతజ్ఞత తెలియజేస్తున్నాను. మా అమ్మగారు గాస్పల్ హాలులో సహవాసక్రమంలో క్రీస్తులో ఆనందిస్తున్నాను. నేను నా భర్త పాపతో రాజమండ్రిలో సహవాసం కొరకు మందిరాన్ని అద్దెకు తీసికొని, ఉపవాస క్రమము బైబిలు స్టడీ, ఆరాధిన జరిపిస్తూ క్రీస్తు సేవలో సాగిపోవు కృపను దేవుడే యిస్తున్నారు.

2 కొంధథి 5:20

మేము క్రీస్తుకు రాయబారులమై యున్నాము. కన్నీళ్ళతో విత్తువారు సంతోష గానముతో పంటకోస్తారు. ఎన్ని విమర్శలనైనా ఆనందంగా ఎదుర్కుంటూ సాగిపోతున్న ఈ విశ్వాస పరిచర్యకొరకై చదువరుల్లె ప్రార్థించండి. పేరున మా ప్రార్ధనా మందిరమందు. మనమంతా క్రీస్తు సువార్తను చాటించే క్రీస్తు అనుచరులుగా క్రీస్తుకు సాక్షులముగా క్రీస్తుకు సాక్షులము



119 Grace Vijaya 5

ఆపరమ పథంలో సాగిపోదాం.

“యేసు క్రీస్తుని మంచి శిష్యులముగా, విశ్వాసముతో సాగెదము. మన మందరమును ఆయన సేవను ఏకమై సదా చేసెదము. దేవుడు సదా మనకు తోడుండు గాక. ఆమేన్! యెషయిలో సువార్త సేవకై ఎదురు వెళ్ళగలరు. అనే సందేశం నన్ను బలపరచింది. మనుష్యులను నమ్ముకొనుట కంటే దేవుని నమ్ముకొనుట మేలని క్రీస్తే అనుభవాల ద్వారా నేర్పు చున్నాడు. డబ్బు విలువ పాటించక ఎన్నో వేలు వ్యయం చేసేదాన్ని. అందరినీ తేలిగ్గా నమ్మే దానిని.

ప్రభువు వివేక జ్ఞానాలనిస్తూ సమయోచితంగా సహాయము చేసి చేయి పట్టి దేవుని చిత్తానుసారంగా నడిపిస్తున్నారు.

సామెతలు 11:30, జ్ఞానము గలవారు ఇతరులను రక్షిస్తారు. నేడు నేను సేవ చేయు జ్ఞానాన్నిచ్చిన దేవుని స్తుతిస్తున్నారు. దానియేలు 12:3 నీతి మార్గమునకు ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరము ప్రకాశించెదరు.